A-like', *a & adv.* పోలికగల, మాదిరిగా.

Al'iment, *n.* food, nutriment, ఆహారము.

Al'imenta'tion, *n.* పోషకశక్తి.

Al'i-men'tary, *a.* nourishing, pert. to food; ఆహారసంబంధమైన,

Al'imony, *n.* allowance due to wife from husband's estate on separation from certain causes; భరణము (ఎడబాసిన పెండ్లామునకిచ్చు పోషణార్థపు ధనము) మనోవర్తి.

Al-iphatic Compound, *n.* వశీయ యౌగికము.

Al'iphatic Series, *n.* వశీయశ్రేణి.

Al'iquant, *a.* opp. to Aliquot, మిగులులేకుండ భాగించునట్టి.

Al'iquot, *a.* శేషము మిగులకుండునట్లు భాగించెడి.

A-live', *a.* living; జీవించుచున్న, ఉత్సాహముగానున్న.

Al'kali, *n.* పులుపునువిరుచు పదార్థము, ఒకవిధమైన ఉప్పును తయారుచేయుట కుపయోగించు వస్తువు.

Al'kaline, *a.* *alkaline earth*, క్షారసంబంధమైన, చవుటనేల; కళరు భూమి.

All, *a & n.* the whole amount, for ever; అన్ని, అందరు, ఆంతయు, సమస్తము, మొత్తము, ఎప్పటికి, సిద్ధముగా.

Allah (al'la) *n.* అల్లా, దేవుడు, అరబ్బీపదము.

Al-lay', *vt.* make less; check, తగ్గించు, శమింపజేయు, శాం పరచు.

Al-lay'ment, *n.* శమనముచేయుట

Al'le-ga'tion, *n.* statement excuse; మిష, సాకు, గట్టిగ చెప్పబడిన సంగతి.

Al-lege', *vt.* నిజమువలెనే చెప్ప మిషగాచెప్పు.

Al-le'giance, *n.* loyalty; రాజభ

Al-legor'ic, *a.* రూపకాలంకా మైన.

Al-legor′ical, *a.* figurative; రూపకాలంకారమైన.

Al-legorically, *adv.* రూపకాలంకారముగ.

Al-legor′ise, *vt.* రూపకాలంకారము చేయు, దృష్టాంతము చేయు.

Al-legory, *n.* రూపకాలంకారము, దృష్టాంతము.

Al-leluia, *n.* 'Praise Jehovah' ధన్యభగవానుడు.

Al-le′viate, *vt.* lessen; ఉపశమనముచేయు, తీవ్రమును తగ్గించు.

Al-le′vi-a′tion, *n.* mitigation; ఉపశమనము, తీవ్రతతగ్గుట.

Al-le′via′tor, *n.* ఉపశమనము చేయు వాఁడు.

Al-le′via′tive, *a.* ఉపశమనముగ నుండెడు.

Al′ley, *n.* గాజుగోళి, ఇరుకుసందు.

Al-liance, *n.* confederation, union by marriage; ఇచ్చిపుచ్చుకొనుట, ఇరుప్రభుత్వముల కలయిక.

Allies (ఎల్లైస్) *n. pl.* మిత్రప్రభుత్వములు.

Al-lied′, *a.* సంబంధముగల.

Al-ligate, *vt.* మిశ్రమముచేయు.

Al′li-ga′tor, *n.* crocodile; మొసలి.

Al-lision, *n.* కొట్టుట.

Al-lit′er-a′tion, *n.* యమకము, అనుప్రాసము.

Al′lo′cate, *vt.* assign; పంచిపెట్టుటకై ప్రత్యేకముగా భాగించు, ప్రత్యేక వ్యవహారముచేయు.

Allo′dial, *a.* పన్నులేని సర్వదుంబాలా (ఇనాము).

Al-lo′dium, *n.* మిరాసి, మాన్యపునేల.

Al′lo-path′ic, *a.* fr. Allopathy.

Al-lop′athy, *n.* ఆంగ్లేయ సాంప్రదాయానుసారమగు చికిత్సాక్రమము, విరుగుడుమందు లుపయోగించుపద్ధతి, వైద్యము.

All-knowing, *a.* Omniscient, సర్వజ్ఞుఁడైన.

Al-lot′, *vt.* distribute, వంతులువేయు, పంచిపెట్టు.

Al-lot′ment, *n.* వంతు లేక భాగమును ఏర్పాటుచేయుట.

Al-low′, *vt.* ఒప్పుకొను, సమ్మతించు, అనుమతించు, ఇచ్చు, *vi.* admit; అంగీకారమును తెలుపు.

Al-low′ance, *n.* సమ్మతి, ఒప్పుదల, తగు, బత్తా (కర్చులకిచ్చెడుసొమ్ము).

Al-loy′, *n.* వెండి బంగారములలో కలుపు నితరలోహము, తక్కువ లోహము (తగరము, రాగి మొ.), మిశ్రమలోహము, *vt.* మట్టము చేయు.

All′-spice′, *n.* తెల్లమిరియములు, అన్ని సుగంధద్రవ్యములు చేర్చిన మసాలా, తిరగమోత సామగ్రి.

Al-lude'. *vt.* వ్యంగ్యముగాచెప్పు, పరోక్షముగా సూచించు.

Al-lure', *vi.* మంత్రించు, ఆకర్షించు, వశపఱచుకొను, మరులుపుట్టించు.

Al-lure'ment, *n.* temptation; మరులుమందు, మంత్రము, ఆకర్షణ, వశపరచుకొనుట.

Al-lu'sion, *n.* పరోక్షసూచన, వ్యంగ్యమగు నుదాహరణము.

Al-lu'vial', *a.* ప్రవాహమువలన కొట్టుకొనివచ్చు వండ్రు లేక బురద సంబంధమైన.

Al-lu'vium, *n.* deposite of earth etc. made by floods; వండ్రు, ఏటిలో కొట్టుకొనివచ్చి నిలుచు బురద. [డైన.

All-wise, *a.* Omniscient, సర్వజ్ఞుఁ

Al-ly', *n.* confederate, relative; సహాయుడు, సంబంధి, *vt.* unite, league; స్నేహముచేయు, కూర్చు, చేర్చు. [గము.

Al'-manac, *n.* calendar; పంచాం

Al'-mighty', *n.* Infinetly powerful, Omnipotent; సర్వశక్తుడు, భగవంతుడు, *a.* సర్వశక్తిగల.

Almirah, *n.* బీరువ, ఆలమార.

Alm'ond, *n.* బాదముచెట్టు, బాదముకాయ, గొంతుకలోని గవదకాయ.

Al'moner; *n.* official distributer of alms; బిచ్చము పంచిపెట్టువాడు.

Al'monry, *n.* దానధర్మములు చేయు క్షేత్రము, ధర్మశాల.

Al'most, *adv.* nearly; చాలమట్టుకు, రమారమి, దగ్గర.

Al'ms, *n. pl.*g ifts to the poor, charity; భిక్షము, దానము.

Al'oe, *n.* కలబంద.

Al'oes-wood', *n.* ముసాంబరము.

A-loft', *adv.* on high; పైగా, పొడుగున, పడవ పైభాగమున.

A-lone', *a.* siugle. *adv.* solely. ప్రత్యేకము, ఒంటరి, ఏకాంతము, ఒంటరిగా, ఏకాంతముగా, మాత్రమే, ప్రత్యేకముగా.

A-long', *adv.* & *prep.* by the length of; వెంట, వెంబడి, కూడ, పొడగున.

A-long'side', *adv* & *prep.* side by side with; ప్రక్కను.

A-loof', *adv.* away, apart; వేరుగా, తొలగి, కొంత దూరమునుండి. [గట్టిగా.

A-loud', *adv.* loudly; బిగ్గరగా,

Alp, *n.* ఎత్తైనపర్వతము (Alps అను పర్వతము। చాల ఎత్తైనది స్విజర్లాండులోనున్నది).

Al-pac'a, *n.* దక్షిణ ఆఫ్రికా దేశపు గొఱ్ఱె బొచ్చుతో నేసినవస్త్రము (ఇది పట్టు-ఉన్ని కలిసినట్లుండును.)

Al-pen'stock', *n.* కొండ నెక్కుటకు వీలుగా మొనగలిగిన చేతికఱ్ఱ

Al'p'ha; *n.* గ్రీకుభాషలో మొదటి యక్షరము.

Al'phabet, *n.* అక్షరపంక్తి, ఓనమాలు, ఏ. బి. సి. డీలు.

Al'pha-bet'ical, *a.* in the order of the letters; అక్షరక్రమానుసారమైన, అకారాదిగా నేర్పఱుపఁబడిన.

Al'pha-bet'ically, *adv.* అక్షరక్రమానుసారముగా.

Alpine, Alps, *a.* పర్వతసంబంధమైన, మిక్కిలి ఎత్తైన.

Al-read'y, *adv.* ఇంతకుముందే, అప్పుడే, మునుపే.

Al-satia, *n.* నేరస్థులకు శరణ్యమైన స్థానము.

Al-sa'tion, *n.* తోడేలువంటి ఒకరకపు కుక్క.

Al'so, *adv. & cong.* in addition to, moreover; కూడ, సహితము, ఇదిగాక, మఱియును.

Al'tar, *n.* దైవపీఠము, బలివేదిక, పెండ్లిపీట.

Al'ter, *vt & vi.* change. మార్పుచెందు, మార్చు,

Al'terability, *n.* మార్పు, మార్చుట.

Al'terable, *a.* మార్పుజెందతగిన.

Al'tera'tive, *a.* మార్చతగిన.

Al'ter-a-tion, *n.* change; మార్పు, విభేదము. [మాడు, కలహించు,

Al'ter'cate, *vi.* dispute; జగడ

Al-ter'ca'tion, *n.* dispute; తగవు, కలహము.

Al-ter'cative, *a.* కలహించెడు.

Al-ter'nate, *a.* ఒకటిబదు లింకొకటియైన, వంతుప్రకారము మారిన, *vi.* ఒకదానిబదులు ఇంకొకటియగు *n.* వికల్పము.

Al-ter'nately, *adv.* వికల్పముగా, వంతు ప్రకారముగా.

Al'ter-na'tion, *n.* ఒకటి వదలి వేఱొకటిగా నుండుట, ఇష్టప్రకారము మారుట.

Al-ter'native, *n.* choice among two or more things or courses; రెంటిలో నొకటి నెంచుకొనుట, వేరువిధము.

Al-terna'tively, *adv.* వేరువిధముగా.

Al-thongh', *conj.* ఐనప్పటికిని, ఐనను.

Al-tim'eter, *n.* instrument to measure height above sea level. [పర్వత సం.)

Al'titude, *n.* ఎత్తు (సాధారణముగా

Al'to-geth'er, *adv.* in all; మొత్తముగా, అన్నియూకలసి, అంతయు చేరి బొత్తిగా, పూర్తిగా.

Al-truism, *n.* unselfishness, regard for others; పరోపకారము.

Al'um, *n.* పటిక, పటికారము.

Al'umin'ium, Al'uminum, } *n.* అల్యూమినియము, తెల్లని తేలిక లోహము.

Al-um'nus, *n.* పాఠశాల లేక కళా పరిషత్తు సభ్యుడు.

Alumni, *n.* కళాపరిషత్సభ్యులు.

Al-vea'ry, *n.* తేనెపట్టు, వెలుపలి చెవిలోని కాళీస్థలము.

Al'ways, *adv.* ఎప్పుడును, ఎల్లప్పుడు, సర్వదా, సదా.

Am, *vt.* ఉన్నాను, అయి ఉంటిని.

A-main', *adv.* with force, at full speed; ఒకని శక్తికొలది పూర్తివేగముతో.

Amal'gam, A-mal'game, } *n.* ఇతర లోహముతో చేరిన పాదరసము.

A-mal'gamate, *vi.* mix; *vt.* కలిసిపోవు, కలియు, పాదరసముతో మిశ్రమముచేయు.

A-mal'ga-mation, *n.* కలియుట, మిశ్రమమగుట.

A-man'u-en'sis, A-man'u-anses(*pl*), } *n.* clerks who who write from dictation, విలేఖరి, వ్రాయసకాడు.

A'm-aranth, A'm'aranthus, } *n.* ఎప్పటికిని వాడక యుండునని కవులచే వర్ణింపబడు నమరసుమము, చెంగల్వ, పారిజాతము, కల్పసూనము.

A'mass', *vt.* collect; కూడబెట్టు, చేర్చు.

A-mass'ment, *n.* కూడబెట్టుట, చేర్చుట.

Am'a-teur', *n.* person who does a thing for pleasure not for money; person who does something poorly; వృత్తిగాక, వినోదముకొరకు కళ నభ్యసించుటలో నాసక్తి చూపువాడు, అభిరు-చికలవాడు, బాగుగా నేర్పరి కాని.

Am'ative, Am'atory, } *a.* ప్రణయసంబంధమైన.

A-maze', *vt.* astonish; ఆశ్చర్యపెట్టు.

Am'azed, *a.* విస్మయముపొందిన.

A-m'azedly, *adv.* విస్మయముగా.

A-m'azement, *n.* ఆశ్చర్యము, అద్భుతము, అక్కజము.

A-m'azing, *a.* విస్మయముతో.

Am'azon, *n.* man-like woman; స్త్రీ-సిపాయి, పోడుగరియు, బలవంతురాలును, మగలక్షణములు గలదియునగు కాంత, గయ్యాళి.

Am'azon'ian, *a.* ఆఁడుదియయ్యును శూరత్వముగల్గిన.

Am-bag'ious, *a.* డొంకతిరుగుడుగానున్న.

Am-bass'ador, *n.* రాయబారి, దూత, ఒక ప్రభుత్వము తరపున విదేశము

నకువెళ్లి తన ప్రభుత్వకార్యములను చక్కబెట్టు నుద్యోగి.

A-mbass'adress, *n.* స్త్రీరాయబారి, రాజదూతభార్య.

Am-ber', *n.* పసుపుపచ్చని వన్నెగల యొక తెగ రాయి, సాంబ్రాణి.

Am'bergris, *n.* సముద్రములోనుండి కొట్టుకొనివచ్చెడు మంచివాసనగల గోధుమరంగు క్రొవ్వు పదార్థము.

Am'bidex'ter, *n.* రెండుచేతులను సమానమైన నేర్పుతో నుపయోగించగలవాఁడు,

Am'bient, *a.* నాలుగు వైపులనుండి.

Am-big'u'ity, *n.* of double or doubtful meaning; అనేక విధములతోచుట, సంధిగ్ధము, అస్పష్టము.

Am-big'uous, *a.* అర్థసందేహముగల; సంధిగ్ధార్థముగల; స్పష్టముగా తెలియని; విపరీతార్థముతోకూడిన.

Am-big'uously, *adv.* రెండర్థములుగా.

Am-bit, *n.* circuit, space round; చక్రభ్రమణము.

Ambition', *n.* desire for distinction; పెద్దకోరిక కీర్తి గౌరవములు సంపాదింపవలెననెడి యూహ; తీరనియాశ.

Am-bi'tious, *a.* పెద్దకోరికగల, కీర్తిగౌరవములందపేక్ష గల.

Am'ble, *n.* ride at easy pace, అడుగుతీసి అడుగు పెట్టుట.

Am'bler, *n.* కదము నేర్పినగుఱ్ఱము.

Am'bling, *n.* కదము, నడక.

Am-bro'sia, *n.* అమృతము, సుధ, దేవతల యాహారము. [మైన.

Am-bro'sial, *a.* అమృతసంబంధ

Am-bu'lance, *n.* సైన్యము వెంట తిరిగెడు వైద్యశాల, రోగులను తీసికొనిపోవు రైలుపెట్టె, లేక మోటారు.

Am-bu'late, *vt.* నడచు, తిరుగు.

Am-bu'lation, *n.* నడచుట, తిరుగుట.

Am-bus-cade, }
Am'bush, } *n.* conceded, lying in wait; మాటు మడిగి యుండుట, హఠాత్తుగా శత్రువులపై బడుటకు పొంచియుండుట.

A-meen', *n.* అమీను.

A-meer', *n.* అమీరు, మహమ్మదీయ ప్రభువు.

A-mel'iorate, *vt.* make or become better; బాగుపరుచు, చక్కజేయు.

A-mel'io-ration, *n.* బాగుపఱచుట.

A-mel'io rative, *a.* బాగుచేయు దగిన.

A-men', *interj., adv. & n.* తథాస్తు! అట్లేయగుగాక!

A-me'na-bil'ity, *n.* లొంగుట.

A-me'nable, *n.* responsible, that may be subjected to;

లొంగదీయదగిన, వశమునకు దేబడిన, ఉత్తరవాదియైన.

A-me'nably, *adv.* లోబడునట్లుగా.

A-me'nance; *n.* నడవడి.

A-mend', *vt.* correct; దిద్దు, సవరించు; సరిచేయు.

A-mend'able, *a.* సవరింపదగిన.

A-mend'ment, *n.* correction; దిద్దుపాటు, సవరణ.

A'mends', *n. sing & plu.* compensation; చెల్లు, బదులు, పరిహారము.

A-men'ity, *n.* civility; సభ్యత, సరసత.

A-merce', *vi.* జరిమానా విధించు.

A-merce'able, *a.* జరిమానా విధింపదగిన.

A-merce'ment, *n.* ద్రవ్యరూపమైన జరిమానా.

Am'ethyst, *n.* గరుడపచ్చ, లేక నీలము, త్రాగుబోతుల నాకర్షించి ముగ్ధులగావించు నొకానొక రత్నము.

A'mi-a-bil'ity, *n.* మంచితనము, సద్గుణము, రసికత.

A'miable, *a.* lovable; మంచి, ప్రేమింపదగిన, రసికతగల.

A'miableness, *n.* ప్రేమ, సఖ్యత, మంచితనము.

Am'icable, *a.* స్నేహపాత్రమైన, విహితమైన, నిర్వివాదమైన.

Am'icabil'ity, *n.* మైత్రత, దయా ళుత.

Am'icableness, *n.* మిత్రత్వము.

Am'icably, *adv.* peaceably; విహితముగా, స్నేహపాత్రముగా, నిర్వివాదముగా.

A-mid', A-midst', *prep.* in th midst of, among; నట్టనడుమ, మధ్య.

A-mir, *n.* అమీరు, ప్రభువు (ఆఫ్ఘ స్థానములోని ప్రభువున కుపయో గింపబడుబిరుదు.

A-miss', *adv.* wrongly; తప్పుగా పొరబాటుగా.

Am'ity, *n.* friendship; స్నేహమ విహితము.

Am'meter, *n.* విద్యుచ్ఛక్తిని కొ చెడి యంత్రము.

Am-modyte, *n.* ఒక జాతిపామ స్మెల్లింగు సాల్టునుండివచ్చు వాయ వు, ఈకెలు కాల్చునపుడు వె వడువాయువు, నవాసారపు ఉప్ప

Am-mo'nia, *n.* నవాసారవాయువ

Am'mu-ni'tion, *n.* మందు గుండ మొదలగు యుద్ధసామగ్రి.

Am'mu-ni'tion-boot, *n.* సిపాయి ధరించు పెద్దబూటు.

Amne'sia, *n.* loss of memor విస్మృతి, విస్మరణము.

Am-nesty, *n.* general pardo క్షమాపణ.

A-mong', } *prep.* లోపల, మధ్య,
A-mong'st, } నడుమ.

Am'oret, *n.* ప్రియుడు.

Am'orette, *n.* అంకుటాలు.

Am'orous, *a.* in love, inclined to; కామముగల, మోహసంబంధమైన.

Amor'phous, *a.* shapeless; నిరాకారమగు, రూపములేని.

A-mount', *n.* మొత్తము, వెరసి. *vi.* మొత్తమగు, వెరసియగు.

A-mour', *n.* వ్యభిచారము, కాముకుల పన్నుగడ.

A-mor-*pro'pre*, *n.* self-esteem; ఆత్మగౌరవము.

Ampere, (am-par') *n.* విద్యుచ్ఛక్తి తీగపై ప్రసరించుచుండగా కొలిచెడు కొలత.

Am'per-sand, *n.* ఇంగ్లీషులో 'And' అనుమాటకు వేయుగుర్తు '&'

Am-phi'bia, *n.* నీళ్లలోను నేల మీదను సంచరించు జంతువులు, ఉభయజీవులు.

Am-phib'ious, *a.* living both on land and in water; నేల మీదను నీళ్లయందును జీవించునట్టి.

Am'phi-the'atre, *n.* చుట్టును గుండ్రముగా నమర్చబడిన రంగభూమికి నడుమ నాటలాడెడి స్థలము, లేక ప్రదర్శనశాల, చక్రాకారముగల నాటకశాల.



Amphitheatre.

Am'phi-the'atrical, *a.* రంగభూమి సంబంధమైన.

Am'ple, *a.* large, abundant; చాలినంత, విస్తారమగు, పుష్టిగా.

Am-plifica'te, *vt.* విస్తరించి చెప్పు.

Am'pliness, *n.* విస్తరించి చెప్పినది.

Am'plify, *vt.* విస్తరించు, పెద్దది చేయు, ధ్వని హెచ్చించు.

Am'pliness, *n.* విస్తరించి చెప్పినది.

Am'plitude, *n.* విస్తీర్ణము, విశాలము.

Amply, *adv.* abundantly; విస్తారముగా, యథేష్టముగా.

Amp'utate, *vt.* cut off a limb; అవయవచ్ఛేదము చేయు.

Am'pu'ta'tion, *n.* అవయవచ్ఛేదనము.

A-muck', *adv.* తుంటరుగా, పిచ్చివానివలె.

A-m'ulet, *n.* a charm against evils and witchcraft; రక్ష, తాయెతు, మంత్రపుత్రాడు.

A-muse', *vt.* entertain; వినోదింపజేయు, ఉల్లాసపెట్టు, నవ్వించు, మరపించు, ఏమార్చు.

A-muse'ment, *n.* pleasure, mirth; వినోదము, ఉల్లాసము, ఆట, లీల.

A-musing, }
A-mu'sive, } *a.* exciting laughter; వినోదకరమైన, నవ్వు పుట్టించెడు.

An, ind. *art.* ఒక, one, any.

An-ach'ronism, *n.* chronological error, out of date thing; ఒక కాలమున జరుగుదాని నింకొక కాలమున జరుగునట్లు చెప్పుట.

Anaem'ia, *n.* lack of blood; రక్తహీనత, నెత్తురు క్షీణించియుండుట, రక్తము చెడుట.

Anaesthesia, *n.* loss of feeling of pain, touch etc. insensibility; చికిత్సకుముందు వైద్యులిచ్చెడి మైకము, మూర్ఛ.

An'aes-thet'ic, *a.* మూర్ఛపుచ్చెడి, మైకము కలిగించెడి, *n.* మైకపు మందు లేక ద్రావకము.

Anaesthetise, *vt.* మూర్ఛకలిగించు; మైకముపుట్టించు.

Anaesthetist, *n.* మూర్ఛకారకుడు, మైకము కలిగించువాడు.

An'agram, *n.* word - phrase formed from the letter of another; అక్షరసమితు; ఒకమాటలోని యక్షరములతో వేఱొక మాట నిర్మించుట. (ఉదా:— వదనము — దవనము.) [మగు.

An'agram'atize, *vt.* శబ్దవ్యతిక్రమ

An-a'logic, *a.* సాదృశ్యముగల.

An-a'logical, *a.* సాదృశ్యముగల.

An-a'logize, *vt.* సాదృశ్యము చూపు.

An-a'logous, *a.* సాదృశ్యమైన.

A-na'logue, *n.* సాదృశ్యము.

A-na'logy, *n.* similarity, parallelism; సాదృశ్యము, పోలిక.

A-na'lysable, *a.* విభజింపదగిన.

A-nal'yse, *vt.* విభజించు.

A-nal'ysis, *n.* విభాగము, విభజన, పరిశీలన, విమర్శ. A. of a sentence = వాక్యవిభజన.

An'alyst, *n.* పరిశోధకుడు.

An'alytic, *a.* విభజించెడు.

An'a-lytical, *a.* విభజించెడు.

An'alyze, *vt.* విభజించు.

An'amnes'is, *n.* స్మరణశక్తి.

An'amnes'tic, *a.* స్మరణశక్తిగల.

A-na'nas, *n.* pine-apple; అనాస పండు; పనసపండు.

An'a-pest, *n.* సగణము.

An'a-pes'tic, *a.* సగణములుగల.

A-na'rc'hic, *a.* అరాజకమైన.

A-na'rchism, *n.* అరాజకము.

A-na'rchist, *n.* రాజును ధిక్కరించు వాడు.

An'archy, *n.* absence of Government, disorder; అరాజకము; ప్రభుత్వములేని రాజ్యము.

Anasarca, (An-a-sar'ka), *n.* = dropsy; మహోదరము లేక జలోదరము అను రోగము.

A-nath'ema, *n.* curse, accursed thing; శాపము, శపింపబడినది.

A-nath'ematise, *vt.* శపించు.

An'a-tom'ical, *a.* శారీరశాస్త్రసంబంధమైన.

A-nato'mist, *n.* శారీరశాస్త్రజ్ఞుడు.

A-nat'omy, *n.* శారీరశాస్త్రము.

An'cestor, *n.* person from whom one is descended; మూలపురుషుడు, ఆదివంశీయుడు.

An-cestral, *n.* Pert. to ancestors; ఆదివంశీయుల సంబంధమైన.

An'cestress, *x.* పూర్వీకురాలు.

An'cestry, *n.* ancestor, lineage; మూలపురుషులు, ఆదివంశము.

An'chor, *n.* *vt.* fix firmly; లంగరు, లంగరువేయు.

An'chorage, *n.* లంగరువేయుటకు తగినచోటు.

An'choret, }
An'chorite, } *n.* hermit; సన్యాసి, వానప్రస్థుడు.

An'cient, *a.* of times long past; ప్రాచీనకాలపు, పూర్వపు, పురాతనమైన.

An'ciently, *adv.* పూర్వకాలమందు.

An'cients, *n. pl.* పూర్వీకులు, పూర్వులు.

An'cillary, *n.* దాసి,

And, *Conj.* మఱియు, మఱి, మఱియును.

An'ecdote, *n.* narrative of a detatched incident; ఒక ఏసంగతితోగూడిన చిన్నకథ, ఒకే సంఘటనగూర్చిన ముచ్చట.

Ane'mone, *n.* ఒక పుష్ప విశేషము.

A-nent', *prep.* concerning; గురించి, గూర్చి.

An'eroid, *n & a.* one that measures air pressure; (Barometer), వాయుపీడనశక్తి కొలుచు యంత్రము, బరోమీటరు.

An'eurism, *n & a.* శుద్ధరక్తనాళము ఉబ్బినెత్తురు గూటకట్టుటచే కలిగెడి రోగము.

A-new', *adv.* again; క్రొత్తగా, మరల, తిరిగి.

An'gel, *n.* divine messenger; దేవదూత, అప్సర.

An'gel'ic, *a.* దేవతాసంబంధమైన, అప్సరస్త్రీసంబంధమైన దివ్యమైన.

An'ger, *n.* displeasure; కోపము.

An'gerly, *adv.* కోపముగా.

An'gina, *n.* గొంతుకలోని పుండు.

An'gle, *n.* corner; fish-hook.—*vi.* *fish with an angle*. మూల, కోణము, చేపలుపట్టు

గాలము, గాలముతో చేపలుపట్టు.

An′gler, *n.* బెస్తవాడు.

An′glican, *n.* అంగ్రేజి.

An′glicise, *vt.* అంగ్రేజిచేయు.

Anglo, *a.* అంగ్రేజి సంబంధమైన.

Anglo-Indian, *n.* హిందూదేశములో జన్మించిన అంగ్రేజి, హిందూదేశములో బహుకాలము నివసించిన అంగ్రేజి.

Anglo-Saxon, *n.* ప్రాచీనకాలపు అంగ్రేజివాఁడు, వానిభాష.

Angora, *n.* తుర్కీముఖ్యపట్టణము.

An′grily, *adv.* కోపముతో, క్రోధముగా.

An′gry, *a.* కోపించిన. క్రోధించియున్న.

An′guish, *n.* severe mental or bodily pain; గొప్ప నొప్పి లేక దుఃఖము.

An′gular, *a.* ఎక్కువమూలలుగల.

An′hela-tion, *n.* panting; shortness of breath; శ్వాసకఠినముగా వచ్చుట.

An′icut, *n.* dam, ఆనకట్ట.

An′il *n.* నీలిమందుచెట్టు.

An′i-line, *n.* a product of coal tar, the source of many dyes; రైలుబొగ్గునుండి తయారగు ద్రావకము; తారు; బట్టలకుపయోగించు రంగు అద్దకము.

An′imadver′sion, *n.* విశ్వాస రాహిత్యము, ఛిద్రాన్వేషణ; దోషారోపణ.

An′i-mad-vert, *vi.* pass criticism or censure; ఆక్షేపించు, దూషించు, ఖండించు.

Ani′mal, *n.* living being; beast; జంతువు, మృగము, పశువు, —*a.* జంతు సంబంధమైన.

An′i-mal′cule, *n.* కండ్లకగపడ చిన్నప్రాణి.

An′imalism, *n.* పశుప్రకృతి, హింస.

Ani′mally, *adv.* పశువులవలె, హింసాప్రధానముగా.

An′imate, *vt.* breathe life into, encourage; ప్రాణమిచ్చు, చైతన్యము కలిగించు, *a.* ప్రాణముగల, చైతన్యము నొందిన.

An′imated, *a.* ప్రాణముతోగూడిన, తెలివిగల, ఆనందింపదగిన, ఉత్సాహకరమైన.

An′i-ma′tion, *n.* సజీవము; ఉత్సాహము.

Animism, *n.* అన్నిపదార్థములకు ఆత్మకలదనెడి విశ్వాసము.

An′i-mos′ity, } *n.* enmity; పగ,
Animus, } ద్వేషము, అసూయ

An′ise, *n.* సోపుచెట్టు, సోపుగింజలు

An′iseed, *n.* సోపుగింజలు.

An′kle, *n.* కాలియొక్క చీలమండ

An′klet, *n.* అందె, పాదభూషణము కడియము.

An'na, *n.* అణా.

An'nalise, *vt.* ఇతిహాస వృత్తాంతములు వ్రాయుట.

An-nalist, *n.* చరిత్రకారుఁడు.

An'nals, *n. pl.* అనువత్సరము వ్రాయబడు చరిత్ర.

An'neal, *vt.* toughen by gradually diminishing heat, temper; గాజునుగాని, యినుమునుగాని కరిగి చల్లార్చి గట్టిగాచేయు.

An-nex', *vt.* add, append; చేర్చు, జంటపఱచు, లోబరుచుకొను, కలుపుకొను.

An'nex-a'tion, *n.* చేర్చుకొనుట.

An-ni'hi late, *vt.* destroy; పూర్తిగా నాశనముచేయు.

Anni'hila'tion, *n.* destruction; నాశనము, ధ్వంసము.

An'ni-ver'sary, *a.* annual.—*n.* annual return of any notable day; ఉగాది లేక సంవత్సరాది పండుగు, సాంవత్సరికము.

An'no Domini (*A.D*), ప్రభువగు యేసుక్రీస్తుయొక్క సంవత్సరములో.

An'no Mundi, సృష్టియొక్క సంవత్సరములో.

An'no-tate, *vt.* add notes to, make notes on; వ్యాఖ్యానించు, టీకవ్రాయు.

An'no-tation, *n.* commentary; వ్యాఖ్యానము, టీక.

An'no-ta'tor, *n.* commentator; వ్యాఖ్యానము వ్రాసినవాడు.

An-nounce', *vt.* proclaim, communicate; చాటించు, ప్రకటించు, తెలియజేయు.

An-nounce'ment, *n.* proclamation, communication; చాటింపు, ప్రకటన, తెలియజేయుట.

An-nouncer, *n.* రేడియోలో వార్తలను తెలుపువాడు.

An-noy', *vt.* irritate, molest; త్వరపెట్టు, తొందరకలిగించు, ఉపద్రవముచేయు.

An-noy'ance, *n.* vexation; trouble ; తొందర, ఉపద్రవము.

An-nual, *a.* ఏటేటజరిగెడు, ప్రతిసంవత్సరము వచ్చెడు.

An'nually, *adv.* yearly; ప్రతిసంవత్సరము, ఏటేట.

An-nu'ity, *n.* annual allowance; వార్షికము, ఏటేటాదొరకు చందాధనము.

An-nul', *vt.* abolish, declare invalid; కొట్టివేయు; రద్దుచేయు.

An'nular, *a.* వలయాకారమైన.

An-nulation, *n.* చక్రాకారము.



Annulation.

An′nulet, *n.* చిన్నచక్రము.

An-nul′ment, *n.* cancellation; కొట్టివేయుట, రద్దుచేయుట.

An-nuncia′te, *vt.* ప్రకటించు.

An-nunci-a′tion, *n.* announcement; ప్రకటన. [మందు.

An′odyne, *n.* నొప్పిని తగ్గించు

A-noint′ *vt.* smear, rub; నూనె రాయు, తలంటు, స్నానము చేయించు.

An-oint′ment, *n.* తలంటు, అభ్యంజనము, అభిషేకము.

A-nom′alous, *a.* irregular, departing from common rules; విపరీతమైన, ఎగుడు దిగుడు.

A-nom′aly, *n.* irregularity; అస్వాభావికము.

A-non, *adv.* soon, presently; తక్షణము; తిరిగి అప్పుడప్పుడు; తఱుచుగా.

A-n′onym, }
A-n′onym′ity, } *n.* నామరహితము, గుప్తనామము.

A-non′ymous, *a.* nameless; (వ్రాసినవాని) పేరులేని, అనామధేయమైన.

Anopheles, *n.* మలేరియా జ్వరమునకు హేతువైన దోమ.

An′orexy, *n.* ఆకలి లేకుండుట.

An-oth′er, *a.* one more, different; *n.* some one else; మఱియొక, ఇంకొక, వేఱొక, మ యొకడు, వేఱొకడు.

An′swer, *n.* reply; *vt.* & *vi* reply to suit; జవాబు, ప్రత్యు రము, జవాబులిచ్చు, ప్రత్యుత్తరమ చెప్పు; పలుకు, సరిపడు, త యుండు.

An′swerable, *a.* responsibl జవాబుచెప్పవలసిన, పూచిగల.

An′swerably, *adv.* పూచీగా.

Ant, *n.* = చీమ. *white ants* చెదపురుగులు.

An-tag′onism, *n.* active oppos tion; వైరము, పగ, విరోధమ ద్వేషము.

An-tag′o-nist, *n.* opponent; వై పగవాడు, విరోధి.

An-tag′o-nis′tic, *a.* opposite; వై ముగల, విరోధమైన.

An′tag′o-nis′tically; *adv.* విరో ముగా.

Ant-arc′tic, *a.* దక్షిణధ్రువ సం ధమైన.

An′te, (*prefix*); ముందు.

Antecede, *vt.* మఱియొక దా ముందుగవచ్చు.

An′te-ced′ence, *n.* మఱియొ దానికి పూర్వమైయుండుట.

An′te-ced′ent, *a.* previo event or circumstan ముందరి, మఱియొకదానికి పూ

ముందైన పూర్వగతమైన, —*n.* ముందువచ్చినది, పూర్వమందున్నది.

Ante-chamber }
An'te-room } *n.* outer chamber, ముందరి గది.

An'te-date', *vt.* to give an earlier date than the true one; to precede; ముందరి తేది వేయు, పూర్వపు తారీఖు వ్రాయు.

An-te-di-lu'vial, *a.* జలప్రళయమునకు మునుపటి.

An-te-di-lu'vian, *a.* జలప్రళయమునకు మునుపటి.

An'telope, *n.* జింక, లేడి.

An-te-lu'can, *a.* ఉదయమగుటకు ముందు.

An-te-me-rid'ian, *a.* పగలు, 12 గం. ముందు కాలమున.

An'te-met'ic, *a.* వమనమును కట్టించునదియైన.

Ante-mun'dane, *a.* సృష్టికిముందు.

Ante-na'tal, *a.* before birth; పుట్టుకముందు.

Antenn'ae, *n.* పురుగులకు తల ముందటి పొడుగుగానుండెడి రెండు సన్నని సెంద్రుకలు, సూక్ష్మములగు విద్యుత్తంత్రులు.

Antennef'erous, *a.* జ్ఞానేంద్రియములుగల (కీటకములు).

An-te'rior, *a.* prior; ముందరి, ఎదుటి.

An'te-room, *n.* విశ్రాంతిగది.

Anterior'ity, *n.* సమయము లేక స్థానము, ముందఱ.

An-thel-mint'ic, *a.* కీటకములను నాశనముచేసెడు, లేక వెడలగొట్టెడు.

An'them, *n.* కీర్తన, ధ్యానశ్లోకము.

An'ther, *n.* పువ్వు నడుమనుండు జొంజాఱు లేక కింజల్కము.

An'theref-erous, *a.* పుష్పకింజల్కముయొక్క రజస్సువలన నుద్భవించిన.

Ant'-hill, *n.* చీమలపుట్ట, చెదలపుట్ట.

An-thol'ogist, *n.* నీతిపద్యముల పుస్తకములు ప్రోగుచేయువాడు.

An-thol'ogy, *n.* collection of small choice poems, especially epigrammatical; నీతిపద్యముల కూర్పు, పద్యమంజరి.

An'thra-cite, *n.* మిక్కిలి గట్టిబొగ్గు.

An-thro-poid, *a.* మనుష్యునివంటి.

Anthro-pol'ogy, *n.* whole science of man; మానవసంతతిని గూర్చిన విజ్ఞానశాస్త్రము లేక విమర్శ.

An'thropomor'phism, *n.* ఈశ్వరునికి మనుష్యరూపము ఇచ్చుట.

An'thro-poh'agi, *n. pl.* cannibals; నరమాంస భక్షకులు.

An'thro-poh'agy, *n.* cannibal; మనుష్యభక్షణ చేయువాడు.

Anthropot′omy, *n.* మానవ శరీర శాస్త్రము.

Anti (*prefix*) opposite, against; విరుద్ధమగు, వ్యతిరేకమగు.

An′tibil′ious, *a.* పైత్యహరమైన.

An′tic, *a.* odd, వికారమైన.

An′ti-Christ, *n.* క్రైస్తవునకు విరోధి.

An-tic′ipate, *vt.* look forward, to expect; ముందుగా గ్రహించు; foresee; రాగలదానిని తెలిసికొను, ఎదురుచూచు.

An-tic′i-pation, *n.* expectation, foresight; ఎదురుచూచుట, ముందుగా తెలిసికొనుట. మఱియొకని కంటె ముందుగాఁ జేసివేయుట.

An-tic′ipative, *a.* ఎదురుచూచెడు.

An-tic′ipatory, *a.* ఎదురుచూచెడు.

An′tidote, *n.* medicine used to counteract poision or disease; విషమునకు విరుగుడు మందు.

An′tifebrile, *a.* జ్వరనాశకమైన.

An′timon′ial, *a.* సౌవీరసంబంధమైన. [మైన ఉప్పు.

An′timon′ic, *n.* సౌవీరసంబంధ

An′timonical, *a.* సౌవీర లవణ సంబంధమైన, సుర్మా ఉప్పు సంబంధమైన.

An′timony, *n.* సుర్మా; సౌవీరము.

An-tip′athy, *n.* dislike; వైరము, అయిష్టము.

An′tipodal, *a.* భూగోళముపైన ఎదురుగానుండు క్రింది ప్రదేశమునకు సంబంధించిన.

An′tipode, *n.* one living on the opposite side of the globe; భూగోళముపైన ఎదురుగానుండు క్రింది ప్రదేశమందుండువాఁడు.

An-tip′odes (—పోడీజ్) *n. pl.* of Antipode.

An′ti-qua′rian, } *a.* ప్రాచీనకాల
An′tiquary, } సంబంధమైన,
n. ప్రాచీన చరిత్రకారుడు.

An′ti-qua′ted, *a.* old, obsolete; ఇప్పుడు వాడుకలో లేని.

An′ti-qua′tion, *n.* త్రోసివేయుట, రద్దుచేయుట, వాడుకలో లేకుండ చేయుట.

An-tique′, *a.* odd.—*n.* of dating from old times, old fashioned; వికారమైన, పురాతనమైన.

An′tique′ly, *adv.* వికారముగ.

An-tique′ness, *n.* త్రోసివేత, రద్దు, వాడుకలో లేనిది.

An-tiq′uity, *n.* ancient times పూర్వకాలము.

An′ti-sep′tic, *a.* క్రుళ్లిపోకుండ కాపాడెడి.

An′ti-sep′tically, *adv.* క్రుళ్లకుండ చేసెడిదిగా.

An′tith′eism, *n.* నాస్తికమతము.

An'titheist, *n*. నాస్తికమతస్థుడు.

An'tith'esis, *n*. (*pl*. Antitheses) direct opposite; సంపూర్ణవిరోధము, వైరుధ్యము.

An'tithetic, *a*. విరుద్ధముగా.

An'ti-thet'ical, *a*. విరుద్ధమైన.

An'titype, *n*. దృష్టాంతము.

Ant'ler, *n*. దుప్పికొమ్ము.

An'tonym, *n*. word that means the opposite of another word; ఒకమాటకు విరుద్ధార్థముగల మరియొకమాట, వ్యతిరేకపదము.

A'nus, *n*. గుదము.

An'vil, *n*. iron block on which a smith does metal work; కమసాలవాని దాగలి, లేక పట్టెడ.

Anx-i'ety, *n*. solicitude, uneasiness; చింత, వ్యాకులత, విచారము.

Anx'ious, *a*. troubled, uneasy in mind; ఆత్రపడుచున్న, చింతించుచున్న, వ్యాకులపడుచున్న.

Anx'iously, *adv*. ఆత్రముతో, చింతతో.

A'ny, *a*. & *pron*. ఎవరైనను, ఏదై[నను, ఏమైనను.

A'nybody, *n*. any one; ఎవడైనను.

A-nyhow, *adv*. in any way; ఎట్లైనను, ఏవిధముననైనను.

A'nyone, *n*. any person; ఎవడైనను, ఏయొకరైనను.

A-nything, *n*. ఏదైన, ఏమైన.

A'nywhere, *adv*. in any place; ఎక్కడనైన.

A'orist, *n*. గ్రీకుభాషలోని కాలనిశ్చయముకాని ఒక క్రియ. (వ్యాకరణము).

A-pace', *adv*. quickly; త్వరగా, వేగముగా.

Ap'anage, *n*. రాజుయొక్క ఇతర పిల్లలకు చేయబడు ఆస్తియేర్పాట్లు.

A-part, *adv*. separately; ప్రత్యేకముగా, దూరముగా.

A-part'ment, *n*. room; గది, వసతి.

Ap'a-thetic, *a*. హృదయస్పందనములేని, ఉదాసీనతగల, ఆదరములేని.

Ap'athy, *n*. indifference, insensibility; ఉదాసీనత, అనావశ్యకము.

Ape, *n*. *vt*. imitate; కోకలేని పెద్ద కోతివంటి జంతువు, అనుకరించు, కాపీకొట్టు.

Apep'sy, *n*. అజీర్ణము.

Aperient, *n*. laxative; భేదిమందు.

Aperitive, *n*. ఆకలి పుట్టించు నౌషధము.

Aper'ture, *n*. opening, gap, hole; రంధ్రము, కన్నము.

Ap'ery, *n*. కోతివలె చేష్టలుచేయుట.

Ap'ex, *n*. top. శిఖరము.

Apho'nia, *n*. గొంతుక బొంగురుపోవుట.

Apho'nic, *a.* గొంతుక బొంగురు పోయిన. [పోయిన.

Apho'nous, *a.* గొంతుక బొంగురు

Apho'ny, *n.* గొంతుక బొంగురు పోవుట.

Aph'orism, *n.* short maxim, definition; నీతి, సూత్రము.

Ap'iarist, *n.* తేనెటీగలను పెంచుట నేర్చుకొనువాడు.

Ap'iary, *n.* తేనెటీగలనుంచుస్థలము

A-piece', *adv.* తలాఒకటి; ఒకరొకరి వంతుకు.

Ap'sh, *a.* కోతిచేష్టలుగల.

Apoc'alypse, *n.* నూతన నిబంధన యొక్క కడపటి పుస్తకము.

Apoc'opate, *vt* శబ్దముయొక్క అంతిమ వర్ణమును విడుచు.

Apoc'ope, (—కోపీ), *n.* శబ్దము యొక్క అంత్యాక్షరలోపము.

Apoc'rypha, *n.* బైబిలు గ్రంథములోని ప్రక్షిప్తభాగములు.

Apoc'ryphal, *a.* అవమానయుక్తమైన, అప్రసిద్ధమైన.

A-pol'o-getic, *a.* క్షమాపణ చెప్పుకొనుట.

Apol'ogist, *n.* క్షమాపణచెప్పువాడు.

Apol'ogize, *vi.* క్షమాపణ అడుగుకొను.

A-pol'ogue, *n.* నీతికథ.

A-pol'ogy, *n.* regretful acknowledgement of offence, explanation; క్షమాపణ వేడ కొను. [నము

Ap'ophthegm, *n.* maxim; నీతి

A'po-plex'y, *n.* a malady suddenly arresting powers of sense and motion; ఒక విధమగు నర ముల వ్యాధి.

A-pos'tasy, *n.* స్వధర్మత్యాగము.

A-pos'tate, *n.* స్వమతత్యాగి.

Apost'atise, *vt.* స్వధర్మత్యాగము చేయు.

A-post'eriori, *adv.* కార్యమునుబట్టి కారణమూహించుట.

A-pos'tle, *n.* క్రీస్తు మొదటి శిష్యుడు.

A-pos'trophe, *n.* ఒకటిగా హెచ్చుగాని అక్షరములు లోపి చునట్లు తెలుపుటకు వేయు (' ఇట్టి గుఱుతు.

A-poth'ecary, *n.* one who sells medicines, physician; మంద లంగడివాడు, వైద్యుడు.

Ap-pall', *vt.* terrify, dismay; భయపెట్టు, వ్యాకులపరచు.

Ap'panage, *n.* రాజుయొక్క యిత బిడ్డలకు యేర్పఱచిన ఆస్తి.

Ap'pa-ra'tus, *n.* ఉపకరణసామ

Ap-par'el, *n.* attire, dres దుస్తు వేషము. *vt.* తొడుగు, బట్ట మొదలగునవి వేయు, ధరించు.

Ap-par'ent, *a.* manifest, seeming; కనబడుచున్న స్పష్టమై

Ap-par'e

evide

స్పష్ట

Ap'pa-ri

Ap-peac

Ap-peal'

n. p

super

Ap-pear

look;

Ap-pear

sight,

Ap-peas'

Ap-peas

శాంతి

Ap-peas

Ap-peas'

Ap-pel'l

Ap-pella

Ap-pel'la

Ap-pel'la

Ap-pend

బంధన

Ap-par′ently, *adv.* seemingly, evidently; బయటికి, చూపునకు, స్పష్టముగా.

Ap′pa-ri′tion, *n.* ghost; దయ్యము, భూతము, పిశాచము.

Ap-peach′, *vt.* దోషము నిరూపించు.

Ap-peal′, *vi.* apply, refer to, *n.* petition, petition to a superior court for review; పై న్యాయాధికారితో మనవిచేయుము, హైకోర్టులో చేయు పిర్యాదు.

Ap-pear′, *vi.* be visible, seem, look; అగపడు, కనఁబడు.

Ap-pear′ance, *n.* coming into sight, look, mien; అగపడుట, కనఁబడుట. సాక్షాత్కారము, రూపము, ఆకారము.

Ap-peas′able, *a.* శాంతిచేయతగిన.

Ap-pease′, *vt.* pacify, quiet; శాంతిపఱచు, అణఁచు.

Ap-pease-ment, *n.* శాంతి.

Ap-peas′ingly, *adv.* శాంతియుతముగా.

Ap-pel′lant′ *n.* పై న్యాయాధిపతి వద్ద పిర్యాదుచేసినవాడు.

Ap-pellate, *a.* పైయధికారముగల.

Ap-pel′lation, }
Ap-pel′lative, } *n.* name; పేరు.

Ap-pend′, *vt.* add; చేర్చు, అనుబంధము చేయు.

Ap-pend′age, }
Ap-pen′dix, } *n.* addition; అనుబంధము చేర్చఁబడినది. [ధించు, చెందు.

Ap′per-tain′, *vi.* belong; సంబం

Ap′petible, *a.* ఆకలిగనున్న.

Ap′petite, *n.* hunger; ఆకలి.

Ap′pe′titive, *a.* ఆకలిసంబంధమైన.

Ap-petise′, *vt.* ఆకలి కలిగించు.

Ap-petis′er, *n.* ఆకలిని పుట్టించునది.

Ap-plaud′, *vt.* praise; చప్పట్లు చరచి మెచ్చుకొను, శ్లాఘించు.

Ap-plause′, *n.* praise; శ్లాఘన, మెప్పు.

Ap′ple, *n.* ఒకజాతి సీమరేగిపండు, Wood *a*=వెలగపండు, Custard *a.*=సీతాఫలము, Red Custard *a.*=రామఫలము, Rose *a.*=జంబు నేరేడు పండు, Thorn *a.*=ఉమ్మెత్తకాయ.

Ap-pli′able, *a.* ఉపయోగింపదగిన.

Ap-pli′ance, *n.* device, instrument; సాధనము, ఉపకరణము.

Ap-pli′cabil′ity, *n.* suitability; ఉపయోగము, తగియుండుట.

Ap′plicable, *a.* appropriate; ప్రస్తుతాంశమున కుపయోగించు.

Ap′plicant, *n.* petitioner, candidate; అడుగువాడు, కోరెడువాఁడు, దరఖాస్తుదారుడు.

Ap′pli-cation, *n.* petition, attention, use, usage,

bearing, coating; (*a. of caustics*) = అడుగుట, కోరుట, ప్రార్థన,దరఖాస్తు, మనస్సు పెట్టుట, ఆసక్తి, ఉపయోగము, ప్రయోగము, సంబంధము, కలుపు మొ. వానికి వేయుపట్టు, పూత, క్షారకర్మ.

Ap-ply′, *vt.* అర్జీపెట్టు, అడుగు, ఉపయోగించు, ప్రయోగించు, *vi.* అడుగుకొను, కోరు, దరఖాస్తు చేయు, ఉపయోగమగు.

Ap-point′, *vt.* fix, settle; నియమించు, నిర్ణయించు, ఉద్యోగమిచ్చు, ఆజ్ఞాపించు.

Ap-point′ment, *n.* settlement, placing in an office, office, post, order, engagement; నియమించుట, పని, ఉద్యోగము, ఆజ్ఞ, ఏర్పాటు.

Ap-por′tion, *vt.* assign as share,portion out; పంచిపెట్టు.

Ap-por′tion-ment, *n.* పంచియిచ్చుట.

Ap′posite, *a.* well put, to the point; తగిన, పొందికైన, యుక్తమైన.

Ap-posi′tion, *n.* పొందిక, అన్వయము.

Ap-posi′tional, *a.* పొందికైన.

Ap-prais′al, *n.* వెలనిశ్చయించుట.

Ap-praise′, *vt.* estimate; వెలకట్టు; ధర నిర్ణయించు.

Ap-prais′ement, *n.* valuation; మదింపు, ధరకట్టుట.

Ap-prais′er, *n.* వెల నిశ్చయించువాడు.

Ap-pre′ciable, *a.* తెలిసికొనందగిన.

Ap-pre′ciate, *vt.* set high value on; esteem; గుణము గ్రహించు; మంచి చెడలు తెలిసికొను.

Ap-pre′ci-a′tion, *n.* గుణగ్రహణము తెలిసికొనుట.

Ap-pre′ci-ative, *a.* గుణమును గ్రహించెడు.

Ap′pre-hend′, *vt.* seize; understand; fear.—*vi.* think; పట్టుకొను, తెలిసికొను, కలుగునని భయపడు, అనుకొను.

Ap-prehen-sible, *a.* భయపడెడు.

Ap-pr′ehen-sion, *n.* arrest, understanding, dread; పట్టుకొనుట; రాగలకీడు తెలిసి కలుగు భయము. [చున్న.

Ap′pre-hens′ive, *a.* భయపడు

Ap′pre′hens′iveness, *n.* భయము.

Ap-pren′tice, *n.* పనినేర్చుకొనువాడు; ఉమేజువారు, *vt.* పని నేర్చుకొనుట కొకని దగ్గరనుంచు; ఉమేజువారీ చేయించు.

Ap-pren′ticeship, *n.* ఒకనికడ పని నేర్చుకొనుట.

Ap-prise′, *vt.* inform; *apprise of*, తెలియజేయు.

Ap-prize′, *vt.* వెలగట్టు.

Ap-proach′, *n. & vi. come near, come up*;—*n.* సమీపించు, దగ్గరచేరు, దగ్గరకుపోవు, సమీపించుట.

Ap-proach′able, *a.* దగ్గరకు పోదగిన, ఆసన్నత, సమీపత.

Ap-proach′abil′ity, *n.* సమీపమునకు పోఁదగిన లక్షణము.

Ap′pro-ba′tion, *n.* approval; సమ్మతి, ఒప్పుదల; అంగీకారము.

Ap-proba′tory, } *a.* అంగీకరించెడు.
Ap-proba′tive, }

Ap-propriate, *a. & vt.* suitable; use for one's self; వుచితమైన; స్వయముగా నుపయోగించుకొను, ప్రత్యేకించు, తనది చేసికొను.

Ap-pro′pri-a′tion, *n.* వాడుకొనుట, ఉపయోగించుకొనుట.

Ap-prova′ble, *a.* ఒప్పుకొనుదగిన.

Ap-prov′al, *n.* sanction; అంగీకారము; అనుమతి.

Ap-prove′, *vt. & vi.* sanction; *approve of*; అంగీకరించు, అనుమతియిచ్చు.

Ap-prov′er, *n.* సర్కారువారి సాక్షి, నిజమును ఒప్పుకొని సాక్షిగా మారిన నేరస్థుడు.

Ap′prox′imate, *a.* fairly correct; రమారమి, సుమారు. ఇంచుమించు.

Ap-prox′imately, *adv.* nearly; రమారమి, సుమారు.

Ap-prox′i-mation, *n.* రమారమిగానున్నది, సుమారు.

Ap-prox′imative, *a.* సుమారైన.

Ap-pur′tenance, *n.* ఒకదానితో చేరినది, ఉపకరణము.

Ap-pur′tenant, *a.* ఒకదానితో చేరినట్టి.

A′pricot, *n.* జల్దరుపండు.

A′pril, *n.* ఇంగ్లీషు నెలలలో నాలుగవది.

A-prio-ri, *adv. & a.* కారణమునుండి కార్యమును విచారించునట్లు.

A-pron, *n.* బట్టలు మురికి కాకుండ ముందర కట్టుకొను గుడ్డ.

A-propo′s, *adv.* అభిప్రాయానుసారముగా.

Ap′sis, *n.* గ్రహముల చక్రముల యొక్క ఉచ్ఛనీచస్థానములు.

Apt, *a.* fit, suited; తగిన. యుక్తమైన.

Ap′titude, *n.* fitness; అభిరుచి, బుద్ధి, చురుకు; యుక్తస్థితి.

Aptly, *a.* సరిగా; చక్కగా; యోగ్యముగా.

Apt′ness, *n.* సరిపోవుట, తగియుండుట, యోగ్యత.

A′qua, *n.* జలము.

A′qua-regia, *n.* బంగారము కరిగెడు ద్రావకము, ఉదజహరికామ్లము.

A'qua-rium, *n.* జలచరములకై యేర్పఱచిన కొలను; జలవృక్షములకై నిలిపిన చెఱువు; జలచర, జలమత్స్యాదుల నుంచెడి ప్రత్యేకస్థలము.

A'qua-rius, *n.* కుంభరాశి.

A'quat'ic, *a.* living in water; జలగతమైన.

Aq'ue-duct, *n.* artificial channel; a raised structure in masonry, for conducting water; కాలువ, ఒకనది లేక కాలువపై కట్టబడిన కాలువ.

A'queous, *a.* of water, watery; జలమయమైన.

Aq'uiline, *a.* of an eagle, nose, hooked; వక్రమైన, గరుడపక్షి ముక్కువలె సన్న.

Ar'ab, *n.* అరేబియాదేశస్థుఁడు.

Ar'abesque', *a.* style of decoration with intertwined leaves, scroll-work; పువ్వులు ఆకులతో కూడిన చిత్రకల్పనము.

Arab'ian, *a.* అరేబియాదేశమునకు సంబంధించిన.

Ar'abic, *n.* అరేబియాదేశమునకు సంబంధించిన భాష.

Ar'able, *a.* దున్నదగిన.

Ar'biter, *n.* umpire; మధ్యవర్తి.

Ar-bit'rament, *n.* మధ్యస్థలము, పంచాయతి.

Ar'bitrarily, *adv.* అకారణముగా, నిర్హేతుకముగా; న్యాయములేక.

Ar'bitrary, *a.* derived from mere opinion, not based on law or reason; హేతుబద్ధముకాని, స్వచ్ఛందమైన.

Ar'bitrate, *vt. & vi.* మధ్యస్థలము చేయు; పంచాయతి చెప్పు.

Ar'bi-tra'tion, *n.* determination by an umpire; మధ్యస్థము, పంచాయతి.

Ar'bi-tra'tor, *n.* umpire; మధ్యవర్తి. పంచాయతిదారుఁడు.

Ar'bi-tra'trix, *n.* మధ్యవర్తిని.

Ar'bitress, *n.* మధ్యవర్తిని.

Ar'bor,
Ar'bour, } *n.* bower; పొదరిల్లు.

Ar'boreal, *a.* వృక్షసంబంధమైన

Ar'boriculture, *n.* వృక్షశాస్త్రము

Arc, *n.* part of a circumference. వర్తులమునందలి యొక భాగము (Arc-light = విద్యుద్దీపము)

Arcade', *n.* covered walk arched gallery, a row of arc



Arcade.

---

es ; ప్ర
గుండా

Arch, *n.*
[illegible]
ముఖ్యమై
ఆకా

A'rchae-o
prehist
శాస్త్రము

Ar-cha'ic,
యిప్పుడు

Ar'chaism
గము,
మాట.

Arch'an'ge
ప్రధాన దే

Arch'bis'h
కైస్తవ

Arch'dea'c
ములో ప్ర
వాడు.

Arch'duke
లోని రా

Arched, *a*
with an
విలువం

Ar'che-ol'o
శాస్త్రము

Arch'er, *n.*

Arch'eress,
గించు స్త్రీ

es; ప్రచ్ఛన్న మార్గము; కమానుల గుండా పోయినదారి.

Arch, *n.* కమాను, ధనురాకృతిగా బద్దితీర్చినవంపు; *a* ప్రధానమైన; ముఖ్యమైన; స్వాగత హేతువైన, ఆకర్షణీయమైన, కపటియైన.

A'rchae-ol'ogy, *n.* study of prehistoric remains; పురాతత్వ శాస్త్రము; పురాణవస్తు శాస్త్రము.

Ar-cha'ic, *a.* చాలపాతదైన, యిప్పుడుపయోగింపనిదైన.

Ar'chaism, *n.* ప్రాచీన ప్రయోగము, యిప్పుడు వాడుకలోలేని మాట.

Arch'an'gel, *n.* chief angel; ప్రధానదేవదూత.

Arch'bis'hop, *n.* chief bishop; క్రైస్తవులకు ప్రధాన మతగురువు.

Arch'dea'con, *n.* క్రైస్తవ మతములో ప్రధానగురువునకు రెండవ వాడు.

Arch'duke, *n.* ఆస్ట్రియా దేశములోని రాజకుమారుల బిరుదము.

Arched, *a.* curved, covered with an arch; కమానుగాకట్టిన, విలువంపైన సరంబిగల.

Ar'che-ol'ogy, *n.* పురాతనవస్తు శాస్త్రము.

Arch'er, *n.* bowman; విలుకాడు.

Arch'eress, *n.* ధనుస్సు ప్రయోగించు స్త్రీ.

Arch'ery, *n.* విలువిద్య.

Arch'e-type, *n.* అసలు నమూనా, అసలు స్వరూపము.

Ar'chi-pel'ago, *n.* చిన్న చిన్న దీవులుగల సముద్రము, దీవులగుంపు.

Architect, *n.* శిల్పి.

Ar'chi-tecto'nics, *n.* శిల్పవిద్య.

Ar'chi-tec'ture, *n.* శిల్పశాస్త్రము, వాస్తుశాస్త్రము.

Arch'itrave, *n.* స్తంభపుకొననుండు చిత్రపుపని, రెండు స్తంభములమీద నుండెడి రాతి యడ్డదూలము.

Arch'ive, *n.* place in which public records are kept; ప్రాత దస్తావేజులు పెట్టియుండు ఇల్లు.

Arch'ives, *n.* (*pl.*) ప్రాచీనపు దస్తావేజులు, ప్రాత దస్తావేజులు పెట్టియుండు ఇండ్లు.

Arch'ivist, *n.* పత్రముల రక్షించువాడు.

Arch'way, *n.* కమానుల క్రిందదారి.

Arc'tic, *a.* northern; ఉత్తరపు.

Ard'ent, *a.* fervent, zealous; పట్టుదలగల, ఉగ్రమైన.

Ard'ently, *adv.* మనఃపూర్తిగా, తీవ్రముగా. तीव्रता से: [illegible]

Ard'our, *n.* eagerness; ఆత్రము.

Ard'uous, *a.* difficult, trying; కఠినమైన, కష్టమైన, ప్రయాసమైన.

Are, the *pres. indi. pl.* of be; ఉన్నాము, ఉన్నారు, ఉన్నవి.

A′rea, *n.* extent of surface: inclosure, space; విస్తీర్ణము, చదరపుకొలత, ఆవరణము, స్థలము.

A-re′ca, *n.* పోకచెట్టు.

A-re′na, *n.* ఆటలు; ప్రదర్శనము జరుగుటకై చుట్టును వేదిక అమర్పబడిన రంగస్థలము.

A-rena′ecious, *a.* ఇసుక సంబంధమైన.

A-rena′tion, *n.* వేడి ఇసుక కాపడము.

A-reom′eter, *n.* తరళమితి.

Arg′ent, *n.* వెండి, వెండి వంటిది.

Ar′gentif′erous, *a.* వెండివంటి.

Ar′gent′ine, *a.* వెండివలెనుండెడు

Ar′gil, *n.* కుమ్మరవానిమన్ను.

Ar′gilla′ceous, *a.* కుమ్మరవాని మన్నువంటి.

Ar′gon, *n.* ఒక వాయువు.

Ar′guable, *a.* వాదమున కవకాశము గల.

Ar′gue, *vi.* & *vt.* discuss, reason, persuade by reason; వాదించు, తర్కించు, కారణములు చూపి ఒప్పించు.

Ar′guer, *n.* వాదించెడువాడు.

Ar′gufy, *vt.* వాదించు.

Ar′gument, *n.* summary; వాద ప్రతివాదముల సమీత్తు; తర్కము; కారణము; సంగ్రహము.

Ar′gu-men-ta′tion, *n.* controversy; వాదము, తర్కము.

Ar′gu-men′tative, *a.* disputtious; తర్కించునట్టి.

Ar′id, *a.* dry; ఎండిన.

A-rid′ity, *n.* ఎండిపోయినస్థితి.

A′ries, *n.* మేషరాశి. [తిన్న

Aright′, *adv.* correctly; సరి

A-rise′ *vi.* rise, come or get u rise; happen, occur; లే ఉదయించు, పుట్టు, సంభవించు,

Ar-is′en, *p.p.* of arise.

Ar′is-toc′racy, *n.* ruling bo of nobles; ప్రభువులు.

A-ris′tocrat, *v.* నిరంకుశుడు, గ

A-ri′s-to-cra′tic, }
Ari′s-to-cra′tical, } *a.* నిరంక మైన; ప్ర వుల సంబంధమైన.

Arith′metic, *n.* అంకగణితము.

Ar′ith′met′ical, *a.* అంకగ సంబంధమైన. [జ్ఞా

Ar′ithme-ti′cian, *n.* అంకగ

Ark′, *n.* ప్రళయకాలములో నుం పెద్దవోడ.

Arm′, *n.* చేయి; ఆయుధము; కొ *vi.* ఆయుధ సన్నాహ మొనరు ఆయుధములను పట్టించు. — ఆయుధముపట్టు.

Ar′ma′da, *n.* a fleet of arr ships; యుద్ధపు ఓడలసమూహ

Ar′ma-dil′lo′, *n.* a South A rican animal; నఖమృగ ఘుణము.

Ar-mament′, *n.* military equipment, equipping for war, సైన్యము, యుద్ధసన్నాహము; యుద్ధసామగ్రి.

Ar-mature′, *n.* కవచము.

Arm′-chair, *n.* చేతులుండెడి కుర్చీ.

Arm′ed, *a.* having arms or hands; furnished with weapons, చేతులుగల, ఆయుధములు ధరించిన.

Arme′nian, *n.* ఆర్మీనియా దేశస్థుడు.

Arm′-hole, *n.* చంక.

Arm′istice, *n.* a temporary peace; a stop in fighting, యుద్ధవిరతి; యుద్ధము నిలుపు చేయుట.

Arm′less, *a.* చేతులులేని; ఆయుధములేని.

Arm′let, *n.* చిన్నశాఖ.

Ar-mor, *n.* a coat of mail, కవచము. [వాఁడు.

Arm′orer, *n.* ఆయుధములను చేయు

Arm′orial, *a.* కులబిరుదు సంబంధమైన; కవచము సంబంధమైన.

Arm′ory, *n.* ఆయుధశాల.

Arm′our = Armor.

Arm′-pit, *n.* చంక.

Arms, *n.* (*pl.*) the ensigns of a family, కులబిరుదులు, నిశానులు.

Arm′y, *n.* troops, సేన, దండు.

Ar′oma, *n.* fragrance, సువాసన.

Aromatic, *a.* సువాసననిచ్చెడు.

A-rose′, *pt.* of arise.

A-round′, *prep.* & *adv.* on all sides of. చుట్టుప్రక్కల; అన్నివైపులను.

A-rouse, *vt.* నిద్రలేపు; ప్రేరేపించు; మేల్కొలుపు.

Ar′rack, *n.* spirituous liquor, సారాయి.

Ar-raign′, *vt.* accuse, తప్పుమోపు.

Ar-raign′er, *n.* తప్పుమోపువాఁడు.

Ar-raign′ment, *n.* accusation, నేరము వేయుట.

Ar-range′, *vt.* prepare, సవరించు; వరుసప్రకారముంచు; చక్కఁబఱచు, సిద్ధము చేయు; *vi.* సిద్ధమగు.

Ar-range′ment, *n.* placing in proper order: settlement, preparation, ఏర్పాటు, క్రమము, పరిష్కారము, సిద్ధము.

Ar′rant, *a.* downright; unmitigated outlawed roving, దుష్టమైన, చెడ్డ, వట్టి అబద్ధాలకోరు.

Ar-ray′, *n.* order of battle; dress.—*vt.* వ్యూహము, దుస్తు, వ్యూహముపన్ను, దుస్తులుధరించు.

Ar-rear′, *n.* balance still due, మిగత, నిలువబాకి.

Ar-rest′, *vt.* నిలుపు, అడ్డగించు, పట్టుకొను, నిర్బంధించు. *n.* పట్టుకొనుట; నేరస్థుడని నిర్బంధించుట.

Arrest′able, *a.* ఆపదగిన.
Arresta′tion, *n.* ఆపుట.
Arrestm′ent, *n.* ఆపుట.
Arride′, *vt.* సంతోషపెట్టు.
Ar-riv′al, *n.* coming, reaching, చేరుట, ప్రవేశము, రాక.
Ar-rive′, *vi.* come, reach. (*vt.*) *arrive at.* వచ్చిచేరు, ప్రవేశించు.
Ar′rogance *n.* overbearing; దాంభికముగల; గర్వముగల.
Ar′rogant, *a.* proud, గర్వముగల.
Ar-rogate, *vt.* claim unduly. కోరు, అర్హతలేని దాని కాసించు.
Ar-rogation, *n.* తన అర్హతకంటె హెచ్చువహించుకొనుట.
Ar′row, *n.* dart. బాణము,
Ar-row-root′, *n.* పాలదుంప; నీటిలో నుడుక బెట్టి రోగుల కాహారముగా నిచ్చెడి పశ్చిమ భారతీయ వనమూలిక.
Ar′senal, *n.* ఆయుధశాలతో కూడిన [ప్రభుత్వ భవనము.
Ar′senic, *n.* పాషాణము.
Ar-senical, *a.* విషసంబంధమైన.
Ar′senious, *a.* విషసంబంధమైన.
Ars′on, *n.* wilful setting fire of property, ఇళ్లు సామానులు వగైరా తగుల బెట్టుట.
Art′, *n.* కళ, విద్య, శిల్పము; పనితనము, (జ్యోతిషము) చిత్రములు వ్రాయుట మొదలగు కళలలో నొకటి, ఉన్నావు, అయియున్నావు.
Ar′tery, *n.* రక్తనాళము; మార్గము లేక రస్తా.
Art′ful, *a.* skilful, knack, cunning, strategy, చమత్కారముగల; నేర్పుగల. चमत्कारपूर्ण,
Art′fully, *adn.* నిపుణతగా, చమత్కారముగా; కుయుక్తిగా.
Art′fulness, *n.* కుయుక్తి, మోసము.
Ar′thritis, *n.* కీళ్ల నొప్పులతో వచ్చెడి వ్యాధి.
Ar′tichoke, *n.* ముల్లంగిదుంప.
Ar′ticle, *n.* వస్తువు; వ్యాసము; పత్రికకు వ్రాయువిషయము; ఇంగ్లీషు వ్యాకరణములో నొక భాగము.
Ar′-tic′ular, *a.* కీళ్లసంబధమైన.
Ar-tic′ulate, *a.* speak distinctly; స్పష్టముగా ఉచ్చరింపబడెడి, స్పష్టముగా పలుకు.
Ar-tic′u-la′tion, *n.* ఉచ్చారణ, pronunciation.
Ar′tifice, *n.* device, craft, cunning, trick, ఉపాయము, తంత్రము, యుక్తి. उपाय, [illegible]
Ar′tif′icer, *n.* శిల్పి; కల్పించువాడు; మంచిపనివాడు.
Ar′ti-fi′cial, *a.* made by man, కల్పితమైన, మనుష్యకృతమైన.
Ar-til′lery, *n.* cannon, ఫిరంగులు.
Ar′tisan, Art′ist, *n.* mechanic; handcraftsman. పనివాడు, శిల్పి, చిత్రకారుడు; రసికుడు.

Art′less; *a.* guileless; simple, కల్ల కపటములు తెలియని.

Art′ware, *n.* శిల్పపుపనులు; చిత్రవస్తువులు.

As, *conj. & adv.* when, while; వలె, ప్రకారము, అప్పుడు, కనుక, because, since. *as to* = గుఱించి, *as usual* = వాడుక ప్రకారము, ఎప్పటివలెనే. *easy as it is* = సులభమైనప్పటికిని, *as it is easy* = అదిసులభము కాఁబట్టి, *as yet* = ఇంకను, *as far as* = వఱకు, *as well as* = కూడ. *do as you promise* = వాగ్గత్తముచేయు ప్రకారము నడచుకొను.

As′a-foet′ida, *n.* ఇంగువ. [నార.

As-bes′tos, *n.* నాడఱాయి, ఱాతి

Ascar′idae, *n.* కడుపులోని చిన్న ప్రేవులలోచేరిన క్రిములు. [పోవు.

As-cend′, *vi. & vt.* ఎక్కు, పైకి

As-cend′ance, } *n.* హెచ్చు, ప్రాబల్యము.
As-cendancy, }

As-cend′ant, *a.* rising, predominant. ఉచ్ఛస్థమైన; ప్రధానమైన.

As-cen′sion, As-cent′, *n.* ఎక్కుట, పైకి, ఎక్కుడు.

As′cer-tain′, *vt.* find out; determine, కనుఁగొను, నిజము తెలిసికొను, నిశ్చయించు.

As′certai′nable, *a.* గట్టిగా తెలిసికోదగిన.

As′cer-tain′ment, *n.* ఖండితముగా కనుగొనుట; తెలిసికొనుట.

As-cet′ic, *n.* వనవాసి; సన్న్యాసి; సర్వసంగ పరిత్యాగి; *a.* విరాగియైన, కోరికలు వదలిన.

As-cet′icism, *n.* సన్న్యాసము, వైరాగ్యము.

As-crib′able, *a.* ఆరోపించదగిన.

As-cribe′, *vt.* ఆరోపించు, attribute.

As-crip′tion, *n.* ఆరోపణము, attribution.

Ash′, *n.* ఒకానొక చెట్టు.

As-hamed′, *a.* feeling shame, సిగ్గుపడిన, లజ్జపొందిన.

Ash-es, *n. pl.* బూడిద.

A-shore′, *adv.* = గట్టున, ఒడ్డున, దరికి.

Ash′y, *a.* బూడిదవంటి, పాలిపోయిన.

Ash′lar, *n.* square cut masonry work, చతురస్రముగా మలచిన రాయి,

A-side′, *adv.* to or one side: away, apart, words spoken aside, ప్రక్కకు, ఓరగా; ఆత్మగతముగా.

As′inine, *a.* stupid; of or like an ass; గాడిదవంటి.

Ask, *vt.* request, beg; enquire of, question, interrogate, అడుగు, కోరు, అపేక్షించు, విచారించు, అడుగు, ప్రశ్నించు.

A'skance', A-skant', *adv.* sideway, view with suspicion or disapproval, అనుమానముతో చూచు; ఓరగా; ప్రక్కగా; అసమ్మతితో చూచు.

Askew, *adv.* వంకరగా, మార్గముగా.

Aslant, *a.* వంకరటింకరగా; ఏటవాలుగా.

A-sleep', *adv.* in sleep, నిద్రమైకమున, నిద్రించుచు.

A-slope', *adv.* slopingly, ఏటవాలుగా.

Asp', *n.* కట్లపాము.

As'pect, *n.* look; expression; way a thing presents itself ఆకారమున కనబడురీతి; అవస్థ, దశ.

Asp'en, *n.* వృక్షవిశేషము, ఒక విధమైన పొడుగుపాటి చెట్టు.

Asper'ity, *n.* bitterness, మొరటుతనము; నిష్ఠురము.

As-perse', *vt* ఇతరుల దోషములెంచు, నేరములు మోపు.

As-per'sion, *n.* దూషణ.

As-per'sive, *a.* దోషసంబంధమైన.

As'-phalt *n.* ఒకవిధమైనబంక.

As-phaltic, *a.* బంకగానున్న.

Asphyx'ia, *n.* శ్వాసస్తంభనము, ఊపిరాడనీయక చంపుట.

Asphyx'iation, *n.* suffocation; ఊపిరాడకపోవుట; శ్వాసావరోధము.

As-pir'ant, *n.* candidate, ఆశించువాడు.—*a.* ఆశించెడి.

As'pi-ra'tion, *n.* ambition, desire, వాంఛ, కోరిక, ఆపేక్ష.

As-pire' *vi.* అపేక్షించు; వాంఛించు, కోరు.

As-pir'ing, *a.* ఆశపడుచు, కోరుచు.

A'squint', *adv.* with a squint, obliquely, మెల్లచూపుగా.

Ass, *n.* గాడిద.

As'safoet'ida, *n.* ఇంగువ.

As'sail, *vt.* attack; ముట్టడించు; ఎదిరించు.

As'sailable, *a.* ముట్టడింపదగిన.

As'sail'ant, *a.* పైబడువాడు.

As'sailment, *n.* ముట్టడి.

As'sas'sin, *n.* murderer; one who is hired to murder, చంపుటకు రహస్యముగా నియోగింపబడినవాడు; హంతకుడు. యితరులచే నియుక్తుడై రహస్యముగా చంపినవాడు.

As'sas'si-na'tion, *n.* murdering by secret assault, పైబడి చంపుట, ఘాత, రహస్యముగా.

As-sas'sina-tor, *n.* ఘాతకుడు.

As'sault', *n.* హఠాత్తుగానెదుర్కొనుట.

As-say', *n.* test the purity of a metal: వన్నెపరీక్షించు, మచ్చుచూపు; *vt.* లోహపరీక్షనిర్ణయించు.

As-sem'blege, *n.* collection; assembly, సమూహము, గుంపు; సభ.

As-sem'ble, *vt.* put together, సమావేశమగు, గుంపుగాగూడు, సమకూర్చు, చేర్చు.

As-sem'bly, *n.* collection of persons, meeting, సమూహము, సభ.

[illegible]

As-sent', *n.* consent, అంగీకారము, ఒప్పుదల, సమ్మతి.—*vi.* సమ్మతించు, ఒప్పు.

As-sent'ient, *n.* అంగీకారముకలది.

As-sert', *vt.* నిశ్చయముగా చెప్పు; ప్రమాణముచేయు.

As-sertion, *n.* affirmation; నిశ్చయింపబడినది.

As-sess', *vt.* fix the amount of tax, fine etc., estimate the value (of property or income) for taxation, పన్ను విధించు; పన్ను విధించుటకై మదింపు వేయుట, విలువకట్టుట.

As-sess'ment, *n.* పన్ను; సుంకము, tax.

As-sess'or, *n.* పన్నులువేయువాఁడు.

As'sets, *n. pl.* property, ఆస్తి.

As-sev'erate, *vt.* declare solemnly, ప్రమాణము చేసిచెప్పు.

As'sev'er-a-tion. *n.* సత్యముగాఁ చెప్పుట.

As-si-du'ity, *n.* constant attention, careful and steady attention, diligence, మనోనివేశము, శ్రద్ధ ఆసక్తి, తత్పరత.

As-sid'uous, *a.* diligent, శ్రద్ధగల, ఓపికగల, ఆసక్తిగల.

As-sign', *vt.* appoint; transfer, నిర్ణయించు, నియమించు, ఇచ్చివేయు.

As-sign-ee', *n.* పుచ్చుకొనవలసిన, దస్తావేజు ఫలితము పొందదగినవాడు.

As-sign'ment, *n.* ఒప్పగింత; ఇచ్చుట; నిర్ణయము.

As-sign-or', *n.* దస్తావేజు వ్రాసియిచ్చినవాడు.

As-sim'ilate, *vt.* absorb; digest; సమీకరించుట, ఒకే స్వభావము కలుగునట్లొనర్చు; పోయినట్లు చేయు; జీర్ణించుకొను.

As-sim'ila'tion, *n.* సమానమొనర్చుట, జీర్ణించుకొనుట.

As-sim'ilative, *a.* జీర్ణముచేసికొనెడు, సమానపఱచెడు.

As-sist', *vt.* help. *& vi.* సహాయపడు, గుమస్తా.

As-sist′ance, *n.* తోడ్పాటు; ఉపకారము.

As-sist′ant′ *n.* helper. సహాయుడు, గుమస్తా.

Assize, *n.* trial for decision of questions of fact; periodical country sessions for administration of civil and criminal justice, కొలతలు, ధరలు తూనికలు, మొదలగునవి, సరి చూచుటకు యేర్పడిన సభ.

Assizer′, *n.* కొలతలు, తూకములు, ధరలు నిర్ణయించు అధికారి.

As-so′ciate, *vt.* join, unite; సహవాసముచేయు, కలియు; *n.* partner, companion; సహవాసి, స్నేహితుడు, భాగస్థుడు.

As-so′ci-a-tion, *n.* company, a society; సహవాసము, సభ.

As-sort′, *vt.* classify; తరగతులుగా ఏర్పఱచు.

As-sort′ment, *n.* classification, తరగతులు వేరుపరచుట.

As-suage′, *vt.* soothe, appease; ఉపశమింపజేయు, శాంతిపరచు.

As-sua′sive, *a.* ఉపశమనకరమైన.

As-sume′, *vt.* take for granted; take upon oneself; suppose, put on; లేనిది తెచ్చిపెట్టుకొను, భారమువేసికొను, పూనుకొను, తలచు, అనుకొను; ఊహించు.

As-sum′ing, *a.* అహంకారియైన, గర్వియైన.

As-sump′tion, *n.* వహించుట, పూనుట, ఊహించుట.

As-su′rance, *n.* confidence; assuring, certainty, నమ్మిక, నమ్మించుట, నిశ్చయము.

As-sure′, *vt.* convince, satisfy, నమ్మించు; పూచీపడు. [ముగా.

As-sur′edly, *adv.* రూఢిగా, నమ్మక

As-terisk, *n.* A mark of reference, నక్షత్రపుగుర్తు *

As′terism, *n.* స్థిరమైన నక్షత్రసమూహము.

Astern, *adv.* & *a.* towards the rear of a ship, ఓడ వెనుకతట్టున.

Asth′ma, *n.* a disease that causes difficulty in breathing, ఉబ్బసము; శ్వాసకోసము.

Astig′matism, *n.* a defect in the eye that makes objects look indistinct, చత్వారము, నేత్రరోగము. नेत्ररोग

A-stir′, *adv.* & *a.* in motion, on the move, out in excitement, సంచలనముగా, సంచలనముగల.

As-ton′ish, *vt.* amaze, surprised; అచ్చెరువు, విస్మయము గలిగించు; అక్కజము గొలుపు.

As-ton'ishing, *a.* అక్కజమైన, ఆశ్చర్యమైన, విస్మయమైన.

As-ton'ishment, *n.* wonder, ఆశ్చర్యము; అద్భుతము.

As-tound, *vt.* overwhelm with amazement, దిగ్భ్రమపరచు. అత్యాశ్చర్యపరచు.

Astrad'dle, *adv.* & *pred.* *a.* కాళ్లు పంగటించుకొని.

As'tragal, *n.* స్తంభవలయము; ఫిరంగి ముఖమున ఉండేవలయము.

As'tral, *a.* నక్షత్రసంబంధమైన.

As-tray, *adv.* మార్గమువదలిన; తప్పుదారిపట్టిన.

A-stride', *adv.* with legs wide apart or one on each side; across, కాళ్లు ఒకదాని కొకటి దూరముగా బెట్టుకొని; కాళ్లు పంగటించుకొని.

As-trin'gency, *n.* ఒగరు.

As-tringent, *a.* *n.* binding, contracting, ఒగరైన, మలముతోపడు చీము. మొ. వానిని కట్టెడు గుణము గల. ఒగరైన మందు.

Astro'labe, *n.* సూర్యచంద్రాదుల ఎత్తు వెడల్పులను కొలుచుటకు వెనుకటి కాలములో నుపయోగింపబడిన సాధనము.

As.tro'l'oger, *n.* జ్యోతిష్కుడు, ఫలశాస్త్రజ్ఞుడు.

As-tro'logical, *a.* జ్యోతిషశాస్త్ర సంబంధమైన.

As-tron'omer, *n.* జ్యోతిషశాస్త్రము తెలిసినవాడు; సిద్ధాంతి.

As'tro-nom'ical, *n.* జ్యోతిషశాస్త్ర సంబంధమైన.

As-tron'omy, *n.* science of heavenly bodies.

As-tute', *a.* shrewd; crafty, clever, సూక్ష్మబుద్ధిగల; చురుకైన బుద్ధిగల.

As-tut'ely, *adv.* సూక్ష్మబుద్ధికలదిగా.

As-tute'ness, *n.* సూక్ష్మబుద్ధి.

As-un'der, *adv.* separate, ప్రత్యేకముగా; విడిగా, దూరముగా.

A-sy'lum, *n.* a home for the care of the insane, blind or other classes of unfortunate persons, శరణాలయము; ఆశ్రయము; రక్షకస్థానము.

At, *prep.* near; in; on; towards; according to the rate of. వద్ద, అందు, వైపు, చొప్పున, *at all* = ఎంతమాత్రమును. *at least* = కనీసపు పక్షమున. *at night* = రాత్రియందు. *at any rate* = అట్లైనను, మెట్టుకు. *at the rate of* = చొప్పున, వంతున.

At'avizm, *n.* తల్లిదండ్రులను గాక పూర్వీకులను పోలియుండుట.

Ate, *pt.* of *eat.* తినెను.

A'theism, *n.* నాస్తికమతము; పాషండమతము.

A'theist *n.* unbeliever in the existence of God. నాస్తికుడు, దేవుఁడు లేఁడనువాఁడు.

A'the-is'tic, *a.* దేవుఁడులేఁడనెడు.

A-th'e-ne'um, *n.* పుస్తకములును వార్తాపత్రికలును పలువురు చేరి తెప్పించుకొని చదివెడుస్థలము.

A-thirst', *a.* thirsty, దాహముగల.

Ath'lete, *n.* one trained to physical exercises or contests of strength, జెట్టి, మల్లుఁడు.

Ath'let'ic, *a.* strong; ధృఢగాత్రుఁడైన, కసరత్తు లేక సాముసం.

Ath-let'ics, *n.* సాము, కసరత్తు.

A-thwart', *prep.* గుండా.—*adv.* అడ్డముగా, across.

A-tilt', *adv.* ఒరగి, ఓరగావ్రాలి.

At'las, *n.* volume of maps, దేశపటముల పుస్తకము.

At'mos-phere, *n.* gaseous envelope that sourrounds the earth, వాయుమండలము.

At'mos'pher'ic, *a.* airy. వాయు సంబంధమైన,

At'mos'pher'ical, *n.* వాయువు సంబంధమైన.

At'om, *n.* body too small to be divided; ultimate particle of matter, పరమాణువు.

Atom-bomb, *n.* & *v.* Atomize; reduce; అణ్వస్త్రము, పాడు చేయు, అణువులు చేయు.

Atom-ic, *a.* అణువు సంబంధమైన.

At-om'ize, *vt.* అణువువలె చేయు.

A-tone', *vt.* to make amends; to expiate, నష్టపరిహారమిచ్చు, చేసిన అపకృతికి పరిహారము చేయు.

A-tone'ment, *n.* expiation, పాపపరిహారము; ప్రాయశ్చిత్తము చేయు.

Aton'ic, *a.* & *n.* స్వరహీనమైన, స్వరహీనమైనది.

A-top', *adv.* పైని, మీది.

A-tro'cious', *a.* extremely cruel or wicked, మిగుల క్రూరమైన.

A-tro'cious'ness, *n.* దుర్మార్గత.

A-troc'ity, *n.* wickedness; cruel deed, దుర్మార్గము, క్రూరకృత్యము.

A-t'rophy, *n.* అవయవదుర్బలత్వము వలన పుష్టిలేక పోవుటచే క్షీణించుట.

At-tach', *vt.* affix; distrain, అ కించు; అంటించు; చేర్చు, జప్తి చేయు.

At-tach'e', *n.* రాజదూత యొక్క సహాయకారుడు, ప్రతినిధియొక్క సహాయకారుఁడు.

At-tached', *a.* అంటించబడిన.

At-tach'ment, *n.* affection; స్నేహము, ప్రేమ, జ్ఞప్తి.

At-tack′, *vt.* & *n.* assail, assault, పైఁబడు.

Crip'pled, *a.* కుంటి, సొట్ట, వికలాంగ

Cri'ses, *n. pl.* of Crisis.

Cri'sis, *n.* time of danger or anxious waiting, సంకట సమయము, సందిగ్ధదశ, చిక్కు, ప్రమాదము.

Crisp, *a.* hard & thin; breaking easily; fresh, sharp and clean; curly and wiry; పెళుసైన, స్పష్టమైన, సున్నితమైన, చుట్లుచుట్లుగా చుట్టుకొనిన.

Cri-te'ria, *n. pl.* లక్షణములు, గుఱుతులు.

Cri-te'rion, *n.* standard of judgment, rule, test, లక్షణము, ప్రమాణము, గుర్తు, పరీక్ష.

Crit'ic, *n.* విమర్శకుడు, గుణదోషములను వెలిబుచ్చువాడు.

Crit'ical, *a.* గుణదోషవివేచనతో గూడిన, సందిగ్ధమైన.

Crit'ically, *adv.* సూక్ష్మదృష్టితో, పరిష్కారముగా.

Crit′icise, *vt.* విమర్శించు, ఆక్షేపించు, తప్పొప్పులు వెలిబుచ్చు.

Crit′icism, *n.* విమర్శ, ఆక్షేపణ.

Cri-tique′, *n.* a critical essay, విమర్శతోకూడిన వ్యాసము.

Croak, *n.* slang, (కప్పలు) కూయు, మూలుగు, గొణుగు, మరణించు. —*n.* కప్పకూత.

Crochet, *n.* కొంకిసూదులతో అల్లుట.

Crock′ery, *n.* పింగాణి పాత్ర సామాను.

Croc′odile, *n.* మొసలి.

Cro-cus, *n.* కుంకుమపూవు, కేసరి.

Croft, *n.* small enclosed field, కంచెవేసిన చిన్నపొలము.

Crone, *n.* old woman, ముసలిస్త్రీ, అవ్వ.

Crony, *n.* very close friend.

Crook, *n.* వంకర, దోటీ, తంత్రము.

Crook′ed, *a.* వంకరయైన, వక్రమైన.

Crook′edly, *adv.* వంకరగా, వక్రముగా.

Crook′edness, *n.* వక్రత, వంగుట.

Crop′, *n.* పైరు, పంట.—*vt.* కొనలు కత్తిరించు, కోయు.

Crop′ful, *n.* పూర్ణముగానుండిన.

Crop′sick, *a.* అధికముగాతిని సంకటపడుచున్న, మిక్కుటముగా తినిన.

Crore, *a.* కోటి, నూఱులక్షలు.

Cro′sier, *n.* ఆర్చిభిషప్పులు (పాదిరి పూజారులు) నడుచునప్పుడు
దరనుంచుకొనియెడు శిలువ
ర్చబడిన క్రీస్తు చిహ్నముగల
డము, వంకరకఱ్ఱ, కొక్కెము.

Cross, *n.* hindrance, mixi
of breeds; క్రైస్తవమత చి
మగు శిలువ, కష్టము, విఘ్న
భంగము, సంకరజాతి.—*vt.* dr
a line across, oppose,
ముగా గీతగీయు, ఎదురించు, దా
—*a.* in a bad temper,
మైన, కోపముగా నుండెడు,
సరమైన, వికటస్వభావముగల.

Cross′bow′, *n.* ఒకవిధమైన వి

Cross′breed′, *n.* hybrid, సం
జాతి.

Cross′cut, *n.* అడ్డదారి, దగ్గరదా

Cross′-demand, *n.* ఎదురుకో

Cross′-ex-am′i-na-tion, *n.*
ప్రశ్నలువేసి పరీక్షించుట, కోర్టులో
సాక్షిని విచారించుపద్ధతి.

Cross′-examine, *vt.* ఎదుటి క
వాని సాక్షిని ప్రశ్నలు అడుగు.

Cross′-eye, *n.* మెల్లకన్ను.

Cross′-grained, *a.* వక్రబుద్ధిగల

Crossing, *n.* దారులుకలియుచో
కూడలిప్రదేశము.

Cross′-legged, *a.* వంకరకాళ్లుగల
పద్మాసనముగా కూర్చున్న.

Cross′ly, *adv.* అడ్డముగా,
ముగా.

Cross'ness, *n.* చిఱచిఱలాడెడు గుణము.

Cross'-purposes, *n.* పరస్పరవిరుద్ధమగుపనులు.

Cross'-ques'tion, *vt.* అడ్డుప్రశ్నలడుగు.

Cross'way, *n.* అడ్డుత్రోవ, అడ్డుదారి.

Cross'-way'road, *n.* కూడలిరోడ్డు.

Cross'wise', *adv.* across, అడ్డముగా.

Crota'laria, *n.* గిలిగింతచెట్టు, గిలగిలచెట్టు.

Crotch, *n.* ఎగిరిదూకుటకు ఊతగానుండెడి పంగలకర్ర.

Crotch'et, *n.* a perverse whim, పిచ్చి అభిప్రాయము, దురభిమానము.

Crotch'ety, *a.* whimsical, పిచ్చియభిప్రాయములు గల, దురభిమానము గల.

Cro'ton, *n.* నేపాళము, ఒకవిధమైన ఉష్ణదేశపు మొక్కజాతి.

Crouch, *vi.* bend down, ముందుకు వంగు.

Croup, *n.* గుఱ్ఱముయొక్క వెనుకటి భాగము, కింకవాయువు అను బిడ్డలకువచ్చు రోగము.

Crow, *n.* కాకి, కోడికూత.

Crow'bar, *n.* గునపము, గడ్డపార.

Crowd, *n.* గుంపు, క్రిక్కిరిసియుండుట.—*vi.* గుంపుకూడు, క్రిక్కిరియు.

Crown, *n.* కిరీటము, ప్రభుత్వము, ఒకనాణెము, కొండశిఖరము.—*vt.* put a crown on; పట్టాభిషేకముచేయు, కిరీటముపెట్టు.

Crowned, *a.* పట్టాభిషిక్తుడయిన, కిరీటము ధరించిన.

Crown-glass, *n.* శ్రేష్ఠమైన అద్దము.

Crown'-post', *n.* king post, ఇంటియొక్క పెద్దస్తంభము.

Cro'zier, *n.* వంకరకఱ్ఱ, కొక్కెము.

Cru'cial, *a.* very important, critical, decisive, మిక్కిలి ప్రాధాన్యముగల, నిశ్చయకరమైన.

Cru'cible, *n.* లోహములను కరిగించెడు మూస, కుండ.

Cru'cifix, *n.* క్రీస్తును శిలువపై మేకులు దిగగొట్టినట్లున్న ప్రతిమ.

Cru'ci-fix'ion, *n.* మ్రానుపైబెట్టి మేకులుకొట్టి చంపివేయుట.

Cru'ciform, *a.* క్రైస్తుమత చిహ్నాకారముగల.

Cru'cify, *vt.* మ్రానుపైబెట్టి చీలలుకొట్టు.

Crude, *a.* in a raw state, rough, unfinished, అపరిపక్వమైన, వగరుగానున్న, ముతకగానున్న, అపరిష్కృతమైన, అనాగరికమైన.

Crudely, *adv.* మోటుగా, అనాగరికముగా.

Crude′ness, } *n.* మోటుతనము,
Cru′dity, } ముతుకతనము.

Cru′el, *a.* causing pain, నొప్పి కలిగించెడి, క్రూరమైన,కఠినహృదయముగల.

Cru′elly, *adv.* క్రూరముగా, నిర్దయగా.

Cru′elty, *n.* క్రౌర్యము, నిర్దయ.

Cru′et, *n.* ఒకమాదిరిబుడ్డి, కొంచెము దూరముపోవు సముద్రయాత్ర, యుద్ధపు ఓడ, దొంగల ఓడ మొదలగునవి సముద్రముపైని కొంచెము దూరముపోవుట.—*vi.* సముద్రముపైని ఓడ సంచరించు, కొంచెము దూరము పోయివచ్చు.

Cruise, *n.* కొంచెముదూరము పోవు సముద్రయాత్ర.—*vi.* సముద్రముపైని ఓడ కొంతదూరము పోయివచ్చు.

Cruis′er, *n.* an armed vessel, యుద్ధపుటోడ.

Crum, } *n.* రొట్టెముక్క, రొట్టె
Crumb, } యొక్క మెత్తనిభాగము.

Crum′ble, *vt.* నలిపి పొడిచేయు. —*vi.* molder, పొడియగు, పొడి పొడిగా రాలు.

Crum-bl′ing, *a.* పడిపోవుచున్న.

Crum′pet, *n.* వెన్నతో తయారు చేయు తినుబండారము.

Crum′ple, *vt.* crush together, నలిపివేయు, నులిమివేయు—*vi.* నలుగు, ముడుతలుపడి చెడిపోవు.

Crunch, *vt.* crush noisily wi teeth, కఱకఱనములుచు శ చేయు, పండ్లు పటపటకొరుకు, పండ్లతో కఱకఱనములు శబ్ద

Crup′per, *n.* జీనిలోనుండి గు తోకకు తగిలించెడు తోలువా

Cru′ral, *a.* pert. to the leg thigh, కాలి సం.

Cru-sade′, *n.* క్రైస్తవులు ఒకా కాలమందు చేసిన దండయాత్ర.

Cru-sad′er, *n.* క్రైస్తవులు చే దండయాత్రలో చేరినవాడు.

Cruse, *n.* నున్నని గాజుగిన్నె.

Crush, *vt.* squeeze toget violently, నలుగగొట్టు, చి గొట్టు, రసముపిండు, పొడి చేయు, శత్రువును హతమా —*n.* పానీయము, రసము.

Crust, *n.* a hard outer par bread; outer surface of thing, రొట్టెపైభాగము,ఒకవస్తు యొక్క ఉపరభాగము.

Crus-t′acean, } *a.* గుల్ల గా
Crus-t′aceous, }

Crust′y, *a.* గట్టి, గట్టిదైన భాగము గల.

Crutch, *n.* చంకకఱ్ఱ, కుంటి చంకక్రింది కఱ్ఱ.

Crux, *n.* essential part, important point, diff point to explain,

ప్రాధాన్యము గల భాగము, క్లిష్ట సమస్య.

Cry, *vi.* బిగ్గరగా నఱచు, పెద్దగా ఏడ్చు, కేకవైచు.—*n.* అఱుపు, ఏడ్పు, కేక.

Cry'ing, *n.* మొఱ, ఏడ్పు.—*pa.* calling for notice, ఏడ్చుచున్న.

Crypt, *n.* underground room, a vault, గోరి, పీనుగును పాతు గొయ్యి, భూగర్భమునందలి గది.

Cryp'tic, **Cryp'tical**, *a.* hidden, secret, రహస్యమైన, గూఢమైన.

Cryp'tograph, *n.* గూఢలిపి.

Crys'tal, *n.* very clear glass, clear transparent mineral, స్ఫటికము, అద్దమువలె నిర్మలమైనది, ఉప్పు, పంచదార మొదలగునవి కరగి ఘనీభవించిన ఫలకరూపము.

Crys'talline, *a.* pure, transparent, స్ఫటిక సం., నిర్మలమైన, స్వచ్ఛమైన.

Crys'talli-za'tion, *n.* స్ఫటికమువలె గడ్డకట్టుట.

Crys'tallize, *vt. & vi.* form into crystals; to become definite, ఘనీభవించు, స్వరూపము లేక ఆకార మేర్పడు, స్పష్టపడు, విశదపడు.

Cub, *n.* పులికూన, సింహపుపిల్ల; బాలభట సంఘములో ఒక చిన్న తెగ.

Cube, *n.* నిడివి, వెడల్పు, ఎత్తు, దళము లేక లోతు; ఈ మూడు కొలతలును సమానముగా గల ఆకారము.

Cubeb, *n.* తోక మిరియములు, చలవ మిరియములు.

Cub-root, *n.* ఘనమూలము.

Cu'bic, **Cu'bical**, *a.* నిడివి, ఎత్తు, వెడల్పు, లోతు సరిసమానమైన ఘనపరిమాణము గల.

Cubit, *n.* మూర, మూరెడు.

Cuck'old, *n.* లంజరికము చేయు భార్య కలవాడు.

Cuck'oo, *n.* కోకిలజాతిలో చేరిన పక్షి.

Cu'cumber, *n.* దోసకాయ.

Cud, *n.* పశువులు నెమరుకు తెచ్చుకొనెడు మేత.—*vt.* నెమరు వేయు.

Cud'dle, *vt.* కౌగలించు, ఆలింగనము చేయు.

Cuddy, *n.* గాడిద, మూర్ఖుడు, పడవలో క్రిందనుండు పెద్దగది, పడవలోని భోజనము చేయు గది.

Cudg'el, a short thick stick, used as a weapon, a club, దుడ్డుకఱ్ఱ.

Cue (క్యూ), *n.* a hint as to what one should do, ఒక సూచన. బిల్లియర్డ్సు ఆటలో ఉపయోగించు

సాకటాక్ష; నాటకపాత్రలకు మాటలు జ్ఞాపకము చేయుటకై చేయు సైగ.

Cuff, *vt.* hit with the hand, slap, ముష్టితో పొడుచు, చేతితో చఱచు.— *n.* చేతి చొక్కాబొత్తము, గుండీ.

Cui-rass′, *n.* piece of armour, రొమ్మును, వీపును కాపాడు కవచము. [కొనిన సిపాయి.

Cui′ras-sier′, *n.* కవచము వేసి

Cui′sh, *n.* తొడలకు వేసికొను కవచము, మంఖుణము.

Cui′sine, *n.* వంటసరంజాము, వంట చేయువిధము.

Cu′linary, *a.* వంటసంబంధమైన.

Cull, *vt.* to pick out, select, ఏరుకొను, ఏర్పరించు, మంచివిగైకొని చెడ్డవి వదలు.—*n.* వదలివేసిన వస్తువు, పరిపారవేసిన వస్తువు.

Cul′minate, *vi.* to reach its highest point; come to a climax, తన ఉన్నతపదవికి స్థితికి వచ్చు, చరమావస్థకు వచ్చు.

Cul′mi-na′tion, *n.* ఉచ్చస్థానమునకు అనగా ఆకాశమధ్యమునకు వచ్చుట, ఉన్నతస్థితిని బొందుట.

Cul′pa-bil′ity, *n.* guilt, నేరము, అపరాధము, తప్పిదము.

Cul′pable, *a.* blameworthy, దూషింపదగిన, నేరారోపణచేయదగిన. [నేరస్థ

Cul′prit, *n.* criminal, అపరా

Cult′, *n.* a system of religio worship, ఒక మతవిధాన ఆచారము, పూజాపద్ధతి.

Cul′tivable, *a.* సాగుచేయదగిన.

Cul′tivate, *vt.* వ్యవసాయముచేయు, కృషిచేయు, సాగుచేయు.

Cul′ti-va′ted, *pa.* దున్నబడి సాగుచేయబడిన.

Cul′ti-va′tion, *n.* tillage agriculture, study, cultur కృషి, వ్యవసాయము, సేద్య సాగు, పరిజ్ఞానము, విద్యావ్యా గము.

Cul′ti-va′tor, *n.* tiller, hu bandman, farmer, కా రయితు, సేద్యగాడు.

Cul′ture, *n.* a taste of ma ners, taste and intellect development, పరిజ్ఞానము, నా రికత, సంస్కృతి.

Cul′tured, *a.* disciplined, w educated, విద్యావ్యాసంగ పరిష్కృతమైన, సంస్కృతి గల

Cul′vert, *n.* తూము, చిన్నవంతె

Cum′bent, *a.* వంగియున్న.

Cum′ber, *vt.* hinder, అడ్డగించ భారముచేయు.

Cum′bersome, *a.* hard manage, troublesome, clu

sy, భారమైన, చిక్కు పెట్టెడి, కష్టము కలిగించెడి, అదుపులో నుంచుటకు వీలులేని.

Cum'brance, *n.* burden, impediment, భారము, తొందర, ఆటంకము.

Cum'brous, *a.* burdensome, clogging, impending, బరువైన, ఆటంకకరమైన; తొందర కలుగఁజేసెడు.

Cum'in, } *n.* జీలకఱ్ఱ, జీరకము.
Cum'min, }

Cu'mulate, *vt.* heap together, ప్రోగుచేయు.

Cu'mu-la'tion, *n.* heaping together, ప్రోగుచేయుట.

Cu'mulative, *a.* increasing by additions, కుప్పగూర్చెడి. *cumulative argument*= అంతకంతకు హెచ్చెత్తిన వాదన, *cumulative medicine* = గుణములను బట్టి యమర్చిన ఔషధము. *cumulative punishment* = దండన యేర్పాటుచేసిన శిక్ష.

Cuneform, *n.* wedge-shaped writing, పురాతనమగు పర్షియను, అస్సీరియను, వ్రాతపద్ధతి, లిపి.

Cun'ning, *a.* skilful, clever in deceit, ఉపాయముగల, యుక్తిగల; మోసగించెడి. —*n.* కపటము, వంచన.

Cun'ningly, *adv.* కపటముగా, టక్కుగా.

Cup, *n.* గిన్నె, పాత్ర.

Cup'bear'er, *n.* వడ్డించు పరిచారకుడు.

Cup'board. *n.* బీరువా.

Cu'pel, *n.* లోహములను కరగించెడు మూస.

Cup'ful, *n.* as much as a cup holds, గిన్నెడు.

Cu'-pid, *n.* god of love; మన్మథుడు.

Cu-pid'ity, *n.* greed, అత్యాశ, దురాశ.

Cu'-pola, *n.* గోపుర శిఖరము.



Cupola.

Cur' *n.* worthless dog, పనికిమాలిన కుక్క.

Cur'able, *a.* remediable, కుదుర్చుటకు సాధ్యమైన. [స్థానము.

Cu'racy, *n.* క్రైస్తవుల పురోహిత

Cu'rate, *n.* క్రైస్తవుల యొక్క పురోహిత స్థానము గలవాడు.

Cur'ative, *a.* curing, remedial, బాగుచేసెడు, కుదిర్చెడు.

Cu-ra'tor, *n.* custodian, keeper, పై విచారణకర్త, జాగ్రత్తచేయువాడు.

Curb, *n.* కళ్లెము, ఆటంకము. –*vt.* check, restrain, అణచు, లొంగదీయు; అదుపులో పెట్టు.

Curd, *n.* coagulated or thickened milk, పెరుగు, దధి.

Cur'dle, *vt.* తోడు వేసి పేరబెట్టు.

Curd'y, *a.* curdled, coagulated, పేరిన, పెరుగుగానున్న.

Cure, *vt.* కుదుర్చు, బాగుచేయు; స్వస్థపఱచు. –*vi.* కుదురు, మాను, బాగగు. —*n.* మందు, స్వస్థత; కుదురుపాటు.

Cur'few, *n.* దీపము లార్పవలసినదిగా జనులను హెచ్చరించుటకై కొట్టెడి గంట.

Curio, *n.* valuable article, వింత వస్తువు, అద్భుతమైన ఆకర్షణీయమైన వస్తువు,

Curi-os'ity, *n.* eager desire to know, తెలిసికొనవలెనని కుతూహలము.

Cu'rious, *a.* కుతూహలముగల, వింతయైన; విచిత్రమైన.

Cu'riously, *adv.* singularly; inquisitively, విచిత్రము ఆశ్చర్యకరముగా, వింతగా; కొన నిచ్ఛతో.

Curl, *vt.* twist into rings, రము లుంగరములుగా త్రిప్పు, వేయు, చుట్టచుట్టు; వంపు —*vi.* ఉంగరములు తిరుగు, కలుపడు. —*n.* చుట్ట, ముల వెంట్రుకలు, జుట్టు,

Curled, *a.* having curls, చుట్టలు చుట్టలుగానున్న, రమువలె చుట్టుకొనిన.

Cur'lew, *n.* ఒకజాతి పెద్ద

Curling, *a.* మెలికలు తిరిగెడు.

Curling-hair, *n.* మెలికలు శిరోజములు. [gard, లోభి, పిసి

Cur-mud'geon, *n.* miser,

Cur'rant, *n.* a small kind dried grape, ఎండపెట్టిన పండు, కిసుమిసుపండు.

Cur'rency, *n.* money in use in a country, నైకము, దేశములో చలామణిలో ద్రవ్యము.

Cur'rent, *a.* of the tense; in general use, కాలపు, వర్తమానకాలము సంబంధించిన, చలామణిలో సాధారణ వాడుకలో చెల్లెడి.— flow of water, నీటిప్రవా విద్యుచ్ఛక్తి ప్రసారము.

Cur'rently, *adv.* commonly, సాధారణముగా.

Cur-riculum, *n.* a course of study, చదువుట, ఏర్పాటయిన పద్ధతి.

Cur'rier, *n.* తోళ్లు పదును చేయు వాడు, చెప్పులుకుట్టువాడు.

Cur'rish, *a.* కుక్కవంటి.

Cur'ry, *n.* కూర, శాకము. —*vt.* (గుఱ్ఱమును) తోము, తయారుచేయు.

Cur'ry-comb, *n.* గోఱపము, గుఱ్ఱమును తోమెడి సాధనము.

Cur'ry'powder, *n.* మసాల, సంభారము. [శాకము.

Cur'ry-stuff, *n.* కూరగాయలు,

Curse, *n.* తిట్టు, శాపము. —*vt.* దూషించు, శపించు.

Curs'ed, *a.* condemned, శపింపబడిన, చెడ్డ, అసహ్యకరమైన.

Cur'sive, *a.* running, cursive hand= గొలుసు కత్తుగా వ్రాసిన, గొలుసుకత్తువ్రాత లేక దస్తూరి.

Cur-so'rial, *a.* నడచుటకుగాని పరుగెత్తుటకుగాని ఉపయుక్తమైన.

Cur'sory, *a.* hasty, superficial, తొందరయైన, పైపైని పరిశీలించెడి.

Curt, *a.* short, rudely brief, abupt, నిర్మొగమాటమైన, క్లుప్త సరియైన.

Cur-tail, *vt.* cut short, cut off, కోతకోయు, తగ్గించు, కోసివేయు.

Cur-tail'ment, *n.* తగ్గింపు, సంగ్రహము; కోత.

Cur'tain, *n.* screen, తెఱ, అవనిక, పరదా.

Cur'tly, *adv.* కొద్దిమాటలలో, సంక్షేపముగా.

Curt'sey, Curt-sy, } *n.* వినయము, మర్యాద.

Cu'rule, *a.* రథసంబంధమైన.

Cur-vation, *n.* వంచుట, వంపు కలుగజేయుట.

Cur'vature, *n.* bend, curve, వంచుట, వంపు.

Curve, *n.* వంపు, వంకరగీత, వర్తులములలో నొకభాగము. —*vt.* వంచు, వంకరగాచేయు.

Curved, *a.* bent, వంగిన, వంపుగల.

Curv'edness, *n.* bending, వంపు.

Cur'vet, *vi.* దుముకు, గంతు. —*n.* a leap of a horse, గుఱ్ఱపు దాటు. —*vt.* make a horse to curvet, గుఱ్ఱముచే దాటించు.

Cur'vi-lin'eal, Cur-vi-lin'ear, } *a.* వక్రరేఖావృతమైన.

Cush'ion, a short pillow to make the seat soft, కూర్చుండుటకు మెత్త, దిండు, సోఫా.

Cusp, *n.* మొన, మొనగల చివరి భాగము.

Cuspidor, *n.* container to spit into, ఉమ్మివేయుగిన్నె.

Cuss-cuss, *n.* వట్టివేరు.

Cus'tard, *n.* custard apple= పాలును గ్రుడ్లును కలిపి వండినది, సీతాఫలము.

Cus-to'dian, *n.* guardian, keeper, పోషకుడు, సంరక్షకుడు.

Cus'tody, *n.* keeping, care, సంరక్షణ, స్వాధీనత, పోషణ, చెఱ.

Cus'tom, *n.* అలవాటు, ఆచారము, మామూలు, సుంకము.

Cus'tomarily, *adv.* వాడుకగా, మామూలుగా.

Cus'tomary, *a.* usual, వాడుకైన, మామూలైన.

Cus'tomer, *n.* వాడుకగా ఒకే యంగడిలో కొనువాడు.

Cus'tom-house', *n.* ఒక సరకులపై సుంకములను జమచేయు కచ్చేరి.

Cus'tos, *n.* పాలకుడు, సంరక్షకుడు.

Cut, *vi.* కోయు, నఱకు; తెంచు. *The child is cutting teeth* = బిడ్డకు పండ్లు వచ్చుచున్నవి. *Cut a good or a bad figure* = మంచిపేరుగాని చెడ్డపేరుగాని తెచ్చుకొను.—*n.* notch, gash, wound, కోత, నఱుకు, గాయము. దెబ్బ, చొక్కాయి మొ. వాని యొక్క కత్తిరింపుమాదిరి లేక విధము. *A short cut* = దగ్గఱి త్రోవ.

Cu-ta'neous, *a.* చర్మసంబంధమైన.

Cutch'ery. *n.* కచ్చేరి.

Cu'ticle, *n.* outer skin, చర్మము, తోలు.

Cut'lass, *n.* a short he curving sword, ఒకవెం ఖడ్గము లేక కత్తి.

Cut'ler, *n.* కత్తులు మొదలగు తయారుచేయువాడు.

Cut'lery, *n.* కత్తులు మొద సామాను.

Cut'let, *n.* మాంసపు తునక.

Cut'purse', *n.* pickpock కత్తెర దొంగ.

Cut'ter, *n.* కోయువాడు, కో సాధనము, ఒక తరహా పడవ.

Cut'throat', *n.* murderer, కలు కోయువాడు, —*a.* చేసెడు.

Cut'ting, *n.* a twig cut from a stock for plantin a part cut out of a news per, చెట్టునుండి కోసిన కొమ్మ, వర్తమాన పత్రికలో కత్తిరించి తీసిన భాగము. — severe, biting, తీక్ష్ణ కారమైన, తృణీకారమును

Cut'tle-fish, *n.* సముద్ర తేలెడి చేప.

Cy'cle, *n.* circle, revolu turn, a circle or period time, age; చక్రము, చుట్టు

ట, వర్తులాకారముగ తిరుగుట, కాలచక్రము, యుగము; త్రొక్కుడు బండి. —*vi.* ride a cycle, త్రొక్కుడు బండిపైని పోవు. *Cycle of eclipses* = గ్రహణ చక్రము; *cycle metonic* = చాంద్రచక్రము; *cycle of the moon* = చాంద్రచక్రము; *cycle of the sun* = సౌరచక్రము.

Cyc'lic, **Cycl'ical**, *a.* కాలచక్ర సం. తిరిగితిరిగి వచ్చునట్టి.

Cy'cling, *n.* త్రొక్కుడు బండిపైని పోవుట.

Cy'clist, *n.* one who rides a cycle, త్రొక్కుడు బండిపైని పోవువాడు.

Cy'clone, *n.* very violent wind, storm, పెద్ద తుపాను, గాలివాన.

Cy'clo-paedia, **Ency'clopaedia**, *n.* విజ్ఞాన సర్వస్వము, సకల గ్రంథములయొక్క సారము.

Cy'clops, *n.* నొసటి నడుమను ఒక కన్నుగల రాక్షసుడు.

Cyclostyle, *vt.* reproduce copies with stencil paper, అనేకమైన ప్రతులు తీయు.

Cyg'net, *n.* హంసపిల్ల.

Cyl'inder, *n.* వర్తుల స్తంభాకారము.

Cylin'dric, **Cy-lin-drical**, *a.* వర్తుల స్తంభాకారమైన.

Cym'bal, *n.* చేతితో కొట్టు తాళము.

Cynic, *n.* మానవజాతిలో లేక మానవ స్వభావములో నమ్మకము లేని మనిషి.

Cyn'ical, *a.* misanthropic, చిఱచిఱ లాడెడు స్వభావముగల.

Cyn'icism, *n.* misanthropy, మనుష్యద్వేషము, చిఱచిఱ లాడు స్వభావము.

Cyno'sure, *n.* a centre of attraction, interest or attention, ప్రతివాని చూపును తనవైపునకే ఆకర్షించెడి వస్తువు; ప్రయాణికులకు మార్గదర్శకముగా నుండెడి నక్షత్రము.

Cypher, **Cipher**, *n.* సున్న, రహస్య లేఖనము; ప్రసిద్ధికిరాని వ్యక్తి.

Cypress, *n.* చీకటిమ్రాను, తమాల వృక్షము.

Cyst, *n.* శరీరములో ద్రవమును పుట్టించు తిత్తివంటి భాగము.

Czar, *n.* 1931 వ సం॥రమునకు పూర్వము రష్యాదేశపు చక్రవర్తి.

Cza-ri'na, *n.* రష్యాదేశపు చక్రవర్తిని.

Czar'owitz, *n.* రష్యాదేశపు చక్రవర్తియొక్క పెద్దకుమారుని బిరుదు.

D

Dab, *vt.* touch lightly, strike quietly, pat with something soft or moist, మెల్లమెల్లగా

నిమురు, తాకు, ఒత్తు, తట్టు.—*n.* a pat; a pack, a flat sea fish. నిమురుట, తట్టుట, ఒత్తుట; ఒకరకపు చేప.

Dab'ble, *vi.* wet by dabs, put in and out of water or mud; play, చేతగాని పని చేయబూను.

Dab'bler, *n.* superficial meddler, బాగుగా చేతకానిపనినిచేయబూనుకొనువాడు.

Dab'chick, *n.* చిన్న నీటిపిట్ట.

Dace, *n.* వెండిరంగుల చిన్న చేప.

Dachshund, *n.* పొడుగుదేహమూ పొట్టి కాళ్లును గల జర్మనీ కుక్క.

Da-coit', *n.* one of a gang of robbers, బందిపోటుదొంగ, దోపిడికాడు.

Da-coit'y, *n.* బందిపోటు, దోపిడి.

Dac'tylo, *a.* చేతివ్రేళ్లకు సంబంధించిన.

Dac'tyl-ography, *n.* వ్రేళ్లముద్రలనుగూర్చిన విద్య, సాముద్రికము.

Dac'tyl-ology, *n.* మూగవాండ్రు ఒకరికొకరు తెలుపుకొనుట కుపయోగించు హస్తసంజ్ఞాపద్ధతి.

Dad, *n.* అప్ప, నాయన, అయ్య (పిల్లలు తండ్రిని పిలుచు ముద్దుమాట).

Dad'dle, *vt.* పిల్లలవలె తప్పటడుగులు వేయు.

Dad'dy, *n.* = Dad.

Dado, *n.* lower part of a room distinguished by colour, రంగువేయబడిన గది గోడల క్రిం భాగము.

Daf'fodil, *n.* వసంత ఋతువు పూయు పసుపుపచ్చని పువ్వు.

Daft, *a.* silly, foolish, బుద్ధి పిచ్చి.

Dag'ger, *n.* బాకు, కటారు. — బాకుతో పొడుచు.

Dag'gle, *vi.* తడియు. —*vt.* moi ten, తడుపు.

Dah'lia, *n.* నానారంగులుగల దొ సొగసైన పుష్పము.

Daily, *adv.* అనుదినము, దినదినము, ప్రతిదినము. —*n.* newspaper published daily, దినపత్రిక.

Daintily, *adv.* భోగ్యముగా, రుచిగా.

Dain'tiness, *n.* deliciousness, delicacy, రుచి, భోగ్యత, సుకుమారత.

Dain'ty, *a.* fresh, delicate and pretty, అందమైన, నీటైన, నాజూకైన, భూషణమైన.

Dai'ry, *n.* milk department of a farm, shop or company that sells milk, పాలవ్యాపారముచేయు చోటు, గోశాల.

Dai's, *n.* raised platform a the end of a dining hall

large room for a throne, seats of honour, etc., సింహాసనము లేక గౌరవప్రదమైన ఆసనము లుంచుటకు ఒక హాలులో ఏర్పఱచిన తిన్నె, అరుగు, చప్పరము, వేదిక.

Dai'sy, *n.* నడుమ పసుపురంగు చుట్టును తెలుపును గల చిన్న సీమ పువ్వు.

Dak, Dawk, *n.* dak edition of a newspaper=టపాకు సంబంధించిన, యితర ఊళ్లకు పంపబడు ప్రతి.

Dak'bungalow, *n.* ప్రయాణికుల విశ్రాంతి గృహము.

Dal, *n.* split pulse, పప్పు.

Dale, *n.* valley, లోయ, కొండల సందు కనుమ.

Dal'liance, *n.* playing in a loving way, ప్రేమించు పద్ధతిలో నాడుకొనుట, సరసమాడుట.

Dal'ly, *vi.* waste time, play carelessly, act in a playful manner, ఆలసించు, కాలయాపన చేయు, ఆటలలో కాలయాపన చేయు, ఆడుచు పాడుచు తిరుగు, సరసమాడు.

Dam', *n.* ఆనకట్ట, సేతువు, నీరు నిలుచుటకై కట్టిన గొప్ప చెలువు కట్ట.

Dam'age, *n.* harm, నష్టము, హాని, అపకారము. —*vt.* నష్టపఱచు, కీడుచేయు, చెడగొట్టు.

Dam'aged, *a.* injured, చెడిపోయిన, హానిపొందిన.

Dam'ages, *n.* money claimed by law or paid to a person to compensate for harm done to him or to property, నష్టపరిహారము, మాననష్టమునకై చెల్లించెడి సొమ్ము.

Dama'ging, *a.* హానికలిగించెడి, నష్టముచేకూర్చెడి.

Dam'ask, *n.* light rose colour; బుటాలువేసిన పట్టు, సెల్లా, బనారసు చీర, తేలిక రోజారంగు.

Dame, elderly lady; old woman; ఇంటి పెద్దయగు స్త్రీ, ఇల్లాలు.

Damn, *vt.* condemn; doom to hell; శపించు, నరకముపాలుగావించు, అధోగతికిపంపు, తిట్టు. —*n.* a curse; శాపము, తిట్టు.

Dam'nable, *a.* abhorrible, నరకదండనార్హమైన, మిక్కిలి చెడ్డ.

Dam-na'tion, *n.* నరకము, దండన.

Dam'natory, *a.* dooming to eternal punishment, శపించునట్టి.

Damned, *a.* condemned, శపింపబడిన, అధోగతిపాలైన, నరకములో పడిన.

Damp, *a.* slightly wet, moist, చెమ్మగిలిన, కొద్దిగా తడిసిన. —*vt.* చెమ్మచేయు, కొద్దిగా తడుపు. —*n.* చెమ్మ, తేమ, చిత్తడి.

Damp'en, *vt.* moisten, చెమ్మ చేయు, కొంచెము తడుపు.

Damp'er, *n.* a person or thing that discourages or checks, నిరుత్సాహపఱచెడి మనిషి; ఆటంకములు కలుగజేయువాఁడు.

Damp'ness, *n.* తడి, చెమ్మ, తేమ.

Dam'sel, *n.* maiden, girl, పడుచు పిల్ల, అప్సర.

Dam'son, *n.* నేరేడుపండువంటి [పండు.

Dance, *vi.* ఆడు, నృత్యముచేయు. —*vt.* ఆడించు, నాట్యము చేయించు. —*n.* నాట్యము, ఆట.

Dancer, *n.* నటుఁడు, నటి.

Dancing, *n.* నృత్యము, నాట్యము. —*a.* నాట్యమాడెడి.

Dandle, *vt.* pet, pamper, caress, fondle, ముద్దుగా నెత్తుకొని (బిడ్డను) ఆడించు, గారాబము చేయు.

Dandriff, }
Dandruff, } *n.* తలమీది చుండ్రు, తామర.

Dan'dy, *n.* man very careful of his dress and appearance, వేషభూషణములకు, అలంకారములకు ఎక్కువకాలము వ్యయించువాఁడు.

Dan'dyish, *a.* foppish. సొగ కానివలెనున్న.

Dan-dyism, *n.* foppery, సొగ కానితనము.

Dan'ger, *n.* ప్రమాదము, గండము, అపాయము, హాని.

Dan'gerous, *a.* risky, not safe, ప్రమాదకరమైన, హానికరమైన, అపాయకరమైన, క్షేమకరముకా

Dan'gle, *vi.* hang loosely and sway, వదులుగా వ్రేలాడియుం —*vt.* hang about, follow, వ్రేలాడవేయు, ఊపు, వెంట తిరుగు.

Dan'gler, *n.* ప్రాకులాడువాఁడు.

Dank, *a.* moist, wet, unpleasant, చల్లనైన, తడిసిన, సుఖ లేని.

Dap'per, *a.* small and active, నీటుగా దుస్తులు ధరించిన, చుఱు కైన.

Dap'ple, *a.* dappled, చిత్రవర్ణ గల, మచ్చమచ్చలుగానున్న. — spotted, మచ్చమచ్చలుగానున్న.

Dap'pled, *a.* spotted, మచ్చ గల, మరకలు గల, చిత్రవర్ణము గల.

Dare, *vi.* be bold; have courage; ధైర్యముగానుండు, తెగించు, సాహసించు. —*vt.* challenge, ఎదుర్కొను, తిరస్కరించు.

Dare-devil, *a.* recklessly daring; అన్నిటికి తెగించు, వెఱ్ఱిసాహసముగల. —*n.* అన్నిటికి తెగించినవాడు, సాహసి.

Daring, *a.* bold; fearless; సాహసముగల, ధైర్యముగల, తెగించిన. —*n.* తెగింపు, సాహసము, ధైర్యము.

Dar'ingly, *adv.* ధైర్యముగా, సాహసముతో.

Dark, *a.* చీకటియైన, మసకపడిన, అజ్ఞాతమైన, చెడుపైన, నల్లని, గూఢమైన.

Dark'en, *vt.* obscure, blacken; చీకటిచేయు, నలుపుచేయు, తెలియకుండ చేయు. —*vi.* grow dark, చీకటియగు.

Dark'ish, *a.* dusky; blackish. మునిచీఁకటియైన, కొంచెము చీకటియైన, కొంచెము నల్లని.

Dark'ly, *adv.* చీకటిగా, అస్పష్టముగా, భయంకరముగా.

Dark'y, *a.* చీకటిగానున్న.

Dar'ling, *n.* a person very dear to another; మిక్కిలి ప్రియమైనవాడు లేక ప్రియ. —*a.* ప్రియమైన.

Darn, *vt.* mend with rows of stitches; చినిగిన గుడ్డను బాగుచేయు, సన్నగా కుట్టు, అతుకువేయు.

Dart, *n.* బాణము, ఆయుధము. -*vt.* బాణమువేయు. —*vi.* శరవేగమునబోవు, ఎగిరి దుముకు.

Dar'tingly, *adv.* చొరవగా.

Dash, *vt.* strike out; కొట్టు, విసరికొట్టు, కొట్టివేయు. —*vi.* వేగముతోపోవు, తట్టుకొను. —*n.* collision; తాకుడు, దెబ్బ (—) ఇట్టి గుర్తుగల గీత.

Dashing, *a.* full of energy, lively; చురుకైన, ధైర్యముగల, చొరవగల.

Das'tard, *n.* a mean coward; పిఱికిపంద. —*a.* cowardly and mean; పిఱికిపందయైన, తుచ్ఛమైన, నీచమైన.

Dastardly, *adv.* cowardly, పిఱికిపందగా.

Data, *pl.* of Datum = facts, information, విషయములు, సిద్ధాంతములు.

Date, *n.* తారీఖు, తేది, ఖర్జూరపుచెట్టు లేక ఈతచెట్టు, ప్రణయసంబంధమయిన కలయికకు ఏర్పరచుకొన్న దినము.

Dated, *a.* తేదిగల.

Date'less, *a.* undated, తేదిలేని.

Da'tive, *n.* చతుర్థీవిభక్తి.

Da'tum, *n.* fact from which conclusions may be drawn, మూలసిద్ధాంతము.

Da-tu'ra, *n.* ఉమ్మెత్తచెట్టు.

Daub, *vt.* coat or cover with plaster etc., పూయు, అలుకు. —*n.* అలుకులు.

Daugh'ter, *n.* కూతురు, కుమార్తె.

Daugh'ter-in-law, *n.* కోడలు.

Daugh'terly, *a.* కుమార్తెసంబంధమైన, కుమార్తెకు తగిన లేక అర్హమైన.

Daunt, *vt.* frighten, discourage, భయపెట్టు, బెదిరించు, నిరుత్సాహపఱచు.

Daunt'less, *a.* బెదరని, భయపడని.

Daunt'lessly, *adv.* నిర్భయముగా.

Daw, *n.* ఒకజాతి కాకి.

Daw'dle, *vi.* & *vt.* be idle, waste time, కాలము వృథాపుచ్చు, సోమరిగానుండు.

Daw'dler, *n.* కాలము వ్యర్థము చేయువాడు.

Dawk, *n.* టప్పాలు, అంచె.

Dawn, *vi.* తెల్లవాఱు, అరుణోదయమగు. —*n.* ప్రాతఃకాలము, ప్రొద్దుపొడుపు.

Day, *n.* దినము, పగలు.

Day'-book', *n.* రోజు చిట్టా.

Day'break, *n.* తెల్లవాఱుసమయము.

Day'-dream, *n.* వట్టి భ్రమ, అసాధ్యమైన ఆలోచన.

Day'-labor, } *n.* రోజుపని, రోజు
Day'-labour, } కూలికి చేయుపని.

Day'-light, *n.* పగటి వెలుతురు.

Day'-long, *a.* దినమంతయు.

Day'spring, *n.* dawn, అరుణోదయ కాలము.

Day'-star, *n.* star, వేగుచుక్క, సూర్యుడు.

Day'-time, *n.* పగటివేళ.

Daze, *vt.* confuse, make foolish, పిచ్చిపట్టించు, గాభరాపెట్టు. —*n.* పిచ్చిపట్టించుట.

Daz'zle, *vt.* కనులు మిఱుమిట్లుకొలుపు, మిక్కిలి వెలుతురు ప్రసరింపజేసి కనులు చీకట్లు క్రమ్మునట్లు చేయు, చూపు చెదరగొట్టు, ఏదైన ఘనకార్యముచే నాశ్చర్యము కలిగించు.

Daz'zling, *a.* కండ్లు మిఱుమిట్లుగొల్పెడు, కండ్లు చెదరెడు, భ్రమపెట్టెడు.

Dea'con, *n.* క్రైస్తవుల గుడిలో ఒకానొక స్థానముగలవాడు, ఉపగురువు.

Dead, *a.* deceased, inanimate, lifeless, death-like, deep, చచ్చిన, మృతిబొందిన, అచేతనమైన, ప్రాణములేని, గాఢమైన. *Dead beat* = అలసిపోయిన. *Dead calm* = నిశ్శబ్దముగా. *Dead drunk* = అమితముగ త్రాగి. *Dead men* = చనిపోయినవారు. *Dead men's shoes* =

చనిపోయినవారి జాడను. *Dead sleep* = అమితమగు నిద్ర. *Dead silence* = ప్రశాంతము. *Dead letter office* = విలాసములు తెలియని జాబులను పరిష్కరించు కార్యాలయము. *Dead march* = స్మశానమునకుపోవు యూరేగింపు. *Dead house* = మరణమందిరము. *Dead language* = ఇప్పుడు వాడుకలో లేని ప్రాచీనభాష. *Dead letter* = చిరునామాదారు దొరకని జాబు. —*n.* the deceased, మృతిబొందిన వాడు లేక వారు, the most quiet time; in the dead of night, మిగుల నిశ్శబ్దమైన కాలము, అర్ధరాత్రివేళ.

Dead'en, *vt.* make weak, బలహీనపఱచు, స్ఫూర్తిపోగొట్టు.

Dead'lock', *n.* complete obstruction, standstill, ఎటువైపును పోజాలనిస్థితి.

Dead'ly, *a.* causing or likely to cause death, extremely, మృతిని కలుగజేసెడి, తీవ్రమైన, భయంకరమైన, ప్రాణాంతకమైన.

Dead'ness, *n.* ప్రాణములేమి, జడత్వము, మందత.

Dead of the limb = అవయవము జడత్వములేకుండుట.

Deaf, *a.* చెవిటి, చెవులు వినరాని.

Deaf'en, *vt.* make deaf, చెవులు గళ్లుకట్టునట్లు చేయు.

Deaf-mute', *n.* చెవిటిమూగ, ఏడమూక. [చెవుడు.

Deaf'ness, *n.* want of hearing.

Deal, *n.* soft white wood, a certain amount, act of business, buying or selling, జాజిచెట్టు, చెక్క, కొంత మొత్తము, భాగము, బేరము లేక వ్యాపారము. —*vt.* give; ఇచ్చు, పంచు, వర్తకముచేయు, నిర్వహించు, పని చూచుకొను.

Deal-er, *n.* merchant; distributor, పంపకముచేయువాడు.

Deal'ing, *n.* వ్యవహారము, వృత్తి, పని, పంపకము. *Double dealing* = ద్వంద్వవ్యవహారము. *Fair dealing* = న్యాయమైన వ్యవహారము. *Unfair dealing* = అన్యాయమైన వ్యవహారము.

Dealt, *pt.* & *p. p.* of Deal.

Dean, *n.* (University) క్రైస్తవమతగురువులమీదియధికారి; ఇంగ్లీషు కళాపరిషత్తులో ఒక భాగమునకధికారి.

Dear, *a.* beloved, costly; ప్రియమైన, ముద్దైన, ఇష్టమైన, మిక్కిలి వెలగల, చిచ్చుప్రియమైన. —*n.* ప్రియమైనది, ప్రియురాలు, ప్రియుడు.

Dear'ly, *adv.* affectionately, lovingly, at a high price; ప్రియముగా, ముద్దుగా, అనోర్ఘ్యముగా, అపేక్షముగా, ప్రియముగా.

Dear'ness, *n.* ప్రియము, ప్రేమ, అనురాగము.

Dearth, *n.* scarcity. కఱువు, గిరాకి, దొరకక పోవుట.

Death, *n.* చావు, మరణము, అంతము.

Death'-bed', *n.* మరణశయ్య, భూశయనము.

Death'-blow', *n.* fatal blow, చావుదెబ్బ.

Death'less, *a.* immortal, చావులేని, చిరంజీవియైన.

Death-like', *a.* చావువంటి.

Death-warrant, order for execution, మరణదండన పత్రము.

Debacle, *n.* sudden ruin, ఆకస్మిక వినాశము, ఆకస్మిక అనర్థము.

De-bar', *vt.* bar, prevent, అడ్డగించు, అభ్యంతరపఱచు.

De-bark', *vt. & vi.* disembark, ఓడనుండి దింపు, ఓడ దిగు.

De'bar-ka'tion, *n.* disembarkation, ఓడదిగుట, ఓడనుండి దించుట.

De'bar-ment', *n.* అడ్డగింత, అభ్యంతరము.

De'barred', prevented, అడ్డగింపబడిన, తొలగింపబడిన.

De-base, *vt.* degrade, హీనపఱ కొంచెపఱచు. — *vi.* హీనమ నీచమగు.

De-base'ment, *n.* హీనగు ఘనత తగ్గుట, చ్యుతి, పతనము.

De-bat'able, *a.* disputab questionable, వివాదాస్పదమై

De-bate', *vt.* discuss, చర్చించు, వాదించు, తర్కించు. — తర్కము, చర్య, వాదప్రతివాద

De-bate'ments, *n.* వాద చేయుట.

De-bat'er, *n.* వాదనచేయువా

De-bauch', *n.* intemperan drunkenness. lewdness, వి టముగా తిని త్రాగుట, పో నడత, జారత్వము. -*vt.* corrup pollute, seduce, చెఱుపు, చె గొట్టు, (స్త్రీని) చెఱచు.

De-bauched', *a.* dissolut profligate, పోకిరియైన, చె నడతగల.

De-bauch'ee, (డిబాషి) *n.* o given to intemperance a lewdness, త్రాగుబోతు, జారుడ ముండలమారి.

De-bauch'ery, (డిబాచెరి) *n.* వ్య చారము, అవినీతి.

De-ben'ture, (డిబెన్‌చర్) *n.* ప్ర తనము వారు ఇచ్చు అప్పుపత్రము

De-bil'itate, *vt.* weaken,

హీనపఱచు, నీరసపఱచు. —*vi.* నీరసించు.

De-bil'ita'tion, *n.* బలహీనపఱచుట.

De-bil'ity, *n.* weakness, feebleness, బలహీనత, దుర్బలము, నిస్త్రాణ.

Deb'it, *n.* debt, బాకీ, ఖర్చు లేక వ్యయము. —*vt.* ఖర్చుక్రింద లెక్కలలో వ్రాయు.

Debonair, *a.* pleasant, courteous, సరసమైన, మర్యాదయైన. —*n.* సరసమైనవాడు.

Debouch, (డిబూష్) *vi.* issue into open ground, దాగిన చోటినుండి బయలుపడు.

Debris, *n.* broken useless pieces, ruins, పగిలిన పనికిమాలిన ముక్కలు, చెత్త.

Debt, (డెట్), *n.* ఋణము, బాకీ.

Debt-or, (డెట్టర్) *n.* one who is in debt, అప్పుతీసుకొనిన వాడు.

Debut, *n.* first performance or appearance in public, ప్రథమ ప్రదర్శనము.

Debutante, *n.* woman making a debut, బహిరంగముగా మొదటి పారి ప్రదర్శనమిచ్చెడి స్త్రీ.

Dec'ade, *n.* పదిసంవత్సరములు, పదియవ యంకె.

De-ca'dence, De-ca'dency, *n.* decay, decline, క్షయము, క్షీణము.

Decadent, *a.* క్షయసంబంధమైన.

Dec'agon, *n.* a ten-sided figure, దశకోణము, దశాస్రము.

Dec'alogue, *n.* the Ten Commandments in the Bible, బైబిలులోని పదియాజ్ఞలు.

De-camp', *vi.* depart quickly and secretly, leave a camp; రహస్యముగా పాఱిపోవు, ఉడాయించు, ఒక మకాము లేక మజిలీ విడిచి పాఱిపోవు.

De-cant', *vt.* పైతేట వంచు.

De-cant'er, *n.* glass vessel for holding wine, మద్యమును సురక్షితముగా నుంచెడి గాజుపాత్ర.

De-cap'itate, *vt.* cut off the head of, తలకొట్టు, శిరచ్ఛేదము చేయు.

De-cap'i-ta'tion, *n* శిరచ్ఛేదము.

De-cay', *vi.* చెడిపోవుట, క్రుళ్ళిపోవుట, నశించుట.

De-cay'ed, *a.* rotten, decomposed; చెడిపోయిన, క్రుళ్ళిన.

Deccan, *n.* దక్షిణదేశము.

De-cease', *n.* death, చావు, చచ్చెడి వ్యాధి.

De-ceased', dead, చనిపోయిన.

De-ceit′, *n.* deceiving, lying, మోసము.

De-ceit′ful, *a.* cheating, deception, fraud; మోసము, వంచన.

De-ceit′fully, *adv.* మోసముగా.

De-ceit′fulness, *n.* మోసముచేయు బుద్ధి, వంచకము.

De-ceive′, *vt.* మోసగించు, ఏమార్చు, భ్రమింపజేయు.

De-ceiv′er, *n.* cheat, మోసగాఁడు, వంచకుడు.

De-cember, *n.* పండ్రెండవ ఇంగ్లీషు నెల.

De′cency, *n.* propriety, modesty; మర్యాద, మానము, లజ్జ, బిడియము.

De′cent, *a.* respectable, modest, fit and proper; యోగ్యమైన, మర్యాద తెలిసిన, సరియైన, చక్కనైన.

De′cently, *adv.* మర్యాదగా, యుక్తముగా, లజ్జాపూర్వకముగా.

De-cep′tion, *n.* మోసము, మోసము చేయుట.

De-cep′tive, *a.* false, delusive; నమ్మరాని, భ్రాంతికలుగఁజేయునట్టి, నిజముకాని, మాయమైన.

De-cide′, *vt.* settle, నిశ్చయించు, పరిష్కరించు, తేల్చు, తీర్మానించు.

De-cid′ed, *a.* నిశ్చయమైన, పరిష్కరింపబడిన.

De-cid′edly, *adv.* distin without question; నిష్క అనుమానరహితముగా, నిస్సం ముగా.

De-ciduous, *a.* ఋతువులో రాల్చెడి (చెట్లు).

Dec′imal, *a.* దశగుణకమైన, ద తమైన. —*n.* దశగుణకసంఖ్య

Dec′imate, *vt.* destroy m of, kill a large part of; మైన నాశనముచేయు, చంపివే

De-ci′pher, *vt.* make out meaning of (bad writing unknown language) వ్రాతను విడదీసి చదువు, ర భావములుగల వ్రాతలోని ను తెలియు.

De ci′sion *n.* judgement, తీ నిశ్చయము, పరిష్కారము.

Deck, *n.* ఓడలో నేలవంటి ఆ భాగము; సంపూర్ణమైన చీట్ల —*vt.* చక్కగా దుస్తులుధరిం అలంకరించుకొను.

Deckan, *n.* దక్షిణదేశము.

Decked, *a.* శృంగారింపబడిన.

De-claim′. *vt.* speak strong feeling, గంభీరము నుపన్యసించు లేక ప్రసంగించు.

De-clama′tion, *n.* గంభీరోప సము లేక ప్రసంగము.

De-clare′, *vt.* make known

all, say solemnly; బహిరంగముగా ప్రకటించు, వెల్లడిచేయు, ఉద్ఘాటించు, ప్రమాణపూర్వకముగా పేర్కొను లేక చెప్పు.

Dec′la-ra′tion, *n.* బహిరంగ ప్రకటన.

De-clen′sion, *n.* (noun) (adjectives) (వ్యాకరణములో) విశేష్య విశేషణముల రూపభేదములను వివరించుట.

Dec′li-na′tion, *n.* వంగుట, క్షీణము, [వద్దనుట.

De-cline′, *vt.* refuse, turn off from doing; వద్దని నిరాకరించు, త్రోసివేయు, ఆరోగ్యము పోగొట్టుకొను. —*vi.* క్షీణించు, వంగు, వ్రాలు. —*n.* క్రమముగా నారోగ్యము చెడుట, క్షీణదశ, పతనము.

De-cliv′ity, *n.* a downward slope, ఏటవాలుగా క్రిందికి వంగుచోటు, దిగుడు.

De-coct′, *vt.* కషాయము కాచు.

De′coc′tion, *n.* కషాయము.

De-code, *vt.* రహస్యమును లేక సంక్షేపవార్తను మామూలుమాటలలోనికి మార్చు.

De-collate, *a.* low necked, పొట్టి లేక కురుచ మెడయైన.

De′com-pose, *vt.* decay, rot; శిథిలపఱచు, నాశనము చేయు; పగులగొట్టి ముక్కముక్కలుగా చేయు. —*vi.* చెడిపోవు, కుళ్ళిపోవు.

De′control, *vt.* కట్టుబాటు రద్దుచేయు. —*n.* కట్టుబాటు తొలగించుట.

Dec′orate, *vt.* make beautiful, adorn, give a badge, ribbon or medal to; అలంకరించు, అందముగాచేయు, గౌరవ చిహ్నమును యిచ్చు.

Dec′o-ra′tion, *n.* అలంకారము, శృంగారము, గౌరవచిహ్నము.

De-co′rous, *a.* well behaved, suitable, dignified; అర్హ మర్యాదలుగల, సరిపోయిన, తగిన.

De-co′rum, *n.* propriety of action, speech and dress; వేషభాషలలో తగు రీతిని లేక మర్యాదగా ఉండుట, సంఘములో సద్వృత్తితో ప్రవర్తించుట, మంచి నడవడిక.

De-coy′, *vt.* lure, ఆశచూపి మోసగించు, ఆపదలోనికి దింపు. —*n.* పక్షులు తుపాకిదెబ్బకు అందుబాటులో వచ్చి కూర్చుండుటకై పెట్టిన కృత్రిమ పక్షి విగ్రహము, యుక్తి.

De-crease′, *vt.* make less, become less; తగ్గించు;—*vi.* తగ్గిపోవు.

De-cree′, *n.* order, రాజాజ్ఞ, ప్రభుత్వశాసనము, కోర్టు తీర్పు, నిర్ణయము.—*vt.* తీర్పుజెప్పు, ఉత్తర్వు చేయు.

De-crep'it, *a.* broken down or weakened by old age; వార్ధక్యముచే వంగిపోయిన లేక దుర్బలమైన, నీరసించిన. — *n.* వృద్ధుడు, పనిచేయలేనివాడు.

De-crip'itude, *n.* వృద్ధాప్యమువలన గలిగిన దౌర్బల్యము.

De-cry', *vt.* condemn, try to lower the value of; దూషించు, విలువ చెడునట్లు నిందించు.

Ded'icate, *vt.* set apart for a purpose; ఇచ్చు, అర్పించు, అంకితముచేయు.

Ded'i-cation, *n.* అంకితము, నైవేద్యము, ప్రతిష్ఠ.

De-duce, *vt.* infer, ఊహించు, హేతువుతో సమర్థించి నిర్ధారణ చేయు.

De-duc'tion, *n.* subtraction, వ్యవకలనము, త్రోసివేత, తగ్గించిన మొత్తము, ఉపసిద్ధాంతము.

De-duct'ive, *a.* అనుమానికమైన, ఊహించబడిన.

Deed, *n.* act, action, achievement, document; పని, కార్యము, కృత్యము, చేత, మహాకార్యము, దస్తావేజు, పత్రము. *Indeed* =నిజముగా, వాస్తవముగా. *Deed of acquittance* = విడుదల దస్తావేజు. *Deed of compromise* = రాజీనామా దస్తావేజు. *Deed of dissolution* = విడిచిపె వ్రాసుకొను దస్తావేజు. *Dee divorce* = విడుదల ద *Deed of gift* = దాన *Deed of purchase* = చేసిన దస్తావేజు. *Mort deed* = తనఖా దస్తావేజు. *deed* = క్రయ దస్తావేజు.

Deem, *vt.* & *vi.* con తలచు, ఊహించు; ఎంచు.

Deep, *a.* extending b the surface, tho ful, abstruse, profo sound, dark, not light; తైన, లోతుగల, గంభీరమైన తైన, ఆలోచనగల, గూఢ గల, గాఢమైన (నిద్ర దు మొ. వి), దట్టమైన, గాఢ (రంగు). —*n.* sea, లో నుండునది, సముద్రము. — deeply, లోతుగా. *Deep ress* = దారుణ దుఃఖము. *silence* = మిక్కిలి నిశ్శ *Deep sleep*= దీర్ఘనిద్ర. *despair*=మిక్కిలి నిరాశ. *mouthed*=బిగ్గరగా మాట్లా *Deep nursing*=మిక్కిలి చారము చేయుట. *Deep* =లోతుగా వేళ్లుపారిన. *deep*=మోకాలి లోతు.

Deer, *n.* దుప్పి, లేడి,

De-face′, *vt.* spoil, mar; విరూపముజేయు, కొట్టివేయు.

De-facto, *adv.* in actual fact, వాస్తవస్థితిలో, యథాస్థితిలో.

De-fal′cate, *vt.* use other's money, పరద్రవ్యము నపహరించు, వాడుకొను.

De′fal-ca′tion, *n.* పరద్రవ్యాపహరణము.

Def′a-ma′tion, *n.* slander, అపఖ్యాతి, మాననష్టము.

Def′am′atory, *a.* calumnous, slanderous; అపవాదమైన, అపనింద కలుగఁజేసెడు, అపఖ్యాతికరమైన.

De-fame, *vt.* అవమానించు, అపకీర్తి కలుగఁజేయు, మానభంగమొనరించు.

De fault′, *n.* omission, neglect of duty, fault; తప్పు, లోపము, నేరము.

De-feat′, *n.* overthrow, ఓడిపోవుట, అపజయము, భంగము. —*vt.* conquer, baffle, overcome, beat, frustrate, ఓడఁగొట్టు, ఓడించు, అపజయము నొందించు, భంగముచేయు.

De′fecate, *vt.* స్వచ్ఛముచేయు.

De-fect′, *n.* fault, లోపము, తక్కువ, కొఱఁత.

De-fect′ion, *n.* desertion, ద్రోహబుద్ధితో విడనాడిపోవుట, విధిని చేయకుండుట.

De-fect′ive, *a.* లోపమైన, తక్కువైన, వెలితియైన, కొఱతగల.

De-fect′iveness, *n.* న్యూనత్వము.

De-fence′, *n.* protection, guard; రక్షణ, కాపు, హాని లేక చెఱుపు కలుగకుండజేసుకొను అడ్డము; ముద్దాయి లేక ప్రతివాది యిచ్చుకొను సమాధానము, ప్రతివాదము.

De-fence′less, *a.* unprotected, రక్షణములేని, కాపులేని.

De-fend′, *vt.* protect, కాపాడు, రక్షించు, సమర్థించు, అడ్డుపడు.

De-fend′ant, *n.* ప్రతివాది, ముద్దాయి.

De-fend′er, *n.* కాపాడువాడు, అడ్డుపడువాడు.

De-fense′ = Defence.

De-fense′less = Defenceless.

De-fen′sive, *a.* opp. to offensive, serving to defend, రక్షణార్థమైన.

De-fer′, *vi.* yield, ఇతరుల అభిప్రాయమునకు లొంగిపోవు. —*vt.* put off, delay; వాయిదావేయు, ఆలస్యము చేయు, నిలిపిపెట్టు.

De-ference, *n.* ఇతరుని అభిప్రాయమునకు లొంగుట, ఇంకొకనాటికి నిలుపుట.

De′fi′ance, *n.* defying, ఎదు

ర్కొనుట, తిరుగుబాటు, నిర్లక్ష్యముచేయు.

De-fi′ant, *a.* disregarding, భయములేని, ఎదురుతిరిగెడి, నిరాకరించెడి.

De-fi′cience, } **De-fi′ciency,** } *n.* defectiveness, incompleteness, defect, want, deficit; తక్కువ, కొఱఁత, లోపము, చాలని భాగము.

De-fi′cient, *a.* not perfect. lacking; అసంపూర్ణమైన, లోపించిన, కొఱతపడిన.

De-f′icit, *n.* తక్కువ, లోపము.

De-file, *vt.* make dirty, destroy the purity of; అపవిత్రముజేయు, మాలిన్యముజేయు, అంటుచేయు. —*n.* ఒక పొడుగు వరుసను నడిచిపోవు, రెండుకొండల నడుమనుండెడి యిరుకులోయ.

De-file′ment, *n.* pollution, foulness, corruption, dirtiness; అశుచి, అంటు, మైల.

De-fi′nable, *a.* describable, నిర్వచింపదగిన.

De-fine′, *vt.* explain the nature of; make clear, స్పష్టీకరించు, వివరించు, హద్దులుఏర్పఱచు.

De-fine′ment, *n.* నిర్వచనత, నిరూపత్వము.

De-f′inite, *a.* clear, స్పష్టమైన.

Def′initely, *adv.* స్పష్టముగా, నిష్కర్షగా.

Def′i-ni′tion, *n.* వివరణ, అ పణము, లక్షణము.

Defin′itive, *a.* నిశ్చయమగు.

Deflagrate, *vt.* దగ్ధముచేయు.

De-flagration, *n.* దగ్ధముచే భస్మముచేయుట.

De-flect′, *vt.* bend or aside, change the dire of; వంచు లేక ప్రక్కకు దారితప్పించు, మఱల్చు. — వంగు లేక ప్రక్కకుతిరుగు, తొలగు, వెనుకకుతిరుగు.

De-flec′tion, *n.* తిన్నని మా నుండి తప్పిపోవుట.

De-flow′er, *vt.* చెఱచు, జేయు.

De-foliate, *vt.* పత్రములరాల

De-folia-tion, *n.* పత్రములు జేయుట.

De-form′, *vt.* make ugly, వికారముచేయు, సహజరూ చెఱచు.

Def′or-ma′tion′, *n.* disfigu ment, defacement; వికా చేయుట.

De-formed′, *a.* disfigured, మైన రూపవికృతమైన.

De-form′ity, *n.* ugliness, రము, కురూపము.

De-fraud′, *vt.* cheat, take aw

from by fraud; మోసగించు, మోసముచేసి తీసికొనిపోవు.

De-fray', *vt.* pay (costs or expenses) చెల్లించు, ధనమునిచ్చు, ఖర్చులు భరించు.

De-fray'ment, *n.* payment, సొమ్ము ఇచ్చుట, కర్చుపెట్టుట.

Deft, *a.* skillful, నేర్పుగల.

Deft'ly, *adv.* నేర్పుతో, చాతుర్యముతో.

De-funct', *a.* dead, చచ్చిన.

Defy, *vt.* challenge, తిరస్కరించు, జగడమునకు తయారగు, ఎదురుతిరుగు.

De-gen'eracy, *n.* decline, క్షీణదశ, తక్కువకువచ్చినస్థితి.

De-gen'erate, *vi.* grow worse, అధమదశకువచ్చు, చెడిపోవు.—*n.* evil person, అధమాధముడు.

Deglu-ti'tion, *n.* కబళించుట.

Deg'ra-dation, *n.* lowering, lowered condition. fall, disgrace; తక్కువసానమునకు త్రోయుట, నీచదశ, పరువుతక్కువ, అవమానము.

De-grade', *vt.* make worse, తక్కువపదవికి తగ్గించు, పరువుతగ్గించు, అవమానించు.

De-grad'ed, *a.* lowered, debased, low, mean, హీనస్థితికి వచ్చిన, తక్కువస్థితికివచ్చిన.

De-gree', *n.* step, measure, rank; మెట్టు, కొలత, పదవి, కళాశాలలందలి పట్టము, బిరుదు.

De'hydrate, *vt.* జలవియోజనము చేయు. —*a.* జలవియోజనమైన.

De'hydration, *n.* జలవియోజనము,

Deifi ca'tion, *n.* exaltation to divine powers, దేవతలలో చేర్చుట, దైవముగా నెంచుట.

De'iform, *a.* దేవతాసమానమగు, దేవతాతుల్యమగు.

De'ify, *vt.* regard as a god, దేవునివలె పూజించు, దేవత్వము తెచ్చిపెట్టు.

De'ign, *vt.* & *vi.* condescend, తగ్గియుండు, గర్వము లేకయుండు, సవ్యమని భావించు.

De'ism, *n.* శ్రుతులను నమ్మక దేవుఁడున్నాడని మాత్రము,నమ్ముమతము.

De'ist, *n.* దేవుడున్నాడనిమాత్రము ఒప్పుకొని శ్రుతి ప్రమాణ మక్కఱలేదను మతస్థుడు.

De'ity, *n.* God or Goddess, the Deity = దేవుడు లేక దేవత, ఈశ్వరుఁడు.

De'ject', *vt.* dispirit, discourage; విచారముచేత మనసు క్రుంగునట్లుచేయు, చిన్నపుచ్చు.

De'-ject'ed, *a.* sad, depressed, sorrowful; చింతచే క్రుంగిన,చిన్నపోయిన, విచారముగల.

De-jec'tion, *n.* mental depression, sadness, lowness of spirits; విచారము, వ్యసనము.

De-lay', *n.* ఆలస్యము, కాలయాపనము. —*vt.* ఆలస్యముచేయు, నిలిపిపెట్టు.

De-lectable, *a.* very pleasing. మిక్కిలి మనోహరమైన, అత్యంతానందకరమైన, సంతోషభాజనమైన.

Del'egate, *n.* ప్రతినిధి. —*vt.* ప్రతినిధిగాపంపు, అప్పగించు.

Del'e-ga'tion, *n.* రాయబారము. ప్రతినిధివర్గము, అప్పగించుట.

Delete, *vt.* remove, వ్రాసినదానిని కొట్టివేయు, అచ్చులో కొంత ద్రోసివేయు.

Del'e-te'rious, *a.* harmful, హానికరమైన.

De-lib'erate, *vi.* & *vt.* think over, ఆలోచించు, యోజించు. —*a.* intended, ఆలోచనతో గూడిన, ఉద్దేశపూర్వకమైన, సావధానపూర్వకమైన.

De-lib'erately, *adv.* intentionally, ఆలోచనపూర్వకముగా, ఉద్దేశపూర్వకముగా.

De-lib'erateness,
De-lib'eration, } *n.* ఆలోచన, చింత, సమీక్షణము.

De-lib'er-a'tive, *a.* ఆలోచించునట్టి.

Del'icacy, *n.* fineness of q ty, నాజూకు, మృదుత్వ సొగసు

Del'icate, *a.* నాజూకైన, మారమైన, కోమలమైన, సరస

Del'icately, *adv.* delicio nicely, మృదువుగా, నాజూ మెల్లగా.

Deli'cious, *a.* very nice, హారమైన, రమ్యమైన, మధుర

Deli'ciously, *adv.* deli fully, రుచిగా, రమ్యముగా.

De-li'ciousness, *n.* ఆనందత.

De-light, *n.* సంతోషము, హము. —*vt.* రంజింపచే రక్తికట్టించు.

De-light'ful, *a.* సంతోషకర కమనీయమైన.

De-light'fully, *adv.* ఉత్సా ముగా, ఆహ్లాదకరముగా.

De-limit, *vt.* సరిహద్దుల నిర్ణ చూపు.

De-lin'eate, *vt.* to sketch; describe; గీతలలో ఆకా వ్రాయు, పటము చిత్రించు, గా నొకనిని వర్ణించు.

De-lin'e-a'tion, *n.* picture, cription; చిత్రము వ్రాయు చిత్రము, వర్ణన.

De-lin'e-a'tor, *n.* చిత్ర వ్రాయువాడు.

De-lin'quency, *n.* fault, offence; నేరము, అపరాధము, తప్పు.

De-lin-quent, *n.* offender, తప్పుచేసినవాఁడు, అపరాధి. —*a.* offending, తప్పుచేసిన, అపరాధియైన.

De-li-quesce, *vi.* ద్రవమగు, కరగు.

De-li'quescent, *a.* గాలి తగులుట వలన ద్రవమగునట్టి.

De-liri'ous, *a.* out of one's own mind, wandering in mind; సన్నిపాతలక్షణములుగల, సంధిగల.

De-lir'ium, *n.* సన్నిపాతజ్వరము.

Delirium-tremens, *n.* మధిరము నధికముగ త్రాగుటచే అచేతనుడగుట, త్రాగుడువలన స్మారకము పోవుట.

De-liv'er, *vt.* hand over, విడుదల చేయు, అపదనుండి కాపాడు, ఇచ్చు, ప్రసవించు.

De-liv'erance, *n.* saving, release; విడుదల, విమోచనము, రక్షణ.

De-liv'erer, *n.* liberator, saviour; రక్షకుడు, విమోచనము చేయువాడు.

De-liv'ery, *n.* ఇచ్చివేయుట, అప్పగింత, రక్షణ, విమోచనము, ప్రసవము.

Dell, *n.* valley, కొండలోయ.

Del'ta, *n.* నదియొక్క రెండుపాయలకును సముద్రమునకును మధ్యనుండు భూమి, నదీముఖముననుండు ప్రదేశము.

Deltoid, *n.* గ్రీసుదేశపు త్రికోణాక్షరమువంటిది.

De-lude', *vt.* mislead, deceive; మోసపుచ్చు, భ్రమింపజేయు.

Del'uge. *n.* a great flood, rush of words; జలప్రళయము, వెల్లువ, మాటలవర్షము, ప్రశ్నపరంపర.

De-lu'sion, *n.* false impression, భ్రాంతి, భ్రమ.

De-lu-sive, *a.* misleading, నిజస్థితికంటె భిన్నముగా కనఁబడెడు, భ్రాంతి కలుగజేసెడు.

Delve, *vt.* & *vi.* dig, త్రవ్వు, లోగుట్టు కనుగొను.

Dem'agogue, *n.* a popular leader who stirs up the people in order to get something; ప్రజలను లేవగొట్టి లాభములను సంపాదించు ప్రజానాయకుడు.

De-mand', *vt.* అడుగు, అధికారపూర్వకముగా నిక్కచ్చి చేయు, కావలెననికోరు. —*n.* అధికారపూర్వకముగా నడుగుట, తెమ్మని కోరుట, గిరాకీ, అవసరము.

Demarcate, *vt.* ఎల్లల నేర్పరచు.

De'mar-ca'tion, } *n.* separation, distinc-
De'mar-ka'tion, }

tion; హద్దులను నిర్ణయించుట, హద్దు.

De-mean′, *vi.* to lower indignity or standing, తన్నుతాను తగ్గించుకొనుట, హీనపరచుకొనుట.

De-mean′or, } *n.* behaviour,
De-mean′our, } నడవడి, వర్తనము, వైఖరి.

De-ment′ed, *a.* mad, పిచ్చి, వెఱ్ఱి.

De′ment′ia, *n.* madness, పిచ్చితనము.

De′mer′it, *n.* fault, అయోగ్యత, దుష్ప్రవర్తన, తప్పు.

De′mesne, *n.* possession and actual use of land, భవనము చుట్టుగల భూమి, ప్రభువులు తమ యనుభవములో నుంచుకొను స్థలము.

Dem′i, *prefix.* సగము, అర్ధము.

Dem′i-god, *n.* దేవాంశ సంభూతుడు, అవతారమూర్తి.

Dem′i john, *n.* వెదురు బద్దలు చుట్టును కట్టిన జాడి.

De′mise′, death, మృతి, మరణము.

De-mobiliz′ation, *n.* పటాలములను రద్దుచేయుట.

De-mo′bilize, *vt.* disband; పటాలములనుండి పంపివేయు.

De-moc′racy, *n.* ప్రజాప్రభుత్వము, ప్రజాపాలిత రాజ్యము.

Demo′crat, *n.* ప్రజాప్రభుత్వవాది.

Domo-cratic, } *a.* repub
Dem′o-crat′ical, } can, ప్ర
భుత్వ సంబంధమైన,

Do-mol′ish, *vt.* destroy, పా చేయు, పడగొట్టు, కూలద్రో

De-m′oli′tion, *n.* పాడుచేయు పడగొట్టుట.

De′mon, *n.* devil, దయ్యము, పి చము.

Demonetization, *n.* నాణ్య చలామణీ తొలగించుట.

Demonetize, *vt.* నాణ్యముల మణీ తొలగించు.

De-mo′niac, *a.* devilish, పిశా సం. —*n.* one possessed a demon, దయ్యముపట్టినవా

Dem′oni′acal, *a.* fr. of Dem niac.

Demono′latry, *n.* భూతప్ర ప్రేతపూజ.

Demon′ol′ogy, *n.* పైశాచికశాస్త్ర విద్య, తంత్రశాస్త్రము.

De-mon′strable, *a.* రుజువుపఱ దగిన.

De-mon′strate, *vt.* show, పించు, ప్రతిపాదించు, ప్రదర్శించు, సకారణములతో నిరూపించు.

Dem′on-stration, *n.* pro ప్రమాణము, నిదర్శనము, ప్ర నము.

Dem′on strative, *a.* provi

నిర్దేశించిచూపునట్టి, ఋజువుచేయునట్టి, Demonstrative person = ప్రమాణములు చూపించెడు మనుష్యుడు. Demonstrative pronoun = నిశ్చయ వాచక స్వరూపము.

Dem'on stra'tor *n.* నిరూపించువాడు.

De-mor'aliza'tion, *n.* corruption of morals, నీతిని చెఱచుట, నీతి చెడుట.

De mor'alize, *vt.* corrupt, నీతిభ్రష్టునిచేయు, గుణమును చెఱచు.

Demoralizing, *a.* నీతిని చెడఁగొట్టెడు, దుర్నీతికరమైన.

Demote, *vt.* reduce; తగ్గించు, తక్కువస్థానమునకుపంపు.

Demotic, *a.* సామాన్యప్రజలకు సంబంధించిన.

De'mur', *vi.* object, ఆక్షేపించు, ఆలసించు, తప్పించుకొను.

De-mure', *a.* sober, serious; వెలుపలికి గంభీరముగా కనబడెడి, కపట వినయములు ప్రకటించెడి.

De-mur'rage, *n.* పడవను లేక రైలును కాలాతీతముగా నిలుపుట, కాలాతీత పరిహారమునకై చెల్లించు రొక్కము.

De'my, *n.* ఒకవిధమైన పరిమాణము గల కాకితము.

Den, *n.* మృగములు నివసించు గుహ, దొంగలు దాగెడు గృహము. చాటుమూలనున్న చిన్నగది.

De-na'tionali-zation. *n.* deprivation of national character, జాతీయ స్వత్వమును విచ్ఛిన్నము చేయుట.

De-nationalize, *vt.* deprive of national character, జాతీయ స్వత్వమును విచ్ఛిన్నముచేయు.

Dendriform, *a.* వృక్షతుల్యమైన.

Dendrology, *n.* వృక్షశాస్త్రము, వృక్షచరిత్రము.

Den'gue, *n.* కీళ్ళనొప్పులతో వచ్చెడి జ్వరము.

De-ni'able, *a.* కాదనదగిన, లేదనదగిన.

De-ni'al, *n.* disowning, తిరస్కరించుట, కాదని చెప్పుట.

Den'izen, *n.* dweller, citizen; కాపురస్థుడు, పట్టణవాసి.

De-nom'inate, *vt.* give name, పేరుపెట్టు; పేర్కొను.

De-nom'i-na'tion, *n.* kind, పేరుపెట్టుట, తరగతి, రకము.

De-nom'inator, *n.* గణితములో భిన్నరాశియందలి హారము.

De'no-ta'tion, *n.* వేరుచేయుట, తెలుపుట.

De-note', *vt.* indicate, తెలుపు, సూచించు, గుర్తుచేయు.

Deno'ting, *a.* తెలియజేసెడు.

Denouement, *n.* ఒకకథయందు గూఢముగనుండు అంశమును స్పష్టపఱచుట; (నాటకమునందు) నిష్ట.

De-nounce', *vt.* speak against, ఆక్షేపించు, బహిరంగముగా ఖండించు, లేక దూషించు, తీవ్రముగా విమర్శించు.

De-nounce'ment, *n.* denouncing, ఆక్షేపించుట, తప్పు అని బాహాటముగా చెప్పుట.

Dense, *a.* thick, compact; దట్టమైన, నిబిడమైన.

Dense'ly *adv.* దట్టముగా; సాంద్రముగా.

Dense'ness, Den'sity, *n.* దట్టము, సాంద్రము, చిక్కన, తఱచు.

Dent, *vt.* వంచు, నొక్కులు పడజేయు. —*n.* పల్లము, నొక్కు, సొట్ట, గుంట.

Den'tal, *a.* pert. to the teeth, దంత్యమైన, దంత సం., —*n.* దంత్యాక్షరము

Dentate, Dentated, *a.* toothed, పండ్లుగల.

Dent'ed, *a.* indented, నొక్కులుపడిన.

Dentiform, *a.* దంతాకారముగల.

Den'tifrice', *n.* పండ్లపొడి.

Den'tist, *a.* దంతవైద్యుడు.

Den'tistry, *n.* dental surgery, దంతచికిత్స, చేతపండ్లుపెట్టుపని.

Den-ti'tion, *n.* పండ్లు మొలచ

Denu'dation, *n.* making ba దిగంబరముచేయుట, వి యు లేకుండచేయుట.

Denude', *vt.* make bare, st off clothing or covering; ది బరముచేయు, ముసుగు లేక తీసివేయు.

De-nun'ci-ation, *n.* condem tion, నిందించుట, తప్పులు బ పెట్టుట, బహిరంగముగ వి చుట లేక ఖండించుట.

Deny', *vt.* లేదను, కాదను, ఇ టకు వీలుకాదను, తిరస్క

De-o'dorise, *vt.* కంపు పోగొ

De-part', *vt.* leave, విడిచిపె ఎడబాయు. —*vi.* వెళ్ళిపో బయలుదేరు.

De-part'ed, *a.* ఎడబాసిన, పోయిన.

De-part'ment, *n.* భాగము, శా ప్రకరణము.

De-part'ure, *n.* వెడలిపో బయలుదేరుట.

De-pend', *vt.* rely, నమ్మి యుండు, ఆధారపడియుండు, - పోషణలోనుండు.

De-pend'able, *n.* ఆధారపడద నమ్మదగిన.

De-pend'ant, *n.* ఆశ్రితుడు, పోషణలో నుండు వాడు.

De-pend′ence, *n.* పరాధీనత, ఆశ్రయించి యుండుట.

De-pend′ency, *n.* tributary state, సామంతరాజ్యము, ఒక రాజ్యమునకు లోబడిన చిన్న రాజ్యము.

De-pend′ent, *a.* relying or supported on something else, నమ్మియుండెడు, ఆశ్రయించుకొనిన, పరాధీనమైన.—*n.* one who is in another's maintenance, ఒకని పోషణలో నుండువాడు, ఆశ్రితుడు.

De-pict′, *vt.* represent; విపులముగా వర్ణించు, చిత్రించు, బొమ్మలతో బోధించు, వివరించు.

Dep-ic′tion, *n.* వర్ణము, చిత్రించుట.

Depi-late, *vt.* రోమములతొలగించు.

Depi-la′tion, *n.* రోమముల తొలగించుట.

De-pil′atory, *n.* extirpation of hair, వెండ్రుకలు రాలిపోవుట; వెండ్రుకలు రాలిపోవుట కుపయోగించు మందు.

De-plete′, *vt.* empty, use until none is left; వట్టిదిచేయు, పూర్తిగా నైపోవువఱకు ఉపయోగించు, ఖాళీచేయు.

De-ple′tion, *n.* ఖాళీచేయుట.

De-plor′ability, *n.* దుఃఖము, వ్యసనము.

De-plor′able, *a.* lamentable. దుఃఖకరమైన, వ్యసనపడదగిన.

De-plor′ably, *adv.* దుఃఖకరముగ.

De′plo-ra′tion, *n.* శోకించుట, దుఃఖించుట.

De′-plore′, *vt.* & *vi.* lament, దుఃఖించు, వ్యవనపడు.

Deploy, *vt.* విప్పితెఱచు.

Deployment, *n.* విప్పితెఱచుట.

Deplume′, *vt.* pluck off the feathers of, రెక్కలను ఊడదీయు, పోగొట్టు.

Deponent, *n.* one who deposes, సాక్షి, సాక్ష్యము నిచ్చువాడు.

De-pop′ulate, *vt.* దేశములోని ప్రజలను వెళ్లగొట్టు, నిర్మానుష్యము చేయు.

De-pop′u-la′tion, *n.* ప్రజానాశము; నిర్జనముగాజేయుట.

De-port′, *vt.* exile, దేశమునుండి వెళ్ళగొట్టు.

De′por′ta′-tion, *n.* banishment, దేశమునుండి వెళ్ళగొట్టుట.

De-port′ment, *n.* behaviour, conduct; ప్రవర్తన, నడవడిక.

De-pose′, *vt.* put out of office, declare under oath; పదవినుండి తొలగించు, సింహాసనభ్రష్టుని చేయు, కోర్టులో వాఙ్మూలమిచ్చు.

De-pos′it, *vt.* put down, దాచి

పెట్టు, భద్రపఱచుటకై యిచ్చు.—*n.* ద్రవమునుండి అడుగునకు దిగెడి పదార్థము; బ్యాంకు మొదలగు చోట్ల దాచుకొను ధనము; అడ్వాన్సుగా నిచ్చిన మొత్తము; ధరావత్తు సొమ్ము.

Deposit-receipt, *n.* ధరావత్తు రసీదు.

De-pos'itary, *n.* ఎవనివద్ద వస్తువులు దాచిపెట్టుకొందురో అట్టి వ్యక్తి.

De-p'osi'tion, *n.* సాక్ష్యము, వాఙ్మూలము, సింహాసనభ్రష్టత, పదవీభంగము.

De-pos'itory, *n.* store house, జాగ్రత్తగా ఏవేని సరకులు ఉంచు స్థలము.

De'pot, *n.* store-house, డిపో, సరుకులకొట్టు, ఉగ్రాణము.

Dep'ra-va'tion, *n.* నీతిచెడగొట్టుట, నీతి చెడుట.

Deprave', *vt.* corrupt, నీతిభ్రష్టుని చేయు.

De'praved', *a.* immoral, wicked; నీతిచెడిన, అతిదుర్మార్గమైన.

De-prav'ity, *n.* wickedness, vice; దుర్మార్గము, దుర్నీతి, చెడ్డ నడత.

Dep'recate, *vt.* disapprove, గర్హించు, త్రోసివేయు, నిరసించు.

Dep're ca'tion, *n.* కూడద
వద్దని మొఱపెట్టుకొనుట.

De pre'ciate, *vi.* విలువతక్కు
చేయు, చులకనగా నెంచు.

Dep're'ci-a'tion, *n.* lessen
the value, తక్కువగా ఎంచు
వెలతగ్గించుట.

Depre'ci-a'tive, } *a.* unde
De-preciatory, } valuing,
క్కువగా ఎంచెడు.

Dep'redate, *vt.* & *vi.* plund
lay waste; దోచుకొను,
పెట్టు, (దేశమును) పాడుచేయు

Dep're-da'tion, *n.* steal
robbery; దోపుడు, కొల్లగొట్టు

Dep're-da'tor, *n.* plunder
దోపుడుదొంగ, కొల్లకాడు.

Dep're-da-tory, *a.* plundering
దోచుకొనెడు, కొల్లపెట్టెడు,
ము నాశముచేసెడు.

De press', *vt.* lower, pr
down, make sad, weaken
తగ్గించు, అణచు, దించు,
తగ్గించు, మందముచేయు, వ్యా
పఱచు, బలహీనపఱచు.

De-press'ed, *a.* అణచబడిన, ఆ
పడెడి, దుఃఖించెడి, హీనమైన

De-pres'sion, *n.* విచారము,
ర్యము, ఆశవిడుచుట, పల్లము,

De-press'ive, *a.* క్రుంగ
అధైర్యపఱచెడు, మందము

Dep'ri-va'tion, *a.* bereaving, loss; లేకుండ జేయుట, పోగొట్టుట. నష్టము లేకుండ జేయబడుట.

De-prive', *vt.* take away from by force, బలవంతముగా లేకుండ జేయు, ఎడబాపు, ఉపయోగింపకుండునట్లు పెట్టు.

Depth, *n.* లోతు, గాంభీర్యము, సంపూర్ణత.

Depth'less, *a.* shallow, unfathomable, bottomless; లోతు లేని, లోతు అందని.

Dep'u-ta-tion, *n.* deputing, the persons deputed, ఒక కార్యమునకు, పంపుట, బదులుగాపంపుట, బదులుగా పంపబడినవారు.

De-pute', *vt.* appoint to do one's work or act in one's place, ఇంకొకనిపనికి లేక ఇంకొక స్థానమున నియోగించు, ప్రతినిధిగా పంపు. [క్రిందియుద్యోగి.

Dep'uty, *n.* ప్రతినిధి, సహాయుడు,

De'rail, *vt.* run off rails, రైలుకమ్ములనుండి తప్పించు. —*vi.* రైలుకమ్ములనుండి తొలగు.

De-rail'ment, *n.* going off the rails, పొగబండి మొ. కమ్ములపై నుండి తప్పుట.

De-range', *vt.* disturb, చెదఱగొట్టు, వరుస చెడగొట్టు, కలవఱపఱచు.

Derange'ment, *n.* mental disorder or insanity, క్రమము చెడుట, వ్యత్యస్తత, శరీరమున ధాతు ప్రకోపము, మనోవైకల్యము.

Der'e-lict', *a.* abandoned, పరిత్యజింపబడిన, దిక్కు లేని. —*n.* విడిచిపెట్టబడిన ఓడ.

Dis-train′, *vt.* seize for unpaid rent or other debts, జప్తిచేయు; అప్పులు వసూలుచేయుటకు ఆస్తి జప్తిచేయు; అప్పు క్రింద ఆస్తి తీసుకొను.

Dis-train′ment, *n.* బాకీరాబట్టుకొనుటకై చేసెడు జప్తివారంటు.

Dis-traint′, *n.* జప్తి, అప్పు క్రిందికాస్తిగైకొనుట.

Dis-traught, *a.* distracted, very much excited, పరధ్యానముగల.

Dis-tress′, *n.* great pain or sorrow, dangerous condition, క్లేశము, వ్యసనము, బాధ, దుఃఖము, అపాయస్థితి.—*vt.* cause pain or sorrow, make unhappy, దుఃఖితునిజేయు, బాధకలిగించు, క్లేశముకలిగించు.

Distressed, *a.* afflicted, ఆపదనొఁదిన.

Dis-tress′ful, *a.* sorrowful, దుఃఖకరమైన, దుఃఖముతో నిండిన.

Dis-tress-ing, *a.* painful, దుఃఖకరమైన.

Dis-trib′ute, *vt.* పంచిపెట్టు, వంతుప్రకారమిచ్చు, విభజించు, *Distribute justice* = న్యాయమిచ్చు.

Dis-trib′uter, *n.* పంచిపెట్టువాఁడు.

Dis′tri-bu′tion, *n.* పంచుట, పంచిపెట్టుట, పంపకము, వంతులువేసి ఇచ్చుట. *Distribution ratio*= వితరణ, నిష్పత్తి.

Dis′trib′utive, *a.* distributing, పంచియిచ్చెడు, పంపకమును తెలియజేయునట్టి.—*n.* (వ్యాకరణమందు) తలాచెఱి అను అర్థమును తెలిపెడు శబ్దము.

Dis′trict, *n.* division, province, జిల్లా, ప్రదేశము. *District board*= జిల్లాసమితి, జిల్లాబోర్డు.

Dis-trust′, *vt.* doubt, have no trust in, not depend on, ఆధారపడకపోవు.—*n.* అపనమ్మకము, సంశయము.

Dis-trust′ful, *a.* suspicious, అపనమ్మకపడునట్టి, నమ్మని, సందేహించెడు.

Dis-turb′, *vt.* అల్లరిచేయు, కలతపెట్టు, చెడగొట్టు, భంగముచేయు.

Dis-turb′ance, *n.* disquiet, agitation, commotion, నెమ్మదిచెఱచుట, కలఁత, తొందర, అల్లరి.

Dis-turbed, *pa.* నెమ్మదిచెడిన, కలఁతనొందిన, కదలిన.

Dis-turb′er, *n.* తొందరపెట్టువాఁడు, అల్లరి చేయువాఁడు.

Dis-un′ion, *n.* disagreement, ఐకమత్యము లేమి.

Dis-un′ite′, *vt.* separate, disjoin, వేఱుచేయు.

Dis-united, *pa.* వేఱుచేయఁబడిన, విడఁదీయఁబడిన.

Dis-use', *n.* వాడుక లేకపోవుట, చెల్లకపోవుట.

Dis-used, *a.* out of practice, no longer in use, వాడుక తప్పిన, అలవాటుతప్పిన, వాడుక లేని, చెల్లని.

Ditch, *n.* అగడ్త, కందకము, పరిఖ.—*vt.* కందకము త్రవ్వు, కందకములో వేయు.

Ditcher, *n.* ఉప్పరి, మన్నుత్రవ్వువాఁడు.

Di-theism', *n.* ద్వైతము.

Dit'to, *n.* the aforesaid thing, the same as before, అదే, పైనచెప్పినది, పూర్వోక్తము.—*adv.* in the same manner, as before or aforesaid, పైనిజెప్పిన ప్రకారము, సదరు ప్రకారము.

Dit'ty, *n.* song, పదము, పాట.

Diu'ret'ic, *n.* మూత్రవర్ధకము.—*a.* మూత్రవర్ధకమగు.

Di-ur'nal, *a.* daily, belonging to the day time, lasting a day, ప్రతిదినమైన, పగటిప్రొద్దుకు సంబంధించిన, ఒక దినముమాత్రమే ఉండెడి లేక నిలిచెడి.

Divan', *n.* దివాణము, కొలువుకూటము, మంత్రి, దివాను.

Di-var'icate, *vi.* ద్విభాగములగు, రెండుపాయలగు.—*vt.* ద్విభాగము చేయు, రెండుపాయలుచేయు.

Di-var'ication, *n.* రెండుభాగములుగాచేయుట, ద్విభాగము, రెండుపాయలగుట.

Dive, *vi.* నీటిలోమునుగు: *vt.* నీటిలోముంచు.—*n.* మునుక, ముంపు.

Div'er, *n.* నీటిలో లోతుకు మునుగువాడు.

Di-verge', *vi.* differ, భేదించు, మారు, చీలిపోవు, బహుభంగుల వ్యాపించు.

Di-vergence', } *n.* receding
Diver'gency, } from one another, పరస్పరము ప్రసరించుట, వ్యాపించుట.

Di-ver'gent, } *a.* different, వివి-
Diver'ging, } ధమైన, బహుళములైన, అనేకమైన.

Di'vers, } *a.* various, several,
Di'verse, } different, అనేకమైన, నానాప్రకారమైన, వివిధమైన.

Di'versely, *adv.* నానావిధముగా, వెవ్వేఱుగా.

Di-ver'sifi-cation, *n.* variegation, నానావిధముచేయుట, వివిధముచేయుట.

Di-ver'sified, *a.* variegated, నానారూపమైన.

Di-ver'sify, *vt.* make diverse

or various, నానావిధముగా చేయు, చిత్రవిచిత్రముగా చేయు.

Di-ver′sion, *n.* a turning aside, తిరుగుడు, మార్పు; మనస్సునకు కలుగజేయు మార్పు లేక విశ్రాంతి.

Di-ver′sity, *n.* variety, difference, నానావిధము, చిత్రవిచిత్రత.

Di-vert′, *vt.* turn aside, మళ్లించు, త్రిప్పు, త్రోవనుండి తప్పించు, తనపనిని మఱపించు.

Di-ver′ting, *a.* amusing, వినోదకరమైన, నవ్వించెడు.

Di-ver′tive, *a.* amusing, వినోదకరమైన, నవ్వించెడు.

Di-vest′, *vt.* strip, rid, free, తీసివేయు, తొలగించు, విముక్తుని జేయు, లాగివేయు, ఊడదీయు.

Di-vide′, *vt.* separate, distribute; విభజించు, ఖండించు, భాగించు, రెండుగా జేయు, వేఱు చేయు, ప్రత్యేకించు, పంచిపెట్టు.—*vi.* వేఱగు, విభాగమగు.

Divi-de′able, *a.* divisible, భాగింపఁదగిన, భాజ్యమైన.

Divided, *a.* separated, disunited, భాగింపఁబడిన, విభక్తమైన, పరస్పర భేదములు కలిగిన.

Di-vide′dly, *adv.* separately, వేఱు వేఱుగా.

Div′idend, *n.* a number or quantity to be divided, money earned by a company and divided among the owners of the company, భాగింపవలసిన మొత్తము లేక సంఖ్య, భాజ్యము; కంపెనీకి వచ్చిన లాభము లేక ఆదాయము, పాలు, భాగము.

Div′ider, *n.* భాగించునది లేక భాగించువాడు.

Di′vi-di′vi, *n.* తోళ్లు పదును చేయుట కుపయోగించు ఒకదినుసు కాయ కాచెడు చెట్టు.

Div-i-na′tion, *n.* foreseeing the future, a skillful guess or prediction, రాగల సంగతి చెప్పుట; శకునము చెప్పుట; సోదె; జ్యోతిషము.

Di-vine, *a.* దివ్యమైన, దైవికమైన, అమానుషమైన.

Di-vinely, *adv.* దైవికముగా, ఈశ్వరసమానముగా.

Di-vin′er, *n.* రాబోవుదానిని చెప్పు వాఁడు, సోదెచెప్పువాఁడు.

Div′ing, *a.* నీటిలో లోఁతుకు మునిఁగెడు.

Di′ving-bell′, *n.* నీటిలో లోఁతుగా వెళ్లుటకు పెద్ద యంత్రము.

Di-vin′ity, *n.* divine being, a god, divine nature or quality, దేవుఁడు, పవిత్రమూర్తి,

దేవత్వము, పవిత్రత, ఈశ్వరవిషయకశాస్త్రము, వేదాంతశాస్త్రము.

Di-vis'ibil'ity, *n.* భాగింపఁదగియుండుట.

Di-vis'ible, *a.* capable of being divided, భాగింపఁదగిన.

Di-vi'sion, *n.* separating into parts, distribution, separation; part, section, share, partition, district, compartment; difference, విభాగము చేయుట, వంతులువేయుట, విభాగింపబడి యుండుట, అంశము, భాగము, వంతు, అడ్డము, తెర, ప్రదేశము, అఱ, విరోధము, కలహము; (సంఖ్యలయొక్క) భాగహారము, హరణము.

Di-vi'sional, *a.* ఒకభాగము సంబంధమైన.

Di-vi'sor, *n.* a number by which another number is divided; హరించెడు సంఖ్య, హారము, భాజకము.

Di-vorce', *n.* a legal ending of a marriage; కోర్టుద్వారా వివాహము రద్దుపరచుట, విడాకులు, వివాహమును రద్దుచేయుట.

Div-orcement, *n.* వివాహబంధమును తప్పించుకొనుట.

Di-vulge, *vt.* reveal, రహస్యమును వెలిబుచ్చు, బయటపెట్టు.

Diz'zy, *a.* disposed to stagger, or spin ro confused, not steady, తిరుగుచున్న, పడిపోవున కలవరపడిన, నిబ్బరము

Do, *vt.* perform, execute, out; చేయు, జరిగించు, నడ నెఱవేర్చు.—*vi.* act, be go on, fare, be, suit, answer the purpose, జరిగించు, నడచుకొను, ఉండు, సరిపడు, పనికివచ్చు, యోగించు, ఒదవు. *How d do* = క్షేమమా? *Have do* ముగించు. *Have done wi* తానుచేయవలసినదేమో చేసి *Your carelessness will do* = నీయజాగ్రత పని *That will do* = అదిచా *Have to do with* = సం ము కలిగియుండు. *You h nothing to do with it* = తో నీకు పనిలేదు. *Do wi* తీర్చుట, ముగించివేయుట.— *v.* నిశ్చయార్థకము, ప్రశ్నా వ్యతిరేకార్థకము. మొ. యందు ఉపయోగించు ఉప

Doc'ile, *a.* obedient, managed; వినయము లొంగెడి, సులభముగా దియుటకు లేక బోధిం

శీలైన; విధేయతకలిగిన.

Do cil'ity, *n.* విధేయత; వశ్యగుణము, లొంగుబడి.

Dock, *n.* ఓడలు నిలుచుచోటు, ఓడలు తయారగుచోటు; ఖైదిని విచారణకాలములో నిలిపెడి పెట్టె.



DOCK.

Dock'et, *n.* a list, సూచీపత్రము. —*vt.* లిస్టులో వ్రాయు.

Dock'yard', *n.* ఓడరేవు దగ్గఱి యావరణము.

Doc'tor, *n.* వైద్యుడు, పండితుడు, కళాపరిషత్తువారి బిరుదు పొందిన వాడు.

Doc'toral, *a.* వైద్యుని సంబంధమైన.

Doc'torate, *n.* పండితస్థానము, పండితుఁడు అను పట్టము.

Doc'toress, Doc'tress, *n.* వైద్యురాలు.

Doc trinal, *a.* మతమును గుఱించిన, సిద్ధాంత సం.

Doc'trine, *n.* teaching, మతము; సూత్రము; సిద్ధాంతము.

Doc'ument, *n.* a written or printed paper, original document = దస్తావేజు, పత్రము. మూలపత్రము; అసలు దస్తావేజు.

Doc'u-men'tary, *a.* pert. to written evidence, లిఖితరూపకమైన, దస్తావేజు సంబంధమైన.

Dodder, *vi.* shake; tremble, వణకు; గడగడలాడు.

Dodge, *vt,* తప్పించుకొనుటకు లేక నిజము కప్పిపుచ్చుటకు యత్నము చేయు.—*n.* యుక్తి, తంత్రము.

Doe, *n.* ఆడుజింక.

Doer, *n.* చేయువాఁడు; కర్త.

Does, (డజ్) *the third per. sing. pres. tense of* Do, చేయుచున్నాడు, చేయుచున్నది.

Doff, *vt.* take away, తీసివేయు; తొలగించు.

Dog, *n.* కుక్క; కుక్కపల్లువంటి యినప కొక్కెము.

Dog-box, *n.* రైలు పెట్టెలలోని కుక్కల నెక్కించు పెట్టె.

Dog-days, *n.* వేసవికాలపు దినములు.

Dog'cart, *n.* రెండు చక్రముల చిన్న బండి.

Dog'cheap, *a.* అతిచౌకయగు; కుక్కముటికైన.

Dog'ear, *n.* కుక్క చెవి; పుస్తకపు పేజీచివర మడిగినలిగిన పుటకు పేరు.

Dog'-fanc'ier, *n.* కుక్కలవ్యాపారి.

Dog'-flea', *n.* కుక్క ఈగ.

Dog'-fly', *n.* కుక్క ఈగ.

Doge, *n.* వెనీసు పట్టణమునందలి ప్రధాన న్యాయాధిపతి.

Dog'ged, *a.* persistent, మొండిపట్టుగల; మూర్ఖమైన. హఠము గల.

Dog'gedly, *adv.* మొండిగా, పట్టు విడువకుండ.

Dog'gedness, *n.* మూర్ఖపుపట్టు, పెడసరము.

Dog'gerel, *n.* ఛందోబద్ధము కాని కావ్యము.

Dog'gish, *a.* churlish, snappish, కుక్కవంటి దుస్స్వభావము గల, మొండియైన, మూర్ఖుఁడైన.

Dog'-louse', *n.* కుక్క పేను.

Dog'ma, *n.* belief, కారణము; ప్రశ్నింపరాని ధర్మము; విధి; ఆచారము; నమ్మకము.

Dog-mat'ic, }
Dog-matical, } *a.* arrogantly authoritative; positive; dictatorial, పిడివాదముచేసెడు, కారణములేని, మూర్ఖమైన, అహేతుకమైన.

Dog-mat'ically, *adv.* పిడివాదముగా, హేతుపూర్వము కాకుండ.

Dog'matism, *n.* arro assertion, పిడివాదము, పూర్వకము కాని మతము.

Dog'matist, *n.* arrogant ad cer of opinions, చూపక మూర్ఖముగా వాఁడు.

Dog'matize, *vt.* assert princi or teach opinions with u confidence and arrog తాను చెప్పినదే సరియని వులు చూపకుండ చెప్పు.

Dog-'rose, *n.* అడవి గులాబి.

Dog'sleep, *n.* pretended sl దొంగనిద్ర, అల్పనిద్ర.

Dog'star, మిక్కిలి ప్రకా నక్షత్రము.

Dog'tired, *a.* very tired, అలసిన.

Dog'tooth, *n.* కోఱపల్లు.

Doing, *n.* deed, action, కృత్యము, పని.

Dole, *n.* a portion of m given in charity, భిక్ష, భా —*vt.* దానముచేయు, కొంచెముగాయిచ్చు, భిక్ష పె

Doleful, *a.* sad, dismal, మైన, దుఃఖకరమైన.

Doll, *n.* పిల్లల ఆటవస్తువు,

Dol-lar, *n.* అమెరికా, చై లలోని నాణెము.

Do'lor, } n. grief, దుఃఖము.
Do'lour, }

Dol'orous, a. sorrowful, painful, దుఃఖకరమైన, బాధాకరమైన.

Dol'phin, n. బేడిసచేఁప, గండుమీను.



Dolphin.

Dolt, n. fool, బుద్ధిహీనుఁడు, మొద్దు.

Dolt'ish, a. stupid, మొద్దైన, మోటైన, మందబుద్ధిగల.

Do-main', n. భూమి, రాజ్యము.

Dome, n. గుమ్మటము, గుమ్మజు.

Domes'tic, a. గృహసంబంధమైన, స్వదేశమైన, విదేశీయముకాని.—n. *Household servant* = ఇంటి నౌకరు, *Domestic economy* = గార్హస్థ్యశాస్త్రము, సంసారికశాస్త్రము.

Do-mes'ticate, vt. tame, మచ్చికచేయు, పెంచు, సాఁకు.

Do-mes'ticated, pa. tamed, పెంపుడు, సాఁకెడు.

Do-mes'ticity, n. సంసారికము.

Dom'icile, n. నివాసస్థలము, ఇల్లు. —vi. dwell, నివసించు.

Domiciled, pa. స్థిరనివాస మేర్పఱచుకొని జీవించుచున్న.

Domi-cil'iary, వాసస్థాన సం., ఇంటి సం.

Dom'inance, } n. ascendancy,
Dom'inancy, } ప్రబలత, ముఖ్యత, ఆధిక్యము, అధికారము.

Dom'inant, a. ascendant, ruling, ప్రబలమైన, ముఖ్యమైన, ఏలుచున్న, అధికారము చేయుచున్న.

Dom'inate, vi. ప్రబలమైయుండు, అధికమై యుండు. —vt. rule, govern, ఏలు, పాలించు.

Dom'i-nation, n. dominion, అధికారము, ప్రభుత్వము.

Dom'inative, a. ruling, ఏలెడు, ప్రభుత్వముచేయుచున్న.

Dom'i-neer, vi. tyrannize, బలవంతముగా నేలు, పెత్తనముదాల్చు, బాధించు, హింసించు.

Dom'i-neering', a. overbearing, అధికారముచూపెడు, అహంకారముతో నడచుకొనెడు.

Do'minion, n. రాజ్యము, రాష్ట్రము, దేశము, పరిపాలన.

Dom'ino, n. పాచిక.

Dom'inos, n. pl. ఒకవిధమైన, పాచికలాట.

Don, vt. దుస్తులుధరించు.

Do-na'tion, n. చందా, దానము, సహాయము.

Done, *p. p.* of Do.

Do-nee, *n.* పుచ్చుకొనినవాఁడు, దానము తీసుకొనువాఁడు.

Don'jon, *n.* కోటమధ్యమందు గోపురము.

Donkey, *n.* ass, గాడిద.

Do'nor, *n.* దాత, దానమిచ్చువాడు.

Doo'dle, *n.* పిచ్చివాఁడు, తెలివితక్కువవాడు.

Doo'ly, *n.* డోలి, పల్లకి, సవారి.

Doom, *n.* ruin, తలవ్రాత, నాశనము.—*vt.* విధించు.

Dooms'day, *n.* క్రైస్తవమతానుసారము ప్రళయకాలమున జీవులను విచారించు దినము.

Door, *n.* the shutter of ony opening, entrance. తలుపు, వాకిలి, ద్వారము, ప్రవేశము. *The fault is laid at his door* = తప్పు అతనిపైని మోపఁబడినది. *To show to the door* = వెలుపలకు పొమ్మనుట.

Door-case, *n.* ద్వారబంధము.

Door'keep'er, *n.* porter, ద్వారపాలకుడు.

Door'sill', *n.* threshold, గడప.

Door'way, *n.* entrance, ద్వారము.

Dor'mancy, *n.* quiescence, ప్రచ్ఛన్నస్థితి.

Dor'mant', *a.* latent, hid *Dormant partner* = పడని లోపాయకారి, భాగ

Dor'mitive, *n.* soporific, op నిద్రకలుగజేయు మందు.

Dormitory, *n.* విశాలమైన గది.

Dor'mouse, *n.* చుంచెలుక యొకజంతువు.

Dorsal, *a.* of, on or near back, వెన్నుకు సంబంధించిన.

Dorsum, *n.* వీపు; వెన్ను.

Dory, *n.* చిన్నపడవ.

Dose, *n.* మందుయొక్క మోతా మాత్ర.—*vt.* *Give dose* మందిచ్చు.

Dot, *n.* చుక్క; బొట్టు; స్త్రీధనము; —*vt.* చుక్క లేక బొట్లుపెట్టు.

Do'tage', *n.* the foolish childish condition ca by old age, ముసలితనము కలిగిన బుద్ధిమాంద్యము లేక త్వము.

Do'tal, *a.* స్త్రీధన సంబంధమై

Do'tard, *a.* వార్ధక్యమువలన దౌర్బల్యము కలిగినవాఁడు.

Do-tation, *n.* endowing marriage portion o woman, హారణము, మిచ్చుట.

Dote, *vt.* be foolishly fond of, పిచ్చిగా ప్రేమించు.

Doter, *n.* dotard, బుద్ధి నశించిన ముసలివాఁడు, మిక్కిలిగా ప్రేమించువాఁడు.

Dot′ing, *a.* అతి ప్రేమగల, మిక్కుటముగా ప్రేమించెడు.

Dot′ingly, *adv.* వెఱ్ఱిగా, అతి ప్రేమతో.

Dot′ish, *a.* foolish, weak, వెఱ్ఱియెత్తిన, బుద్ధినశించిన.

Dot′ted′, *a.* marked with dots, చుక్క పెట్టిన, చుక్కలు పెట్టిన.

Dot′ty, *a.* mad, పిచ్చి.

Dou′ble, *a.* రెట్టింపు; జంటయైన; —*vt.* రెట్టించు; మడత పెట్టు.—*vi.* రెట్టింపగు;—*n.* రెండింతలు.

Doub′le-bond, *n.* ద్విబద్ధము.

Doub′le deal′er, *n.* మోసగాఁడు.

Doub′le-deal′ing, *n.* మోసము, కపటము.

Doub′le-edged, *n.* రెండంచులుగల.

Double entendre, *n.* రెండర్థములుగల మాట: వాటిలో ఒక అర్థము అశ్లీలమైనది.

Dou′ble entry, *n.* జమాఖర్చు లెక్కలు వ్రాయుటలో జంట పద్ధతి.

Dou′ble-faced′, *a.* మోసకృత్యమైన.

Dou′ble-handed, *a.* మోసము చేసెడు.

Dou′ble-heart′ed′, *a.* treacherous, ద్రోహచింతగల.

Dou′ble-lock′, *vt.* రెండుబీగములు వేయు, రెండు గడియలు వేయు.

Dou′ble-meaning, *a.* ambiguous, రెండర్థములుగల, ద్వ్యర్థమైన.

Dou′ble-minded, *a.* unsettled, చపలచిత్తుఁడైన. [కపటము.

Dou′bleness, *n.* ద్విగుణము. రెట్టి,

Doub′let, *n.* close fitting garment, pair, ఒకమోస్తరు చొక్కాయి; pair, జత, జోడు.

Dou′ble-tongued, *a.* రెండునాలుకలుగల, కపటియైన.

Dou′b′lets, *n. pl.* పాచికలలో జతగా పడెడు పందెము.



Doublets.

Dou′bly, *adv.* twofold, రెండింతలుగా, రెట్టిగా.

Doubt, (డౌట్), *vt. & vi.* సందేహించు, సంశయించు, అనుమానపడు.—*n.* distrust, suspicion, uncertainty, సందేహము, అనుమానము, సంశయము.

Doubt'ful, *a.* సంశయాస్పదమైన, సంశయించెడి, నమ్మికలేని.

Doubt'fully, *adv.* suspiciously, సందేహముగా.

Doubt'fulness, *n.* suspiciousness, సందిగ్ధత, సందేహము.

Doubt'less, *adv.* undoubtedly, నిస్సందేహముగా, నిశ్చయముగా.

Dou'ceur (డ్యూశ్యూర్), *n.* bribe, reward, లంచము, పారితోషికము.

Douche, *n.* పిచుకారి, చిమ్మనగొట్టము.—*vt.* పిచుకారితో కొట్టు.

Dough, *n.* తడిపినపిండి; బిస్కట్లు, రొట్టెలు వగైరాలు చేయుపిండి.

Dough'ty (డౌటి), *a.* valiant, పరాక్రమముగల.

Dou'ghy, *a.* చక్కగా కాలని.

Dour, *a.* severe, gloomy, గంభీరమైన, విచారకరమైన.

Douse, *vt.* plunge into water, throw water over, నీటిలో ముంచు, నీళ్లుచల్లు.

Dove, *n.* pigeon, పావురము, గువ్వ.

Dove'cot', **Dove'cote**, *n.* dovehouse, పావురములగూడు.

Dove'tail', *n.* the m
of fastening boards
timbers together by l
one piece, in the form
dove's tail spread or
reversed, into a corres
ing cavity in anoth
that it cannot be d
out; this is the stro
of all the the fastenin
jointings, పలకలను
యందు కొనను వెడల్పుగా
కుసి లేక పల్లు, లేక అట్ట
చేర్చుట.—*vt.* 1. to uni
tenons in the form of a
on's tail, spread, let i
board or timber, కుసివేసి
2. to fit or adjust ex
and firmly, to adapt, as
institution to anoth
that they work tog
smoothly and harmoni

Dow'ager, *n.* a widow
possession of a dowe
jointure, భర్తయొక్క
కొంతభాగమునకు హక్కు
విధవ.

Dow'dy, *n.* నాగరికము లే

Dow'er, **Dow'ery**, *n.* హరణము;
ము; తండ్రి
కిచ్చు ఆస్తి.

Down, *n.* soft feathers, మెత్తని పక్షియీకెలు; తూలిక, మెత్తని బొచ్చు. *prep & adv.* క్రింద; దిగువ, క్రిందికి;—*vt.* put down, క్రింద పడవేయు, అణగద్రొక్కు.

Down'cast', *a.* dejected, sad; discouraged, చిన్నబోయిన; ఖిన్నుడైన; చింతాక్రాంతమైన.

Down-fall, *n.* ruin, decline, fall, నాశము, క్షీణము.

Down'fall'en, *a.* ruined, నాశమైన.

Down'hill', *a.* దిగుడుగానున్న, sloping.—*n.* ఏటవాలు ప్రదేశము, slope.—*adv.* కొండక్రిందికి, down a hill.

Down'pour', *n.* heavy rain, heavy shower, పెద్దవాన, జడివాన; కుంభవృష్టి.

Down'right', *a.* thorough, complete, సంపూర్ణమైన, స్పష్టమైన;—*adv.* స్పష్టముగా; పూర్తిగా; బొత్తిగా.

Down'rightly, *adv.* plainly, స్పష్టముగా. [ము.

Down'stairs, *a.* మేడక్రింది భాగ

Down'trodden, *a.* oppressed, అణచివేయబడిన; త్రొక్కివేయబడిన.

Down'ward, *a.* క్రిందికైన, క్రిందివైపైన.

Down'wards, *adv.* to a lower place, to a lower condition, క్రిందికి, దిగువకు; తక్కువస్థితికి.

Down'y, *a.* covered with down; soft; made of down, నూఁగుతోకప్పఁబడిన, నూఁగువంటి, సన్నమైన, మెత్తని బొచ్చుతో చేయబడిన.

Dow'ry, *n.* dowery, హారణము, కట్నము, శుల్కము.

Dox-ol'ogy, *n.* ఈశ్వరస్తుతి.

Doze, *vi.* sleep lightly, కునుకుతీయు, తూగు, నిద్రవబ్బుగానుండు.—*n.* కునికిపాట్లు, నిద్రమత్తు.

Doz'en, *n. & a.* twelve, పండ్రెండు.

Doz'y, *a.* sleepy, నిద్రమబ్బుగానున్న.

Drab, *n.* లంజె, తొత్తు, బూడిదె రంగుగల నారబట్ట.—*a.* బూడిద రంగుగల.

Drachm, *n.* Dram = ఔన్సులో 16 వ భాగము.

Draff, *n.* కుడితి, కడుగు.

Draft, *n.* drawing into the mouth; an order for payment; ఈడ్చుట, ఈడ్పు, ఆకర్షణము; నమూనా, చిత్తు; నోటిలోనికిపీల్చుట, బరాతము, హుండీ. —*vi.* ముసాయిదా లేక చిత్తు

వ్రాయు.—*a.* లాగుట కుపయోగించెడు.

Drafts'man, *n.* చిత్తులు లేక నమూనాలు వ్రాయువాడు.

Drag, *vt.* ఈడ్చు, లాగు, గుంజు. —*vi.* ఈడ్చుకొనుచుపోవు.— *n.* ఆటంకము, భారము.

Drag'gle, *vt.* బురదలో ఈడ్చి మురికిచేయు.

Drag'net, *n.* ఒకవిధమైన వల.

Drag'on, *n.* కట్టుకథలలో చెప్పెడి మంటలుగ్రక్కు మృగము, భేతాళము.

Drag'onet, *n.* a little dragon, ఒక జలజంతువు.

Dragon-fly, *n.* తూరీఁగ, తూనీఁగ.

Drag'on'sblood', *n.* సీమగాండా మృగపునెత్తురు, ఒకదినుసు గుగ్గిలము.

Dragoon', *n.* soldier who fights on horseback, గుఱ్ఱముపైనెక్కి యుద్ధముచేయు నాశ్వికుడు.—*vt.* గుఱ్ఱముపైనెక్కి యుద్ధముచేయు.

Drain, *n.* gutter, మురికికాలువ, జలదారి.—*vt.* empty, ఖాళీచేయు, వట్టిచేయు, తోడిపోయు. —*vi.* flow off, ఖాళీ అగు, కాఱిపోవు.

Drain'age, *n.* draining, drawing off water; కాలువలు, లేక గొట్టములద్వారా నీరు నిలువకుం చేయుట.

Drake, *n.* male duck, బాతు.

Dra'ma, *n.* నాటకము, ప్రదర్శ

Dra'matic,
Dra'matical, } *a.* నాటకసం మైన; కుతూ వింతపుట్టించెడు.

Dra'matist, *n.* a writer dramas, నాటకములు వ్రా వాడు.

Dram'atize, *vt.* make a dra of, నాటకముగా వ్రాయు.

Drank, *pt.* of Drink.

Drape, *vt.* cover or hang cloth of any kind, especi as a decoration, గుడ్డ అలంకరించు.—*n.* రంగు లతో చేసిన అలంకారము.

Dra'per, *n.* బట్టలవర్తకుడు.

Dra'pery, *n.* బట్టలవ్యాపారము.

Dras'tic, *a.* acting with f or violence, కఠినమైన, మైన, ఖచ్చితమైన.

Draught,
Draft, } *n.* a current air; act of p loads, గాలితెర; బరు లాగుట; చేపలను పట్టుటకు వేసి లాగుట; ఓడప్రయా చేయుటకు కావలసిన నీటి లోతు.

Draughts, *n. pl.*, checkers, సొగటాలవంటి ఒకవిధమైన ఆట.

Draughts'man = Draftsman.

Dra'vid'ian, *a.* ద్రావిడసంబంధమైన.—*n.* ద్రావిడుఁడు.

Draw, *vt.* pull, attract, extend, write, bring out, receive, suck up, describe, ఈడ్చు, లాగు, ఆకర్షించు, సాగదీయు, సాఁగఁగొట్టు, గీయు, వ్రాయు, బయటికితీయు, పుచ్చుకొను, పీల్చు, వర్ణించు. *Draw up*=నకలువ్రాసి తయారుచేయు, *Draw lots* = చీట్లువేయు, *Drawn battle* = సమానయుద్ధము, ఒకరికి విజయము నిశ్చయము కానిది. *Draw back*= వెనుకఁ దీయు. *Draw near* = దగ్గరకు వచ్చు, సమీపించు.—*vi.* pull, form pictures, shrink, move, come, to make a demand for dues, లాగు, ఈడ్చు, చిత్రములు వ్రాయు, వర్ణించు, చిన్నదగు, వచ్చు, జరుగు, కదలు, హుండి వ్రాయు.

Draw'back', *n.* a disadvantage, లోపము, ప్రతిబంధము, అననుకూలము, ఆక్షేపము.

Draw'bridge, *n.* bridge that can be entirely or partly lifted, lowered or moved to one side, పూర్తిగాకాని లేక సగముగాకాని ఎత్తి తిరిగి వేయుటకు వీలుగానుండు వంతెన.



Drawbridge.

Draw-ee, *n.* one on whom a bill of exchange is drawn, హుండకి సొమ్ము చెల్లించవలసిన వాఁడు.

Draw'er, *n.* మేజాలోని అర; హుండీవ్రాసినవాఁడు. *pl.* షరాయి, చల్లడము.

Draw'ing, *n.* sketching, sketch, picture. చిత్రములు వ్రాయుట, పటము, నమూనా, చీట్లు ఎత్తుట. *Drawing box* = చిత్రకారుని పరికరములుంచెడు పెట్టె.

Drawing-room, *n.* reception room, ఇంటికివచ్చిన అతిథులను లేక పెద్దమనుష్యులను కూర్చుండబెట్టు గది.

Drawl, *vt.* & *vi.* talk in a slow lazy way, తిన్నగా సాగదీసి

మాట్లాడు.—*n.* తిన్నగా మాట్లాడుట.

Drawn, *pp.* of Draw. *Drawn battle* = సమానమైన యుద్ధము. *Drawn game* = సమానమైన ఆట.

Draw-well, *n.* తోడెడుబావి, చేదడుబావి.

Dray, *n.* బరువులు లాగు బండి.

Dread, *vt.* fear greatly, ఎక్కువగా భయపడు, భీతిజెందు, బెదరు. —*n.* భీతి, భయము, బెదరు.

Dread'ful, *a.* terrible, awful, fearful, భయోత్పాదకమైన, భయమును కలిగించెడి, భయంకరమైన.

Dread'fully, *adv.* భయంకరముగా.

Dread'fulness, *n.* భయంకరత్వము.

Dread'less, *a.* fearless, నిర్భయమైన.

Dread'nought, *n.* పెద్దయుద్ధనౌక.

Dream, *n.* కల, స్వప్నము.—*vt.* కలలు కను.

Dreary, *a.* dull, without cheer, sad, స్తబ్ధమైన, సంతోషహీనమైన, విచారకరమైన.

Dredge, *n.* చేపలు పట్టెడు ఒక మోస్తరు వల.—*vt.* catch, or gather with a dredge, వలవేసి పట్టు.

Dredger, *n.* machine for cleaning or deepening a harbour or channel, నదినుండి లే రేవునుండి మట్టిని త్రివేసి బాగు యంత్రము.

Dreg, *n.* sediment. మడ్డి, మష్టు. *The dregs of soci* అధములు, నీచులు.

Dreg'gish, } **Dreg'gy,** } *a.* foul, fec muddy, మడ్డి నిండిన, మలినమైన, మష్టుగల, అముగల.

Drench, *vt.* తడుపు, ముంచు *n.* a soaking, తడుపుట. వేయుట.

Dress, *n.* ఉడుపు, దుస్తులు, ములు.—*vt.* make ready care for, దుస్తులువేయు, సిద్ధముచేసి పెట్టు, భద్రప జాగ్రతతీసుకొను; పుండ్లు గాయములుకడిగి మందువేసి

Dressed, *pa.* బట్టలు తొడుగ వండబడిన.

Dress'er, *n.* బట్టలుధరించువా కట్టు కట్టువాఁడు, వైద్యుడు.

Dress'ing, *n.* వస్త్రధారణము కారము, కట్టుకట్టుట. *Dre case* = సింగారపుదాను.

Dres'sy, *a.* showy in అలంకార ప్రియుడైన, దా నందు ప్రీతిగల.

Drest, *p.p.* of Dress.

Drew, *pt.* of Draw.

Drib'ble, *vt.* trickle, బొట్లు బొట్లుగాకార్చు, కారునట్లుచేయు.—*vi.* బొట్లుబొట్లుగా కారు.—*n.* కారెడిబొట్లు లేక చుక్కలు.

Drib'blet, Driblet, *n.* a small piece, a small sum, కొంచెము, చిల్లరసొమ్ము.

Dried, *pt. & p.p.* of Dry.—*a.* ఎండిన, ఇంకిన, ఆఱిన, వట్టిపోయిన.

Drift, *n.* meaning; direction of, అర్థము, ఉద్దేశము, thought; ప్రవాహములో కొట్టుకొనిపోవుట, గాలికి కొట్టుకొని వచ్చిన యిసుక లేక మట్టిమేడ, దిబ్బ, యోచన చేయువిధము, రీతి.—*vi.* ప్రవాహములో కొట్టుకొనిపోవు, ఒక నియమములేక పరిపరివిధములుగా కొట్టుకొనిపోవు, గాలికి తేలిపోవు.—*vt.* carry along, లాగుకొనిపోవు.

Drift'less, *a.* aimless, గుఱిలేని, ఉద్దేశశూన్యమైన.

Drift-wood, *n.* గాలికి కొట్టుకొని వచ్చి ఒడ్డునపడిన కొయ్యసామాను; వరదలలో కొట్టుకొనివచ్చు కలప.

Drill, *vt.* make a hole (with drill) రంధ్రములుచేయు, తొలుచు, కవాతు నేర్పు, తర్బీదుచేయు.—*n.* రంధ్రములుచేయు (బరమావంటి) మర, కవాతు లేక శరీరవ్యాయామము, డ్రిల్లు గుడ్డ.

Dril'ling, *n.* a heavy twilled fabric, ఒకదినుసు దళమైనగుడ్డ.

Drill-plough, *n.* వెదగొఱ్ఱు.

Dri'ly = Dryly.

Drink, *vt.* త్రాగు, పానముచేయు, పీల్చు.—*vi.* drink the health or to the health of = త్రాగు, పానముచేయు, కల్లుత్రాగు, మద్యపానముచేయు (ఒకనికి) క్షేమమును గోరుచు త్రాగు.—*n.* intoxicating liquor, సారాయి. నీరు పానకము మొదలగు త్రాగెడి పదార్థములు, పానీయము,

Drink'er, *n.* త్రాగువాడు.

Drink'ing, *n.* taking sprituous liquors, కల్లుత్రాగుట.

Drink-money, *n.* త్రాగుడు నిమిత్తము ప్రత్యేకింపబడిన సొమ్ము.

Drink-offering, *n.* an offering of wine, etc. మద్యాది సమర్పణము.

Drip, *vt.* కార్చు.—*vi.* కారు.—*n.* కారుట, బొట్లు.

Drip'ping, *n.* బొట్లుబొట్లుగా కాఱుట లేక కాఱినది.

Drip'stone, *n.* నీరు వడియగట్టు ఒకవిధమైన ఱాతిమఱిగ.

Drive, *vt.* తోలు, నడిపించు, వెళ్లగొట్టు, దిగగొట్టు.—*vi.* be forced along, ఉరవడిలో ముందుకుపోవు. బండిలోపోవు, విలా

సార్థము బయటికి షికారువెళ్లు,—*n.* a trip in a carriage; pressure, impelling force, విలాసార్థము బండిలోపోవుట, ఒత్తిడి, తొందఱ, నడిపించెడిశక్తి, తోలుట.

Drivel, *n.* foolish talk; saliva. అవకతవక ప్రసంగము, నోటిలో కారు ఉమ్మి లేక జొల్లు లేక చొంగ.

Driv′eler, *n.* slaverer, idiot, fool, చొంగకార్చుకొనువాఁడు, తెలివితక్కువవాఁడు, బేల.

Driv′eling, *a.* slavering, చొంగకార్చుకొనుచున్న.

Driv′en, *pp.* of Drive.

Driv′er, *n.* coachinan, బండితోలువాడు, సారధి.

Driz′zle, *vi.* rain slightly in very small drops, చినుకులుగా కురియు, తుంపరలుగా వర్షించు. —*n.* fine small rain, చినుకులు, తుంపర, తూర.

Driz′zly, *a.* characterised by drizzle, చినుకులుపడుచున్న.

Droll, *n.* odd and amusing buffoon, విచిత్రమైన, వికారమైన, నవ్వించెడి హాస్యకాడు.

Droll′ery, *n.* buffoonery, ఎగతాళి, హాస్యము.

Drom′edary, *n.* an Arabian camel, ఒంటె, లొట్టిపిట్ట.

Drone, *n.* male bee, i loafer, మగతేనెటీగ, పోతు; బంయిమనెడి శ *vt.* spend time idly, కాలము వృథాచేయు; ధ్వనిచేయు, ఒకేమాదిరి పుట్టించెడి ధ్వని చేయు.

Dron′ish, } *a.* like a dr
Dron′y, } indolent, slow,
రియైన, బద్ధకముగల, చు దనము లేని.

Droop, *vi.* hang down, be down, వాలిపోవు, వ్రేలా పోవు, బడలిపోవు.—*vt.* వా వాలునట్లుచేయు.

Droop′ing, *a.* hanging do వాలిపోయిన, వ్రేలాడు ఉత్సాహహీనమైన.

Drop′sical, *a.* fr. Dropsy.

Drop′sy, *n.* anasarca, జ రము, పాండురోగము.

Dross, *n.* the waste that co to the surface of mel metals; rubbish; wa material, లోహము క నందువలన పైకి తేలెడిమష్టు; ము, చెత్తచేదారము.

Dros′sy, *a.* full of dr worthless, కల్మషముగల, గల, పనికిరాని.

Drought (డ్రాట్), *n.* lack

rain, వానకఱవు, క్షామము.

Drough'ty, *a.* wanting rain, వర్షములేని.

Drove, *n.* group of cattle, sheep, pigs, etc, herd, flock, crowd, పశువులగుంపు, మంద, జనసమూహము.—*vi.* గుంపుగూడు, మందగాచేరు.—*vt.* మందగాచేర్చు.

Dro'ver, *n.* గొఱ్ఱెలకాపరి.

Drown, *vi.* మునిగిచచ్చు.—*vt.* ముంచిచంపు, ముంచు.

Drowned, *pa.* plunged; immersed, మునిగిపోయిన, నీళ్లలోపడి చచ్చిన.

Drowning, *n.* నీళ్లలోపడిచచ్చుట.

Drowse, *vi.* కునుకు, నిద్రపోవు.—*n.* నిద్ర, కునుకు.

Drow'sily, *adv.* నిద్దురమత్తుగా.

Drow'siness, *n.* నిద్దురమత్తు, నిద్దుర మంపు లేక మైకము.

Drow'sy, *a.* sleepy, నిద్రమత్తైన, మత్తుగానుండెడి.—*adv.* నిద్ర మత్తుగా.

Drub, *vt.* beat with a stick, కఱ్ఱతో బాదు, కొట్టు, మొత్తు.—*n.* దెబ్బ.

Drudge, *n.* a slave, an overworked servant, బానిస, అమితమైనపనిలో మునిగిపోయినవాడు.—*vi.* do tiresome or disagreeable work, శ్రమకలిగించు పనిచేయు.

Drudg'ery, *n.* wearisome labour; menial service, మిక్కిలి కష్టమైనపని, హీనవృత్తి.

Drudg'ing-box=Dredging-box.

Drudgingly, *adv.* అతికష్టముతో, మిక్కిలిపాటుపడి.

Drug, *n.* మందుదినుసు, మూలిక.—*vt.* మందిచ్చు, మందులను వాడు.

Drug'get, *n.* గొంగళి, కంబళి.

Drug'gist, *n.* మందులంగడివాఁడు.

Drum, *n.* డోలు, నగారా, భేరి; కర్ణభేరి, (చెవి) గూబ. *Kettle drum*—*vt.* డోలు నగారా, తబలా వాయించు.

Drum-beat, *n.* డోలు మొ. వాని వాయింపు.

Drum'-ma'jor, *n.* డోలు లేక భేరి వాయించువాండ్ర పెద్ద. [వాఁడు.

Drum'mer, *n.* డోలు మొ. కొట్టు

Drum'ming, *a.* డోలు మొ. వానిని వాయించెడు. *Drumming beat*= గబగబలాడు హృదయము.

Drum'-stick', *n.* డోలువాయించు కొయ్య; మునగకాయ లేక కాడ.

Drunk, *p.p.* of Drink.—*a.* కల్లుత్రాగిన, మత్తెక్కిన.

Drunk'ard, *n.* toper, త్రాగుబోతు.

Drunk'en, *a.* intoxicated, inebriated, కల్లుత్రాగిన, మత్తుగానున్న, మైకముగానున్న.

Drunk-enness, *n.* intoxication, మత్తు, మయికము.

Dry, *a.* ఎండిన, ఆరిన, పొడిగానున్న, నిస్సారమైన.—*vt.* ఎండబెట్టు, ఆరబెట్టు.—*vi.* ఎండు, ఆఱు.

Dry′ad, *n.* వనదేవత; చెట్లమీద నివసించెడి భూతము.

Dry-bread, *n.* ఆరిపోయినరొట్టె.

Dry-dock, *n.* పడవలు లేక ఓడలను నీటిబయట బాగుచేయు స్థలము.

Dry-goods, *n.* పొడిసరకు.

Dry-money, *n.* నగదు రొక్కము.

Dry-ness, *n.* తడిలేమి, పొడిగానుండుట, ఎండిపోవుట, వర్షములేమి, రసహీనత, ఆరంజకత.

Dry′nurse′, *n.* a nurse who rears a child without giving it the beast, చేపాలుపోసి బిడ్డను కాపాడు దాది.

Dry′rot, *n.* కొయ్య పెఁదలగువాని పుచ్చు.

Dry-shod, *a.* పాదములు తడువకుండ.

Du′al, *a.* expressing two, double, రెంటిని తెలియఁజేసెడు, ద్వివచనమైన, జంటయైన.

Du′alism, *u.* ద్వైతము.

Du′alist, *n.* ద్వైతి.

Du′al-is-tic, *a.* ద్వైత సం.

Du-al′ity, *n.* జంటగానుండుట.

Dub, *vt.* give a title to name or call; smear leather with greese, పేరుపెట్టు; పేరు హోదా ఆపాదించు, పిలు, మెచ్చుకొను, చమురువేసి తో మీదరుద్దు.

Dub′ber, *n.* a leather bottle, సిద్దె.

Dubi′ety, *n.* సందేహాత్వము.

Du′bious, *a.* doubtful, uncertain, of questionable, probably, probably bad, హాస్పదమైన, అనుమానింప ప్రవర్తనగల, బహుశా కాదగిన.

Du′biously, *adv.* సందేహముగా.

Du′biousness, *n.* సందేహాత్వము.

Du′cal, *a.* fr. of Duke.

Duch′y, *n.* dukedom, డ్యూక్ అను ప్రభువుయొక్క సంస్థానము.

Duck, *n.* heavy cloth, ముతకగుడ్డ, పొట్టిబాతు, ఆడబాతు.—*vt.* put under water for a short time, నీటిలో ముంచు.—మునుగు, విపరీతమైన ఓటమి గించు.

Duck′ing, *n.* మునుఁగుట, మునక.

Duck-legged′, *a.* దొడ్డికాళ్లుగల, బాతువలె పొట్టికాళ్లుగల.

Duck′ling, *n.* young duck, బాతుపిల్ల.

Duct, *n.* tube, pipe or channel

for carrying liquid air, etc. నీరు, గాలి మొదలగునవి ప్రవహించుగొట్టము, రక్తనాళము, నీరము.

Duc'tile, *a.* తీగవలె సాగదీయదగిన, దారమువలె లాగదగిన, సులభముగా లోబఱచుకొనుటకు లేక లొంగదీయుటకు వీలైన.

Duc-til'ity, *n.* pliableness, మెత్తదనము, సాగెడు గుణము.

Dud, *n.* మొద్దు, పనికిమాలినది.

Dudg'eon, *n.* anger, resentment, ఆగ్రహము, నిరసన, ద్వేషము.

Duds, *n.* దుస్తులు.

Due, *a.* owed, owing, to be received, proper, becoming, just obligatory, caused(by), bound to arrive, ఇయ్యవలసిన, చెల్లింపవలసిన, బాకియున్న, రావలసిన, తగిన అర్హమైన, ధర్మమైన, విధియైన, వలననైన, రాఁదగిన.—*n.* debt, బాకీరావలసినది, తగినది, అర్హమైనది.—*adv.* directly, సూటిగా, తిన్నగా.

Du'el, *n.* ద్వంద యుద్ధము, కుస్తీ;—*vt.* కుస్తీపట్టు.

Du'eler, *n.* one who fights in single combat, మల్లయుద్ధము చేయువాఁడు, మల్లుఁడు.

Du'eling, *n.* ధ్వంధ్వ యుద్ధము చేయుట.

Du'elist, *n.* ధ్వంధ్వ యుద్ధము చేయువాఁడు.

Du'enna, *n.* ఆడపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుటకును తోడుగా ఉండుటకును నియోగింపబడిన స్త్రీ.

Du'et, *n.* ఇద్దఱుకలిసి పాడు సంగీతము.

Duffer, *n.* foolish fellow, slow learner, మందమతి.

Dug, *n.* teat of animals, ఆవు మొ. జంతువుల పొదుగుయొక్క మొన.

Dug-out, *n.* a rough shelter or dwelling formed by digging, నేలలో యుద్ధసమయమున దాగుటకై కట్టినగది; భూగర్భమందిరము; తిరిగి సైన్యములో చేరుటకు పిలువబడిన ముసలి యుద్యోగి, కొయ్యదూలమును తొలిచి చేసిన పడవ.

Duke, *n.* ప్రభుపదవి; పట్టము, లేక స్థానము.

Duke'dom, *n.* డ్యూక్ అను ప్రభువుయొక్క రాజ్యము లేక స్థానము.

Dul'cet, *n.* Music, sweet to the ear, మృదు మధురధ్వని.

Dul'cify, *vt.* sweeten, మాధుర్యముచేయు.

Dul'cimer, *n.* ఒకవిధమైన తీగెలుగల వాయిద్యవిశేషము.

Dull, *a.* not sharp or pointed, slow in understanding, uninteresting, not keen, not bright or clear, not active. పదునులేని, మొద్దుబాఱిన; మందమతియైన; ఆసక్తి కలిగించని, చుఱుకుదనములేని, మసకమసకగానుండెడి; ఉత్సాహములేని;—*vi.* grow dull, నిరుత్సాహపడు; మొద్దుబాఱు.

Dull'ard, } **Dull'head**, } *n.* a stupid person, జడుఁడు, మొద్దు, మందబుద్ధి.

Dul'lish, *a.* somewhat dull. కొంచెము మందమైన, విసుగుపుట్టించెడు.

Dull'ness, *n.* stupidity, slowness, మందబుద్ధి, చురుకుఁదనములేమి, మాంద్యము, ప్రకాశములేమి.

Dul'ly, *adv.* మందముగా, మెల్లగా, మందబుద్ధితో.

Dul'ness = Dullness.

Duly, *adv.* at the proper time, according to what is right, సకాలములో, యథాయోగ్యముగా.

Dumb, (డమ్) *a.* unable to speak, silent; మూఁగయైన, నోరు మెదపని, మౌనమైన.

Dumb'-bell, *n.* శరీరవ్యా
చేయుటలో నుపయోగించు

Dumb'found, *vt.* amaze make unable to speak,
ర్యపఱచి మాటలాడకుండఁజే
మూగనిచేయు.

Dumb'ly, *adv.* mutely;

Dumb'ness, *n.* mutene
మూఁగతనము.

Dumb'show, *n.* మాటలాడకు
యే చేయు ఒకవిధమైన
నయము.

Dum'dum', *n.* చిన్నవిగా
దేహములోనికి పోయిన
ఉరవగు తుపాకీగుండు.

Dum'found, *vt.* strike du
astonish, confound;
పఱచు, ఏమియు తోఁచకుండచే

Dummy, *n.* దృష్టిబొమ్మ;
డ్జి చీట్లాటలో ముందఱ
చీట్లు.

Dumb, *vt.* empty out,
down; ఖాళీచేయు, పాఱబో
కుప్పగాచేయు, నిర్లక్ష్య
పాఱవేయు, పనికిమాలిన
చెర్చు.—*n.* పనికిమాలిన
కుప్ప.

Dumps, *n.* low spirits,
feelings, వ్యసనము,

Dump'y, *a.* short;
కురుచైన, లావైన.

Dun, *a*, of a dull brown or smoky color; కపిలవర్ణమైన, గోధుమవర్ణమును నలుపును చేరిన రంగుగల. — *vt.* బాకీసొమ్మును ఇమ్మని మిక్కిలి తొందరచేయు. —*n.* బాకీసొమ్ము నిమ్మని తొందర పెట్టి అడుగుట.

Dunce, *n.* మొద్దు, జడమతి.

Dun'der-head, *n.* dullard, a stupid person; జడుఁడు,

Dune, *n.* sand-hill, ఇసుకదిబ్బ.

Dung, *n.* పేడ, పశువుల మలము.

Dun'geon, *n.* చెఱసాల, చీకటి కోణము.

Dung'hill, *n.* పేడకుప్ప, పెంటకుప్ప. *Gold from dung hill*= పెంటకుప్పలోని బంగారము.

Dungy, *a.* పేడతో నిండియున్న, అసహ్యముగా నున్న.

Dun'nage, *n.* ఓడలో సరకులు పొర్లకుఁడను తడియకుండను అడుగున వేయు కట్టెలు మొదలగునవి.

Du'o, *n.* ఇద్దరు పాడెడుపాట.

Du'o-decimal, *n.* twelfth part, పండ్రెండవ భాగము, ద్వాదశాంశము.

Du'o-decimo, *n.* పెద్ద టాపును పండ్రెండు పత్రములుగా మడిచి చేసిన పుస్తకము.

Du'o-denum, *n.* twelve-inch intestine, అంత్రము, ప్రథమాంత్రము.

Dupe, *n.* a person easily deceived, మోసబోయినవాఁడు. — *vt.* మోసగించు.

Duplex, *a.* twofold, double, రెండైన, జతయైన.

Du'plicate, *n.* exact copy, సరియైన నకలు రెండవప్రతి. —*vt.* make an exact copy of, రెండవ ప్రతి తయారుచేయు, రెండవ సారి చెప్పు. — *a.* double, రెండయిన, రెండౌ.

Du'plicator, *n.* సరియైన ప్రంతులను అచ్చుతీయు యంత్రము.

Du-plic'ity, *n.* deceitfulness, treachery, కపటము, మాయనటన, మోసకృత్యము.

Du'ra-bil'ity, *n.* power of lasting; long lastingness; permanance, దీర్ఘకాలము మన్నెడుగుణము, గట్టి, చెడకుండుట, స్థిరత, నిలుకడ.

Du'rable, *a.* lasting a long time, చిరకాలము మన్నెడి, బలమైన, దట్టమైన.

Dur'ance, *n.* imprisonment, duration, కైదు, కాలము.

Du-ra'tion, *n.* కాలపరిమితి.

Dur'bar, *n.* కొలువుకూటము.

Du'ress, *n.* compulsion, restraint by force, imprison-

ment, నిర్బంధన, బలవంతముగా కట్టి పెట్టుట, ఖైదు, శిక్ష.

Dur'ing, *prep.* ఆకాలములో, వ్యవధిలో.

Durst, *pt.* & *p. p.* of Dare.

Dusk, *n.* మునిచీకటి, సందె చీకటి.

Dusk'y, *a.* partially dark, partially black, మునిచీకఁటిగానున్న, కొంచెము నల్లని.

Dust, *n.* fine powder, దుమ్ము, ధూళీ, మసి, పొడి, —*vt.* free from dust; brush; shake off dust from, ధూళి తుడిచివేయు, దులుపు. *As dust in the scale* = త్రాసులోని ధూళివలె. *To bite the dust* = యుద్ధములో నేలకూలుట. *To raise the dust* = లేనిచోట తగాదా లేవనెత్తుట. *To throw dust into the eyes* = కంటిలో దుమ్ము కొట్టుట; మోసముచేయుట.

Dust-bin, *n.* పెంటలువేయుతొట్టి.

Dust'er, one who or that which clears from dust, దుమ్ముతుడుచువాఁడు, లేక గుడ్డ, మొ. వి.

Dust'man, *n.* కుప్పవాడు, వీధులు ఊడ్చువాడు.

Dust'pan, *n.* చేట.

Dust'y, *a.* covered with dust, దుమ్ముగానున్న. ధూళితో బడియున్న.

Dutch, *a.* pert to Holl హాలెండుదేశ సంబంధమైన.

Du'teous, *a.* dutiful, obedie తనధర్మము నడచుకొనెడు, యుడైన.

Du'tiable, *a.* taxable, సుంక పుచ్చుకొనఁదగిన.

Du'tiful, *a.* duteous, obedie తన ధర్మము ప్రకారము నడ కొనెడు, విధేయుడైన.

Du'ty, *n.* moral obligation binding; what one ought do; assigned busines work; office, responsibili tax, toll, customs. ధర్మ స్వధర్మము, విధి, పని, నియోగ భారము, పూఁచి, సుంక *Customs duty* = సరకుల సుంకము. *Daily duty* = కర్మ. *Imperative duty* = శ్యము చేయదగిన ధర్మ *Transit duty* = రహదారి *Sense of duty* = తన తెలిసియుండుట.

Dwarf *n.* మఱుగుజ్జు, పొట్టివా గిటకబారిన వస్తువు.

Dwarf'ish, *a.* stunted, short, మఱుగుజ్జు, పొట్టి,

Dwell *vi.* reside, live; dila

కాపురముండు, నివాసించు; విస్తరించిచెప్పు.

Dwell′er, *n.* resident, inhabitant, కాపురమున్నవాఁడు, నివాసి.

Dwell′ing, *n.* house, నివసించు ఇల్లు లేక స్థలము, నివాసము.

Dwell′ing-house′, *n.* కాపురపు ఇల్లు.

Dwell′ing-place, *n.* నివాసస్థలము.

Dwelt, *pt.* & *p. p.* of Dwell.

Dwin′dle, *vi.* క్షీణించు; క్రమముగా తగ్గు; ముడుచుకొనిపోవు.

Dye, *n.* రంగు, అద్దకము; —*vt.* అద్దకము వేయు.

Dyed, *pa.* రంగువేసిన, చాయ అద్దిన.

Dye′ing, *n.* రంగువేయుట.

Dy′er, *n.* రంగువేయువాఁడు, రంగరి.

Dye′stuff, *n.* a material used in dyeing; చాయవేయు వస్తువు.

Dy′ing, *a.* expiring, pert. to death or the time of death; చచ్చుచున్న, మరణ సం., మరణకాలపు.—*n.* expiry, death, మరణము, చావు.

Dyke = Dike.

Dynamic, *a.* & *n.* active, energetic, forceful; తీవ్రమైన, చురుకైన, అతితీవ్ర ప్రవర్తనగల, శక్త్యావేశములు కలిగించెడి.

तीव्रमैन, चुरुकैन
अति तीव्रप्रवर्तनगल
शक्त्यावेशम कलिगिंचेडे

Dynamite, *n.* powerful explosive to break stones; రాళ్లు పగులగొట్టుటకై ఉపయోగించు ప్రేలెడి మందు.

Dynamo, *n.* విద్యుచ్ఛక్తి పుట్టించెడి [యంత్రము.

Dy′nasty, *n.* series of rulers who belong to the same family; ఏకవంశమునకు చెందిన రాజుల వంశానుక్రమణిక.

Dysen-teric, *a.* fr. Dysentery.

Dys′entery, *n.* (డిసెంటెరి). *n.* a bowel complaint attended with the discharge of mucous blood; bloody, and flu; చీము నెత్తురులు మలముతోడు వ్యాధి, అతిసారము, గ్రహణి, నులిగడుపు.

Dys-pep′sia, } *n.* indigestion;
Dys-pep′sy, } అగ్నిమాంద్యము.

Dys-pep′tic, *n.* అగ్నిమాంద్యమువలన బాధపడెడిరోగి.-*a.* gloomy, అగ్నిమాంద్యరోగముచే బాధపడెడి, నిరుత్సాహకరమైన.

Dys-pha′gia, } *n.* ఆహారము
Dys′phagy, } మొ. వాటిని మ్రింగలేక పోవుట.

Dysp-noe′e. *n.* శ్వాసకృచ్ఛ్రము, శ్వాసావరోధము, శ్వాసస్తంభము.

Dys-to′cia, *n.* కష్టప్రసవము.

Dys′ury, *n.* మూత్రబంధ రోగము, నీరుకట్టు, నీరు చురుకు, అశ్మరి.

E

Each, *pron.* a or an, every one, one side. *Each other* = ప్రతి, చెఱి, తల, ఒకండొకండు, ఒక్కొక్కనికి, ఒక్కొక్క ప్రక్కను, ఒకరినొకరు; పరస్పరము.

Ea'ger, *a.* wanting very much; ఆత్రమైన; అత్యంతా సక్తిగల.

Ea'gerly, *adv.* longing, ఆతురముగా, ఆతురతతో, ఆశతో.

Ea'gerness, *n.* keen desire, impatience, longing, ఆతురత, ఆతురతతో గూడిన కోరిక.

Ea'gle, *n.* రాబందు; గరుడపక్షి.

Ea'gle-eyed', *a.* sharp sighted, దూరదృష్టిగల, సూక్ష్మదృష్టిగల.

Ea'glet, *n.* a young eagle, రాబందుపిల్ల.

Ea'gle-wood', *n.* అగరు అను పరిమళముగల మ్రాను.

Ean, *vt.* bring forth, yean, ఈను, పిల్లవేయు.

Ean'ling, *n.* a lamb just brought forth, మేకపిల్ల.

Ear, *n.* attention; a head of corn or grain. చెవి, పాలి, కర్ణము, వినుట, కంకి, వెన్ను. *Give ear to* = విను, లక్ష్యపెట్టు, ఆలకించు, *Outer ear* = బాహ్యకర్ణము, *Lobe of ear* = కర్ణపాలి, *Root of ear* = కర్ణమూలము, *Tip of ear* = శ్రవ *Having the ears pricked* స్తబ్ధకర్ణుడగుచు, *Ear ache* చెవిపోటు, *Ear drops* = లో పోటుకు మందు, *Ear l* కర్ణపాలి, *Ear prick* = తీయు తెడ్డు, *Ear ring* = పోగు, *To be within* *shot* = శ్రవణ గోచరముగ సమీపముననుండు, *Itching* = దురద పెట్టెడు చెవులు.

Ear'drop', *n.* a pendant the ear, బావిలి, లోలక్కు.

Ear'drum, *n.* tympanum, గూబ.

Earl, *n.* Marqius అను ప్ర కు క్రింది ప్రభువు.

Earl'dom, *n.* Earl అను ప్ర యొక్క జమీను.

Earl'y, (అర్లి) *a.* ముందైన; మొద పెందలకడయైన. —*adv.* ముం గా; పెందలకడగా; మొదటగా.

Ear-mark, *n.* special mar ఒకవస్తువు గుర్తించుటకై ప్రత్యేకమైన గుర్తు; గొఱ్ఱెను గు చుటకై చెవిమీద వేయు ఒకానొక పనికై ప్రత్యేకింప ధనాదికము లేక వస్తువు.

Earn, (అర్న్) *vt.* ఆర్జించు; సం దించు; గడించు; అర్హతను పొం

Ear'nest, *a.* మనస్ఫూర్తియైన;

యమైన; అక్కఱగల.

Ear'nestly, *adv.* sincerely, మనస్ఫూర్తిగా; అక్కఱగా.

Earnest-money, *n.* సంచకరువుగా నిచ్చెడిసొమ్ము.

Ear'nestness, *n.* heartiness, zeal, seriousness, మనఃపూర్వకత, అక్కఱ, నిజము, హాస్యముకాని.

Ear'ning, *n.* gain, income, సంపాదన, ఆర్జన. [కరము.

Ear-nest-penny, *n.* బజానా, సంచ

Ear'-ring, *n.* చెవిపోగు; అంటుపోగు, తమ్మంటు, కమ్మ.

Ear-shot, *n.* reach of the ear, వినబడునంత దూరము.

Earth, *n.* భూమి; ప్రపంచము; భూగోళము; మన్ను.

Earth'born, *a.* terrigenous, భూమియందు జన్మించిన.

Earth-bound, *a.* not caring for the higher things of life, జీవితములో నున్నత దశ కాంక్షించని; ఇహలోక వ్యాపారములను గోరెడి.

Earth'en', *a.* made of earth, మంటితోచేసిన, మంటితో తయారైన.

Earth'en-ware', *n.* pottery, మంటిపాత్రము, మంటి సామాను.

Earth'ling, *n* a land animal, నరుఁడు; భూజంతువు.

Earth'ly, *a.* worldly, ఐహికమైన, లోకసంబంధమైన.

Earth'oil, *n.* మట్టితైలము.

Earth'nut, *n.* వేరుసెనగకాయ.

Earth-quake, *n.* a concussion of the earth due to internal igneous forces, భూకంపము.

Earth'worm, *n.* angle-worm, dew-worm, వానపాము, ఎఱ్ఱ.

Earth'work, *n.* మట్టిపని.

Earth'y, *a.* pert. to earth, భూ సం., మంటితోకలసియున్న.

Ear'wax, *n.* cerumen, గులిమి.

Ear-wit'ness, *n.* one who gives evidence from his own hearing, చెవులారవినిన సాక్షి, శ్రుత సాక్షి.

Ease, *n.* make less; lighten; loosen; move slowly and carefully, సౌలభ్యము; నెమ్మది; హాయి;—*vt.* తగ్గించు. ఉపశమనముచేయు; వదలుచేయు; నెమ్మదిగా తప్పించు లేక తొలగించు లేక దాటించు.

Ea'sel, *n.* చిత్తరువు వ్రాయునపుడు ఉపయోగించు చట్టము.

Ease'ment, *n.* that which gives ease or relief, convenience, సుఖమును సదుపాయమును కలుగజేయునది.

Eas'ily, *adv.* with ease, without difficulty, comfortably, సులభముగా, సునాయాసముగా, సుఖముగా, నెమ్మదిగా.

Eas'iness, *n.* freedom from difficulty, comfort, సులభత, అనాయాసము, సుఖము.

East, *n.* తూర్పు, తూర్పుదేశము. —*a.* తూర్పునందలి, తూర్పునుండి వచ్చునట్టి. *Far east* = చీనా, జపాను ఇండియా దేశములు. *Near East* = టర్కీదేశము, *East Indian* = భారతదేశమున పుట్టిన యూరపుదేశసుడు.

East'er,
Easter-day, *n.* చైత్రమాసములో వచ్చెడి క్రైస్తవుల పండుగ.

East'erly, *a.* తూర్పునుండివచ్చెడు, తూర్పుననున్న, తూర్పుగా పోయెడు.—*adv.* తూర్పుగా.

East'ern, *a.* తూర్పుదిక్కునగల; తూర్పునకు సరి.

East'ward, *adv.* toward the east, తూర్పునకు. —*a.* తూర్పువైపైన.

Eas-y, *a.* not difficult; calm; comfortable; giving ease, సులభమైన, కష్టముకాని, చులుకని, నిమ్మళమైన, నెమ్మదిగల, సుఖమైన. *Easy of Utterance* = సుఖోచ్చారణము, *Easy style* = సుగమ భాషాసరణి, *Easy t* = సౌలభ్యము, *Easy in g* సుఖచరణము, *Easy circ tances* = అనుకూల

Eas'y-chair, *n.* చేతులుగల లైనకుర్చీ, పడకకుర్చీ.

Easy'going, *a.* not worry కష్టపడని; శ్రమపడని; కలవాటుపడిన.

Eat, *vt.* take food, gnaw; తిను, అనుభవించు, చు. *Eat one's own wo* తాను చెప్పినది తప్పని —*vi.* భోజనముచేయు, వేయు; హరించు.

Eat'able, *a.* edible, భక్షణీయమైన. —*n.* తిను తినుబండారము, భక్ష్యము.

Eat'en, *p.p.* of Eat.

Eat'er, *n.* తినువాఁడు.

Eat'ing, *n.* taking food, భక్షించుట, భోజనము. *eating* = మాంసాశనము. *body eating* = *Eating together* = భోజనము, *Eating* భోజనశాల.

Eau, *n.* నీరు.

Eau'de-co-logne', *n.* A med spirit prepared

Cologne, ఒకవిధమైన సువాసన గల ద్రవ్యము.

Eaves, *n.* the edge of a roof, ఇంటి ముంజూరు.

Eaves'drop'. *vi.* listen to what one is not supposed to hear, వినకూడని విషయములను పొంచియుండి రహస్యముగా విను.

Eaves-drop'per, *n.* a secret listener, పొంచుండి లేక దాగి యుండి వినువాఁడు.

Eaves'drop'ping, *n.* పొంచి యుండి విను నేరము.

Ebb, *n.* decline, a flow back; సముద్రము యొక్క పాట ; క్షీణగతి, క్షయము.—*vi.* ప్రవాహము మళ్ళిపోవు, తగ్గు, తగ్గిపోవు, క్షీణించు. *Ebb and flow* = సముద్రముయొక్క ఆటు పోటు.

Ebb'tide, *n.* = Ebb.

Eb'on, *a.* నల్లచేవమ్రానితో జేసిన, నల్లని.

Eb'onite, *n.* నల్లబడిన గట్టిరబ్బరు.

Eb'ony, *n.* నల్లచేవమ్రాను.

E-briety, *n.* intoxication, మత్తు, కైపు, మైకము.

Ebri-os'ity, *n.* habitual drunkenness, త్రాగుఁబోతుతనము.

Eb'rious', *a.* intoxicated, మత్తెక్కిన, కైపెక్కిన.

E'bul'ience, } *n.* boiling up,
E-bul'liency, } పొంగుట.

E-bul'lient, *a.* boiling or bubbling, పొంగెడు, సలసల క్రాగెడు; ఆవేశముతో.

Eb-ul'lition, *n.* boiling, పొంగుట; ఉబుకుట.

Ecar'te, *n.* పేకాటలో యిద్దరు మాత్రమే ఆడుకొనునది.

Ec-cen'tric, } *a.* not usual;
Ec-cen'trical, } peculiar, అసహజమైన, విపరీతమైన; పిచ్చిగానున్న.

Ec'cen tric'ity, *n.* oddness, singularity, వైపరీత్యము, వింతైన గుణము.

Ec-cle'si-as'tic, *n.* పాదిరి; క్రైస్తవ పురోహితుడు; —*a.* పాదిరి లేక క్రైస్తవపురోహితునకు సంబంధించిన.

Ech'o, *n.* sounding again, ప్రతిధ్వని.—*vi.* ప్రతిధ్వనించు.

Eclair, *n.* వెన్ననింపిన మిఠాయి.

E-clat', (ఇక్లా or ఏక్లా) *n.* brilliant success, applause, demonstration of joy, అఖండమైన విజయము; మంచిపేరు; స్తుతి, మెచ్చుకొనుట, సంతోషమును దెలుపుట.

Ec-lec'tic, *a.* selecting, selected and collected, ఎంచుకొనునట్టి,

Ec-le′cticism, *n.* the doctrine of selecting the best from every source, అనేక మతముల నుండి వాస్తవముల నెంచుకొని యవలంబించు మతము.

E-clipse′, *n.* passing from sight; darken, (సూర్యాది) గ్రహణము; కాంతిహీనత; చూపు నుండి తొలగిపోవుట;—*vt.* కాంతిహీనతకలుగజేయు, మఱుగుచేయు; మఱుగున పెట్టు. *Solar eclipse* = సూర్యగ్రహణము, *Lunar eclipse* = చంద్రగ్రహణము,



Solar Eclipse.



Lunar Eclipse.

Annular eclipse = కంకణ గ్రహణము, *Total eclipse* = సంపూర్ణగ్రహణము. [తిరుగుమార్గము.

E-clip′tic, *n.* సూర్యునిచుట్టు భూమి

Ec′logue, *n.* idyll, గోపికా గీతము వంటి ఒక విధమైన కావ్యము.

E′co-nom′ic, } *a.* frugal,
E′co-nom′ical, } thrifty, మితవ్యయమైన, సోడిమి లేక పొదుపుగల; ఆర్థికమైన.

E′co-nom′ically, *adv.* frug
పోఁడిమిగా, మితవ్యయముతో.

E′co-no′mics, *n.* the scien
the production, distribu
and consumption of wea
అర్థిక శాస్త్రము.

E-con′omist, *n.* a studen
economics, మితవ్యయి,
శాస్త్ర ధర్మము తెలిసినవాడు.

E-con′omize, *vt.* & *vi.* మిత
ఖర్చుపెట్టు; కూర్చిపెట్టు.

E-con′omy, *n.* thrift,
పొదుపు; ఖర్చులోని
డబ్బుకూర్చిపెట్టు నేర్పు.

Ec′stasy, *n.* rapture, పారవ

Ec-stat′ic, *a.* rapturous,
వశుఁడైన, పారవశ్యములో
కొనిన, ఆనంద భరితమైన.

Eczema, *n.* చర్మరోగము;
పొడ.

Ed′dy, *n.* whirlpool, నీ
సుడి.

E′den, *n.* దేవుడు మొదట ఆ
ఈవు (అవ్వ) అను ఇద్దఱిని సృ
చి పెట్టినతోఁట.

Edge, (ఎజ్) *n.* అంచు;
ధార; —*vt.* పదునుపెట్టు,
సరిచేయు.

Ed′ible, *a.* fit to eat,
కరమైన, తినదగిన; —*n.*
దగిన పదార్థము.

E'dict, *n.* a decree, a pnblic command by a sovereign proclamation, రాజాజ్ఞ; ప్రభుత్వశాసనము.

Ed'ifi ca'tion, *n.* mental, moral or spiritual up-building, జ్ఞానవృద్ధిచేయుట, ఉపదేశము.

Ed'ifice, *n.* building, ఇల్లు, కట్టడము.

Ed'ify, *vt.* instruct or improve, బోధించు, జ్ఞానవృద్ధిచేయు.

Ed'i-fy-ing, *a.* instructive, జ్ఞానవర్ధకమైన.

Edit, *vt.* సవరించి ప్రచురించు.

E-di'tion, *n.* కూర్పు, ఒకసారి అచ్చుపడుట.

Ed'itor, *n.* పత్రికా సంపాదకుడు.

Ed'i-to'rial, *a.* a leading article, గ్రంథమును సవరించి యిచ్చెడు, పత్రికాధిపతి సం.,—*n.* పత్రికలో ప్రధానవ్యాసము.

Edu'cate, *vt.* చదివించు; విజ్ఞానాభివృద్ధిచేయు.

Edu'cated, *a.* చదువుకొనిన; విజ్ఞానముగల.

Ed'u-ca'tion, *n.* చదువు, విద్య.

Ed'u-ca'tional, *a.* విద్యావిషయకమైన; విద్యకు సంబంధించిన.

Educe, *vt.* bring out, develop, వెలికితీయు; ప్రదర్శించు, వృద్ధిచేయు.

Eel, *n.* పాముువంటి చేప.

Ef'fable, *a.* utterable, చెప్పనలవియైన.

Ef'face', *vt.* rub out, తుడిచి [వేయు; రుద్దివేయు.

Ef-face'ment, *n.* obliteration, తుడిచివేయుట.

Ef-fect', *n.* result, product, ఫలితము; గుణము; —*vt.* కలుగజేయు; కలిగించు; నెఱవేర్చు; చేయు: సఫలముచేయు. *Of no effect* = నిష్ఫలము, నిష్ప్రయోజనము, *To this effect* = ఈ పర్యవసానమునకు, *To take effect* = ఫలించుటకు, *To take no effect* = నిష్ఫలమగుటకు, *To what effect* = ఎందుకో అను? *To destroy the effect* = ప్రయోజనమును చెఱుపుటకు, *In effect* = పర్యవసానములో.

Ef-fect'ive, *a.* సార్థకమైన, గుణకరమైన, ఉపయుక్తమైన.

Ef'fect'ively, *adv.* సార్థకమగునట్లు, గుణముచేయునట్లు.

Ef-fec'tual, *a.* producing the effect desired, కోరిన ఫలితమును కలిగించెడు; సఫలకారియైన; కోరిన గుణమును కలిగించెడు.

Ef-fec'tually, *adv.* అమోఘముగా, సారకముగా.

Ef-fec'tuate', *vt.* bring about, తీసికొనివచ్చు; కలుగజేయు.

Ef-fem′inacy, *n.* womanishness, ఆఁడంగితనము, పిఱికితనము, అధైర్యము.

Ef-fem′inate, *a.* womanish, ఆఁడంగితనముగల, అధైర్యముగల.

Ef-fer′vesce′, *vi.* bubble, పొంగు, బుస్సుమనిపొంగు.

Ef-fer-ves′cence, } *n.* bubbling, పొంగు.
Ef-fer-ves′cency, }

Effer-ves′cent, *a.* bubbling. పొంగెడు.

Ef-fete′, *a.* no longer productive, కారముచచ్చిన, సారము పోయిన.

Ef-fi-ca′cious, *a.* effective, గుణముచేసెడు; ప్రయోజనకరమైన, సారకమైన.

Ef-fi′cacy, *n.* effectiveness, సార్థకత్వము; గుణము చేయుట, పటుత్వము.

Ef-fi′cience, } *n.* ability, సమర్థత, శక్తి.
Ef-fi′ciency, }

Ef-fi′cient, *a.* capable, సామర్థ్యముగల.

Ef-figy, *n.* an image usually of a person, విగ్రహము; ప్రతిమ బుట్ట, బొమ్మ.

Ef-flo′res-cence, *n.* గాలిలో పెట్టుటచేత కొన్ని పదార్థముల పైని కలుఁగు తెల్లనిపొడి. [-చిన్ననది.

Ef′fluent, *n.* నదియొక్క శాఖ,

Ef-flu′via, *n. pl.* of Efflu

Ef-flu′vium, *n.* క్రుళ్ళిన నుండి వచ్చు విషవాయువు, ధము.

Ef′flux′, *n.* flowing out, flow, స్రావము, కాఱుట.

Ef′fort, *n.* exertion. endea attempt, ప్రయత్నము, మము.

Ef-front′ery, *n.* impu సిగ్గులేమి; సిగ్గుమాలిన సాహ బిడియము లేమి.

Ef-ful′gence, *n.* radia splendour, తేజస్సు; ప్రకా

Ef-ful′gent, *a.* shining, bri ant, ప్రకాశమానమైన.

Ef-fuse, *vt.* pour out, పో

Ef-fu′sion, *n.* an outbur excited poetry, ఆశుకవిత్వ ధారవెడలుట; కాఱుట; చుట; స్రవము.

Egg, *n.* గ్రుడ్డు, అండము.

Egg′plant′, *n.* mad apple, చెట్టులో నొకజాతి.

Eg′lantine, *n.* A kind of flower, అడవి గులాబి పొద.

E′go, *a.* self, అహము; అహం ము, తాను, నేను.

E′goism, *n.* అహంకారము, అ మానము.

E′go-is′tic, *a.* అహంకా

E'gotism, *n.* self-praise, నేను నేననుట, తన్ను గుఱించి పలుమాఱు చెప్పికొనుట, అహంభావము, ఆత్మస్తుతి.

E'ogtist, *n.* ఎప్పుడునుతన్ను గుఱించి మాట్లాడువాడు.

E'go-tis'tic, *a.* conceited, vain, గర్వమును తెలిపెడు, అహంభావము చూపెడు.

E-gre'gious, *a.* enormous, great, మిక్కిలిచెడ్డ, ఘోరమైన.

E'gress, *n.* going out, బయలువెడలుట, బయలుదేరుట.

Egret, *n.* తెల్లకొంగ.

Eh, *interj.* ఆశ్చర్యసూచన.

Eider, *n.* సముద్రపు బాతు.

Eight, *a.* & *n.* ఎనిమిది.

Eight'een', *a.* & *n.* పదునెనిమిది.

Eight'eenth, *a.* పదునెనిమిదవ. —*n.* పదునెనిమిదవ భాగము.

Eight'fold', *a.* eight times a quantity, ఎనిమిదంతలు.

Eighth, *a.* ఎనిమిదవ. —*n.* ఎనిమిదవ భాగము.

Eignt-ieth, *a.* ఎనుబదవ. — *n.* ఎనుబదియవ భాగము.

Eight'y, *n.* ఎనుబది.

Eikon, *n.* మహాపురుషలక్షణము.

Either, *a. pron.* & *conj.* one of two, each of two, రెంటిలో ఒకటి, ఇదియైనను, అదియైనను.

E jac'ulate, *vt.* exclaim suddenly; ఉన్నట్టుండి అఱచు.

E-jac'u-la'tion, *n.* exclamation, వడిగా అనగా ఆశ్చర్యాదులను తెలుపునట్లు ఉచ్చరించుట.

E-jac'ulatory, *a.* exclamatory, ఆశ్చర్యమును తెలుపునట్లు ఉచ్చరింపఁబడిన.

E-ject', *vt.* expel; throw out, బయటికి పంపివేయు; తిరుగగొట్టు; వెడలగొట్టు.

E-jec'tion, }
E-ject'ment, } *n.* expulsion, వెళ్లగొట్టుట, బయటికి త్రోయుట.

Eke, *vt.* increase; commonly with *out.*— *adv.* also, పొడిగించు, హెచ్చుచేయు, కూడ.

E-lab'orate, *vt.* produce with much labor, మిక్కిలి పాటుపడి చేయు. —*a.* wrought with much labor, మిగుల శ్రమపడి చేసిన లేక వ్రాసిన.

E-lab'ora'tion, *n.* working out with much labor, మిక్కిలి పాటుతో చేయుట లేక వ్రాయుట.

E-lapse', *vt.* pass way; జరిగిపోవు; కడచు; గడచిపోవు.

E-lapsed', *pa.* passed, కడచిన, గతించిన.

E-las'tic, *a.* springing back; సాగి ముడుచుకొనెడి; —*n.* a

rubber band, సాగెడు రబ్బరు పటకా.

E′las′tic′ity, *n.* tendency to recover shape, విల్లువంటి గుణము.

Elate′, *vt.* puff up, ఉల్లాసపఱచు, ఉప్పొంగించు. —*a.* puffed up, సంతోషముచేత ఉప్పొంగిన, ఉబ్బిపోయిన.

Ela′tion, *n.* being puffed up, ఉల్లాసము, ఉబ్బు, ఉప్పొంగుట.

El′bow, *n.* మోచెయి; *vt.* push with elbow; మోచేతితో పొడుచు.

El-bow-chair′, *n.* arm chair, చేతులుగల కుర్చీ.

El′der, *a.* *compar.* of Old, older, senior, జ్యేష్ఠుడైన, పెద్దయైన. —*n.* పెద్ద, జ్యేష్ఠుఁడు, ఇంటిలో లేక ఊరిలో పెద్ద. *Elder tree* = ఒకజాతి చెట్టు.

Eld′erly, *a.* పెద్దయైన; వయస్సైన; అనుభవముగల.

Eld′est′, *a.* *superl.* of Old.

E-lect′, *vt.* choose; ఎన్నుకొను, కోరుకొను.

E-lect-ion, *n.* ఎన్నిక.

E-lect′ive, *a.* choosing, ఏర్చుకొనునట్టి, ఏర్పఱచికొనునట్టి; *Elective franchise* = ఓటుయిచ్చుఅధికారము.

Elector, *n.* voter, ఓట వాఁడు, నియామకుఁడు.

E′lect′oral, *a.* నియామకుల సం

E′lect′orate, *n.* వోటర్ల దాయము.

E-lec′tress, } *n.* నియమా

E-lec′toress, } ముగల స్త్రీ.

E-lec′tric, *a.* విద్యుచ్ఛక్తి *Electric cell* = విద్యుద్ఘ *Electric current* = వి వాహము, *Electric discha* = విద్యుద్విసర్జనము, *Elect furnace* = విద్యుదగ్నికుండ *Electric lamp* = విద్యుద్దీ *Electric plant* = వి త్పత్తి స్థానము, *Electric sp* = విద్యుత్కిరణము, *Elect unit* = విద్యుత్కనిష్ట ప్రమా

E-lec′trical, *a.* pert. to ele tricity, విద్యుచ్ఛక్తి సం.

E-lec′tri′cian, *n.* విద్యు శాస్త్రజ్ఞుఁడు.

E-lectric′ity, *n.* విద్యుచ్ఛ *Dynamical electricity* = విద్యుత్తు, *Frictional ele city* = ఘర్షణ విద్యుత్తు, *Stati electricity* = అచలిత వి *Positive electricity* = విద్యుత్తు, *Negative electri* = ఋణ విద్యుత్తు.

E-lec′trify, *vt.* charge

electricity, excite, thrill, విద్యుచ్ఛక్తి నుపయోగించు; ఆశ్చర్యపెట్టు, చకితునిచేయు.

E-l'ectrisation, *n.* విద్యున్మయ కరణము.

E-l'ectrode, *n.* విద్యుద్ధార.

E-l'ec'trolyse, *vt.* విద్యున్మయము చేయు.

E-l'ectro, *a.* వైద్యుత, విద్యున్మయమగు. *E. analysis* = వైద్యుత విశ్లేషణము, *E. chemistry* = వైద్యుత రసాయనము, *E. coppering* = వైద్యుత తామ్రరంజనము, *E. guilding* = వైద్యుత స్వర్ణరంజనము, *E. magnet* = విద్యుదయస్కాంతము, *E. meter* = విద్యున్మాపకము, *E. motive-force* = విద్యుచ్చాలక శక్తి, *E. metallurgy* = వైద్యుత స్వర్ణరంజనము, *E. nickelling* = వైద్యుత లోహరంజనము, *E. phone* = విద్యుత్స్వరయంత్రము, *E. phorus* = వైద్యుత ఫారకము, *E. plating* = వైద్యుత రంజనము, *E. silvering* = వైద్యుత రౌప్యరంజనము, *E. therapeutics* = విద్యుత్ చికిత్స *E. typing* = వైద్యుత ముద్రణము, *E. valancy* = విద్యుద్బంధకము.

El'egance, } *n.* beauty,
El'egancy, } grace, సొంపు, సొగసు, సౌందర్యము, అందము.

El'egant, *a.* showing good taste; refined; సొగసైన, అందమైన, చక్కని. *E. manners* = శిష్టాచరణ, *E. speaker* = మధుర వక్త, *E. style* = మనోహర శైలి.

El'egantly, *adv.* handsomely,

E'legiac, *a.* plaintive, mournful, శోకరసముగల.

El'egise, *vt.* విషణ్ణాంతక రచన చేయు.

El'egy, *n.* lament for the dead; విషాదగీతిక.

El'ement, *n.* మూలవస్తువు; పంచభూతములలో నొకటి.

El'e-men'tal, *a.* primary, ఆదిమ, ప్రథమ, పంచభూత సం.

El'e-men'tary, *a.* ఆదిభూతమైన, ప్రధానమైన; సూక్ష్మమైన, మూలమైన.

El'e-phant, *n.* ఏనుగు. *She elephant* = కరిణి, ఆడ ఏనుగు, *Young elephant* = ఏనుగు గున్న, *Elephant driver* = మావటివాఁడు, *Wild elephant* = వన్యగజము, అడవి ఏనుగు, *Furious or rutting elephant* = మదగజము, *Elephant out of rut* = నిర్మదకుంజరము, *Head of a herd of elephants* = గజయూథనాథుఁడు, *War elephants* = యుద్ధగజములు, *Globe*

of an elephant = గజ కుంభము, *Elephant's forehead* = గజ లలాటము, *Elephant's eyeball* = ఏనుగుయొక్క కను బంతి, *Elephant's side* = గజ పార్శ్వము, *Elephant's temple juice* = గజమదము, *Elephant's trunk* = ఏనుగు తొండము, *Elephant's trumpeting* = గజ ఘీంకారము.

El'ephan-ti'asis, *n.* ఏనుగుకాలు లేక బోదకాలు అనురోగము.

El'ephan-tine, a clumsy; unwieldy; పెద్దదైన; బ్రహ్మాండమైన.

El'evate, *vt.* పైకితీసుకొని పోవు; కొండనెక్కించు; అధిక పదవి నిచ్చు.

El'evated, *a.* high, lofty; dignified. పైకెత్తిన, ఉన్నతమైన, గొప్పచేయఁబడిన, ఘనమైన.

El'eva'tion, *n.* height; exaltation; a hill, ఔన్నత్యము, ఎత్తు, ఘనత, కొండ, తిప్ప, దిబ్బ.

Elevator, *n.* బరువులను పైకెత్తెడు యంత్రము.

Elev'en, *a.* & *n.* పదునొకండు.

E-lev'enth, *a.* పదునొకండవ.

Elf, *n* goblin; dwarf, పిశాచము, దయ్యము, పొట్టివాఁడు.

Elf'ish, *a.* elflike, పైశాచిక

Elf'lock', *n* hair matted twisted into a knot as if elves, జడలుకట్టిన తలవెం కలు.

E-lic'it, *vt.* draw out; బయ లాగు; పిండు.

E-lic'itation, ఉపాయముచేత మును (జవాబు) చెప్పించుట.

E-lide', *vt.* suppress, (ఒక అ మును) లోపింపజేయు.

El'igi-bil'ity, *n.* అర్హత, యోగ్య

El'gible, *a.* suitable; ఎన్నదగి కోరుకొనదగిన.

E-lim'inate, *vt.* remove, తొ గించు; త్రోసివేయు.

Elim'i-na'tion, *n.* remov త్రోసివేయుట, తీసివేయుట.

E'li'sion, *n.* cutting off suppression of a vowel syllable; లోపము, అక్షరలో ము.

E-lite, *n.* the choice part; best people; ఏదైన సంఘము శ్రేష్ఠులు; గొప్పవారు.

E-lix'ir, *n.* universal reme cure-all; సంజీవి, సమస్త ములను నివారించునది; స్వర్ణ రసాయనము.

Elk, *n.* The largest species of

dear; కణుజు; దుప్పి.



Elk.

Ell, *n.* ఒకటింపావు గజము కొలత.

El'lipse′, *n.* a figure made by plane cutting through a cone on a slant; oval, [illegible] కేంద్రము; కోడిగ్రుడ్డు రూపుగా నుండు రేఖ.

El-lip'sis, *n.* omission of words easily supplied, శబ్దలోపము.

El-lip'tic, El-lip'tical, } *a.* oval; having a part omitted, అండాకారమైన, ఒక భాగము లోపించిన.

Elm, *n.* ఒక తరహా పెద్దచెట్టు.

El'o-cution, *n.* impressive speaking or reading, వాగ్ధాటి, వాక్శక్తి.

E'lo-cu'tionist, *n.* one versed in elocution, వాక్శక్తి గలవాడు.

E'logium, *n.* eulogy, స్తోత్రము.

E-lon'gate, *vt.* lengthen, పొడుగుచేయు.—*vi.* elongated, నిడుపుగానున్న.

E-lon'gated, *a.*=Elongate.

E'lon ga'tion, *n.* length, పొడుగు. దీర్ఘత.

E-lope′, *vt.* run away; రహస్యముగా ఇతరుని తగులుకొని లేచిపోవు.

E-lope'ment, *n.* eloping, తండ్రినిగాని మగనినిగాని విడిచి విటకానితో పాఱిపోవుట.

El'oquence, *n.* the flow of speech that has grace and force, వాగ్ధాటి; మాటల ధోరణి, వాక్ప్రవాహము.

El'oquent, *a.* వాగ్ధాటిగల, శబ్దచాతుర్యముగల, శక్తియైన.

El'oquently, *adv.* వాగ్ధాటితో, శబ్దచాతుర్యముతో. [చో; లేదని.

Else, *adv & conj.* లేనియెడల; కాని

Else'where, *adv.* ఇంకొకచోట.

E-lu'cidate, *vt.* explain; తెలియజెప్పు; అర్థము వివరించు.

E-lude′, *vt.* escape; తప్పించుకొను; తప్పించు.

E-lu'sion, *n.* escape, తప్పించుకొనుట, తప్పిపోవుట.

E-lu'sive, E-lu'sory, } *a.* eluding the grasp, తప్పించుకొనెడు, పట్టుకు దొరకని, తప్పిపోయెడు.

Elve=Elf.

Elv'ish=Elfish.

E-ly'sian, *a.* pert. to Elysium, దివ్యమైన, స్వర్గీయమైన, పరమానందప్రదమైన.

E-ly'sium, *n.* the abode of the blessed souls after death, స్వర్గము, వైకుంఠము, ఆనందస్థానము.

E-ma'ciate, *vt.* thinning; చిక్కిపోవునట్లుజేయు; శుష్కింపజేయు —*vi.* శుష్కించు; చిక్కిపోవు.

E-ma'ciated, *pa.* wasted, thin, చిక్కిన, కృశించిన, సన్నగిల్లిన.

E-ma'ci-a'tion, *n.* emaciated condition, చిక్కిపోవుట, శుష్కించుట.

Em'a-na'te, *vi.* arise; issue forth, కలుగు, పుట్టు, ప్రసరించు.

Em'a na'tion, *n.* issuing forth, arising; that which issues, efflux, ప్రసరణము, కలుగుట, ప్రసరించినది.

E-man'cipate, *vt.* set free, liberate, దాస్యము మొ. వాని నుండి విమోచనముచేయు; స్వేచ్ఛనిచ్చు.

E-man'ci-pa'tion, *n.* liberation, freedom, దాస్యవిమోచనము, విడుదల.

E-mas'culate, *vt.* weaken; deprive of manhood; పఱచు; మగతనమును పీల్చి పిప్పిజేయు.

E-mas'cu lation, *n.* of virility, కొజ్జాగా విత్తులు కొట్టుట, నపుంసక

Em-balm', *vt.* శవమును ద్రవ్యములలో నుంచి కా

Em-bank', *vt.* bank up, వేయు; గట్టుకట్టు.

Em-ban'kment, *n.* కట్ట,

Em-bargo, *n.* restriction on commerce by law; ముపై విధించిన నిషేధము.

Em-bark', *vt.* set out, ఓడనెక్కించు;—*vi.* చేయుటకు ఓడనెక్కు; చేరు; మొదలిడు.

Em-barka'tion, *n.* putting board a ship; going board a ship, ఎగుమతి; ఎక్కించుట, ఓడమీఁదికెక్కు

Em-bar'rass, *vt.* distur వరపఱచు; చిక్కు కలిగించు గుండుపెట్టు. —*vi.* పడు, సదిగ్ధములోపడు.

Em-bar'ras'ment, *n.* ty; difficulty; trouble, వరము, తత్తఱపాటు, తొందర. [బారి,

Em-bas'sador, *n.* envoy,

Em'bassage, Em'bassy, *n.* head quarters of an ambassador; రాయబారి వర్గము, రాయబారి నివాసము.

Em-bat'tle, *vt.* equip or array for battle, యుద్ధమునకు సిద్ధపఱచు.

Em-bat'tlement = Battlement.

Em-bed', *vt.* put in a bed; fix or enclose in a surrounding mass, ప్రక్కలో పండుకోబెట్టు, పతకములో ఇముడ్చు; పాదుగు.

Em-bed'ment, *n.* పాదుగుట.

Em-bel'lish, *vt.* decorate; అలంకరించు, శృంగారించు.

Em-bel-lishment, *n.* adornment; ornament, అలంకరించుట, శృంగారించుట, శృంగారము, అలంకారము.

Em-ber, *n.* నివురుగప్పిన నిప్పు.

Em-bez'zle, *vt.* steal; పరద్రవ్యాపహరణము చేయు.

Em-bezzlement, *n.* misappropriation, ఒప్పగించిన సొమ్మును అపహరించుట, అక్రమముగా వినియోగించుట.

Em-bit'ter, *vt.* చేదుపఱచు, ఆయాసపెట్టు, స్నేహము చెడగొట్టు.

Em-bit'terment, *n.* making bitter; saddening, చేదుచేయుట; వ్యసనము కలుగఁజేయుట.

Em-bla'zon, *vt.* blazon, ధగధగలాడునట్లు శృంగారించు, అలంకరించుట.

Em-bla'zonment, Em-bla'zonry, *n.* emblazoning, శృంగారము చిత్రములువ్రాసి అలంకరించు.

Em'blem, *n.* symbol, లాంఛనము, గుర్తు; చిహ్నము.

Em'blem-at'ic, Em'blem-at'ical, *a.* symbolic, సూచకమైన, గుఱుతైన, చిహ్నమైన.

Em'blic Myro-balan, *n.* ఉసిరికాయ, నెల్లికాయ, ఆమలకము.

Em-bod'ied, *pa.* reduced to a visible body, మూర్తీభవించిన, దేహియైన.

Em-bod'iment, *n.* physical shape or body, మూర్తి లేక ఆకారముగా ఏర్పడినది.

Em-bod'y, *vt.* give a body to; form into a body; include, రూపమును సంఘటించు; ఆకారమిచ్చు, చేర్చు, కలుపుకొను.

Em-bold'en, *vt.* encourage, ధైర్యపఱచు.

Em-bolism, *n.* అధికమాసము; అధి [కదినము.

Em-bo'som', *vt.* take into or place in the bosom, హృదయమందు పెట్టుకొను.

Em-boss,′ *vt.* cause to stand out on the surface. ఉబుకునట్లు నిర్మించు లేక చెక్కు.

Em-bow′er=Imbower.

Em-brace,′ *vt.* కౌగలించుకొను; కఱచుకొను; ఆలింగనము చేసుకొను. —*n.* ఆలింగనము; కౌగిలి.

Em-bra′sure, *n.* తుపాకి పెట్టుటకు గోడలోని ఒకకంత; జవురుగండి.

Em-broider, *vt.* బుటాలుచేయు; అంచులు కుట్టు లేక అల్లు.

Em-broid′ery, *n.* బుటేదారి కళ.

Em-broil, *vt.* involve in a quarrel; కలహములో దింపు; ఇరికించు;—*vi.* కలహములో దిగు; ఇరుకుకొను

Em-bryo, *n.* గర్భములోనున్న పిండము; ఆరంభదశ;—*a.* ఆరంభదశలోనున్న.

Em-bry ol′ogy, *n.* the science relating to the formation and development of the embryo, పిండోత్పత్తి వృద్ధులను గురించిన శాస్త్రము.

Em′end, *vt.* correct, amend, సరిచేయు, దిద్దు, సవరించు.

Em-erald, *n.* పచ్చ; మరకతమణి.

E-merge′, *vi.* come out; come up; come into, బయటపడు, బయటకువచ్చు, పైకితేలు.

E-mer′gence, } *n.*
E-mer′gency, } ఆగత్యము.

E mer′gent, *a.* urgent, ca
for prompt action,
మైన, అత్యావశ్యకమైన.

Em′ery, *n.* corundum in
form of powder, కు
శిలయొక్క పొడి.

E-met′ic, *n.* causing vomit
వాంతిని కలుగజేసెడి;—*n.*
మందు.

Em′igrant, *n.* వలసపోయువా

Em igrate, *vi.* వలసపోవు;
మునకు లేచిపోవు.

Em′igra′tion, *n.* వలసపోవుట,
దేశమునకు వెళ్లిపోవుట.

Em′inence, *n.* elevated pl
high rank, lofty posit
ఉన్నతస్థలము, పర్వతము,
ఎత్తైన స్థలము; ఘనత, గొప్పత

Em′inent, *a.* high; above
others; ఉన్నతమైన;
మైన.

Em′inently, *adv.* loftily,
altedly, శ్రేష్ఠముగా,
ముగా, మిక్కిలి.

Em′issary, *n.* person sen
a mission or errand;
secret agent; దూత; రా
చారుడు; వేగులవాడు.

E-mis′sion, *n.* sending

బయటికి పంపుట, ప్రసరణము, (రేత) స్ఖలనము.

E-mit', *vt.* ప్రసరింపజేయు; వెడలించు.

Em'met, *n.* ant, చీమ.

Emollient, *a.* మెత్తబఱచెడి.

E'mol'ument, *n.* remuneration, gain, ప్రతిఫలము, ఆదాయము, వేతనము.

E-mo'tion, *n.* ఆవేశము; ఉద్రేకము; మనోవికారము.

E-mo'tional, *a.* pert. to feelings, easily moved, మనోవికార సం., భావప్రేరితమైన, సులభముగ మనోవికారము పొందెడు.

Em'peror, *n.* చక్రవర్తి; సార్వభౌముడు.

Em'phasis, *n.* stress; importance, ప్రాధాన్యము; ఒత్తిడి; మాటలాడునపుడు ఆయా పదముల ప్రాముఖ్యతను సూచించుటకై ఒత్తిపలుకుట.

Em'phasize, *vt.* ఒత్తిపలుకు; నొక్కి వక్కాణించు.

Em-phat ic, }
Em-phat'ical, } *a.* uttered with stress of voice; forcible & strong, నొక్కి చెప్పబడిన, మనస్సునకు పట్టునట్లు ఒత్తిపలికిన.

Em-phat-ically, *adv.* impressively, strongly, ఒత్తి, నొక్కి, గట్టిగా.

Em'pire, *n.* సామ్రాజ్యము.

Em-pir'ic, *n.* కేవలానుభవమే తప్ప, శాస్త్రజ్ఞానము లేని.

Em-piri'cal, = *a.* fr. of Empiric.

Em piri'cally, *adv.* అశాస్త్రీయముగా, స్వానుభవమునుబట్టి.

Em-ploy', *vt.* పనిలో పెట్టు, ఒక ఉద్యోగమిచ్చు; ఉపయోగించు; —*n.* పని.

Emp-loy'ee, *n.* ఉద్యోగములో నున్నవాడు.

Em-ploy'er, *n.* ఉద్యోగమిచ్చినవాడు.

Emp-loy-ment, *n.* service, engagement, work, occupation, పని, ఉద్యోగము, నౌకరి, వ్యాపారము, వృత్తి.

Empo'ison, *vt.* విషప్రయోగము చేయు.

Em-po'rium, *n.* centre of trade, market place, వర్తకస్థానము; బేరము బాగుగా సాగెడి చోటు.

Em-pow'er, *vt.* authorize, అధికారమిచ్చు.

Em'press, *n.* చక్రవర్తిని, సామ్రాజ్ఞి.

Emp'tiness, *n.* vacancy, శూన్యత, ఉత్తదిగానుండుట, వట్టిదిగానుండుట.

Emp′ty, *a.* వట్టిదైన; ఖాళీయైన, ఏమియును లేని; ఖాళీగా నున్న. —*vt.* pour out, discharge itself, ఏమియును లేకుండ జేయు, ఖాళీ చేయు, ఒలుకఁబోయు.—*vi.* వట్టిదియగు, ఒలుకు, ప్రవహించు.

Empyrean, *n.* the highest heaven, ఉత్తమ స్వర్గము, వైకుంఠము.

E′mu, *n.* నిప్పుకోడివంటి ఒక పెద్ద పక్షి.

E′m′ulate, *vt.* imitate, అనుకరించు, ఇతరునితో సమానముగా గాని లేక మించిగాని యుండుటకు ప్రయత్నించు.

Em′u-la′tion, *n.* rivalry, the endeavour to excel or equal another, ఒకనితో సమానము కావలెను లేక మించవలెనను ఇచ్ఛ; పోటీ.

Em′ulative, *a.* rivaling, vying, సమానముగాని హెచ్చుగాని అగుటకు యత్నించెడు.

Em′ulous, *a.* rivaling, సమానము లేక హెచ్చు అగుటకు ఇచ్ఛగల; పోటీచేసెడు,

E-mul′sion, *n.* పాలరూపముగా నుండునట్టి మందులతో చేయఁబడిన రసము లేక రసాయనము.

Ena′ble′, *vt.* శక్తిగలిగించు; చేతనగునట్లు చేయు.

En-act′, *vt.* make into l act, చట్టముగాచేయు, జరిగించు; ఆడు; ప్రదర్శించు.

En act′ment, *n.* law; act చట్టముగాచేయుట, చట్టము; నము; నాటకమాడుట; చేయుట.

En-amel, *n.* పింగాణివలె మెఱుఁగుగల పదార్థము.

En-am′or, *vt.* charm, జేయు; ప్రేమించు.

En-am′ored, *pa.* foll. *of*, వలచిన; మోహించిన.

En-am′our,=Enamor.

En-cage′, *vt.* confine in a గూఁడు అనగా పంజర బెట్టు.

En-camp′, *vt.* & *vi.* మకాముచే మకాముచేయించు.

En-camp′ment, *n.* encamp camp, డేరాలు మొ. వి బసచేయుట, మకాముచే శిబిరము; దండు దగినస్థా మకాము.

En-case, *vt.* put into a enclose, cover compl ఒఱలోనుంచు; పొదుగు; కప్పివేయు.

En chain, *vt.* bind wi chain, hold fast, కట్టు, గట్టిగా పట్టుకొను.

En-chant′, *vt.* use magic on, మంత్ర వశీకరణము చేయు; మంత్ర ముగ్ధము చేయు; సంతోషపెట్టు.

En-chant′ed, *a.* bewitched, మంత్రబద్ధమైన.

En-chanter, *n.* మాంత్రికుడు,

En-chant-ing, *a.* charming, అతి మనోహరమైన.

En chant′ment, *n.* fascination, మంత్రవిద్య; మంత్రము; వశ్యము, వశీకరణము.

En-chant′ress, *n.* sorceress, మంత్రకర్త్రె, మోహిని. [కొను.

En-circle, *vt.* surround, చుట్టు

En-close, *vt.* shut in on all sides, put in an envelope with a letter, అన్ని వైపులు మూయు; బిడాయించు; చుట్టుకొను; జాబుతోగూడ జోడించిపెట్టు.

En-closure, *n.* ఆవరణము, చుట్టుగోడ; జాబుతోగూడ జోడించిపెట్టు మఱియొక కాగితము.

En co′miast, *n.* panegyrist, శ్లాఘించువాడు.

En-comi′as′tic, *a.* praising, స్తుతిని దెలిపెడు.

En.co′mium, *n.* praise, eulogy, శ్లాఘనస్తోత్రము, స్తుతి.

En-com′pass, *vt.* చుట్టు వలయము చేయు; చుట్టుకొను.

En-core. *adv.* or *interj.* భళీ; ఇంకొకసారి.

En-coun′ter, *vt.* ఎదుర్కొను; తారసిల్లు.

En-courage, *vt.* give hope, ధైర్యము హెచ్చించు; ఉత్సాహపఱచు; ఆశకలిగించు.

En.cour′agement, *n.* ధైర్యము; ప్రోత్సాహము.

En-cour′aging, *a.* ధైర్యము కలిగించెడి; ప్రోత్సాహపఱచిన.

En.cour′agingly, *adv.* cheeringly, ధైర్యము కలుగునట్లుగా.

En-croach, *vt.* ఆక్రమించు; అతిక్రమించు.

En-croach′ment, *n.* ఆక్రమణము; మీఱిపోవుట.

En-crust′,
En′crus-ta′tion, } = Incrustation.

En-cum′ber, *vt.* burden with weight, cares etc, భారము వేయు; ఆటంకపెట్టు, ఋణముల పాలొనర్చు.

En-cum′brance, *n.* భారము; ఋణము.

En-cy′clo-pae′dia,
En-cy′clo-pe′dia, } *n.* శబ్దార్థ సర్వస్వము; విజ్ఞాన సర్వస్వము.

En.cy′clo-ped′ic, *a.* సర్వసంగ్రహ నిఘంటువు సం., సర్వతోముఖమైన.

End, *n.* extremity; termination; close, conclusion; death; remnant; object; aim use, result, తుద, కొన, చివర, అంతము, ముగింపు, మరణము, మిగిలిపోయినకొన: ముక్క, ఉద్దేశము, అభిప్రాయము, తలంపబడిన ఉపయోగము, ఫలము. *Cut an end to* = నిలిపివేయు, *To no end*= నిరర్థకముగా, *To gain one's end* = మనోరథ సిద్ధి, *At the end* = కడపట, *At lose ends* = కడబిడగా, *In the end* = కట్టకడపట, *To bring to an end* = అంత్యమునకు తెచ్చుట, *To draw to an end*=అంత్యమునకులాగుట, *To what end*= ఏపర్యవసానమునకు? *Odds and ends* = కష్టములు ఘటితములు, *To make both ends meet* = రెండు కొనలను చేర్చుట, *At one's finger ends* = వ్రేళ్ల యొక్క కొనలయందు. —*vt.* ముగించు, సమాప్తిచేయు, finish. —*vi.* ముగియు, అయిపోవు, come to an end or close.

En-dan'ger, *vt.* imperil, risk, అపాయములోనికి దెచ్చు.

En-dear', *vt.* make dear or beloved, ప్రియమగునట్లుచేయు, ప్రీతి పాత్రునిగాఁజేయు.

En-dearing, *a.* creating tion, ప్రేమను బుట్టించెడు; గొలిపెడు.

En dear'ment *n.* ప్రియము;

En-dea'vor,
En-deav'our, } *n.* trial, త్నము; — ప్రయత్నించు; సాధించు;

Endecagon, *n.* పదునొకండు ల కోణములుగల రేఖాపటము.

En'ding, *n.* ముగింపు;

End'less, *a.* ముగియని; తములేని.

End'most, *a.* కట్టకడపటి.

En-dorse', *vt.* approve, దించు; బలపఱచి వ్రాయు.

En-dorse'ment, *n.* the on the back of a వెనుకవైపున వ్రాయుట నది.

En dow', *vt.* దానమిచ్చు. [

En-dowed, *pa.* gifted,

En-dow'ment, *n.* gift, ఆధార ద్రవ్యము, దానము, న్యము; వరము, ప్రసాదము.

En'due', = Endow.

En-dur'able, *a.* sufferable, పగూడిన, తాళగూడిన.

En-dur'ance, *n.* ability hardship; bearing up; సహనము; మన్నిక.

En-dure′, *vt.* bear with patience, suffer, last, continue, remain, సహించు, పడు, ఓర్చు; —*vi.* ఉండు; చెడకుండు.

En-dur′ing, *a.* patient, lasting long, ఓర్చునట్టి, చిరకాలముండెడి: శాశ్వతమైన.

End ways′, **End-wise′**, *adv.* on end, నిలువుగా, నిలిచినట్లు.

En′ema, *n.* an injection into the rectum or lower intestines, ఆసనము ద్వారాలోపలికి ఇచ్చుమందు, శేక వస్తికర్మ.

En′emy, *n.* foe, adversary, antagonist, opponent, శత్రువు, విరోధి, పగవాఁడు.

En′er′get′ic, **En′erget′ical**, *a.* active, చురుకైన; శక్తి సామర్థ్యములుకల, బలముగల.

En′er-get′ically, *adv.* vigorously, potently, actively, శక్తితో, బలముతో.

En′ergy, *n.* power. force, strength, శక్తి, బలము, వీర్యము.

E-ner′vate, *vt.* weaken, enfeeble, debilitate, unnerve, దుర్బలముచేయు.

En′er va-tion, *n.* weakness, బలహీనపఱచుట, బలహీనత, దుర్బలము. [దుర్బలపఱచు.

En-fee′ble, *vt.* నీరసింపజేయు;

En fee′blement, *n.* weakening; weakness, దుర్బలముచేయుట, బలహీనత.

En-force′, *vt.* execute; put into operation, అమలులోనికి తెచ్చు, చలామణిచేయు.

En-force′ment, *n.* అమలుజరుపుట, చలామణి.

En-for′cible, *a.* which can be executed, వాడుకలోనికి తేఁబడఁదగిన.

En-fran′chise, *vt.* confer the franchise, పురవాసియొక్క హక్కులను అధికారములనుఇచ్చు.

En-fran′chisement, *n.* release from slavery; giving the right to vote; బానిసత్వము నుండి విముక్తి; స్వాతంత్ర్యము; వోటుచేయు హక్కునిచ్చుట.

En-gage′, *vt.* promise; bind oneself; employ, ఒప్పందము చేయు; ఒడంబడిక చేసుకొను; ఖరారుచేసుకొను; పనిలో చేర్చుకొను; పనికలుగజేయు; మాట యిచ్చు; వాగ్దానముచేయు.

En gaged′, *a.* busy; occupied; promised, పనిలోనున్న; తీరిక లేని, ఖరారు చేసుకొనిన; వివాహము నిమిత్తము ప్రధానము చేయబడిన.

En-gage′ment, *n.* ఒప్పందము;

ఖరారు; వాగ్దానము; పెండ్లికైన నిశ్చయము.

En-ga'ging, *a.* attractive; మనస్సు నాకర్షించెడి; సరసమైన; మనోహరమైన.

En-gen'der, *vt.* bring into being; cause; produce; కలుగజేయు; కలిగించు; పుట్టించు.

En'gine, *n.* యంత్రము; సాధనము.

En'gi-neer', *n.* ఎంజనీయరు; సూత్రధారుడు;—*vt.* guide, manage; నడిపించు; త్రోవచూపు.

En'gi-neering, *n.* యంత్రములు నడుపు శాస్త్రము; కళ.

En'ginery, *n.* machinery, యంత్రములు, యంత్రములను నడిపించు విద్య.

En-gird, } *vt.* encircle, చుట్టు
En-gir'dle, } కొను, పరివేష్టించు.

Englander, *n.* ఇంగ్లాండు దేశస్థుడు.

Eng'lish, *n.* ఆంగ్లేయభాష, ఆంగ్లేయదేశస్థులు. —*a.* ఆంగ్లేయదేశసం., ఆంగ్లేయ భాషా సం. *Old English* = ప్రాచీన ఆంగ్లభాష, *Middle E.* = మధ్యకాలపు ఆంగ్లభాష, *Modern E.* = అభినవ ఆంగ్లభాష, *The king's or queen's E.* = శుద్ధాంగ్లభాష.

Eng'lishman, *n.* ఆంగ్లేయ దేశస్థుడు. [వృక్షమునకు అంటుకట్టు.

Engraft, *vt.* ingraft, మరియొక

En-grain' = Ingrain.

En-grave', *vt.* carve out; డపు పనిచేయు; ప్రాను, పొందలగు వానిమీద చిత్ర చెక్కు.

En-grav'er, *n.* చెక్కడపు చేయువాడు.

En-grav'ing, *n.* చెక్కడ చిత్రకళా ప్రతిమ.

En-gross', *vt.* occupy wh copy or write in large ters, సంపూర్ణముగా ఆక్ర కొను, ఆకర్షించు; పెద్దఅక్ష లలో నకలు వ్రాయు.

Engross'ing, *a.* absorbing, స్సునంతను ఆకర్షించెడు. *E.* = స్పష్టమైన అక్షరములలో పబడిన పత్రము, *E. han* మోటైన పెద్దయక్షరములలో చ. రీతి.

En-gross'ment, *n.* మనస్సు గ్రతతో నాకర్షించుట; నాక్రమించుకొనుట.

En'gulf', *vt.* swallow ముంచివేయు; మ్రింగివేయు.

En-hance', *vt.* add to; greater, అధికముచేయు; చు;—*vi.* అధికమగు.

En'hancement, *n.* అధికము ట; హెచ్చగుట; వృద్ధి.

E-nig'ma, *n.* a riddl

thing puzzling; గూఢసమస్య; చిక్కు; క్లిష్టవాక్యము; కట్టుకథ.

E'nig-matic, / Enig matical, a. obscure, puzzling, darkly expressed, గూఢార్థముగల, చిక్కైన, స్పష్టముగా తెలియని.

En'join', vt. order; direct; ఆజ్ఞాపించు; ఉత్తరువిచ్చు.

En-joy', vt. అనుభవించు; పొందు; సంతోషించు, E. *one's self* = సుఖముగానుండు, సుఖించు.

En'joy'able, a. capable of being experienced or giving joy. అనుభవింపదగిన, పొంది సంతోషింపదగిన.

En-joyer, n. అనుభవించువాడు.

En'joy'ment, n. pleasure, satisfaction; possession, use, సుఖానుభవము, భోగము, సుఖము; సంతోషము, అనుభవము.

En-kin'dle, vt. kindle into flames; excite; rouse into action, మంట ముట్టించు; రాజబెట్టు, ఉద్రేకము కలిగించు; ప్రోత్సహించు; ఆవేశపూరితుని జేయు.

En-large', vt. make larger, పెద్దదిచేయు; సాగదీయు; హెచ్చించు; —vi. పెద్దదగు, సాగు.

En-larged, a. increased, expanded, పెద్దదియైన, ఉబ్బిన, గొప్పదైన, ఘనమైన.

En-large'ment, n. పెద్దదగుట; వృద్ధియగుట; పెంపు.

En-light'en, vt. make clear; instruct, స్పష్టపఱచు, విశదీకరించు; తెలియజెప్పు; బోధించు; ప్రకాశింపజేయు; వెలుగునిచ్చు.

En-light'ened, a. వివేకముపొందిన; ప్రకాశించెడి.

En'light'enment, n. వివేకము; ప్రబోధ; విజ్ఞానము.

En-list', vt. పట్టీలో చేర్చు; లెక్కలోనికి తీసుకొను; జమలో కెక్కించు; —vi. ప్రవేశించు; పూనుకొను. [దాఖలగుట.

En-list'ment, n. పట్టీలోచేరుట;

En-liv'ent, vt. make lively; active and bright, రంజింపజేయు; ఉత్సాహపఱచు.

En-liv'ening, a. ఉల్లాసకరమైన.

En'mity, n. పగ, శత్రుత్వము.

En-no'ble, vt. గొప్పచేయు; ప్రభుస్థానమిచ్చు.

En-no'blement, n. గొప్పచేయుట, ఘనబుద్ధి కలుగజేయుట.

E-nor'mity, n. extremely wicked crime, ఘోరమైన చర్య లేక నేరము.

E-nor'mous, a. vast, very very large, బ్రహ్మాండమైన, అపరిమితమైన.

E-nor′mously adv. vastly, immensely, మిక్కిలిగా, అధికముగా, అపరిమితముగా.

E-nough′, (ఇనఫ్) n. a sufficiency, కావలసినంత, చాలునంత, చాలుకొలది. —a. చాలినంత; కావలసినంతటి. —adv. అవసరమైనంత వరకు. —interj. చాలు.

En qnire′, vt. అడుగు; కనుగొను; విచారించు; ప్రశ్నించు.

En-quirer, n. విచారించువాఁడు, అడుగువాఁడు.

En-quiry, n. విచారణ, ప్రశ్న.

En-rage, vt. make very angry, మిక్కిలి కోపముకలిగించు; రెచ్చగొట్టు, పురిగొల్పు.

En-raged′, a. కోపమువచ్చిన, మండిపడిన.

En-rapt′, a. పరవశమైన.

En-rapture, } n. delight be-
En-rav′ish, } yond measure,
అమితానందము, బ్రహ్మానందము. —vt. బ్రహ్మానందము కలిగించు, ఆనందపఱచు.

En-rav′ishment, n. పరమానందము, పరవశత.

En-rich, vt. ధనమునిచ్చు, సత్తువ కలిగించు.

En-rich′ment, n. భాగ్యము కలిగించుట.

En-robe, vt. attire, బట్టకట్టు, [వస్త్రముకట్టు.

En-rol′, } vt. enlist,
En-roll, } చేర్చు, ప్రవేశించు,

En-roll′ment, } n. ప్ర
En-rol′ment, } చేరుట;
కెక్కుట.

En route, adv. on the దారిలో, మధ్యేమార్గమున,

En-san′guine, vt. stain blood, నెత్తురు మరకలుచే

En-sconce′, vt. establish safe secret or comfort place, రహస్యస్థలములో, చు, కాపాడు.

En-shrine′, vt. keep ప్రతిష్ఠించు, పవిత్రముగా భక్తితో రక్షించు.

En′shroud, vt. cover, దాచు, మూతవేయు.

En′sign, n. flag, జండా; కము.

En-slave′, vt. బానిసగాచే స్వేచ్ఛను పోగొట్టు, లోబఱచు

En-slave′ment′, n. reducing slavery, బానిసగాచేయుట.

En-snare, vt. insnare; catch in a snare, వలలో చిక్కించుకొను, వలలో వే కొను.

En-sue′, vi. follow, ఘటించు.

En-sure′, vt. make sure

certain, secure, నిశ్చయపఱచు; స్థిరపఱచు.

En-tail′, *vt.* impose, require, cause, bring on, కలుగజేయు; సంభవించు; విధించు; దానవిక్రయాధికారములకు హక్కు లేక వంశపరంపరగా ననుభవించుటకు మాత్రమిచ్చు.

En-tail′ment, *n.* fr. of Entail.

En-tan′gle, *vt.* get mixed and caught, involve, ముడిపెట్టు; చిక్కులో ఇరికించు; ఇరుకుకొనునట్టుచేయు; —*vi.* చిక్కులలో ఇరుకుకొను; తగులుకొను; ఇబ్బందిలో పడు.

En-tan′glement, *n.* ముడిపెట్టుట; చిక్కుకొనునట్లు చేయుట; చిక్కుకొనుట.

Entente, *n.* an understanding, agreement, ఒక ఒప్పందము; రాజీ; ఏర్పాటు.

En′ter, *vt.* cause to join or enter; ప్రవేశింపజేయు, ప్రవేశపెట్టు.

En′terprise, *n.* a bold and new undertaking, సాహసకార్యము; ఉద్యమము; ఘనకార్యము.

En′ter-pri′sing, *a.* likely to start difficult undertakings; ready to face difficulties, సాహసకార్యములను చేయగల; కష్టములనెదుర్కొనుటకు సాహసించెడి.

En′ter-tain, *vt.* interest; please; make fun for; have as a guest, take into the mind, consider, సంతోషపఱచు; వినోదపఱచు, ఆతిథ్యమిచ్చు; ఆలోచనలోనికి తీసుకొను; యోజించు; ఉద్యోగములోనికి తీసుకొను.

En′ter-tain′er, *n.* one who entertains, one who gives employment; విందు చేయువాఁడు; ఉద్యోగమిచ్చినవాఁడు.

En′ter tain′ing, *a.* pleasing, సంతోషకరమైన, వినోదకరమైన, ఇంపైన.

En′ter′tain′ment, *n.* hospitable reception; feast; amusement; admission into service, సత్కారము, ఆతిథ్యము, విందు, వేడుక, వినోదము, ఉద్యోగమిచ్చుట.

En-thrall′, *vt.* captivate, fascinate, make a slave of, వశీకరించు; వివశునిజేయు, బానిసగా జేసికొను.

En-thrall′ment, *n.* వశీకరణము, దాస్యము, వివశత.

En-throne′, *vt.* పట్టాభిషిక్తునిజేయు; సింహాసనమెక్కించు. [ము.

En′thone′ment, *n.* రాజ్యాభిషేక

En-thu'siasm, *n.* zeal, eager interest, పట్టుదల, ఆసక్తి, ఉత్సాహము.

En-thu'siast, *n.* one full of enthusiasm, అత్యుత్సాహి, అత్యభిమానము గలవాఁడు.

En-thn'si-as'tic, } *a.* zealous,
En-thu'si-as'tical, } అత్యాసక్తి గల, అక్కఱగల, ఉత్సాహము గల.

En-thu'si-as-tically, *adv.* ఉత్సాహముతో, వీరావేశముతో.

En-tice', *vt.* attract, lead into something, ఎఱజూపియీడ్చు; ఆశపెట్టి ఆకర్షించు, మనస్సు మార్చు.

En-tice'ment, *n.* దుర్బోధన; ఆకర్షణ; ఆకర్షించుట.

En'ticer, *n.* allurer, attracter, decoyer, tempter, ఆశచూపి ఆకర్షించువాడు. ఎఱజూపియీడ్చువాడు, చెడుత్రోవకు ఈడ్చుకొని పోవువాడు; మోహింపజేయువాఁడు.

En-tire', *a.* సంపూర్ణమైన, యావత్తు.

En-tire'ly, *adv.* wholly, completely, అంతయును, పూర్తిగా, పూర్ణముగా, యావత్తు.

En-tire'ness, *n.* completeness, wholeness, fullness, సంపూర్ణత, అన్యూనత, సమగ్రత.

En-tire'ty, *n.* సమస్తము, అం

En-ti'tle, *vt.* give a claim right, హక్కు కలుగజే యోగ్యత కలిగించు.

En-titled, *a.* అర్హతగల; అ శేక అని పిలువబడెడు.

En'tity, *n.* something that real existence, being, వ్యక్తి.

En'tomb, *vt.* place in a t bury, పూడ్చు; సమాధిలో

Ento-mology, *u.* the stud insects, క్రిమికీటకాదుల శాస్త్రము.

En-tracte, (Fr.) *n.* time be ween acts in a play, నా ములోని యంకముల నడిమికా

En'trails, *n.* intestines, bow ప్రేగులు.

En'train, *vt.* put on a tra —*vi.* get into a train, క్కించు; రైలెక్కు.

En-tram'mel, *vt.* వలలో వే గా బంధించు.

En-trance, *n.* beginning, into a trance, ప్రవేశము; రము, మొదలు; —*vt.* పార ములోనుంచు, పారవశ్యము జేయు.

En-trance'ment, *n.* trance, వశత.

En-trant, *n.* ప్రవేశించినవాడు.

En-trap', *vt.* catch in a trap, insnare, entangle, వలలో వేసికొను, బోనులో చిక్కించుకొను, లోబఱచుకొను.

En-treat', *vt.* & *vi.* beg, pray, ప్రార్థించు; బ్రతిమిలాడు, అడుగుకొను.

En-treat'y, *n.* solicitation, request, ప్రార్థన, వేడుకొనుట.

Entree (Fr.), *n.* right of entering; ప్రవేశించు హక్కు.

En-trench', *vt.* fortify with trenches, trespass, encroach, infringe, కందకములు త్రవ్వి కాపాడు; రక్షించు; —*vi.* ఆక్రమముగా, ప్రవేశించు; ఆక్రమించు.

Entrenous, (Fr.) *adv.* రహస్యముగా, మనలో మాటగా.

Entrepot, (Fr.) *n.* కొట్టు, గిడంగి, నలుదిక్కులనుండి వర్తకపు దినుసు వచ్చెడిస్థలము.

Entrepreneur (Fr.) *n* అన్నియు సమకూర్చుకొని వ్యాపారము సాగించువాఁడు.

En-trust, *vt.* = Intrust = Trust, charge with a trust, నమ్మి వేఱొకనికి ఒప్పగించు; చేయవలసిన విధిని వేఱొకనికిచ్చు.

En'try, *vt.* ప్రవేశము; *The right of private entry* = ప్రవేశించు హక్కు; పద్దు, రహస్యముగ ప్రవేశించెడి, అధికారము.

En-twine', *vt.* twine together, చుట్టలుగాచుట్టు.

E-nu'merate, *vt.* count, name one by one, లెక్కించు; వరుసగా పేర్కొను; ఏకరువుపెట్టు.

E-nu'mer-a'tor, *n.* counting, naming over, లెక్కపెట్టుట, వరుసగాఁజెప్పుట.

E-nu'mer-a'tor, *n.* one who enumerates, లెక్కపెట్టువాడు.

Enun'ciate, *vt.* state, వివరించు, తెలియఁజేయు.

E-nun'ci-a'tion, *n.* statement, వివరించుట.

E-nun'ciative, *a.* declarative, వివరించిచెప్పెడు.

E-nun'ciatory, *a.* pert. to enunciation, ఉచ్చారణ సం., వివరణము సం.

En'velop,
En'velope, } *n.* Cover for a letter, జాబు నుంచెడికవరు; లకోటా; ఆచ్ఛాదనము; —*vt.* మూయు, కప్పు.

En-vel'opment, *n.* wrapping, కప్పుట.

En-ven'om, *vt.* poison, విషము పెట్టు, విషముకలుపు,

En'viable,
En'vious, } *a.* to be envied, desirable, అసూయ

పడదగిన, కోరదగిన; వాంఛింపదగిన, వాంఛనీయమైన.

En′viously, *adv.* jealously, అసూయతో, ఓర్వలేకుండ.

En-vi′ron, *vt.* surround, పరివేష్టించు, చుట్టుకొను.

En-vironment, *n.* అభివృద్ధికి లేక ప్రవర్తనకు మూలమైన లక్షణములు.

En-vi′rons, *n. pl.* surroundings, suburbs, పరిసరప్రదేశములు, పేటలు; ఉప పట్టణములు.

Envisage, *vt.* to view, చూచు; మనస్సులో చిత్రించుకొను.

En′voy, *n.* messenger, ప్రత్యేక రాయబారమును నడుపువాడు.

En′vy, *n.* feeling pain at the happiness of another, desire strongly, covet, అసూయ; ఈర్ష్య; ఓర్వలేనితనము; —*vt.* అసూయపడు; ఓర్వలేకపోవు, సహింపలేకపోవు, వాంఛించు, కోరు.

En-womb′, *vt.* దాచు.

En-wrap′, *vt.* to wrap, cover, చుట్టుచుట్టు; కప్పివేయు.

En-wrap′ment, *n.* enwrapping, envelop, కప్పుట, ఒకదానిని చుట్టినది.

En-wreathe′, *vt.* మెలివేయు, పేను.

Eon, *n.* యుగము.

Epergue, (e-pε′ru′) An or
mental stand with
branches for the
of a table, అలంకార
కొమ్మలు చిప్పగలిగిన ఒక
స్టాండు లేక చట్రము.



Epergne.

En′au-let, } *n.* shoulder or
Ep′au-lette, } ment, సైనిక
లేక నావికోద్యోగులు భుజము
ధరించుగుర్తు లేక భూషణము.

E-phem′era, *n.* insects of
day, ఏకదిన జీవులైన పురుగు

E-phemera′l, } *a.* very sh
E-phem′eric, } lived, క్ష
మైన, బుద్బుదప్రాయమైన;
రోజుమాత్రమే జీవించెడి.

E-phem′eris, *n.* diary, journ
a nautical or astronom
almanac, దినచర్య. నా
పంచాంగము.

E-phem′eron, *a.* ఒకదినము
చెడు పురుగు.

Ep'ic, *n.* ఇతిహాస్యము; పురాణకావ్యము. *Epic poem* = వీరరసప్రధానమగు కావ్యము; మహాభారతము; రామాయణము, a heroic poem.

Ep'icure, *n.* person who cares much about foods and drinks, తిని త్రాగుటలో మునిగి తేలువాఁడు.

Ep'icu-re'an, *a.* given to luxury, or enjoyments, sensualist, విషయాసక్తుఁడైన. —*n.* భోగపరాయణుఁడు.

Ep'idem'ic, *n.* rapid spreading of a disease, అంటురోగము;

Ep'ider'mis, *n.* outer layer of the skin, చర్మముమీఁదిపు బుసము.

Epi-glot'tis, *n.* ఉపజిహ్వ, ఘంటిక.

Ep'igram, *n.* చమత్కారార్థముగల చాటువు; విచిత్రభావము దెలుపు పొడుపుమాటలు.

Epigram-ma'tic, }
Epigram.matical, } *a.* pithy, pointed, piquant, antithetical, witty, చమత్కారమైన, చాటు శ్లోకరీతిగానుండెడు.

Ep'i-gram'matist, *n.* one who writes or makes use of epigrams, చాటుపద్యములు చెప్పకవి.

Ep'i-lep'sy, *n.* the falling sickness, a nervons disease characterised by fits, మూర్ఛరోగము, శాకి సోమాల, అపస్మారరోగము.

Ep i-lep'tic, *a.* pert. to epilepsy, one affected with epilepsy, మూర్ఛరోగముగల, మూర్ఛ సం., —*n.* మూర్ఛరోగి.

Ep'i-lep'tical, *a.* = Epileptic.

Ep'ilogue, *n.* concluding part of a speech or writing, నాటకాదులందలి మంగళ వాక్యము.

E-piph'any, *n.* a Christian festival celebrated on the 6th day of January, the twelfth day after Christmas, క్రైస్తవులయొక్క పండుగ.

E-pis'copacy, *n.* government by bishops, బిషప్పుల అధికారము, మత విషయపు పరిపాలన.

E pis'copal, *a.* governed by bishops, బిషప్పుల సం.

E'pis'co-pa'te, *n.* one who advocates church government by bishops, బిషప్పులు ఉండవలెనను వాఁడు.

Ep'isode, *n.* an incidental narration or digression, ఉపాఖ్యానము, ఉపకథ. [జాబు,

E-pis'tle, *n.* (ఎపిసిల్) letter,

E-pis'tolary, } Ep'is'-tol'ic, } *a*. pert. to or in the form of letters, జాబు సం., జాబు రూపమైన.

Ep'itaph, *n*. an inscription on a tomb, గోరీమీద చెక్కబడు వాక్యము.

Epitha-la'mium, *n*. a nuptial song or poem, పెండ్లిపాట. వివాహగీతము.

Epi-the'lium, *n*. పెదవులు మొదలు గర్భమందలి అవయవములన్నిటి యొక్క మీదిపొర.

Ep'ithet, *n*. descriptive expression; adjective, విశేషణము, గుణస్తుతి, గుణవాచకము.

Epit'ome, *n*. a summary; సంగ్రహము; సంక్షేపము, సారము.

E-pit'omist, *n*. సంక్షేపించి వ్రాయువాడు.

E-pit'omize, *vt*. సంక్షేపముచేయు.

Ep-och, *n*. era, a period of time, శకము, యుగము, కాలము, సమయము.

Ep'ode, *n*. the after song, ఉపగీతము.

Ep'onym, *n*. one who gives his name to a people, place or institution, నామకారకుడు.

Ep'op-ee, an epic poem, మహాకావ్యము.

Ep'os, *n*. early unwritten poetry, పూర్వులు పాడు ఇతిహాసగీతము.

Equa-bility, *n*. evenness, భాగము, సమత్వము.

Equable, *a*. steady, not ing suddenly, సమమైన, తగ్గులులేని, హఠాత్తుగా జెందని.

E-quably, *adv*. uniformly, మైన, హెచ్చుతగ్గులులేని.

E-qual (ఈక్వల్), *a*. imp iniform, సమమైన, సరియైన, చాలునంత, తగిన, చిత్తముగల, నిష్పక్ష ఏకరీతిగానున్న.—*n*. one or that which is eq సమానుఁడు, తుల్యుఁడు, సమ సమానము —*vt*. be equal సమానమగు.

E-qual'ity, *n*. సమానము, సమత్వము.

E-qualize, *vt*. make equal, పఱచు, సమానముచేయు.

Equally, *adv*. without ence, alike, సమముగా.

E'qua-nim'ity, *n*. calm calmness, సమచిత్తత, తము, నిశ్చింత, సులభము మునుగాని ఆశ్చర్యమునుగా దని నిశ్చయమైన మనస్సు.

E-quan'imous, *a.* of a steady temper; of an even frame of mind; నిర్వికారమైన; సులభముగా గర్వమును గాని అధైర్యమును గాని పొందని.

E-quate', *vt.* make equal, సమానముచేయు.

E-qua'tion, *n.* సమీకరణము, సామ్యము.

Equa'tor, *n.* భూమధ్యరేఖ, అక్షరేఖ, నాడీమండలము. *Celestial* equator, వ్యోమకక్షు.

E qua-to'rial, *a.* భూమధ్యరేఖా సం.

E ques'trian, *a.* pert. to horses or horsemanship, గుఱ్ఱము సం., గుఱ్ఱపుసవారి సం.,—*n.* horseman, గుఱ్ఱముపై సవారి చేయువాఁడు.

E'qui-an'gular, *a.* సమకోణమైన.

E'qui dis'tant, *a.* being at an equal distance, సమదూరమైన, సమానాంతరమైన.

E'qui lat eral, *a.* సమమైన ప్రక్కలు గల, సమత్రిభుజము, *Equilateral triangle* = సమభుజమైన.

Equi'-li'brate, *vt.* balance the two scales, సరితూచు.

E'qui-lib'rium, *n.* అచలసదృశ పరిణామము; *Stable equilibrium* = సమతూనిక.

E'quine, *a.* pert. to a horse. గుఱ్ఱము సం.

Equi-noc'tial. *n.* వ్యోమకక్షు, నాడీమండలము.—*a.* fr. equinox. *Equinoctial point* = అయనము.

Equinox, *n.* the time when the sun crosses the equator when day and night are equal, రాత్రిందినములు సమానముగా నుండెడి (కాలము; మార్చి 21 వ తేదిమొదలు సెప్టెంబరు 22 వఱకు), విషువత్తు; *Vernal equinox* = మహావిషువు, హరిపదము. *Autumnal equinox* = విషుపదము.

E-quip, *vt.* fit out; provide, సిద్ధపఱచు; సన్నాహపఱచు; కావలసిన పరికరములను చేకూర్చు.

Eq'uipage, *n.* equipments, సజ్జా, ఉపకరణము, సరంజామా, సామగ్రి.

E-quip'ment, *n.* సన్నాహము, ఉపకరణములు.

Eq'uipose, *n.* equilibrium, సరితూనిక.

Eq'uitable, *a.* fair, just, సరియైన, న్యాయమైన, నిష్పక్షపాతమైన.

Eq'uitation, *n.* గుఱ్ఱపుసవారి.

Equity, *n.* natural justice, impartiality, న్యాయము, నీతి, ధర్మము.

Equiv'alence, *n.* సమానత, సమత్వము.

E-quiv'alency, *n.* సమానత, సమత్వము.

E-quiv'alent', *a.* equal, సమానమైన, తుల్యమైన.

E-quiv'ocal, *a.* ambiguous, having two or more meanings; సందేహాస్పదమైన.

E-quiv'ocally, *adv.* doubtfully, సందిగ్ధముగా.

E-quiv'ocate, *vt.* quibble; prevaricate; సందిగ్ధముగా చెప్పు, రెండు లేక అనేకార్థములగునట్లు చెప్పు.

E-quiv'o-ca'tion, *n.* prevarication; quibbling, సందిగ్ధముగా చెప్పుట; సందిగ్ధ శబ్దము లేక వాక్యము.

E-quiv'o-cator, *n.* సందిగ్ధముగా చెప్పువాఁడు.

E-quiv'ocatory, *a.* ambiguous, సందిగ్ధమైన, అనేకార్థములుఁగల.

E-ra, *n.* an age in history, historical period, శకము, చరిత్రాత్మకమైన కాలము.

E-ra'diate, *vi.* radiate, ప్రసరించు, ప్రకాశించు.

E-radi-a'tion, *n.* emission of rays, కిరణములు మొ. వి. ప్రసరించుట, ప్రకాశించుట.

E-radicate, *vt.* use expressions of double meaning in to mislead; తప్పుత్రో నుద్దేశ్యముతో ద్వ్యంద్వా వచ్చునట్లు పలుకు.

E-rad'i-ca'tion, *n.* extirpa మూలనాశము, నిర్మూలము, తో తీసివేయుట.

Erad'icative, *a.* destro thorughly, నిర్మూలముచే

E-rase', *vt.* rub or scrape (వ్రాసిన దానిని) తుడిచి చెఱిపివేయు, గీఁచివేయు.

E-rase'ment, *n.* expung obliteration, చెఱిపివేయు తుడిచివేయుట.

Era'ser, *n.* తుడిచివేయునది,

E-ra'sion, } *n.* రబ్బరుతో
E-ra'sure, } మాట, రబ్బ చెరిపివేయుట.

Ere, *prep.&adv.* before, పూర్వము, Ere and no ఇంతకుముందు, పూర్వము.

E-rect', *vt.* set up, build; పు, నిర్మించు.—*a.* not b ing, straight up; నిట్టనిలువైన.

E rec'tion, *n.* building, fo ing; stiffened and up state, ఇల్లు, కట్టడము, చుట, నిగుడుట.

E-rect'ly, *adv.* తిన్నగా,

Ere-long′, *adv.* before long, కొంచెము కాలములోనే, అధిక కాలము కాకముందే.

Er′go, *conj.* or *adv.* కనుక, కాబట్టి.

Er′got, *n.* కాయధాన్యమునకు పట్టే బూజువంటిచీడ; గర్భవతులకు గర్భము నిలుచుట కిచ్చెడు ఔషధము.

Er′mine. *n.* the stoat, తెల్లని అడవిపిల్లి.



Ermine.

E.rode, *vt.* eat out, eat away; తినివేయు.—*vi.* wear away, క్రమముగా నశించిపోవు.

E.rod′ent, *n.* caustic. కోతవందు.

E.rosion, *n.* corrosion, తినివేయుట, హరింపఁజేయుట.

E-ro′sive, *a.* corrosive, తినివేయునట్టి, హరింపజేసెడు.

E-ro′tic, *a.* of love, ప్రేమ సంబంధమైన, శృంగారవిషయకమైన.

Ero′toman′ia, *n.* మదపిచ్చి.

Err, *vi* పొరబడు, తప్పుచేయు.

Er′rand, *n.* what one is sent to do, ఒకనిద్వారా పంపిన సందేశము; ఒకనిని నియోగించి పంపిన పని లేక కార్యము.

Er′rant, *a.* wandering, తిరుగుచుండెడి, సంచరించెడి.

Er′rantry, *n.* wandering, roving; దేశసంచారము.

Er rat′ic, *a.* roving about, నియమము లేక సంచరించెడి.

Er-ra′tum, *n.* error, తప్పొప్పుల పట్టిక. [నట్టి.

Er′ring, *a.* wrong, తప్పైన, తప్పు.

Er-ro′neous, *a.* incorrect; wrong, faulty; పొరపాటైన, తప్పైన.

Er-ro′neously, *adv.* incorrectly, పొరపాటుగా; ప్రమాదముచేత.

Er-ror, *n.* mistake; fault; blunder; oversight, తప్పు, పొరపాటు, స్ఖాలిత్యము, ప్రమాదము.

Erst, *adv.* previously, ముందు, పూర్వము, మొదట.

Eructate, *vt.* belch; త్రేన్పు

Eructation, *n* blenching, belch; త్రేనుపు, ఉద్గారము.

Er′udite, *a.* scholarly, learned; అపార పాండిత్యముగల.

Er′u-dition, *n.* learning, పాండిత్యము, జ్ఞానము.

E.rup′tion, *n.* bursting out, బొబ్బలు, దద్దురులు, పొక్కులు,

చెమటకాయము; అకస్మాత్తుగా పైకివచ్చుట, పగులుట, బ్రద్దలగుట.

E.rup'tive, *a.* పగిలెడి, బ్రద్దలయ్యెడి,

E-ryn'go, *n.* ధాతుపుష్టికరమైన మూలిక.

Ery-sip'elas, *n.* ఒకవిధమైన, దద్దురు రోగము.

Ery-the'ma, *n.* దద్దురురోగము, చలితము.

Es'ca-lade', *n.* లగ్గ అనగా (శత్రు) సేనలు కోటలోనికి నిచ్చెనద్వారా ప్రవేశించుట; తీవ్రమైనముట్టడి.

Escalator, *n.* a moving staircase; యంత్రసహాయమున కదిలెడినిచ్చెన.

Es'ca-pade'; *n.* kicking of a horse; prank; flight; గుఱ్ఱపు ఎగురు లేక తాఁపు; దుష్టచేష్ట; పాఱిపోవుట.

Es-cape', *vt.* & *vi.* తప్పించుకొని పోవు, పాఱిపోవు.—*n.* తప్పించుకొనుట, పాఱిపోవుట.

E'schor, *n.* ఎక్కు, బొబ్బ, పొక్కు.

Escha-rot'ic, *n* పొక్కుమందు.—*a.* caustic, పొక్కునట్టి.

Eschatol'ogy, *n.* దేహమువిడిచిన పిదప ఆత్మపొందెడి అవస్థకు సంబంధించిన మతము.

Es-cheat-, *n.* సర్కారుకు చెందెడు బేవారసుసొత్తు. —*vi.* వారసులేనందున సర్కారుకు చెందిపోవు.

Es-chew', *vt.* avoid, shun, keep away from, తప్పించుకొను, వదల్చుకొను, విడిచిపెట్టు, బహిష్కరించు.

Es'cort, *n.* వెంబడించు రక్షకుడు, రక్షణార్థముగాని లేక గౌరవముగా వెంటబోవు మనుష్యుడు లేక మనుష్యులు, పరిజనము. — త్రోవ సాగనంపు, కూడవెళ్లు.

Escri'toire', *n.* వ్రాసుకొను, డసుకు.

Es'culent, *a.* eatable, edible; తినఁదగిన, భక్షణీయమైన.— తినఁదగిన భక్ష్యము.

Es-cutch-eon, *n.* the shield upon which armorial bearings are represented, ముద్రలు చెక్కియుండు డాలు మొదలగునవి.

E-soph'agus, *n.* gullet, అన్నవాహిక, ఆహారాదులు లోనికిపోవు మార్గము.

Es'o ter'ic, *a.* secret, private, గోప్యమైన, రహస్యమైన, గూఢమైన.

Es-pal'ier, *n.* లతాకుంజము, వృక్షజాలము, తీఁగలు ప్రాకుటకు అల్లిన దడి.

Es pe'cial, *a.* special, particular, ముఖ్యమైన, ప్రధానమైన.

Es-pe'cially, *adv.* particularly, chiefly; ముఖ్యముగా.

Es pi'al, *n.* espying, notice; చూచుట, కనిపెట్టుట.

Es-pionage, *n.* secret watching, వేగుచూచుపని, చారవృత్తి.

Es-pla'nade', *n.* ఒక కోటకును పట్టణపు ఇండ్లకును నడుమగల చోటు; మైదానము.

Es-pousal, *n.* the adopting or taking up, పెండ్లాడుట, వివాహము, పూనుకొనుట, అవలంబనము.

Es pouse', *vt.* marry, take up the cause of; వివాహముచేసికొను, పెండ్లాడు, పూనుకొను, అవలంబించు, వహించుకొను.

Es-pouser', *n.* వివాహమాడువాడు.

E-spy, *vt.* see, spy, దూరమునుండి చూచు, రహస్యము తెలుసుకొను, పరికించు.

Es quire', *n.* పేరుచివర ఉపయోగించు గౌరవవాచకము.

Es-say, *n.* a short composition, attempt, test, వ్యాసము; సంగ్రహముగా వ్రాయుట; పరీక్షపరిశోధన.—*vt.* ప్రయత్నించు.

Es-sayist, *n.* వ్యాసకర్త.

Es'sence, *n.* extract, సారము, సత్తువ, ద్రావకము.

Es-sen'tial, *a.* necessary, అవసరమైన, మిక్కిలి ముఖ్యమైన. —*n.* సారాంశము, ముఖ్యముగా ఉండదగిన లక్షణము.

Es-sen'tially, *adv.* fundamentally; అతిముఖ్యముగా, అవశ్యకముగా.

Es-tab'lish, *vt.* make firm, కట్టిచేయు, స్థాపించు, స్థిరపఱచు, ఏర్పఱచు, నిలుపు.—*vi.* స్థిరపడు, ఏర్పడు, కట్టిపడు.

Es'tab'lished, *a.* స్థాపింపఁబడిన, ఏర్పరుపఁబడిన, నియమింపఁబడిన.

Es-tab'lishment, *n.* founding, settlement, staff; స్థాపించుట, స్థాపనము, ఏర్పాటు, స్థిరాకరణము, ఒక కచ్చేరిలోనుండు ఉద్యోగస్థుల సముదాయము, శిబ్బంది.

Es'tate', *n.* property, మాన్యము, భూస్థితి, ఆస్తి.

Es-teem', *vt.* think highly of, respect, consider, regard; గొప్పగాఎంచు, గౌరవించు, విచారించు, మన్ననచేయు.—*n.* గౌరవము, లక్ష్యము, గణ్యత.

Es-teem'ed, *a.* respected, గౌరవింపబడిన, గణ్యుడైన, పూజితుడైన.

Es-thet'ics, *n. sing.* the theory or doctrine of taste and the fine arts, రసజ్ఞాన శాస్త్రము.

Es-timable, *a.* worthy of respect, ఘనమైన, గౌరవయోగ్యమైన, గౌరవనీయమైన.

Es-timate, *vt.* అంచనావేయు, వెలకట్టు.—*n.* మదింపు, అంచనా

Es.tima'tion, *n.* opinion, judgment, అభిప్రాయము, గౌరవము; గురుత్వము; అంచనా; మదింపు.

Estop, *vt.* To impede or bar by one's own act (in law), ఆపివేయు, ఆటంకపఱచు.

Etcetera (etset'e-ra) = etc. and so forth, and so on, and others of the like kind; ఇత్యాది, మొదలగునవి, వగైరా.

Es-trange', *vt.* make unfriendly; keep out స్నేహము చెడగొట్టు, మనస్సువిఱుచు.

Es-trange'ment, *n.* a turning away in feeling, becoming distant or unfriendly; మనస్సు విరిగిపోవుట, స్నేహము చెడిపోవుట, ఎడబాపు, విరోధము.

Es'tuary, *n.* సముద్రపునీరు ప్రవహించెడి నదీముఖము, ఉప్పుకయ్య.

Etch, *vt.* engrave, చిత్రము చెక్కు, అచ్చుపోయు.

Etching, *n.* ద్రావకాదులచేత చిత్రములు చెక్కుట, *Etching needle* = చిత్రములు చెక్కెడిసూది.

E-ter'nal, *a.* without beginning or ending, శాశ్వతమైన, స్థిరమైన, ఆద్యంతములు లేని.

E-ter-nally, *adv.* always, శాశ్వతముగా, స్థిరముగా.

E-ter'nity, *n.* time without end, అనంతకాలము, స్థిరత్వ

E'ther, *n*, the upper air, drug which produces consciousness when it inhaled; గాలికంటె మగు ఆకాశతత్త్వము; నందు గాలి; పీల్చినయెడల కలిగించుమందు.

E the'real, *a.* very light air, like a spirit or a fai మిక్కిలి తేలికైన, దయ్యము దేవతవంటిది.

Eth'ic, } *a.* relating to
Eth'ical, } als, moral; నీతిశా సంబంధమైన, నీతివిషయమైన.

Eth'ics, *n. sing.* study right and wrong in duct, (Moral philosoph మానవుని నడవడికలో మంచి లను నిర్దేశించు నీతిశాస్త్ర నీతులు, ధర్మములు.

Ethi'opean, } Ethi'opean,
Ethi'op, } ఈథియోపియా సుడు, *Ethiop will not chan his skin* = ఇథియోపియా దే తన పద్ధతులు మార్చుకో To wash an Ethiop white = నల్లని చర్మముగల ఇథియోపియనులు తెల్లపడునట్లు యత్నించుట—అనగా కార్యమును చేయ యత్నించు

Eth'nic, Eth'nical, *a.* ethnological, వేఱు వేఱు తెగల మనుష్యులను గుఱించిన.

Ethno-log'ic, Ethnol-ogical *a.* pert. to ethnology, మానవ తెగలనుగురించిన శాస్త్రమునకు సంబంధించిన.

Eth-nol-ogy, *n.* మానవజాతి చరిత్ర, లేక శాస్త్రము.

Et'i-quette', *n.* rules of behaviour, ఆచారము, మర్యాద.

Et'ymo-log'ical, *a.* శబ్దవ్యుత్పత్తి లక్షణముల సంబంధమైన.

Et'ymo-log'ically, *adv.* శబ్దవ్యుత్పత్తి ప్రకారము.

Et'y-molo'gist, *n.* శబ్దవ్యుత్పత్తిని విమర్శించు వైయాకరణుడు, శబ్దశాస్త్రజ్ఞుడు.

Et'ymol'ogy, *n.* origin and history of words, శబ్దలక్షణ చరిత్ర, శబ్దవ్యుత్పత్తి శాస్త్రము.

Et'ymon, *n.* the original form of a word, ధాతువు. [చెట్టు.

Eucalyp'tus, *n.* నీలగిరి తైలపు

Eu'charist, *n.* the sacrament of the Lord's supper, క్రీస్తుమతములో మహాప్రసాద వినియోగము.

Eu'logist, *n.* panegyrist, encomiast, శ్లాఘించువాడు, స్తుతించువాడు.

Eu-lo'gium, *n.* a formal eulogy, స్తోత్రము, స్తుతి, శ్లాఘన.

Eu'lo-gis'tic, *a.* praising, శ్లాఘించునట్టి, స్తుతించెడు. [స్తవము.

Eu'logy, *n.* praise, స్తుతి, శ్లాఘన,

Eu'-logize, *vt.* praise very highly, ఎక్కువగా స్తుతించు.

Eu'nuch, *n.* కొజ్జా, నపుంసకుడు.

Eu'phemism, *n.* కఠినాంశమును సులభశైలిలో వర్ణించు నొక యలంకారము.

Eu'phe-mis'tic, *a.* మృదువైన, కఠినవిషయమును మృదువైన మాటలతో తెలిపెడు.

Eu-phon'ic, Eu-phon'ical, Eu-pho'nious, *a.* agreeable to the ear, శ్రుతి మనోహరమైన, శ్రావ్యమైన, చెవులకింపైన.

Euphony, *n.* agreeable sound, శ్రావ్యమైన ధ్వని.

Eu-phuism, *n.* effective and excessive elegance in style, ప్రౌఢశైలి, కృతకశైలి.

Eu-ra'sian, *n.* యూరపు ఖండవాసులకును ఆసియా ఖండవాసులకును పుట్టిన మిశ్రజాతివాడు, ఆసియా ఖండమునందు యూరపు దేశస్థునకు పుట్టినవాడు.

Eu'ro-pe'an, *a.* యూరపుఖండమునకు సంబంధించినవాడు. —*n.* యూరపుదేశస్థుడు.

Eu-sta'chian, *a.* కంఠకర్ణనాళములకు సంబంధించిన.

Eutha-na'sia, *n.* సునాయాస మరణము.

Evac'uant, *a.* విసర్జించునట్టి.

E-vac'uate, *vt.* discharge, empty, quit, విసర్జించు, ఉత్తదిగాచేయు, ఖాళీచేయు, విడిచిపోవు.

Evac'u-a'tion, *n.* quitting, leaving, emptying, విడిచిపోవుట, ఉత్తదిగాచేయుట, ఖాళీచేయుట, విసర్జించుట, విరేచనము మొదలగునది.

E-vade', *vt.* escape or avoid cleverly, తప్పించుకొను, చమత్కారముచేత తప్పించుకొను.—*vi.* సందిగ్ధార్థపు మాటలచేత తప్పించుకొనజూచు, *To evade service* = పని తప్పించుకొనుట, to *evade* trouble = శ్రమ తప్పించుకొనుట, *evade* answer = తప్పించుకొనుటకు చెప్పు సమాధానము.

Eval'uate, *vt.* }
Evalua'tion, *n.* } fix the value of, విలువ కనిపెట్టు, విలువ కనిపెట్టుట, వెల నిశ్చయించుట, వెలగట్టుట.

Evanesce', *vi.* కానరాకపోవు, అదృశ్యమగు.

Eva-nes'cence, *n.* vanishing, disappearance, అదృశ్యమగు మాయమగుట.

Eva-nes'cent, *a.* vanishi అశాశ్వతమైన.

Evan'gel, *n.* the holy bib బైబిలు, దైవగ్రంథము, సువా

E'van-gel'ic, }
E'van-gel'ical, } *a.* బైబిలుకు బంధించిన.

Evan'gelist, *n.* preacher the gospel, క్రీస్తుమతమును బో చు వాడు.

E-van'gelize, *vt.* క్రీస్తుమత బోధించి యందు ప్రవేశింపజేయు

E-vap'orate, *vi.* to becom vapor, convert into vapo ఆవిరియైపోవు. —*vt.* ఆవి మార్చు.

E-vap'o-ration, *n.* vaporisati ఆవిరిగా మారిపోవుట.

E-vap'orative, *a.* ఆవిరిగా చేయునట్టి.

E-va'sion, *n.* escaping, తప్పించు కొనుట.

E-va'sive, *a.* evading, eq vocating, తప్పించుకొను నట్టి దిగ్ధమైన, తన అభిప్రాయము స్పష్టముగ తెలియనియ్యని.

Eve, *n.* evening, సాయంకాల

Even, *a.* level, uniform, cal సమమైన, హెచ్చుతగ్గులు లేని, రీతిగానున్న, నిశ్చలమైన,

రెంటితో భాగింపబడగల, చేసి కాని,—*adv.* also, at least, exactly, కూడ, సహితము, అయినను. సరిగా.

E′vening, *n.* సాయంకాలము. Good evening = సాయంకాల నమస్కారము. Evening hymn = సాయంసంధ్య, హారతి. Evening star = శుక్రుడు. [నిష్పాక్షికమైన.

Even-handed, *a.* impartial,

E′venly, *adv.* uniformly, సమముగా, మిట్టపల్లములు లేకుండ.

E′venness, *n.* హెచ్చుతగ్గులు లేమి.

Event, *n.* happening, occurrence, result, సంభవించినది, సంగతి, కార్యము, పర్యవసానము, ఫలము.

E-vent′ful, *a.* rich in events, అనేక కార్యములతో నిండినట్టి, అనేకవిషయములు జరిగినట్టి.

E-ven-tide′, *n.* evening, సాయంకాలము.

E-ven′tual, *a.* coming in the end, తుదకు సంభవించెడి, ప్రతిఫలముగా జరిగిన, తుది.

E-ven-tually, *adv.* తుదకు, కడకు, అంతమున, పర్యవసానముగా.

Ev′er, *adv.* at any time, always, ఎప్పుడైనను, ఎల్లప్పుడును.

Ev′ergreen, *a.* ఎల్లప్పుడు పచ్చగా నుండెడి (చెట్టు).

Ev′er-last′ing, *a.* lasting for ever, చిరకాలముండెడి, శాశ్వతమైన. [సదా, నిత్యముగా.

Ev′er-more′, *adv.* for ever,

Evert′, *vt.* తిరుగవేయు.

Ev′ery, *a.* ప్రతి, ఒక్కొక్క.

Ev′ery-body′, *n.* every person, ప్రతివాడు (రు), అందరు.

Ev′ery-day′, *a.* common, usual, ప్రతిదినము వాడుకచేసెడు, అనుదినపు, సాధారణపు.

Ev′ery-one′, *n.* every person, every thing, ప్రతివాడు, ప్రతిది.

Ev′ery-thing′, *n.* all things, అన్ని వస్తువులు.

Ev′ery-where′, *adv.* in every place, అన్నిచోట్లను, అంతట.

Eves′drop′, *vi.* పొంచుండి విను.

Eves′drop′per, *n.* పొంచుండి వినువాడు.

E-vict′, *vt.* eject, expel, వెళ్లగొట్టు, చట్టప్రకారము వెడలగొట్టు.

E-vic′tion, *n.* ejectment, ousting, వెడలగొట్టుట, లేవగొట్టుట.

Ev′idence, *n.* proof, రుజువు, సాక్ష్యము.

Ev′ident, *a.* clear, plain, స్పష్టముగా తెలియుచున్న, స్పష్టమైన, ప్రత్యక్షమైన, విశదమైన.

Ev′i-den′tial, *a.* రుజువునిచ్చెడు, సాక్ష్యము సంబంధమైన.

Ev'i-dently, *adv.* స్పష్టముగా, రూఢిగా, తేటగా, ప్రత్యక్షముగా.

E'vil, *n.* కీడు, చెడుపు. —*a.* చెడ్డ, కీడైన.

Evil-doer, *n.* పాపకర్ముడు.

E'vil-eye', *n.* దృష్టిదోషము.

E'vil-eyed', *a.* అసూయగల.

E'vil'mind'ed, *a.* దుష్టస్వభావముగల, దురాలోచనగల, దుష్టబుద్ధియైన.

E'vil'speak-ing, *n.* దుర్భాష, నిందించుట, చాడి.

E'vince', *vt.* show clearly, కనబఱచు, చూపించు, అగపఱచు.

E'vince-ment, *n.* కనబఱచుట.

E-voke, *vt.* call forth, produce, పిలుచు, ముందుకు తీసుకొనివచ్చు, కలుగునట్లుచేయు, తెప్పించు.

Ev'olu'tion, *n.* a gradual development, అభివృద్ధి, వికసించుట విస్తరించుట, పరిణామము.

Ev'olu'tionist, *n.* పరిణామవాది.

E-volve', *vt.* unfold, develop gradually, వికసింపజేయు, విడదీయు, క్రమముగా వృద్ధిపఱచు. —*vi.* వికసించు, క్రమముగా మాఱు.

Ewe, *n.* female sheep, ఆడగొఱ్ఱె.

Ew'er, *n.* మరచెంబు, కూజా.



Ewer.

Ex, prefix meaning former, వెనుకటి, ఇదివరకటి.

Ex-ac'erbate, *vt.* to aggravate, embitter, ద్వేష హెచ్చించు, పురికొల్పు.

Ex-ac'er'ba'tion, *n.* వ్యాధియొక్క ముమ్మరము, ఉద్రేకము.

Ex-act, *a.* without any err correct, సరియైన, కచ్చితమై తప్పులులేని. —*vt.* demand a get, బలావంతముగా సాధించి తీ కొను, నిర్బంధించియడుగు.

Ex-act'ing, *pa.* demandi pitilessly, బలాత్కారముగాపు కొనెడు. [కొనుట, సాధించు

Ex-ac'tion, *n.* బలవంతముగా

Ex-actitude, *n.* exactness, కచ్చితము, ఖండితము, ఖరారు.

Ex-act'ly, *adv.* accurately, గా, కచ్చితముగా.

Ex-act'ness, *n.* accuracy, pre iseness, సరి, కచ్చితము, తగ్గులులేమి, ఖండితము, ఖరా

Ex-ag'gerate, *vt.* make large, కొంచెమును గొప్ప చెప్పు, గోరంతను కొండంత చెప్పు, అతిశయోక్తిగాచెప్పు.

Ex-ag'ger-a'ted, *a.* నిజస్థితికంటె హెచ్చుచేసి చెప్పబడిన, సరిగా నిజముకాని.

Ex-ag'ger-a'tion, *n.* over statement, అతిశయోక్తి.

Ex-ag'gerative, *a.* hyperbolical, అతిశయముగా చెప్పెడు, నిజస్థితికంటె హెచ్చుచేసి చెప్పెడు.

Ex-alt, *vt.* praise, honour, గొప్పచేయు, గౌరవించు, ఘనత కలిగించు.

Ex'al-ta'tion, *n.* high esteem, honour, ఘనత, ఉన్నతస్థితి, గొప్పతనము, గౌరవము.

Ex-alt'ed, *a.* ఘనతకెక్కిన.

Ex-am'ina'tion, *n.* పరీక్ష, విచారణ.

Ex-am'ine, *vt.* పరీక్షించు, విచారించు, విమర్శించు, శోధించు, పరిశీలించు.

Ex-am'i-nee', *n.* పరీక్షచేయబడువాడు.

Ex-am'iner, *n.* పరీక్షచేయువాడు.

Ex-am'ple, *n.* sample, ఉదాహరణము, దృష్టాంతము.

Ex-as'perate, *vt.* irritate, annoy greatly, కోపముపుట్టించు, ఉద్రేకము హెచ్చించు, విసిగించు.

Ex-as'per-a'tion, *n.* rage, fury, కోపము, ఆగ్రహము, ఉద్రేకము.

Ex-cavate, *vt.* make hollow, dig, త్రవ్వు, సొరంగముచేయు, తొలుచు.

Ex'ca-va-tion, *n.* cavity, త్రవ్వట, సొరంగము, బిలము, గొయ్యి, తొఱ్ఱ. [త్రవ్వెడుయంత్రము.

Ex'ca-va'tor, *n.* త్రవ్వువాడు,

Ex-ceed', *vt.* go beyond, surpass, మించు, మీఱు. —*vi.* go too far, హద్దుమించు, మితము మించు.

Ex-ceed-ing, *a.* very great, మించిన, మీఱిన, అతిశయించిన. —*adv.* మిక్కిలి.

Ex-ceedingly, *adv.* very greatly, to an unusual degree, మిక్కిలి ఎక్కువగా, అతిశయముగా.

Ex-cel, *vt.* be better than, అతిశయించు, మించు.

Ex-cellence, }
Ex-cellency } *n.* శ్రేష్ఠత, ప్రాశస్త్యము.

Ex-cellent, *a.* very very good, దివ్యమైన, మేలైన, శ్రేష్ఠమైన.

Ex-cellently, *adv.* superior, శ్రేష్ఠతరముగా, మిక్కిలిబాగుగా.

Ex-celsior, *a.* ఎప్పుడును వృద్ధి.

Ex-cen'tric'ity = Eccentricity.

Except, *vt.* leave out, మినహాయించు. — *prep.* మినహాగా, తప్ప, కాక, విడిచి.

Ex-cept'ing, *prep.* leaving out, మినహాయించి, విడిచి.

Ex-cep-tion, *n.* objection, మినహాయింపు, వదలినది, ఆక్షేపణ, తప్పుపట్టుకొనుట.

Ex-cep′tionable, *a.* ఆక్షేపణీయమైన, కూడని.

Ex-cep′tional, *a.* unusual, అతీతమైన, అసామాన్యమైన, చట్టముననుసరించని.

Ex-cerpt′, *n.* a passage taken out of a book etc , ఒక పుస్తకములోనుండి సంగ్రహించిన వృత్తాంతము.—*vt.* quote, take out (a passage) from a book, పేర్కొను, పుస్తకములోనుండి సంగ్రహించు.

Ex-cess, *n.* అధికము, ఎక్కువ, అతి.

Excess′ive, *a.* too much, అతియైన, మిక్కుటమైన.

Ex-cess′ively, *adv.* మిక్కిలి, అతిగా.

Ex-change′, *vt.* change, give and take, మార్చు, బదులుకు బదులు తీసుకొను.—*n.* మార్పు, బదులుకు బదులు.

Ex-change′abil′ity, *n.* interchangeability, మార్పదగియుండుట.

Ex-change′able, *a.* మార్చదగిన.

Exchanger, *n.* షరాబు, మారకపు వ్యాపారస్థుడు.

Ex-cheq′uer, *n.* treasury of a state or nation, treas ప్రభుత్వముయొక్క ఖజా బొక్కసము.

Ex-cise′, *n.* tax, పన్ను, సుంకము.—*vt.* cut out, remo కోసివేయు, తీసివేయు, తొల

Ex-cise′man, *n.* సుంకమును వ లుచేయువాడు.

Exci-sion, *n.* కోత, శస్త్రము.

Ex-cit-able, *a.* irritable, సు ముగా కోపమువచ్చెడు.

Ex-cit′a bil′ity, *n.* pronene to be excited, సులభముగా పమువచ్చెడు గుణము.

Excitant, *n.* శరీరమునకు చురుకు కలుగజేయునది.—*a.* stimulan చురుకు పుట్టించెడు.

Ex′cita-tion, *n.* ప్రేరేపణ, రేక

Ex-cit′ative, } *a.* rousin
Ex-cit′atory } stimulatin
ప్రేరేపించెడు, చురుకుపుట్టించె

Ex-cite′, *vt.* arouse, ప్రేరేపిం రెచ్చగొట్టు, పురికొల్పు, ర పెట్టు.

Ex-cite′ment, *n.* ప్రేరేపణ, ఉ కము, ఆవేశము, కోపము.

Excit′er, *n.* one who stirs u ప్రేరేపించువాడు, పురికొ వాడు.

Ex-cit′ing, *pa.* rousing, పకమైన, రేపెడు.

Ex-claim′, *vt.* & *vi.* cry out in surprise, ఆశ్చర్యకరముగా అఱచు, కేక వేయు.

Ex′cla-ma′tion, *n.* ఆశ్చర్యము దెలుపు అఱపు.

Ex-clam′atory, *a.* ఆశ్చర్యార్థకమైన.

Ex-clude′, *vt.* shut out, మినహాయించు, తొలగించు, విడిచిపెట్టు, వదలు, త్రోసివేయు.

Ex-cluding, *prep.* debarring, త్రోసి, విడిచి, వినాయించి, వినా.

Ex-clu′sion, *n.* మినహాయింపు; తొలగింపు, త్రోసివేత.

Ex-clu′sive, *a.* మినహాయించిన, ప్రత్యేకింపబడిన.

Ex-clu′sively, *adv.* మాత్రమే, కేవలము, ప్రత్యేకముగా.

Ex-cog′itate, *vi.* విచారించు.

Ex-cogi-tation, *n.* విచారణ, కల్పన.

Ex′com-mu′nicate, *vt.* వెలివేయు, బహిష్కరించు.

Ex′com′mu′nication, *n.* బహిష్కారము, వెలి.

Ex′com′mu′nicatory, *a.* వెలివేసెడు.

Ex-co′riate, *vt.* చర్మమును దోగగొట్టు.

Ex-coria′tion, *n.* చర్మము దోగిపోవుట.

Ex′crement, *n.* మలము, పురీషము.

Ex-cres′cence, *n.* tumor, కణితి, కాయ, కిణము, గ్రంథి.

Ex-cres′cent, *a.* కణితివలె, పెరిగెడు, కాయగాచెడు.

Ex-crete′, *vt.* ject (శరీరము నుండి) విసర్జించు.

Ex-cre′tion, *n.* discharge of waste matter, మలమూత్రాదులు, స్రావము.

Ex-cretory, *a.* మలములు వెలుపలకు విడచెడు.

Ex-cru′ciate, *vt.* torture, అత్యంతముగా నొప్పించు, బాధించు.

Ex-cru′ciating, *a.* very painful, మిక్కిలి బాధించెడి.

Ex-cr′uci-a′tion, *n.* torture, అతి తీవ్రమైననొప్పి.

Ex′cul-pate, *vt.* exonerate, నిరపరాధియని నిరూపించు, దోషరాహిత్యము చేయు.

Ex′cul-pa′tion, *n.* exoneration, నిర్దోషియని నిరూపించుట.

Ex-cul′patory, *a.* exonerative, నిరపరాధినిగా చేసెడు.

Ex-cur′sion, *n.* a short journey taken for pleasure, విలాసార్థము చేసిన ఒక చిన్న ప్రయాణము, వినోదమాత్ర విహారము.

Ex-cur′sive, *a.* wandering, roving, erratic, rambling, విహరించెడు, మార్గమును విడిచిపోయెడు.

Ex·cus'able, *a.* క్షమింపదగిన.

Ex-cuse', *vt.* క్షమించు, మన్నించు. —*n.* క్షమాపణ, సమాధానము, మిష, సాకు.

Ex·eat, *n.* పాఠశాలాదికములలో కొంచెముసేపు అవలకు పోయి వచ్చుటకు అనుజ్ఞ.

Ex'ecrable, *a.* abominable, detestable, అసహ్యకరమైన, సహింపలేని, గర్హింపదగిన.

Ex'ecrate, *vt.* curse, hate, శపించు, తిట్టు, గర్హించు, అసహ్యపడు.

Ex'e-cration, *n.* a curse, శాపము, తిట్టు.

Ex'ecute, *vt.* carry out, do, put to death according to law, చేయు, నెఱవేర్చు, అమలుచలాయించు, ఉత్తర్వుప్రకారము ఉరితీయు.

ని, దృఢముకాని, బిగిలేని.

Flac-cid′ity, *n.* flabbiness,
లేమి.

Fla-ccid′ness, *n.* flabbin
బిగువులేమి.

Flag, *n.* జెండా, పతాక,
బావుటా, టెక్కెము. —
droop, వ్రేలాడు, ధైర్యము
అలసిపోవు.

Flag′ellate, *vt.* strike wi
whip, కొరడాతో కొట్టు.

Flag′el-lation, *n.* flogging,
డాతో కొట్టుట.

Flag′eo-let, *n.* మురళి,

Fla-gi′tious, *a.* wron
heinous, wicked,
క్రూరమైన, ఘోరమైన.

Flag-officer, *n.* యుద్ధ
యధికారి.

Flag′on, *n.* కూజావంటిపాత్ర

Fla'grancy, *n.* atrocity, enormity, ఘోరత, ప్రత్యక్షమైన దుర్మార్గత్వము.

Fla'grant, *a.* glaring, notorious, ప్రత్యక్షమైన, అక్రమమైన, ఘోరమైన.

Flag'rate, *vi.* మండు.

Flag'ship, *n.* యుద్ధపు ఓడలలో సేనాధిపతియును ధ్వజమును ఉండెడు ఓడ.

Flag'-staff', *n.* జెండా కఱ్ఱ.

Flail, *n.* బడితె, ధాన్యమును నూర్చు సాధనము.

Flair, *n.* natural talent, స్వభావసిద్ధముగా ఉన్న ప్రవీణత, తెలివి.

Flake, *n.* layer, scale, పలుచని పొర, పెచ్చు, చెక్క.

Flam'beau, *n.* torch, దివిటీ, కాగడా.

Flam'beaux, *n.pl.* of flambeau.

Flamboyant, *a.* flaming, gorgeous, బ్రహ్మాండమైన, అచ్చెరువు కలిగించెడి.

Flame, *n.* మంట.—*vi.* మండు.

Flam'ing, *a.* blazing, మండుచున్న.

Fla-min'go, *n.* ఒకజాతి ఎఱ్ఱనికొంగ, రాజహంస.

Flange, *n.* projecting edge or rim, ముందుకు పొడుచుకొని వచ్చియుండు అంచు.

Flank, *n.* the side, ప్రక్క, పార్శ్వము, అంచు.

Flan'nel, *n.* ఫ్లానలు గుడ్డ.

Flap, *n.* piece hanging or fastened at one edge only, తెక్క, దళము. —*vt.* strike noisily with some thing broad and loose, తట్టు, కట్టు, కొట్టు, చఱచు.—*vi.* తెక్కలు జాడించు.

Flare. *vi.* మండు, భగ్గుమను, ధగధగలాడు, చలించుచు వెలుగు.—*n.* a blaze, an unsteady flame, వెలుగు, మంట.

Flare-up, *n.* bursting out in anger, కోపముతో విసుగుకొనుట, రాజుకొని మంటగా రగుల్కొనుట.

Flash, *n.* మెఱుపు.—*vi.* మెఱయు, తళుక్కుమను, a very short time, మిక్కిలి స్వల్పకాలము, క్షణికము.

Flash'y, *a.* gaudy, showy, ఆడంబరమైన, బడాయియైన.

Flask, *n.* ఫ్లాస్కు, గాజుకుప్పె.

Flat, *a.* చదునైన, సమమైన.—*n.* సమమైన నేల.

Flat'ly, *adv.* చదునుగా, సాగిలబడి, రసహీనముగా, నిర్మొగమాటముగా.

Flat'ness, *n.* చదును, సమము.

Flat'ten, *vt.* give false praise

to, పొగడు, ముఖస్తుతిచేయు.

Flat'ter, *vt.* over-praise, పొగడు, ముఖస్తుతి చేయు.

Flat'terer, *n.* ముఖస్తుతి చేయువాడు.

Flat'tering, *a.* pleasing, ప్రీతికరమైన, పొగడెడు.

Flat'tery, *n.* ముఖస్తుతి, పొగడ్త.

Flat'ulence, } *n.* గర్భవాయువు,
Flat'ulency, } కడుపు ఉబ్బరము.

Flat'ulent, *a.* windy, వాయుపూరితమైన.

Flat'ulently, *adv.* వాయుపూరితముగా.

Flat'wise', *a.* పండుకొనునట్లున్న. —*adv.* సాగిలపడి, అడ్డముగా.

Flaunt, *vi.* show off, wave proudly, కులుకు, విఱ్ఱవీగు, డంబముగా కనబడుచుండు.

Fla'vour (Flavor), *n.* taste, రుచి, చవి, కమ్మదనము, సువాసన.—*vt.* give taste to, రుచికలుగజేయు.

Fla'voured, *a.* రుచిగల, స్వాదువైన.

Flaw, *n.* slight defect; a crack, దోషము, లోపము, చిన్నపగులు, బీట.

Flaw'less, *a.* నిర్దోషమైన, దోషములేని, లోపములేని.

Flaw'lessly, *adv.* faultlessly, నిర్దోషిగా.

Flax, *n.* లక్క, ఎల్లిగిసెచెట్టు,
గిసె నార, అగిసె, అవిసె.

Flax'en, *a.* made of flax
the colour of flax, ఎల్లి
నారకు సంబంధించిన, లేకరంగ

F lax'y, *a.* like flax, ఎల్లగి
వంటి.

Flay, *vt.* take off the skin
పైతోలును ఒలుచు, చర్మము
వేయు.

Flea, *n.* a small jump
insect, చిన్నపురుగు, ఈగ.

Flea'-beetle, *n.* గుమ్మడిపురుగు.

Fleam', *n.* నెత్తురుతీయు సాధ

Fleck, *n.* మచ్చ, చుక్క, బొట్టు

Fleck'er, *vt.* మచ్చలుపెట్టు.

Fleckered, *a.* మచ్చలుగల, పొ
గల.

Flec'tion, *n.* = Flexion.

Fled, *pt.* & *p. p* of Flee.

Fledge, *vt.* furnish with
athers, ఱెక్కలు గలుగజే
ఱెక్కలిచ్చు.

Fledged, *pa.* just able to
క్రొత్తగా ఱెక్కలు మొలచి
ఎగురుట చేతనైన.

Fledge'ling, *n.* ఱెక్కలు
పక్షిపిల్ల.

Flee, *vi.* run away, go quic
పాఱిపోవు. —*vt.* విడిచి పా
పోవు.

Fleece, *n.* గొఱ్ఱెబొచ్చు. — *vt.* బొచ్చు కత్తిరించు.

Fleeced, *a.* shorn, completely robbed, బొచ్చుగల, బొచ్చు తీసివేయబడిన, పూర్తిగా దోచుకొనబడిన.

Fleecy, *a.* like or covered with fleece, బొచ్చువంటి, బొచ్చుగల.

Fleer', *n.* ఎగతాళి, హాస్యము, ఫాటి పోవువాడు.—*vi.* & *vt.* ఎగతాళి చేయు.

Fleet, *n.* Ships under one's command, ఒకని అదుపులోనున్న ఓడల సముదాయము, యుద్ధనావల గుంపు.—*a.* swiftly moving, rapid, చుఱుకుగా నడిచెడి, వేగమైన, తొందరగల.

Fleet'foot', *a.* వేగముగల, వడిగల.

Fleet'ing, *a.* passing swiftly, తొందరగా జరిగిపోయెడు, వేగముగా నడచిపోయెడు, క్షణభంగురమైన.

Fleet'ly, *adv.* వేగముగా, వడిగా.

Fleet'ness, *n.* swiftness, rapidity, వేగము, వడి.

Flesh, *n.* కండ, మాంసము.

Flesh'-brush', *n.* వేడిమి కలిగించుటకు ఒడలు రుద్దెడు కుంచె.

Flesh'-fly, *n.* మాంసము తినెడు పెద్ద ఈగ.

Fleshing, *n.* శరీరవర్ణముగానుండు ఒక విధమైన గుడ్డ.

Flesh'less, *a.* బక్క పలచని.

Flesh'ly, *a.* pert. to flesh, pert. to body, worldly, మాంససంబంధమైన, జంతువులకు సంబంధించిన, శరీరసంబంధమైన, ఐహికమైన. *Abstain from fleshly lusts* = సాంసారికాభిలాషలనుండి మరలుట.

Flesh'meat, *n.* జంతుమాంసము.

Flesh'y, *a.* plump, pulpy, కండగల, పుష్టిగానున్న, గుజురుగల.

Fletch, *vt.* బాణములు మొదలగువానికి కంకపత్రములుకట్టు.

Fleur-de-lis, *n.* (ఫ్లర్ డలీ) కలువ జాతి పువ్వు.

Flew, *pt.* of Fly.

Flex, *vt.* bend, వంచు.

Flex'i-bil'ity, *n.* వంగెడు స్వభావము.

Flex'ible, *a.* that can be bent without breaking, not stiff, వంగెడు, మెత్తని.

Flex'ile, *a.* వంగెడు.

Flex'ion, *n.* flexure, వంగుట, వంకర.

Flex'ure, *n.* flexion, వంగుట, వంకర.

Flick, *vt.* move with a jerk, దులుపు, విదలించు, చిమ్ము.

Flick'er, *vi.* shine with a wavering, ఆడు, కొట్టుకొను, చలిం

చు. —*n.* ఆడుట, చలించుట, చలించుచు వెలుగుట.

Flight, *n.* పాఱిపోవుట, పలాయనము, ఎగురుట.

Flight′y, *a.* transient, eccentric, క్షణభంగురమైన, చపలబుద్ధిగల, భ్రాంతమతిగల.

Flim-siness, *n.* బలహీనత, సారహీనత.

Flim-sy, *a.* slight, thin, నిస్సారమైన, అల్పమైన, నిర్బలమైన.

Flinch, *vi.* shrink, వెనుదీయు, జంకు, సంకోచించు, ప్రాలుమాలి వెనుకకుతగ్గు. —*n.* వెనుకకు తగ్గుట.

Flinch′ing, *n.* సంకోచము, జంకు.

Flinch′ingly, *adv.* సంకోచముగా.

Fling, *vt.* throw, throw with force, పాఱవేయు, ఱువ్వు. —*n.* ఱువ్వుట, విసఱుట.

Flint, *n.* a very hard stone, ఒక గట్టి ఱాయి, చెకుముకిఱాయి.

Flint′glass, *n.* శ్రేష్ఠమైన అద్దము.

Flint′lock, *n.* చెకుముకిఱాయి తుపాకి.

Flint′y, *a.* containing flint, flint-like, చెకుముకిఱాళ్ళ మయమైన, ఱాతివంటి.

Flip, *n.* ఒకవిధమైన సారాయి కలి[పిన పానకము.

Flip′pancy, *n.* మట్టుమర్యాదలు విసర్జించుట, విచ్చలవిడిగా మాట్లాడుట, అధికప్రసంగము.

Flip′pant, *a.* not respec మట్టుమర్యాదలులేని, అలక్ష్య వదరెడి, గప్పాలుకొట్టెడి.

Flip′pantly, *adv.* inconsid tely, వాచాలత్వముగా.

Flirt, *vi.* pretend to m love, సరసమాడు, పరిహాస ములు పలుకు, ప్రేమించు నటించు.

Flir′ta-tion, *n.* coquetry, స లాపము, తసుకు.

Flit, *vi.* move easily, fly a quickly, కదలు, సులభ జేరిగిపోవు, ఎగురు, తుఱ్ఱున పోవు.

Flit′ter-mouse, *n.* గబ్బిలము.

Flit′ting, *n.* ఎగురుట, ఱెక కొట్టుకొనుట.

Float, *vi.* తేలియాడు. —*vt.* తే —*n.* తెప్ప, తేలునది.

Float′ing, *a.* తేలుచున్న. *floa* *account* = జరుగుచున్న *floating bridge* = తేలెడు వంతెన. *floating light* = చున్న దీపము.

Flock, *n.* గొఱ్ఱెలమంద, సమూహము. —*vi.* congre గుమిగూడు, మందచేయు, గూడు.

Floe, *n.* floating ice, తేలెడు మంచు.

Flog, *vt.* beat with whip, కొరడాతో కొట్టు.

Flog'ging, *n.* కొట్టుట, కొరడా దెబ్బలు.

Flood, *n.* ప్రవాహము, వెల్లువ, వఱద.—*vt.* వెల్లువ పాఱి ముంచు, వఱదవచ్చిముంచు.

Flood'gate', *n.* తూము, మదుము, ప్రవాహద్వారము.

Flood'light, *n.* bright light, పెద్ద వెలుతురు, లేక కాంతి.

Floor, *n.* నేల, నట్టిల్లు, మేడ యంతస్తు.—*vt.* knock down, to defeat, ఓడించు, నేలకు కొట్టివేయు.

Floor'ing, *n.* pavement, నట్టిల్లు, నేల.

Flop, *vt. & vi.* move losely or heavily, బరువుగాపడు, వ్రేలాడు, భారముగాపడు.

Flo'ra, *n.* the plants of a region, ఒకానొక ప్రాంతములోని వృక్షజాతి, వృక్షముల ప్రాణము, వృక్షాధిదేవత, ఫలాధిదేవత.

Flo'ral, *a.* of flowers, పుష్పములకు సంబంధించిన, పుష్ప సముదాయముతో గూడిన.

Flori'd, *a.* highly coloured, much ornamental, మిక్కుటముగా అలంకరింపబడిన, అనేక రంగులుగల, పుష్పభరితమైన.

Flor'in, *n.* రెండు షిల్లింగుల వెల గల ఇంగ్లీషు నాణెము.

Flo'rist, *n.* a dealer in flowers, one who writes a flora, పుష్పవర్తకుడు, ఉద్భిజ్జవర్ణనము వ్రాయువాడు.

Floss, *n.* మంచిపట్టు.

Flot'illa, *n.* fleet of small ships, చిన్న నావల సముదాయము, యుద్ధనావల సమూహము.

Flounce, *vi.* struggle, flounder, ఎగిరిపడు, త్రుళ్లు, మిడిసిపడు, మిట్టిపడు.—*n.* జాలరు, కుచ్చె, కుచ్చు, ఎగురుట, త్రుళ్లుట.

Floun'der, *vi.* struggle, roll, తన్నుకొను, గిజగిజలాడు, కొట్టుకొను.

Flour', *n.* పిండి. —*vt.* పిండికొట్టు, విసరు.

Flour'ish, *vi.* be prosperous, అభివృద్ధియగు, వర్ధిల్లు, తేజరిల్లు. —*n.* a display or show, ప్రదర్శనము, వెల్లడించుట.

Flour'ishing, *a.* prosperous, వర్ధిల్లుచున్న.

Flour'ishingly, *adv.* prosperously, thrivingly, అభివృద్ధిగా, ఆడంబరముగా.

Flour'y, *a.* mealy, పిండివంటి.

Flout, *vt.* mock, scoff at, తిరస్కరించు, వెక్కిరించు, తూలనాడు.

Flow, *vi.* ప్రవహించు, పాఱు. —*n.* ప్రవాహము.

Flow'er, *n.* పూవు, పుష్పము. —*vt.* be at its best, పూవులుపూయు, వికాసముచెందు, ఔన్నత్యదశలో నుండు.

Flower-bud, *n.* పువ్వు మొగ్గ.

Flow'er-de-luce, *n.* కలువపువ్వు.

Flow'eret, *n.* a small flower, floret, చిన్నపువ్వు.

Flower-garden, *n.* పూలతోట, ఉద్యానవనము, నందనము.

Flow'ering, *n.* పుష్పించునట్టి కాలము. —*a.* పువ్వులుపూచునట్టి.

Flow'erless, *a.* పుష్పములులేని.

Flow'ery, *a.* full of flowers, florid, figurative as a flowerly style, పుష్పములుగల, అలంకారములతో నిండిన.

Flow'ing, *a.* ప్రవహించుచున్న.

Flown, *p.p*, of fly.

Fluc'tuant, *a.* ముందుకు వెనుకకు ఆడెడు, హెచ్చుతగ్గులయ్యెడు.

Fluc'tuate, *vi.* change continuously, వరుసగా మారుచుండు, హెచ్చుచుతగ్గుచు, ముందుకు వెనుకకు లాగు.

Fluc'tu a'ting, *a.* ముందువెనుకకు లాగెడు, నిలుకడలేని, మారుచుండెడి. [తగ్గుగా నుండుట, మార్పు.

Fluc'tu-a'tion, *n.* అస్థిరత, హెచ్చు

Flue, *n.* a passage for or hot air, వేడిగాలి, లేక పోవుటకు మార్గము,

Flu'ency, *n.* smooth easy ఆశుధార, వాగ్ఝరి, హము.

Flu'ent, *a.* speaking or easily, సులభముగా లేక మాటలాడనుగల, వాగ్వేగముగల. [అతివేగ

Flu'ently, *adv.* అనర్గళ

Fluff, *n.* తూలిక, ధూళి, లేతబొచ్చు. *vt.* నాటకరంగ మాటలు మఱచిపోవు.

Fluffiness, *n.* softness lightness, మెత్తనిదనము, త్వము, తేలిక.

Flu'id, *a.* నీటివలె ప్రవహిం ద్రవమైన. —*n.* liquid, ద్రవపదార్థము.

Flu'idity, *n.* ద్రవత్వము, లేక వాయువుగా నుండుట.

Flu'ke, *n.* lucky stroke, ష్టము, అనుకొనని భాగ్యము.

Flume, *n.* artificial నీటిధార, లేక ప్రవాహము.

Flummery, *n.* nonsense, kind of sweet dish, తక్కువ ప్రసంగము, పరమాన్న

Flun'key, *n.* foot man, దుస్తులతో నుండు బంట్రౌతు.

Flur'ry, *n.* nervous hurry, తొట్రుపాటు, తడబాటు. —*vt.* excite, agitate, తొందరపెట్టు, కలవరపఱచు, ఆందోళనచేయు.

Flush, *vi.* blush, సిగ్గుపడు.—*vt.* సిగ్గుపఱచు. —*n.* బిడియము, నీటి వేగముతో కడుగుట.—*a.* full, full to overflowing, పుష్కలమైన, క్రొత్తయావేశముగల.

Flus'-ter, *vt.* excite, confuse, ఆవేశపఱచు, ఉద్రేకపఱచు, ఖంగారుపెట్టు. —*vi.* ఖంగారుపడు, ఆవేశముజెందు. —*n.* ఖంగారు, ఆవేశము.

Flute, *n.* పిల్లనగ్రోవి, వేణువు.

Flut'er, } *n.* పిల్లనగ్రోవి నూదువాడు.
Flut'ist, }

Flutter, *vt.* flap the wings, రెక్కలు కొట్టు. —*vi.* move restlessly, tremble, అల్లాడు, ఖంగారుపడి తిరుగు, కలతపడు, గజగజలాడు. —*n.* కలత, గలభా, గందరగోళము.

Fluttering, *a.* అల్లాడెడు, గడగడ [వణికెడు.

Flux, *n.* a flowing, a flow, స్రవించుట, ఒక ప్రవాహము, కాఱుట. —*vt.* కరిగించు.

Flux'ible, *a.* కరగదగిన.

Flux'ion, *n.* ప్రవాహము, పాఱుట, మహాగణితశాస్త్రమందొకవిధమైన లెక్క.

Fly, *vi.* గాలిలోఎగురు, తప్పించుకొని పాఱిపోవు. —*vt.* ఎగురవేయు. —*n.* ఈగ.

Fly'blow', *n.* ఈగ గ్రుడ్డు.

Fly'boat', *n.* చిన్న పడవ, దోనె.

Fly'catch'er, *n.* దాసరిపిట్ట.

Fly'er, *n.* ఎగురునది, పారిపోవువాడు.

Fly'fish', *vi.* గాలమునకు ఈగలను తగిలించి చేపలనుపట్టు.

Fly'-flap', *n.* చామరము, ఈగలను తోలెడు కుంచె.

Fly'ing, *a.* ఎగిరెడు, ఎగిరిపోయెడు, వేగముగా పోయెడు.

Fly'ing-fish', *n.* పక్షివలె ఎగిరెడు చేప.

Fly'-leaf', *n.* పుస్తకముయొక్క మొదటి ఉత్త పత్రము.

Fly'-sheet', *n.* విడిప్రకటన కాగితము.

Fly'-wheel', *n.* యంత్రములోని చక్రము.

Foal, *n.* the young of an equine animal, గుఱ్ఱపుజాతి జంతువుల పిల్ల. —*vi.* bring forth a foal, (గుఱ్ఱముగాని, గాడిదగాని) పిల్లవేయు.

Foam, *n.* నురుగు. —*vt.* నురుగుకట్టు.

Foam'y, *a.* frothy, నురుగుతో కప్పబడిన.

Fo'cal, *a*. pert. to a focus, కేంద్ర సంబంధమైన.

Fo'cus, *n*. కిరణములు కలియు చోటు, కేంద్రము.—*vt*. concentrate, కేంద్రీకరించు, ఏకాగ్రత పెట్టు.

Fod'der, *n*. coarse food for horses and cattle, పశువులు మేయు మేత, పశుగ్రాసము.

Foe, *n*. enemy, శత్రువు.

Foe'man, *n*. personal antagonist, పగవాడు, ఎదిరి.

Foe'tor', *n*. stench, కంపు.

Foe'tus, *n*. embryo, గర్భములోని పిండము.

Fog, *n*. thick mist, పొగమంచు.

Fog'gy, *a*. misty, పొగమంచుగల.

Foi'ble, *n*. fault, failing, దోషము, చిన్న తప్పిదము.

Foil, *vt*. outwit, prevent from carrying out (plans), ఓడించు, భంగపఱచు, పరాభవముచేయు. —*n*. సాముచేయుటలో నుపయోగించు మొండికత్తి.

Foist, *vt*. palm off, impose secretly, impose by fraud, రహస్యముగా, లేక యుక్తిగా నొకనికి పనికిమాలిన వస్తువు నంటగట్టు, నెత్తిన రుద్దు, బనాయించు, సృష్టించు.

Fold, *n*. మడత, గొఱ్ఱెలదొడ్డి. -*vt*. wrap, మడతపెట్టు. —*vi*.

Fold'ing, *n*. a doubling, మడుపు, మడత. *Folding* మడత మంచము. *Fold machine*= మడతవేయు

Fo'liage, *n*. leaves, ఆకులు.

Fo'liate, *a*. leafy, ఆకులు *vt*. పలుచగా పాదరసము

Fol'io', *n*. రెండుగా మడచిన తము, కాగితములు మడచి పుస్తకము.

Fo'liose, *a*. అనేక పత్రము

Folk, *n*. people, tribe, ప్రజ, మూక, జనసామాన్యము.

Folk'-land', *n*. గ్రామసుల మునకు పట్టాలేకుండ ఇచ్చిన మాన్యము.

Folklore, *n*. జానపదగీతములు.

Fol'low, *vt*. వెంబడించు, రించు. —*vi*. వెంటబోవు.

Fol'lower, *n*. అనుచరుడు,

Fol'lowing, *a*. accompan adhering to, succee mentioned below, చెడు, అనుసరించెడు, వెనుకటి, క్రింద చెప్పిన. *follo day* = మరుసటిదినము. adherents, పరిజనము. *wers* = అనుసరించువారు.

Fol'ly, *n*. unwise conduc వేకము, తెలివితక్కువ.

Fo-ment', *vt.* కాపడము పెట్టు, ఉద్రేకింపజేయు, ప్రజ్వలింపజేయు, బాధించు.

Fo'men'tation, *n.* కాపడము, ప్రోత్సాహము.

Fond, *a.* అతిప్రేమగల, అపేక్షగల, ప్రీతియైన.

Fon'dle, *vt.* లాలించు, ముద్దాడు, బుజ్జగించు.

Fon'dling, *n.* caressing, ముద్దులాట, ముద్దు, లాలనము.

Fond'ly, *adv.* affectionately, foolishly, ప్రేమతో, అతి వాత్సల్యముతో, పామరములో, వెఱ్ఱితనముచేత, తెలివితక్కువగా.

Fond'ness, *n.* affection, attachment, love, ప్రేమ, భ్రమ, పామరము.

Font, *n.* fountain, source, ఊట, చెలమ, నీటిబుగ్గ, నీళ్లతొట్టి.

Food, *n.* ఆహారము, తిండి, అన్నము.

Fool, *n.* అవివేకి, బుద్ధిహీనుడు.

Fool'ery, *n.* folly, బుద్ధితక్కువ, వెఱ్ఱినడత.

Fool'-har-diness, *n.* rashness, పిచ్చిసాహసము.

Fool'-har'dy, *a.* foolishly bold, rash, పిచ్చి తెగువగల, మూర్ఖసాహసముగల.

Fool'ish, *a.* వివేకములేని.

Fool'ishly, *adv.* stupidly, అవివేకముగా, తెలివితక్కువగా.

Fool'ishness, *n.* బుద్ధిహీనత, అవివేకము.

Foolproof, *a.* so safe that even a fool can use it, నిర్భయమైన, ఏవిధమైన చెడుగులేని.

Fools'paradise, *n.* illusory happiness, ఊహామాత్రమైన ఆనందము, పిచ్చిఆలోచనలు.

Foot, *n.* అడుగు, అడుగుబద్ద, పండ్రెండంగుళములకొలత, పద్యములోని ఒక చరణము.

Foot'ball, *n.* కాలితో తన్ని ఆడెడి బంతి, బంతిఆట.

Foot'board', *n.* త్రొక్కుడుబల్ల, కాళ్ళక్రింద ఎత్తుగానుండు బల్ల.

Foot'boy', *n.* నౌకరు, బంట్రౌతు.

Foot'ed, *a.* used in comp. of verse as four footed, పాదములుగల.

Foot'fall', *n.* అడుగుజాడ, అడుగుల సవ్వడి.

Foot'fight', *n.* పదాతి యుద్ధము.

Foot'guards', *n. pl.* రక్షణార్థమేర్పడిన కాల్బలము.

Foot-hills, *n.* పెద్ద పర్వతముక్రింది చిన్నకొండలు.

Foot'hold', *n.* పాదముపెట్టు చోటు.

Foot'ing, *n.* ground for the foot, condition, నిలుచు స్థానము, ఆధారము, అవస్థ, దశ.

Foot'lick'er, *n.* నీచముగా ఇచ్చకము లాడుచు స్తుతి చేయుచు వర్తించువాడు.

Foot'man, *n.* సేవకుడు.

Foot'mark', *n.* foot-print, కాలిజాడ, పాద-చిహ్నము.

Foot'note, *n.* పుస్తకములో అడుగు భాగమున వ్రాయబడు వివరణ.

Foot'pad, *n.* దారియందు కొట్టి దోచుకొనువాడు.

Foot'path', *n.* foot way, కాలి త్రోవ.

Foot'print, *n.* foot-mark, కాలి జాడ, అడుగుపడిన గుర్తు.

Foot'soldier, *n.* సిపాయి, పదాతి, కాలిబంటు.

Fop, *n.* a man very fond of clothes, dandy, సొగసుగాడు, షోకేలా.

Fop'pery', *n.* vain foolish show, పిచ్చిసొగసు, డంబము, నీటు.

Fop'pish, *a.* showy, coxcombical, పిచ్చిసొగసుగల, ఆడంబరముగల.

For, *prep.* కొఱకు, కై, కోసము. —*conj.* as much as, కాబట్టి, కనుక.

For'age, *n.* food for cattle, మేత, గ్రాసము, భోజన సంభారము.—*vi.* search or hunt for food, ఆహారముకొ తిరుగు.

For'ay, *n.* raid for plund దోపిడి, కొల్లగొట్టుటకు దేశము బడుట. —*vt.* plunder, lay wa te, కొల్లగొట్టు, దోచుకొను.

For-bade, *pt.* of Forbid.

For-bear', *vt.* hold back, ఓ కొను, సహించు. —*vi.* తాళు,

For-bear'ance, *n.* ఓర్పు, తాళి

For-bear'ing, *a.* patient, ఓ గల, శాంతముగల, సహించెడు,

For-bid, *vt.* not allow, కూడదను, నిషేధించు, నివారించు.

For-bid'dance, *n.* prohibiti నిషేధము.

For-bid'den, *a.* నిషేధింపబడిన, నివారింపబడిన.

Force, *n.* బలము, శక్తి, వేగము, వడి, సత్తువ, దండు, పటాలము —*vt.* బలవంతపఱచు, నిర్బంధ పఱచు.

Forced, *a.* బలవంతపఱుపబడిన, బలవంతపెట్టబడిన.

Force-ful, *a.* బలవంతమైన, శ గల, బలముగల.

Force'less, *a.* బలహీనమైన, శ హీనమైన.

For'ceps, *n.* పటకారు, చిమ్మ

Ford, *n.* a shallow pl where a river can be cr ssed, నదిలోని రేవు, రేవుదాటుటకు అనువైన స్థలము. —*vt.* రేవు దాటు.

Fore, *a.* at the front of, ముందటి. —*adv.* ముందటగా. —*n.* ముందుభాగము.

Fore'-arm', *n.* మోచేతికి మణికట్టుకు మధ్యనున్న చెయ్యి. —*vi.* prepare for trouble ahead of time, arm beforehand, రాబోయే యిక్కట్టులకు ముందుగా తయారయియుండు.

Fore'bode, *vt.* predict, forecast, ముందుగా సూచించు, రాబోయే యాపదను ముందుగా తెలుసుకొను, లేక తెలియపఱచు.

Fore'-cast', *n.* prophecy, రాబోవుదానిని చెప్పుట, జోస్యము. — *vt.* prophesy, tell what is coming, రాబోవుదానిని ముందుగా చెప్పు.

Fore'cas'tle, *n.* ఓడకట్టుపైని ఎత్తుగా కట్టిన ముందటిభాగము.

Fore-doom, *vi.* doom before hand, తప్పక భంగపడు, ముందుగా విధించు. —*n.* విధి.

Fore'fin'ger, *n.* the finger next to the thumb, బొటనవ్రేలు ప్రక్కనుండు వ్రేలు, తర్జని.

Fore'front, *n.* మొగదల.

Fore'gath'er, } For'gath'er, } *vt.* gather together, చేర్చు, కుమిగూర్చు, ప్రోగుచేయు. —*vi.* చేరు, కుమిగూడు, ప్రోగగు.

Fore-go', *vt.* give up, go before, వదలుకొను, నష్టపడు, ముందుపోవు.

Fore'-gone', *a.* previous, known before hand, ముందే తెలిసియున్న, ముందే నిశ్చయమైన, ఇంతకు పూర్వమైన.

Fore'-head', *n.* front part, నుదురు, ముఖము, ముందుభాగము, లలాటము, ఫాలభాగము.

For'eign, *a.* outside one's own country, విదేశీయమైన, ఇతరమైన, పర.

For'eign'er, *n.* an outsider, విదేశీయుడు, పరదేశస్థుడు.

Fore-man, *n.* పనివాండ్రపై మేస్త్రీ.

Fore-most, *a.* మొట్టమొదటి, ముఖ్యతమమైన.

Fore-sight, *n.* దూరదృష్టి, ముందు జాగ్రత్త.

Fore'skirt, *n.* చొక్కాయయొక్క ఎదుట వ్రేలాడు భాగము.

For'est, *n.* అడవి.

Fore'stall', *vt.* pre-occupy, ఇతరులకంటె ముందు ఆక్రమించుకొను, ముందు ఆరంభించు. *To forestall the market* = అందటికన్న

ముందుగ బజారునందు బేరము ప్రారంభించు.

For'ester, *n.* అడవులపై యుద్యోగి.

For'estry, *n.* అడవులను పెంపొందించు కళ.

Fore'taste', *n.* a taste beforehand, indication, తొలిరుచి చూచుట, తొలిరుచి చూపెడు లక్షణము.

Fore-tell', *vt.* predict, prognosticate, భవిష్యత్తును చెప్పు లేక తెలియజేయు, సూచించు.

Fore-tell'er, *n.* prophet, భవిష్యత్తును చెప్పువాడు.

Fore'thought', *n.* previous thought or consideration, ముందుయోచన.

Fore'to'ken, *vt.* foreshow, రాబోవు దానిని తెలియజేయు. —*n.* prognostication, ముందుసూచన, శకునము.

For ev'er, *adv.* always, at all the time, ఎల్లప్పుడు, ఎల్లకాలము.

Fore warn, *vt.* tell beforehand, ముందుగా హెచ్చరికచేయు.

Fore-word, *n.* introduction, ఉపోద్ఘాతము, పరిచయవాక్యము, తొలిపలుకు.

For'feit, *vt.* lose or have to give up by one's own act, neglect or fault, పో కొను, నష్టపఱచుకొను, వ కొను. —*n.* అపరాధము, ఆ కొనుట, —*a.* పోగొట్టుకొ

For'feiture, *n.* పోగొట్టుకొ వదలుకొనుట, విడుచుకొనుట.

For'gave', *pt.* of Forgive.

Forge', *n.* నిప్పుకొలిమి, కం బత్తుని అంగడి, లోహ కరిగించుచోట. —*vt.* m shape, form, తయారుచే ఆకారమిచ్చు, తప్పుడు చే చేయు, ఇతరుని వ్రాలవలె వ్రా

For'ger, *n.* one who fabri a false document or co terfeits another's signat తప్పు దస్తావేజు పుట్టించువాడు తప్పు చేవ్రాలు వేయువాడు.

For'gery, *n.* తప్పుడుచేవ్రాలు, ములు సృష్టించి వ్రాయుట.

For-get, *vt.* మఱచిపోవు, ప పడు.

For-get'-me-not', *n.* చిన్న నీలిపూవులు గల మొక్క.

For-give, *vt.* pardon, give the wish to punish, క్షమి మన్నించు.

Fork, *n.* a handle with or more long points lift food, భోజన సమయ పదార్థములను గుచ్చి పైకెత్త

ట కుపయోగించు ఒకవిధమైన పొడుగు సూచివంటి సాధనము.

For-lorn′, *a.* left alone, దిక్కుమాలిన, నిరాధారమైన, గతిలేని.

Form, *n.* రూపము, పద్ధతి, ఆచారము, నమూనా, తరగతి. —*vt.* రూపమిచ్చు, ఏర్పఱచు, కల్పించు. —*vi.* ఏర్పడు, అగు.

Form-al, *a.* stiff, not familiar and homelike, పద్ధతి ప్రకారమైన, నిష్కర్షయైన, మోటసామెతగానైన, మామూలైన.

For-mal′ity, *n.* an outward form, ceremony, ఆచారము, మామూలు, మర్యాద, లాంఛనము.

For-ma′tion, *n.* నిర్మాణము, ఏర్పాటు, రచన, సృష్టి.

For-mer, *a.* the first of two, earlier, past, రెంటిలో మొదటిది, గతించినది, క్రిందటి, పూర్వపు, మునుపటి.

For-merly, *adv.* పూర్వమందు, పూర్వము, మొదట.

For-midable, *a.* hard to overcome, hard to deal with, కఠినమైన, లొంగుబాటులోనికిరాని, భయము పుట్టించెడు.

Form′less, *a.* without form, ఆకారములేని.

For′mula, *n.* rule, సూత్రము, నియమము, వాడుక.

For′mulate, *vt.* state definitely or systematically, ఒక క్రమములో చెప్పు, ఏర్పాటుచేయు, నియమించు.

For′sake, *vt.* give up, leave, విడిచిపెట్టు, వదలు, త్యజించు.

For′sa′ken, *a.* వదలబడిన, విడిచిపెట్టబడిన.

For′-sooth′, *adv.* సరే, సుమీ, నిజముగా.

For′-swear′, *vt.* reject or renounce upon oath or with earnestness, be untrue to one's sworn word or promise, ఒట్టుపెట్టుకొని విడిచిపెట్టు, తానుచేసిన ప్రమాణమును విసర్జించు, వ్యతిరేకముగా నడచు.

Fort, *n.* కోట, దుర్గము.

Forte, *n.* something one does very well, ఒకడు మిక్కిలి నేర్పుగా చేయుగల పని, ప్రావీణ్యత.

Forth, *adv.* forward, ముందుకు, బయటికి, వెలుపలకు.

Forth′com′ing, *a.* approaching, about to appear, ready when wanted, రానున్న, రాబోయెడు, కావలసినప్పుడు లభ్యమయ్యెడు.

Forth′right, *a.* straight forward, direct, frank and outspoken, ఉన్నదున్నట్లు

చెప్పెడి, రాక వెలిబుచ్చెడు, స్పష్టముగా వెల్లడిచేసెడు.

Forth'with, *adv.* at once, immediately, వెంటనే, తక్షణమే.

For'tify, *vt.* make strong, కట్టుదిట్టముచేయు, బలపఱచు.

For'titude, *n.* courage, ధైర్యము, మనస్థైర్యము, పౌరుషము, మనోనిబ్బరము.

Fort'night, *n.* పక్షము, రెండు వారముల కాలము.

For'tress, *n.* గొప్ప దుర్గము, కోట.

For-tu'itous, *a.* happening by chance, accidental, ఆకస్మికమైన, దైవాధీనమైన.

For-tu'ity, *n.* accident, chance, casuality, ఆకస్మికము, దైవాధీనత.

For'tunate, *a.* lucky, having good luck, అదృష్టముగల, భాగ్యముగల.

For'tune, *n.* అదృష్టము, భాగ్యము, దశ.

Fo'rum, *n.* న్యాయస్థానము, రచ్చ, సావడి.

For'ward, *adv.* ముందుకు, ఎదుటికి. —*a.* ధైర్యముగా ముందుకు దూకెడు. —*vt.* send on farther, రవాణాచేయు, పంపు.

For'worn, *a.* tired out, పోయిన.

Fos'sil, *n.* petrified an or vegetable remains out of the earth, భూమి త్రవ్వి యెత్తఁబడిన శిలారూప పోయిన జంతు లేక ఉద్భిజ్జసం మైన వస్తువు.

Fos'ter, *vt.* rear, bring పెంచు, కాపాడు, పెద్దచే —*a.* of the same fam ఒకే కుటుంబములోని.

Fos'terage, *n.* పోషణము, రక్షణ

Fos'tering, *a.* పోషించెడు, ర చెడు, వృద్ధిపొందించెడు.

Fosterling, *n.* పెంపుడుబిడ్డ.

Foster-mother, *n.* ఇతరుల లను తల్లివలె పెంచిన స్త్రీ.

Foul, *a.* very dirty, nast ముఱికియైన, అసహ్యమైన, రో పుట్టించెడి. —*n.* ఆటలలో ఆ కాండ్రు చేసెడి తప్పు, లేక ని మాతిక్రమణ.

Foul'-mouthed, *a.* given nasty language, దుర్భా లాడెడి.

Foul-play, *n.* evil deed, చెడ్డ తప్పుపని, దోషము.

Found, *pt.* of Find.

Found, *vt.* establish, స్థాపించు, ఏర్పఱచు, నిర్మిం

లోహాదులను కరిగించివేయు.

Foun-da'tion, *n.* పునాది, మూలము, ఆధారము.

Found'er, *n.* establisher, originator, builder, caster, స్థాపించినవాడు, ఏర్పరచినవాడు, లోహములను పోతకట్టినవాడు, పోయువాడు. —*vi.* sink, మునిగిపోవు.

Foundery, **Found'ry**, *n.* లోహములు కరిగించి పోతపోయు స్థలము.

Fount, **Fountain**, *n.* ఊట, చెలమ, మూలము, ఆదికారణము.



Fountain.

Fountain'-head, *n.* source of a stream, original source, ప్రవాహముయొక్క ఉత్పత్తిస్థానము, మూలస్థానము, జల, ఊట, మూలము.

Four, *a.* & *n.* నాలుగు, నాలుగయిన.

Fourgon, *n.* (Fr.) సామానుబండి.

Four-in hand', *a.* నాలుగు గుఱ్ఱములు కట్టిన. —*n.* a vehicle drawn by a team of four horses, నాలుగు గుఱ్ఱముల బగ్గీ.

Four'score', *a.* & *n.* eighty, ఎనుబది.

Four'square', *a.* square, నలుచేదురమైన, చచ్చౌకమైన.

Fowl, *n.* కోడి, పక్షి.

Fowl'er, *n.* బోయవాడు, పక్షులను వేటాడి తినువాడు.

Fowl'ing, *n.* పక్షుల వేట, పక్షులను పట్టుట.

Fowling-piece, *n.* a light gun, వేట తుపాకి, తేలికయైన చిన్న తుపాకి.

Fox, *n.* గుంటనక్క.

Foyer, *n.* నాటకశాలలో సభ్యులకు విశ్రాంతిపొందుటకు ఇచ్చిన గది.

Fracas, *n.* disorderly behaviour, noise, అల్లరి, జగడము, కలభా.

Frac'tion, *n.* భిన్నము, భాగము, చిల్లర, భిన్నరాశి, వంతు.

Frac'ture, *n.* పగులు, బీట, ఎముక విఱుగుట. —*vt.* విఱుగగొట్టు.

Frag'ile, *a.* easily broken, పెళుసయిన, సులభముగా విఱిగెడి.

Frag'ment, *n.* piece of something broken, విఱిగిన ముక్క, తునక, ఖండము.

Fra'grance, } n. సువాసన, పరిమళము.
Fra'grancy, }

Fra'grant, a. పరిమళముగల, పరిమళించెడి.

Frail, a. fragile, delicate, weak, సులభముగా పగిలెడు, పెళుసైన-బలహీనమైన.

Frail'ty, n. weakness, fragility, impermanence, failing, imperfection, fault, దౌర్బల్యము, అస్థిరత, తప్పు, దోషము, అపరాధము, పొరపాటు.

Fraise, n. కందకము చుట్టును ఏటవాలుగనున్న కోట గోడ.

Frame, n. చట్టము, దేహము, ఆకారము. —vt. ఏర్పఱచు, కల్పించు, సృష్టించు, చట్టము కట్టు, లేక చట్టములో బిగించు.

Frame'work', n. fabric, చట్టపు పని, అల్లిక, ఆధారమైనది, తడిక.

Fran'chise, n. ఎన్నికలలో పాల్గొను హక్కు, స్వాతంత్ర్యము.

Fran'chise-ment, n. స్వాతంత్ర్యమిచ్చుట.

Fran'colin, n. కకోరకోడి, ఒక జాతి కముజుకోడి.

Frangi-bil'ity, n. brittleness, పెళుసుదనము.

Frank, a. open, outspoken, నిష్కపటమైన, దాపరికములేని, మొగమోటమిలేని.

Frank'incense, n. పరంగి సాంబ్రాణి, అందుగపిసును, అందుగ యొక్క బంక.

Frank'ly, adv. నిష్కపటముగా.

Fran'tic, a. excited, wild with rage, వెఱ్ఱి, ఉన్మత్తమైన, ఉ మైన, ఉద్రేకమైన.

Fran'tically, adv. వెఱ్ఱిగా, ఉన్మత్తముగా.

Fra'ter'nal, a. brotherly, భ్రాతృ సంబంధమైన.

Fra'ter'nise, vi. అన్నదమ్ములవలె కలసిమెలసియుండు.

Fra'ter'nity, n. brotherhood, group of men having the same interests, భ్రాతృత్వము, సహోదరభావము.

Frat'ricide, n. భ్రాతృహత్య.

Frau, n. జర్మను స్త్రీ నామమునకు గౌరవసూచనగా కలిపి చెప్పే మాట.

Fraud, n. dishonest dealing, కుయుక్తి, మోసము, అన్యాయము, మాయ.

Fraud'ulence, } n. deceit, మోసము, వంచన, తంత్రము, దగా.
Fraud'ulency, }

Fraught, a. loaded, filled, నిండిన, నింపిన, నిండియున్న.

Fraxinel'la, n. తోటలోని ఒక కూరలు.

Fray, *n.* కలహము, యుద్ధము, జగడము.—*vt.* & *vi.* separate into threads, wear away, rub, దారములుగా విడదీయు, విడిపోవు, తగ్గిపోవు, రుద్దు.

Freak, *n.* something very queer or unusual, sudden change of mind without reason, వైపరీత్యము. విచిత్రము, మనోచాపల్యము, చిత్తచాంచల్యము, మనోవికారము.

Freak′ish, *a.* whimsical, capricious, చపలచిత్తముగల, చపలమైన.

Freckle, *n.* పుట్టుమచ్చ.

Free, *a.* స్వేచ్ఛగానున్న, హాయియైన, ధారాళమైన, నిర్బంధము లేని.

Free′boot′er, *n.* కొల్లపెట్టువాడు, కొల్లకాడు.

Free′boot′ery, }
Free′boot′ing, } *n.* plunder, కొల్ల, దోపుడు.

Free′dom, *n.* స్వేచ్ఛ, స్వాతంత్ర్యము.

Free-hand, *a.* సాధనముల సహాయము లేకనే చేతితో గీచిన.

Free′-hold′, *n.* పన్నులేనిభూమి, మాన్యము.

Free′ma′son, *n.* ఒకానొక రహస్య సంఘములో చేరినవాడు.

Free′ma′sonry, *n.* ఒకానొక రహస్య సంఘము.

Free-will, *n.* స్వేచ్ఛ, స్వతంత్ర చిత్తము, ఇష్టము.

Freeze, *vt.* & *vi.* make very cold, make or become stiff and unfriendly, chill or be chilled with fever, గడ్డకట్టు, పేరుకొనిపోవు, గడ్డగాజేయు, మిక్కిలి చల్లగాచేయు, స్నేహము చెడగొట్టు, భయమువలన వణికించు.

Freight, *n.* cargo, ఓడలో వేసిన సరకు, సరుకెక్కించిన కూలి, కేవు. —*vt.* send as freight, carry as freight, కేవిచ్చి ఓడలో పంపు, ఓడలో తీసుకొనిపోవు.

Freight′age, *n.* charge for transportation, cargo, కేవు కూలి, మోతకూలి, ఓడమీదిసరకు.

Freight′er, *n.* కేవరి, ఓడమీదికి సరకునుపంపువాడు, సరకుయొక్క కేవు పుచ్చుకొనువాడు.

Fre net′ic, }
Fre-net′ical, } *a.* frantic, వెఱ్ఱియెత్తిన, ఆవేశమెత్తిన.
Fren′zical, }

Fren′zy, *n.* brief fury, very great excitement, వెఱ్ఱి ఆవేశము, ఉన్మత్తత, మిక్కుటమైన ఉద్రేకము.

Fre′quency, *n.* తఱచుగా సంభవించుట, తఱచే జరుగునది.

Fre′quent, *a.* often occurring,

తఱచు సంభవించెడు, మాటిమాటికి కలిగెడు, పలుమారైన.

Fres'co, *n.* picture or design painted with waterc-olours on damp fresh plaster, గచ్చుమీద రంగులతో వ్రాసిన బొమ్మ, లేక చిత్తరువు.

Fresh, *a.* క్రొత్తయైన, వాడని, నలగని, అనుభవము లేని.

Fresh'et, *n.* మంచినీటి ప్రవాహము.

Fresh'ly, *adv.* క్రొత్తగా, తాజాగా.

Fresh-ness, *n.* క్రొత్తదనము, చల్లదనము.

Fresh'wa'ter, *n.* మంచినీరు.

Fret, *vi.* worry away, చిఱ్ఱుబుఱ్ఱాడు, కోపపడు, ఆతురతపడు, రుద్దుటచే చిఁగిపోవు లేక నశించు. —*n.* కోపము, చిడిముడి.

Fret'work', *n.* ornamental work, చిత్రపుపని, పూలపని.

Fri'ar, *n.* సన్యాసి, బైరాగి, ఫకీరు.

Fri'ary, *n.* monastery, convent, సన్యాసులుండు మఠము, ఆశ్రమము.

Frib'ble, *vi.* చేతగాక తడబడు, తెలివి తక్కువగా ప్రవర్తించు. —*n.* ఒకటియు చేతకానివాడు.

Fric'as-see', ఒకతరహా మాంసపు కూర, కబాబు.

Fric'tion, *n.* రాపిడి, సంఘర్షణ, మర్దనము.

Friday, *n.* శుక్రవారము.

Fried, *pt.* & *p. p.* of Fr వేయించిన, వేగిన, ప్రేలిన,

Friend, *n.* స్నేహితుడు, స చేసినవాడు.

Friend-ship, *n.* స్నేహము,

Frieze, *n.* a coarse w cloth, కంబళి, గొంగళి, పైనుండు చిత్రపుపనిలోని భాగము.

Frig'ate, *n.* a kind of war ఒకవిధమైన యుద్ధనావ.

Fright, *n.* ఆకస్మిక భీతి, భీ ము, జడుసుకొనుట, sudden sudden terror.—*vt.* fright జడిపించు, భయపెట్టు.

Fright'en, *vt.* భయపెట్టు, రించు, జడిపించు.

Fright'ful, *a.* భయంకర భీతినికలిగించెడి, ఘోరమైన.

Frig'id, *a.* very cold, chilling, అతిశీతలమైన, మైన, నిరుత్సాహకరమైన.

Frill, *n.* border, చెఱగు, కుచ్చెళ్ళఅంచు.

Fringe, *n.* a border, జాలరు. —*vt.* make a for, అంచు, లేక జాలరు చేయు, అంచువేయు.

Frip'pery, *n.* ప్రాతగుడ్డలు, యోజనమైన వస్తువులు.

Digitized by ... Chennai and eGangotri

Frisk, *vi.* frolic about joyously, dance and skip in play, ఉల్లాసముతో గంతులు వేయు, దుముకులాడు.

Frisk'et, *n.* అచ్చువేయునపుడు కాగితమును తిన్నగా పెట్టుటకు పెట్టిన చట్టము.

Frisk'iness, *n.* ఉల్లాసము, త్రుళ్లు.

Frisk'ful, } Frisk'y, } *a.* frolicsome, ఉల్లాసముగానున్న, గంతేడు, ఆడెడు, త్రుళ్లెడు.

Frith, *n.* firth, చిన్న సముద్రశాఖ.

Frit'ter, *vt.* waste little by little, కొద్దికొద్దిగా వ్యర్థము చేయు, చిన్న చిన్న ముక్కలు చేయు. —*n.* తునుక, బద్ద, ముక్క.

Fri-vol'ity, *n.* levity, అల్పత్వము, లాఘవము, నిరర్థక వ్యాపారము.

Friv'olous, *a.* silly, not serious or sensible, నిష్ప్రయోజనమైన, అల్పమైన, అర్థములేని, తుచ్ఛమైన.

Friz, } Frizz, } *vt.* ఉంగరములు త్రిప్పు, వెంట్రుకలు మొదలగునవి చుట్టలుచుట్టలు పడునట్లు చేయు.

Frizz'le, *vt.* make a hissing sound while cooking, curl hair in small curls, వంట చేయునపుడు ధ్వని చేయు, జుట్టు చుట్టలుచుట్టలు పడునట్లు చేయు. —*n.* హిస్సుమను శబ్దము, ధ్వని.

Fro, *adv.* వెనుకకు. *To and fro*= ఇటునటు, ముందుకు వెనుకకు.

Frock, *n.* గౌను.

Frog, *n.* కప్ప.

Frolic, *n.* క్రీడ, కేళి, లీల, ఉల్లాసము. —*a.* వేడుకైన, సరసమైన. —*vi.* సంతోషముతో ఎగురు, గంతులిడు.

From, *prep.* నుంచి, నుండి, దగ్గర నుండి, వలన, చేత, మూలమున.

Front, *n.* ముందరి భాగము, ఎదుటి ప్రక్క, సముఖము. —*a.* ఎదుటి, ముందటి. —*vi.* ఎదురగు, ఎదుట నిలుచు.

Fron'tal, *a.* నొసటికి సంబంధించిన, ఎదుటి.

Frontier, *n.* ఎల్ల, పొలిమేర, సరిహద్దు.

Fron'tispiece, *n.* పుస్తకముయొక్క మొదటి పత్రమందుండు బొమ్మ.

Front'let, *n.* a fillet or band worn on the forehead, నొసటి యాభరణము, ముఖపట్టిక.

Front'locks, *n.* forelocks, ముంగురులు.

Frost, *n.* గడ్డకట్టిపోవుట, పేరిన మంచు, శిశిరశీతలము.

Frost-bitten, *a.* చలిచేత వంకరయిన.

Froth, *n.* foam, నురుగు, బుడగలు.

Fro'ward, *a.* perverse, వెంకి

రైన, చెప్పినట్లు వినని, ఆజ్ఞకు లొంగని.

Frown, *vi.* కోపముతో కనుబొమలు చిట్లించు.—*n.* కనుబొమలు చిట్లించుట.

Frownce, *vt.* జడలవలె చేయు.

Frow'zy, *a.* ముఱికికంపుకొట్టెడు.

Fruc'tuous, *a.* పండ్లు నిండుగగల.

Fru'gal, *a.* మితవ్యయముచేసెడి.

Fru'-gal'ity, *n.* economy, thrift, మితవ్యయము, పోడిమి, పొదుపు.

Fru-gif'erous, *a.* fruit-bearing, పండ్లు పండెడు.

Fru-giv'orous, *a.* feeding on fruit etc., ఫలాదులు తినెడు.

Fruit, *n.* ఫలము, ప్రయోజనము, లాభము, పండు, పంట, ఫలితము.

Fruit'ful, *a.* ఫలప్రదమైన, ఫలవంతమైన, ఫలించెడి.

Fruitless, *a.* పండ్లులేని, నిష్ఫలమైన.

Fru-i'tion, *n.* satisfaction of possession and use, enjoyment, సుఖానుభవము, భోగము.

Fru'menty, *n.* ఒకవిధమైన గోదుమ పాయసము.

Frump, *n.* గయ్యాళి.

Frus'trate, *vt.* foil, defeat, baffle, భంగపఱచు, చెడగొట్టు, వ్యర్థముచేయు. [మైపోవుట.

Frus-tra'tion, *n.* భంగము, నిష్ఫల

Frus'tum, *n.* ఖండము, తు

Fry, *vt.* వేయించు. —*vi.*
—*n.* వేపుడు పదార్థము,

Fry'ing-pan, *n.* పెనము,
మంగలము.

Fud'dle, *vt.* & *vi.* confuse,
పెట్టు, ఖంగారుపఱచు,
కలుగజేయు, అధికముగా
త్రాగు.

Fud'dler, *n.* త్రాగుబోతు.

Fudge, *n.* nonsense, అర్థ

Fu'el, *n.* కట్టెలు, బొగ్గు.

Fu-ga'cious, *a.* fleeing, vol
పాఱిపోయెడు, ఎగిరిపో
ఆవిరి యయ్యెడు.

Fu-gac'ity, *n.* transitori
volatility, అస్థిరత,
పోవు గుణము.

Fu'gitive, *n.* person wh
running away, పాఱిపో
మనిషి, పాఱిపోవుట. *a.* p
swiftly, lasting a very
time. పాఱిపోయెడి,
క్షణికమైన.

Fu'gleman, *n.* a file-le
పటాలమునకు దారిచూపెడు
యి.

Fugue, *n.* సంగీత శాస్త్ర
అనుసరణము.

Ful'crum, *n.* the
about which a lever

ఆధారము, బరువును పైకెత్తునప్పుడు సులువుగా నుండుటకు మీటగా వాడుక చేయు కొయ్యక్రింద నడుమను పెట్టు దన్ను, ఉపస్తంభము, ఆలంబము, ఊత.



Fulcrum.

Ful-fil, *vt.* carry out, సఫలపఱచు, నెఱవేర్చు, కోరికతీర్చు.

Ful'gency, *n.* effulgence, తేజస్సు, కాంతి, ప్రభ.

Ful'gent, *a.* effulgent, ప్రకాశమానమైన, తేజరిల్లెడు.

Full, *a.* నిండిన, పూర్తియైన.

Full'er, *n.* చాకలి.

Full'ery, *n.* చాకిరేవు.

Ful'minate, *vi.* thunder forth, గర్జించు, ఉఱుము, గట్టిగాఅఱచు.

Ful'mi-na'tion, *n.* గర్జించిచెప్పుట, గద్దింపు.

Ful'minatory, *a.* thundering, censuring, గర్జించెడు, గద్దించెడు.

Fum'ble, *vi.* grope awkwardly, తడుముకొను, తడబడు.

Fum'bler, *n.* తడవులాడువాడు.

Fum'bling, *n.* తడబాటు, సంభ్రమము.

Fume, *n.* vapour, పొగ, ఆవిరి. —*vt.* give off vapour, etc., ఆవిరిపంపు, ఆవిరి పుట్టించు.

Fu'mid, *a.* smoky, vapourous, పొగయుచున్న.

Fu'migate, *vt.* apply smoke to, expose to fumes, పొగ బారించు, ధూపము వేయు.

Fu'mi-ga'tion, *n.* ధూపము వేయుట, పొగబారించుట.

Fun, *n.* amusement, పరిహాసము, వినోదము, తమాషా.

Fu-nam'bulist, *n.* త్రాటిమీద నడచు విద్య నేర్చినవాడు.

Func'tion, *n.* official duty, అధికారము, పని, కార్యము, వృత్తి, వ్యాపారము.

Func'tionary, *n.* one charged with a function or office, అధికారి, నియోగింపబడినవాడు.

Fund, *n.* మూలధనము, నిధి.

Fun'dament, *n.* ఆసనము, గుదము.

Fun'damen'tal, *a.* primary, essential, మూలాధారమైన, ప్రధానమైన.

Fu'neral, *n.* ఉత్తరక్రియ, అంత్యక్రియ.—*a.* ఉత్తరక్రియలకు సంబంధించిన.

Fun′gus, *n.* ఫుట్ట గొడుగు.



Fungus.

Funk, *vi.* fear, frighten, దిగులుపడు, భయపడు, జడుసుకొను.—*n.* భయము, భయపడినమనిషి, పిఱికివాడు.

Fun′nel, *n.* గొట్టము.

Fun′ny, *a.* తమాషైన, వేడుకైన, విచిత్రమైన.

Fur, *n.* బొచ్చు, బొచ్చుగలచర్మము.

Fur′below, *n.* ఒకవిధమైన బట్ట యంచు.

Fur′bish, *vt.* రుద్దు, మెఱుగుపెట్టు.



Furbelow.

Fur′bisher, *n.* burnisher, తోమువాడు, మెఱుగుపెట్టువాడు.

Fur′ca′tion, *n.* పాయలగుట.

Fur′fur, *n.* scurf, dandruff, చుండు.

Furfura′ceous, *a.* made of bran, like bran, scurfy, పొట్టు, తవుడు మొదలగువానితో చేసిన, చుండుగల.

Fur′furan, *n.* a colourless oily substance, రంగులేని ఒక విధమైన చమురు, తైలము.

Fur′fura′tion, *n.* falling scurf from the head, నుండి చుండు రాలిపోవుట, పడిపోవుట.

Fur′furol, *n.* a colourless liquid of a pleasant obtained by the distill of bran, sugar etc., చక్కెర మొదలగువాటి వచ్చిన చమురు, తైలము, లేనిది, కమ్మని వాసనగలది.

Fur′furous, *a.* made of పొట్టుతోచేసిన.

Fu′rious, *a.* raging, viole రేగిన, ఉగ్రమైన, ఆగ్రహ మైన, కోపమువచ్చిన.

Furl, *vt.* roll up, fold, చుట్టిపెట్టు, మడతపెట్టు, క్రిందికిలాగు.

Fur′long, *n.* మైలులో ఎని భాగము, 220 గజములదూరము,

Fur′lough, *n.* leave of absen సెలవు.

Fur′menty, *n.* పాయసము, న్నము.

Fur′nace, *n.* కొలిమి.

Fur′nish, *vt.* provide, supp అమర్చు, సిద్ధముచేయు, ములతోనింపు, అలంకరించి ఉంచు.

Fur′niture, *n.* articles nee

సామాను, కుర్చీలు బెంచీలు మొదలగునవి.

Fur'ore, *n.* wild enthusiasm or excitement, rage, fury, వెఱ్ఱి ఆవేశము. కోపము, గలభా, గందరగోళము.

Fur'rier, *n.* a dealer in furs, బొచ్చుగల నాణ్యమైన తోళ్ళు అమ్మువాడు.

Fur'row, *n.* నాగలిచాలు.

Fur'ther, *a.* next, హెచ్చుదూరముననున్న, మఱియొక, పిమ్మటి. —*adv.* ఇంతేగాక, మఱియును, హెచ్చుదూరమునకు.

Fur'therance, *n.* helping, forward, promotion, advancement, సహాయము, ప్రోత్సాహము, ప్రోద్బలము.

Furtherer, *n.* సహాయముచేయువాడు.

Fur-tive, *a.* stealthy, రహస్యముగా చేయబడిన.

Fury, *n.* క్రోధావేశము, రౌద్రము.

Furze, *n.* ఒకదినుసు ముండ్లచెట్టు.

Fuse, *vt.* కరగించు. —*vi.* కరగు, కరగిపోవు. —*n.* తుపాకిమందుకు నిప్పు అంటించు వత్తి, ఫిరంగులు కాల్చెడి జానికితాడు.

Fuselage, *n.* విమాన చట్రము.

Fusillar, *n.* soldier, సిపాయి.

Fusion, *n.* coalition, కలిసిపోవుట, కరగుట, కరగినపుడు వస్తువులు కలుపుట.

Fuss, *n.* much bother about small things, స్వల్పవిషయములలో లేనిపోని పట్టింపులు పెట్టుకొనుట. అనవసరమైన గలభా, ఆర్భాటము. —*vi.* అనవసరమైన గలభా చేయు.

Fuss'y, *a.* making a fuss, bustling, making more ado than necessary, అనావశ్యకముగా సద్దుచేసెడు.

Fust, *n.* స్తంభము, కంపు, బూజు.

Fus'tian, *n.* a coarse cloth, pompous, ముతకగుడ్డ, నిరర్థక ఆడంబరము.

Fus'ti-ga'tion, *n.* దుడ్డుకఱ్ఱతో కొట్టెడు శిక్ష.

Fust'y, *a.* stale smelling, బూజుపట్టిన, పాసిన, కంపుకొట్టెడు.

Fu'tile, *a.* useless, నిరర్థకమైన, పనికిమాలిన, వ్యర్థమైన.

Fu'til'ity, *n.* వ్యర్థత, నిరుపయోగము.

Fu'ture, *n.* భవిష్యత్కాలము. —*a.* ముందురాబోవు.

Fu'turist, *n.* సమకాలికులకునచ్చని, లేక సరిపడని కళాకౌశలము గలవాడు, భవిష్యత్కాలమునుగూర్చి యాశపెట్టుకొనినవాడు.

Fuzz, *n.* చిన్నచిన్న కణములు, దార

ములు, కరిగిపోయే వస్తువు, హరించి పోయే పదార్థము. -*vi.* పొగగా లేచి పోవు, దుమ్ముగా ఎగసిపోవు.

Fuzz'ball', *n.* ఒకవిధమైన కుక్క గొడుగు.

Fuzz'y, *a.* ఉంగరములు తిరిగిన, లేక మెత్తని.

Fy, *interj.* ఛీ.

Fyke, *n.* పెద్ద వల.

G

Gab, *n.* talk too much, వ్యర్థపు మాటలు మాట్లాడు, వ్యర్థముగా ప్రసంగించు.

Gab'ar-dine', *n.* ఒక విధమైన చొక్కాయి.

Gab'ber, *n.* babbler, వదరుబోతు.

Gab'ble, *n.* rapid talk with little or no meaning, mouth, నోరు, అర్థములేని ప్రలాపన, అధిక ప్రసంగము. —*vi.* అర్థములేని ప్రలాపన చేయు.

Gab'bler, *n.* prattler, వదరుబోతు.

Ga'ble, *n.* end of a triangular roof over a house, ఇంటి పార్శ్వమందలి కోణముగానుండు శిఖరము లేక కప్పు.

Gad, *vi.* move about restlessly, చికాకుతో తిరుగు, పనిలేక తిరుగు.

Gad'fly', *n.* జోరీగ.

Gaff, *n.* చేపలనుపట్టు గాలము,

Gaf'fer, *n.* ఊరిపెద్ద, ముసల తాత.

Gag, *n.* something put in mouth to silence a p నోరు బలవంతముగా మూ చుట, నోటిలో ఏదైన మాట్లాడకుండ చేయుట. — మాట్లాడకుండ జేయు.

Gage, *n.* pledge, mea కుదువ, పరిమాణము. —*vt.* చు, బద్ధునిచేయు.

Gai'ety, *n.* bright appear ఉల్లాసము, కులాసా.

Gai'ly, *adv.* happily, స ముగా, సొగసుగా.

Gain, *n.* profit, ఆదాయము, ము. — *vt.* గడించు, గె లాభముపొందు.

Gain-er, *n.* one who is pro winner, లాభమును పొందిన గెలిచినవాడు.

Gain'ful, *a.* profitable, మైన, ఆదాయముగల.

Gain'less, *a.* unprofitable, ములేని, నిరర్థకమైన.

Gain'say', *vt.* deny, contr కాదను, అబద్ధమని అడ్డుచెప్పు.

Gait, *n.* manner of wal గమనవైఖరి, నడచురీతి,

Gai'ter, *n.* బయట పని చేయునపుడు చీలమండలు మొదలు మోకాళ్ళ వరకు తొడుగుకొను తోలుకప్పు.

Ga'la, *n.* festival, పెద్దవిందు, పండుగ. —*a.* ఉత్సవకరమైన, ఆనందకరమైన.

Ga'la-day, *n.* a day of festivity, పండుగదినము, ఉత్సవదినము.

Gal'axy, *n.* milky way, నక్షత్రవీథి, అనంతమైన నక్షత్ర సమూహము.

Gale, *n.* strong wind, పెనుగాలి, ప్రచండ మారుతము.

Gal'iot, *n.* చిన్నఓడ.

Gall, *n.* bitter liquid made in the liver, bile, hate, పిత్తరసము, చేదు. ఈర్ష్య, పగ.

Gal'lant, *a.* brave, fine, stately, ధైర్యముగల, సాహసముగల, ఔదార్యముగల.—*a.* స్త్రీలయెడ గౌరవము చూపెడు.

Gal'lantry, *n.* ధైర్యము, శౌర్యము, స్త్రీలయెడ గౌరవము.

Gal'leon, *n.* ఒక విధమైన ఓడ.

Gal'lery, *n.* నాటకశాలలో కూర్చుండుటకు మెట్లుగా కట్టిన చోటు.

Gal'ley, *n.* tray set up for keeping the type, అచ్చు అక్షరములను కూర్చి అమర్చిపెట్టెడు చట్రము, ఒకవిధమైన ఓడ.

Galley-slave, *n.* ఓడలోనుంచబడిన ఖైదీ.

Gal'li-gas'kins, *n. pl.* ఇజారు.

Gall'ing, *a.* painful, మనస్సును నొప్పించెడు.

Gal'linule, *n.* నీరుకోడి.

Gall-nut, *n.* మాచికాయ.

Gal'lon, *n.* ద్రవములను కొలిచెడి ఒక కొలత.

Gal'lop, *n.* the fastest gait of a horse, గుఱ్ఱము మిక్కిలి వేగముగా తీసెడుదౌడు, పరుగు.—*vt.* దౌడు తీయించు, పరుగుపెట్టించు.

Gal'loway, *n.* గాలోవేయను దేశపు గుఱ్ఱము. [బము.

Gal'lows, *n.* ఉరిమ్రాను, ఉరికం

Gal'lstone, *n.* గోరోజనము.

Galore, *adv.* in abundance, సమృద్ధిగా, మిక్కుటముగా.

Gal'ly = Galley.



Gally.

Gal'van'ic, *a.* విద్యుచ్ఛక్తిసంబంధమైన.

Gal′van′ism, *n.* విద్యుచ్ఛక్తి.

Gal′vanize, *vt.* apply electric current, arouse suddenly, విద్యుచ్ఛక్తి నుపయోగించు, ఉత్సాహము పుట్టించు, శక్తికలిగించు.

Gam′ble, *vi.* play games of chance for money, జూదమాడు.

Gam′bler, *n.* one who gambles, జూదరి.

Gam′bling, *n.* జూదము.

Gam′bol, *vi.* run and jump about, గంతులువేయు, దుముకులాడు.

Game, *n.* play, sport, wild birds hunted, ఆట, క్రీడ, నవ్వించుట, యుక్తి, వేటాడిన పక్షుల గుంపు.

Game′cock, *n.* పందెపుకోడి.

Game′keep′er, *n.* వేటాడిన మృగాదులను పరులు చంపకుండ కాచియుండు కావలివాడు.

Game′some, *a.* full of play, sportive, ఆటలయందాసక్తిగల, ఉత్సాహముగల.

Game′ster, *n.* పైకమొడ్డి యాటలలో పాల్గొనువాడు, జూదరి.

Gam′ing, *n.* play, gambling, ఆట, జూదము.

Gam′mer, *n.* an old woman, అవ్వ, ముసలమ్మ.

Gam′mon, *n.* senseless t తెలివితక్కువ ప్రసంగము.

Gam′ut, *n.* the whole seri recognised musical సంగీతములో మంద్రమ హెచ్చుస్థాయి వఱకు గ ములు, సరళి.

Gan′der, *n.* మగబాతు.

Gang, *n.* పనిమనుష్యుల దొంగల గుంపు.

Gang′lion, *n.* a group nerve-cells forming a centre, మాంసగ్రంథి.

Gang′plank, *n.* moveable b between the ship and shore, రేవునుండి పడ తాత్కాలికపు వంతెన.

Gan′grene, *n.* the decay part of the body of pe or animals, శరీరములో మునుగాని బలమునుగాని జేయు పుండు.

Gangs′ter, *n.* దొంగలగుంపు పెద్ద.

Gang′way, *n.* a passage, ఎక్కుటకు దిగుటకు త్రోవ, మెట్లు.

Gan′ja, *n.* గంజాయి.

Gant′let = Gauntlet.

Gaol, *n.* prison, చెఱసాల.

Gaol′er, *n.* చెఱసాలాధికా

Gap, *n.* break or opening, ఖాళీ, సందు, మొఱ్ఱి, లోపము.

Gape, *vt.* open the mouth wide, నోరు తెఱచు, ఆవులించు. — *n.* wide opening, ఆవులింత.

Gap'er, *n.* ఆశపడి నోరు తెఱచు కొని యుండువాడు.

Ga'ping, *n.* yawning, ఆవులింత. —*a.* with the mouth open, yawning, నోరు తెఱచుకొని యున్న. [నుంచు చోటు.

Gar'age, (Fr.) *n.* మోటారుబండి

Garb', *n.* dress, costume, fashion, ఉడుపు, దుస్తు, వేషము, రీతి.

Gar'bage, *n.* scraps of food to be thrown away, బయటికి పారవేయదగిన ఆహార పదార్థముల చెత్త.

Gar'ble, *vt.* make unfair or misleading selections from writings etc., ఒక పుస్తకములో అక్రమ సవరణలుచేసి దాని విలువ చెడగొట్టు.

Garce, *n.* గరిసె.

Gar'den, *n.* తోట, తోపు, వనము. —*vi.* తోటవేయు, తోటలోని పనులుచేయు.

Gar'dener, *n.* one who lays out and manages a garden, తోటవాడు, తోటమాలి, తోటకాపు.

Gar'dening, *n.* horticulture, తోటపని, తోటవేయుట.

Gar'den-mold, }
Gar'den-mould, } *n.* తోటకు పనికివచ్చు మన్ను.

Gargan'tuan, *a.* పెద్ద, ఆడంబరముగల, దంభమైన.

Gar-garism, *n.* పుక్కిలించుమందు.

Gar'gle, *vi.* wash or rinse (the mouth or throat). పుక్కిలించు, గొంతుకడుగు, నోరుకడుగు. —*n.* a liquid preparation for washing the mouth or throat, పుక్కిలించెడు నీళ్లు, మందు, గండూషము.

Gar'goyle, *n.* మనుష్యునియొక్క పశువుయొక్క లేక విచిత్రజంతువుయొక్క శిలాప్రతిమతో అఖరగు నీటిపారుదల మార్గము.

Gar'ish, *a.* glaring, showy, కాంతిగల, దంభమైన.

Gar'land, *n.* హారము, దండ, మాల.

Gar'lic, *n.* వెల్లుల్లి, తెల్లఉల్లి.

Gar'ment, *n.* వస్త్రము, ఉడుపు.

Gar'ner, *n.* store-house for grain, ధాన్యపుకొట్టు, సామానుల గది.

Gar'net, *n.* deep red precious stone, కెంపువంటి వజ్రము.

Gar'nish, *vt.* అలంకరించు, శృంగారించు.—*n.* something laid

on or around a dish as a decoration, ఒక చిన్నపాత్ర చుట్టు అలంకారముకొఱకు వేయబడిన పూత.

Gar'nishment, } *n.* decoration,
Gar'niture, } శృంగారము, అలంకారము, నగ, సొమ్ము.

Gar'ret, *n.* మిద్దెమీది గది, అటుక.

Gar'ret-eer', *n.* one who lives in a garret, a poor author, మిద్దెపైన కాపురమున్నవాడు, బీదవాడైన గ్రంథకర్త.

Gar'rison, *n.* soldiers stationed in a fort, town etc. to defend it, కోటలో రక్షణార్థమున్న సైన్యము.

Garr'on, *n.* ఒకజాతి గుఱ్ఱము.

Gar'ru'lity, *n.* talkativeness, వదరుబోతుతనము. [బోతైన.

Gar'rulous, *a.* talkative, వదరు

Gar'ter, *n.* మేజోడు జారకుండ మోకాలిదగ్గర కట్టెడు నాడా, పెండారము, కాలికి కట్టుకొను బిరుదు.

Gas, *n.* vapour, వాయువు, పొగ.

Gascon-ade', *n.* bragging, బడాయి, డంబము చెప్పుకొనుట.

Gas'eous, *a.* aeriform, gassy, వాయురూపమైన.

Gash, *n.* a long deep cut or wound, లోతైన గాయము లేక పుండు.

Gashket, *n.* జండాత్రాడు.

Gas'kins, *n. pl.* ఇజారు, షరా

Gas-mask, *n.* tight coveri over the mouth and to prevent breathing poisonous gas, విషవాయు నాపుటకు ముఖముమీద వేసుకొ కప్పు.

Gasolene, } *n.* మోటారు
Gasoline, } లో ఉపయోగిం తేలిక చమురు.

Gasometer, *n.* నగరములోని యోగముకొఱకు వాయువును యుంచు యంత్రము.

Gasp, *n.* effort to catch breath with on open mou ఎగయూపిరిగా నుండుట, ఊపి యుటకును వదలుటకును కష్టపడు —*vi.* కష్టముగా ఊపిరిపీల్చు.

Gasp'ing, *n.* ఎగయూపిరి, కష్ట సము.

Gassy, *a.* full of gas, gaseo వాయుపూరితమైన, వాయుస్వ వముగల.

Gas'tric, *a.* of the stoma కడుపునకు సంబంధించిన, సంబంధమైన.

Gastrol'ogy, *n.* పాకశాస్త్ర

Gas'tronome', } *n.* one f
Gas-tron'omer, } of good ing or eating, epicure,

భరి, ఉదరపరాయణుడు, తన తిండినే చూచుకొనువాడు, తిండిపోతు.

Gas-tron′omy, *n.* epicurism, good-eating, or living, ఉదరసేవ, తిండియందేశ్రద్ధ, తిండిపోతుతనము.

Gate, *n.* సింహద్వారము, వాకిలి.

Gate′house, *n.* a house at a gate, a porter′s lodge, పెద్దద్వారము దగ్గఱిగది, పహరాయిల్లు.

Gate-keep′er, }
Gate-man, } *n.* porter, వాకిటి కావలివాడు.

Gate-way, *n.* gate, సింహద్వారము, తలవాకిలి, గవను, తోరణము.

Gath′er, *vt.* ప్రోగుచేయు, కుప్పచేయు, కూర్చు.

Gath′erer, *n.* కూడబెట్టువాడు, సంగ్రహించువాడు.

Gath′ering, *n.* గుంపు, సభ.

Gauche, *a.* నేర్పులేని, వికారమైన.

Gaud, *n.* trinket, నగ, ఆభరణము.

Gaud′ily, *adv.* showily, డంబముగా.

Gaud′iness, *n.* show, డంబము.

Gaud′y, *a.* cheap & showy, డాంబికమైన, బూటకమైన.

Gauge, *vt.* కొలుచు.—*n.* standard measure, instrument for measuring, కొలత, పరిమాణము, కొలుచుట కుపయోగించు సాధనము.

Gau′ger, *n.* కొలుచువాడు.

Gaunt, *a.* hollow-eyed and starved looking, చిక్కిపోయిన, ఎముకలు బయటపడిన.

Gaunt′let, *n.* an iron glove to cover the hand, హస్తకవచము.



Gauntlet.

Gauze, *n.* a very thin light cloth easily seen through, దోమతెరగుడ్డ, వలిపెము.

Gave, *pt.* of give, ఇచ్చితిని, ఇచ్చితివి, ఇచ్చెను, ఇచ్చితిమి, మొదలగునవి.

Gawk, *n.* కోకిలము, బుద్ధిహీనుడు.

Gawk′y, *a.* బుద్ధిలేని, మొద్దైన. —*n.* మూఢుడు, మందుడు.

Gay, *a.* happy, merry, ఉల్లాసమైన, విలాసమైన.

Gay′ety, *n.* ఉల్లాసము.

Gay′ly, *adv.* ఉల్లాసముగా, వేడుకగా.

Gaze, *vi.* ఉద్రేకముతో చూచు, అదేపనిగాచూచు, ఱెప్పలార్చక చూచు.—*n.* తేఱిచూచుట.

Ga-zelle′, *n.* ఒకజాతి జింక, లేడి.



Gazelle.

Ga-zette′, *n.* a newspaper, an official or government journal, వార్తాపత్రిక, ప్రభుత్వ ప్రకటనల పత్రిక, గజెటు.

Gazet-teer′, *n.* geographical dictionary, నానాదేశముల యొక్కయు ఊళ్ళయొక్కయు పేళ్ళను తెలియజేయు నిఘంటువు.

Gaz′ing-stock′, *n.* an object of gaze from scorn or curiosity, అందరిచేతను తిరస్కారముతో గాని వింతచేత గాని చూడబడునది.

Gear, *n.* ఒక యంత్రములో, లేక పడవలో గల సామగ్రి.

Gear′ing, *n.* the parts of a machinery by which movement is transferred, harness, gear, యంత్రముయొక్క నడకను మార్చుటకు ఉపయోగపడు ఒకానొక భాగము, గుఱ్ఱపు సామాను, యంత్రములోని భాగ



Gearing.

Geck′o, *n.* తొండ, ఊసరవెల్లి.

Geese, *n.pl.*of Goose, ఆడబాతు

Geisha, *n.* a Japanese singing and dancing girl, గెయి అనబడు జపానుదేశపు వేశ్య.

Gel′atin,
Gel′atine, } *n.* ముద్దగా వండి జంతుపదార్థము.

Gelat′inous, *a.* చిక్కగాను జిగటగానున్న.

Geld, *vt.* castrate, విత్తులు(వట్ట కొట్టు.

Geld′ing, *n.* castration, castrated animal, విత్తుల కొట్టుట, విత్తులు తీసిన జంతువు.

Gem, *n.* a precious stone, ర ము, మణి.

Gem′ini, *n. pl.* మిథునరాశి.

Gem′inous, *a.* జతయైన.

Gem-ma, *n.* మొగ్గ (ఒక

Digitized by ... Chennai and eGangotri

యందు పుట్టి స్వతంత్రముగా పెరిగెడిది.)

Gem'my, *a.* full of gems, bright, రత్నమయమైన, ప్రకాశమానమైన.

Gendar'me, *n.* సైనికుడు, భటుడు (ఫ్రాన్సుదేశమందలి భటుడు).

Gen'der, *n.* (వ్యాకరణములో) లింగము.

Gene-alog'ical, *a.* pert. to genealogy, వంశావళిని గుఱించిన.

Gene-al'ogist, *n.* one who traces genealogies, a tracer of pedigrees, వంశావళులను విచారించువాడు.

Gene-al'ogy, *n.* lineage, వంశము, వంశావళి, వంశవృక్షము.

Genera, *n. pl.* of Genus.

Gen'eral, *a.* of all, common, సాధారణమైన, వాడుకైన.

Gen'eralise, *vt.* & *vi.* అన్వయించి సూత్రించు.

Gen'eral-is'simo, *n.* commander-in-chief, సర్వసేనానాయకుడు.

Gener-al'ity, *n.* general quality, సమిష్టి, సర్వసామాన్యము.

Generali-za'tion, *n.* inference of a general principle from particulars, induction, సాధారణ ధర్మమును కనిపెట్టుట.

Gen'eralize, *vt.* & *vi.* make into a general statement, సాధారణ ధర్మమును కనిపెట్టు.

Gen'erally, *adv.* సర్వ సాధారణముగ.

Gen'eralship, *n.* commandership, command, సేనాధిపత్యము, యుద్ధము నడిపించుటయందు కౌశలము, నేర్పు.

Gen'erate, *vt.* produce, beget, cause to be, పుట్టించు, కలుగజేయు.

Gener-a'tion, *n.* the people born in the same period, తరము, పురుషాంతరము.

Gen'erative, *a.* generating, procreative, పుట్టించెడు, ఉత్పాదక శక్తిగల.

Gen'er-ator, *n.* he who, or that which begets, causes or produces, a person or thing that generates, ఉత్పత్తి చెయువాడు లేక చేయు వస్తువు.

Ge-ner'ic, }
Ge-ner'ical, } *a.* pert. to a genus or kind, general, సాధారణమైన, సామాన్యమైన, జాతియంతకు చెందెడు.

Ge-ner'ically, *adv.* సామాన్యముగా.

Gener-os'ity, *n.* being generous, unselfishness, ఔదా

ర్యము, దాతృత్వము, స్వార్థత్యాగము.

Gen'erous, *a.* ఔదార్యముగల, ధారాళమైన.

Gen'erously, *adv.* ఔదార్యముగా.

Gen'esis, *n.* origin, creation, సృష్టి, మూలము, ఉత్పత్తిక్రమము.

Gen'et, *n.* పునుగుపిల్లివంటి ఒక జంతువు, చిన్న గుఱ్ఱము.

Genetic, *a.* of or concerning origin and growth.

Ge-ne'va, *n.* వేంద్రమైన ఒకదినుసు సారాయి.

Gen'ial, *a.* smiling and pleasant, kindly, సుఖప్రదమైన, సంతోషకరమైన.

Geni-al'ity, *n.* warmth of disposition and manners, kindliness, సంతోషము, ఉల్లాసము, సరసత.

Gen'ially, *adv.* gayly, సంతోషముగా, ఉల్లాసముగా.

Genie, *n.* దేవత లేక దయ్యము.

Ge'nii, (జీనిఅయి), *n. pl.* of Genius, పిశాచములు, శక్తులు, భూతములు.

Genis'ta, *n.* పచ్చపువ్వులు పూచెడు చీపురు జాతి.

Gen'ital, *a.* pert. to generation, పుట్టుకకు సంబంధించిన.

Gen'itals, *n. pl.* the organs of generation, the se organs, the private pa ఉపస్థ, జననేంద్రియములు.

Gen'itive, *n.* షష్ఠీ విభక్తి ఉత్పత్తిని తెలిపెడు.

Gen'itor, *n.* పుట్టించువాడు, గించువాడు.

Gen'iture, *n.* ఉత్పత్తి.

Gen'ius, *n.* very great na power of mind, ప్రతిభ, కుశలత, ప్రతిభాశాలి, మేధా

Genre, *n.* kind, style of etc., కళాసంబంధమైన.

Gent, }
Gentleman, } *n.* పెద్దమనిషి, సుడు.

Gen-teel', *a.* polite, well-bre సరసమైన, మర్యాదగల.

Gen-tian, *n.* a root, చిరా అనెడు చేదుగానుండెడు ఒక దుంప, శిలాసత్తు కొయ్య.

Gen'tile, *n.* heathen, యూ దేశస్థుడును క్రైస్తవుడును కా వాడు.

Gen-til'ity, *n.* మర్యాద, ఆభిజాత్యము.

Gen'tle, *a.* mild, not ro నాజూకైన, సాధువైన, మర్యా గల.

Gen'tle-craft, *n.* చెప్పులుకు

Gen'tle-flock', }
Gen'tle-flocks, } *n. pl.* పె ష్యులు.

Gen'tleman-at-arms, *n.* రాజరక్షక దళమునకు చెందిన యోధుడు.

Gen'tle man-like', Gen'tlemanly, *a.* becoming a gentleman, courteous, మర్యాదయైన.

Gen'tleman usher, *n.* రాజదర్శనముచేయించు మధ్యవర్తియగు సేవకుడు.

Gen'tleness, *n.* mildness, శాంతము. సాధుత్వము, మృదుత్వము.

Gen'tle-sex, *n.* స్త్రీజాతి.

Gen'tle-woman, *n.* a woman of good family, మర్యాదగల స్త్రీ, కులీనురాలు.

Gen'tly, *adv.* సాధువుగా, మెల్లగా, శాంతముగా, నాజూకుగా, మృదువుగా.

Gentry, *n.* గొప్పవారు, ఘరానా మనుష్యులు.

Genu-flec'tion, Genu-flexion, *n.* మోకరించి దండము పెట్టుట.

Gen'uine, *a.* real, true, frank, నిజమైన, అకళంకమైన, మంచి, అచ్చపు.

Gen'uineness, *n.* శుద్ధత, మంచితనము, నిష్కళంకత్వము.

Ge'nus, *n.* kind, sort, class, జాతి, తరగతి, తెగ, గణము, వర్గము.

Geo-centre, *a.* with earth as centre, భూమి మధ్యగా నున్న.

Ge-og'rapher, *n.* person who knows much about geography, భూగోళ శాస్త్రజ్ఞుడు.

Ge-og'raphic, Ge-og'raphical, *a.* pert. to geography, భూగోళ శాస్త్ర సంబంధమైన.

Ge-og'raphically, *adv.* భూగోళ శాస్త్రయుక్తముగా. [ము.

Ge-og'raphy, *n.* భూగోళ శాస్త్ర

Geo-log'ical, *a.* pert. to Geology, భూగర్భశాస్త్రమునకు సం. న.

Geo-log-ically, *adv.* మృత్పాషాణాదివిమర్శక శాస్త్రయుక్తముగా.

Geol'ogist, *n.* one versed in geology, మృత్పాషాణాది విమర్శక శాస్త్రజ్ఞుడు.

Ge-ol'ogy, *n.* భూగర్భ శాస్త్రము.

Ge-om'eter, .*n.* geometrician, క్షేత్ర గణితజ్ఞుడు.

Ge'o-met'rical, *a.* క్షేత్ర గణిత సంబంధమైన. *Geometrical common ratio*=గుణోత్తరచయము, *Geometrical figure* = భూమిక క్షేత్రము, *Geometrical progression* = భూమితిశ్రేణి, *Geometrical staircase*=క్షేత్ర గణిత ప్రకారము కట్టబడిన మేడమెట్లు, *Geometrical plane* = క్షేత్రతలము.

Ge-ome-tri'cian, *n.* one skilled in geometry, క్షేత్ర గణితజ్ఞుడు.

Ge-om'etry, *n.* క్షేత్రగణితము, రేఖాగణితము.

Ge-orgette, *n.* a very thin silk crepe, మిక్కిలి సన్నని పట్టు వస్త్రము. [నము.

Germ, *n.* బీజము, అంకురము, విత్త

Ger'man, *a.* nearly related, దగ్గఱి సంబంధముగల, సన్నిహితపు. *Cousins german*=ఒక్కనిమను మలైన దాయాదులు.

Ger'mane', *a.* closely allied, relevant, సన్నిహితమైన, సంబంధించిన.

Germicidal, *a.* క్రిమినాశనమైన.

Ger'micide, *n.* something that kills germs, బీజములను చంపునది, అంకురములను నశింపజేయునది.

Ger'minal, *a.* of the earliest stage of development, అంకురదశకు సంబంధించిన.

Ger'minate, *vi.* అంకురించు, మొలకెత్తు.

Ger'mi-na'tion, *n.* sprouting, shooting, మొలకెత్తుట, చిగురుపట్టుట.

Germ-ina'tive, *a.* చిగురుపట్టించెడు, మొలకయెత్తించెడు.

Ger'und, *n.* (వ్యాక) తుమున్నర్థకము. *Gerund-grinder* = బోధకుడు, ఉపాధ్యాయుడు, శిక్షకుడు.

Ge-run'dial, *a.* (వ్యాక) తుము

మునకు సంబంధించిన. Inf

Gerundial=తుమున్నర్థక

త్మకమైన సంజ్ఞ.

Ges-ta'tion, *n.* pregnancy,

ము ధరించి యుండుట.

Ges-tic'ulate, *vi.* make

tions to show ideas and

lings, మనస్సులోని

అభినయముతో వెలిబుచ్చు.

Ges-tic'u-lation, *n.* ma

gestures, a gesture. అ

ము, తలను చేతులను త్రి

సంజ్ఞ.

Ges'ture, *n.* any action

effects or to impress oth

ఇతరుల మనస్సు కెక్కునట్లు

టలో చేసెడి అభినయము,

Get, *vt.* obtain, పొందు.

సంపాదించు. —*vi.* become,

పడు.

Get-at-able, *a.* సులభముగా

దగిన.

Get-up, *n.* వేషము.

Get'ting, *n.* సంపాదనము,

Gew'gaw', *n.* bauble,

కపు ఆభరణము.

Geyser, *n.* a hot spring,

ముగా నేర్పడిన వేడినీటి

Ghast'liness, *n.*

భయంకరత్వము, వికారము.

Ghast'ly, *a.* a horrible, like a dead person or ghost, భయంకరమైన, మృత్యుప్రాయమైన.

Ghaut *n.* a range of mountains, a pass through a mountain, wharf, కొండల వరుస, కనుమ, కొండల నడిమి త్రోవ, ఘట్టము, ఏటిరేవు, మెట్లు.

Ghee, *n.* clarified butter, నెయ్యి.

Gherkin, *n.* ఊరవేసిన బుడమకాయ,

Ghost, *n.* భూతము, దయ్యము, పిశాచము.

Ghos'tliness, *n.* పిశాచత్వము.

Ghost'ly, *a.* spectral, పిశాచసంబంధమైన, భూతమునకు సంబంధించిన, దయ్యమువంటి.

Ghoul, *n.* a horrible demon that feeds on corpses, శవభోజనముచేయు పిశాచము, పిశాచమువంటి మనిషి.

Giant, *n.* huge figure, a man of great power or size, రాక్షసుడు.—*a.* పెద్దదైన, రాక్షసమైన.

Gi'antess, *n.* a female giant, రక్కసి. రాక్షసి.

Gib'ber, *n.* కోతులువేయు కేకలు.-*vi.* అర్థముకాకుండ గబగబ మాట్లాడు.

Gib'berish, *n.* meaningless words or jargon, వికారమైన మాటలు, అర్థములేని మాటలు.

Gib'bet, *n.* a kind of gallows, ఉరిమ్రాను. --*vt.* hang, ఉరిదీయు.

Gib'bous, *a.* convex, గుబ్బగానున్న, ఉబ్బెత్తుగానున్న.

Gibe, *vt.* & *vi.* jeer, scoff, ఎగతాళిచేయు, వెక్కిరించు.

Gi'ber, *n.* పరిహాసప్రియుడు.

Gid'diness, *n.* తలత్రిప్పు, వికారము.

Gid'dy, *a.* తలతిరిగెడు, మైకమెత్తిన.

Gid'dy-head, *n.* వివేకములేనివాడు.

Gift, *n.* బహుమానము, వరము, సహజశక్తి.

Gift'ed, *a.* very able, having special ability, మిక్కిలి సమర్థతగల, మిక్కిలి ప్రతిభగల.

Gig, *n.* ఒంటిగుఱ్ఱపుబండి, చిన్నపడవ, బొంగరము.

Gi-gan'tic, *a.* huge, బ్రహ్మాండమైన, రాక్షసమైన.

Gig'gle, *n.* a silly or undignified laugh, నవ్వు. —*vi.* ఎగతాళిగా నవ్వు.

Gild, *vt.* make a thing look bright and pleasing, బంగారము మలాముచేయు, కాంతికలిగించు, మెఱుగుపెట్టు.

Gilded, *a.* బంగారు మలాముచేయబడిన. *Gilded chamber*=పార్ల

మెంటునందలి ప్రభువుల సభ. *Gilded spurs* = వీరత్వమున కొసగబడు పతకము. *Gilded youth* = ధనికుడును నాగరికుడును నగు యౌవనుడు.

Gild′er, *n.* one who gilds articles, మలాముచేయువాడు.

Gild′ing, ⎫ *n.* పూత, మలాము
Gilt, ⎭ వేయుట.

Gill, *n.* a part of the body arranged for breathing in water, నీటిలోపల గాలి పీల్చుకొను శక్తిగల శరీరములోని ఒకభాగము.

Gim′bal, *n.* ఓడయందుంచు కంపాసు మొదలగునవి, వానిని ఓడయాడినను కదలకుండ ఉంచు సాధనము.

Gim′crack, *n.* a showy useless trifle, toy, పైకి చక్కగా అగుపడినను పనికిమాలినవస్తువు, ఆటవస్తువు.

Gim′let, *n.* రంధ్రముచేయుట కుపయోగపడెడి వస్తువు, బరమా.

Gin, *n.* strong alcoholic drink, a machine for separating seeds from cotton, మత్తును కలిగించెడు తీవ్రతగల ఒక పానీయము, ప్రత్తి రాట్నము.—*vt.* ప్రత్తి రాట్నముమీద విత్తనములు వేఱుచేయు.

Gin′ger, *n.* అల్లము, శొంఠి, మామిడి అల్లము.

Gin′ger-bread, *n.* అల్ల ఒకవిధమైన మిఠాయి.

Gin′gerly, *adv.* జాగ్రత్త పడుచు, నెమ్మదిగా, రుచి

Ging′ham, *n.* ఒకదినుసుగుడ్డ,

Gin′gily, *a.* నువ్వుల సంబం నువ్వులనుండి తీసిన.

Gin′gily-oil, *n.* నువ్వుల

Gin′seng, *n.* ఒకదినుసు చీనా మూలిక,

Gip′sy, *n.* చెంచువాడు, వాడు, కోయవాడు.

Gi-raffe, *n.* Camelopard, వలె పొడుగైన మెడగలిగి గల సాధువైన జంతువు.



Giraffe.

Gird, *vt.* put a belt ar నడుమునకు పట్టాకట్టు, బిగించికట్టు, దట్టీచుట్టు.

Gird′er, *n.* main supp beam, బారుదూలము.

Gir′dle, *n.* belt, waist band, నడికట్టు, కాసెకోక. —*vt.* చుట్టుకొనియుండు, చుట్టు.

Girl, *n.* బాలిక, పిల్ల, పడుచు, కన్య.

Girl-guides, *n.* organisation for girls that seek to develop health, character etc. for service, ప్రజాసేవకై ఆడపిల్లలను తరిఫియతు చేసెడి సంఘ.

Girl′hood, *n.* కన్యాత్వము.

Girl′ish, *a.* befitting a girl, ఆడబిడ్డకు తగిన, ఆడపిల్ల వంటి.

Girt, *pt.* & *pp.* of Gird. —*vt.* encircle, చుట్టునుకట్టు, చుట్టుకొను.

Girth, *n.* the measure round anything, చుట్టుకొలత, చెట్టుమొదలి చుట్టుకొలత.

Gist, *n.* essential point, real point, సారాంశము.

Give, *vt.* ఇచ్చు, అర్పించు, చెల్లించు, బహిరంగముచేయు.

Give-away, *vt.* బహుమానముగా ఇచ్చివేయు, reveal, బహిరంగపఱచు, వెల్లడిచెయు, betray, మోసగించు.

Give-back, *vt.* return, వాపసు ఇచ్చు.

Give-in, *vt.* లొంగిపోవు, సమ్మతించు.

Giv′en, *a.* ఇవ్వబడిన.

Give-out, *vt.* send out, distribute, పంపివేయు, పంచిపెట్టు.

Giv′er, *n.* donor, bestower, grantor, దాత, ఇచ్చువాడు.

Give-up, *vt.* విడిచిపెట్టు.

Giv′ing, *n.* ఇచ్చుట.

Giz′zard, *n.* పక్షియొక్క కడుపులోనుండు రాతిసంచి.

Glabrous, *a.* smooth skinned, రోమములేకుండ నున్నగానున్న.

Gla′cial, *a.* icy, of ice, మంచుసంబంధమైన.

Gla-cier, *n.* a large mass of snow, పెద్ద మంచు దిబ్బ.



Glacier.

Gla′cis, *n.* an easy slope of earth in front of a fortification, కోటగోడను ఆనుకొని ఏటవాలుగానుండు బయలు.

Glad, *a.* సంతోషముగల, ఆనందకరమైన.

Glad′den, *vt.* make glad, సంతోషపెట్టు.

Glade, *n.* a little space in a wood or forest, అడవిలో ఒక చిన్న కాళీస్థలము.

Glad'i-a'tor, *n.* జెట్టి, మల్లుడు, sword-player, కత్తిసాముచేయువాడు.

Glad'ly, *adv.* joyfully, cheerfully, సంతోషముగా, ఆనందముగా.

Glad'ness, *n.* సంతోషము, ఆనందము.

Glad'some, *a.* glad, joyful, సంతోషకరమైన, ఆనందకరమైన.

Glair', *n.* అండశుక్లము.

Glair'y, *a.* గ్రుడ్డులోని తెల్లనిసొన సంబంధమైన.

Gla-morous, *a.* fascinating, charming, ఆకర్షణీయమైన, ఇంద్రజాలికమైన.

Gla-mour, *n.* magic, alarm, ఇంద్రజాలము, కనుకట్టు.

Glance, *n.* ఓరచూపు, వేగముగల చూపు.—*vi.* వేగముగాచూచు.

Glan'cing, *a.* చూచెడు.

Glan'cingly, *adv.* చూచునట్లుగా.

Gland, *n.* an organ in the body that makes and gives out some substance, శరీరములో ఒకానొక పదార్థమును తయారుచేసెడు తిత్తి, విషతిత్తి, మాంసగ్రంథి, కాయ.

Glanders, *n.* గుఱ్ఱములక
క్రిందవాచి ముక్కులవెంట
దచ్చు ఘాతుకమైన అంటు

Glan'dular, } *a.* గ్రం
Glan'dulous, } సంబంధమై

Glare, *n.* a strong unple
light, కండ్లు మిఱుమిట్లు గొ
నట్లు ధగధగలాడు కాంతి,
ప్రకాశము.

Glar'ing, *a.* very bright,
seen, మిక్కిలి ప్రకాశమై
శముగా కనిపించెడి.

Glar'ingly, *adv.* dazzl
ప్రత్యక్షముగా, సుస్పష్టముగా

Glar'ingness, *n.* దేదీప్య
కండ్లుచెదరెడు ప్రకాశత్వ

Glass, *n.* looking glass, అ
గాజు, గాజుగిన్నె, చూపుట

Glass-blower, *n.* గాజుపని

Glass-cutter, *n.* అద్దము
వాడు.

Glasses, *n.* spectacles, సు
ములు.

Glass-grind'er, *n.* గాజు
పట్టువాడు.

Glass-painting, *n.* గాజుపై
చిత్రములు వేయుట.

Glass-paper, *n.* sand p
ఇసుక కాగితము.

Glass-ware, *n.* glass ar
గాజుసామాను.

Glass-work, *n.* గాజుపని.

Glas'sy, *a.* made of glass, resembling glass, గాజుతో చేసిన, గాజువంటి, తళతళలాడెడు.

Glau'ber's-salt, *n.* sulphate of soda, సోడా సల్ఫేటు.

Glauco'ma, *n.* a kind of eye-disease, ఒకవిధమైన దృష్టిదోష రోగము.

Glaze, *vt.* మెఱుగుపెట్టు, నునుపు చేయు, అద్దము చేయు.—*n.* మెఱుగు, నునుపు.

Gla'zier, *n.* గాజుపనివాడు.

Gleam, *n.* a flash or beam of light, కాంతి, కిరణము, మెఱుపు, ప్రకాశము.—*vi.* మెఱయు, ప్రకాశించు.

Gleaming, *a.* glittering, తళుక్కుమని మెఱసెడు. [సెడు.

Gleam'y, *a.* తళుక్కుమనెడు, మెఱ

Glean, *vt.* gather little by little, కొంచెము కొంచెముగా కూడబెట్టు, ప్రోగుచేయు, చేర్చు, ఏర్చు, శేక ఏరు.

Glean'er, *n.* one who gathers or picks out, కూడదీయువాడు, ధాన్యపుగింజలు ఏఱుకొనువాడు.

Glean'ing, *n.* కూడదీయుట, పంట కోతయైన తరువాత పడియుండు ధాన్యమును ఏఱుకొనుట, కూడదీసినది.

Glebe, *n.* turf, the land belonging to a parish church, పసిరికబయలు, గుడిమాన్యము.

Glee, *n.* joy, delight, ఉల్లాసము, ఆనందము, సంబరము.

Gleeful, *a.* merry, joyous, ఉల్లాసకరమైన, సంతోషకరమైన.

Gleet, *n.* ప్రమేహము, తెలుపు.

Glen, *n.* a small narrow valley, కొండకోన.

Glib, *a.* speaking too smoothly and easily to be sincere, సులభముగాజారెడు మాటలాడెడు, ఏదో ఒకటి వాగెడు, వేగముగా మాట్లాడెడు.

Glib'ly, *adv.* fluently, వేగముగా.

Glib'ness, *n.* fluency, త్వరితముగా మాట్లాడెడు లక్షణము.

Glide, *vi.* move along smoothly, జారు, జరుగు, నున్నని పలకపై జారు, గాలిలోనుండి క్రిందికి మెల్లగా దిగు.—*n.* జారుట, జరుగుట.

Glider, *n.* aeroplane without motor, ఇంజనులేని విమానము.

Glim, *vt.* దీపమార్పు.

Glim'mer, *vi.* twinkle, మిణుకు మిణుకుమను, కొద్దిప్రకాశమిచ్చు.

Glim'mering, *n.* మిణుకు, కొద్ది కాంతి.

Glimpse, *n.* a very brief view, passing view, క్షణమాత్రములో

కనబడి కనబడని దర్శనము, తొందరలో అదృశ్యమయ్యెడు దర్శనము.

Glint, *n.* gleam, flash, కాంతి ప్రవాహము, మెఱుపు.

Glissade′, *n.* పర్వతారోహణము చేయుట.—*vi.* మంచు కొండ ప్రక్కలమీద జారు.

Glis′ten, *vi.* sparkle, glitter, shine, నిగనిగలాడు, మెఱయు.

Glistening, *a.* shining, gleaming, మెఱసెడు, నిగనిగలాడెడు.

Glis′ter, *vi.* glisten, మెఱయు, ప్రకాశించు.—*n.* glitter, మెఱయుట, కాంతి, తళుకు.

Glis′tering, *a.* glittering, ప్రకాశించెడు, మెఱసెడు.

Glitter, *vi.* మెఱయు, ప్రకాశించు, తళుకు తళుకుమను.—*n.* మెఱుపు, తళుకు.

Glit′tering, *a.* glistering, మెఱసెడు, తళతళలాడెడు.

Gloaming, *n.* evening twilight, సంధ్యారాగము.

Gloat, *vi.* gaze or think about intently, ఆశతో చూచి తృప్తిపడు, సంతోషపడు, తలచుకొని ఆనందించు.

Globe, *n.* anything like a football, బంతివలె గుండ్రముగా నుండునది, గోళము, ఉండ, భూగోళము.

Glob′ular, *a.* గోళాకార
డ్రని, భూగోళసంబంధమైన,

Glob′ule, *n.* a little gl
little pill or pellet,
గోళము, లేక ఉండ, మాత్ర

Glom′erate, *vi.* ఉండగా
ముద్ద అయ్యెడు.

Glom′eration, *n.* gath
into a ball, ముద్దయగుట.

Gloom, *n.* darkness, dim
చీకటి, మబ్బు, మనోవ్యాకు

Gloom′iness, *n.* dark
sadness, చీకటి, వ్యసనము.

Gloom′y, *a.* sad, melanch
విచారకరమైన, మనోవ్యాకుల

Glo′rifi-cation, *n.* glorify
శ్లాఘనము, స్తవము.

Glo′rify, *vt.* praise,
extol, adore, స్తుతించు,
చేయు, మహిమను దెలుపు.

Glo′rious, *a.* beautiful,
మహిమగల, దివ్యమైన, ఘన

Glo′ry, *n.* great praise
honour, ప్రఖ్యాతి,
స్తవము, శోభ, తేజస్సు.

Gloss, *n.* smooth shiny
face, surface that co
wrong underneath,
గు, ప్రకాశము, లోపల
దోషమును కప్పి పెట్టెడి ప్ర
—*vt.* తప్పును కప్పిపుచ్చు

Glos'sary, *n.* list of hard words with explanations, క్లిష్టపదముల కర్థములు తెలిపెడు నిఘంటువు.

Glos'siness, *n.* నిగనిగలాడెడు లక్షణము.

Glos'sy, *a.* smooth and shining, నిగనిగలాడెడు, నునుపును మెఱుపును గల.

Glot'tis, *n.* ఉపజిహ్వ.

Glove, *n.* a covering for the hand, చేతి తొడుగు.

Glove-money, *n.* నజరానా.

Glov'er, *n.* a maker and seller of gloves, చేతి మేజోళ్లు చేసి అమ్మువాడు.

Glow, *vi.* కాలి ప్రకాశించు, వెలుగు, మండు. —*n.* shining heat, మంట, ప్రకాశము, ఉత్సాహము.

Glow'er, *vi.* give a fierce angry look, ఆగ్రహావేశమున భయంకరముగా చూచు.

Glow'ing, *a.* shining, వెలుగుచున్న, ప్రకాశమానమైన.

Glow-worm, *n.* మిణుగురు పురుగు.

Gloze, *vt.* & *vi.* పొగడు, స్తుతించు.

Glucose, *n.* పండ్లనుండియు వృక్షములనుండియు తయారైన చక్కెర.

Glue, *n.* బంక, సరేసు.

Glu'ey, *a.* glutinous, జిగటగానున్న.

Glum, *a.* చిన్నబుచ్చుకొనిన, మూతి ముడుచుకొనిన.

Glut, *vt.* నింపు, మ్రింగు. —*n.* వెక్కసము, ఎక్కువ.

Glutinous, *a.* gluey, జిగటగా నున్న.

Glut'ton, *n.* తిండిపోతు, వెక్కసముగా భుజించువాడు.

Glut'tonous, *a.* వెక్కసముగా భుజించెడు, తిండిపోతైన.

Glut'tony, *n.* excessive eating, తిండిపోతుదనము, కుక్షింభరిత్వము.

Gly'cerine, *n.* కొవ్వునుండి చమురు నుండి తయారుచేసెడి తియ్యని పదార్థము.

Gnarl', *vt.* గుఱ్ఱుమని ధ్వనిచేయు.

Gnarled, *a.* twisted, rugged, మెలిపెట్టిన, ముడిక.

Gnash, *vt.* పండ్లు పటపటమని కొఱుకు.

Gnat, *n.* మశకము, చీకటీగ.

Gnaw, *vt.* కొఱుకు, కొంచెము కొంచెముగా తిను.

Gnu, *n.* ఆఫ్రికాదేశపు జింక.

Go, *vi.* పోవు, వెళ్లు, నడచు, చేరు, సాగు, చెల్లు, జరుగు.



Gnu.

Go-about, *vi.* చుట్టును లేక సవిూపమున తిరుగు, ప్రయత్నించు.

Goad, *n.* అంకుశము, ఎడ్లనుతోలు ముల్లుకఱ్ఱ, ములుకోల.—*vt.* urge, incite, stimulate, ములుకోలతో పొడుచు, ప్రేరేపించు, ప్రోత్సాహపరచు.

Go'ahead, (*collo*) *a.* అతి త్వరపడెడు, మిక్కిలి దుడుకైన.

Goal, *n.* destination, end, aim, purpose, గమ్యస్థానము, పందెపు గుఱుతు, అంతము, ఉద్దేశము, ఆశయము.

Goar, *n.*=Gore.

Goat, *n.* మేక.

Goat-herd, *n.* మేకలను కాచువాడు.

Goat'ish, *a.* మేకవంటి.

Goat-suck'er, *n.* ఆసకప్పెరగాడు అను ఒక పక్షి.

Gobble, *vt.* eat fast and greedily, ఆత్రముగాతిను, మింగు.

Go'-between', *n.* intermediary, మధ్యస్థుడు, డాఫరు.

Gob'let, *n.* drinking glass, గిన్నె, లోటా.

Gob'lin, *n.* mischievous ugly demon, దయ్యము, పిశాచము.

Go'-cart', *n.* బిడ్డలను కూర్చొనపెట్టి చేతితో నెట్టెడి బండి.

God, *n.* దేవుడు.

God'-child', *n.* ధర్మశా
ప్రకారము జ్ఞానస్నాన
శిశువు.

God'-daughter', *n.* ధర్మశా
మీయబడిన ఆడపిల్ల.

God'dess, *n.* దేవి, అమ్మవారు,
దేవత.

God'fa'ther', *n.* man who ta
vow for a child when
baptised, (క్రై)స్తవమత
జ్ఞానపిత, ధర్మపిత.

God forsaken, *a.* dismal,
కులత కలిగించెడు, నిరాశకర

God'head,
God'hood, } *n.* divinity, di
nature or essen
దైవత్వము.

God'less, *a.* impious, wick
దేవుని నమ్మని, పాపిష్ఠి, దుష్ట,

God'like', *a.* divine, దైవ
థమైన, దేవునివంటి, దైవ
మైన.

God'liness, *n.* piety, దైవ
ధర్మాసక్తి.

God'ly, *a.* pious, devout,
భక్తిగల, ధర్మపరాయణుడైన
adv. piously, భక్తిగా,
బుద్ధితో.

Go-down', *n.* గిడ్డంగి, సరకుల

God'send', *n.* boon, వరము,

God'ship, *n.* divinity, దేవ

God'speed', *n.* జయము,

God'ward, *adv.* దేవునిగూర్చి, ఈశ్వరునియెడల.

God'wit, *n.* నేలనెమలి.

Gof'fer, *vt.* to plate or flute, కాల్చిన ఇనుపయంత్రముతో వంగునట్లు చేయు.

Gof'fering, *n.* కాల్చిన ఇనుపయంత్రముతో వంగునట్లుచేయుట.

Gog-gle, *vt.* కనుగ్రుడ్లు త్రిప్పు.

Gog'gle-eyed, *a.* వికారమైన కనుగ్రుడ్లుగల.

Gog-gles, *n.* చలువ సులోచనములు.

Gog'let, *n.* gurglet, కూజా.

Go'ing, *n.* పోవుట, గమనము, నడక, గతి.

Goi'tre, *n.* bronchocele, గొంతు మీద నయ్యేడు కాయ.

Gold, *n.* బంగారము, ధనము, ఐశ్వర్యము, పసుపురంగు,

Gold'beat'er, *n.* కుందనపు రేకు కొట్టువాడు.

Gold'dust, *n.* బంగారుపొడి.

Gold'en, *a.* బంగారుతోచేసిన, బంగారువంటి, శ్రేష్ఠమైన.

Goldfinch', *n.* బంగారుపిచ్చుక.

Gold'lace, *n.* బంగారు సరిగె లేక జలతారు.

Gold-leaf, *n.* బంగారు రేకు.

Gold proof, *a.* proof against bribery, ధనమునకు లేక లంచేములకు లోబడని.

Gold-smith, *n.* బంగారు పనివాడు, కంసాలి.

Gold-thread, *n.* బంగారుదారము, జలతారు, జరీ.

Gold-washer, *n.* బూడిదకడిగి బంగారము తీయువాడు.

Gold-wire, *n.* బంగారుతీగె.

Golf, *n.* కఱ్ఱలతో బంతినికొట్టు ఒకతరహా ఆట.

Golfer, *n.* కఱ్ఱతో తట్టెడు బంతి ఆట ఆడువాడు.

Golfing, *n.* కఱ్ఱతో తట్టెడు బంతి ఆట ఆడుట.

Golliwog, *n.* బిడ్డలాడుకొను పెద్ద కృష్ణవిగ్రహము, నల్లనిబొమ్మ.

Goloshes, *n.* రబ్బరుబూటు.

Gon'dola, *n.* ఒకవిధమైన పడవ.



Gondola.

Gon'dolier, *n.* పడవత్రోయువాడు.

Gong, *n.* జేగంట, పెద్దగంట.

Gon'or-rhoe'a, *n.* clap, సెగసంకటము, తెలుపుసెగ.

Good, *a.* moral, virtuous, clever, skilful, మంచి, బాగైన, మెచ్చదగిన. యుక్తమైన, నీతిగల, సన్మార్గముగల, ఉపయుక్తమైన.

—*n*. మంచి, బాగు, మేలు, ఉపకారము. లాభము. For good, *adv*. for ever, finally, permanently, అఖరుగా, ఎప్పటికైన, ఖాయముగా. Make-good, *vt*. make up for, pay for, నష్టము కట్టియిచ్చు, పూడ్చు.

Good'-breed'ing, *n*. మర్యాదయైన నడవడి, నాగరికత, సౌశీల్యము.

Good'by, } Good'bye, } *n*. & *interj*. farewell, సెలవు పుచ్చుకొనుట. [పొందిన దినము.

Good-Friday, *n*. క్రీస్తు మరణము

Good'-hu'mored, *a*. good tempered, of a cheerful spirit, ఉల్లాసమైన, సుస్వభావముగల.

Good'-hu'moredly, *adv*. cheerfully, ఉల్లాసముగా, సంతోషముగా.

Good-look'ing, *a*. అందమైన, చక్కనైన, చూచుటకింపైన.

Good'ly, *a*. pleasant, comely, large, ఇంపైన, అందమైన, సుందరమైన, పెద్ద, అధికమైన.

Good'man, *n*. the master of a house, ఇంటిపెద్ద, యజమానుడు.

Good'na'tured, *a*. pleasant, kindly, cheerful, మనోహరమైన, దయగల, సౌమ్యమైన.

Good'ness, *n*. virtue, kindness, benevolence, మంచితనము, దయ.

Goods, *n*. సరకులు.

Good-speed, *n*. (God-sp good success, good జయము, సఫలము.

Good-tem'pered, *a*. easy to along with, agreeable, స్వభావముగల, సత్సాంగ గల, ఒప్పిదమైన.

Good-wife', *n*. the mistre a house, ఇంటియామె,

Good-will, *n*. kindly fee friendly attitude, దయా మిత్రత్వము, ప్రీతి, ఇష్టము.

Goose, *n*. పెద్దబాతు, fool person, వెఱ్ఱిమొగము.

Goose'ber'ry, *n*. సీమలో ఒక పండు, వెఱ్ఱివాడు. [

Goose-quill, *n*. బాతు

Goose-skin, *n*. the rough of skin produced by fear etc., ఒడలి గగురుపాటు

Gor'dian, *a*. కఠినసమస్య చిక్కుగానున్న, *Gordian kn* చిక్కైనసమస్య.

Gore, *n*. thick blood, నెత్తురు. —*vt*. కొమ్ము పొడుచు, కుమ్ము.

Gorge, *n*. deep narrow va లోతైన కొండదారి, గొ కంఠము. —*vt*. గొంతుదాక మ్రింగు.

Gor'geous, *a.* splendid, దివ్యమైన, మిక్కిలి శోభాయమానమైన, అతిలోకసుందరమైన.

Gor'geously, *adv.* అతి శోభగా.

Gor'geousness, *n.* అతిశోభత్వము.

Gor-get, *n.* neck plate, a piece of armour for the neck, కంఠకవచము.



Gorget.

Gorgon, *n.* సర్వకేశి అను రాక్షసి.

Gorilla, *n.* అడవిమనుష్యుడు, పెద్దకోతి.

Gor'mand, *n.* భోజనప్రియుడు.

Gor'mander, *n.* glutton, తిండిపోతు.

Gor'mandise, } *vt.* eat voraciously, అతిగా భక్షించు.
Gor'mandize, }

Gorse, *n.* గోరంటపొద.

Gor'y, *a.* covered with gore, పేరుకొనిన నెత్తుటితో కప్పబడిన.

Gos'hawk, *n.* సాళువము, పెద్దడేగ.

Gos'ling, *n.* a young goose, బాతుపిల్ల.

Gos'pel, *n.* teachings of Jesus Christ and the apostles, ఏసుక్రీస్తు ఉపదేశములు, శుభవార్త, సత్యవాక్కు.

Gos'samer, *n.* a kind of fine cobweb floating in the air, కొన్నికాలములందు గాలిలో తేలుచుండెడు సాలెపురుగు పట్టువంటి పోర.

Gos'sip, *n.* idle talk, లోకాభిరామాయణము.

Got, *pt.* & *p.p.* of Get.

Goth, *n.* బాల్టిక్కు సముద్రతీరము యొక్క దక్షిణభాగమున నివాసమేర్పరచుకొనిన ప్రాచీనకాలపు యూరపు ప్రాంతపువాడు.

Gothic, *a.* అనాగరికమైన.

Got'ten, *p.p.* of Get.

Gouge, *n.* a chisel with a curved blade, వంపుగోరు ఉలి.

Gourd, *n.* సొరకాయ.

Gout, *n.* వాతరోగము, వాయువునొప్పుల రోగము, కీళ్ళవాతము.

Goutiness, *n.* వాతరోగలక్షణము.

Gout'y, *a.* affected with gout, వాతరోగముగల.

Gov'ern, *vt.* rule, control, manage, ఏలు, పరిపాలించు, నడిపించు, అదుపులోనుంచు, (వ్యాకరణములో) కర్మను ఆకాంక్షించు.

Gove'rnable, *a.* పరిపాలింపదగిన.

Governance, *n.* పరిపాలన, ఏలుబడి, అధికారముచేయుట.

Gov'erness, *n.* ఉపాధ్యాయురాలు, పరిపాలకురాలు.

Gov'erning, *a.* ruling, prevailing, పరిపాలించెడు, అధికారము చేసెడు, ప్రబలమైయున్న.

Gov'ernment, *n.* దొరతనము, ప్రభుత్వము.

Gov'ern-men-tal, *a.* pert. to government, ప్రభుత్వమునకు సంబంధించిన.

Gov'ernor, *n.* ruler, tutor, guardian, ఏలువాడు, అధిపతి, ఉపాధ్యాయుడు, సంరక్షకుడు. *Provincial Governor*= రాష్ట్రపాలకుడు.

Gov'ernor-general, *n.* రాజప్రతినిధి.

Gov'ernorship, *n.* రాష్ట్రపాలకోద్యోగత్వము.

Gown, *n.* గౌను, నిలువుటంగి.

Gown'man, } *n.* one whose
Gowns'man, } professional habit is a gown, కొన్ని స్థానములకు చిహ్నమైన అంగివేసుకొనువాడు.

Grab, *n.* పటకారు. —*vt.* take by force, snatch, త్వరగా పట్టుకొను, బలవంతముగా తీసుకొను.

Grab'ble, *vi.* grope, ప్రాకులాడు, తడవుకొను.

Grace, *n.* కృప, కటాక్షము, సౌమ్యత, సరసత, సొగసు. —*vt.* రించు, గొప్పపఱచు,

Grace'ful, *a.* full of beautiful, సరసమైన, అందమైన.

Grace'fully, *adv.* సౌమ్యముగా.

Grace'less, *a.* void of deprived, corrupt, కాని, సరసముకాని, చెడిన, కటాక్షములేని.

Gra'cious, *a.* pleasant kindly, (బీదలయెడల) మయమైన, దయగల.

Gra'ciously, *adv.* కటాక్షముతో.

Gra'ciousness, *n.* శృంగారలక్షణము,

Gra-da'tion, *n.* arrange by grades (steps by or by stages) క్రమము, మెట్టు.

Gra-da'tional, *a.* వరుసగల, మైన.

Grade, *n.* step, a class school, degree in rank, తరగతి, అంతరము, —*vt.* తరగతివారీగా అంతరమున నుంచు.

Gra'dient, *n.* దిగుడు,

Grad'ual, *a.* little by

క్రమక్రమమైన, కొంచెము కొంచె [మెల్ల మెల్లగా.
మైన.

Grad'ually, *adv.* కొంతకొంతగా,

Grad'uate, *n.* person who has taken a degree at a university, కళాశాలలో పట్టముపొందినవాడు, పట్టభద్రుడు.

Grad'u'a'ted, *a.* divided into grades & marked, క్రమముగా విభాగించి గుఱుతులు పెట్టబడిన.

Grad'u'ation, *n.* gradual change, marking with degrees, క్రమాభివృద్ధి, క్రమవిభాగము, విభాగించి గుఱుతులు పెట్టుట, కళాశాలలో విద్యాబిరుదమును పొందుట.

Graft, *n.* (చెట్లు) అంటుత్రొక్కుట, అంటు వేయుట, లంచగొండితనము. —*vt.* అంటుత్రొక్కు, అంటు వేయు, లంచము పుచ్చుకొను.

Graf'ter, *n.* one who grafts, చెట్టుకు అంటుకట్టువాడు.

Graf'ting, *n.* చెట్టుకు అంటుకట్టుట.

Grain, *n.* గింజ, ధాన్యము, రవంత, వడ్లగింజయెత్తు.

Gram, *n.* ఉలవ, కాయధాన్యము.

Gra-mer'cy, *interj.* ఆహా!

Gra-mi-na'ceous, *a.* pert. to grass, పచ్చిగడ్డివంటి.

Grami-niv'orous, *a.* feeding on grass, పచ్చిగడ్డితినెడు.

Gram'mar, *n.* వ్యాకరణము.

Gram'ma'rian, *n.* one versed in grammar, వైయాకరణుడు, వ్యాకరణవేత్త.

Gram'mar-school, *n.* భాషలను నేర్పెడు పాఠశాల.

Gram'mat'ic,
Gram-mat'ical, } *a.* వ్యాకరణయుక్తమైన, నిర్దుష్టమైన.

Gramme (Gram), *n.* a unit of weight in the metric system, తూనికలలో ఒకతూనిక ప్రమాణము.

Gram'ophone, *n.* గ్రామఫోను, పాటలుపాడు పెట్టె, యంత్రము.

Gran'ary, *n.* ధాన్యపుకొట్టు, గాదె.

Grand, *a.* మిక్కిలిగొప్ప, దివ్యమైన, వైభవమైన.

Gran'dam, *n.* an old woman, ముసలమ్మ, అవ్వ.

Grand'-child, *n.* మనుమడు లేక మనుమరాలు.

Grand' daugh'ter, *n.* మనుమరాలు.

Grand'-duke', *n.* అందరిలోనికి గొప్పజమీందారుడు.

Gran'dee', *n.* nobleman, గొప్పవాడు, ప్రభువు.

Gran'deur, *n.* greatness, majesty, వైభవము, శోభ.

Grand'father', *n.* తాత.

Gran'dil'oquence, *n.* bombast, ఆడంబరవాచాలత్వము.

Gran-dil'oquent, *a.* using lofty or pompous words, పెద్దపెద్ద మాట లుపయోగించెడు, వ్యర్థ సమాస భూయిష్ఠమైన.

Grandiose, *a.* magnificent, not really magnificent but trying to seem so, మిగుల ఫలవంతమైన, గొప్పతనము లేకున్నను గొప్పగా గోచరించుటకు ప్రయత్నించెడి.

Grand'-jur'or, *n.* పెద్దజూరీలో సభ్యుడు.

Grand'ly, *adv.* magnificently, వైభవముతో, ఘనముగా, గొప్పగా.

Grand'-moth'er, *n.* a father's or mother's mother, తండ్రి తల్లి, తల్లి తల్లి, అవ్వ.

Grandness, *n.* magnificence, ఘనత.

Grandsire, *n.* grand-father, తాత.

Grand'-son', *n.* a son's or daughter's son, మనుమడు.

Grandstand, *n.* పోటీలు పందెములు జరుగుచోట జనము కూర్చుండు ప్రధాన ప్రదేశము.

Grange, *n.* granary, ధాన్యపుకొట్టు.

Gran'ite, *n.* నల్లరాయి, రాయి.

Graniv'orous, *a.* eating ధాన్యాదులను తినెడు.

Granny, *n.* అవ్వ.

Grant, *vt.* allow, give asked, admit, ఇచ్చు, దానిని దయచేయు, ఒప్పుకొను.—*n.* a gift, of land, ధాన్యము,

Gran-tee', *n.* donee పుచ్చుకొనినవాడు.

Grant'or, *n.* ఇచ్చినవాడు.

Gran'ular, *a.* consisting grains, అణువులు

Gran'ulate, *vt.* make into అణువులుగాచేయు.

Gran'ulation, *n.* చిన్నచిన్న వులుగాచేయుట.

Gran'ule, *n.* a little grain, అణువు, కణము.

Grape, *n.* ద్రాక్షపండు, పండు.

Grape'vine, *n.* ద్రాక్షతీగ.

Graph, *n.* ఒకానొక దశలను గోచరింపజేసెడి, మీద గీచిన గీతలు.

Graph'ic, } *a.* lifelike,
Graph'ical, } వ్రాత నిజమైనదానివలె మైన, తద్రూపమైన.

Graph'ite. *n.* Black-lead, పెన్సిలు లోని సీసపు కడ్డీ.

Grap'nel, *n.* చిన్న లంగరు.



Grapnel.

Grap'ple, *vt.* seize and hold fast, పట్టుకొను, పట్టిపెనగులాడు, సాధించు.

Grap'pling, *n.* wrestling, పెనగులాడుట, బాహు యుద్ధము.

Grapy, *a.* like grapes, ద్రాక్ష పండువంటి.

Grasp, *vt.* ఆక్రమించి పట్టుకొను, అర్థముచేసుకొను, గ్రహించు. —*n.* గ్రహించుట, సంపూర్ణముగా స్వాధీనములో నుంచుకొనుట.

Grasp'able, *a.* పట్టుకొనదగిన.

Grasp'er, *n.* పట్టుకొనువాడు.

Grasp'ing, *a.* greedy, దురాశాపూరితమైన.

Grass, *n.* పచ్చిగడ్డి, పచ్చిక, కసవు.

Grass-cutter, *n.* గడ్డికోయువాడు.

Grass'hop'per, *n.* a kind of locust, మిడుత.

Grass'plot, *n.* lawn, పచ్చిక బయలు.

Grass-widow, *n.* మగడు విడిచిన [స్త్రీ.

Grass'y, *a.* covered with grass, పచ్చికగల.

Grate, *n.* ప్రొయ్యిలోని యినుప చట్టము. —*vt.* & *vi.* పొడిపొడిగా రాచు, ఆఱుగదీయు, వికారముగా నఱచు.

Grate'ful, *a.* pleasing, కృతజ్ఞతగల, మేలుమఱువని, సంతోషకరమైన.

Grate'fully, *adv.* thankfully, కృతజ్ఞతతో, పొందిన మేలును జ్ఞాపకముంచుకొని.

Grate'fulness, *n.* thankfulness, కృతజ్ఞత, మేలుతలచుట, ఇంపు, మనోహరత.

Grat'er, *n.* తురుముపీట, కోరము, ఆకురాయి.

Grat'ifi-ca'tion, *n.* satisfying, satisfaction, pleasure, సంతోషపెట్టుట, తృప్తిచేయుట, ఇష్టసిద్ధి లేక పూరణము, సంతోషము.

Grat'ified, *a.* pleased, తుష్టిచేయబడిన, సంతోషపెట్టబడిన.

Grat'ify, *vt.* give pleasure to, సంతోషపెట్టు, తృప్తిపఱచు.

Grat'ify'ing *a.* pleasing, సంతోషమైన, ప్రీతికరమైన.

Grat'ing, *n.* తడక, కిటికీ, కమ్ములు.

Gra'tis (గ్రేటిస్), *adv.* without payment, ఉచితముగా, వెలలేకుండ.

Grat′itude, *n.* కృతజ్ఞత, చేసిన మేలు మఱువకుండుట.

Gra-tu′itous, *a.* freely given, ఉచితార్థమైన, ధర్మార్థమైన, అయాచితమైన, నిర్నిమిత్తమైన.

Gra-tu′itously, *adv.* freely, ఉచితార్థముగా, ధర్మార్థకముగా, ఊరకయే, నిష్కారణముగా.

Gra-tu′ity, *n.* బహుమతి, పారితోషికము, ఇనాము.

Grat′ulate, *vt.* congratulate, కూడ సంతోషమును దెలుపు (ప్రాచీనభాష).

Grat′u′la′tion, *n.* congratulation, కూడ సంతోషమును దెలుపుట (ప్రాచీనభాష).

Grava′men, *n.* ఫిర్యాదు.

Grava′mina, *n.pl.* of Gravamen.

Grave, *n.* సమాధి. గోరి, శవమును పెట్టు గోయి.—*vt.* engrave, carve, చెక్కు, దిద్దు. —*a.* earnest, serious, thoughtful. ఆసక్తిగల, కుతూహలమైన, గంభీరమైన, ఉపేక్షింపరాని, తీవ్రమైన.

Grav′el, *n.* కంకర, గులకరాయి.

Grav′elly, *a.* covered with gravel, కంకరగల.

Grav′elstone, *n.* a pebble, గులకఱాయి.

Grave′ly, *adv.* seriously, గంభీరముగా.

Graven, *a.* engraved,
బడిన, మలచబడిన.

Grave′ness, *n.* gravity,

Grav′er, *n.* an engraving
engraver, పోగర,
అక్షరములు మొదలగునవి
వాడు.

Grave-stone′, *n.* tomb
సమాధి శిల.

Grave-yard, *n.* శ్మశానము.

Grav′id, *a.* గర్భవతియైన.

Grav′ing, *n.* పోగరపని.

Grav′itate, *vt.* obey the
of gravitation, ఆకర్షణ
లోబడి చలించు.

Grav′i-ta′tion, *n.* ఆకర్షణము.

Gravi-ta′tive, *a.* ఆకర్షణగల,
త్వముగల.

Grav′ity, *n.* weight, attract
solemnity, seriousness,
కము, భారము, ఆకర్షణశక్తి,
భీర్యము, అనుపేక్షణీయత.

Gravy, *n.* the essence of
మాంసము వండునపుడు
స్రవించు సారము.

Gray, *a.* నెఱసిన.

Gray′beard′, *n.* ముసలివాడు.

Gray′fly′, *n.* ఒక విధమైన

Gray′hound, *n.* ఒకజాతి
కుక్క. [కొంచెము

Gray′ish, *a.* somewhat

Grayl'ing, *n.* ఒకజాతి మంచినీటి చేప.

Graze, *vt. & vi.* పచ్చికమేయు, పశువులమేపు, తేలికగా తాకు.

Gra'zier, *n.* పశువులను పెంచి అమ్మువాడు.

Grease, *n.* చమురు, జిడ్డు.—*vt.* జిడ్డుపూయు, కందెనవేయు.

Greas'y, *a.* oily, unctuous, smooth, జిడ్డయిన, చమురుగానున్న, నున్నగానున్న.

Great, *a.* big, large, పెద్ద, గొప్ప, శ్రేష్ఠమైన, అధికమైన, గాఢమైన, ఉదారమైన.

Great-bel'lied, *a.* పెద్దకడుపుగల.

Great-coat, *n.* పైన తగిలించుకొనెడి పెద్దకోటు.

Great'grand'child', *n.* child of grand-son or grand daughter, మునిమనుమడు లేక మునిమనుమరాలు. [మనుమరాలు.

Great'grand-daught'er, *n.* ముని

Great'-grand'fa'ther, *n.* ముత్తాత.

Great'-grand'moth'er, *n.* ముత్తవ్వ.

Great'-grand'son, *n.* మునిమనుమడు.

Great'-heart'ed, *a.* ఘనబుద్ధిగల.

Great'ly, *adv.* much largely, మిక్కిలిగా, చాలమట్టుకు, అధికముగా. *Greatly delighted* = ఆనందపారవశ్యమున నోలలాడెడు.

Great'ness, *n.* largeness, majesty, extensiveness, గొప్పతనము, పెద్దతనము, ఆధిక్యము, మహత్త్వము, మహిమ, విస్తారము, విశాలత. *Greatness of mind* = ఔదార్యత. *Greatness of rank* = కులోత్కర్షత.

Greave, *n.* armour for the leg below the knee, usually in the *pl.* పదత్రాణము, కాలిపిక్కయొక్క కవచము.

Grebe, *n.* నీరుకోడి, మానుగుడికోడి.

Grecian, *a.* యునానీదేశ సంబంధమైన (మనుష్యుడు, జాతి, భాష).

Greed, **Greediness**, *n.* దురాశ, లోభము, తృష్ణ.

Greed'ily, *adv.* దురాశతో, అత్యభిలాషతో.

Greed'y, *a.* voracious, ravenous, very hungry, gluttonous, avaricious, covetous, ఆహారమందు అత్యాకాంక్షగల, అధికమైన ఆకలిగల, తిండిపోతైన, ఉదరంభరియైన, ఆహారలుబ్ధుడైన, దేనియందుగాని అత్యాశగల.

Greek, *a.* గ్రీసుదేశపు.—*n.* గ్రీసుదేశపుభాష. *It is Greek to me* = నాకు అదేమీ తెలియకుండా యున్నది.

Green, *a.* ఆకుపచ్చని, పచ్చి.—*n.* ఆకుపచ్చరంగు, పచ్చికపొలము.

—*vt.* & *vi.* పచ్చనచేయు, పచ్చనగు.

Green′finch′, *n.* ఒక జాతి పచ్చె జీనువాయి అనుపక్షి.

Green′gage′, *n.* ఒకవిధమైన పండు.

Green′gro′cer, *n.* a retailer of vegetables, కూరగాయలమ్ము అంగడివాడు.

Green′house′, *n.* చిన్నమొక్కలు మంచువలన చచ్చిపోకుండ జాగ్రత్తపెట్టెడి ఇల్లు.

Green′ish, *a.* somewhat green, కొంచెము ఆకుపచ్చని.

Green′leek, *n.* ఒకవిధమైన జీనువాయిపిట్ట.

Green′room′, *n.* నాటకశాలలో వేషములు వేయుగది.

Greens, *n.* ఆకుకూరలు.

Green′sward′, *n.* turf green with grass, పచ్చికబయలు.

Green′wood′, *n.* a wood or forest when green, పచ్చని అడవి, అరణ్యము.

Greet, *vt.* hail, welcome, receive, ఆహ్వానించు, పలుకరించు, కుశలప్రశ్న వేయు.

Greet′ing, *n.* వందనము, అభివాదనము, కుశలప్రశ్న.

Gre-ga′rious, *a.* living in flocks or groups, గుంపులుగాచేరి జీవించెడి, గుంపులో జీవింపగోరెడి.

Gre-nade, *n.* a small b
చేతితో విసరెడి బాంబుగుండు.

Gren′a-dier, *n.* a soldier,
పాయి.

Gre-na′do=Grenade.

Grew, *pt.* of Grow.

Grey=Gray.

Grey′hound′, *n.* వేటకుక్క

Grid, }
Grid′dle, } *n.* మంగలము, పెం

Grid′-i′ron, *n.* మాంసము కా
టకు అడ్డుకమ్ముల ఇనుపచ
నాటకరంగస్థలమందు తెరలు
నపుడు పనికివచ్చు చట్రము.

Grief, *n.* వ్యసనము, విచా
దుఃఖము.

Griev′ance, *n.* దుఃఖహేతువు
ము, సంకటము.

Grieve, *vt.* దుఃఖపెట్టు, నొప్పిం
—*vi.* దుఃఖపడు.

Griev′ous, *a.* oppressive, pai
ful, బాధాకరమైన, దుఃఖహే
వైన.

Grif′fin, *n.* ఒక విధమైన రా
ఇండియాదేశమునకు క్రొ
వచ్చిన యూరపు దేశస్థుడు,
దొర.

Grig, *n.* ఒకవిధమైన చిన్నచే

Grill, *vt.* to broil, వేయిం
వేపు, *n.* gridiron.

Grim, *a.* stern, harsh,

ఘోరముగా కనబడు, భయంకర రూపముగల.

Gri-mace, *n.* a twisting of the face, మొఖము చిట్లించుట, ముఖములో చూపు వికారాకృతి లేక వికారదృష్టి.—*vi.* ముఖము చిట్లించు.

Gri-maced′, *a.* వికృతి చేయబడిన.

Grimal′kin, *n.* ముసలి ఆడుపిల్లి, ధుమధుమలాడెడు అవ్వ.

Grime, *n.* దేహముమీది మలినము.

Grim′ly, *a.* భయంకరమైన.—*adv.* భయంకరముగా.

Grim′y, *a.* మురికియైన.

Grin, *vi.* smile broadly, పండ్లిగిలించు.—*n.* పండ్లిగిలించుట.

Grind, *vt.* crush into bits, విసరు, నూరు, రుబ్బు, అణగదీయు.

Grind′er, *n.* molar, దవుడపల్లు, నమలుదంతము, విసరువాడు, విసరునది.

Grind′ing, *n.* విసరుట, నూరుట, రుబ్బుట, అణగదీయుట.

Grind-stone′, *n.* తిరుగలి, సాన.

Grip, *n.* a firm hold, పిడికిలి, గట్టిపట్టు.—*vt.* పిడికిట బిగపట్టు.

Gripe, *vt.* cause pain in the bowels, cause distress, ప్రేగులలో నొప్పిపెట్టు, క్షోభపెట్టు.—*n.* ప్రేగులలో పుట్టెడు నొప్పి, క్షోభ.

Grip′er, *n.* హింసపెట్టువాడు.

Grippe, *n.* ఇన్‌ఫ్లూయెంజా జ్వరము.

Grisaille′, *n.* చిత్తరువులు వ్రాసెడు విధము.

Gris′eous, *a.* నీలవర్ణమైన, మబ్బు [రంగుగల.

Gris′ette′, *n.* కూలిపిల్ల (ఫ్రాన్సు దేశమందు).

Gris′ly, *a.* frightful, horrible, భయహేతువైన, అసహ్యమైన.

Grist, *n.* grain to be ground, విసరి పిండిచేయవలసిన ధాన్యము, విసిరినపిండి.

Gris′tle = Cartilage.

Gris′tly, *a.* cartilaginous, మెత్తని, మృదువైన.

Grist′mill′, *n* a mill for grinding corn, తిరుగలి.

Grit, *n.* grain to be ground, విసరి పిండిచేయవలసిన ధాన్యము, విసరినపిండి.

Grit′ty, *a.* ఇసుకగానున్న.

Griz′zled, *a.* grayish, నెఱసిన, బూడిదరంగుగల.

Griz′zly, *a.* కొంచెము నెఱసిన.

Groan, *vi.* మూలుగు.—*n.* మూలుగుట.

Groat, *n.* ఒక నాణెము.

Groats, *n.* పొట్టుతీసిన ధాన్యము.

Gro′cer, *n.* కిరాణాసామానులు విక్రయించువాడు, చిల్లర వ్యాపారకుడు.

Gro'cery, *n.* తేయాకు కాఫీవిత్తులు మొదలగు సరకులు, కిరాణా చిల్లరసామాను.

Gro'ceries, *n.* కిరాణాసరకు.

Grog, *n.* rum and water, నీళ్లు కలిపిన సారాయి.

Grog'ram, *n.* ఒకవిధమైన గుడ్డ.

Groin, *n.* the line or the region between the abdomen and the thigh, an angular curve like an arch, గజ్జ, పొత్తికడుపునకును తొడకును నడిమిప్రదేశము, విలువంపు.


Groin.

Groom, *n.* man servant, man or boy who has charge of horses గుఱ్ఱముల మీది నౌకరు, గుఱ్ఱములను మాలీసు చేయువాడు. Bride groom, పెండ్లికొడుకు. —*vt.* గుఱ్ఱములను మాలీసుచేయు.

Groove, *n.* గాడి.—*vt.* గాడిచేయు.

Grope, *vt.* & *vi.* చీకటిలో తడుముకొను, చీకటిలో తిరుగు.

Gros'beak', *n.* పిగిలిపిట్ట, గిజిగాడు.

Gross, *a.* coarse, vulgar, too-big, too fat, whole, మోటైన, మొద్దైన, మడ్డియైన, ముదుగైన.

Gross'ly, *adv.* indelicately, rudely, greatly, shamef మోటుగా, బొత్తిగా, సిగ్గుకరముగ.

Gross'ness, *n.* coarsenes elicacy, roughness, నము, సిగ్గుమాలినతనము,

Grot, *n.* గుహ.

Gro-tesque', *a.* fantastic, విచిత్రమైన, విపరీతమైన, మైన.


Grotto.

Grot'to, *n.* cave, గుహ, రమండపము.

Ground', *n.* నేల, ఆధారము, కారణము.— బెట్టు, స్థాపించు, *Beak-ground* = dig, ugh, త్రవ్వు, దున్ను. *ground* = go forward, vance, ముందుకునడు.

Ground'age, *n.* ఓడలు ఇచ్చు సుంకము.

Ground'bait, *n.* చేపలు కూడునట్లు నీటిలో వేయు

Ground'-floor', *n.* క్రిందినట్టిల్లు, మొదటి యంతస్తు.

Ground'i'vy, *n.* నేల తంగేటి వంటి ఒక మొక్క.

Ground'less. *a.* causeless, unfounded, baseless, false, నిరాధారమైన, నిర్నిమిత్తమైన, కారణములేని, అబద్ధమైన, నిజముకాని.

Ground'lessly, *adv.* నిరాధారముగా, నిర్నిమిత్తముగా, కారణములేకుండ.

Ground'ling, *n.* నీటియడుగున నేఉండు చేప.

Ground'nut, *n.* the pea-nut, earth-nut, pig-nut, వేరుసెనగ.

Ground'-rent', *n.* rent for building on another's land, నేలపన్ను.

Grounds, *n.* ఇంటిచుట్టు గలతోట, మైదానము, ఊహకు ఆధారములు.

Ground sill', *n.* గడప పలక.

Ground-work, *n.* basis, పునాది, ఆధారము, మూలము.

Group, *n.* గుంపు, సంఘము, సముదాయము, గణము. — *vt.* గుంపుకూర్చు.

Grouse, *vi.* grumble, మూలుగు, అసంతృప్తి కనబఱచు.

Grove, *n.* group of trees standing together, తోపు, వనము.

Grovel, *vi.* lie face downward, crawl, నేలబడి పొర్లాడు, ప్రాకు.

Grov'elling, *a.* low, debased, నీచుడైన, తుచ్ఛమైన.

Grow, *vi.* పెరుగు, ఎదుగు, అధికమగు.—*vt.* పైరుబెట్టు, పెంచు.

Grower, *n.* పెంచువాడు.

Grow'ing, *a.* పెరిగెడు, ఎదిగెడు, హెచ్చగుచున్న.

Growl, *n.* a deep snoring, snarl, గుఱ్ఱుమను ధ్వని.—*vi.* గుఱ్ఱుమను.

Grown, *pp.* of *Grow*.

Grown-up, *a.* ఎదిగిన, పెరిగిన, పెద్దదైన. — *n.* ఎదిగినది.

Growth, *n.* పెరుగుట, ఎదుగుట, పెంపు, వృద్ధి.

Groyne, *n.* సముద్రము పొంగి మీదికి రాకుండ అడ్డుగా కఱ్ఱలతో కట్టిన ఆనకట్ట. *vt.* ఆ విధముగా ఆనకట్టకట్టు.

Grub, *vt.* dig, త్రవ్వు. (slang) *n.* చిన్న పురుగుపిల్ల. తిండి, మేత.

Grubby, *a.* dirty, మురికియైన.

Grudge, *vt.* & *vi.* అసూయపడు, గిట్టకపోవు, సణుగు.—*n.* అసూయ, గిట్టమి.

Grudg'ingly, *adv.* అసూయతో, అనిష్టముగా, మూలుగుకొనుచు, అరాంగీకారముతో.

Gruel, *n.* గంజి, జావ, అంబలి.

Grue-some, *a.* horrible, revolting, విసిగించెడి, అసహ్యము కలిగ్గచెడి, భయంకరమైన.

Gruff, *a.* చిటచిటలాడెడు.

Grum'ble, *vi.* & *vt.* complain rather silently, mutter in discontent, గొణుగు, మూలుగు, అసంతృప్తిపడు.

Grum'bler, *n.* సణుగువాడు, మూలుగుకొనువాడు.

Grum'bling, *n.* సణుగుకొనుట, మూలుగుకొనుట, అసంతుష్టి, అతృప్తి.

Grume, *n.* ముద్ద.

Gru'mous, *a.* ముద్దకట్టిన.

Grunt, *vi.* పందివలె గుఱ్ఱుమను.

Grunt'er, *n.* hog, పంది.

Grunt'ling, *n.* a young hog, పందిపిల్ల.

Gryl'lus, *n.* కుమ్మరపురుగు వంటి పురుగు.

Gua'na, *n.* iguana, ఉడుము.

Gua'no, *n.* సముద్రపు పక్షుల పురీషము, రెట్ట.

Guar'an-tee, } *n.* పూచీ, అభయము, పూచీపడువాడు.—*vt.* పూచీపడు.
Guar'anty, }

Guard, *vt.* & *vi.* కావలికాయు, రక్షించు.—*n.* కావలి, రక్షకుడు.

Guard'-cham'ber, *n.* guard-room, కావలివాండ్రు ఉండు గది.

Guard'ed, *a.* రక్షింపబడిన,
డ బడిన.

Guard'edly, *adv.* జాగ్రత్త

Guard'ian, *n.* సంరక్షణకర్త,
కుడు.—*a.* కాపాడుచున్న,

Guard'ianship, *n.* prote
care, watch, పోషణము,
కత్వము.

Guard'room, *n.* guard cha
కావలివాండ్రు ఉండుగది.

Guard'ship, *n.* కావలిగాను

Guava, *n.* జామచెట్టు, జామ

Gu'ber-nat'or'ial, *a.* ప్రభు
నకు సంబంధించిన.

Gud'geon, *n.* ఒక విధమైన
చేప, అవివేకి, కీలునడిమి క

Guer'don, *n.* reward, బహు
నము.

Guer-il'la, *n.* చాటుమాటున
విడివిడిగా పోరాడెడివాడు.

Guess, *n.* an opinion for
without really know
ఊహ.—*vt.* అభిప్రాయపడు,
హించు.

Guess'-work', *n.* ఉజ్జాయింపు

Guest, *n.* అతిథి, అభ్యాగతి.

Guest'-rite', *n.* అతిథి సత్కా

Guest'wise', *adv.* అతిథివ

Guffaw', *n.* వెడనవ్వు,

Gug'gle = Gurgle.

Guid'ance, *n.* guiding, dire

piloting, advise, leading, త్రోవచూపుట, నడిపించుట, కడపుట, ఉపదేశము.

Guide, *vt.* show the way, lead, direct, దారిచూపు, నడిపించు, సలహాయిచ్చు.—*n.* మార్గదర్శకుడు.

Guide'-post', *n.* finger-post, hand post, signal-post, త్రోవ చూపు స్తంభము.

Guild, *n.* సమాజము. సంఘము.

Guil'der, *n.* ఒక నాణెము.

Guild'hall', *n.* a hall in which guild meets, సమాజములు లేక సంఘములు చేరు స్థలము, పురమందిరము.

Guile, *n.* crafty, deceit, cunning, మోసము, యుక్తి, టక్కర.

Guile-ful, *a.* crafty, wily, deceitful, కపటముగల, మోసమైన.

Guile'less, *a.* without guile, నిష్కల్మషమైన, ధారాళమైన, మోసములేని.

Guillotine, *n.* నేరస్థుని తల తీసివేసెడు గండ్ర గొడ్డలి, ఉరికంబము.



Guillotine.

Guilt, *n.* నేరము, తప్పు, పాపము, అపరాధము.

Guilt'iness, *n.* criminality. అపరాధిత్వము.

Guilt'less, *a.* free from guilt, పాపరహితమైన; తప్పుచేయని.

Guilt'y, *a.* తప్పుచేసిన, అపరాధియైన, దోషియైన.

Guin'ea, *n.* ఒక బంగారు నాణెము.

Guin'ea-corn', *n.* జొన్నలు.

Guin'ea-fowl,
Guin'ea-hen, } *n.* సీమకోడి, గినికోడి.

Guin'ea-pig, *n.* సీమపందికొక్కు.

Guin'ea worm, *n.* నారిపుండు, కురుపు.

Guise, *n.* చవారా, ఆకారము, వైఖరి, రూపము.

Gui-tar, *n.* ఫిడేలువంటి వాద్యవస్తువు.

Gu-lan'cha, *n.* తిప్పతీగ, గుడూచి, *Extract of gulancha* = తిప్పసత్తు.

Gulch, *n.* బంగారు రేణువులుగల కనుమ.

Gules, *n.* ఎఱుపు.

Gulf, *n.* అఖాతము, పల్లము, సింధుశాఖ, భూమిలోనికి చొచ్చియుండు సముద్రభాగము.

Gull, *n.* సులభముగా మోసపోవువాడు.—*vt.* మోసగించు.

Gul'let, *n.* గొంతు.

Gul'ly, *n.* ditch made by heavy rains. పెద్దవర్షములవల్ల ఏర్పడు గుంట.

Gulp, *vt.* గుటుక్కున మ్రింగు.—*n.* గుటక.

Gum, *n.* జిగురు, జిగట, బంక, పండ్లనిగాడనుండు జిగురు.

Gum'boil, *n.* ఇగురువాపు.

Gumma, *n.* చిట్లఫిరంగి అనే సుఖరోగమువల్ల కలిగిన పుండు.

Gum'mous, } *a.* viscous, adhesive, sticky, బంకగానున్న.
Gum'my, }

Gun, *n.* తుపాకి.

Gun'-barrel, *n.* తుపాకిగొట్టము, నాళము.

Gun'boat', *n.* యుద్ధములో ఫిరంగులెక్కించి కాల్చు పడవ.

Gun'-car'riage, *n.* ఫిరంగిబండి.

Gun'-cot'ton, *n.* తుపాకి మందునకు బదులుగా ఉపయోగించెడు గంధక ద్రావకాది ద్రావకములో నానవేసిన దూది, తుపాకి దూది.

Gun'-met'al, *n.* bronze, తొమ్మిది పాళ్ళు రాగియును ఒకపాలు తగరమును చేర్చి ఫిరంగులుచేసెడు లోహము.

Gun'nel = Gunwale.

Gun'ner, *n.* one who works a gun, cannoneer, తుపాకి ఫిరంగి కాల్చువాడు.

Gun'nery, *n.* the scienc artillery, యుద్ధమందు ఫి ఉపయోగించు విధములన చిన శాస్త్రము.

Gun'ny, *n.* గోనెసంచి, గో

Gun'pow'der, *n.* తుపా తుపాకిలో వేసెడి మందుగు

Gun'shot', *n.* తుపాకిదె

Gun'smith', *n.* తుపాకు చేయువాడు.

Gun'stock', *n.* తుపాకి కుందా అనుగు.

Gun'ter, *n.* రెండు అడుగు కర్ర (కొన్ని విధములైన ర కట్టునపుడు పనికి వచ్చున

Gun'wale, *n.* ఓడయొక్క అంచు.

Gur'gle, *vi.* flow wit purling sound, (పారెడు జలజలమని ధ్వనిచేయు.

Gur'glet, *n.* goglet, కూజా.

Gur'net, *n.* ఒకవిధమైన చే

Gush, *vi.* flow out q వేగముగా ప్రవహించు. *n* ఉరవడి, నీరు వడిగా ప్రవ

Gush'ing, *a.* వేగముతో చున్న, స్రవించుచున్న.

Gus-set, *n.* అతుకుగడ్డ.

Gust, *n.* పెద్దగాలి, ప్ర యువు.

Gus'to, *n.* keen relish,

enjoyment, మనస్సు కింపైనరుచి, తృప్తికరమైన ఆనందము.

Gust'y, *a.* stormy, tempestous, తుపానుగానున్న, ప్రబలమైన గాలి గల.

Gut, *n.* జీర్ణకోశము, గొఱ్ఱె ప్రేగులతో తయారైన దారము, ప్రేగుదారము.

Gut'ta-per'cha, *n.* రబ్బరువంటి ఒక పదార్థము.

Guts, *n.* pluck, courage, ధైర్యము, సాహసము.

Gut'ter, *n.* మురుగుకాలువ, జలదారి.

Gut'tural, *a.* of the throat, formed in the throat, కంఠమునందు ఉచ్చరింప బడెడు.—*n.* కంఠ్యాక్షరము.

Guy, *n.* మ్రోకు, వికారమైన దుస్తులు ధరించువాడు.

Guz'zle, *vt.* drink greedily, drink too much, అమితముగా త్రాగు.

Guz'zler, *n.* an immoderate drinker, త్రాగుబోతు.

Gy'all, *n.* గవయము, మనుబోతు, గురుబోతు అను మృగము.

Gymkhana, *n.* గుఱ్ఱపు పందెములు మొదలైన యాటల ప్రదర్శనము.

Gym-na'sium, *n.* గరడీల వ్యాయామ మందిరము.

Gym'nast, *n.* కసరత్తు చేయువాడు.

Gym-nas'tic, }
Gym-nas'tical, } *a.* athletic, calisthenic, సాముకు సంబంధించిన, కసరత్తుకు సంబంధించిన.

Gym-nas'tics, *n. sing.* సాము, కసరత్తు, వ్యాయామము.

Gymnosperms, *n.* నగ్నబీజములు.

Gyn'archy, }
Gy-noc'racy, } *n.* స్త్రీల వలని పరిపాలనము.

Gyp'sum, *n.* ఒక తరహా సీమ సున్నము.

Gyp'sy, *n. pl.* gypsies, ఎఱుకలవాడు.

Gy'rate, *vi.* గిఱగిఱ తిరుగు.

Gy-ra'tion, *n.* rotation, revolution, గిఱ్ఱున తిరుగుట.


Gy-ra-tion.

Gyve, *n.* సంకెల.—*vt.* fetter, shackle, సంకెళ్లు వేయు.

Gyves, *n.* సంకెళ్లు, బంధించు గొలుసు.

H

H. (హెచ్) ఎనిమిదవ అక్షరము.

H. B. M. = His or Her British Majesty.

H. E. His or Her Excellency.

H. M. S. = His or Her Majesty's ship.

Ha, *interj.* ఆహా, అయ్యో.

Hab′er-dash′er, *n.* దారము సూదులు మొదలైనవి విక్రయించువాడు.

Hab′er-dash′ery, *n.* small wares, చిల్లర అమ్మకపు సరకులు.

Hab′er-dine′, *n.* ఉప్పుతో ఎండబెట్టిన ఒకవిధమైన చేప.

Ha-ber′geon, *n.* a short hauberk, వక్షఃకవచము.

Ha-bil′iments, *n.* clothes, గుడ్డలు, దుస్తులు.

Habil′itate, *vi.* & *vt.* ఉద్యోగమునకు తగియుండు, గనిత్రవ్వుటకు మదుపుపెట్టు.

Habit, *n.* custom, అలవాటు, వాడుక, ఆచారము.

Hab′itable, *a.* నివసింపదగిన.

Hab′itant, *n.* inhabitant, నివాసి, వాసముచేయువాడు.

Hab′itat, *n.* సాధారణముగా ఒక జంతువుగాని మొక్కగాని నివసించి పెరుగుటకు అనువైన స్థలము.

Hab′ita′tion, *n.* నివాసస్థానము.

Hab′ited, *p. p.* & *a.* dressed, ఉడుపు వేయబడిన.

Ha-bit′ual, *a.* అలవాటైన, వాడుకైన, మామూలైన.

Ha-bit′ually, *adv.* అలవాటుగా, మామూలుగా.

Ha-bit′uate, *vt.* మామూ అలవాటుపఱచు.

Ha-bitu-a′tion, *n.* accusto habit, అలవాటు కలుగ అలవాటు.

Hab′itude, *n.* habit, custom, అలవాటు, మా

Habit′ue, [Fr.] తరచుగా చుట్టము.

Hack, *vt.* cut roughly, లుగా నఱకు —*n.* బాడుగ అడ్డమైనపనులన్నియు చేయు

Hack′ery, *n.* ఎడ్లబండి.

Hacking cough, *n.* పొడిదగ్గు

Hac′kle, *n.* raw silk etc., చేయని పట్టు మొదలైనవి.— comb, ఏకు, చిక్కుతీయు,

Hack′ney, *n.* a carriage hire, బాడుగబండి.

Hack′ney-coach′, *n.* అద్దె

Hack′neyed, *a.* used to ten, made commonp తరచుగా వాడెడు, ఉపయో చెడు.

Hack′neyed phrase, *n.* పిండారబోసినట్లు.

Hack′ney man, *n.* బండ్లు ములను అద్దెకిచ్చువాడు.

Hack′-saw, *n.* చిన్న చేతి

Had, *pt.* & *p. p.* of Hav యుంటిని, మొదలగునవి.

Had'dock, *n.* సముద్రపుచేప.

Ha'des, *n.* hell, నరకము, యమలోకము, పితృలోకము.

Hae'mal, *a.* రక్తమునకు సంబంధించిన (హృదయకోశమున్న ప్రక్క).

Hae'mat'ic, *a.* రక్తమునకు సంబంధించిన,—మందు.

Hae'metite, *n.* ఎఱ్ఱని లోహము, (ఇనుము) రక్తాయితమైన లోహము.

Haemoglobin, *n.* the red substance in the blood, నెత్తురులోని రక్తకణముల సారము.

Haemoptysis, *n.* నెత్తురుపడెడి దగ్గు రోగము.

Haemorrhage, *n.* a discharge of blood from blood vessels, రక్తనాళములనుండి వచ్చు రక్తప్రవాహము. [పిడి.

Haft, *n.* handle of the knife,

Hag, *n.* వికారాకృతిగల ముసలిది, మాంత్రికురాలు.

Hag'gard, *a.* fatigued, worn, అలసి కృశించిపోయినట్లున్న, చిక్కిసగమైన.

Hag'gle, *vi.* dispute about price, ఊరక తెగని బేరమాడు, పేడుక బేరమాడు.

Hagi-og'rapher, *n.* పుణ్యపురుషుల చరిత్రము వ్రాసినవాడు.

Hagi-og'raphy, } *n.* పుణ్యపురు-
Hagi-ol'ogy, } షుల చరిత్రము.

Hah, *interj.* హా, ఆహా, అయ్యో.

Hail, *n.* వడగండ్లవాన, వడగండ్లు. —*vt* స్వాగతమిచ్చుటకై యఱచు. —*vi.* వచ్చు, ఆగమించు. *interj.* అభివాదనము.

Hail'stone', *n.* a frozen raindrop, a pellet of hail, వడగల్లు, కరక.

Hail'storm', *n.* a shower of hail, వడగండ్లవాన, శిలావర్షము.

Hair, *n.* వెంట్రుక, జుట్టు, కొప్పు.

Hair'breadth', *n.* a minute distance, వెంట్రుకంత వెడల్పు. —*a.* very narrow, వెంట్రుక వెడల్పుగల, సన్నమైన. *A. h. escape* = కొంచెములో తప్పిపోవుట.

Hair'cloth, *n.* కంబళి, గొంగళి.

Hair'dres'ser, *n.* barber, జుట్టు కత్తిరించి సరిచేయువాడు, మంగలి.

Hair'less, *a.* bald, బోడి, వెంట్రుకలులేని.

Hair'-pen'cil, *n.* a fine brush or pencil made of hair, రంగులువేయు కుంచె.

Hair'pow'der, *n.* a perfumed powder for sprinkling on the hair of the head, కొప్పుమీద చల్లుకొనెడు తెల్లనిపొడి.

Hair'y, *a.* covered, overgrown, or rough with hair, shaggy, hirsute, made of hair, resembling hair, వెంట్రుకలు గరి, వెంట్రుకలతో చేసిన, వెంట్రుక వంటి.

Hakeem, } *n.* మహమ్మదీయ వైద్యుడు, లేక శాస్త్రకుమూర్తి.
Hakim, }

Hake, *n.* మత్స్యవిశేషము.

Halberd, *n.* combined spear and axe, గండ్రగొడ్డలి, బల్లెము.



Halberd.

Hal'cyon, *n.* అకుమూకి అను పక్షి. —*a.* happy, calm, peaceful, శాంతియుతముగా సుఖముగానున్న, నెమ్మదిగానున్న.

Hale, *a.* healthy, ఆరోగ్యకరమైన. —*vt.* drag by force, బలవంతముగా లాగు, గుంజు.

Half, *n.* & *a.* సగము, అర్ధ. *adv.* సగముగా, అసంపూర్ణముగా.

Half'-blood, *n* మాఱుతండ్రి; మాఱు తల్లి ద్వారా సంబంధము.

Half'.bound, *a.* సగముమట్టుకు తోలు అట్టలతో కట్టిన.

Half'-bred, *n.* సంకరజాతి

Half'-broth'er, *n.* మా యొక్క గాని, మాఱుతల్లి గాని కుమారుడు.

Half-'heard', *a.* heard im fectly, or not to the బాగుగా వినపడని, తుదివరకు

Half'-heart'ed, *a* lacking in est or enthusiasm, not ఆసక్తిలేని, ఉత్సాహము పూర్తిగా ఇష్టములేని.

Half'-holi'day, *n.* అ పూట.

Half'-hour'ly, *a.* occur once every half an h అరగంట కొకసారియైన.

Half'-learn'ed, *a.* సగము పాం డిత్యము గల.

Half'-mast, *a.* ఒకానొక లో మధ్యభాగమునందుంచెడి

Half-moon, *n.* అర్ధచంద్రుడు.

Half'-pay', *n.* half wag salary, సగము జీతము.

Half-pen'ny, *n.* పెన్ని అను ములో సగము.

Half-price', *n.* మామూలు గాని కూలిలోగాని సగము.

Half'-read', *a.* కొంచెము కొనిన, స్వల్ప పాండిత్యము

Half-sight'ed, *a.* కండ్లు కనబడని, వివేకము చాలని

Half'sister, *n.* a sister by one parent only, మారుతండ్రి యొక్క గాని మారుతల్లి యొక్క గాని కుమార్తె.

Half'-seas-over', *a.* fully drunk, తప్పత్రాగిన.

Half'-tone, *n.* పుస్తకములలోను వార్తాపత్రికలలోను వేయు బొమ్మలను కాపీచేయు ఒకానొక పద్ధతి, అట్టబొమ్మ.

Half'-way', *adv.* in the middle, to the middle, మధ్యను, నడుమను, సగముత్రోవకు.—*a.* mid-way, నడిమి, మధ్యమైన.

Half'-wit', *n.* dunce, బుద్ధిలేనివాడు.

Half'-witt'ed, *a.* half mad, కొంచెము పిచ్చిగల.

Half-year, *n.* six months, అర్ధవర్షము, ఆఱుమాసములు.

Half-year'ly, *a.* ఆఱుమాసములకొకసారియైన.

Hal'ibut, *n.* ఒక పెద్దచేప.

Halitosis, *n.* దుర్గంధపూరితమైన శ్వాస.

Hall, *n.* పడసాల. చావడి, కూటము, పెద్దభవనము, ప్రదర్శనశాల.

Hal'le-lu'jah, *n.* & *interj.* మంగళము, శుభము, జయజయధ్వానము.

Hall-mark, *n.* a mark or sign of good quality and genuineness, శ్రేష్ఠత్వమును సూచించెడి లక్షణము లేక గురు.

Hal-lo, *interj.* ఓహోహో, ఓయి.

Hal-loo', *vi.* & *vt.* అఱచి పిలుచు, బొబ్బలిడు.—*n.* పిలుపు.

Hal'low, *vt.* make holy, పావనముచేయు, పవిత్రముచేయు.

Hal'lowed, *a.* sacred, holy, పావనమైన, పవిత్రమైన.

Hal-luci-na'tion, *n.* illusion, మతిభ్రమ, చిత్తభ్రమ.

Halm, *n.* గడ్డి.

Halma, *n.* ఒకతరహా ఆట.

Ha'lo (హేలో), *n.* circle of light, తేజోవలయము, గుండ్రని ఆకృతిగల తేజస్సు లేక వెలుతురు.

Hals'er, *n.* లంగరు త్రాడు.

Halt, *vt.* నిలుపు —*vi.* నిలుచు, మజిలీచేయు. —*n.* మజిలీ, బస.—*a.* limp, కుంటు.

Halt'er, *n.* hanging rope, ఉరిత్రాడు, తగాకుదారము, తలుగు, పలుపు.

Halt'ingly, *adv.* కుంటుచు.

Halve, *vt.* చెరిసగముచేయు.

Halves, *n. pl.* of Half.

Halyard, *n.* a rope used to raise or lower a sail, పడవ తెరచాప ఎత్తుటకును. దింపుటకును, ఉపయోగించు త్రాడు.

Ham, *n.* మృగముయొక్క తొడ.

Hamadryad, *n.* వనదేవత, విష సర్పము.

Ham'let, *n.* పల్లెటూరు, మజరా గ్రామము.

Ham'mer, *n.* సుత్తి, సమ్మెట.—*vt.* సుత్తి దెబ్బవేయు, సాగగొట్టు.

Ham'merer, } *n.* one who
Ham'merman } works with a hammer, సుత్తితోగాని సమ్మెటతోగాని కొట్టువాడు, సుత్తిపనివాడు.

Ham'mock, *n.* గుడ్డతో కట్టిన ఊయల.

Ham'per, *n.* shackle, ప్రతిబంధకము, సంకెల, పెద్దగంప, బుట్ట. —*vt* get in the way of, ఆటంకపెట్టు, అడ్డుపెట్టు.

Hamshackle, *vt.* ముందటికాలికి బంధము వేయు.

Ham'string', *n.* తొడనరము.



Hanaper.

Hana'per, *n.* basket, a kind of basket used in olden times to preserve valuables etc., ఒకరకపు గంప.

Hand, *n.* arm, palm, an or pointer on a dial, direction, ability, workmanship, serva laborer, workman, writing, penmansh చెయ్యి, హస్తము, బాహు ము, కరతలము, అరచేయి, గ ము ముల్లు, పనివాడు, దస్తూరి, నాలుగు అంగు కొలత, బెత్తెడు, పక్షము, చేత, పనివాడు, అందిచ్చు.

Hand and foot, *a.* secure, ముగా బంధించిన.

Hand and glove, *adv.* intimate, చాల అనుకూలత జతగా.

Hand'bar'row, *n.* సామా మోసికొనిపోవు పలక.

Hand'bell', *n.* చేతిగంట.

Hand'bill', *n.* ప్రకటన పత్రి

Hand'book, *n.* చిన్న పుస్తక

Hand'breadth', *n.* palm, డు, చేతి వెడల్పు కొలత.

Hand'craft', = Handicraft.

Hand'cuff, *n.* చేతిసంకెల.— చేతులకు సంకెళ్లువేయు, వేయు.

Hand'ful, *a.* పిడికెడు, నంత.

Hand'-gal'lop, *n.* కొద్ది, సాధారణపు దాడు.

Hand'icap, *n.* గెలుపు కష్టమగు నట్లు సంభవించెడి ఒకానొక ప్రతిబంధకము, ఇబ్బంది, టోపీపడుట.

Hand'icraft, *n.* చేతిపని, శిల్పము.

Hand'i-crafts'man, *n.* శిల్పి, కంసాలి, సాలె, వడ్రంగి, మొదలగు పనివాడు.

Hand'ily, *adv.* conveniently, skillfully, సదుపాయముగా, నేర్పుగా.

Hand'iness, *n.* convenience, skill, సదుపాయము, వాటము, నేర్పు.

Handi'work', *n.* చేతిపని, కల్పన.

Hand'kerchief, *n.* చేతిగుడ్డ.

Handle, *n.* చేతితో స్పృశించు, పట్టుకొను, కొట్టుకొను, అదుపులో నుంచు.—*n.* చేతిపిడి.

Han'dling, *n.* చేతితో తాకుట, ఉపయోగించుట.

Handloom, *n.* చేమగ్గము.

Hand'made', *a.* manufactured or made by hand, చేతితో చేసిన.

Hand-maid, *n.* బానిస, పనికత్తె, సేవకురాలు.

Hand'mad'e, } *n.* a maid
Hand'maid'en, } that waits at hand, a female servant or attendant, పనికత్తె, సేవకురాలు, దాసి.

Hand'-post', *n.* దారిచూపు స్తంభము.

Hand-rail, *n.* (మేడమెట్లెక్కునపుడు) చేతితో పట్టుకొను చట్టము, లేక గొలుసు.

Hand'sel, *n.* మొదటి యనుభవము, బోణీ, సంచకరువు.

Hand'some, *a.* చక్కని, ఆకర్షణీయమైన, ఉదారమైన, దయార్ద్రహృదయముగల.

Hand'somely, *adv.* సుందరముగా, బాగుగా.

Hand'spike', *n.* భారములనెత్తెడి కఱ్ఱ.

Hand'-work = Handiwork.

Hand'-writing, *n.* వ్రాత, దస్తూరి.

Hand'y, *a.* convenient, వాటమైన, చేతికి దగ్గరైన, సదుపాయమైన.

Hand'y-dan'dy. *n.* చేతితో దాచిన దానిని తెలిసికొనెడు ఒకవిధమైన పిల్లల ఆట.

Hand'y-gripe', *n.* చేతితో పట్టుకొనుట.

Hand'y-work', *n.* చేతిపని.

Hang, *vt.* ఉరితీయు, వ్రేలాడగట్టు. —*vi.* వ్రేలాడు.

Hang-dog, *n.* look of shame, సిగ్గుతో చూచెడి చూపు.

Hang'er-on, *n.* ఒకనిపై ఆధారపడి

యుండువాడు, స్వార్థము కొఱకు ఇతరులతో తిరుగువాడు.

Hang'ing, *n.* ఉరితీయుట.

Hangsman, *n.* ఉరితీయువాడు.

Hank, *n.* నూలుదారపుకండె, స్తంభమునకు త్రాడు బిగించుటకై ఉపయోగించెడు ఇనుప ఉంగరము.

Hanker, *vi.* desire, ఆశపడు, కోరు, వాంఛించు.

Han'ky-pan'ky, *n.* కుయుక్తులు, మోసప్రయత్నములు.

Han'sel = Handsel.

Hap, *n.* అదృష్టము, యోగము.—*vi.* happen, సంభవించు.

Haphaz'ard, *n.* chance; random, ఆకస్మిక సంఘటన, దైవాధీనము. —*adv.* హఠాత్తుగా, అనుకొని వినఃకోకుండా. —*a.* అకస్మాత్తైన.

Hap'less, *a.* దురదృష్టమైన.

Haplog'raphy, *n.* రెండుసార్లు వ్రాయవలసినది ఒకసారి వ్రాయుటవల్ల కలిగిన తప్పు.

Hap'ly, *adv.* by chance, అకస్మాత్తుగా, అదృష్టవశాత్తుగా.

Hap'pen, *vi.* కలుగు, సంభవించు.

Hap'pier, *compar.* } of happy.
Hap'piest, *superl.* }

Hap'pily, *adv.* joyfully, contentedly, comfortably, fortunately, సంతోషముగా, సుఖముగా, భాగ్యవశమున, అదృ వల్ల.

Hap'piness, *n.* joy, feli bliss, gladness, conte ment, satisfaction, comf good luck, good fort సంతోషము, ఆనందము, సు సౌఖ్యము, కుశలము, అదృ కృతార్థత.

Hap'py, *a.* సంతోషమైన, మైన, సౌఖ్యవంతమైన.

Hap'py-go-lucky, *a.* taking things lightly, ద్ధగా ఉండెడి, ఆలోచన డగా.

Harakiri, *n.* కడుపుచీల్చి పద్ధతిగా చంపుట.

Ha-rangue, *n.* loud and ve ment address, దీర్ఘోపన్యా

Har'ass, *vt.* worry, trou తొందరపెట్టు, బాధించు, పీడించు

Har'assing, *a.* ఉపద్రవక బాధాకరమైన, హింసకలుగ విసిగించెడు.

Har'assment, *n.* annoya molestation, తొందరపెట్టు బాధించుట, తొందర, ఉపద్ర

Har'binger, *n.* fore-runn one that goes ahead, గా వచ్చువాడు, వచ్చునది, దానికి చిహ్నము లేక గుర్తు.

Har'bor, } n. ఓడరేవు, నౌకాశ్రయము. —vt. భద్రముగా ఉంచు, ఆశ్రయమిచ్చు, కాపాడు, ఎడమిచ్చు, చోటిచ్చు.
Har'bour, }

Har'borage, n. దాగియుండు స్థలము, శరణము.

Har'borer, n. దాగుటకు ఎడమిచ్చువాడు.

Har'b'orless, a. నిరాశ్రయమైన.

Har'bour = Harbor.

Hard, a. difficult, not soft, కష్టమైన, కఠినమైన, దయలేని, క్రూరమైన, అన్యాయమైన.—adv. కఠినముగా.

Hard-bitten', a. having a strong will, దృఢసంకల్పముగల, సులభముగా మోసపోని.

Hard-boiled, a. ఘనీభవించువరకు వండబడిన, సిగ్గుమాలిన, అభిమానములేని.

Hard'en, vt. గట్టిపఱచు, దృఢపఱచు.

Hard'ened, a. కఠినమైపోయిన.

Hard'-fa'vored, a. hard featured, ill-looking, క్రూరముఖముగల.

Hard'fist'ed, a. close-fisted, miserly, లుబ్ధుడైన.

Hard-hand'ed, a. కఠినహస్తములుగల. పాటుపడి జీవించెడు.

Hard-headed', a. Practical, not easily excited, సంపాదనలో తెలివితేటలుగల, దయాదాక్షిణ్యములులేని.

Hard-heart'ed, a. pitiless, cruel, unfeeling, feelingless, merciless, క్రూరహృదయముగల, దయాదాక్షిణ్యములులేని.

Hard'ihood, n. audacity, daring, సాహసము.

Plunge, *vi.* throw oneself into water, dive, నీళ్ళలోనికి దుముకు, మునుగు. —*n.* మునుక.

Plu′ral, *a.* & *n.* బహువచనము, రెండు.

Plus, *prep.* added to, and also, చేర్చవలసిన, కలుపవలసిన, ఇంకా. ––*n.* (+) ఇట్టిగుర్తు.

Plutoc′racy, *n.* rule by the wealthy, ధనికుల పరిపాల, ద్రవ్యవంతులచే జరుపబడు భుత్వము.

Ply, *vt.* & *vi.* work with, go to and fro betw certain places (the bus pl between two stations), చేయు, ప్రయోగించు, కొన్ని ములనడుమ పోయివచ్చు. — thickness, fold or twist, దము, దళసరి, మడత.

P.M. *n.* & *adv.* afternoon, హ్నము, పగలు 12 గంటల రాత్రి 12 గంటలవరకు గల కాల

Pneu-mat′ic, *a.* filled with వాయువుతో నింపబడిన, గాలి నడచెడు.

Pneu-mo′nia, *n.* ఊపిరితిత్తు వాపుతోగూడిన జాడ్యము.

Poach, *vi.* trespass another's land especially hurt or fish, cook an by baking it in boiling water, ఇతరుల భూమిలో ప్రవేశించి నేరముచేయు, వేసి ఉడకబెట్టు.

Pock, *n.* మశూచికమువంటి వలన శరీరముమీద ఏర్పడు లేక గంటు.

Pock'et, *n.* జేబు, చిన్న సంచి. —*vt.* జేబులో వేసికొను, అపహరించు.

Pock'et-mon'ey, *n.* చిల్లరఖర్చులకు సొమ్ము.

Pod, *n.* పొడుగుపాటికాయ, బుర్ర.

Pod'gy, *a.* బలిసిన, మందమైన.

Po'em, *n.* a composition in verse, పద్యకావ్యము.

Po'et, *n.* person who makes poems, కవి.

Po'etess, *n.* కవిత్వము చెప్పెడు స్త్రీ.

Po'etry, *n.* కవిత్వము, పద్యములు వ్రాయుట.

Poign'ant (పాయ్నంట్), *a.* very painful, piercing, keen, intense, తీవ్రమైన, తీక్ష్ణమైన, మిక్కిలి బాధాకరమైన.

Point, *n.* a sharp end, a punctuation mark, tip, cape, subject-matter, మొన, కొన, చుక్క, బొట్టు, అగ్రము, శిఖరము, సంగతి, విషయము. —*vt.* show, aim, చూపు, వ్రేలితో చూపు, గురిపెట్టు, కనబఱచు.

Point'-blank', *a.* దగ్గరగానున్నప్పుడు సూటిగా గురిపెట్టెడు.

Point'ed, *a.* మొనగల, సూటియగు.

Point'er, *n.* చూపుడుకఱ్ఱ, వేటలో మార్గముచూపు కుక్క.

Point'less, *a.* అర్థములేని.

Poise, *vt.* balance, సరితూచు, చక్కగా నిలువబెట్టు. —*n.* న్యాయమైన తీర్పు.

Poi'son, *n.* విషము. —*vt.* విషముపెట్టు, పాడుచేయు. —*a.* poisonous, విషమయమైన.

Poke, *n.* పోటు, గ్రుచ్చుట. —*vt.* పొడుచు, గ్రుచ్చు.

Pok'er, *n.* a metal rod for stirring a fire, నిప్పును కదలించు ఇనుపకోల, చీట్లాటలో ఒక విధమైన ఆట.

Po'lar, *a.* near the north or south pole, ఉత్తర, లేక దక్షిణ ధ్రువసంబంధమైన.

Pole, *n.* post, స్తంభము, కోల, కొయ్య, ధ్రువము.

Po-lem'ic, *n.* a disputing discussion controversy or disagreement, అభిప్రాయభేదము, వాదము, తర్కము.

Pole'star, *n.* ధ్రువనక్షత్రము.

Po-lice', *n.* పోలీసు, ప్రజలలో శాంతి భద్రతలను కాపాడెడి ప్రభుత్వశాఖ.

Pol'icy, *n.* plan of action, తంత్రము, యుక్తి, యోచన, కౌశలము, వివేకము, రాజనీతి.

Pol'ish, *vt.* make smooth, నునుపుచేయు, మెఱుగుపెట్టు. —*n.*

నునుపు, మెఱుగు, సభ్యత, సౌజన్యము.

Po-lite′, *a.* refined, elegant, మర్యాదగల, మంచిప్రవర్తనగల, సౌశీల్యముగల.

Pol′itic, } **Po-lit′ical,** } *a.* prudent, యుక్తిగల, జాగరూకతగల, ఉపాయమైన, రాజ్యతంత్ర సంబంధమైన.

Politi′cian, *n.* రాజనీతి నిపుణుడు, రాజ్యతంత్రజ్ఞుడు.

Pol′itics, *n.* రాజకీయములు.

Pol′ity, *n.* government, an organised society, రాజ్యపరిపాలనాపద్ధతి, నియమబద్ధమైన సంఘము.

Poll, *n.* the voting at an election, ఎలెక్షన్‌లో వోట్లు వేయుట.—*vt.* వోట్లు వేయు.

Pol′len, *n.* పుప్పొడి, పుష్పములలో నుండెడి పచ్చని రంగుగల రజస్సు.

Poll′tax, *n.* a tax on every person, తలపన్ను.

Pol-lute′, *vt.* make dirty, defile, అపవిత్రముచేయు, దోషము (కళంకము) కలుగజేయు, అంటుచేయు.

Pol-lu′tion, *n.* అపవిత్రము, అశుచి.

Po′lo, *n.* గుఱ్ఱములపై కూర్చుండి యాడెడి ఒకవిధమైన బంతియాట.

Pol-troon′, *n.* పిఱికివాడు.

Poly-an′dry, *n.* అనేక
కలిగియుండుట.

Pol′yglot, *n.* book written
several languages, బహు
గ్రంథము.

Pol′ygon, *n.* అనేకకో
ఆకారము.

Pol′ypod, *n.* బహుపాద జంతు

Poly-syl′lable, *n.* అనే
శబ్దము.

Poly-tech′nic, *a.* అనేక
నేర్పెడు.

Pol′ytheism, *n.* the belief
more Gods than one.
దైవములను నమ్ము మతము.

Po-made, } **Po-ma′tum,** } *n.* సువాసన

Pome′granate, *n.* దానిమ్మ
దానిమ్మపండు.

Pom′mel, *n.* కత్తి మొదలగువా
పిడిపైనుండు గుబ్బ.—*vt.*

Pomp, *n.* splendour, ఆడం
శోభ, వైభవము.

Pomp′ous, *a.* ఆడంబరమైన.

Pond, *n.* కొలను, గుంట,
కోనేరు.

Pon′der, *vt.* & *vi.* లోతుగా
చించు, దీర్ఘాలోచనచేయు.

Pon′derous, *a.* very
dull, tiresome, బరువైన,
పుట్టించెడి, ఆసక్తిలేని.

Pon'iard, *n.* dagger, బాకు, కటారి.

Pon'tiff, *n.* chief priest, the Pope, ప్రధానగురువు.

Pon-tif'ical, *a.* of or pertaining to the Pope, ప్రధానగురువు (పోపు)నకు సంబంధించిన.

Pon-ton, } *n.* బల్లకట్టు, చిన్న పడవ.
Pon-toon', }

Po'ny, *n.* a kind of small horse, చిన్నగుఱ్ఱము.

Pooh'-pooh', *vt.* express contempt, తృణీకరించు, అలక్ష్యపెట్టు.

Pool, *n.* మడుగు, గుంట, కొద్దిగా నీళ్లు నిలిచిన చోటు.

Poor, *a.* బీద, పేద, దరిద్రుడైన, దీనమైన, తక్కువయైన, శ్రేష్ఠరకముకాని.

Poor'house', *n.* బీదల రక్షణ కొఱకైన ధర్మశాల.

Poor'ly, *adv.* బీదగా.—*a.* చాలినంత లేని.

Pop, *n.* ఠప్ అను ధ్వని.—*vi.* ఠప్ అను శబ్దముచేయు.

Pope, *n.* క్రైస్తవమతములో రోమను కాథొలిక్కుల ప్రధానగురువు.

Pop'gun', *n.* the toy-gun, బిడ్డలాడుకొను చిన్న తుపాకి.

Popu'lar, *a.* జనప్రియుడైన, సాధారణమైన.

Popu-larity, *n.* being liked generally, జనప్రీతి, జనసమ్మతము.

Popu-la'tion, *n.* జనసంఖ్య, ప్రజావృద్ధి.

Pop'ulous, *a.* full of people, జనముతో నిండిన, బహుప్రజగల.

Por'celain, *n.* పింగాణి.

Porch, *n.* veranda, తలవాకిటి వసారా.

Por'cupine, *n.* ముండ్లపంది.

Pore, *vt.* study long & steadily, తీవ్రముగా చదువు. —*n.* a very small opening, సూక్ష్మమైన రంధ్రము, బెజ్జము.

Por'ridge, *n.* oat meal cooked in water or milk, గంజి, అంబలి, పాయసము.

Port, *n.* ఓడరేవు, తియ్యని ఘాటైన సారాయి.

Port'able, *a.* సులభముగా తీసుకొనిపోదగిన.

Por-tal, *n.* gate, door, ద్వారము, తలుపు.

Por-tend', *vt.* give warning beforehand, కీడుసూచించు, ముందుగా హెచ్చరికచేయు.

Por tent', *n.* sign, omen, రానున్న కీడును సూచించునది, దుశ్శకునము. —*a.* portentous.

Por-ter, *n.* బరువులు మోయువాడు, వాకిట కావలి కాయువాడు.

Port-fo'lio, *n.* a portable case for loose papers, the office of a minister of state *etc.*, విడికాగితములు వస్త్రములు వగైరా లుంచుకొను పెట్టె లేక సంచి, ప్రభుత్వములో మంత్రిచేయు ఉద్యోగము, అతడు నడుపుశాఖ.

Por'tico, *n.* ద్వారమండపము.



Portico.

Por'tion, *n.* భాగము, వంతు, పాలు.

Port'ly, *a.* లావైన, స్థూలమైన.

Por'trait, *n.* picture of person, ప్రతిమ, మనిషి చిత్తరువు.

Portray', *vt.* పటమువ్రాయు, చిత్తరువువ్రాయు, వర్ణించు.

Pose, *n.* position of the body, నిలుచు రీతి, శరీరముండుతీరు, ఫోటోతీయుటకు నిలుచుతీరు.—*vt.* &*vi.* ప్రశ్నవేయు, నటించు.

Po-si'tion, *n.* స్థానము, పదవి, హోదా, స్థితి.

Pos'itive, *a.* affirmative, admitting, of no ques or doubt, sure, నిజమైన, యమైన, రూఢియైన.

Pos'se, *n.* కొంతమంది మను సమూహము.

Pos-sess', *vt.* own, ha hold, occupy, కలిగియుం స్వాధీనములో నుంచుకొను.

Pos-ses'sion, *n.* possessed evil spirit, స్వాధీనము, యుండుట, అనుభవము, దయ్య పట్టియుండుట.

Pos-sess'or, *n.* owner, hold అధీనముకలవాడు, కర్త, భో అనుభవించువాడు.

Possi-bil'ity, *n.* సాధ్యత, శక్య అవకాశము.

Pos'sible, *a.* సాధ్యమైన, సంభ మైన.

Post, *n.* pillar, స్తంభము, స్థ స్థానము, ఉద్యోగము.—*vi.* చెలమైన పోవు. —*vt.* ఒకస్థ ములోనుంచు, పెట్టు, తపాల వేయు, చిఠానుండి అవర్జా కెక్కించు.—*adv.* post ha మిక్కిలి వేగముగా.

Post'age, *n.* తపాలుకూలి చార్జీ.

Post'al, *a.* తపాలుకు సంబంధించి

Post'er, *n.* బహిరంగ ప్రక చేయు కాగితము.

Pos-te'rior, *a.* back, rear, వెనుక భాగముననున్న, తరువాతి, అనంతరపు, పిమ్మటి.

Pos-ter'ity, *n.* అనంతరము, పుత్రపౌత్ర పరంపర.

Post'humous, *a.* born after the death of the father, happening after the death, తండ్రిచనిపోయిన తరువాత పుట్టిన, మరణానంతరము సంభవించిన.

Post-mor'tem, *a.* after death, మరణానంతరమైన.

Post-pone', *vt.* put off till later date, delay, నిలిపిపెట్టు, మఱియొక కాలమునకు వాయిదా వేయు.

Post'script, *n.* an addition to letter written after the writer's name has been signed, తాజాకలము, ఉత్తరము-వ్రాయుట పూర్తిచేసినపిదప చివర వ్రాసినది.

Pos'tulate, *vt.* require, demand, claim, కోరు, శాసించు, హక్కు అను కోరు, అనుకొను, తలచు.

Pos'ture, *n.* position of the body, శరీరముండుతీరు, స్థితి, రీతి, అభినయము.

Pot, *n.* కుండ, బిందె, కడవ.

Po'table, *a.* పలుచని, త్రాగదగిన.

Pot'ash', Potas'si-um, *n.* సబ్బులు మొదలగునవి చేయుటకుపయోగించు క్షారము.

Po-ta'tion, *n.* పానకము.

Po-ta'to, *n.* ఉర్లగడ్డ.

Po'tency, *n.* power, strength, శక్తి, బలము, మగతనము.

Po'tent, *a.* powerful, శక్తిగల, బలమైన.

Po-ten'tial, *a.* capable of coming into being, సంభవించదగిన, సంభవనీయమైన, శక్యమైన.

Po-ten'ti-al'ity, *n.* possibility, సాధ్యత, శక్యత.

Pot'ter, *n.* కుండలుచేయువాడు, కుమ్మరి.

Pot'tery, *n.* కుమ్మరిపని.

Pouch, *n.* bag or sack, ఒక చిన్నసంచి, తిత్తి.

Poul'try, *n.* కోళ్లుమొదలగు జంతువులు.

Pounce, *vi.* jump suddenly and seize, తటాలున దుమికి పట్టుకొను, పొంచియుండు.

Pound, *n.* a measure of weight, a unit of money, 16 ఔన్సులు, 20 షిల్లింగులు.—*vt.* strike or beat heavily again and again, మెత్తగా దంచు, కొట్టు.

Pound, *n.* పశువులను తోలిపెట్టు దొడ్డి, బందెలదొడ్డి.

Pour, *vt.* పోయు, కురియు.

Pout, *vt.* మూతిముడుచుకొను, కోపముచేత పెదిమలు ముందుకు పొడుచు.

Pov′erty, *n.* దారిద్ర్యము.

Pow′der, *n.* పొడి, మందు. —*vt.* పొడి చేయు.

Pow′er, *n.* strength, force, might, శక్తి, బలము, అధికారము, పలుకుబడి, సేన.

Pow′erful, *a.* అధికారము గల, శక్తిగల.

Pox, *n.* మశూచికము వంటి అంటు వ్యాధి.

Prac′ticable, *a.* that can be done, feasible, చేయుటకు సాధ్యమైన, ఆచరింపదగిన.

Prac′tical, *a.* అనుభవము గల, అభ్యాససిద్ధమైన, అనుభవములో నుండెడి.

Prac′tice, *n.* అభ్యాసము, అలవాటు, వాడుక, ఆచరణము.

Prac′tise, *vt.* & *vi.* అభ్యసించు, ప్రయత్నించు.

Prac-ti′tioner, *n.* అభ్యాసపరుడు, ఒక వృత్తి నభ్యసించిన వాడు.

Praise, *n.* పొగడ్త, స్తుతి, శ్లాఘ. —*vt.* speak well of, పొగడు, స్తుతించు, శ్లాఘించు.

Praise′wor′thy, *a.* deserving praise, శ్లాఘనీయమైన, స్తుతింపదగిన, ఆమోదింపదగిన.

Prance, *vi.* దుముకు.

Prank, *n.* piece of mischi
పరిహాసకృత్యము, చిలిపితనము.

Prate, *vt.* & *vi.* వదరు, వా
ప్రేలు.

Prat′tle, *n.* talk as child
పిచ్చిమాటలు, వదరులు.

Prawn, *n.* రొయ్యచేప.

Pray, *vi.* & *vt.* ప్రార్థించు, ప్ర
మాలు, అర్థించు.

Pray′er, *n.* ప్రార్థన, కోరిక, ఆ
ధన.

Preach, *vt.* give earnest adv
బోధించు, ఉపన్యసించు,
శించు.

Preach′er, *n.* ఉపదేశకుడు,
చువాడు.

Pream′ble, *n.* an introduct
to a speech or writi
ఉపోద్ఘాతము, అవతారిక,

Pre-ca′rious, *a.* అస్థిరమైన,
శ్చయమైన, ఉపద్రవకరమై
సందిగ్ధమైన.

Pre-cau′tion, *n.* care tak
beforehand, ముందుజాగ్రత్త

Pre-cau′tionary, *a.* ముందు
త్తగల, జాగరూకమైన.

Pre-cede′, *vi.* go before, ముం
గా పోవు.

Pre-ced′ence, } *n.* coming be
Pre-ced′ency, } fore in ti

or order, greater importance, ముందుగావచ్చుట, ఎక్కువ ప్రాముఖ్యత.

Pre-ced'ent, *n.* ముందుగా జరిగినది. —*a.* ముందుజరిగిన.

Pre'cept, *n.* rule or direction, ఆచారము, విధి, నీతి, మర్యాద.

Pre-cep'tor, *n.* గురువు, పురోహితుడు.

Pre'cinct, *n.* boundary, limit, సరిహద్దు, ఆవరణ, పర్యంతము.

Pre'cious, *a.* గొప్పవెలగల, అసాధారణమైన, అమూల్యమైన.

Precip'itate, *vt.* hasten the beginning of, త్వరచేయు, తొందరచేయు, తలక్రిందుగా పడునట్లు త్రోయు. —*vi.* త్వరపడు.—*n.* ఒక ద్రవములో కరిగియుండి అడుగునకు దిగిన పదార్థము.

Pre.cise', *a.* exact, accurate, సరియైన, ఖచ్చితమైన, నికరమైన.

Pre.ci'sion, *n.* ఖచ్చితముగానుండుట, సరిపోవుట.

Pre.clude', *vt.* shut out, prevent, ఆటంకపఱచు, అడ్డగించు, తొలగించు.

Pre.co'cious, *a.* developed too early, అకాలపక్వమైన, ఈడుకు మించిన బుద్ధిగల.

Pre.coc'ity, *n.* early maturity, అకాలపరిపక్వము.

Pre-con.ceive', *vt.* form idea beforehand, ముందుగానే అభిప్రాయము నేర్పరచుకొను, ముందుగానే ఊహించు.

Precon'cert, *vt.* arrange beforehand, ముందుగానే ఏర్పాటు చేసుకొను.

Pre.cur'sor, *n.* forerunner, రాబోవుదానిని తెలుపునది.

Pred'atory, *a.* of or inclined to plundering or robbery, కొల్లపెట్టెడు, దోచుకొనెడు.

Prede.ces.sor, *n.* పూర్వాధికారి, పూర్వుడు, ఉద్యోగము మొదలగువానియందు ఒకనికి ముందుండినవాడు.

Pre-destina'tion, *n.* fate, destiny, విధి, తలవ్రాత, దైవసంకల్పము.

Pre-des'tine, *vt.* foreordain, ముందుగానే విధించు, పూర్వమే నిశ్చయించు.

Pre.deter'mine, *vt.* ముందుగా నిశ్చయముచేయు.

Predic'ament, *n.* an unpleasant, trying or dangerous situation, క్లిష్టదశ, చిక్కుదశ, ఇబ్బంది, అవస్థ.

Pred'icate, *n.* వ్యాకరణములో క్రియ.

Pre-dict, *vt.* foretell, prophesy,

ముందుగా చెప్పు, జోస్యము చెప్పు. —*n.* prediction.

Pre-di-lec'tion, *n.* liking, preference, ఇష్టత, ప్రీతి, కోరిక.

Pre-dispo-si'tion, *n.* పక్షపాతము, ఇష్టము, ఉద్యుక్తత.

Pre-dominant, *a.* ప్రబలమైన, ప్రధానమైన.

Pre-dom'inate, *vi.* be greater in strength, power or influence, ప్రబలమైయుండు, ప్రాముఖ్యత కలిగియుండు.

Pre-em'inence, *n.* excellence, being at the top, శ్రేష్ఠత్వము, అగ్రగణ్యత్వము, ప్రాముఖ్యత.

Pre-em'inent, *a.* సర్వశ్రేష్ఠమైన, సర్వోత్కృష్టమైన.

Pre-empt (pre'empt), *vt.* ఇతరుని కంటె ముందుగా స్వాధీనపెట్టు.

Preen (pren), *vi.* జాగ్రత్తగా దుస్తులు ధరించు, శృంగారించుకొను.

Pref'ace, *n.* పీఠిక, తొలిపలుకు.

Prefect, *n.* monitor, స్కూలులో బడిపిల్లలకు పెద్ద.

Pre-fer', *vt.* like better, choose, ఎన్నుకొను, ఏరుకొను, మంచిదాని నేర్పఱచుకొను.

Pref'erable, *a.* more desirable, మేలైన, ఎంచుకొనదగిన.

Pref'erence, *n.* choice, ఎంచుకొనుట, మెచ్చుకొనుట, చూపుట.

Pref'eren'tial, *a.* of giv or receiving preferen ఎన్నుకొనదగు, మెచ్చుకొనదగు.

Pre-fix', *n.* ఒక పదమునకు పేరునకు ముందుగా ఉపసర్గము.

Preg'nancy, *n.* being a child, కడుపులో యుండుట, గర్భము.

Preg'nant, *a.* గర్భవతియైన, పుతోనున్న.

Prej'udice, *n.* bias, parti పక్షపాతము, నిజము కుండ ముందుగా నేర్పఱచు అభిప్రాయము. —*vt.* మనసు మనస్సు చెడగొట్టు, హానిచేయు.

Pre-lim'inary, *a.* somethi preparatory, మొట్టమొద ఆరంభమందు చేయబడిన.

Pre'lude, *n.* anything serv as an introduction, అవతారిక, ముందుగా చెప్పబడి

Prema-ture', *a.* before proper time, పక్వముకా పచ్చిదైన, యుక్తకాలము ముందైన, అకాలమైన.

Pre-med'itate, *vt.* consider plan beforehand, ముంద పథకమేర్పరచుకొను.

Pre'mier, *n.* chief minister, ప్రధాన మంత్రి. —*a.* first in rank, ప్రధానమైన, ముఖ్యమైన.

Pre-mise, *n.* ముందుగా చెప్పబడినది, పూర్వసిద్ధాంతము.

Pre'mium, *n.* reward, prize, money paid for insurance, బహుమానము, పారితోషికము, లాభము, ఫలము, జీవితభీమాకై కట్టిన సొమ్ము.

Premo-ni'tion, *n.* a forewarning, ముందుగా ఇవ్వబడిన హెచ్చరిక.

Pre-occu-pa'tion, *n.* ముందుగా ఆక్రమించుకొనుట, వేరే పనిమీద నుండుట.

Pre par'atory, *a.* సిద్ధముచేయునట్టి, తయారగునట్టి.

Pre-pare', *vt.* తయారుచేయు.—*vi.* తయారగు, సిద్ధమగు.

Pre-pon'derance, *n.* greater number, greater weight, మిక్కిలి పెద్దసంఖ్య, ఎక్కువభారము.

Pre-pon'derant, *a.* weighing more, ఎక్కువభారముగల, ప్రబలమైన.

Pre-po.si'tion, *n.* విభక్త్యర్థకమైన అవ్యయము.

Prepos-sess', *vi.* fill (a person) with a feeling, ఒక వ్యక్తిలో ముందుగానే భావములు కలుగజేయు.

Prepos-ses'sion, *n.* bias, prejudice, పక్షపాతము.

Pre-pos'terous, *a.* contrary to nature, reason or commonsense, విపరీతమైన, అక్రమమైన, న్యాయవిరుద్ధమైన.

Pre-req'uisite, *n.* a thing required beforehand, ముందుగా కావలసియున్నది, పూర్వాకాంక్షితము.

Pre-rog'ative, *n.* privilege, right, ప్రత్యేకమైనహక్కు లేక అధికారము.

Pre'sage, *n.* a feeling that something is to happen, omen, ముందుసూచన, శకునము.

Pre-scribe', *vt.* order, ఆజ్ఞాపించు, విధించు, నియమించు.

Pre-scrip'tion, *n.* an order, direction, ఆజ్ఞ, విధి, ఔషధములను నిర్ణయించిన చీటీ.

Pre-scrip'tive, *a.* established by law or custom, చిరకాలభుక్తమైన, చిరకాలానుభవసిద్ధమైన.

Pres'ence, *n.* being present in a place, ఉనికి, హాజరు, సమక్షము, సన్నిధి, సముఖము, ఆసానము.

Pres′ent, *a.* at hand, not absent, ఉన్న, హాజరుగానున్న, సమక్షమందున్న, వర్తమానపు, ప్రస్తుతపు.—*n.* ఇప్పటికాలము, వర్తమానకాలము, ప్రస్తుతము, ఈనాము, కట్నము.—*vt.* ఎదుటబెట్టు, హాజరుపెట్టు, చూపు, ఇచ్చు, సమర్పించు.

Presen-ta′tion, *n.* కనబఱచుట, బహుమానమిచ్చుట.

Pre-sen′timent, *n.* రాబోవు శుభాశుభములను గుఱించి మనస్సుకు తట్టెడి శంక లేక అనుమానము.

Pres′ently, *adv.* soon, ఇప్పుడే, తత్క్షణమే, తోడుతనే, కొద్దిసేపులోనే.

Preser-va′tion, *n.* keeping safe, భద్రపఱచుట, కాపాడుట.

Pre-ser′vative, *a.* anything that will prevent perishing, కాపాడదగిన, భద్రపఱుపజాలిన. —*n.* చెడిపోకుండ కాపాడునది.

Pre-serve′, *vt.* keep up, maintain, జాగ్రత్తపెట్టు, చెడిపోకుండ భద్రపఱచు, రక్షించు, కాపాడు.

Pre-side′, *vi.* have authority, have control, అధికారము కలిగియుండు, ముఖ్యుడుగానుండు, అధ్యక్షతవహించు.

Pres′idency, *n.* అధ్యక్షత, రాజధాని.

Pres′ident, *n.* అధ్యక్షుడు, సభాప

Presi-den′tial, *a.* అధ్యక్ష సంబంధించిన.

Press, *vt.* push, force, అణచు, నొక్కు, అదుము, ముందుకు త్రోయు, బలవంతముచేయు, నొక్కిచెప్పు. —*vi.* అత్యవసర, అవసరపడు, మనస్సుకు గట్టి తగులు. —*n.* ముద్రాయంత్రము, అచ్చువేయుట, వార్తాపత్రికలు.

Press′ing, *a.* urgent, జరూరైన, అవసరమైన.

Pres′sure, *n.* force, బలము, శక్తి, అణచుట, నొక్కుట, అవసర తొందర, బాధ, కష్టము, ఒత్తి

Pres′tige, *n.* reputation influence, పరువు, మర్యా మానము.

Pres′to, *adv.* శీఘ్రముగా.

Pre-sum′able, *a.* అనుకొనదగి ఊహింపదగిన.

Presumably (pre-zyum′a-bl *adv.* probably, బహుశా.

Pre-sume′, *vt.* suppose, take for granted, ఊహించు, అనుకొ తలచు.

Pre-sump′tion, *n.* ఊహ, అభి ప్రాయము, నమ్మకము.

Pre-sump′tuous, *a.* too b daring, అతిధైర్యముగల, ముగల.

Pre-tence', *n.* నటన, టక్కరితనము.

Pre-tend', *vi.* నటించు, టక్కుచేయు, కపటముగా ప్రవర్తించు.

Pre-tend'er, *n.* person who pretends, నటించువాడు, కపటి.

Pre-ten'sion, *n.* నటన, టక్కు, వ్యాజము, బడాయి.

Preter-nat'ural, *a.* abnormal, supernatural, అస్వాభావికమైన, విపరీతమైన.

Pre'text, *n.* misleading cause, మిష, నెపము, శంక, వ్యాజము.

Pret'ty, *a.* అందమైన, ముచ్చటైన, ముద్దులొలికెడు.

Pre-vail', *vt.* & *vi.* induce, వ్యాపించియుండు, గెలుచు, ఒప్పించు, సమ్మతింపజేయు.

Prev'alence, *n.* widespread occurrence, వ్యాపించుట, అన్నిచోట్లను ప్రబలుట.

Prev'alent, *a.* widespread, వ్యాపించియున్న, విస్తారముగానున్న, ప్రబలమైన.

Pre-var'icate, *vi.* lie, turn aside from the truth in a speech or act, సందిగ్ధముగా చెప్పు, నిజముదాచు, అబద్ధముచెప్పు.

Pre-vent', *vt.* ఆపు, ఆటంకపఱచు, అడ్డముచేయు, నిలుపు.

Pre-ven'tion, *n.* obstruction, ఆటంకము, అభ్యంతరము.

Pre-vent'ive, *a.* ఆటంకపెట్టెడు, రాకుండచేసెడు.

Pre'vious, *a.* coming before, that came before, జరిగిపోయిన, గతించిన, పూర్వపు.

Pre'viously, *adv.* ముందుగా.

Prey, *n.* booty, spoil, ఎర, ఆహారము, బలాత్కారముగా పట్టుకొనబడినది. —*vt.* చంపితిను.

Price, *n.* cost, వెల, క్రయము. — *vt.* వెలకట్టు.

Price'less, *a.* అమూల్యమైన.

Prick, *n.* a sharp point, ముల్లు, నొప్పి. —*vt.* puncture, erect, గ్రుచ్చు, పొడుచు, నొప్పించు, కన్నముచేయు, నిక్కబొడుచు. —*vi.* కట్టముపై పోవు.

Prick'ly, *a.* ముళ్లగల, గ్రుచ్చుకొనెడు, నొచ్చెడు.

Prick'ly-heat', *n.* చెమటకాయలు.

Prick'ly-pear', *n.* నాగజెముడు.

Pride, *n.* conceit, vanity, గర్వము, అహంకారము, అహంభావము, మదము, ఆడంబరము. —*vi.* గర్వపడు. [పురోహితుడు, అర్చకుడు.

Priest, *n.* గురువు, ఆచార్యుడు,

Priest'ly, *a.* మతాచార్యుల సంబంధమైన.

Prig, *n.* గర్వపోతు, పొగరుబోతు.

Prim, *a.* neat, proper, ముస్తాబైన, సొగసైన.

Pri′mal, *a.* of early times, primeval, మొదటి, పూర్వకాలపు, ప్రధానమైన.

Pri′marily, *adv.* chiefly, principally, ముఖ్యముగా, ప్రధానముగా.

Pri′mary, *a.* first in time, మొట్ట మొదటి, ప్రధానమైన.

Pri′mate, *n.* క్రైస్తవ మతములో ప్రధానమైన (ఆర్చిబిషప్) ఆచార్యుడు లేక మతగురువు.

Prime, *a.* chief, first in rank, మొదటి, ప్రథమశ్రేష్ఠమైన, ముఖ్యమైన.—*n.* youth, నవయౌవనము, ప్రథమభాగము, ఆరంభము.—*vt.* తుపాకి చెవిలో మందు వేయు.

Prim′er, *n.* first book in reading, బాలశిక్ష, ప్రథమ పుస్తకము.

Pri-me′val, *a.* original, ఆదిమమైన, మొట్టమొదటి, పూర్వకాలపు.

Primi′tive, *a.* very early, living long ago, ఆదికాలపు, ప్రాచీనమైన, పూర్వకాలపు.

Primo-gen′iture, *n.* seniority by birth, జ్యేష్ఠపుత్రునికి వారసత్వము, అగ్రజత్వము.

Pri-mor′dial, *a.* సృష్టియందు, మొదటిదైన, అదిమమైన.

Prim′rose′, *n.* ఏనుగు పల్లేరువంటి ఒక పువ్వు.

Prince, *n.* son of a king, రా కుమారుడు.

Prin′cess, *n.* daughter of a king, రాజకుమార్తె, రాజభార్య, రాణి.

Prin′cipal, *a.* chief, main, ప్రధానమైన, ముఖ్యమైన.—*n.* ముఖ్యుడు, ప్రధానోద్యోగుడు, ప్రధానోపాధ్యాయుడు.

Principal′ity, *n.* ఆధిపత్యము, రాజ్యము, ప్రభుత్వము.

Prin′ciple, *n.* law, doctrine, rule, essence, నీతిసూత్రము, ముఖ్యసూత్రము, విధి, నియమము, పద్ధతి, సారము.

Prin′cipled, *a.* నీతిగల, ధర్మముగల.

Print, *vt.* impress, stamp, take impression from type, ముద్రవేయు, అచ్చువేయు.—*n.* ముద్ర, అచ్చు, సమాచారపత్రిక, చీటీగుడ్డ.

Print′er, *n.* అచ్చువేయువాడు.

Print′ing-press′, *n.* అచ్చువేయు యంత్రము.

Pri′or, *a.* earlier, previous, ముందుజరిగిన, ముందరి.

Pri-or′ity, *n.* being earlier in time, ముందైయుండుట, పూర్వముజరిగినది.

Prism, *n.* చదునైన ప్రక్కలుగల గాజుకడ్డీ.

Pris′on, *n.* చెఱసాల, కారాగృహము.

Pris′oner, *n.* ఖైదీ, బందీ.

Pris′tine, *a.* primitive, ancient, పురాతనమైన, ఆదిమకాలమునకు సంబంధించిన.

Pri′vacy, *n.* గుప్తత, మఱుగుస్థలము, రహస్యము.

Pri′vate, *a.* not for the public, ఏకాంతమైన, సొంతమైన, స్వకీయమైన.

Pri-va′tion, *n.* lack of comforts or necessities of life, want, అభావము. లేమి, ఆహారాది శూన్యత, కష్టము.

Priv′ilege, *n.* right, advantage or favour, ప్రత్యేకహక్కు, ఆధిక్యత, సౌకర్యము.

Priv′ileged, *a.* విశేషహక్కులియ్యబడిన, ఆధిక్యతగల.

Priv′ity, *n.* secrecy, రహస్యము.

Priv′y, *a.* private, secret, స్వకీయమైన, ఏకాంతమైన. — *n.* మఱుగుపెరడు.

Prize, *n.* బహుమానము, పారితోషికము, లాభము. — *vt.* esteem, గొప్పగా భావించు, వెల నిశ్చయించు.

Prize′-fight′, *n.* fight with [fists, మల్లయుద్ధము.

Proba-bil′ity, *n.* chance, బహుశః జరుగదగినస్థితి, సంభావ్యత, సంభవింపదగినది.

Prob′able, *a.* likely to happen, సంభావ్యమైన, జరుగదగిన.

Probably, *adv.* బహుశః.

Pro′bate, *n.* మరణశాసన ప్రమాణము, వీలునామా.

Pro-ba′tion, *n.* trial or testing of conduct, character, qualifications etc., అర్హత నిశ్చయించుటకు పరీక్షలో నుంచు కాలము, అర్హతాపరిశోధనము.

Pro-ba′tioner, *n.* person who is on probation, పరీక్షలోనున్నవాడు, నవశిష్యుడు.

Probe, *vt.* search into, examine thoroughly, లోతుగా పరిశీలించు, పరిశోధనచేయు.

Prob′ity, *n.* honesty, uprightness, సత్యప్రవర్తన, న్యాయబుద్ధి.

Prob′lem, *n.* question, సమస్య, చిక్కు ప్రశ్న.

Problem-at′ic, Problem-at′ical, *a.* having the nature of a problem, అనిశ్చితమైన, సందిగ్ధమైన, వివాదాస్పదమైన.

Pro-ce′dure, *n.* way of proceeding, జరుపవలసిన లేక జరుగవలసిన పద్ధతి, రీతి, క్రమము, వాడుక, ఆచారము.

Proceed′, *vi.* move forward, ముందుకుజరుగు, పోవు, వెళ్లు.

Pro′ceeds, *n.* results, money obtained from a sale, ఫలితము, అమ్మకమువలన వచ్చిన ధనము.

Pro′cess, *n.* a series of actions or changes, an act of law, జరుగుట, నడచుట, క్రమము, పద్ధతి, కొన్నిపనులు లేక మార్పులుకలుగు పద్ధతి, కోర్టులో హాజరుకావలసినదిగా పంపు నోటీసు లేక సమను.

Pro-ces′sion, *n.* ఊరేగింపు, ఉత్సవము.

Pro-claim′, *vt.* make known publicly, announce, ప్రకటించు, బహిరంగపఱచు, చాటించు.

Procla-ma′tion, *n.* చాటింపు, ప్రకటన, అధికారపత్రిక.

Pro-cras′tinate, *vt.* put things off to a later date, delay, వాయిదావేయు, ఆలస్యముచేయు, విలంబముచేయు.

Pro-crasti-na′tion, *n.* ముందుకు వాయిదావేయుట, ఆలస్యము చేయుట.

Pro-cure′, *vt.* obtain by care or effort, get, సంపాదించు, తెచ్చు. —*n.* procurement, సంపాదించుట.

Prod, *vt.* poke with something pointed, stir up, పొడుచు. —*n.* పొడిచెడు ఆయుధము.

Prod′igal, *a.* wasteful, wasting money or other things, దుర్వ్యయముచేసెడు, చేసెడు. —*n.* దుర్వ్యయము యువాడు.

Prod′igy, *n.* a marvel, wonder, అద్భుతము, ఆశ్చర్యము, వింత. —*a.* prodigious.

Pro-duce′ (ప్రొడ్యూస్), bring forward, show, చు, ఉత్పత్తిచేయు, చూపించు, కనబఱచు. —పంట, పండించినది.

Pro-du′cer, *n.* పుట్టించువా పండించువాడు.

Prod′uct, *n.* ఫలము, పంట, త్తిచేయబడినది, గుణకారలబ్ధ

Pro-duc′tion, *n.* ఉత్పత్తిచేయు గ్రంథమువ్రాయుట.

Pro-fane′, *a.* not sacred, విత్రమైన, పావనముకాని, దూషణకరమైన.

Pro-fan′ity, *n.* use of profa language, దైవనింద, అపచార అపవిత్రత.

Pro fess′, *vt.* declare openly, lay claim to, avow,

ముగా చెప్పుకొను, తనకు తెలియునని నొక్కి చెప్పు.

Pro-fes'sion, *n.* వృత్తి, వ్యాపారము, బహిరంగముగా చెప్పుకొనుట.

Pro-fess'or, *n.* a person who professes, కళాశాలోపాధ్యాయుడు, అధ్యాపకుడు.

Prof'fer, *vt.* offer, ఇయ్యబోవు, ఇచ్చజూపు.—*n.* ఇయ్యబోవుట.

Pro-fi'cience, }
Pro.fi'ciency, } *n.* ప్రావీణ్యత, నిపుణత, కౌశలము, పాండిత్యము, జ్ఞానము.

Pro fi'cient, *a.* పాండిత్యముగల. —*n.* విద్వాంసుడు.

Pro'file, *n.* outline, ఆకారము, ఆకృతి.

Prof'it, *n.* లాభము, ఆదాయము, ఫలము, ప్రయోజనము.—*vt.* లాభముకలుగజేయు.—*vi.* ఫలించు.

Prof'itable, *a.* లాభకరమైన.

Pro-fit'eer, *n.* యుద్ధకాలములో లాభముతీయువాడు.

Prof'ligate, *a.* very wicked, shamelessly bad, దుష్ప్రవర్తనగల, చెడునడతగల.—*n.* దుష్ప్రవర్తనగలవాడు, దుర్మార్గుడు.

Pro.found', *a.* very deep, deeply felt, లోతైన, గాఢమైన, త్రికరణశుద్ధియైన.

Pro fun'dity, *n.* త్రికరణశుద్ధి.

Pro-fuse', *a.* very abundant, విస్తారమైన, ధారాళమైన, సమృద్ధిగల.—*n.* profusion.

Pro-gen'itor, *n.* మూలపురుషుడు, పూర్వికుడు.

Prog'eny, *n.* children, descemdants, సంతానము, సంతతి.

Prog-nos'tic, *a.* indicating something in future, predictive, రాబోవునది సూచించెడి, సూచకమైన.

Pro'gramme, *n.* కార్యక్రమము.

Prog'ress, *n.* అభివృద్ధి, పురోగమనము. —*vi.* ముందుకుపోవు.

Pro-gres'sion, *n.* forward movement, ముందుకుపోవుట, పురోగతి.

Pro-gress'ive, *a.* వృద్ధిపొందుచున్న, పెరుగుచున్న.

Pro-hib'it, *vt.* prevent, forbid, కూడదను, ఆటంకపఱచు, నిరోధించు.

Prohi-bi'tion, *n.* ఆటంకము, నిరోధము, (మద్యపాన) నిషేధము.

Pro-ject', *n.* a plan, పథకము. —*vi.* ముందుకు పొడుచుకొని వచ్చు, ఉబికియుండు.

Pro-ject'ile, *n.* an object that can be known or hurled, విసరివేయదగిన వస్తువు. —*a.* ఱువ్వదగిన.

Pro-jec′tion, *n.* ముందుకు పొడుచుకొని లేక జరిగి వచ్చుట.

Pro-ject′or, *n.* person who forms projects, ప్రాజక్టులను నిర్మించువాడు, (సినిమా) తెరమీద బొమ్మలను చూపుయంత్రము.

Prole-tariat, *n.* the labouring class, పాటకజనము.

Pro-lif′ic, *a.* producing much, ఎక్కువగా ఫలించెడు, సంతానవంతమైన, సారవంతమైన.

Pro-lix′, *a.* too long, tedious, చిన్నయూహను పెక్కుమాటలలో చెప్పు, పొడుగైన, విసుగు పుట్టించెడు.

Pro′logue, *n.* preface, నాటకారంభమునందలి ప్రస్తావన, నాంది.

Pro-long′, *vt.* పొడిగించు, పెంచు.

Prome-nade′, *n.* విలాసార్థము నడచెడు నడక, విహారస్థలము.

Prom′inence, *n.* being distinguished or conspicuous, ఔన్నత్యము, ప్రాధాన్యము, ఎత్తైన భాగము.

Prom′inent, *a.* ముఖ్యమైన, ఉన్నతమైన, ప్రధానముగా గోచరించెడు.

Pro-mis′cuous, *a.* mixed and in disorder, సంకరమైన, మిశ్రమమైన, అభేదముగా కలిసిన.

Prom′ise, *n.* వాగ్దానము, ఖరారు, ఇచ్చినమాట.—*vt.* & *vi.* వాగ్దానముచేయు.

Prom′ising, *a.* hopeful, ప్ర వృద్ధికి రాదగిన, ముందుకురాదగిన, ఆశాజనకమైన.

Prom′issory, *a.* ఖరారుచేసిన, వాగ్దానము చేసిన.

Pro-mote′, *vt.* raise in rank or importance, వృద్ధిచేయు, సహాయపడు, పైహోదాకు పంపు.

Pro-mo′tion, *n.* వృద్ధిచేయుట, ఉన్నతస్థితికి తీసుకొనివచ్చుట.

Prompt, *a.* quick, in time, వెంటనే, తత్క్షణమేచేసెడు, చురుకుగల.—*vt.* ప్రేరేపించు, ఉత్సాహపఱచు, పురికొలుపు, మఱచిపోయిన పదములను జ్ఞాపకముచేయు.

Prompt′itude, *n.* త్వరితము, వేగము, ఉత్సాహము.

Prompt′ly, *adv.* తత్క్షణమే, వెంటనే.

Pro-mul′gate, *vt.* announce officially, అధికారరీత్యా ప్రకటనచేయు, ప్రకటించు, జారీచేయు.

Prone, *a.* inclined, liable, వాలియున్న, ఇష్టముగల, బోర్లపరుండియున్న.

Prong, *n.* ముల్లుకోల, శూలము.

Pro′noun, *n.* సర్వనామము (నామవాచకమునకు బదులుగా వచ్చు పదము).

Pro-nounce, *vt.* affirm,

నించి చెప్పు, నిశ్చయముచెప్పు, ఉచ్చరించు, మాట్లాడు.

Pro-nounce'd, *a.* నిశ్చయింపబడిన.

Pronouncement (pro-nouns-ment), *n.* declaration, ప్రకటన. [పలుకుబడి.

Pro-nunci-a'tion, *n.* ఉచ్చారణ,

Proof, *n.* demonstration, రుజువు, నిదర్శనము, ప్రమాణము, సాక్ష్యము, అభేద్యమైనది, లొంగనిది.— *a.* దృఢమైన. [యిచ్చు.

Prop, *vt.* ఆధారమిచ్చు, ఆసరా

Propa-gan'da, *n.* ప్రచారము, ఒకానొకమతమును లేక అభిప్రాయమును ప్రచారముచేసెడు విధానము.

Prop'agate, *vt.* produce young, increase in number, పుట్టించు, కని వృద్ధిచేయు, ప్రచారముచేయు.

Propa-ga'tion, *n.* వృద్ధి. [నెట్టు.

Pro-pel', *vt.* ముందటికిత్రోయు,



Propeller.

Pro-pel'ler, *n.* ముందటికిత్రోయు యంత్రము.

Pro-pen'sity, *n.* a natural inclination or bent, స్వభావసిద్ధమైన మనోలక్షణము, ఇష్టము.

Prop'er, *a.* fit, right, యుక్తమైన, యోగ్యమైన, తగిన.

Prop'erly, *adv.* తగినట్లుగా, యుక్తముగా.

Prop'erty, *n.* quality, estate, గుణము, లక్షణము, స్వభావము, ఆస్తి, సొత్తు, స్వామ్యము.

Proph'ecy, *n.* foretelling, భవిష్యత్తును చెప్పుట, సోదెచెప్పుట.

Proph'et, n. person who tells what will happen, దీర్ఘదర్శి, సోదెచెప్పువాడు, భగవత్ప్రేరితమై చెప్పువాడు.

Prophy-lac'tic, *a.* రోగమురానీయకుండ చేసెడు(మందు).

Pro-pin'quity, *n.* nearness, రక్తసంబంధము, దగ్గరగా నుండుట.

Pro-pi'tiate, *vt.* appease or conciliate, శాంతింపజేయు, అభిమానము సంపాదించు, సంతోషింపజేయు.

Pro-pi'tious, *a.* favourable, ప్రసన్నమైన, కృపగల, అనుకూలమైన.

Pro-por'tion, *n.* ratio, part, పాలు, భాగము, భాగములయొక్క పరస్పరసంబంధము.

Pro-por'tional, *a.* in the proper proportion, suitable, తగిన,

యుక్తభాగమైన, సరియైన సంబంధ సామ్యము గల.

Pro-pos'al, *n.* plan, scheme, suggestion, ఆలోచన కెదుట బెట్టినసంగతి, పథకము, ఉపపాదనచేయబడినది.

Pro pose', *vt.* ఉపపాదించు, ప్రస్తావించు. —*n.* proposition.

Pro-pound', *vt.* put forward, propose, ఎదుటబెట్టు, ప్రతిపాదించు.

Pro-pri'etor, *n.* owner, యజమాని, స్వంతదారుడు, ఖామందు.

Pro-pri'ety, *n.* proper behaviour, fitness, యుక్తత, మర్యాద, ఔచిత్యము.

Pro-pul'sion, *n.* driving forward, ముందుకు త్రోయుట, నెట్టుట.

Pro rogue', *vt.* to dismiss at the end of a session, (శాసన సభ లేక పార్లమెంటును) కొంత కాలము వఱకు వాయిదా వేయుట (నిలిపియుంచుట).

Pro-sa'ic, *a.* like prose, ordinary, వచనమువంటి, సాధారణమైన, ఉద్రేకము లేని.

Pro-scribe', *vt.* outlaw, అధికార పూర్వకముగా నిషేధించు, చలామణి కాకుండ చేయు.

Prose, *n.* వచనము, గద్యము.

Pros'ecute, *vt.* bring before a court of law, carry out, కోర్టులో నేరము నిరూపించు, అనుసరించు, కొనసాగించు.

Prose-cu'tion, *n.* కోర్టులో నేరము నిరూపించుట, చర్యపుచ్చుకొనుట.

Pros'elyte, *vt.* to convert from one opinion or religion into another, అన్యమతము నవలంబింపజేయు, స్వమతముగాని అభిప్రాయముగాని మార్చు.

Pros'ody, *n.* ఛందస్సు, పద్యములు మొదలగునవి వ్రాయుటలో గల లక్షణము.

Pros'pect, *n.* view, scene, దృగ్గోచర ప్రదేశము, దృశ్యము, ఆశ, ముందుచూపు, ఆపేక్ష.

Pro-spec'tive, *a.* expected, రాబోవుదానికి సంబంధించిన, ఊహింపబడిన.

Pro-spec'tus, *n.* ప్రచురింపబోవు గ్రంథము మొదలగువానిని గూర్చిన ప్రకటన, ఒకానొక సంస్థకు సంబంధించిన సంగ్రహము పథకము.

Pros'per, *vi.* వృద్ధిపొందు, వర్ధిల్లు.

Pros-per'ity, *n.* శ్రేయస్సు, అభివృద్ధి.

Pros'titute, *n.* వ్యభిచారిణి, a mercenary, నీచుడు,

కొఱకు నీచకృత్యములను ఒప్పుకొనువాడు.

Prosti tu'tion, *n.* వ్యభిచారము.

Pros'trate, *vi.* lay down flat, cast down, సాగిలపడు, బోర్లపడు, సాష్టాంగనమస్కారము చేయు.—*a.* సాగిలపడిన, దీనస్థితిలో పడియున్న, క్రుంగిపోయిన. —*n.* prostration.

Pro'tean, *a.* readily variable, కామరూపియైన.

Pro.tect', *vt.* రక్షించు, కాపాడు, పోషించు. —*n.* protection, రక్షణ, పోషణ.

Pro tect'or, *n.* రక్షకుడు, కాపాడువాడు.

Pro'tein, *n.* ఆహారములో మాంసకృత్తులుగల పదార్థము.

Pro-test', *vi.* ఎదురుతిరుగు, ఆక్షేపణచేయు. —*n.* ఎదురుతిరుగుట, ఆక్షేపణ చేయుట.

Prot'estant, *a.* విరుద్ధాభిప్రాయము చెప్పెడు.—*n.* విరుద్ధాభిప్రాయము చెప్పెడివాడు, రోమన్ కాతలిక్ మతమునకు విరుద్ధమైన మతము నవలంబించువాడు.

Pro'totype, *n.* imitation, నమూనా, నకలు, మాదిరి.

Pro.tract', *vt.* draw out, extend, lengthen, దీర్ఘముచేయు, సాగించు, పెంచు.

Pro-trac'ted, *a.* పెరిగిన, దీర్ఘకాలముగా జరుగుచున్న.

Pro-trude', *vt.* ముందటికిత్రోయు. —*vi.* bulge, ముందుకువచ్చు, ముందు కుబుకు.

Pro-tru'sion, *n.* ముందుకు వచ్చియుండుట, ఉబికి పొంగిన బుడిపి.

Pro-tu-berance, *n.* వాపు, బుడిపి, ఉబికి ఎత్తుగనుండు భాగము.

Proud, *a.* గర్వముగల, ఘనమైన. —*adv.* proudly.

Prove, *vt.* establish, రుజువుచేయు, నిజమని దృఢపఱచు.—*vi.* అయితీరు, జరిగితీరు.

Proven, *a.* proved, రుజువుచేయబడిన.

Prov'ender, *n.* గడ్డి మొదలగు [పశువుల మేత.

Prov'erb, *n.* సామెత, లోకోక్తి.

Pro-ver'bial, *a.* well-known, లోకప్రసిద్ధమైన.—*adv.* proverbially.

Pro-vide, *vt.* furnish, జాగ్రత్తపెట్టు, సిద్ధముచేయు, ఇచ్చు, అమర్చు, ఏర్పాటుచేసిపెట్టు.

Pro-vid'ed, *conj.* on the condition that, అయినను, షరతుపైని.

Provi'dence, *n.* దైవము, ఈశ్వరుడు, ముందుజాగ్రత్త.

Prov'ident, *a.* prudent, ముందుజాగ్రత్తగల, పూర్వవివేకముగల.

Prov'ince, *n.* part of a country at a distance from the capital, jurisdiction, దేశభాగము, జిల్లా, పరగణా, పని, జోలి.

Pro-vin'cial, *a.* రాజధానికి సంబంధించిన.

Pro-vin'cialism, *n.* narrow-mindedness, హ్రస్వదృష్టి, సంకుచిత స్వభావము, గ్రామ సంప్రదాయములు (భాష ఆచారములు మొదలగునవి).

Pro-vi'sion, *n.* ముందుగా జాగ్రత్త పెట్టునది, సిద్ధపరచిన సామగ్రి, అవకాశము.

Pro-vi'sional, } *a.* temporary, తాత్కాలికమైన.
Pro-vi'sionary, }

Pro-vi'sions, *n.* ఆహారపదార్థములు, భోజనసామగ్రి.

Pro-vi'so, *n.* a condition, షరతు, నిబంధన, మినహాయింపు.

Provo-ca'tion, *n.* కోపకారణము, కోపముపుట్టించుట.

Pro-vo'cative, *a.* కోపకారణమైన, కోపముపుట్టించెడు.

Pro-voke', *vt.* irritate, exasperate, కోపముపుట్టించు, కదిలించు, రెచ్చగొట్టు.

Prov'ost, *n.* ఒక అధికారి.

Prow, *n.* ఓడయొక్క ముఖభాగము.

Prow'ess, *n.* bravery, valour, పరాక్రమము, సాహసము, శౌర్యము.

Prowl, *vi.* wander, ఆహారము కొఱకుగాని, దొంగతనముకొఱకుగాని సంచరించు లేక తిరుగాడు.

Prox'imate, *a.* సమీపమునవున్న, దగ్గఱి.

Prox-im'ity, *n.* సామీప్యము, సన్నిహితము.

Prox-'imo, *adv.* వచ్చెడు నెల, రాబోవు నెలకు సంబంధించిన.

Prox'y, *n.* agent, deputy, substitute, ఏజెంటు, బదులు పనిచేసెడివాడు, ప్రతినిధి, వకీలు.

Prude, *n.* too modest woman, నంగనాచి.

Pru'dence, *n.* wisdom, foresight, వివేకము, దూరదృష్టి.

Pru'dent, *a.* వివేకముగల, దూరదృష్టిగల.

Prune, *n.* ఎండిన రేగుపండు. —*vt.* ఎండిన లేక పనికిమాలిన కొమ్మలు నఱుకు.

Pry, *vi.* peep, రహస్యముగా తొంగిచూచు, అనవసరమైన విషయములలో వ్రేలుపెట్టు.

Psalm (సామ్), *n.* కీర్తన, భక్తికీర్తన.

Psal'ter, *n.* భజనకీర్తనల పుస్తకము.

Pseu'do, *a.* false, sham, అబద్ధమైన, కృత్రిమమైన.

Pseu'donym, *n.* a name used by an author instead of his real name, తన పేరుకు బదులు ఉపయోగించిన దొంగ పేరు, మారు పేరు.

Psy'chic, Psy'chical, *a.* mental, మనస్సునకు సంబంధించిన, తపశ్శక్తిగల.

Psy-chol'ogy, *n.* the science of mind, మనస్సునకు సంబంధించిన శాస్త్రము, ఆత్మవిచారము.

Pu'berty, *n.* యౌవనదశ, యౌవనావస్థ, రజస్వలయగుదశ, తొలిసమర్త.

Pub'lic, *a.* not private, of the people, జనులకు సంబంధించిన, రాజకీయమైన, బహిరంగమైన.—*n.* లోకులు, ప్రజలు.

Publi-ca'tion, *n.* ప్రచురణ, ప్రకటన, అచ్చయిన గ్రంథము.

Pub-lic'ist, *n.* writer on laws, politics or public affairs, ప్రజాసంబంధమైన విషయములను గురించి, లేక రాజకీయములను గురించి గ్రంథములు వ్రాయువాడు.

Pub-lic'ity, *n.* ప్రచారము, వెల్లడి.

Pub'lish, *vt.* ప్రచురించు, ప్రకటించు.

Pub'lisher, *n.* ప్రకాశకుడు, ప్రచురణకర్త.

Pud'ding, *n.* పిండివంట, ఫలాహారము, మధురాహారము.

Pud'dle, *n.* a small dirty pool, మురికినీటి గుంట.

Pudg'y, *a.* short and fat, పొట్టిగా మందముగా బలిసిన.

Pu'erile, *a.* childish, పిల్లతనపు, చిలిపియైన.

Puff, *n.* గుక్కెడుపొగ, ఒకసారి పీల్చి వదలినగాలి, మెత్తని గుండ్రపాటి వస్తువు.—*vt.* ఊది ఉబికించు, ఉబ్బించు, గాలితో నింపు, పొగడి గర్వము కలిగించు.

Puff'y, *a.* ఉబ్బిన, గర్వించిన.

Pug, *n.* చిన్నకుక్క, కోతి.

Pu'gilist, *n.* ముష్టియుద్ధము చేయువాడు.

Pug-na'cious, *a.* fond of fighting, కలహాభోజనుడైన, జగడాలచీలియైన.

Pu'issant, *a.* powerful, mighty, బలముగల, శక్తిగల.

Puk'ka, *a.* గట్టి, స్థిరమైన.

Pule, *n.* మూలుగు.

Pull, *vt. & vi.* లాగు, ఈడ్చు, చించు, పెఱుకు.—*n.* ఈడ్చుట, ఈడ్పు, లాగుట.

Pul'ley, *n.* గిలక.

Pul'monary, *a.* ఊపిరితిత్తులకు సంబంధించిన.

Pulp, *n.* గుజ్జు, గిజురు.

Pul'pit, *n.* క్రైస్తవగుడిలో బోధకుడు నిలుచుండు ఉన్నతస్థానము.

Pul′sate, *vi.* beat, throb, vibrate, కొట్టుకొను, నాడిఆడు, కంపించు, వణకు.—*n.* pulsation, నాడి ఆడుట.

Pulse, *n.* నాడి లేక ధాతువు, హృదయము రక్తనాళములు కొట్టుకొనుట, పప్పుధాన్యములు, కాయధాన్యములు.

Pul′verise, *vt.* grind to powder, పొడిచేయు, చూర్ణముచేయు.

Pump, *n.* నీటిగొట్టము, కొళాయి. —*vt.* యంత్రముతో నీళ్ళుతోడు.

Pump′kin, *n.* గుమ్మడికాయ, కూష్మాండము.

Pun, *n.* the humorous usage of word giving two meanings. శ్లేష, రెండర్థముల నిచ్చెడు శబ్దప్రయోగము.

Punch, *n.* a quick thrust or blow, a tool for making holes, పిడిగ్రుద్దు, రంధ్రములు చేయు ఇనుపసాధనము, ఒకవిధమైన పానకము. —*vt.* రంధ్రము చేయు, పిడిగ్రుద్దుగ్రుద్దు.

Punc-til′io, *n.* ఒకానొక సూక్ష్మ విషయము.

Punc-til′ious, *a.* very careful and exact, మిక్కిలి జాగరూకత గల.

Punc′tual, *a.* prompt, in time, వేళతప్పకుండెడు, సరిగా నిర్ణీత కాలమునకు వచ్చెడు.

Punctu-al′ity, *n.* promptn being in time, సరియైన హాజరగుట.

Punc′tuate, *vt.* వ్రాతలో స్థానములందు క్రమమైన పెట్టు. —*n.* punctuation.

Punc′ture, *n.* ఏదైనను కొని అందుండి పడిన రంధ్రము.

Pun′dit, *n.* పండితుడు.

Pun′gent, *a.* sharp, bit తీక్ష్ణమైన, కారమైన.

Pun′ish, *vt.* శిక్షించు, దండించు.

Pun′ishable, *a.* శిక్షింపదగి శిక్షార్హమైన.

Pu′nitive, *a.* inflicting punishment, శిక్షకొఱకైన, వృతమైన.

Pun′ka, *n.* విసనకఱ్ఱ, పంకా.

Punt, *n.* flat-bottomed bo ఒక చిన్న పడవ, తెప్ప.

Pu′ny, *a.* weak, petty, మైన, చిన్న, అల్పరూపియైన.

Pup, } *n.* కుక్కపిల్ల. —
Pup′py, } (కుక్క) పిల్లలు పెట్టు

Pu′pil, *n.* one who learns school or taught some one, the black of the eye, శిష్యుడు, విద్యార్థి, పాప.

Pup′pet, *n.* కీలుబొమ్మ.

Pup'pet-show, *n.* బొమ్మలాట.

Pur'blind', *a.* nearly blind, దాదాపు గ్రుడ్డిదైన, గ్రుడ్డితనమునకు సమీపమైన.

Pur'chase, *vt.* buy, get by paying a price, కొను. —*n.* కొనబడిన వస్తువు.

Pur'chaser, *n.* కొనువాడు.

Pure, *a.* clean, clear, పవిత్రమైన, నిర్మలమైన, శుద్ధమైన.

Pure'ly, *adv.* నిర్మలముగా, ప్రత్యేకముగా.

Pur'gative, *n.* భేదిమందు.

Pur'gatory, *n.* పాపవిమోచనము చేసి స్వర్గమునకు పంపు లోకము.

Purge, *vt.* పరిశుద్ధముచేయు, కల్మషమును వెడలగొట్టు. —*vi.* భేదియగు. —*n.* విరేచనము, భేది.

Purifi-ca'tion, *n.* పవిత్రముచేయుట.

Pur'ist, *n.* గ్రాంథికవాది.

Pu'ritan, *n.* person who is strict in morals and religion, నీతిపరుడు, నైష్ఠికుడు.

Pur'lieu, *n.* ప్రాంతము, పొలిమేర.

Pur-loin', *vt.* steal, దొంగిలించు.

Pur'ple, *a.* ఎఱుపు నీలము కలిసిన రంగు, ధూమ్రవర్ణము.

Pur'port, *n.* సారాంశము, తాత్పర్యము.

Pur'pose, *n.* plan, aim, intention, ఉద్దేశ్యము, యోచన, హేతువు.

Pur'posely, *adv.* ఉద్దేశ్యపూర్వకముగా, కావలెనని.

Purse, *n.* పైకము పెట్టుకొను తిత్తి.

Pur-su'ance, *n.* following, carrying out, అనుసరణము.

Pur-sue', *vt.* chase, follow closely, వెంబడించు, తరుము, అనుసరించు.

Pur-suit', *n.* అనుసరణము, వెంబడించుట, వెంటతఱుముట.

Pur-vey', *vt.* provide, furnish, భోజన సామగ్రి మొదలగునవి సమకూర్చు, ఉపకరణము లమర్చియిచ్చు, సామగ్రినిచ్చు.

Pur'view, *n.* range of operation, scope, extent, అవకాశము, ఉద్దేశింపబడిన యావద్విషయము.

Pus, *n.* రసిక, చీము.

Push, *vt.* త్రోయు, నెట్టు. —*n.* త్రోయుట, గ్రుచ్చుట.

Push'ing, *a.* చొరవగల, సాహసముగల.

Pusilla-nim'ity, *n.* పిఱికితనము.

Pu'sil-lan'imous, *a.* పిఱికిదైన.

Puss, *n.* cat, పిల్లి.

Pus'tule, *n.* పొక్కు, బొబ్బ.

Put, *vt.* ఉంచు, పెట్టు, వేయు, దారికి తెచ్చు. *Put-away*, *vt.* చేర్చిపెట్టు, తిరిగి యథాస్థానమున నుంచు. *Put-down*,

vt.—suppress, అణచివేయు. *Put off.*—*vt.* నిలిపిపెట్టు. *Put-on*, *vt.* = ధరించుకొను, వేసి యుంచు. *Put-out*, *vt.* = ఆర్పివేయు, పోగొట్టు, నశింపు చేయు. *Put-through*, *vt.* = carry out successfully, చివర వరకు సాధించు. *Put*-to-it, *a.*= కష్టములపాలైన, కష్టపడుచున్న.

Putre-fac'tion, *n.* క్రుళ్ళిపోవుట.

Pu'trefy, *vi.* క్రుళ్ళిపోవు, చెడిపోవు.

Pu'trid, *a.* rotten, foul, క్రుళ్ళిన, ముఱిగిన.

Put'ty (పట్టి), *n.* అద్దములు పొందలగునవి అంటించెడు లప్పము లేక జిగురు.

Puz'zle, *n.* hard problem, చిక్కు, సమస్య, కలవరపాటు. —*vt.* కలవరపెట్టు, చిక్కుపెట్టు.

Pyg'my, *n.* a dwarf, మఱుగుజ్జు, పొట్టివాడు.

Pyja'mas, *n.* loose trousers, పొడుగు లాగు, వదులైన లాగు.

Pyorrhoea, *n.* పంటిచిగురురోగము.

Pyr'amid, *n.* సూచిగానుండుదిబ్బ.

Pyre, *n.* చితి, శవదహనమునకు ఏర్పరచిన కట్టెలకుప్ప.

Pyro-tech'nic, *a.* of or pertaining to fireworks, బాణసంచా తయారుచేయు విద్యకు సంబంధించిన.

Py'thon, *n.* కొండచిలువ, విష లేని ఒకజాతిపాము.

Q

Quack, *n.* బాతుధ్వని, బూటక (not genuine) వైద్యుడు.

Quad, *n.* నాలుగు, అచ్చు అక్ష ముల నడుమ ఎడమునకై యుం సీసపుకణిక.

Quad'rangle, *n.* నాలుగుప్రక్క ఇండ్లనడుమ ఉండు ప్రదేశము, చతుర్భుజము, చతురస్రము.

Quad'rant, *n.* quarter of circle, వర్తులములో నాలుగ భాగము.

Quadri-lat'eral, *a.* having four sides, నాలుగు ముఖములుగల.

Quad'ruped, *n.* an animal that has four legs, నాలు కాళ్ల జంతువు.

Quad'ruple, *a.* & *n.* fourfold, నాలుగంతలు.

Quaff, *vt.* త్రాగు.

Quag'mire, *n.* muddy or miry place, చిత్తడిభూమి.

Quail, *vi.* be afraid, lose courage, భయమువలన లొం పోవు.

Quaint, *a.* strange or odd, విచిత్రమైన, వింతయైన.

Quake, *n.* shake, కంపము, వణ

Qualifica'tion, *n.* యోగ్యత, అర్హత, గుణము.

Qual'ify, *vt.* & *vi.* అర్హతపొందు, అర్హత కలిగించు, సమర్థతనిచ్చు.

Qual'ity, *n.* స్వభావము, గుణము, మచ్చు.

Qualm, *n.* uneasiness, వాంతి, మూర్ఛ.

Quan'dary, *n.* dilemma, సందిగ్ధత, అనుమానము.

Quan'tity, *n.* మొత్తము, పరిమాణము.

Quar'antine, *n.* అంటురోగము వ్యాపించు నను భయమున మనుష్యుల నుంచుటకు ప్రత్యేకించిన స్థలము.

Quar'rel, *n.* జగడము, తగవు.

Quar'ry, *n.* రాళ్లగని, వేటాడబడిన మృగము.

Quart. *n.* రెండు పైంట్ల కొలత.

Quar'ter, *n.* నాలుగవ భాగము.

Quar'terly, *a.* మూడుమాసముల కొకసారియైన.

Quar'ter-master, *n.* సైనికస్థానములలో ఉగ్రాణపుకొట్టు అధికారి.

Quar'ters, *n.* మనుష్యులు లేక సైనికులు వసించెడి గదులు.

Quar'tet, *n.* any group of four, నాలుగింటి జత.

Quartz, *n.* సాలగ్రామము, బంగారు కలిగిన రాయి.

Quash, *vt.* put down completely, crush, చితుకగొట్టు, రద్దుచేయు, కొట్టివేయు.

Quasi, *a.* *adv.* & *conj.* as if, as if it were, seeming, not real, మాదిరిగా, అనినట్టుగా.

Quat'rain, *n.* four line stanza, నాలుగు చరణములు గల పద్యము.

Qua'ver, *vi.* shake, tremble, వణకు, కదలు.—*n.* పాటలోని వణికింపు.

Quay (కీ), *n.* landing place, రేవునందలి సరకు నెత్తించెడి స్థలము.

Quea'sy, *vt.* ప్రాలుమాలు, తృప్తి కలిగింపలేక పోవు.

Queen, *n.* రాణి.

Queer, *a.* వింతైన, విపరీతమైన.

Quell, *vt.* put down, overcome, అడుగంటజేయు, పోకార్చు.

Quench, *vt.* (దాహము) తీర్చు. ఆర్చు, పోగొట్టు.

Quer'ulous, *a.* complaining, peevish, జగడగొండియైన, తృప్తిజెందని.

Que'ry, *n.* ప్రశ్న.—*vt.* ప్రశ్నించు.

Quest, *n.* అన్వేషణము, వెదకుట, పరిశోధన.

Ques'tion (క్వెశ్చన్), *n.* ప్రశ్న, ఆక్షేపణ, సమస్య.—*vt.* అడుగు, సంశయించు.

Ques'tionable, *a.* సంశయాస్పదమైన, అనుమానమైన.

Ques'tionnaire', *n.* (అచ్చువేసి పంపిన) ప్రశ్నావళి.

Queue (ku), *n.* line of persons, motor cars etc., వరుస, పంక్తి.

Quib'ble, *n.* పదజాలమును త్రిప్పి చెప్పెడు చమత్కారపుమాట, డొంకతిరుగుడు పలుకు.

Quick, *a.* చురుకైన, వడియైన, సచేతనమైన. —*adv.* quickly, తొందరగా.

Qui-es'cent, *a.* quite, still, నిశ్చలమైన, (రంగులు) కాంతిలేని.

Qui'etude, *n.* stillness, calmness, quietness, నిశ్చలము, నిశ్శబ్దము, శాంతి.

Quietus (kwie'tus), *n.* బాకీ పైసలుచేయుట, చచ్చుట.

Quill, *n.* పక్షియీక, ఈకకలము.

Quilt, *n.* బొంత, రజాయి, పరుపు,

Quinine (క్వినీన్), *n.* క్వైనామందు.

Quin'que, *n.* ఐదు.

Quin-quen'nium, *a.* five years long, five-yearly, పంచవర్షములైన, అయిదేండ్లయిన.

Quin-tes'sence, *n.* pure essence, purest form, నైజగుణము, సరియైన దృష్టాంతము.

Quip, *n.* a clever saying, ఎగతాళిమాట, హాస్య
చెడుమాట.

Quite (క్వైట్), *adv.*
పూర్తిగా.

Quits, *n.* ఒకరితో ఒకరికి
ము లేకుండుట, బాకీ
చెల్లించివేయుట.

Quiv'er, *vi.* shake,
వణకు. —*n.* అమ్ములపొ

Quix-ot'ic, *a.* not practi
విపరీతాభిప్రాయములు గల.

Quiz, *n.* examination by
tions, జ్ఞానము, తెలివితేటలు
కొనుటకు ప్రశ్నల మూలమ
పరీక్షించుట.

Qui'zi-cal, *a.* comical,
స్యాస్పదమైన.

Quo'rum, *n.* సభజరుగుటకు
పక్షము హాజరుకావలసిన
సంఖ్య.

Quo'ta, *n.* the due
వంతు, భాగము, అంశము.

Quo-ta'tion, *n.* గ్రంథము
తీసిన ప్రమాణము, ఉదాహ

Quote, *vt.* repeat exactly
words of another or a pas
from a book, గ్రంథ
మిచ్చు, ఉదాహరించు.

Quoth, *vt.* అనెను, అంటిని.

Quo'tient, *n.*
భాగింపగా తేలిన సంఖ్య.

R

Rab'bit, *n.* కుందేలు.

Rab'ble, *n.* a disorderly crowd, అల్లరిమూక, అల్లరిజనము.

Rabid, *a.* furious, పిచ్చి, వెఱ్ఱి, ఉన్మాదమైన.

Race, *n.* a run, పందెము, జాతి, తెగ, ప్రవాహము. —*vt.* పందెము వేయు, పరుగెత్తించు. —*vi.* పందెములో పరుగెత్తు.

Ra'cial, *a.* belonging to a race, ఒకజాతి సంబంధమైన.

Rack, *vt.* సాగదీయు, హింసించు, మిక్కిలి నొప్పించు. —*n.* సాగదీయు సాధనము, వస్తువులుంచెడి చట్టము, హింస.

Rack'et, *n.* loud noise, అల్లరిగా అరుకొనుట, గలభా ప్రసంగము, టెన్నిస్ అను ఆటలో ఉపయోగించు సాధనము.

Ra'diate, *vt.* వెలుతురు లేక వేడిమిని ప్రసరింపజేయు.

Ra'diant, *a.* చిరునవ్వుతో కూడిన, సంతోషకరమైన, ప్రకాశవంతమైన.

Rad'ical, *a.* fundamental, మూలమైన, వ్రేళ్ళమట్టమైన.

Radio (ra'dio), *n.* ఆకాశవాణి.

Rad'ish, *n.* ముల్లంగిదుంప.

Ra'dius, *n.* వ్యాసార్ధము, వర్తుల మధ్యమునుండి కైవారమువఱకు గీయబడు గీత.

Raffish (raf'ish), *a.* of disrespectful appearance, అసహ్యకరమగు, అమర్యాదకరమగు.

Raf'fle, *n.* లాటరీ.

Raft, *n.* తెప్ప.

Raft-er, *n.* ఇంటివాసము.

Rag, *n.* గుడ్డపేలిక.

Rage, *n.* దురాగ్రహము, ఉగ్రము. —*vi.* ఉగ్రముచూపు, ఆగ్రహించు.

Rag'ee, *n.* చోడి, చోళ్లు.

Rag'ged, *a.* not uniform, చినిగిన, చింపిన, జీర్ణమైన.

Raid, *n.* హఠాత్తుముట్టడి, దొమ్మి, దోపిడి.

Rail, *n.* ఇనుపకమ్మి, కటకటాలు. —*vi.* దూషించు.

Rail'ery, *n.* పరిహాసము, ఎగతాళి.

Rail'ing, *n.* కటకటాలు.

Rail'road', } *n.* రైలుమార్గము.
Rail'way', }

Rai'ment, *n.* దుస్తులు.

Rain, *n.* వాన, వర్షము.

Rain'bow, *n.* ఇంద్రధనుస్సు.

Rain'coat, *n.* వర్షములో తడవకుండుటకు ధరించుకోటు.

Rain'y, *a.* వర్షించుచున్న.

Raise, *vt.* పైకెత్తు, పండించు, పెరుగునట్లుచేయు, స్థిరపరచు, తెచ్చు, హెచ్చించు.

Rai'sin, *n.* ఎండినద్రాక్ష.



Rake.

Rake, *n.* కసవునూడ్చు పండ్లకోల, ఏటవాలుగా నుండెడి నేల, దుర్మార్గుడు.

Rally, *vt.* bring together, విడిపోయిన సిపాయిలను సమకూర్చు.—*n.* సమాజము.

Ram, *n.* పొట్టేలు, గడ్డపార, గోడలు పడగొట్టుసాధనము.—*vt.* దిమ్మిస చేయు, దట్టించు.

Ram′ble, *n.* తిరుగుట, దేశసంచారము.—*vi.* సంచరించు, తిరుగు, అవకతవకగా ప్రసంగించు, అడ్డదిడ్డపు మాటలాడు.

Ram′ify, *vt. & vi.* divide or spread out into branches, వివిధశాఖలు వ్యాపింపజేయు, శాఖలుగా చీల్చు.

Ramp, *n.* slope, వేరువేరు ఎత్తులుగల రెండు స్థలములను చేర్చుచు కట్టిన ఏటవాలు కట్టడము.—*vi.* గెంతు, దుముకు.

Rampage (ram′paj), *n.* violent behaviour, ఒడుదుడుకు ప్రవర్తన.

Ramp′ant, *a.* unchecked, హద్దుదాటెడు, అతిశయిల్లెడు.

Ram′part, *n.* ప్రాకారము, బురుజు.

Ram′shack′le, *a.* rickety, వదలుగా కదలెడి.

Ranch, *n.* పశుశాల.

Ran′cid, *a.* spoiled, చెడిపో

Ran′cour, *n.* తీవ్రమైన ద్వేష
అసహ్యము.

Ran′dom, *adv.* ముందు
లాలోచింపకుండ, హఠాత్తు

Ran′dy, *a.* boisterous,
ఉత్సాహకరమైన, దృఢమైన.

Range, *n.* వరుస, పంక్తి.—*vt.*
వరుసతీర్చు, ఒకతరగతిగా
రచు, వ్యాపించు.

Rank, *n.* పటాలములో ఒక
హోదా, గౌరవస్థితి.—*vt.*
ఒకవరుసకు చేర్చు.—*a.*
పెరిగిన, దుర్వాసనగల,
చెడ్డదైన.

Ran′kle, *vt.* ఊరక బాధించు
నొప్పి పుట్టించు.

Ran′sack, *vt.* మూలమూలల వె
పూర్తిగా దోచుకొను.

Ran′som, *n.* price paid or
manded before a captive
set free, చెఱనుండి
చేయుటకు ఇచ్చెడిసొమ్ము.

Rant, *n.* wild speech,
లేని వ్యర్థసంభాషణ.

Rap, *vt.* ఘాటైన దెబ్బకొట్టు.

Ra-pa′cious, *a.* plunder
కొల్లగొట్టెడు, క్రూరమైన.

Rape, *n.* బలవంతముగా స్త్రీని
చుట, చెఱబట్టుట.

Rap'id, *a.* త్వరగల, వేగమైన.

Ra'pier, *n.* slender sword, సన్నని ఖడ్గము.

Rapproache'ment, *n.* recommencement of harmonious relations, తిరిగి సమైక్యత చూపుట.

Rapscallion (rapskal'yun), *n.* rogue, rascal, నీచుడు, దుర్మార్గుడు.

Rap'ture, *n.* ఆనందము, బ్రహ్మానందము.

Rare, *a.* అరుదైన, అపురూపమైన.

Ras'cal, *n.* చెడ్డవాడు, పోకిరీ.

Rash, *a.* అనాలోచితముగా సాహసించెడి, మోటైన, దుడుకైన.

Rash'ly, *adv.* దుడుకుగా, తొందరగా.

Rash'ness, *n.* దుడుకు, తొందర, ఆలోచనలేమి.

Rasp, *vt.* గరగర శబ్దము చేయు.—*n.* ఆకురాయి.

Rat, *n.* ఎలుక.

Rate, *n.* ధర, వెల, విధము.—*vt.* వెలకట్టు, నిర్ణయించు.

Rath'er, *adv.* more willingly, మిక్కిలిగా, మేలుగా.

Rat'ify, *vt.* పరిష్కరించు, స్థిరపఱచు, ఖాయపరుచు.

Rat'ing, *n.* class or grade, తరగతి, వరుస, క్రమము, నిర్ణయించిన వెల.

Ra'tio, *n.* రెండు మొత్తములకు లేక రెండు సంఖ్యలకు గల సంబంధము.

Ra'tion, *n.* దినబత్తెము.

Ra'tional, *a.* సహేతుకమైన, ప్రపంచజ్ఞానముగల.

Ration al'ity, *n.* reasonableness, సహేతుకమైన వాదము.

Rat'tan', *n.* పేము.

Rat'tle, *vt.* & *vi.* డబడబ ధ్వని చేయు.—*n.* పిల్లలాడుకొను గిలక.

Rat'tle-snake', *n.* ఒక విషసర్పము.

Rat'ty, *a.* irritable, చీదరించుకొను, కోపగించుకొను.

Rau'cous, *a.* బొంగురైన, కఠినమైన, మార్దవములేని.

Rav'age, *n.* సర్వనాశనముచేయుట, కొల్లగొనుట.

Rave, *vt.* & *vi.* వెఱ్ఱిగా నటించు, పిచ్చిగా మాట్లాడు.

Rav'el, *vt.* దారము చిక్కుతీయు, పురివిప్పు.

Ra'ven, *n.* మాలకాకి.

Rav'enous, *a.* very hungry, greedy, మిక్కిలి ఆకలిగొన్న.

Ra'vine', *n.* మిక్కిలి పొడవును, లోతును గల లోయ.

Rav'ish, *vt.* బలవంతముగా ఎత్తుకొనిపోవు.

Rav'ishing, *a.* very delightful, enchanting, అతిమోహము పుట్టించెడి, బ్రహ్మానందకరమగు.

Raw, *a.* not cooked, in the natural state, పచ్చి, పండని, తడి తడిగా ఉండెడి.

Ray, *n.* కిరణము.

Raze, *vt.* destroy completely, నేలమట్టముచేయు, నాశనము చేయు.

Ra'zor, *n.* మంగలికత్తి.

Reach, *vt.* come to, arrive at, stretch out, చేరు, పొందు, అందుకొను, చాచు, వ్యాపించు.

Re-act', *vi.* act over again, have an effect on the one that is acting, తిరిగి యందు, తిరిగిచేయు.

Re-ac'tionary, *n.* one advocating backward movement in politics, retrograde, ప్రతిఘాతమైన, రాజకీయములలో అభివృద్ధివిధానమును నిరసించువాడు.

Read, *vt. & vi.* చదువు. —*a.* చదివిన. —*pt.* చదివెను.

Read'er, *n.* a person who reads, book for learning to read, lecturer in authority, చదువువాడు, బాలురు చదువుకొను పాఠ్యపుస్తకము, విశ్వవిద్యాలయములో ఉపాధ్యాయుడు.

Read'ily, *adv.* quickly, willingly, తత్క్షణమే, ఇష్టముతో, మనస్ఫూర్తిగా.

Read'y, *a.* సిద్ధమైన, చేతికం

Real, *a.* actual, existing in a f సత్యమైన, నిజముగా జరిగిన.

Re'alism, *n.* in literature a art picturing life as actually is, వాస్తవికత.

Re-al'ity, *n.* వాస్తవము, నిజము.

Re'alize, *vt.* understand, ma real, వాస్తవమును తెలుసుకొ నిజమును గుర్తించు, సాక్షా అనుభవించు.

Re'ally, *adv.* actually, tr వాస్తవముగా, నిజముగా.

Realm, *n.* kingdom, reg రాజ్యము, ప్రదేశము.

Ream, *n.* ఇరువదిదస్తాల పరిమాణ 480 తావుల కాగితము.

Reap, *vt.* & *vi.* cut grain gather crop, get as a ret or reward, పైరుకోసి కు చేయు, కొడవలితో కోయు, తముపొందు, అనుభవించు.

Reap'er, *n.* కోతగాడు, కో [విం యంత్రము.

Reap'ing, *n.* కోయుట, ఫలము

Rear, *n.* back part, వెనుకభాగ —*vt.* & *vi.* make grow, on hind legs, పెంచి వానిని చేయు, వెనుకటికాళ్ల నిలువు.

Rear'most', *a.* last, farthest back, కట్టకడపటి.

Rea'son, *n.* cause, motive, హేతువు, కారణము, బుద్ధి, తెలివి. —*vt.&vi.* argue, తర్కించు, హేతువాదము చేయు.

Reas-sure', *vt.* restore confidence, తిరిగి స్థిరముగా చెప్పి ధైర్యమిచ్చు, అభయమిచ్చు.

Re-bate', *n.* a discount, వెలలో తరుగు, తగ్గింపు.

Rebel, *vt.* defy law or authority, తిరుగబడు, అధికారమును తిరస్కరించు. —*n.* తిరుగబడువాడు, తిరుగుబాటుచేయువాడు.

Re-bel'lion, *n.* revolt, తిరుగుబాటు, ఎదిరింపు.

Re-bound', *vi.* spring back, బంతివలె తిరిగివచ్చు.

Rebuff(rebuf)*n.* a blunt refusal, check, తిరస్కారము.—*vt.* to repulse, వెనుకకు కొట్టివేయు.

Re-buke', *vt.* find fault with, తిట్టు.—*n.* scolding, తిట్టుట, చీవాట్లుపెట్టుట.

Re-cal'citrant, *a.* refusing compliance, అనిష్టము చూపెడు, అనంగీకారము చూపెడు.

Re-call', *vt.* call back to mind, call back or order back, జ్ఞాపకము తెచ్చుకొను, వెనుకకు పిలుచు.

Re-cant', *vt.* withdraw or renounce (a statement, opinion or purpose), పూర్వాభిప్రాయము మార్చుకొంటినని చెప్పు.

Reca-pit'ulate, *vt.* tell briefly, sum up, repeat or recite the main points of, చెప్పినదంతయు మరల సంక్షేపముగా చెప్పు.—*n.* recapitulation, తిరిగి సంక్షేపముగా చెప్పుట.

Re-cast', *vt.* remodel, make over, తిరిగివేయు, తిరిగిపోయు.

Re-cede' (రిసీడ్), *vi.* go back, వెనుకంజవేయు, వెనుదీయు.

Re-ceipt, *n.* తీసుకొనుట, రశీదు.

Re-ceive', *vt.* తీసుకొను, పొందు, సమ్మతించు, రానిచ్చు.

Re'cent, *a.* done or made not long ago, అచిరకాలము క్రిందట జరిగిన, ఇటీవలనే జరిగిన లేక చేసిన.

Re-cep'tacle, *n.* any container or vessel, ఆధారము, ఒకపదార్థముంచు గిన్నె లేక స్థలము.

Re-cep'tion, *n.* act of receiving, party, entertainment, ఆహ్వానము, ఆదరింపు, విందు, వేడుక, వినోదము.

Re-cep'tive, *a.* able, quick or ready to receive ideas etc.,

త్వరగా గ్రహించునట్టి, తనలో పట్టునట్టి.

Re-cess′, *n.* inner place or part, మూలలోపలి భాగము, శలవు కాలము.

Rec′ipe (రిసిపి), *n.* directions for preparing something to eat, ఏదైన ఒకవస్తువు తయారుచేయు విధము.

Re-cip′ient, *n.* a person who receives something, ఒకానొకవస్తువును పుచ్చుకొనువాడు.

Re-cip′rocal, *a.* in return, mutual, పరస్పరమైన, ఒకరికొకరైన.

Re-cip′rocate, *vt.* ఇచ్చిపుచ్చుకొను.

Reci-proc′ity, *n.* mutual action, పరస్పరత.

Re-cit′al, *n.* telling fact in detail, అప్పగించుట.

Re-cite, *vt.* & *vi.* అప్పగించు.

Reck, *vt.* & *vi.* care, heed, లక్ష్యపెట్టు, అక్కరచూపు.

Reck′less, *a.* rash, heedless, careless, అలక్ష్యమైన, అజాగ్రత్తగల.

Reck′on, *vt.* count, ఎంచు, లెక్కించు.

Reck′oning, *n.* ఎంచుట, లెక్కించుట.

Re-claim′, *vt.* bring back useful or good cond ఉద్ధరించు, బాగుపరచు,

Re-cline′, *vi.* lean back, down, వెనుకకువాలు, వాల్చు.

Re-cluse′, *n.* a person who shut up or withd from the world, నివసించువాడు, వానప్ర సన్న్యాసి.

Recognise, *vt.* know acknowledge, accept, గుర్తుపట్టు, పోల్చు, ఒప్పుకొను.

Re-coil′, *vi.* draw back, back, వెనుకకుపోవు, తగ్గిపోవు.

Recol-lect′, *vt.* జ్ఞప్తికితెచ్చు —*n.* recollection, మునకు తెచ్చుకొనుట.

Recom-mence, *vt.* begin or anew, తిరిగి ఆరంభి తిరిగి మొదలిడు.

Recom-mend′, *vt.* speak favour of, suggest favour సిఫారసుచేయు. —*n.* recom-mendation, సిఫారసు.

Rec′ompense, *vt.* to rew pay back, ప్రతిఫలమిచ్చు, చెల్లించివేయు. —*n.* ప్రతి

Rec'on-cile, *vt.* make friends again, make agree, సంధి చేయు, సమాధానపరచు, విభేదములను పోగొట్టు. —*n.* reconciliation, సమాధానపరచుట.

Rec'ondite, *a.* hard to understand, obscure, గూఢమైన, గుప్తమైన, సులభముగా గ్రహింపజాలని.

Re-con'dition, *vt.* overhaul, బాగుచేయు, పరిశుభ్రము చేయు.

Re-con'naissance, *n.* examination or survey especially for military purposes, ముందుగాపోయి నేల స్వభావము తెలిసికొనుట.

Rec'on-noi'tre, *vt.* approach and examine or observe, ముందుగాపోయి నేలస్వభావమును పరిశీలించు, తెలిసికొను.

Re-con'quer, *vt.* మరల గెలుచుకొను, మరల సంపాదించుకొను.

Recon-sid'er, *vt.* పునరాలోచించు.

Re-cord', *vt.* పుస్తకములో వ్రాసిపెట్టు. —*n.* లిఖితము, దస్తావేజు.

Re-count, *vt.* tell, give an account of, చెప్పు, వర్ణించు, తిరిగి లెక్కించు.

Recoup (re-koop'), *vt.* make up for, repay, తేరుకొను, (జబ్బు చేసిన పిదప ఆరోగ్యమును తేరుకొను) నష్టపరిహారము పొందు.

Re-course', *n.* an appealing, a turning for help or protection, ఆశ్రయము, శరణము.

Re cov'er, *vi.* regain, స్వస్థతజెందు. —*vt.* చికిత్సచేసి కుదుర్చు, పోగొట్టుకొనినది తిరిగి పొందు. —*n.* recovery, (ఆరోగ్యమును) తిరిగి పొందుట.

Rec'reant, *a.* cowardly, పిఱికిపందఅయిన. —*n.* coward, పిఱికిపంద.

Rec'reate, *vt.* create anew, తిరిగి సృష్టించు.

Rec're-a'tion, *n.* play, amusement, వినోదక్రీడ, మనోరంజనము.

Re-crim'inate, *vt.* & *vi.* counter accuse, నేరమునకు బదులు నేరము మోపు.

Re-cruit', *n.* a newly enlisted soldier or sailor, క్రొత్తగా చేరిన సిపాయి. —*vt.* get to join, చేర్పించు, సిపాయీలకు తర్బీతు చేయు. —*vi.* తర్బీతు పొందు.

Rec'tan'gle, *n.* a four-sided figure with four right angles, సమకోణ చతురస్రము.

Rec'tify, *vt.* put right, remedy, దిద్దు, బాగుపరచు, సవరించు.

Rec'titude, *n.* upright

conduct, సరళత, నీతి, ధర్మతత్పరత.

Rec'tum, *n.* the lowest part of the large intestines, పెద్దప్రేగుల చివరిభాగము, ఆసనము, మలద్వారము.

Re-cum'bent, *a.* lying, reclining, వాలిన, ఒరిగిన.

Re-cuperate, *vt.* restore to health, తిరిగి ఆరోగ్యము పొందు.

Re-cur', *vi.* తిరిగి తిరిగి సంభవించు.

Re-cur'rence, *n.* తిరిగితిరిగి సంభవించుట.

Re-cur'rent, *a.* మరల మరల వచ్చెడు.

Re-cu'sant, *a.* చట్టవిరుద్ధమైన. —*n.* వ్యతిరేకముగా నుండువాడు.

Red, *a.* ఎఱ్ఱని. —*n.* ఎఱుపు.

Red'dish, *a.* ఒకమోస్తరుగా ఎఱ్ఱని.

Re-deem, *vt.* buy back, సొమ్మిచ్చి విడిపించు.

Re-dou'ble, *vt.* double again, increase again, రెట్టించు, ద్విగుణీకరించు.

Re-doubt'able, *a.* formidable, బలిష్ఠమైన, దిట్టమైన, పరాక్రమముగల.

Re-dress', *vt.* set right, repair, నివారించు, తొలగించు.

Re-duce', *vt.* తగ్గించు, లొంగదీయు, తక్కువపఱచు.

Re-dun'dant, *a.* extra, not needed, అధికమైన, అవసర కంటె హెచ్చిన.

Reed, *n.* రెల్లు, వెదురుజాతి.

Re-edify, *vt.* build again, నిర్మించు.

Reef, *n.* a narrow ridge of rocks in or by the side of water, నీటిలో నుండు రాతి

Reel, *n.* sway, swing, being dizzy, తిరుగుట, తత్తర ఊగుట, ఒకవిధమైన నాట్యము.

Re-fer', *vt.* hand over, turn for information, అప్ప పరిష్కారమునకు పంపు, ఆలో లేక సమాచార మడుగు. —*n.* అడుగు.

Ref'er ee', *n.* arbitrator,

Referendum (referen'dum), submitting any matter a direct vote, ప్రజాభిప్రాయ తెలుసుకొనుటకు వోటింగు పద్ధతి.

Re-fine', *vt.* make pure, రించు, శుద్ధిపరచు. —*vi.* మగు, నాగరికత పొందు.

Refin'ery, *n.* a building machinery for purify metal sugar etc., లోహము పంచదార మొదలగునవి చేయు స్థలము, కర్మాగారము.

Re-flect', vt. throw back, give back an image of, ప్రతిబింబింపజేయు, ప్రతిఫలింపజేయు.

Re'flex. a. not voluntary, not controlled by will, మళ్లగొట్టబడిన, ప్రతీకారమైన.

Re'flux', n. flowing back, వెనుకకు తిరిగి ప్రవహించుట, నీరు తీసిపోవుట.

Re-form', vt. సంస్కరించు, చక్కబరచు.—n. సంస్కరణ.

Re-form'atory, a. సంస్కరించెడి, బాగుపరచెడి.

Refract, vt. bend from a straight course, వక్రము చేయు, వంచు, త్రిప్పు.

Refractory, a. hard to manage, stubborn, లొంగని, పెడసరమైన, అవిధేయమైన.

Re-frain, vt. hold back, హద్దులో నుంచు, చెడ్డపనులు చేయకుండ అడ్డగించు, ఆపు.

Re-fresh', vt. సేదదేర్చు, అలసట పోగొట్టు.

Re-fresh'ment, n. being refreshed by food or drink, అలసట తీర్చుకొనుటకు తీసుకొను ఆహారము, ఉపహారము.

Re-frig'er-a'tor, n. వేసవిలో పదార్థములను చల్లగానుంచు యంత్రము.

Ref'uge, n. రక్షణము, శరణము.

Ref'u-gee', n. person who flees for refuge or safety, శరణాగతుడు, రక్షణకొఱకు పారిపోయి వచ్చినవాడు.

Re-fund', vt. pay back, ముజరాయిచ్చు, తిరిగి చెల్లించివేయు.—n. ముజరా.

Re-fuse, vt. say no. నిరాకరించు, నిరసించు.

Re'fute', vt. prove to be false or incorrect, ఖండించు, తప్పు అని స్పష్టీకరించు.

Re-gain', vt. get again, తిరిగి సంపాదించు, మరలపొందు.

Regal, a. royal, రాజార్హమైన, రాజునకు సంబంధించిన.

Re-gale', n. feast, రాజభోజనము, గొప్పవిందు. —vt. entertain agreeably, విందుచేయు.

Re-gard', vt. గౌరవముగా చూచు, పాటించు. —n. అభిమానము, గురుత్వము, అక్కఱ.

Re-gard'ful, a. needful, mindful, జాగ్రత్తగల, లక్ష్యముగల, గౌరవముగల.

Re-gard'less, a. with no heed, careless, పాటించని, లక్ష్యము చేయని.

Re-gat'ta, n. పడవలతో ఆడు పోటీ పందెము.

Re-gen'erate, *vt.* పునరుద్ధరించు. —*a.* regenerated, పునరుద్ధరింపబడిన.

Re'gent, *n.* person who rules when the regular ruler is absent or unfit, రాజుకు బదులు పరిపాలన చేయువాడు.

Reg'icide, *n.* person who kills a king, the act of killing a king, రాజహత్య చేసినవాడు, రాజహత్య.

Re'gime' (రెజీమ్), *n.* system of government, పరిపాలనాపద్ధతి.

Reg'iment, *n.* పటాలము.

Re'gion (రీజన్), *n.* దేశము, ప్రదేశము, రాష్ట్రము.

Reg'ister, *n.* జాబితా, పట్టీ.—*vt.* జాబితావ్రాయు.

Reg'istrar, *n.* రిజిస్టరుచేయు నధికారి.

Regis-tra'tion, *n.* రిజిస్టరుచేయుట.

Reg'istry, *n.* రిజిస్టరాఫీసు.

Re'gress, *vi.* go backward, వెనుకకు పోవు.

Re-gret, *vi.* sense of sorrow or loss, విచారించు.—*n.* దుఃఖము, విచారము.

Reg'ular, *a.* క్రమమైన, నియమమైన.

Reg'ulate, *vt.* control, క్రమపరచు, ఏర్పాటుచేయు.

Regu-la'tion, *n.* rule, law, విధి, శాసనము, చట్టము, క్రమపరచుట.

Reha-bil'itate, *vt.* restore to good condition, యథాస్థితి లేక స్థానములో స్థిరపరచు, కొని పోవు.

Re-hearse, *vt.* ఒప్పచెప్పు, నాటకమును ముందుగా ఆడిచూడు.—*n.* rehearsal, నాటకమును ముందుగా ఆడి అభ్యాసముచేయుట నేర్చుకొనుట.

Reign, *n.* పరిపాలన చేయుట.

Reim-burse', *vt.* pay back, నష్టము కట్టియిచ్చు.

Reins, *n.* కళ్లెము, అధికారము.

Reincarnate (reinkar'nat), *vt.* give a new body to, అవతరించు.

Re-incar-na'tion, *n.* జీవుడు తిరుగా మరొకశరీరములో చుట.

Re-in-force', *vt.* strengthen, బలపరచు, దృఢపరచు.

Rein-state', *vt.* establish again, యథాపూర్వస్థితియందుంచు, పునః ప్రతిష్ఠించు.

Re-it'erate, *vt.* repeat again and again, తిరిగితిరిగి వల్లించు, అమ్రేడించు.

Re-ject', *vt.* త్రోసివేయు, నిరాకరించు.

Re-joice', *vi.* ఆనందించు.

Re-join', *vt.* తిరిగికలిసికొను, మరల జతగూడు.

Re-join'der, *n.* response, ప్రత్యుత్తరము, జవాబు.

Rejuvenate (reju'venat), *vt.* make young again, తిరిగి యౌవనమునిచ్చు, మరల చిన్నవయస్సు చేకూర్చు, మరల ఉత్సాహము చేకూర్చు.

Re-lapse', *vi.* slip or fall back into a former condition, వారిపట్టు, మరల జబ్బుపడు.

Re-late', *vt.* చెప్పు, వివరించు. —*vi.* సంబంధము కలిగియుండు.

Re-la'tion, *n.* act of telling, account, కథనము, వివరణము, చుట్టము, బంధువు.

Rel'ative, *a.* సంబంధముగల, సాపేక్షమైన.—*n.* బంధువు, చుట్టము.

Rel'ativity, *n.* తారతమ్యము, సాపేక్షత.

Re-lax', *vt.* loosen, పట్టుదల సడలించు, నిర్బంధము తగ్గించు. —*vi.* సడలు, వదులగు.

Relax-at'ion, *n.* loosening of strictness, recreation, కాఠిన్యమును సడలించుట, విశ్రాంతిని పొందుట.

Re-lay, *n.* fresh supply, నూతనముగా పంపినసప్లయిలు, అలసిన మనుష్యులకు బదులు మనుష్యులను గుఱ్ఱములకు బదులు గుఱ్ఱములను పంపుట. —*vt.* lay again, తిరిగి ప్రసారము చేయుట.

Re-lease', *vt.* విడుదలచేయు. —*n.* (ఖయిదీల) విడుదల.

Rel'egate, *vt.* send away, త్రోయు, దేశభ్రష్టుని చేయు, పంపివేయు.

Re-lent', *vi.* become less harsh, కనికరించు, దయ దలచి కొంత మెత్తపడు.

Re-lent'less, *a.* కనికరములేని, క్రూరమైన.

Rel'evant, *a.* సంగతమైన, ప్రస్తుతమునకు సంబంధించిన, ప్రస్తుతమైన.—*n.* relevancy, ప్రస్తుతము.

Re-li'able, *a.* నమ్మదగిన, విశ్వసింపదగిన, ఆధారపడదగిన.

Re-li'ance, *n.* నమ్మకము, విశ్వాసము, ఆధారపడుట.

Rel'ic, *n*, a thing or piece left from the past, శేషము, మిగిలినది, ప్రాతకాలమునుండి నిలువలోనుండునది, ప్రాతకాలమును స్ఫురింపజేయునది.

Re-lief', *n.* ఉపశమనము, బాధానివృత్తి, సహాయము.

Re-lieve', *vt.* ఉపశమనమొనరించు, బాధతగ్గించు, ఉద్యోగస్థానమును విడుదలచేయు.

Re-li′gion, *n.* మతము, విశ్వాసము.

Re-lin′quish, *vt.* give up, విడిచి పెట్టు, వదలు, మానివేయు.

Rel′ish, *n.* pleasant taste, ఇష్టము. —*vi.* ఇష్టపడు.

Re-luc′tant, *a.* unwilling, ఇష్టములేని. —*adv.* reluctantly, ఇష్టములేక. —*n.* reluctance, అయిష్టత.

Re-ly′, *vi.* నమ్ము, విశ్వసించు, ఆధారపడు.

Re-main′, *vi.* ఉండు, నిలుచు, మిగులు.—*n.* remains, విడువబడిన భాగములు.

Re-main′der, *n.* శేషము, బాకీ, మిగత.

Re-mand′, *vt.* నేరవిచారణవరకు ముద్దాయిని జెయిలులోనుంచు.

Re-mark′, *vt.* చూచు, వెల్లడించు. —*n.* short statement, గమనింపదగిన వాక్యము.

Re-mark′able, *a.* worthy of notice, unusual, అసాధారణమైన, ప్రాముఖ్యమైన, గమనింపదగిన.

Re-mar′ry, *vt.* తిరిగి వివాహమాడు.

Rem′edy, *n.* పరిహారము, మందు, సవరించునది.

Re-mem′ber, *vt.* జ్ఞాపకముచేయు, జ్ఞాపకముంచుకొను.

Re-mem′brance, *n.* జ్ఞాపకము.

Re-mind′, *vt.* జ్ఞాపకముచేయు.

Remi-nis′cence, *n.* remembering, recollection, స్మృతి, స్మరణము, జ్ఞాపకముంచుకొనుట.

Re-miss′, *a.* అశ్రద్ధగల, విధులందు లక్ష్యములేని.

Re-mis′sion, *n.* అప్పువిడుదల, మాఫీ, త్రోసివేత.

Re-mit′tance, *n.* పైకముపంపుట, ఖజానాలో జమకట్టెడి మొత్తము, మనియార్డరు.

Rem′nant, *n.* small part left, మిగిలిపోయిన భాగము, శేషించిన భాగము.

Re-mon′strate, *vi.* protest, object, ఆక్షేపించు, వలదు కూడదను.

Re-morse′, *n.* పశ్చాత్తాపము.

Re-morse′less, *a.* without remorse, cruel, కనికరములేని, పశ్చాత్తాపమెరుగని, క్రూరమైన.

Re-mote′, *a.* far away, దూరమైన, దూరపు.

Re-mount, *vt.* mount again, తిరిగి ఎక్కు, తిరిగి అధిష్ఠించు.

Re-move′, *vt.* తొలగించు, తప్పించు.

Re-mu′nerate, *vt.* జీతమిచ్చు, ప్రతిఫలము చెల్లించు.

Re-muner-a′tion, *n.* reward, pay, ప్రతిఫలము, పారితోషికము.

Re-nais'sance, } n. the great revival,
Renas'cence, } rebirth, పునరుద్ధరణము.

Rend, vt. చీల్చు, పగులగొట్టు.

Ren'der, vt. cause to become, give or do, అప్పగించు, చేయు.

Ren'dering, n. translation, భాషాంతరము చేయుట, అప్పగించుట.

Ren'dezvous (రం డె వూ), n. meeting by agreement, meeting place, కూడుటకు ఏర్పరచుకొనిన ఒకే సాంకేతిక స్థానము, నిశ్చయించుకొన్న ఒక తావున కలియుట, కూటమి.

Ren'egade, n. a disloyal person like a traitor, స్వపక్షదూరుడు, స్వపక్షత్యాగి, దుర్మార్గుడు.

Re-new', vt. మరల క్రొత్తదిగా మార్చు.

Re-nounce', vt. పరిత్యాగము చేయు, విడిచిపెట్టు.

Ren'ovate, vt. make new again, క్రొత్తదానివలె చేయు. —n. renovation.

Re-nowned', a. famous, గొప్ప, గౌరవమైన, ప్రఖ్యాతిచెందిన.

Rent, n. బాడుగ, అద్దె, పన్ను.

Re-nunci-a'tion, n. giving up rights, పరిత్యాగము.

Re'open, vt. తిరిగి తెరచు.

Repair', vt. mend, put in good condition again, బాగుపరచు, మరమ్మతు చేయు.

Re-pair'able, a. anti- irreparable, మరమ్మతు కాదగిన, మరమ్మత్తు అగుటకు వీలులేని.

Repara'tion, n. restoration to good condition, బాగుచేయుట, నష్టపూర్తి.

Re-par'tee', n. witty reply or replies, అప్పటికప్పుడు సమయస్ఫూర్తిగా ఇచ్చు చమత్కారమైన జవాబు.

Re-past', n. meal, food. భోజనము.

Repat'riate, vt. స్వదేశమునకు వాపసుపంపు. —n. repatriation.

Re-peal', vt. take back, withdraw, రద్దుచేయు, ఉపసంహరించు.

Re-peat', vt. మరల చెప్పు, తిరిగి పలుకు.

Re-peat'edly, adv. పలుమారుగా.

Re-pel', vt. మళ్లగొట్టు, తిరుగగొట్టు, త్రిప్పగొట్టు.

Re-pel'lent, a. unattractive, disagreeable, ఆకర్షణీయము కాని, అసహ్యకరమైన, త్రిప్పివేయబడిన, తిరుగగొట్టబడిన.

Re-pent', vi. పశ్చాత్తాపపడు.

Reper-cus'sion, n. springing back, recoil, ప్రతిఘాతము.

Repe-ti'tion, *n.* repeating, పునరుక్తి, తిరిగి తిరిగి చెప్పుట.

Re-pine', *vi.* చింతతో చితికిపోవు.

Re-place', *vt.&vi.* పూర్వస్థలమునందుంచు, బదులుగా వచ్చు.

Re-plen'ish, *vt.* తిరిగి నింపు.

Re-plete', *a.* filled, abundantly supplied, తిరిగి నింపబడిన, పరిపూరితమైన.

Replica (rep'lika), *n.* copy, reproduction of some thing, ఒకకళయొక్క లేక ఒకానొక వస్తువుయొక్క సరియైన ప్రతినకలు.

Reply', *vt.* జవాబిచ్చు. —*n.* జవాబు.

Re-port', *vt.* తెలియజేయు. —*n.* వృత్తాంతము, వదంతి.

Re-port'er, *n.* person who reports, సమాచారము చెప్పువాడు, వార్తాపత్రికలకు వృత్తాంతములు, విశేషములు మొదలగునవి వ్రాసిపంపువాడు.

Re-pose', *vt.* ఉంచు, పెట్టు, నెమ్మదించు. —*n.* rest, sleep, విశ్రాంతి, నిద్ర.

Re-pos'itory, *n.* a place or container where things are stored, అంగడి, కొట్టు.

Rep-re-hend', *vt.* reprove, rebuke, blame, నిందించు, గద్దించు, దూషించు.

Repre-hen'sible, *a.* నిందార్హమైన, గర్హింపదగిన.

Repre-sent', *vt.* తెలియజేయు, చెప్పు, వర్ణించు, ఒకని పక్షమున మాట్లాడు.

Repre-sent'ative, *n.* ప్రతినిధి.—*a.* ప్రతినిధిగానున్న.

Re-press', *vt.* check, prevent from acting, అణచు, అడ్డగొట్టు, నివారించు.—*n.* repression.

Re-prieve, *vt.* delay the execution of a person condemned to death, ఉరిశిక్ష విధింపబడిన మనిషిని ఉరితీయుటలో ఆలస్యము చేయు.—*n.* అట్లు ఆలస్యము చేయవలసినదిగా ఇవ్వబడిన ఉత్తరువు.

Rep'rimand, *n.* a severe reproof or warning, తప్పునకై చీవాట్లు పెట్టుట, హెచ్చరిక చేయుట.

Re-pris'al, *n.* injury done in return for injury, ప్రతీకారము, అపకారమునకు తిరిగి చేసిన అపకారము.

Re-proach, *vt.* దుఃఖాతిరేకముతో నిందించు, తిట్టు.

Rep'robate, *n.* దుర్మార్గుడు, నీచాతినీచుడు.—*vt.* త్రోసివేయు, ఆదరింపకుండ ఉండు, గర్హించు.—*n.* reprobation.

Repro.duce', *vt.* పునరుత్పత్తి చేయు.—*n.* reproduction.

Re-proof', *n.* blame, నింద.

Re-prove', *vt.* నిందించు, గద్దించు, కోపగించు.

Rep'tile, *n.* a cold-blooded animal that creeps or crawls, పాము మొదలగు ప్రాకెడి విషజంతువు.

Re-pub'lic, *n.* ప్రజాప్రభుత్వముగల ప్రదేశము.

Re-pu'diate, *vt.* cast off, disown, త్యజించు, నిరాకరించు. —*n.* repudiation.

Re-pug'nant, *a.* distasteful, disagreeable, ప్రతికూలమైన.

Re-pulse', *vt.* drive back, repel, వెనుకకుతరిమివేయు, వెడలగొట్టు, ఓడగొట్టు, నిరాకరించు. —*n.* వెనుకకు తరిమివేయుట.

Re-pul'sive, *a.* అప్రియమైన, అసహ్యకరమైన.

Rep'utable', *a.* having a good reputation, మంచి పేరు ప్రతిష్ఠలుగల, గౌరవనీయమైన.

Rep'u ta'tion, } *n.* పేరు, ప్రతీతి,
Re-pute', } కీర్తి.

Re-pu'ted, *a.* supposed, భావింపబడిన, అనుకోబడిన.

Re-quest', *n.* మనవి, ప్రార్థన. —*vi.* అడుగు, ప్రార్థించు, అపేక్షించు.

Re-quire', *vt.* need, demand, కోరు, అపేక్షించు, కాంక్షించు.

Req'uisite, *a.* required, needed, కావలసిన, అవసరమైన.

Requite', *vt.* pay back, make return for, ప్రతికారముచేయు, చెల్లించివేయు.

Re-scind', *vt.* repeal, cancel, కొట్టివేయు, రద్దుపరచు.

Res'cue, *vt.* విడిపించు, తప్పించు. —*n.* రక్షణ.

Re-search', *n.* పరిశోధన, విమర్శ. —*vt.* పరిశోధించు.

Re-sem'ble, *vt.&vi.* పోలు, పోల్చు. —*n.* resemblance, పోలిక.

Re-sent', *vt. & vi.* ఆగ్రహించు, అవమానముగా భావించు.

Re-serve', *vt.* ముందుకు దాచిపెట్టు, ఒకనికోసము ప్రత్యేకించు, గంభీరముగానుండు.

Re-served'ly, *adv.* guardedly, జాగరూకతగలిగిన, మితభాషిత్వముగా.

Res'er-voir, *n.* place where water is stored for use, anything to hold a liquid, జలాశయము, ఒక ద్రవపదార్థమును సంగ్రహించి నిలువయుంచిన స్థలము.

Re-side', *vi.* నివసించు, కాపురముండు, విడియు.

Res'idence, *n*. విడిది, ఇల్లు, బస.

Res'idential, *a*. కాపురములుండెడి భాగమైన.

Re-sid'uary, *a*. that which is remaining, మిగిలిన, అవశిష్టమైన.

Res'idue, *n*. మిగిలినది, శేషించినది.

Re-sign', *vt*. రాజీనామా పెట్టు, విడిచిపెట్టు.

Resi'g-na'tion, *n*. రాజీనామా, పరిత్యాగము.

Re-sil'ience, *n*. power of springing back, elasticity, పొడుగుగా సాగి తిరిగి వెనుకకు ముడుచుకొనిపోవుట.

Res'in, *n*. బంక.

Re-sist', *vt*. & *vi*. ఎదిరించు, అడ్డగించు.

Res'oluble, *a*. కరిగించదగిన.

Res'olute, *a*. స్థిరమైన, నిశ్చయమైన.

Re-solve', *vt*. నిశ్చయించు, విభజించు. —*vi*. తీర్మానించు.

Re-solved, *a*. తీర్మానించుకొనిన, నిశ్చితాభిప్రాయముగల.

Resonant, *a*. echoing, ప్రతిధ్వని నిచ్చెడు.

Re-sort', *vi*. పోవు, అవలంబించు. —*n*. వాడుకచోటు.

Re-sound', *vt*. & *vi*. ప్రతిధ్వనించు, మ్రోగు.

Re-source', *n*. any supply that will meet a need, skil meeting difficulty, యానుకూలమైన ప్రతిక్ర యము, చిక్కు సంఘటనల నె ర్కొనెడి నేర్పు.

Re-source'fulness, *n*. యుక్తముగా నటించు నేర్పు.

Re-spect', *n*. honour, este ఆదృతి, గౌరవము, మర్యాద, బంధము. —*vt*. ఆదరించు మర్యాదచేయు.

Re-spect'able, *a*. ఆదరింపదగి మర్యాదగల.

Re-spect'ful, *a*. మర్యాద తెలి ఆదరించెడు.

Re-spect'ing, *a*. సంబంధించి గురించిన.

Re-spect'ive, *a*. ఆయా, తమతమ వారివారి.

Res'pi-ra'tion, *n*. breathin శ్వాస.

Re-spire', *vi*. ఊపిరిపీల్చు, ఉచ్ఛ్వా స నిశ్వాసములు చేయు.

Res'pite, *n*. rest, lull, ఎడ తెరపి, నిలుపుదల. —*vt*. ఎడమి

Re-splen'dent, *a*. very bri shining, ప్రకాశవంతమైన, దే ప్యమానమైన.

Re-sponse', *n*. జవాబు.

Re-spon'sible, *a*. జవాబు దారైన.

Re-spon'sive, *a.* making answer, జవాబిచ్చెడి, సరియైన.

Rest, *n.* విశ్రాంతి, నిద్ర, నెమ్మది. —*vi.* విశ్రమించు.

Restaurant (res'tọrant), *n.* హోటలు.

Res'ti tu'tion, *n.* giving back what has been taken or lost, తీసుకొన్నదానిని వాపసు చేయుట.

Rest'ive, *a.* restless, uneasy, ఆయాసపడెడు, విరామము లేకుండెడు, శాంతిలేకుండెడు, ముందుకు పోవుట కిష్టపడని.

Re-store', *vt.* bring back, యథాస్థితికి తెచ్చు, కుదుర్చు.

Re-strain', *vt.* ఆపు, అణచు, నిర్బంధించు.

Re-straint', *n.* బంధము, ఆటంకము.

Re-strict', *vt.* నిబంధనలోనుంచు, నిర్బంధించు, మేర ఏర్పరచు.

Re-sult', *n.* ఫలము.—*vi.* ఫలించు.

Re-sume', *vt.* begin again, take again, తిరిగి ఆరంభించు, మరల తీసుకొను.

Resurgent (re-ser'jent) *a.* rising again after disappearance, కనిపించక మాయమై తిరిగివచ్చి ఎదిరించెడి.

Resurrect (rezerrekt'), *vt.* & *vi.* bring back to life, rise from the dead, పునర్జీవనము పోయు; గతించినపిదప తిరిగి జీవము పొంది లేచు. —*n.* resurrection.

Re-sus'citate, *vt.* bring back to life or consciousness, revive, తిరిగిబ్రతికించు లేక స్మారకముకలిగించు. —*n.* resuscitation.

Re'tail, *n.* చిల్లరబేరము.—*vt.* చిల్లరబేరముచేయు.

Re-tail'er, *n.* చిల్లరబేరము చేయువాడు.

Re-tain', *vt.* keep, remember, employ by payment of fee, నిలిపియుంచు, జ్ఞాపకముంచుకొను, జీతమిచ్చి నౌకరీలోనుంచు.

Re-tain'er, *n.* one who serves a person of rank, attendant, follower, ఒకనియొద్ద నౌకరీలోనుండువాడు, నౌకరు, అనుచరుడు.

Re-take', *vt.* take back, వాపసు తీసుకొను. —*n.* a retaking, తిరిగి తీసుకొనుట.

Re-tal'iate, *vt.* pay back wrong, injury etc., return like for like, కసితీర్చుకొను, ప్రతీకారముచేయు, అపకారము చేసినవానికి తిరిగి అపకారము చేయు. —*n.* retaliation.

Re-tard′, *vt.* make slow, delay the progress, hinder, వేగము నడ్డగించు, అభివృద్ధి నిరోధించు, నిరోధము కలిగించు, ఆటంకము కలిగించు.

Re-tar-da′tion, *n.* ఆటంకము కలిగించుట, అడ్డుపెట్టుట.

Retch, *vi.* make effort to vomit, వాంతిచేసుకొనుటకు ప్రయత్నము చేయు.

Re-ten′tion, *n.* power to retain, ability to remember, నిలుపుకొనుశక్తి, జ్ఞాపకశక్తి, దగ్గర నుంచుకొనుట.

Ret′icent, *a.* not speaking freely, reserved, ధారాళముగా మాటలాడని, మౌనము వహించిన, ముక్తసరిగా మాటలాడెడి.

Ret′inue, *n.* a group of attenders or followers, a following, పరిజనము, పరివారము.

Re-tire′, *vi.* go back, retreat, give up an office or occupation, ఉద్యోగమునుండి విరమించు, వెనుకకు మరలు, పరుండబోవు, విశ్రాంతి తీసుకొను. —*n.* retirement, ఉద్యోగము చాలించుకొనుట.

Re-told′, *a.* తిరిగి చెప్పబడిన.

Re-tort′, *n.* a sharp or witty reply, వెంటనే బదులు చెప్పెడి జవాబు, ప్రతిగా చేసిన
తేక అవమానము.

Re-touch′, *vt.* revise, దిద్దు,
రించు, బొమ్మలను బాగ
చక్కబరచు.

Re-trace′, *vt.* go back
వచ్చినదానిని తిరిగి తీసుకొని
వెనుకకుపోవు.

Re-tract′, *vt.* draw back,
మాట నుపసంహరించుకొను.—
retraction.

Re-treat′, *vt.* go back or with-
draw, వెనుకకు పారిపోవు.—
తిరోగమనము, పలాయనము.

Re-trench′, *vt.* cut down
reduce, తగ్గించు, తక్కువచేయు
—*n.* retrenchment, తగ్గించు

Re-trial, *n.* పునర్విచారణ.

Retri-bu′tion, *n.* a deserved
punishment, తప్పునకు
ప్రతిఫలము, తగిన అనుభవ
శిక్ష, శాస్తి.

Re-trieve′, *vt.* get again
recover, నష్టమును
మరల సంపాదించు. —*n.* retri-
eval.

Retro-ces′sion, *n.* giving back
తిరిగి ఇచ్చివేయుట, వదలుకొను
తిరిగి విడిచిపెట్టుట.

Ret′rograde, *a.* moving back-
ward, వెనుకకు పోవును,

వృద్ధి కోల్పోయెడు, క్షీణించెడు. —*n.* retrogression.

Ret'rospect, *n.* a survey of the past events, కడచిన దానిని పునర్విమర్శ చేయుట, గతావలోకనము.

Retro-spec'tion, *n.* కడచిన దానిని తిరిగి ఆలోచించుట.

Re-turn', *vt.* & *vi.* తిరిగి ఇచ్చు, వాపసుఇచ్చు, వెనుకకుపోవు, తిరిగి పోవు, మళ్లు.—*n.* profit, ప్రతిఫలము, లాభము.

Re-union', *n.* coming together again, పునస్సంయోగము, తిరిగి కలియుట, ఏకమగుట.

Re-unite', *vt.*&*vi.* తిరిగి కలుపు, ఏకముచేయు, ఏకమగు.

Rev'el, *vi.* take great pleasure, make merry, త్రాగి అరచుచు త్రుళ్లు. —*n.* revelry, త్రాగి త్రుళ్లుట, త్రాగి తందనాలాడుట.

Reve-la'tion, *n.* act of making known, disclosure, divine truth, బహిరంగపరచుట, గూఢము తెలియజేయుట, బయటపడిన విషయము, ఆవిష్కరణము, సత్య ప్రకటన.

Re-venge', *vt.* పగతీర్చుకొను, ప్రతిగా కీడుచేయు.—*n.* పగతీర్చుకొనుట, ప్రత్యపకారముచేయుట, కక్షసాధించుట.

Rev'enue, *n.* income, రాబడి, పన్ను.

Re-ver'berate, *vt.* echo back, ప్రతిధ్వనించు.—*a.* reverberant, ప్రతిధ్వనించెడు. —*n.* reverberation.

Re-vere', *vt.* honour greatly, గొప్పగా గౌరవించు, భక్తియుంచు.

Rev'erence, *n.* భక్తి, గౌరవము, భయభక్తులతో కూడిన గౌరవము.

Rev'erend, *a.* worthy of great respect, పూజ్యుడైన, గౌరవార్హుడైన.

Rev'erie, *n.* a waking dream, inattention, పరధ్యానము, మనఃపరిభ్రమము.

Re-verse', *vt.* turn upside down, set aside, త్రిప్పివేయు, తలక్రిందుచేయు, తప్పించు, త్రోసివేయు. —*n.* rear, వెనుక భాగము. —*a.* contrary, విరుద్ధమైన, వ్యతిరేకమైన.

Re-ver'sion, *n.* return, return to former condition, యథాస్థానమునకు తిరిగివచ్చుట.

Re-ver'sioner, *n.* ఉత్తరాధికారి, ఆస్తికి హక్కుదారుడు.

Re-vert, *vi.* return to former condition, మరల మొదటికి వచ్చు.

Re-vest', *vt.* తిరిగిదుస్తువేయు.

Revetment (re-vet'ment), *n.*

forcing a wall with masonry, sand bags etc., పోతగట్టు, ముందువైపున నీరు కోత కోయకుండ కట్టు రాతి లేక ఇటుక కట్టడము.

Re-view′, *vt.* study again, పునర్విమర్శనము చేయు, పునఃపరీక్షించు, గుణదోష వివేచనము చేయు.—*n.* criticism, విమర్శనము.

Re-vile′, *vt.* call bad names, తిట్టు, దూషించు.

Re-vise′, *vt.* సవరించు, తప్పులు దిద్దు.—*n.* revision, తప్పులు దిద్దుట, సవరించుట, సరిచూచుట.

Re-vive′, *vt.* & *vi.* bring back or come back to life or consciousness, restore, make fresh, పునర్జీవమును పొందించు, మరల బ్రతికించు, మరల వృద్ధి పొందు.—*n.* revival.

Re-voke′, *vt.* repeal, take back, కొట్టివేయు, త్రోసివేయు, రద్దుపరచు, ఉపసంహరించు.—*n.* revocation.—*a.* revocable.

Re-volt′, *vi.* rise against a leader or governmental authority, to rebel, తిరుగుబాటుచేయు, ఎదిరించు.—*n.* తిరుగుబాటు, ఎదిరింపు.

Re-volting′, *a.* disgusting, repulsive, అసహ్యకరమైన, అసహ్యము కలిగించు, కోతపుట్టిం

Revo-lu′tion, *n.* a compl change in governm turning round, ప్రభుత్వ కలిగెడి సంపూర్ణమైనమార్పు తిరుగుట, చుట్టివచ్చుట.

Revo-lu′tionary, *n.* ప్రభు లో పూర్తిమార్పును తీసుకొ వాడు.—*a.* అట్టిమార్పునకు సం ధించిన.

Re-volve′, *vi.* చుట్టివచ్చు, ముగా చక్రమువలె తిరు— meditate on, చక్రమువలె తలపోయు, మళ్లిమళ్లి చించు.

Re-volv′er, *n.* అనేకగుండ్లు వెంటనే కాల్పదగిన తుపాకి.

Re-vul′sion, *n.* a sudden vi change or reaction, విరాగము, అసహ్యము, కో

Re-ward, *n.* ప్రతిఫలము, బహు మానము.—*vt.* ప్రతిఫలమి బహూకరించు.

Rhap′sody, *n.* an utte or writing marked by ex vagant enthusiasm, తానందము కలిగించు లేక ఉపన్యాసము.

Rhet′oric, *n.* art of spea వాక్చాతుర్యము, సాహిత్య

కారయుతము. —*a.* rhetorical, వాక్చాతుర్యముగల.

Rheu'matism, *n.* వాతరోగము, కీళ్లనొప్పులు.

Rhi-noc'eros, *n.* ఖడ్గమృగము.

Rhyme, *n.* a word or line having the same last sound as another, verses or poetry with a regular return of similar sounds, అంత్యనియమము, యమకము, పద్యచరణాంతములందలి పదముల ఉచ్చారణ పోలిక. —*vt.* versify, పద్యకావ్యము చేయు.

Rhythm, *n.* measured beat, తాళము, లయ.

Rib, *n.* ప్రక్కఎముక, పర్శువు.

Rib'ald, *n.* తుంటరి, దుష్టుడు, పోకిరి, అసభ్యుడు. —*a.* low, filthy, పోకిరియైన, నీచమైన, బూతైన.

Rib'and, } *n.* నాడా, నవారు,
Rib'bon, } సన్నపుదట్టీ.

Rice, *n.* బియ్యము, అన్నము.

Rice-milk, *n.* పాయసము.

Rich, *a.* ధనవంతమైన, సారవంతమైన, విలువగు, బలమిచ్చెడి, సమృద్ధియైన.

Rich'es, *n.* సంపద, ధనము.

Rich'ly, *adv.* సమృద్ధిగా, మిక్కిలిగా.

Rick, *n.* గడ్డికుప్ప, వామి.

Rick'ets, *n.* a disease of childhood, బిడ్డలకువచ్చు ఒకరోగము.

Rick'ety, *a.* రోగముగల, నిలుకడలేని.

Rid, *vt.* make free, తప్పించు, వదలించు.

Riddance, *n.* నివారణము, తప్పించుకొనుట.

Riddle, *n.* a puzzling question, కఠినమైన ప్రశ్న, సమస్య. —*vt.* జల్లెడవలె అనేక రంధ్రములు పొడుచు.

Ride, *vi.* స్వారిచేయు, పైనికూర్చుండు. —*n.* స్వారిచేయుట, సవారి.

Rid'er, *n.* anything added to a record, document or statement after it was supposed to be complete, ఉపగ్రంథము, ఒక పత్రాంతమందు నూతనముగా చేర్చబడిన అంశము, స్వారిచేయువాడు.

Ridge, *n.* range of hills, raised earth, కొండలవరుస, గట్టు, కట్ట, ఇంటికప్పుయొక్క వెన్ను. —*vt.* గట్టుగాపోయు.

Rid'icule, *vt.* laugh at, make fun of, ఎగతాళిచేయు, వెక్కిరించు, పరిహాసముచేయు. —*n.* పరిహాసము, ఎగతాళి.

Rife, *a.* happening often,

common, అన్నిచోటులనున్న, వ్యాపించియున్న, అన్నిచోట్ల దొరికెడి.

Riff'raff', *n.* rabble, చెత్త, మూక, అధమప్రజ.

Rifle, *n.* ఒకమాదిరి తుపాకి. —*vt.* seize and bear away by force,plunder, బలాత్కారముగ పట్టుకొనిపోవు, దోచుకొను.

Rift, *n.* a shallow place, పగులు, బీట, ఏటిలో లోతుతక్కువైన స్థలము, రేవు. —*vt.* పగులగొట్టు, చీల్చు.

Rig, *n.* దుస్తు, వింతైనయుడుపు, ఓడమీద తెరచాపలు, కొయ్యలు సరిగా అమర్చుట.—*vt.* దుస్తులు వేయు, అమర్చు.

Right, *a.* తిన్నని, చక్కని, సరియైన, న్యాయమైన, కుడి, చట్టప్రకారమైన. —*n.* హక్కు, అధికారము, న్యాయము, కుడిప్రక్క. —*vt.* to correct, సరిచేయు, చక్కదిద్దు.

Right'eous (రైచస్), *a.* being right, virtuous, న్యాయబుద్ధిగల, సత్యసమ్మతమైన, సత్యవంతుడైన.

Right'eousness, *n.* upright conduct, సత్యప్రవర్తన, ధర్మప్రవర్తన.

Right'ful, *a.* according to law, by rights proper, చట్ట మైన, న్యాయమైన, క్రమమైన,

Right'.hand', *n.* కుడిచెయ్యి.— మిక్కిలి ఉపయోగకరమైన.

Right'wards, *adv.* కుడివై

Rig'id, *a.* stiff, firm, వంగని, కఠినమైన.—*n.* rigid

Rig'marole, *n.* foolish అర్థహీనమైన మాటలు, మాటలు, విసుగుపుట్టించెడి యము.

Rig'our, *n.* strictness, త్వము, నిష్ఠురత, క్రౌర్యము.

Rig'orous, *a.* very severe, మైన, కఠోరమైన, కచ్చితమై

Rile', *vt.* irritate, తెప్పించు.

Rill, *n.* చిన్న ప్రవాహము,

Rim, *n.* edge, అంచు.

Rime, *n.* white frost, బిందువులు.

Rind, *n.* outer covering, తొక్క, చిప్ప, చెట్టుపట్ట.

Rinderpest (rin'der-pest), పశువులలో కలుగు వ్యాధి.

Ring, *n.* ఉంగరము, వర్తులము, యము, గంటయొక్క ధ్వని, ము. —*vt.* చుట్టుకొను. — వాగు, మ్రోగు, ధ్వనించు.

Ringer, *n.* a person or

that rings, మ్రోగు వస్తువు లేక మనిషి.

Ring'lead'er, *n.* అధికారమును ధిక్కరించుటకు ఇతరులను ముందుకు నడిపించువాడు.

Ring'let, *n.* a little ring, చుట్ట, ఉంగరపు వెంట్రుక.

Ring'worm, *n.* చర్మరోగము, తామర.

Rink(ringk), *n.* a sheet of ice for skating, నున్నని మంచుబయలు.

Rinse, *vt.* wash with clean water, కడిగి శుభ్రము చేయు, నీళ్లుపోసి కుదిలించి కడుగు.

Ri'ot, *n.* a disturbance, confusion, అల్లరి, కలత, దొమ్మి.—*vi.* అల్లరిచేయు, కొట్టుకొను.

Rip, *vt.* చీల్చు, చింపు, కోయు.

Ri-pa'rian, *a.* ఏటియొడ్డు సంబంధమైన.

Ripe, *a.* పండిన, పరిపక్వమైన.

Rip'en, *vt.&vi.* పండించు, పండు, ముదురు, పరిపక్వమగు.

Rip'ple, *n.* చిన్న అల.

Rise, *vi.* appear above the horizon, come into existence, thrive, prosper, increase, adjourn, లేచు, ఎక్కు, నిద్రమేల్కొను, ఉదయించు, పుట్టు, ఉద్భవించు, ఎదుగు, పెరుగు, వర్ధిల్లు, హెచ్చు, లేచిపోవు, చాలించు. —*n.* getting up, commencement, లేచుట, ఎక్కుట, ఆరంభము, ఉత్పత్తిస్థానము.

Risible (riz'i-bl), *a.* laughable, నవ్వదగిన, హాస్యాస్పదమైన.

Risk, *n.* chance of harm or loss, అపాయము, హాని, గండము, ఉపద్రవము. *vt. & vi.* అపాయములో చొన్ప లేక చొచ్చు, సాహసించు.

Risky', *a.* అపాయకరమైన.

Rite, *n.* solemn ceremony, ఆచారప్రకారము చేయు విధి లేక కర్మ, పూజాతంత్రము.

Rit'ual, *n.* form or system of rights, ఆచార పద్ధతులు.

Ri'val, *n.* పోటీదారుడు. —*vt.* పోటీచేయు.—*a.* పోటీయైన.

Ri'valry, *n.* competition, పోటీ.

Riv'er, *n.* ఏరు, నది.

Riv'et, *n.* ఇనుపమేకు, ఇనుపచీల, ఉట్టిచీల. —*vt.* చీల(లు) కొట్టి బిగించు, మేకు వేసి కొనవంచు, తాచు, గట్టిచేయు.

Riv'ulet, *n.* చిన్నఏరు.

Road, *n.* రస్తా, దారి, త్రోవ.

Roam, *vi.* విచ్చలవిడిగా సంచరించు, ఊరక తిరుగు.

Roan, *a.* ఒకవిధమైన పచ్చరంగుగల.

Roar, *vi.* make a loud deep

sound, అఱచు, బొబ్బరించు, గర్జించు, ఘోషించు.—*n.* అఱపు, బొబ్బ, బొబ్బరింత.

Roast, *vt.* కాల్చి పక్వముచేయు, వేచు. —*vi.* వేగు.

Rob, *vt.* దోచుకొను, బలాత్కారముగా దొంగిలించు.

Rob'ber, *n.* thief, దోపిడీదొంగ, బందిపోటుదొంగ.

Rob'bery, *n.* theft, stealing, దోపిడీ.

Robe, *n.* a long, loose garment, అంగీ, గౌరవసూచకమైన దుస్తు.

Robin (rob'in), *n.* ఒకవిధమైన చిన్నపిట్ట.

Ro-bust', *a.* strong and healthy, బలముగల, ఆరోగ్యవంతమైన.

Rock, *n.* పెద్దఱాయి, బండ, పాషాణము. —*vt.* ఊచు, ఊగించు. —*vi.* ఊగు. —*a.* rocking, ఊగెడి.

Rock'et, *n.* ఆకాశబాణము, తారాజువ్వ, పేకజువ్వ.

Rock'ing-chair', *n.* ఊగెడుకుర్చీ.

Rock'y, *a.* రాళ్ళతోకూడిన, ఱాళ్ళమయమైన.

Rod, *n.* a bar, కఱ్ఱ, కొయ్య, దండము.

Ro'dent, *n.* an animal that gnaws, ఎలుకవలె కొఱికి తినునట్టి జంతువు, ఎలుకజాతి.

Roe, *n.* చిన్నలేడి, ఆడుదుప్పి, చే గ్రుడ్డు.

Rogue (రోగ్), *n.* a dishones and worthless person, దొం, మోసగాడు.

Rogu'ery, *n.* మోసప్రవర్తనము.

Role, *n.* an actor's part in a play, పాత్ర, వేషము, చర్య.

Roll, *vt.* గుండ్రముగా త్రిప్పు, దొర్లించు, పొర్లించు, చుట్టివేయు, చుట్టబెట్టు. —*vi.* గుండ్రముగా తిరుగు, చుట్టుతిరిగివచ్చు. —*n.* చుట్టుట, చుట్టిన చుట్ట.

Roll'er, *n.* thing that rolls, గుండ్రముగా తిరుగునట్టిది, గా పొత్తరము.

Rollick (rol'lik), *vi.* be merry, be jovial, ఉత్సాహముగానుండు.

Roll'ing-stock, *n.* the locomotives and cars of a railway, రైలుబండ్లు, రైలుకార్లు మొ|| లైనవి.

Ro-mance, *n.* a novel, a love story, అద్భుతములుగల క గాథ, ప్రణయగాథ.

Ro-man'tic, *a.* కల్పితమైన, అ తమైన, ప్రణయసంబంధమైన.

Romp, *vi.* to play in a rough boisterous way, rush, tumble, అల్లరిగా ఆడు.—*n.* అల్లరి ఆట.

Roof, *n.* the top-covering of a building, ఇంటి పై కప్పు, చూరు.

Rook, *n.* మాలకాకి, చదరంగపు ఆటలో ఏనుగు.

Rook'ery, *n.* కాకులు గూళ్లు పెట్టిన స్థలము.

Room, *n.* గది, అఱ, కొట్టు, అవకాశము, తావు, చోటు.

Room'y, *a.* spacious, ఖాళీగా ఉన్న, విశాలమైన.

Roost, *n.* పక్షులు నిద్రపోవు దండెము, లేక కొయ్య.

Roost'er, *n.* పెంపుడు కోడిపుంజు.

Root, *n.* వేరు, మూలము, ఉత్పత్తి, మూలపదార్థము, ధాతువు, *root-cause* = అసలు కారణము. *take root* = *vi.* వేరుపాఱు, స్థిరపడు.—*vt.* లోతుగా నాటు.

Rope, *n.* త్రాడు, మ్రోకు! —*vt.* త్రాటితో కట్టు.

Rope-ladder, *n.* త్రాటినిచ్చెన.

Ro'sary, *n.* జపమాల, రోజాచెట్ల తోట.

Rose, *n.* గులాబిచెట్టు, గులాబిపువ్వు, పన్నీరుపువ్వు.

Rose'wood, *n.* ఒకవిధమైన ఎఱుపు రంగుగల కొయ్య.

Ros'ter, *n.* a list giving each person's name and duties, any list, జాబితా, పట్టీ.

Ros'trum, *n.* platform for public speaking, ఉపన్యాస వేదిక, పక్షిముక్కు.

Ros'y, *a.* రోజారంగు గల.

Rot, *vi.* పుచ్చిపోవు, తెవులుతో నశించు, ముఱుగు, క్రుళ్లు.—*adv.* బుద్ధిహీనముగా.

Ro'tary, *a.* చక్రమువలె గుండ్రముగా తిరిగెడు.

Ro.tate, *vi.* గుండ్రముగా తిరుగు, చక్రమువలె తిరుగు.

Ro-ta'tion, *n.* గుండ్రముగా తిరుగుట, భ్రమణము, చక్రగతి.

Rote, *n.* getting by memory without understanding the meaning, అర్థజ్ఞానము లేని వల్లె, వల్లించుట.

Rot'ten, *a.* decayed, పుచ్చిన, క్రుళ్లిన, తెవులుతో నశించిన.

Ro-tund', *a.* round, plump, గుండ్రని, వర్తులమైన, గోళాకారమైన.

Ro-tund'ity, *n.* గోళాకారము, వర్తులము.

Rouble (ro'bil), *n.* రష్యాదేశపు వెండినాణెము.

Rouge (rozh), *n.* చెక్కిళ్లపై (స్త్రీలు) పూయు ఎఱ్ఱనిరంగు.

Rough (ruf), *a.* uneven, boisterous, stormy, కఱకైన, మెఱకపల్లములుగల, పెద్ద అలలు

కొట్టుచున్న, తుపానుగానున్న, కొంచె మించుమించుగా చేసిన (మదింపు).

Rough'ly, *adv.* ఇంచుమించుగా, దాదాపుగా, రమారమి.

Round, *a.* circular, globular, గుండ్రని, వర్తులమైన, గుండ్రని స్తంభరూపమైన, నిండుగానున్న. —*n.* గుండ్రనిది. వర్తులము, నిచ్చెనమెట్టు, సోపానము. —*vt.* గుండ్రనచేయు, ముగించు. —*vi.* గిఱ్ఱున తిరుగు.

Round'a-bout', *a.* indirect, circuitous, నేరుకాని, తిన్నని కాని, చుట్టుతిరిగెడు.

Rouse, *vt.* excite, stir, provoke, మేల్కొలుపు, నిద్రలేపు, కదలిక పుట్టించు, కదల్చు, రేపు, పురికొల్పు.—*vi.* నిద్రలేచు, కదలు.

Rout (రౌట్), *n.* flight of a defeated army in disorder, ఓడి చెదరగొట్టబడిన సైన్యము, అల్లరిమూక, అల్లరి.—*vt.* defeat completely, ఓడగొట్టు.

Route, *n.* way to go, road, మార్గము, రస్తా.

Rou-tine', *n.* వాడుక, క్రమము, మామూలు కార్యక్రమము.

Rove, *vi.* wander, roam about, సంచరించు, ఇటునటు తిరుగు, ద్రిమ్మరు.

Row (రౌ), *vt.* తెడ్లతో పడవన —*n.* అల్లరి, కలహము.

Row'dy, *n.* రౌడీ, పోకిరి, గొండి.

Roy'al, *a.* రాజసంబంధమైన, రాజార్హమైన, రాజయోగ్యమైన, ఔదార్యముగల.

Rub, *vt.* రుద్దు, తోము, పైనపూ —*vi.* రాచుకొను. —*n.* a diffi culty, impediment, ఆటంకము, సంకటము, తొం కలహము. *Rub out*=తుడిచివే

Rub'ber, *n.* రాచువాడు, రా తుడుచునది.

Rub'bish, *n.* చెత్త, తుక్కు.

Ru'bicund, *a.* reddish, ఎఱ్ఱ

Ru'by, *n.* కెంపు.

Rud'der, *n.* పడవచుక్కాని.

Ru'ddy, *a.* red, ఎఱ్ఱని.

Rude, *a.* అనాగరికమైన, మొరటై

Ru'diment (s), *n.* ప్రథమాంశ (లు), మూలాంగము(లు), మూల

Ru'di men'tary, *a.* to be lea ned and studied first, el mentary, మూలమైన, మొదట తెలుసుకోదగిన.

Rue, *vi.* be sorry for, పడు, పశ్చాత్తాపపడు. — పశ్చాత్తాపము.

Rue'ful, *a.* sorrowful, మైన, వ్యసనకరమైన.

Ruf'fian, *n.* a rough, brutal or cruel fellow, అనాగరికుడు, దుష్టుడు, పాతకుడు. —*a.* అతి క్రూరమైన.

Ruf'fle, *vt.* to wrinkle, annoy, disturb, కలవర పెట్టు, కలత చెందించు.

Rug, *n.* కంబళి, గొంగళి.

Rug'ged, *a.* rough, wrinkled, ఎగుడు దిగుడైన, కఱకైన, మెరక పల్లములు గల, పెడసరమైన, నునుపు కాని.

Ru'in, *vt.* పాడుచేయు, చెడగొట్టు, నాశనముచేయు. —*n.* శిథిలము, పాడుపడినది, నాశనము.

Ru'inous, *a.* వినాశకరమైన, నాశహేతువైన.

Rule, *n.* government, reign, చట్టము, సూత్రము, నిబంధనము, నియమము, ప్రభుత్వము, అధికారము, తిన్నని గీత, గీతలు గీయుట కుపయోగించు కొయ్య. —*vt.* పరిపాలనచేయు, అధికారము వహించు, గీతలుగీయు.

Rul'er, *n.* ప్రభువు, పాలకుడు, రూళ్ళకఱ్ఱ.

Rum, *n.* బెల్లపు సారాయి.

Rum'ble, *n.* a confused noise, ఉఱుమువంటి శబ్దము. —*vi.* శబ్దము చేయు, గర్జించు.

Ru'minant, *n.* animal that chews the cud, నెమరు వేయు జంతువు. —*a.* నెమరు వేసెడి.

Ru'mi-na'tion, *n.* నెమరు వేయుట.

Rum'mage, *n.* thorough search, పూర్తిగా వెదకుట, సంపూర్ణమైన అన్వేషణము. —*vt.&vi.* చక్కగా వెతకు, శోధించు, పరిశీలించు.

Rummy (rum'i), *n.* ఒకవిధమైన పేకాట.

Ru'mour, *n.* పుకారు; వదంతి.

Rump, *n.* పశువుతోక కుచ్చు, పశువు వెనుకటి భాగము, పిఱుదులు.

Rum'ple, *vt.* crumple, crush, నలగగొట్టు, ముడుతలుపడునట్లు చేయు.

Rumpus (rum'pus), *n.* a noisy quarrel, గలభా, పెద్దకలహము.

Run, *vi.* flow, పరుగెత్తు, పాఱిపోవు, ప్రవహించు, పోవు, చలించు, నడచు, పనిచేయు. *Run away with* = ఎత్తుకొని పాఱిపోవు. *Run riot*= మితమునీరు, అతిక్రమించిచేయు.

Run'agate, *n.* vagabond, wanderer, స్వపక్షత్యాగి, పలాయితుడు. [పాఱిపోయినవాడు.

Run'a-way, *n.* పలాయితుడు,

Rung, *n.* rod or bar used as a ladder, నిచ్చెన మెట్టు.

Run'ner, *n.* పరుగిడువాడు.

Runt, *n.* a stunted, animal, person or plant,

పొట్టిమనిషి, మరుగుజ్జు మనిషి, జంతువు లేక మొక్క.

Ru-pee′, *n.* రూపాయి.

Rup′ture, *n.* breaking, ఉబ్బి పగులుట, కలహము, పొత్తికడుపు రోగము.

Ru′ral, *a.* in the country, belonging to the country, గ్రామీయమైన, గ్రామమునకు సంబంధించిన.

Ruse, *n.* trick, stratagem, యుక్తి, టక్కు, తంత్రము, మోసము.

Rush, *vi.* ముందుకు నెట్టుకొనిపోవు, వేగముతో పోవు. —*n.* త్వరగా పోవుట, సమ్మర్దము, చొరబడుట, త్రొక్కిడి.

Rusk, *n.* a piece of bread or cake, ఒకవిధమైన రొట్టెముక్క.

Rust, *n.* త్రుప్పు, చిలుము.—*vi.* త్రుప్పుపట్టు, చెడిపోవు. —*vt.* త్రుప్పుపట్టునట్లు చేయు.

Rus′tic, *a.* మోటైన, అనాగరికమైన, అసభ్యమైన. —*n.* మోటు మనిషి.

Rus′tle, *vi.* ఎండుటాకులవలె జలజల శబ్దము చేయు.—*n.* sound that leaves make when moved by wind, గాలికి కదలిన ఆకులు చేసెడి ధ్వని.

Rust′y, *a.* త్రుప్పుపట్టిన, ఎండిపోయిన, వాడిపోయిన.

Rut, *n.* a track made in ground by wheels, బండి చక్రము పోవునపుడు పల్లము.

Ruth′less (రూ–), *a.* cru having no pity, కనికరము నిర్దయుడైన.

Rye, *n.* ఒక విధమైన కాయధా

Ryot, *n.* రైతు, కాపు.

S

Sab′bath, *n.* క్రైస్తవులకు దినము, ఆదివారము.

Sa′ble, *a.* నల్లనిరంగుగల. — నల్లనిరంగుగల జంతువు.

Sa′bre, *n.* sword with curv blade, పిడిగల వంకరకత్తి.

Sab′ulous, *a.* ఇసుకగానున్న.

Sac′charine, *a.* very swe మిక్కిలి తియ్యనైన.

Sac-cule, *n.* చిన్నసంచి.

Sac′er do′tal, *a.* of pries మతాచార్యుల సంబంధమైన.

Sachet (Sasha′), *n.* perfum powder, సువాసనగల ఒక చిన్నసంచి.

Sack, *n.* సంచి, గోనెపట్ట, — పట్టణమును ముట్టడించు, కొను, ఉద్యోగమునుండి గించు.

Sac'rament, *n.* something specially sacred, పవిత్రపరచుటకై చేయు బాహ్యసంస్కారము.

Sa'cred, *a.* పవిత్రమైన.

Sac'rifice, *n.* బలి, యజ్ఞము, హోమము, స్వార్థత్యాగము, నష్టము. —*vt.* బలియిచ్చు, స్వార్థత్యాగముచేయు.

Sac'rilege, *n.* intentional injury to anything sacred, అపవిత్రముచేయుట.

Sa'crist, } *n.* గుడియొక్క సామగ్రిని జాగ్రత్తపెట్టువాడు.
Sac'ristan, }

Sacrosant (Sak'rosangkt), *a.* very holy, very sacred, మిక్కిలి పవిత్రమైన.

Sad, *a.* causing sorrow, దుఃఖకరమైన, దుఃఖపడెడు.

Sad'den, *vt.* make sad, విచారపరచు, వ్యసనపఱచు.

Sad'dle, *n.* గుఱ్ఱపుజీను. —*vt.* జీనువేయు.

Sad'dle-bow', *n.* గుఱ్ఱపుజీనుయొక్క మొదటి భాగము.

Sadism, *n.* క్రౌర్యమునందు ఆవేశము.

Sad'ness, *n.* grief, sorrow, దుఃఖము, ఖేదము, విచారము.

Safe, *a.* అపాయరహితమైన, భద్రమైన. —*n.* ఇనుపపెట్టె.

Safe'guard', *vt.* keep safe, protect, రక్షించు, కాపాడు.—*n.* రక్షణ.

Safe'ty, *n.* freedom from harm or danger, అపాయములేకుండుట, భద్రత.—*a.* అపాయరహితమైన.

Saf'fron, *n.* కుంకుమపువ్వు.—*a.* కాషాయ రంగుగల.

Sag, *vi.* bend down in the middle, నడుమన వంగు. —*n.* వంగిపోవుట.

Sa-ga'cious, *a.* wise, in a keen practical way, వివేకముగల, తెలివితేటలుగల, జ్ఞానముగల.

Sa-gac'ity, *n.* తెలివి, వివేకము.

Sage, *n.* wise man, ఋషి, వివేకి. —*a.* వివేకియైన, జ్ఞానముగల.

Sago, *n.* సగ్గుబియ్యము.

Said, *a.* చెప్పబడిన, అనబడు.

Sail, *n.* తెరచాప. —*vi.* నీటిపై ప్రయాణముచేయు.

Sail'er, *n.* నావికుడు.

Saint, *n.* very holy person, సాధువు, సత్పురుషుడు.

Saint''hood, *n.* పవిత్రత, ఋషిత్వము.

Sake, *n.* కారణము, నిమిత్తము.

Sa-la'cious, *a.* lustful, indecent, కామాతురమైన, అసహ్యమైన.

Sal'ad, *n.* అపక్వ ఆహారము, పచ్చికూరలు.

Sa-lam′ (salaam), *n.* సలాము.

Sal′a mander, *n.* నల్లికండ్లపాము.

Sal′ary, *n.* నెలజీతము. [ము.

Sale, *n.* act of selling, అమ్మక

Sales-man′ship, *n.* అమ్మకపు వ్యాపారము.

Sa′lient, *a.* prominent, striking, ముఖ్యముగా గోచరించెడి, ప్రధానముగా గోచరించెడి, ముఖ్యమైన.

Sa′line, *a.* ఉప్పని, చవిటియైన.

Sa-li′va (శలైవా), *n.* నోటిలో ఊరెడి లాలాజలము.

Sal′ivary, *a.* ఉమ్మిఊరెడి.

Sal′low, *a.* having a sickly complexion, రోగముగానుండెడు, జబ్బుగానుండెడు.

Sal′ly, *n.* sudden rushing forth, witty remark, అకస్మాత్తుగా ముందుకుదూకుట, పైబడుట, నవ్వుపుట్టించెడి హాస్యపుమాట. —*vi.* rush forth suddenly, అకస్మాత్తుగా పైబడు, మీదబడు.

Salm′on, *n.* ఒకవిధమగు చేప.

Saloon(salon′), *n.* a large room for receiving guests, అతిథులను సత్కరించుటకు ఏర్పడినగది.

Salt, *n.* ఉప్పు. —*a.* ఉప్పగా ఉండెడు. —*vt.* ఉప్పులో వేయు.

Salt′-cellar, *n.* ఉప్పుతట్ట.

Salt′pe′tre, *n.* సురేకారము, పెట్లుప్పు.

Sa-lu′brious, *a.* healthf ఆరోగ్యకరమైన.

Sal′utary, *a.* good for healt beneficial, ఆరోగ్యమున మంచిగుణము గల.

Sal′u-ta′tion, *n.* greeting, నము, నమస్కారము.

Sa-lute′, *n.* నమస్కారము, సలా —*vt.* నమస్కారము చేయు, సలాముచేయు.

Sal′vage, *n.* saving a sh from wreck or captu rescue of property fr fire, మునిగిపోవుచున్న రక్షించుట, సామగ్రిని నుండి కాపాడుట. —*vt.* కాపా రక్షించు.

Sal-va′tion, *n.* రక్షణ, మోక్ష

Salve, *n.* గాయములకుమందు. — మందు వేయు.

Salv′er, *n.* tray, తొట్టి,

Sal′vo, *n.* అనేకమైన తుపాకు ఏకకాలమందు ప్రేలుట, సంతో ముతో చప్పట్లుకొట్టుట.

Same, *a.* just alike, not diffe rent, అదే, వాడే, అవియే, కాని, సమానమైన.

Sam′ple, *n.* మాదిరి, మచ్చు, స్తరు. —*vt.* take a part test a part of, మాదిరిచూ మచ్చుచూడు.

San'a-to'rium, *n.* health-resort, ఆరోగ్యముకొఱకు రోగులుపోయెడి చోటు.

Sanc'tify, *vt.* make holy, పవిత్రపఱచు.

Sanc'ti-mo'nious, *a.* making a show of holiness, పవిత్రమున్నట్లు నటించెడి.

Sanc'tion, *n.* approval, support, authority, ఉత్తరువు, సమ్మతి, హక్కు. —*vt.* స్థిరపఱచు, సమ్మతించు, ఉత్తర్వుచేయు.

Sanc'tity, *n.* sacredness, పవిత్రత.

Sanc'tuary, *n.* sacred place, పవిత్రమైనస్థలము, గర్భగుడి, శరణస్థానము.

Sanc'tum, *n.* a holy place, పవిత్రస్థలము, గ్రంథకర్త రచనాగృహము.

Sand, *n.* ఇసుక.

San'dal, *n.* పావకోడు, చెప్పు.

San'dal-wood', *n.* గంధపుచెక్క.

Sand'-bag', *n.* ఇసుకబస్తా (యుద్ధకాలములో రక్షణార్థముపయోగించునది).

San'dwich, *n.* రెండు రొట్టెముక్కల నడిమిమాంసము. —*vi.* రెండు వస్తువులనడుమ నలిగిపోవు.

Sane, *a.* sensible, జ్ఞానముగల, తెలివిగల.

San'guinary, *a.* bloody, blood-thirsty, రక్తసంబంధమైన, రక్తప్రీతిగల.

San'guine, *a.* cheerful and hopeful, confident, ఆశగల, ఉత్సాహముగల, ధైర్యముగల, నమ్మకముగల, రక్తవర్ణముగల, రక్తపుష్టిగల.

San'itary, *a.* favourable to health, ఆరోగ్య సూత్రముల ననుసరించిన.

San'i-ta'tion, *n.* ఆరోగ్యరక్షణము.

San'ity, *n.* మనోదార్ఢ్యము, మానసికబలము.

San'skrit, *n.* సంస్కృతము.

Sap, *n.* the life-giving juice of a plant, చెట్టుకు జీవనాధారమైన ద్రవము.—*vt.* weaken, use up, బలహీనపఱచు, తినివేయు.

Sap'id, *a.* tasteful, రుచిగల.

Sa'pient, *a.* వివేకమైన.

Sa-pin'dus, *n.* కుంకుడుచెట్టు.

Sap'less, *a.* without energy, బలహీనమైన.

Sap'ling, *n.* లేతమొక్క.

Sap'per, *n.* సొరంగము త్రవ్వువాడు.

Sap-'phire, *n.* నీలపురాయి, ఇంద్రనీలము. [నిందాస్తుతి.

Sar'casm, *n.* ఎత్తిపొడుపుమాటలు,

Sar-cas'tic, *a.* ఎత్తిపొడుపుమాటలుగల, ఎగతాళియైన.

Sardine(sarden), *n.* a kind of small fish preserved in oil for food. చమురులో ఊరబెట్టిన ఒక విధమైన చేప.

Sar-don'ic, *a.* bitterly, sarcastic, scornful, mocking, అపహాస్యకరమైన, వికృతమైన, వెక్కిరించెడి.

Sartorial (Sarto'rial), *a.* దుస్తులు లేక ఉడుపులకు సంబంధించిన.

Sash, *n.* పట్టు దట్టీ, నడుమునకు బిగించెడి పటకావంటిది, కిటికీ చట్టము.

Sa'tan, *n.* the evil spirit, the devil, సైతాను, శని.

Satch'el, *n.* hand-bag, చిన్న సంచి, జోలె.

Sate, *vt.* supply with more than enough, కావలసిన దాని కంటె ఎక్కువగా ఇచ్చు.

Sateen (Saten), *n.* నారపట్టు, కల్కలము.

Sat'ellite, *n.* hanger on, a planet that revolves around another, ఆశ్రితుడు, కూడ తిరుగువాడు, ఉపగ్రహము.

Sa'tiate(సేషియేట్), *vt.* feed fully, satisfy fully, సంపూర్ణముగా తృప్తిచేయు, తనివితీర్చు.

Sa-ti'ety, *n.* disgust caused by excess, అమితమైనందువలన కలుగు రోత, అనిష్టము.

Sat'in, *n.* ఒకవిధమైన పట్టు

Sat'ire, *n.* the use of sarca ridicule in speech or wr ing, అపహాస్యముతో కూ దూషణకావ్యము.

Sat'irize, *vt.* ఎగతాళియు నింద చేయు, హాస్యము చేయు దూషించు.

Sat'is-fac'tion, *n.* తృప్తి, తృ చేయుట, ఇచ్ఛాపూర్తి.

Sat'is-fac'tory, *a.* తృప్తి తృప్తికరమైన.

Sat'isfy, *vt.&vi.* తృప్తిచేయు, తృ

Sa'trap, *n.* colonial gover etc., సామంతరాజు.

Sat'urate, *vt.* fill fully, ముగా నింపు.—*a.* మిక్కి యంతవఱకు నిండిన, పూ నిండిన.

Sat'urday, *n.* శనివారము.

Sat'urn, *n.* శనిగ్రహము.

Sat'urni'ne, *a.* grave, విషాదపూరితమైన, మందస్వ ము గల, జడస్వభావముగల.

Sa'tyr, *n.* వనదేవత.

Sauce, *n.* something, us liquid, taken with foo make it taste well, భోజ నంజుకొనుటకు పెట్టిన ఉప వ్యంజనము.

Sau'cer, *n.* ఒక చిన్న గిన్నె లేక పళ్లెము.

Sau'cy, *a.* rude, showing lack of respect, పెద్దలను గౌరవించని, మోటైన.

Saun'ter, *n.* షికారు. —*vi.* మెల్లగా నడచు, షికారు వెళ్లు.

Savage, *a.* wild, not civilized, అనాగరికమైన, అడవికి సంబంధించిన. — *n.* person living somewhat as wild animals, అడవిమృగమువలె నివసించెడి వాడు.

Savan'na, *n.* a treeless plain, చెట్టులేని ఎడారి.

Sa'vant, *n.* man of learning, పండితుడు, విజ్ఞాని.

Save, *vt.* make safe, lay aside, రక్షించు, కూడబెట్టు. — *prep. & conj.* except, తప్ప, విడిచి, వినా, లేకున్న.

Sav'ing, *n.* that saves, కాపాడుట. —*a.* కూడబెట్టుకొనిన, మినహాయించిన.

Sav'ings, *n.* కూడబెట్టుకొనిన డబ్బు.

Sa'viour, *n.* రక్షకుడు, మోక్షదాత, కాపాడినవాడు.

Sa'vory, } *a.* palatable, ఇంపైన
Sa'voury, } రుచియు వాసనయు గల.

Sa'vour, *n.* taste or smell, flavour, రుచి, సువాసన, పరిమళము. —*vt.* రుచినిచ్చు, వాసన కలుగజేయు.

Saw, *vt.* అంపముతో కోయు. —*n.* అంపము, proverb, సామెత, లోకోక్తి.

Saw'dus't, *n.* అంపపుపొడి.

Sawn, *a.* అంపముతో కోయబడిన.

Saw'yer, *n.* అంపపు కోతవాడు.

Say, *vt.* చెప్పు, అను, పలుకు, ఉచ్చరించు.

Say'ing, *n.* something said, proverb, చెప్పబడినది, లోకోక్తి, సామెత.

Scab, *n.* పుండుపై పక్కు గట్టుట, పశువులలో పుట్టు ఒక విధమైన వ్యాధి.

Scab'bard, *n.* కత్తిపెట్టుకొను ఒఱ.

Sca'bies, *n.* గజ్జి, తీట.

Scaf'fold, *n.* temporary structure for holding workman and material, ఇండ్లు కట్టునపుడు పనివాండ్రు ఎక్కి పని చేయుటకు పొడుగుగా కఱ్ఱలతో కట్టిన సారువ, ఉరిపీఠము, వధ్యస్థానము.

Scald, *vt.* pour boiling liquid over, వేడినీళ్లతో శరీరము బొబ్బలెత్తించు, నీళ్లు సలసల కాచి వంటకుపయోగించు, పాలు మొదలగునవి కాచు. —*n.* a burn caused

by hot liquid or steam, వేడి నీళ్లవలన శరీరముమీద కలిగిన బొబ్బ.

Scale, *n.* నిచ్చెన, త్రాసు, తక్కెడ, కొలతబద్ద, పరిమాణము. — *vi.* నిచ్చెనవేసికొని యెక్కు, పైకెగబ్రాకు, పొలుసుతీయు, పొరతీయు, ఒలుచు.

Scales, *n.* (*pl.*) త్రాసు, త్రాసుసిబ్బెలు.

Scalp, *n.* skin and hair of the upper part of the head, తలమీది చర్మము.

Scamp, *n.* rascal, rogue, worthless person, పనికిమాలిన సోమరిపోతు, తుంటరి, మోసగాడు. —*vi.* do work in a hasty careless manner, తొందరగా లేక చిందరవందరగా పనిచేయు.

Scam'per, *vi.* run quickly, తొందరగా పరుగుపెట్టు. — *n.* తొందరగా పెట్టిన పరుగు.

Scan. *vt.* look at closely, శ్రద్ధగా పరిశీలించు, పద్యమును విడదీసి చెప్పు.

Scan'dal, *n.* disgrace, damage to reputation, అపనింద, అవమానము, పరువుభంగము.

Scan'dalize, *vt.* దూషించు, అపకీర్తి కలుగజేయు, అపనింద పాలుచేయు.

Scan'dalous, *a.* అపకీర్తికర పరువు పోగొట్టెడు.

Scant, } *a.* not enough,
Scant'y, } పోని, నిండని.

Scantling (Skant'ling,, *n.* beam or piece of చిన్నకొయ్య లేక దూలము.

Scape'goat, *n.* one made to the blame for the mistake sins of others, ఇతరుల తప్పులకు లేక పాపములకు నిందలు భరించువాడు.

Scape'grace, *n.* scamp, పనికిమాలినవాడు.

Scap'ula, *n.* the blade, రెక్కఎముక, కము.

Scar', *n.* మచ్చ, మరక, కొన.

Scarce, *a.* hard to get, అరుదైన, విరివిగా దొరకని.

Scarce'ly, *adv.* అరుదుగా, రూపముగా.

Scar'city. *n.* insufficiency, రూపము, అరుదు.

Scare, *vt* frighten, —*n.* a fright, భయము,

Scare'crow', *n.* దృష్టి

Scarf, *n.* ఉత్తరీయము, అంగవ మెడకుచుట్టుకొనెడు రుమా

Scar'ify, *vt.* కత్తితో నాట్లు

Scar'let, *n.* very bright red, రక్తవర్ణము. —*a.* రక్తవర్ణముగల.

Scar'y, *a.* causing fright, భీతి కలిగించెడు, భీతిచెందెడు.

Scathe, *vt.* hurt, harm, అపకారముచేయు, హానిచేయు. —*n.* హాని, అపకారము, చెఱుపు.

Scath'ing, *a.* bitterly severe, తీవ్రమైన.

Scat'ter, *vt.* throw here and there, sprinkle, వెదజల్లు, చిందరవందరగా పడవేయు. —*vi.* విడిపోవు, చెదరిపోవు.

Scat'tered, *a.* చెదరిపోయిన.

Scav'enger, *n.* పాకీవాడు, వీథులు చిమ్మువాడు.

Scenario (Senar'io), *n.* సినిమా చిత్రమునకై వ్రాసిన కథాక్రమణిక.

Scene, *n.* దృశ్యము, రంగము, అంకము, తెర.

Scen'ery, *n.* ప్రకృతిస్వరూపము, నైజస్వరూపము, దృశ్యము.

Scent, *n.* సువాసన, పరిమళము, అత్తరు. —*vt.* పసిపట్టు, వాసనచూచు, వాసనచూపించు.

Scep'tic, *n.* a doubter, నిత్యసందేహి, అనుమానించువాడు.

Scep'tical, *a.* not believing easily, సులభముగా విశ్వసింపని, సందేహించెడు.

Scep'tre, *n.* the rod or staff carried by a ruler as a symbol of royal power, రాజలాంఛనమైన బంగారుదండము.

Sched'ule, *n.* a list, పట్టీ. —*vt.* పట్టీవ్రాయుట.

Scheme (skeem), *n.* plain programme of action, plot, భావిపథకము, కుట్ర, పన్నుగడ, ఉపాయము, ఆలోచన. —*vt.* కుట్రపన్ను, ఉపాయమాలోచించు.

Schem'ing, *a.* crafty, making schemes, కుట్రపన్నెడి, జిత్తులమారియైన, దురాలోచనలుగల.

Schism (సిజ్మ్), *n.* division into hostile groups, పరస్పరవిరుద్ధమైన భాగములు లేక సంఘములుగా చీలిపోవుట, అట్లు చీలిపోయిన భాగము.

Schol'ar, *n.* pupil at school, learned person, విద్యార్థి, పండితుడు, విద్వాంసుడు.

Schol'arship, *n.* విద్యార్థికిచ్చు ఉచితవేతనము.

Scho-las'tic, *a.* పాఠశాలసంబంధమైన, విద్యాసంబంధమైన.

School, *n.* పాఠశాల, బడి, ప్రత్యేకమైన కళ. —*vt.* బోధించు, అదుపులోనుంచు.

School'ing, *n.* instruction in school, బడి లేక పాఠశాలలో చెప్పెడు పాఠములు లేక చదువు.

Schoon′er, *n.* రెండుకంటె ఎక్కువ తెరచాపలుగల ఓడ.

Sci′ence, *n.* knowledge of facts and laws arranged in an orderly system, పరిశోధన, శాస్త్రము, ప్రత్యక్షప్రమాణముగల విద్య.

Scien tif′ic, *a.* శాస్త్రీయమైన, ప్రత్యక్షప్రమాణమైన.

Sci′entist, *n.* శాస్త్రజ్ఞుడు, ప్రకృతిశోధకుడు.

Scintilla (Sintil′a), *n.* spark, particle, రవ్వ, మిణుగురు, అవము, లేశము.

Scin′tillate (సి-), *vi.* sparkle, flash, మెఱయు, ప్రకాశించు, తళుక్కుమను, మిఱుమిట్లుగొలుపు.

Scis′sors, *n.* (*pl.*) కత్తెర.

Scoff (skof), *vt.* mock, ridicule, పరిహసించు, రోతగించు.

Scold, *vt.* find fault with, blame with angry words, తిట్టు, చీవాట్లుపెట్టు.

Scone (skon), *n.* ఒకతరహా తియ్యని రొట్టె.

Scoop, *n.* గరిటె, తెడ్డు.

Scope, *n.* extent of view, అవకాశము, ఎడము, అభిప్రాయము.

Scorch, *vt.* burn slightly, dry up, కొద్దిగా కాల్చు, ఎండబెట్టు. —*n.* కాల్పు, కాలినది.

Score, *n.* account, cause, గురుతు, ఇచ్చిపుచ్చు బాకీ, కారణము, హేతువు. —*vt.* గీతపెట్టు.

Scorn, *vt.* look down upon, స్కారముగా చూచు, చూచు. —*n.* తిరస్కారము, గన.

Scorn′ful, *a.* నీచమైన, చెడు.

Scor′pion, *n.* తేలు.

Scotch, *vt.* make harm cut, అపాయము కోయు.

Scot′-free′, *a.* శిక్షతప్పించు

Scoun′drel, *n.* bad without honour or ples, దుర్మార్గుడు, పోకిరి.

Scour, *vt.* clean or polish hard rubbing, చేతితో మెఱుగుపెట్టు, పరిశుభ్రపఱచు.

Scourge, *n.* whip, any of punishment, కొరడా.

Scout, *n.* person sent to out what the enemy doing, శత్రువ్యూహములు కొనుటకు పంపబడిన మనిషి, భటుడు.—*vt.* hunt to find something, refuse

believe in, ఏదేని సంపాదించి తెచ్చుటకు వెదకు లేక వేటాడు, చెప్పిన విషయము నమ్ముటకు నిరాకరించు.

Scow (skou), *n.* తెప్ప, చదునుగా వుండెడి పడవ.

Scowl (skoul), *vt.* look angrily by lowering the eyebrows, కనుబొమలు ముడిచి ముఖము చిట్లించిచూచు. —*n.* an angry sullen look, చుఱచుఱమని చూచు చూపు.

Scrab'ble, *vt.* scratch or scrape about with hands or claws, చేతితో లేక గోళ్లతో గీరు.—*n.* గోళ్లతో గీరుట.

Scrag (skrag), *n.* a lean skinny person or animal, ఎముకలు గోచరించెడు సన్ననిమనిషి లేక జంతువు, ఎండిపోయిన మనిషి.—*vi.* ఎండిపోవు, చిక్కి శల్యమగు.

Scrag'gy, *a.* lean, thin, సన్నని, పలుచని, చిక్కిన.

Scram'ble, *vi.* climb by crawling, struggle with others for something, ప్రాకుచు ఎక్కు, ఎగబ్రాకు, పెనగులాడు.—*n.* పెనగులాట, ఎగబ్రాకుట.

Scrap, *n.* a small piece, a little bit, చిన్నతునుక, చిన్నముక్క. —*vt.* break up, తునకలుగా చేయు, ముక్కలుగాచేయు, పాడగొట్టు, రద్దుచేయు, విసర్జించు, పారవేయు.

Scrape, *vt.* గోకు, గీరు.—*n.* గోకుట, గీరుట.

Scratch, *vt.* గీచు, గీరుపడునట్లు గోకు, రద్దుచేయు, తుడిచివేయు. —*n.* గీత, గీఱ.

Scrawl, *vt.* write or draw carelessly, వంకరటింకరగా వ్రాయు, పిచ్చిగీతలుగీయు.—*n.* వంకరటింకరవ్రాత, పిచ్చిగీతలు.

Scream, *vi.* make a loud sharp cry, పెద్దగా అరచు, పిచ్చికేకవేయు.—*n.* పిచ్చికేక, పెద్ద అరుపు.

Screech, *vi.* cry out sharply in a high voice, పెద్దగొంతు పెట్టి అరచు, ఏడ్చు.—*n.* పెద్దదిగా అరచుట, ఏడుపు, అరపు.

Screen, *n.* తెర, పరదా. —*vt.* ఘోషాలోనుంచు, మఱుగుచేయు, దాచు, రక్షించు, జల్లించు.

Screw, *n.* మరచీల.—*vt.* మరత్రిప్పు, మరచీలలతో బిగించు.

Screw-driver. *n.* మరచీలలు త్రిప్పెడి సాధనము.

Scrib'ble, *vt.* write or draw carelessly, తొందరగా గిలికి వ్రాయు. —*n.* తొందరవ్రాత, గిలికివ్రాత.

Scribe, *n.* a writer, copyist, లేఖరి, వ్రాయసకాడు.

Scrimmage (skrim'aj), *n.* rough fight or struggle, జగడము, పోరాటము.

Scrimp (skrimp), *vi.* be very economical, మిక్కిలి పొదుపుగా నుండు.

Scrip, *n.* a writing, a small bag, వ్రాసిన చిన్నకాగితము, వ్రాత, ఒక చిన్నసంచి.

Script, *n.* hand-writing, written matter, చేతివ్రాత, వ్రాసినది, వ్రాసిన విషయము.

Scrip'ture, *n.* క్రైస్తవమతగ్రంథము, బైబిలు, పవిత్రగ్రంథము.

Scroll, *n.* a roll of parchment or paper, కాగితపు చుట్ట లేక పట్టీ.

Scrub, *vt.* rub hard, wash or clean by rubbing, తోము, రుద్దు, తాచు, రుద్ది కడుగు. —*n.* తోముట, రుద్దుట.

Scrub'by, *a.* low, stunted, shabby, mean, నీచమైన, పొట్టిదైన, కుఱుచనైన, అసహ్యకరమైన.

Scru'ff, *n.* the back of the neck, మెడ వెనుకటిభాగము.

Scru'ple, *n.* న్యాయాన్యాయములను గుఱించిన శంక, సంశయము, కొద్ది మొత్తము, ధర్మసందేహ
hesitate or be unwil
సందేహించు, సంశయించు,

Scru'pulous, *a.* having st
regard for what is rig
ధర్మబుద్ధిగల, అధర్మభీతిగ,
సూక్ష్మ విషయములనుకూడ
లించి పాటించెడి.

Scru'tinize, *vt.* examine clo
inspect carefully,
లించు, జాగ్రత్తగా పరీక్షచే

Scru'tiny, *n.* close examina
సూక్ష్మపరిశీలన.

Scud, *vi.* run or move sw
తొందరగా పరుగిడు లేక
నడచు. —*n.* గాలికి కొ
వచ్చిన పొగమంచు.

Scuff (skuff), *vi.* walk w
out lifting the feet,
ములు ఎత్తకుండ నడచు,

Scuf'fle, *n.* a struggle or f
ద్వంద్వయుద్ధము, ఇద్దరు
బడిచేయు పోట్లాట.

Scull, *n.* a small boat,
పడవ.

Scul'lery, *n.* వంటపాత్రలు
చోటు.

Scul'lion, *n.* servant who
dirty rough work in
kitchen, వంటయింటి
వాడు.

Sculp'tor, *n.* person who carves or models figures, విగ్రహములు చెక్కువాడు, శిల్పి.

Sculpt'ure, *n.* శిల్పము, విగ్రహములు మలచుట.

Scum, *n.* thin layer that rises on the top of a liquid, ద్రవపదార్థముమీద తేలు జిడ్డు, మడ్డి.

Scurf, *n.* తలలోను ఒంటిమీదను తేలుచుండు తీట.

Scur'rilous, *a.* coarsely joking, abusive, కష్టము కలిగించునట్లు ఎగతాళి చేసెడు, తిట్టెడు, దూషించెడు.

Scurry (skur'e), *vi.* run quickly, hurry, వేగముగా పారిపోవు, ఖంగారుపడు.

Scurv'ily, *adv.* meanly, నీచముగా.

Scur'vy, *a.* లవణరక్తమను నొక వ్యాధి.—*a.* vile, mean, నీచమైన, క్షుద్రమైన.

Scut'tle, *vt.* make hole on the side of a ship to sink it, ఓడ మునుగుటకై రంధ్రము చేయు. —*n.* ఓడమునుగుటకై చేసెడి రంధ్రము, గునగున నడిచెడి నడక.

Scythe, *n.* కొడవలివంటి వంకర కోతకత్తి.

Sea, *n.* సముద్రము.

Sea'-beach',
Sea'coast, } *n.* సముద్రతీరము.

Sea'-girt', *a.* సముద్రముచేత చుట్టబడిన, సముద్రావృతమైన.

Sea'gull', *n.* సముద్రపుకాకి.

Seal, *n.* an engraved stamp, ముద్ర, సముద్రమందుండు ఒక క్రూరజంతువు.—*vi.* ముద్రవేయు, లక్కతో సికావేయు, స్థిరపడు. — *vt.* close tightly, ముద్రవేసి గట్టిగామూయు.

Sea'lev'el, *n.* సముద్రపు మట్టము.

Seal'ing-wax, *n.* లక్క.

Seam, *vt.* చేర్చికుట్టు, అతుకు. [స్త్రీ.

Seam'stress, *n.* దర్జీపనివల్ల జీవించు

Seam'y, *a.* showing seams, అతుకులుచూపెడి, అతుకులుగల.

Seance, *n.* sitting, session, సభ, కూటమి.

Sea'plane, *n.* aeroplane that can rise from and alight on water, నీటిమీదనుంచి పైకి లేవగల విమానము.

Sea'port', *n.* ఓడరేవు.

Sear, *vt.* burn the surface of, పైభాగముకాల్చు, ఎండబెట్టు, కష్టముకలిగించు, బాధపెట్టు. —*a.* ఎండబెట్టిన, ఎండిన.

Search, *vt.* seek, వెదకు, అన్వేషించు, పరిశోధించు. —*n.* పరిశోధన, తనిఖీ.

Search′ing, *a.* piercing, sharp, పరిశోధించెడి, లోతుగా దిగిచూచెడి.

Search-light, *n.* మిక్కిలి కాంతిగల విద్యుద్దీపము.

Sea′rover, *n.* pirate, ఓడదొంగ.

Sea′-shore, *n.* సముద్రతీరము.

Sea′sick′ness, *n.* ఓడమీద ప్రయాణము చేయునపుడు కలిగెడిరోగము.

Sea′son, *n.* ఋతువు, యుక్తసమయము, కాలము. —*vt.* ఉపయోగమునకు తెచ్చు, రుచికరముగా తయారుచేయు.

Sea′sonable, *a.* suitable to the season, ఋతువున కనుకూలమైన, యుక్తసమయమున చేయబడిన.

Seasonal, *a.* depending on a season, happening at regular intervals, ఋతువుమీద ఆధారపడెడి, ఒకానొక ఋతువులోనే దొరికెడి.

Sea′soning, *n.* something that gives a better flavour, మంచి రుచిని కలుగజేయునది, రుచికరమగు పదార్థము.

Seat, *n.* ఆసనము, పీఠము, స్థానము, ఉనికిపట్టు, కూర్చుండెడి చోటు.—*vt.* కూర్చుండబెట్టు.

Sea′ward, *adv.* toward the sea, సముద్రమువైపు, సముద్రముఖముగా.

Sea′weed′, *n.* సముద్రములో
గెడి చెట్టు లేక మొక్క.

Sea′wor′thy, *a.* fit for sailing on the sea, సముద్రప్రయాణ
నకు సిద్ధముగానున్న.

Se-ba′ceous, *a.* fatty, greasy, క్రొవ్వు సంబంధమైన, క్రొ
కలిగిన.

Se-cede′, *vi.* withdraw from an organisation, పరిత్య
విడిపోవు.

Se-clude′, *vt.* keep apart from company, shut off from others, వేరుచేయు, ప్రత్యేకించు, విడిగా ఒకచో
నుంచు.

Se-clu′sion, *n.* ఏకాంతము,
ప్రత్యేకస్థలము.

Sec′ond, *n.* నిమిషములో 60
భాగము.—*a.* రెండవ, పిమ్మటి.

Sec′ondary, *a.* having less importance, అంత ముఖ్య
కాని.

Sec′ond-hand′, *a.* చేతులుమారి
ప్రాతబడిన.—*n.* గడియారము
సెకండ్లు చూపెడి ముల్లు.

Se′crecy, *n.* రహస్యముగా నుం

Se′cret, *n.* రహస్యము, దాచి
విషయము. —*a.* రహస్యమై
గుప్తమైన, దాచియుంచిన.

Secretary, *n.* కార్యదర్శి.

Se'crete (సిక్రీట్), *vt.* hide, keep secret, make, prepare, produce, దాచిపెట్టు, రహస్యముగానుంచు, చేయు, తయారుచేయు, ఉత్పత్తిచేయు.

Se.cre'tion, *n.* substance that is produced by some plant or animal, ఒక జంతువులోనుండిగాని చెట్టులోనుండిగాని ఉత్పత్తి అయిన పదార్థము.

Se.cret'ive, *a.* ఉత్పత్తిచేసెడి, తయారుచేసెడి, రహస్యముగా నుంచెడి.

Sect, *n.* శాఖ, తెగ, జాతి.

Sec.ta'rian, *a.* ఒక తెగకు లేక శాఖకు సంబంధించిన.

Sec'tion, *n.* part, division, slice, chapter, భాగము, పరిచ్ఛేదము.

Sec'ular, *a.* worldly, not religious, ఐహికపు, లౌకికపు, లోక సంబంధమైన, మతమునకు సంబంధము లేని.

Se-cure', *vt.* make safe, భద్రపఱచు, సురక్షితముగానుంచు.—*a.* భద్రముగానున్న, క్షేమముగానున్న.

Se.cu'rity, *n.* assurance, safety, నిర్భయత్వము, భయము లేదని జాగ్రత్తగానుండుట, పదిలము, రక్షణము, తాకట్టు, జామీను.

Se.date', *a.* quiet, calm, శాంతమైన, తిన్నని.

Sed'ative, *n.* medicine that lessens pain or suffering, బాధనివారించెడి మందు.—*a.* బాధానివారణమైన, ఉపశమనమైన.

Sed'entary, *a.* used to sitting till much of the time, ఎక్కువకాలము కదలకుండ కూర్చుండెడి, చలనములేని.

Sed'iment, *n.* ద్రవపదార్థమున కడుగున దిగడి మడ్డి.

Se-di'tion, *n.* రాజద్రోహకరమగు మాటలు, వ్రాతలు, రాజద్రోహము.

Se-di'tious, *a.* రాజద్రోహకరమైన.

Se-duce', *vt.* tempt to wrong doing, persuade to do wrong, దుర్మార్గమునకు ప్రోత్సహించు, తప్పుపని చేయునట్లు బోధించు.

Se.duc'tive, *a.* alluring, captivating, మోహము కలుగజేసెడు, భ్రమింపజేసెడు, భ్రమపెట్టెడు.

Sed'ulous, *a.* hard-working, taking pains, కష్టపడి పని చేసెడు, జాగ్రత్తగల, జాగరూకత గల.

See, *vt.* look at, చూచు, తెలియు, అర్థము చేసికొను, అనుభవించు.

Seed, *n.* విత్తనము.

Seed'er, *n.* one that seeds, విత్తనము పుట్టించుట, విత్తనములు తొలగించు సాధనము.

Seed′ling, *n.* మొలక, మొక్క, నారు.

Seed′y, *a.* జబ్బైన, మందమైన.

Seek, *vt.* look for, hunt, వెదకు, ఎదురుచూచు, ప్రయత్నించు, కనిపెట్టుకొనియుండు.

Seem, *vi.* అగుపడు, తోచు.

Seem′ing, *a.* apparent, that appears to be, కనబడెడి, గోచరించెడి, వ్యాజమైన, నిజముకాని.

Seem′li′ness, *n.* fitness, suitability, తగినది, సరిపోయినది, యుక్తమైనది, ఉచితము.

Seem′ly, *a.* యుక్తమైన, నిజమైన.

Seep, *vi.* ooze, percolate, బొట్లుబొట్లుగా రాలు, ఊటఊరు, స్రవించు.

Se′er (సీర్ or సీయర్), *n.* prophet, person who foretells future events, దీర్ఘదర్శి, భవిష్యత్తునుగుఱించి చెప్పువాడు, జ్యోతిష్కుడు.

See′saw′, *n.* ఊగులాడు ఆట, ముందుకు వెనుకకు ఊగులాడు పలక లేక కొయ్య.—*vi.* మీదికి క్రిందికి ఊగు.

Seethe, *vt.&vi.* boil, be excited, ఉడుకు, ఉడుకబెట్టు, ఉద్రేకముతో నుండు, ఉడికిపోవు.

Seg′ment, *n.* a part cut off, భాగము, కోసివేసిన భాగము, తుంట, వృత్తఖండము.

Seg′regate, *vt.* separate fr others, ఇతరులనుండి వేరువే ఱుగా పెట్టు.

Seine (san), *n.* చేపలను పట్టు విధమైన వల.

Sei′smograph, *n.* భూకంపము కనిపెట్టు ఒకానొక యంత్రము.

Seize, *vt.* grasp, take hold suddenly, పట్టుకొను, ప డించు, స్వాధీనము చేసికొను.

Sei′zure, *n.* పట్టుకొనుట, పట్టి చుట, ఆకస్మికముగా అ వ్యాధి.

Sel′dom, *adv.* rarely, not often, అరుదుగా.

Se-lect′, *vt.* choose, pick ou కోరుకొను, ఎన్నుకొను, ఏర్ప —*a.* ఏర్పఱుపబడిన, కేటాయి చిన, ప్రత్యేకింపబడిన, శ్రేష్ఠ

Se-lec′tion, *n.* కోరుకొనుట, ఏ ఱచుట.

Self, *n.* తాను, ఆత్మ, స్వప్రయో నము.

Self′com-mand′, *n.* ఆత్మని హము.

Self′-con-ceit′, *n.* గర్వము, ణము.

Self′-con′fidence, *n.* ఆత్మవి

Self′-con′tained, *a.* independent of others, స్వతంత్రమైన

ముక్తసరిగా మాటలాడెడి, పరిపూర్ణమైన.

Self'-con.trol', *n.* ఆత్మనిగ్రహము.

Self'-def-ence', *n.* ఆత్మరక్షణ.

Self'ish, *a.* స్వార్థలాభము జూచుకొనెడి.

Self'-pos.ses'sed, *a.* మనస్థైర్యము గల, తొణకని. [పట్టుదలగల.

Self'-willed', *a.* హఠముగల,

Sell, *vt.* విక్రయించు, అమ్ము.

Sel'vedge, *n.* border, edge, బట్టయంచు, బద్దె.

Semaphore (sem'afor), *n.* apparatus for signalling, రైలు రెక్క.

Sem'blance, *n.* likeness, appearance, ఆకారము, రూపము, పోలిక.

Sem'i-co'lon, *n.* (;) ఇట్టిగుర్తు.

Sem'inary, *n.* (ఆడవాండ్లకు) బడి, పాఠశాల.

Sen'ate, *n.* a governing or law-making assembly, పరిపాలన చేయుసభ, సర్వకళాపరిషత్సభ.

Send, *vt.* పంపు, పిలువనంపు, వార్తనంపు, విసరు.

Se'nile, *a.* of old age, వృద్ధాప్యమైన, వార్ధక్యమైన.

Se'-nility, *n.* old age, వార్ధక్యము, ముసలితనము.

Sen'ior, *n.* person of higher rank or longer service, ఎక్కువ అనుభవము గలవాడు, ఎక్కువ సర్వీసు గలవాడు.—*a.* ఎక్కువ అనుభవముగల, పెద్దదైన.

Sen-sa'tion, *n.* action of the senses, feeling, ఇంద్రియ గ్రహణము, అనుభవము, ఇంద్రియ బోధము.

Sen sa'tional, *a.* క్షోభపుట్టించెడి, ఆవేశపూరితమైన, సంచలనము కలిగించెడి.

Sense, *n.* తెలివి, ఇంద్రియబోధ, అనుభవము, అర్థము.

Sense'less, *a.* బుద్ధిహీనమైన, తెలివి లేని.

Sen'si-bil'ity, *n.* fineness of feeling, స్పర్శజ్ఞానము.

Sen'sible, *a.* having good sense, wise, తెలివిగల, వివేకవంతమైన, ఇంద్రియ జ్ఞానముగల, సున్నితమైన.

Sen'sitive, *a.* easily affected or influenced, సున్నిత హృదయముగల, శీఘ్రగ్రాహియైన.

Sen'sual, *a.* lustful, caring too much for the pleasure of the senses, ఇంద్రియవాంఛగల, ఇంద్రియలోలత గల.

Se'nsuous, *a.* of or derived from the senses, enjoying the pleasure of the senses, ఇంద్రియ జన్యమైన, ఇంద్రియసుఖముల నానందించెడి.

Sen´tence, *n.* వాక్యము, కోర్టులో నేరస్థునికి విధింపబడిన శిక్ష.

Sen-ten´tious, *a.* full of meaning, అర్థవంతమైన, పూర్తిగా అర్థముతో నిండిన.

Sen-timent, *n.* mental attitude, personal opinion, భావము, భావప్రకటన, చిత్తవృత్తి.

Senti-mental, *a.* భావోద్రేకముగల, రసమయమైన.

Sen´tinel, *n.* సెంట్రీ, కావలిగాయువాడు.

Sep´arable, *a.* that can be separated, వేఱుచేయగల, ప్రత్యేకింప సాధ్యమైన, విడదీయుటకు వీలైన.

Sep´arate, *vt.* keep apart, divide, వేఱుచేయు, విడదీయు, ప్రత్యేకించు.—*a.* వేఱైన, భిన్నమైన, ప్రత్యేకమైన.

Sep´a-ra-tion, *n.* విడిపోవుట, వియోగము, ఎడబాటు.

Sep´aratist, *n.* ఒక పెద్దసంఘమునుండి చీలిపోయినవాడు, వేఱుపోయినవాడు.

Se´poy, *n.* సిపాయి.

Sep-tem´ber, *n.* సెప్టెంబరు నెల.

Sep´tic, *a.* causing infection, క్రుళ్లజేయు, విషముచేకూర్చెడి.

Sep´ulchre, *n.* tomb, gra సమాధి, గోరీ.

Sep´ulture, *n.* burial, సమా చేయుట, పూడ్చుట.

Se´quel, *n.* a result of so thing, continuation, ఒకదా యొక్క ఫలితము, పరిణామ కథాశేషము, ఉత్తరకథ, జర బోవునది.

Se-quence, *n.* succession, th coming of one thing aft another, క్రమము, వరుస, ఒ దాని వెనుక మరొకటి సంభవించు

Se-quent, *a.* following, తరువా సంభవించెడి.

Se-ques´ter, *vt.* వేఱుచేయు, ఏకాం తమునందు ఉంచు.

Ser´aph, *n.* గొప్పదేవదూత.

Sere, *a.* dried up, withered ఎండిపోయిన, వాడిన.

Se-rene, *a.* peaceful, cal clear, bright, శాంతమైన, నె దియైన, స్పష్టమైన, ప్రకాశవ మైన.

Serf, *n.* person treated almo like a slave, బానిస.

Serge, *n.* సర్జిగుడ్డ.

Sergeant (సార్జెంట్), *n.* పోలీ సార్జెంటు.

Se´rial, *n.* story published o

part at a time, ప్రకరణములు లేక భాగములుగా ప్రచురింపబడిన కథ. —*a.* of a series, వరుసగా ప్రకటితమైన.

Se'ries, *n.* వరుసగానుండెడు భాగములు, పరంపర.

Se'rious, *a.* thoughtful, grave, గంభీరమైన, ఆలోచనతోకూడిన, తీవ్రమైన.

Se'riousness, *n.* గంభీరత, అనుశైత్క్యత.

Ser'mon, *n.* a public talk on religion, నీతిబోధకమైన ఉపన్యాసము, గీతము.

Ser'pent, *n.* snake, సర్పము, పాము.

Serpentine, *a.* of or like a serpent, winding, twisting, cunning, పామువంటి, సర్పమువలె చుట్టుకొనిన, తిరుగుడు తిరిగిన, జిత్తులమారియైన, మోసగించెడు. —*n.* a mineral, ఒకవిధమైన రాయి.

Ser'rate, *a.* రంపమువంటి అంచుగల.

Ser'ried, *a.* crowded, గుంపుగా కూడిన, గట్టిగా మూయబడిన.

Se'rum, *n.* రసి, రక్తద్రావము.

Servant, *n.* సేవకుడు, నౌకరు.

Serve, *vt.* work for, be a servant of, సేవించు, కొలుచు, పరిచర్యచేయు, పనిచేయు. —*vi.* ఒదవు, వడ్డించు, ఉపయోగమగు.

Serv'ice, *n.* కొలువు, సేవ, ఉద్యోగము, సహాయము.

Serv'iceable, *a.* ఉపయోగకరమైన, సేవచేసెడు.

Serv'ile, *a.* fit for a slave, mean, base, సేవకునివంటి, బానిసగానుండెడు, నీచమైన, తుచ్ఛమైన.

Serv'itude, *n.* slavery, బానిసత్వము, సేవకావృత్తి.

Ses'ame, *n.* నువ్వులు.

Ses'sion, *n.* sitting or meeting of a court, council or legislature, న్యాయస్థానము లేక ఒకానొక సంస్థయొక్క సమావేశము, సభ.

Set, *vt.* put, place, ఉంచు, పెట్టు, అస్తమించు. —*n.* జత, జోడు, సమూహము.

Set'back, *n.* check to progress, నిరోధము, ఆటంకము.

Settee (Sete), *n.* సోఫా.

Setting (Set'ing), *n.* frame or other thing in which something is set, scenery of a play, చట్రము, నాటకములో చూపబడు రంగదృశ్యము.

Set'tle, *vt.* పరిష్కరించు,

నించు, స్థిరపరచు. —*vi.* స్థిరపడు, కాపుర మేర్పరచుకొను.

Set'tlement, *n.* తీర్పు, పరిష్కారము, వలస.

Sev'en, *n.* ఏడు.

Sev'en-fold', *a.* ఏడింతలు.

Sev'en-teen', *a.* & *n.* పదునేడు.

Sev'en-teenth', *a.* పదునేడవ.

Sev'enth, *a.* ఏడవ.

Sev'entieth, *a.* డెబ్బదవ.

Sev'enty, *a.* & *n.* డెబ్బది.

Sev'er, *vt.* & *vi.* cut a part, separate, తెగద్రెంపులుచేయు, విడిపోవు, తెగగొట్టుకొను.

Sev'eral, *a.* different, వివిధమైన. —*n.* కొన్ని.

Sev'erally, *adv.* వెవ్వేఱుగా.

Se-vere', *a.* very strict, stern, harsh, కఠినమైన, నిక్కచ్చియైన, దయాదాక్షిణ్యములులేని, తీవ్రమైన.

Se-vere'ly, *adv.* నిర్దయగా, కఠినముగా, క్రూరముగా.

Se-ver'ity, *n.* క్రూరత్వము, కఠినత, తీవ్రత.

Sew (సో), *vt.* కుట్టు.

Sew'age, *n.* చెత్త, పెంట, మురికినీరు.

Sew'er, *n.* a drain to carry off waste water and refuse, మురుగు కాలువ గొట్టము.

Sew'ing-machine, *n.* బట్టలుకుట్టు యంత్రము.

Sex, *n.* స్త్రీపురుషస్వభావము.

Sex'tant, *n.* an instrument used to measure angles, కోణములను కొలుచుట కుపయోగించు పనిముట్టు.



Sextant.

Sex'ual, *a.* స్త్రీపురుష స్వభావమునకు సంబంధించిన.

Shab'by, *a.* much worn, mean, చినిగిపోయిన, మురికియైన, మంచి దుస్తులులేని, నీచమైన, చెడుప్రవర్తనగల.

Shack, *n.* గుడిసె.

Shac'kle, *n.* కాళ్లకు తగిలించు గొలుసు, బంధము. —*vt.* గొలుసుతో బంధించు, కట్టివేయు.

Shade, *n.* నీడ, ఛాయ, చీకటి.

Shad'ow, *n.* నీడ, ఛాయ, ప్రతిబింబము, కృత్రిమమైనది.

Shad'owy, *a.* shady, నీడనిచ్చెడి, ఎండతగులని.

Shaft, *n.* arrow, the handle

of a spear, బాణము, అమ్ము, ఈటె మొదలగువాని పిడి, కోల, గనిలోనికి పోవు మార్గము, బోదె, బండిగుజ్జమునకు ఇరుప్రక్కల కట్టు ఏఱుకాలు అను కఱ్ఱ.

Shag, *n.* బొచ్చు, చింపిరి వెండ్రుకలు.

Shake, *vt.* move quickly backwards and forwards, కదిలించు, ఊగించు, విదలించు.—*vi.* ఊగు, కదలు, వణకు.—*n.* కదలుట, జాడించుట, ఊపుట.

Shak'y, *a.* liable to break down, weak, విరిగిపోవు స్వభావముగల, బలహీనమైన, నమ్ముటకు లేక ఆధారపడుటకు వీలులేని.

Shall, *aux.* *v.* విధి, ఆజ్ఞ, భవిష్యత్కాలములను తెలిపెడి ఒక సహాయక్రియ.

Shal'low, *a.* not deep, లోతులేని, పైపైజ్ఞానముగల, లోతుబుద్ధిలేని.—*n.* నీటియందు లోతులేని స్థలము.

Sham, *n.* fraud, pretence, falsehood, అబద్ధము, మోసము, కృత్రిమము.—*a.* అబద్ధమైన, మోసగించెడి, మాయమైన.—*vt.* cheat, మోసపుచ్చు.

Shamble, *vi.* walk awkwardly or unsteadily, వణకుచు నడుచు, తడబడుచు అడుగులిడు.

Sham'bles, *n.* slaughter-house, కసాయిదుకాణము, మాంసమమ్ము స్థలము.

Shame (sham), *n.* disgrace, సిగ్గు, లజ్జ, అవమానము. —*vt.* సిగ్గుపఱచు.

Shame'ful, *a.* causing shame, అవమానపరచెడు, అవమానకరమైన, సిగ్గుకలిగించెడు.

Shame'less, *a.* సిగ్గుమాలిన.

Sham-poo', *vt.* wash the hair, తలరుద్దు, తలకడుగు. —*n.* తలకడుగుట, తలంటుట.

Shank (shangk), *n.* the part of the leg between the knee and the ankle, మోకాలి క్రిందిభాగము గల కాలు.

Shanty (shan'te), *n.* గుడిసె.

Shape (shap), *n.* form, figure, appearance, ఆకారము, స్వరూపము, మూర్తి. —*vt.* రూపమేర్పఱచు, ఆకారమేర్పఱచు.

Shape'less, *a.* ఆకారములేని, నిరాకారమైన.

Shape'ly, *adv.* సురూపముగా, అందమైనదిగా.

Shard, *n.* కుండబొచ్చె.

Share (shar), *n.* part, portion, భాగము, వంతు, పాలు. --*vt.* వంతులువేయు, పాల్గొను, భాగము పుచ్చుకొను. --*vi.* విభాగమగు.

Share'hold'er, *n.* భాగస్వామి.

Shark, *n.* మనుష్యులను తినెడి ఒక పెద్దచేప.

Sharp, *a.* having a thin cutting edge or a point, పదునైన, పదునుగల, చుఱుకైన, సూక్ష్మబుద్ధిగల. —*n.* చిన్నసూది.

Sharp'en, *vt.* make sharp, పదునుపెట్టు.

Sharp'ener, *n.* person or thing that sharpens, పదునుపెట్టునది, పదునుపెట్టువాడు.

Sharp'er, *n.* మోసగాడు, టక్కరి.

Shat'ter, *vt.* break into pieces, disturb greatly, చితుకగొట్టు, ముక్కలుచేయు, పగులగొట్టు, ధ్వంసముచేయు.

Shat'tered, *a.* broken completely, పూర్తిగా పగిలిపోయిన, చెడిపోయిన, ధ్వంసమైన.

Shave, *vt.* క్షౌరముచేయు. —*n.* క్షౌరము.

Shav'ing, *n.* very thin piece or slice, మిక్కిలి చిన్నతునుక, ముక్క.

Shawl, *n.* శాలువ, ఉత్తరీయము, అంగవస్త్రము.

She, *pron.* ఆమె, అది.

Sheaf, *n.* bundle of things of the same sort, అనేక వస్తువుల సముదాయము, మూట.

Shear, *vt.* cut with

కత్తిరించు.

Shears, *n.* large scissors,

కత్తెర.

Sheath, *n.* a case or cover

for the blade of a sword

knife, కత్తిపెట్టుకొను ఒ

Sheathe, *vt.* put a sword

the sheath, కత్తిని ఒ

ఉంచు.

Shed, *n.* building used

shelter, ఒకచిన్నయిల్లు,

గది, కోఠము. —*vt.* pour

let fall, కార్చు, రాల్చు,

పడవేయు.

Sheen, *n.* brightness, ప్ర

కాంతి.

Sheep, *n.* గొఱ్ఱె, గొఱ్ఱెలు.

Sheep'ish, *a.* awkwardly

ful or embarrassed,

weak, ధైర్యములేని,

బలహీనమైన.

Sheer, *a.* unmixed, comp

కేవలమైన, మిశ్రమములేని.

completely, quite,

పూర్తిగా.

Sheet, *n.* కాగితపుఠావు.

దుప్పటి, పడవలో

త్రాడు. *Sheet of*

నీటిమయము, నీటిమైదాన

Sheet-iron, *n.* ఇనుపరేకు.

Shelf, *n.* బీఱువా, తలుపులగూడు, సముద్రతీరమందలి యిసుక తిన్నె లేక కొండచదును.

Shell, *n.* hard outside covering, పైన ఉండు చిప్ప లేక పెంకు, గవ్వ.

Shellac (shelak′), *n.* a varnish made of alcohol, మత్తుపదార్థముతో తయారుచేయు ఒక విధమైన వార్నీసు.

Shell-shock, *n.* a nervous or mental disorder resulting from the strain of war, యుద్ధములో ఒకానొక భీతివలన బయలుదేరిన హృద్రోగము లేక నరముల బలహీనత.

Shel′ter, *n.* protection, refuge, రక్షణ, శరణ్యము.

Shelve, *vt.* lay aside, ప్రక్కకు త్రోసివేయు, దాచియుంచు, వెనుకపడవేయు.

Shep′herd, *n.* గొఱ్ఱెలకాపరి.—*vt.* take care of, కాపాడు, సంరక్షించు, జాగ్రత్తపెట్టు.

Shield, *n.* డాలు.—*vt.* protect, defend, రక్షించు, కాపాడు.

Shift, *vt.* change from one place to another, transfer, ఒక స్థలమునుండి మరొకస్థలమునకు మార్చు, బదిలీచేయు.—*n.* బదిలీ, మార్పు, యుక్తి, ఉపాయము.

Shift′less, *a.* lazy, inefficient, సోమరియైన, చురుకులేని, అసమర్థమైన.

Shift′y, *a.* quick-witted, inventive, ఉపాయముగల, యుక్తిగల.

Shil′ling, *n.* షిల్లింగు అనెడి వెండి నాణెము.

Shi′lly-shally, *n.* vacillation, డోలాయమానము, చాంచల్యము.—*vi.* vacillate, be undecided, ఊగులాడు, అస్థిరముగానుండు, ఒకనిశ్చయమునకు రాకయుండు.

Shim′mer, *vi.* gleam faintly, ప్రకాశించు, మెఱయు.—*n.* ప్రకాశము, కాంతి.

Shin, *n.* మోకాలి క్రిందిభాగమునందలి ముందటి ఎముక.

Shine, *vi.* ప్రకాశించు, మెఱయు, వెలుగు.—*n.* తళతళ.

Shin′gle, *n.* గులకరాళ్లు, కంకఱ.

Shin′ing, *n.* ప్రకాశము, కాంతి.—*a.* ప్రకాశించెడి, నిగనిగలాడెడి.

Ship, *n.* పడవ, ఓడ.—*vt.* పడవపై కెక్కించు.

Ship-load, *n.* a full load for a ship, ఓడకు నిండిన బరువు.

Ship′ment, *n.* goods sent, ఓడలో పంపబడిన సరుకు.

Ship'ping, *n.* ఓడలో సరుకు రవాణా చేయుట.

Ship'shape', *a.* trim, in good order, చక్కగానున్న, మంచి స్థితిలోనున్న.

Shirk, *vt.* avoid or get out of doing, పనినుండి తప్పించుకొను, తొలగించుకొను.—*n.* పనితప్పించుకొని తిరుగువాడు, సోమరి.

Shirt, *n.* చొక్కా.

Shirt'ing, *n.* చొక్కాగుడ్డ.

Shiv'er, *vi.* shake with cold, చలిచే వణకు.—*n.* భయము, గజగజలాడుట.—*vt.* break into pieces, పగులగొట్టు.

Shoal, *a.* shallow, (సముద్రములో) లోతు లేని, మెఱకయైన. —*n.* large number, crowd, లోతులేనిస్థలము, పెద్దసంఖ్య, గుంపు.

Shock, *n.* a sudden violent shake, తాకు, దెబ్బ, అదరు, దిగులు.—*vt.* అదరగొట్టు.

Shock'ing, *a.* ఘోరమైన, భయంకరమైన.

Shoddy (shod'e), *a.* inferior, తక్కువ రకమైన.

Shoe, *n.* చెప్పు, ముచ్చె, పాదరక్ష. —*vt.* చెప్పుతో కొట్టు.

Shoot, *vt.* hit with a bullet or arrow, fire, తుపాకితో కాల్చు, బాణము వేయు, వేగముగా విసరు. —*vi.* మొలకెత్తు, —*n.*

Shoot'ing-star', *n.* ఉల్క, తోకచుక్క.

Shop, *n.* అంగడి, దుకాణము, బేరముచేయు.

Shop'keeper', *n.* చిల్లరంగడి

Shop'lifter, *n.* person steals goods from a while pretending to customer, దుకాణములో లను కొనుటకు వచ్చినట్లు సామాను దొంగిలించువాడు.

Shore, *n.* prop, support, ద్రతీరము, ఒడ్డు, గట్టు, చోటు.

Short, *a.* పొట్టి, కురుచయైన,

Short'age, *n.* తరుగు, లేమి, చెము.

Short'com'ing, *n.* fault, లోపము, తప్పిదము.

Short'en, *vt.* make పొట్టిచేయు, కురుచచేయు.

Short'hand, *n.* సంక్షేపలిపి.

Short''lived', *a.* living short time, మే జీవించెడు, లేక ఉండెడు

Short'ly, *adv.* soon, తొందరగా.

Shorts, *n.* చెడ్డి, నిక్కరు, లాగు.

Short'-sight'ed, *a.* not

to see far, lacking in foresight, దూరపువస్తువులు చూడలేని, దూరదృష్టిలేని, వివేకములేని.

Short-tempered, *a.* ముక్కోపియైన, సులభముగా కోపించెడు.

Short-winded, *a.* having difficulty in breathing, కష్టముతో ఊపిరిపీల్చెడు, త్వరగా అలసిపోయెడు.

Shot, *n.* తుపాకి వ్రేటు, గుండు, రవ్వ.

Should'er, *n.* భుజము, స్కంధము, మూపు.—*vt.* భుజముపై పెట్టుకొను, భారమువహించు, భుజముతో త్రోయు.

Shout, *vt.* అఱచు, చప్పట్లుచఱచు.

Shove', *vt.* push, గెంటు, నెట్టు, త్రోయు. [సాధనము.

Shov'el, *n.* పాఱ, పెద్దగరిటెవంటి

Show, *n.* ఆడంబరము.—*vt.* చూపించు, కనబఱచు, రుజువుచేయు.

Show'er, *n.* వానజల్లు, అల్పవర్షము.—*vt.* pour down, క్రిందచల్లు.

Show'y, *a.* striking, conspicuous, ఆడంబరముగా నుండెడు, ప్రాముఖ్యముగా కనిపించెడు.

Shred, *n.* very narrow strip, scrap, చీలిక, పేలిక, చింపిన ముక్క, తునక.—*vt.* చింపు, ముక్కలుచేయు, తుత్తునియలు చేయు.—*vi.* ముక్కలగు, పేలికలగు.

Shrew, *n.* a bad-tempered quarrelsome woman, a small animal like a mouse, గయ్యాళి, చుంచెలుక.

Shrewd, *a.* sharp, keen, clever, చుఱుకైన, సూక్ష్మబుద్ధిగల, తేలికైన.

Shrew'ish, *a.* scolding, bad-tempered, దూషించెడు, చిఱ్ఱుబుఱ్ఱుమనెడు.

Shriek, *n.* a loud sharp shrill sound, కీచుమను అఱపు లేక కేక, బొబ్బ, ఏడుపు.—*vi.* కీచుమనియఱచు, కేకవేయు, బొబ్బపెట్టెడు.

Shrine, *n.* sacred place, పవిత్రమైనస్థలము, గుడి, మఠము.

Shrink, *vi.* become smaller, ముడుచుకొనిపోవు, తగ్గిపోవు.—*vt.* ముడుచుకొనునట్లుచేయు, పొట్టిదిగా చేయు.

Shrink'age, *n.* ముడుచుకొనిపోవుట, కుదించుకొనిపోవుట.

Shriv'el, *vt.* dry up, wither, ఎండపెట్టు.—*vi.* ఎండిపోవు, ముడుతలుపడిపోవు, బిగుసుకొనిపోవు.

Shroud, *n.* something that covers or conceals, పీనుగుమీదకట్టినగుడ్డ, మూసినవస్తువు లేక



Shrouds.

దాచినది, ఓడ స్తంభమును కట్టెడి త్రాళ్లు.

Shrouded, *a.* గుప్తమైన, దాచిపెట్టిన, కప్పబడిన.

Shrub, *n.* a bush, పొద.

Shrug, *n.* భుజము లెగుర వేయుట. —*vt.* భుజము లెగుర వేయు.

Shud'der, *vi.* tremble with horror, భయముతో వణకు, గజగజలాడు. —*n.* వణకుట, భీతి చెందుట.

Shuf'fle, *vt.* mix, jumble together, కలుపు.—*n.* trick, unfair act, evasion, ఇటునటు కదలుట లేక ఊగుట, కుయుక్తి, తప్పించుకొనుట.

Shun, *vt.* keep away from, avoid, విసర్జించు, వర్జించు, తప్పించుకొను, వదలివేయు.

Shunt, *vt.* turn aside, move out of the way, ప్రక్కత్రోవకు తప్పించు, దారినుండి వైదొలగించు.

Shut, *vt.* close, మూయు, —*vi.* మూసికొను.

Shut'ter, *n.* కిటికీ మొదల తలుపు.

Shut'tle, *n.* an instru that carries the thread fr one side of the web to other side in weaving, నేయుటలో ఈప్రక్కకు క్కకు దారములు తీసుకొ టకు ఆడించు ఆసుకండె, ముందుకు వెనుకకు పోవున ముందుకు వెనుకకు పోవు.

Shy, *a.* bashful, easily fri ned away, బిడియపడెడు, గల, బెదరుకొనెడు.—*vt.* thr విసరు.

Shy'ness, *n.* సిగ్గు, బిడియము.

Sib'yl, *n.* woman who tells events, భవిష్యత్తును చెప్పు స్త్రీ, సోదకత్తె.

Sick, *a.* in poor health, నున్న, రోగియైన.

Sick'en-ing, *a.* making disgusting, రోతపుట్టించె విసుగుపుట్టించెడు.

Sic'kle, *n.* కొడవలి.

Sick'ness, *n.* జబ్బు, ఖాయిలా

Side, *n.* ప్రక్క, పక్షము.— ప్రక్కచేరు.

Side'board, *n.* వంటయింటి

Side'long, *a.* &*adv.* to one side, ఒక ప్రక్కనైన, ఒక ప్రక్కగా.

Si-de'real, *a.* of or pertaining to stars, నక్షత్ర సంబంధమైన, నక్షత్ర గమనము ననుసరించిన.

Side'track, *n.* అడ్డదారి, ప్రక్కదారి.—*vt.* put aside, turn aside, దారితప్పించు, మరొక మార్గమునకు త్రిప్పు.—*vi.* దారి తొలగు.

Side-walk, *n.* రోడ్డు ప్రక్కనున్న కాలిదారి.

Sid'ing, *n.* a railway track to which coaches, wagons *etc.* can be switched from the main track, రైలు పెట్టెలు, వాగనులు తప్పించుకొని యుండుటకు ఏర్పఱచిన రైలుదారి.

Sidle (sidl), *vi.* move sideways, ప్రక్కకు జరుగు.

Siege (sej), *n.* ముట్టడి, కోటచుట్టు ముట్టడి.

Si'es'ta, *n.* a short nap or rest taken at noon or in the afternoon, స్వల్పవిశ్రాంతి.

Sieve, *n.* జల్లెడ.

Sift, *vt.* scrutinize, పరిశోధన చేయు, జల్లెడపట్టు లేక చేటతో చెఱుగు, బాగుచేయు.

Sigh, *vi.* నిట్టూర్చు. —*n.* నిట్టూర్పు.

Sight, *n.* view, a show, చూపు, దృష్టి, వేడుక, వింత, కనబడు వస్తువు. —*vi.* కనుపించు, గోచరించు.

Sight'less, *a.* గ్రుడ్డి, కనుపించని.

Sight'-seeing, *n.* going round to see places or objects, వినోదములను చూచుట.

Sign, *n.* గుర్తు, సంజ్ఞ. —*vt.* సంతకము చేయు, చేవ్రాలు చేయు, సంజ్ఞ చేయు, సైగచేయు.

Sig'nal, *n.* గుర్తు, ముందుగా తెలియబఱచుట. —*a.* remarkable, అసాధారణమైన, విశేషమైన.—*vt.* సంకేతములచేత తెలియజేయు.

Sig'nalize, *vt.* make notable, distinguish, కీర్తికలుగజేయు, ప్రాముఖ్యత కలుగజేయు.

Sig'nature, *n.* సంతకము, చేవ్రాలు.

Sign'-board, *n.* పేరు మొదలగునవి వేసిన పలక లేక బల్ల.

Sig'net, *n.* a seal, ముద్ర, మొహరు.

Sig-nif'icance (–కన్స్), *n.* meaning, expressiveness, importance, అర్థము, భావము, తాత్పర్యము, ప్రాముఖ్యత.

Sig-nif'icant, *a.* full of meaning, అర్థముతో నిండిన, ప్రాముఖ్యమైన.

Sig-nifi-cation, *n.* meaning, sense, అర్థము, భావము.

Sig'nify, *vt.* make known by signs or words, తెలియబఱచు, తెలియునట్లుచేయు, సూచించు.

Sign'post, *n.* guide-post, త్రోవలు స్థలములు మొదలగునవి తెలుపు గుఱుతు స్తంభము.

Si'lence, *n.* నిశ్శబ్దత, నిశ్శబ్దము.

Si'lent, *a.* mute, సద్దులేని, మాటాడని, నిశ్శబ్దమైన, మౌనముగానున్న.

Silhouette (silooet), *n.* outline portrait cut out of black paper, నల్లనికాగితముమీద చెక్కిన పటము.

Silk, *n.* పట్టు, పట్టుబట్ట.

Silk'en, *a.* made of silk, like silk, పట్టుతో చేసిన, పట్టువలెనున్న.

Silk'worm', *n.* పట్టుపురుగు.

Sill, *n.* threshold, గడప, గడపకు వేసిన కొయ్యపునాది.

Sil'ly, *a.* foolish, without sense or reason, అవివేకమైన, తెలివిలేని.

Silt, *n.* నీటియడుగు బురద, నీటి వరదలో కొట్టుకొని వచ్చిన బురద మట్టి.

Sil'ver, *n.* వెండి.—*a.* వెండితో [చేసిన, తెల్లని.

Sil'ver-ware, *n.* వెండిసామాను.

Simian (Sim'ion), *a.* ape-like, monkey-like, కోతివంటి, మర్కటమువంటి.—*n.* కోతి, మర్కటము.

Sim'ilar, *a.* alike, same, పోలికగల,

Sim'i-lar'ity, *n.* పోలిక,

Sim'ile, *n.* ఉపమాలంకా

Sim'mer, *vi.* కుతకుతమని

Sim'ple, *a.* easy to understand, సులభమైన, రణమైన, నిష్కపటమైన,

Sim'pleton, *n.* fool, వాడు, అమాయకుడు,

Sim-plic'ity, *n.* being clearness, నిరాడంబరత, పట్యము.

Sim'plifi-ca'tion, *n.* simpler, సులభముగా విశదపఱచుట, విశదీకరించుట,

Sim'plify, *vt.* విశదీకరించు, ముచేయు, సంగ్రహించు.

Sim'ply, *adv.* కేవలము, ట్యముగా, మాత్రమే.

Sim'ulate, *vt.* pretend, నటించు, అనుకరించు.

Si'multa'neous, *a.* done or happening same time, ఒకే కాల సమకాలికమైన, ఏకకా సంభవించెడి. [మందే, ఒకే

Simul-ta'neously, *adv.*

Sin, *n.* పాపము, నేరము.— పాపముచేయు, నేరముచేయు, చేయు.

Since, *adv*. from then, till now, because, అప్పటినుండి, ఇప్పటినుండి, ఇప్పటివఱకు, కాబట్టి, ఏలయనగా.

Sin-cere', *a*. genuine, real, honest, విశ్వాసపాత్రమైన, నిజమైన, నిష్కపటమైన.

Sin-cere'ly, *adv*. విశ్వాసపాత్రముగా, నిష్కపటముగా.

Sin-cer'ity, *n*. నిష్కాపట్యము.

Si'necure, *n*. extremely easy job, పనిలేకుండ జీతము దొరకెడి ఉద్యోగము.

Sin'ew, *n*. a strong band or chord that joins muscle to bone, strength, energy, మాంసకండరములను ఎముకతో కలిపెడి బలమైన కండరము, బలము, శక్తి.

Sing, *vt*. పాటపాడు, గానముచేయు, కొనియాడు.

Singe, *vt*. కొంచెముకాల్చు, కమలించు.

Singer, *n*. గాయకుడు.

Sing'ing, *n*. పాట.—*a*. పాటపాడెడు.

Sin'gle, *n*. only one, ఒకటే, ఏకము.—*a*. ఒకటేయైన, ఏకమైన, ఒంటరి, unmarried, పెండ్లికాని.—*vt*. pick from others, విడదీయు, ప్రత్యేకించు.

Sin'gle-file, *n*. a line of persons or things arranged one after another, ఒకని తరువాత మరొకటిచొప్పున ఏర్పరచిన వరుస.

Sin'gle-hand'ed, *a*. working alone, ఇతరసహాయము లేక విడిగా పనిచేసెడు.

Sin'gle-mind'ed, *a*. sincere, straight forward, కపటములేని, నిష్కల్మషమైన, వేఱుచింతలేని.

Sin'gly, *adv*. by itself, ఒంటరిగా.

Sin'gular, *a*. one in number, extraordinary, unusual, ఏకవచనమైన, ఒకటిని తెలిపెడి, అసామాన్యమైన, వింతైన, అట్టిది మరొకటిలేని, అనుపమానమైన.

Sin'ister, *a*. threatening, showing ill-will, unlucky, అమంగళమైన, అశుభమైన, కీడు లేక భయమును సూచించెడి.

Sink, *vi*. go down, fall slowly, subside, మునుగు, అణగు, దిగు, ఇంకు, క్షీణించు, కృశించు, తగ్గిపోవు. —*vt*. ముంచు, క్రుంగజేయు, అణచివేయు, తగ్గించు, బావి లేక నుయ్యి త్రవ్వు. — *n*. cesspool, మురికినీటి గుంట.

Sin'ner, *n*. పాపి, పాపాత్ముడు.

Sin'uous, *a*. having many

curves or turns, అనేక వంకరలుగల, పాముపంపులుగల.

Sinus (Si′nus), *n.* cavity in a bone, curve, bend, ఎముకలో ఉండెడిగుంట లేక ఖాళీ, వంపు, వంకర.

Sip, *vt.* drink little by little, కొంచెము కొంచెముగా త్రాగు, చప్పరించు, పీల్చు.

Si′phon, *n.* నీళ్లుపీల్చు వంపుగొట్టము.

Sir, *n.* అయ్య, పెద్దమనుష్యుడు.

Sire, *n.* father, తండ్రి.

Si′ren, *n.* woman who lures or tempts, a kind of whistle, మోహిని, మరులుగొలుపు స్త్రీ, ఒక విధమైన కూత (రైలుకూత మొదలగునవి).

Sis′sy, *n.* sister, చెల్లెలు, అక్క.

Sis′ter, *n.* a friend, స్నేహితురాలు, సహోదరి, తోడబుట్టువు, చెల్లెలు, అక్క.

Sis′ter-in-law′, *n.* మరదలు లేక వదినె.

Sit, *vi.* కూర్చుండు.

Site, *n.* position or place, స్థలము, చోటు.

Sit′ting, *n.* కూటమి, సభ.—*a.* కూరుచుండిన.

Sit′u-ated, *a.* placed, located, నిరింపబడియున్న, ఉన్నటువంటి.

location, ఉనికి, స్థానము,

Six, *n.* ఆఱు.

Six′fold′, *a.* ఆఱింతలైన, భాగములు గల.

Six′teen′, *a.* & *n.* పదునా

Six′teenth′, *a.* & *n.* పదునా

Sixth, *a.* & *n.* ఆఱవ.

Six′tieth, *a.* అఱువదియవ,

Sixty (siks′te), *n.* అఱువది, వదిమంది.

Size, *n.* పరిమాణము, కొలత.— కొలతనుబట్టి వరుసగా నమర్చు

Siz′zle, *vi.* make a sound, 'ఝుంయి'మను చేయు.

Skate, *n.* పేరిన మంచుపైన టకు చెప్పుక్రింద కట్టుకొను ఇనుపసాధనము, మంచుమీ జారుచు ఆడెడు ఆట. — మంచుమీద జట్టున జారు,

Skein, *n.* a small bundle yarn or thread, ఒక దారపు ఉండ లేక నూలు

Skel′etal, *a.* of a skeleton, కల గూడునకు సంబంధించిన.

Skel′eton, *n.* frame, చట్టము, గూడు, అస్థిపంజరము.

Skel′eton-key, *n.* key for opening many పెక్కు తాళములను తీసెడి

Skep′tic, *a.* See *Sceptic*.

Sketch, *n.* a rough drawing or design, an out-line, plan, చిత్తుగా వ్రాసినపటము, రమారమి యైన ఆకారము, సంక్షేపమైన వర్ణన.

Skew, *a.* slanting, ఓరగానున్న. —*n.* ఏటవాలు, ముడి.

Skid, *vi.* skip or slide sideways while moving, జారు, ఒక ప్రక్కకు ఒరుగు.

Skiff, *n.* a small light boat, ఒక చిన్న పడవ.

Skil'ful, *a.* having skill, నేర్పుగల, చమత్కారముగల.

Skill, *n.* చమత్కారము, నేర్పు, సామర్థ్యము.

Skilled, *a.* trained, experienced, ప్రవీణతగల, సామర్థ్యముగల, అనుభవముగల.

Skim, *vt.* take something from the top of, glide along, read hastily or carelessly, ద్రవపదార్థముమీద తేలుదానిని పైపైన ఊడ్చితీయు, పైపైన రాచుకొని పోవు, తొందరగా లేక అజాగ్రత్తగా చదువు, పాలమీద మీగడ తీయు.

Skim'milk', *n.* milk from which cream has been removed, మీగడ తీసిన పాలు.

Skin, *n.* తోలు, చర్మము.

Skin'flint', *n.* a mean stingy person, లోభి, నీచుడు.

Skin'ny, *a.* very thin, very lean, మిక్కిలి సన్ననైన, మిక్కిలి పలుచగానున్న.

Skip, *vt.&vi.* leap lightly, overlook, omit, గంతులువేయు, విడిచిపెట్టు.—*n.* గంతు, దాటు.

Skipper, *n.* captain of a ship, ఓడయజమాని.

Skir'mish, *n.* చిన్న దొమ్మియుద్ధము.

Skirt, *n.* పొలిమేర, అంచు, హద్దు. —*vi.* ఒడ్డునపోవు.

Skulk, *vi.* lurk, hide, దాగు, నక్కు, దొంగతనముగా తప్పించుకొని పోవు.

Skull, *n.* పుఱ్ఱె, కపాలము.

Sky, *n.* ఆకాశము.

Sky'lark', *n.* భరద్వాజపక్షి.

Sky'light', *n.* window in a roof, ఇంటి పైకప్పులోని అద్దపు కిటికీ.

Sky'rock'et, *n.* ఆకాశములో పైకి పోయి పగిలెడి తారాజువ్వ.—*vi.* rise much high and quickly, వడిగా పైకిలేచు.



Sky-scraper.

Sky'scrap'er, *n.* a very tall building, చాల ఎత్తైన భవనము.

Slab, *n.* ఱాతిపలక.

Slack, *a.* loose, careless, slow, వదులైన, సడలిన, శ్రద్ధలేని, అజాగ్రత్తయైన, మెల్లని, మందమైన. —*vt.* loosen, వదులుచేయు, బిగువు సడలించు, తీవ్రము తగ్గించు. —*vi.* వదులగు, సడలు.

Slack'en, *vt.* వదులుచేయు, మందగించు.

Slag, *n.* లోహము కరిగించినపుడు మిగిలెడులోహపు ముఱికి, చిట్టెము.

Slake, *vt.* satisfy thirst etc., దప్పితీర్చు, తృప్తిపఱచు, చల్లార్చు, కాలిన సున్నపు ఱాళ్లపై నీళ్లు పోయు.

Slam, *vt.* shut with force and noise, చప్పుడగునట్లు తలుపు మూయు, గట్టిగా నేలకుగొట్టు.

Slan'der, *n.* అపనింద, అపవాదు, నీలాపనింద. —*vt.* అపవాదుచేయు, నిందలుమోపు.

Slang, *n.* గ్రామ్యభాష, బూతుమాటలు. —*a.* బూతైన.

Slant, *n.* slope, ఏటవాలు, — ఏటవాలైన.

Slap, *vt.* అరచేతితో కొట్టు, —*n.* అరచేతిదెబ్బ, చఱపు.

Slap-dash, *a.* సాహసముగల, పెట్టని.

Slash, *vt.* నఱకు, కొట్టు,

Slat, *n.* పలకచెక్క,

Slate, *n.* నల్లఱాతిపలక,

Slattern (slat'ern), *n.* కరమైన దుస్తులుగల స్త్రీ.

Slaugh'ter, *vt.* kill, చంపు, చిత్రవధచేయు, —*n.* చంపుట, చిత్రవధ, పని.

Slaugh'ter-house', *n.* వాడు జంతువులను కోయు

Slave, *n.* a person who is property of another,

Slav'ery, *n.* బానిసత్వము.

Slay, *vt.* kill with వధించు, చంపు.

Sled, }
Sledge, } *n.* మంచుపై బండి.

Sledge'-ham'mer, *n.* సమ్మెట.

Sleek, *a.* smooth, soft and glossy, నున్నని, మెత్తని.

Sleep, *n.* నిద్ర. —*vi.* నిద్రపోవు.

Sleep′er, *n.* నిద్రపోవువాడు, రైలు పెట్టెలో పఱుపులమర్చిన పడక.

Sleep′ers, *n.* రైలుకమ్ముల క్రింది చెక్కపలకలు.

Sleep′ing-part′ner, *n.* ఏమియు పనిచేయని భాగస్థుడు.

Sleet, *n.* వడగండ్లవాన.

Sleeve, *n.* చొక్కాచేయి.

Sleight (స్లైట్), *n.* skill, dexterity, గారడీ, హస్తలాఘవము.

Slen′der, *a.* పలుచని, సన్నని, చిన్నదైన, లేత.

Slice, *n.* బ్రద్ద, చెక్క, ముక్క, పలుచనితునుక. —*vt.* పలుచని తునుకలుగా కోయు, భాగములు చేయు, బద్దలుగాకోయు.

Slick (Slik), *a.* smooth, clever, sly, నున్నని, మృదువైన, చులుకైన, తెలివిగల.

Slide (Slid), *vi.* slip, జాఱు. —*vt.* జార్చు. —*n.* జాఱుట, జాఱునది.

Slight, *a.* కొద్ది, కొంచెమైన. —*n.* an act of neglect, అలక్ష్యము, నిర్లక్ష్యము. [సన్నని.

Slim, *a.* slender, thin, పలుచని,

Slime, *n.* జొంపి, బురద.

Sling, *vt.* throw, cast, hurl, విసరివేయు, విసరు, ఱువ్వు. —*n.* ఒడిసెల, బిగువుకొఱకు కట్టెడిపట్టీ.

Slink, *vi.* sneak, పిల్లివలె నిశ్శబ్దముగా జారిపోవు.

Slip, *vi.* జాఱు. —*vt.* జార్చు. —*n.* జాఱుట, పొరబాటు, ముక్క, చీటీ, వదులుదుస్తు.

Slip′per, *n.* కాలిజోడు.

Slip′pery, *a.* slipping away easily, not to be depended upon, నున్నగా జాఱునట్టి, నమ్ముటకువీలులేని, నమ్మరాని.

Slip′shod, *a.* untidy, careless in dress, habits *etc.*, అజాగ్రత్తయైన, అశుభ్రమైన.

Slit, *n.* a long cut, నిడుపుకోత, చీలిక, పగులు. —*vt.* కోయు.

Sliv′er, *n.* ఏకు, చిన్నముక్క.

Slogan (slo′gan), *n.* war-cry, battle-cry, యుద్ధపుపదము.



Sloop.

Sloop, *n.* ఒంటిస్తంభపుపడవ.

Slope (slop), *n.* ఏటవాలు. —*a.* ఏటవాలైన.

Slop′ing, *a.* ఏటవాలైన.

Slop′y, *a.* very wet, slushy, careless, weak, silly, మిక్కిలి తడిసిన, బురదయైన, అజాగ్రత్తయైన, నీరసించిన, తెలివిలేని.

Slot, *n.* a small narrow opening, నిడుపాటి సన్నని కన్నము లేక కోత.

Sloth, *n.* laziness, slowness, బద్ధకము, సోమరితనము, మాంద్యము.

Sloth′ful, *a.* lazy, sluggish, సోమరియైన, మందమతియైన.

Slouch, *vi.* తల వ్రేలవేసికొను, ముందుకు వంగిపోవు.

Slough (స్లౌ), *n.* marsh, bog, old skin shed or cast off by a snake, బురద, బురదనేల, బురదనేలలోనిబాటయు, పాముకుబుసము.

Slov′en, *n.* person who is untidy, అశుభ్రముగా నుండెడి వాడు.

Slov′enly, *adv.* అపరిశుభ్రముగా. —*a.* అపరిశుభ్రమైన, రోతగా నుండెడి.

Slow, *a.* మెల్లని, మందమైన, జాప్యముచేసెడి. —*vt.* మందముచేయు, తగ్గించు.

Sludge, *n.* soft mud, br ice, పగిలిన మంచుగడ్డ.

Slue (sloo), *vt.* turn, tw త్రిప్పు, మెలివేయు.—*vi.* తి మెలిపడు.—*n.* తిరుగుట, మె

Slug, *n.* sluggard, సోమ, ఒ జాతిపురుగు.

Slug′gard, *n.* lazy slu person, సోమరి.

Slug′gish, *a.* సోమరియైన, మం కొడియైన.

Sluice, *n.* నీళ్లు బయటికిపో కేర్పరచిన తూము, కాలువ.— తూము తెరచి నీరుపారించు.

Slum, *n.* a crowded dirty pa of town, పట్టణములో అప మైన స్థలము.

Slum′ber, *n.* sleep, నిద్ర, కును

Slump, *vi.* drop heavily, fa suddenly, తటాలున పడిపో అకస్మాత్తుగా తగ్గిపోవు, క్రు పోవు.—*n.* heavy or sudd fall, ఒక్కసారిగా తగిలిపో లేక పడిపోవుట.

Slur, *vt.* pass lightly ov pronounce indistinctly, in sult, slight, చులకనగాచూ నిరసనగాచూచి విడిచిపెట్టు, ష్టముగాపలుకు, అగౌరవపఱు కళంకపఱచు.—*n.* మచ్చ, క కము, అపకీర్తి, నింద, దూష

Slush, *n.* snow and water mixed, మంచు నీరు కలిసినది, జాలుడు బురద.

Slut, *n.* a dirty careless woman, అసహ్యకరమైన స్త్రీ.

Sly, *a.* acting secretly, జిత్తులమారియైన.

Smack, *n.* slight taste or flavour, trace, touch, a blow, a loud kiss, కొద్దిపాటిరుచి లేక సువాసన, గుర్తు, వాసన, స్పర్శ, దెబ్బ, చఱపు, చప్పుడగునట్లు పెట్టుకొను ముద్దు.—*vt.* కొట్టు లేక విసరి చప్పుడుచేయు.—*vi.* వాసనకొట్టు.

Small, *a.* చిన్న, అల్పమైన, అంత ముఖ్యముకాని.

Small-hours, *n.* early hours of the morning, ఉదయకాలపు ఘడియలు, ప్రాతఃకాలపు వేళ లేక సమయము.

Small'pox', *n.* స్ఫోటకము.

Smart, *vt.* feel sharp pain, చుఱుకుమని నొప్పి కలిగించు.—*n.* మనసునొప్పి.—*a.* తీక్ష్ణమైన, కారమైన, చుఱుకైన, తెలివిగల, చక్కని.

Smash, *vt.* ముక్కలుచేయు, పాడుచేయు, నాశనముచేయు. —*n.* గొప్ప ప్రమాదము, బలమైన దెబ్బ.

Smat'tering, *n.* slight knowledge, మిడిమిడి జ్ఞానము.

Smear, *vt.* పూసెరాయు, నలుగుపెట్టు, అలుకు.—*n.* అలికినందున కలిగిన మచ్చ.

Smell, *vt.* వాసనచూచు, మూచూచు, —*vi.* వాసనవచ్చు.—*n.* వాసన.

Smile, *n.* చిఱునవ్వు.—*vi.* చిఱునగవు నవ్వు.

Smirch, *vt.* make dirty, మాపు, మకిలిచేయు.—*n.* dirty mark, blot, మచ్చ, మరక.

Smirk, *vi.* smile in an affected silly way, వికారముగా నవ్వు. —*n.* వికారపునవ్వు, బలవంతపు నవ్వు.

Smite, *vt.* strike, strike hard, కొట్టు, మొత్తు, తాకు.

Smith. *n.* లోహపుపని చేయువాడు, కంసలి.

Smith'y, *n.* కంసలి దుకాణము.

Smock, *n.* గాగరా, పరికిణీ, పావడ.

Smoke, *n.* పొగ.—*vt.* పొగపీల్చు, పొగచుట్ట త్రాగు.

Smoke'stack, *n.* పొగగొట్టము.

Smooth, *a.* free from unevenness or roughness, నున్నని, సమమైన, చదునైన, మృదువైన, నెమ్మదైన. —*vt.* కష్టములు లేక చిక్కులు తొలగించు, సులభము చేయు, నునుపుచేయు.

Smoth'er, *vi.* suffocate, stifle,

ఊపిరితిరుగనీయకుండ చేసిచంపు, నులుము, అణచు.—*n.* a cloud of dust or smoke, దుమ్ము లేక పొగ.

Smoul'der, *vi.* burn and smoke without fire, burn without flame, మంటలేకుండ లోపలనే కాలు.

Smudge, *n.* dirty mark, smoky fire made to drive away mosquitoes, దోమలు దగ్గరా పాఱదోలుటకు పెట్టు పొగమంట.

Smug, *a.* self-satisfied, ఆత్మతృప్తిగల. —*n.* ఆత్మతృప్తిగలవాడు, గర్విష్ఠి.

Smug'gle, *vt.* చట్టము ప్రకారము కూడని సరకులను దొంగతనముగా ఎగుమతి దిగుమతి చేయు.

Smut, *n.* మఱికి, బూజు.—*vt.* మఱికిచేయు.—*vi.* బూజుపట్టు.

Snack (snak), *n.* light meal, అల్పాహారము, భోజనము.

Snaf'fle, *n.* కళ్లెము, కొక్కెము. —*vt.* కళ్లెము పెట్టు.

Snag, *n.* projecting tooth, పొడుగుపాటిపల్లు, చిన్నకొమ్మ, గుబురు, అడ్డము, ఆటంకము.—*vt.* hinder, అడ్డగించు, అడ్డములు వేయు.

Snail, *n.* నత్త.

Snake, *n.* పాము.-*vi.* to move or wind like a snake, పామువలె ప్రాకు లేక మెలికలు తిరుగు,

Snap, *vt.* seize suddenly, break suddenly, చటుక్కున త్రెంచు లేక విఱుచు, టక్ ధ్వనితో కొట్టు.—*vi.* చటుక్కున తెగిపోవు.—*n.* చటాలున తీయుట.

Snap'pish, *a.* impatient, లేని, తొందరపాటైన,

Snap'shot, *n.* ఒక క్షణములో

Snare, *n.* వల, బోను, పంజ —*vt.* వలవేసి పట్టుకొను, పెట్టు.

Snarl, *vi.* గుఱ్ఱుమను, పండ్లికి

Snatch, *vt.* seize suddenly, grasp, చటుక్కున తీసుకొ హఠాత్తుగా పట్టుకొను, —*n.* hasty catching, చటా పట్టుకొనుట.

Sneak, *vi.* move like a thief, దొంగవలె సంచరించు, దొంగ ముగా జాఱిపోవు.

Sneak'ing, *a.* cowardly, concealed, పిఱికియైన, దాచిపెట్టిన,

Sneak'y, *a.* mean, నీచమైన, యైన, భీరువైన.

Sneeze, *vi.* & *n.* తుమ్ము.

Sniff, *vt.* వాసనవలన కొను, ముక్కుతో గట్టిగా పీల్చుకొను, పసికట్టు.—*n.* వా పట్టుట, పసిపట్టుట.

Snip, *vt.* cut with small scissors, కత్తెరతో కత్తిరించు.—*n.* కత్తిరించిన ముక్క.

Snob, *n.* person who cares too much for rank, wealth, position etc., ధనవంతు అను కారణముగా గౌరవించువాడు.

Snooze, *vi.* కొద్దిగా కూరుకు, అల్ప నిద్రపోవు. —*n.* అల్ప నిద్ర, కూరుకు.

Snore, *vi.* నిద్రలో గుఱ్ఱు పెట్టు.—*n.* నిద్రలో పెట్టెడి గుఱక.

Snort, *vi.* బుసకొట్టు.—*n.* బుసకొట్టుట.

Snout, *n.* పంది మొదలగు జంతువు యొక్క పొడుగుపాటి మూతి.

Snow, *n.* మంచుగడ్డ. —*vi.* మంచు పడు.

Snow'fall, *n.* మంచుపడుట.

Snow-white, *a.* మంచువలె తెల్లని.

Snub, *vt.* treat with contempt, హీనముగా గద్దించు, చీవాట్లు పెట్టు. —*n.* గద్దింపు, చీవాట్లు.

Snuff, *vt.* ముక్కుతో పీల్చు.—*n.* ముక్కుపొడి, నశ్యము.

Snuffy, *a.* దుస్స్వభావముగల.

Snug, *a.* comfortable, warm, వెచ్చగానున్న, సౌకర్యముగానున్న, ముడుచుకొని పండుకొనియున్న.

Snug'gle, *vi.* nestle, cuddle, ముడుచుకొను, దగ్గఱగా చేరు.

So, *adv.* ఆలాగు, అందువల్ల, ఆప్రకారము, కనుక.

Soak, *vt.* నానవేయు, నానబెట్టు, తడుపు.—*vi.* నాను, తడియు.

Soap, *n.* సబ్బు.

Soar, *vi.* fly upwards, aspire, గాలిలో పైకెగురు, పైకిపోవు, కాంక్షించు.

Sob, *vi.* cry, weep, వెక్కి వెక్కి ఏడ్చు.—*n.* వెక్కి ఏడ్చుట.

So'ber, *a.* not drunk, temperate, moderate, ఆత్మనిశ్చయముగల, శాంతజీవనముగల, మంచి.

So-bri'ety, *n.* quietness, moderation, శాంతము, నెమ్మది.

So-'called', *a.* అట్లు అనబడు.

Soccer (sok'er), *n.* association foot-ball, కాలితో తన్ని ఆడెడు బంతి ఆట.

So'ciable, *a.* liking company, ఇతరులతో కలిసిమెలసి యుండగోరెడి, కలుపుగోలుగా ఉండెడి.

So'cial, *a.* pertaining to companionship, living or liking to live with others, concerned with human beings, స్నేహపాత్రమైన, కలసి మెలసియుండెడు, సంఘమునకు చెందిన, సాంఘికమైన.

So'cialism, *n.* ప్రభుత్వమే సమస్తమైన జనుల ఆస్తిని వశపఱచుకొని

ప్రజలను సమానముగా చూడవలెనను సిద్ధాంతము.

So-ci'ety, *n.* సంఘము, సమాజము, సభ.

So'ci-ology, *n.* జనసంఘములను గురించిన శాస్త్రము.

Sock, *n.* మేజోళ్లు.

Sock'et, *n.* ఏదేని నిలిచియుండు గూడు లేక పల్లము, తిత్తి.

Sod, *n.* ground covered with grass, గడ్డితోనిండిన స్థలము.

So'da, *n.* సోడాపొడి, సోడానీరు.

Sodden, *a.* soaked through, heavy and moist, ఎక్కువగా తడిసిన, నానిన, బరువైన.

So-ev'er, *adv.* ఏదైన, ఏమైన, ఎవడైన.

So'fa, *n.* సోఫాయనబడు నిడుపాటి కుర్చీ.

Soft, *a.* gentle, kind, tender, easily yielding to pressure, మృదువైన, మెత్తని, చెప్పినమాట వినెడి, వంగెడి, సాగెడి.

Sof'ten, *vt.* make softer, మెత్తనచేయు, నెమ్మదిపఱచు, ఒప్పించు.

Soil', *n.* ground, earth, నేల, ఎరువు.—*vt.* make dirty, మాపుచేయు. —*vi.* మాసిపోవు, మఱక అగు.—*n.* మచ్చ, మఱక.

Soiree, *n.* an evening party, సాయంకాల సమావేశము.

So'journ, *n.* brief stay, కొద్దికాలముచేయు మకాము.

Sol'ace, *n.* comfort, rel దుఃఖోపశమనము, ఓదార్పు.

So'lar, *a.* of the sun, సూర్య సంబంధించిన, సూర్యసంబంధమైన.

Sol'der, *n.* లోహములను అతి టంకపుపొడి.

Sol-dier, *n.* man who serves the army, సిపాయి.

Sole, *a.* single, only, ఒకటియే.—*n.* the bottom the foot, అడికాలు, అడుగుభాగము.

Sol'ecism, *n.* a mistake using words, శబ్దములు ప్ర గించుటలో చేసెడితప్పు, అమ దగా ప్రవర్తించుట.

Sol'emn, *a.* serious, grav earnest, గంభీరమైన, తీవ్రమై పవిత్రమైన, త్రికరణశుద్ధియైన.

Sol'emnize, *vt.* observe wi ceremonies, యథావిధిగా జరిపించు.

So-lic'it, *vt.* ask earnestl make appeal, ప్రార్థించు వేడుకొను, ఆహ్వానించు.

So-lic'itous, *a.* anxious, con cerned, ఆందోళనగల, గల, అక్కఱగల. [రము,

So-lic'itude, *n.* ఆతురత,

Sol'id, *n.* గట్టిపదార్థము, ఘనపదార్థము. —*a.* substantial, గట్టియైన, ద్రవముకాని, దృఢమైన, బలమైన, సారవంతమైన.

Sol'i-dar'ity, *n.* unity, ఐకమత్యము.

So-lid'ify, *vt.* make solid, గట్టిపఱచు.

So-lid'ity, *n.* firmness, hardness, దృఢత్వము.

So-lil'oquy, *n.* monologue, తనలో తాను ఆడుకొను మాటలు, స్వగతము.

Sol'itary, *a.* alone, single, only, ఒకటేయైన, ఏకాంతమందున్న, ఒంటరియైన.

Sol'itude, *n.* ఏకాంతవాసము, ఏకాంతస్థలము.

Sol'uble, *a.* నీటిలో కరగెడి.

So-lu'tion, *n.* solving a prcblem, ఒకానొక సమస్యా పరిష్కారము, సంజాయిషీ, పరిష్కారము, ద్రవపదార్థములో కరిగిపోవుట, వేఱొక వస్తువు కలిపిన పదార్థము, లెక్క పరిష్కరించుట.

Solve, *vt.* clear up, explain, సంజాయిషీచెప్పు, జవాబుచెప్పు, పరిష్కరించు.

Sol'vent, *a.* able to pay all debts, dissolving, అప్పులుతీర్చుకొను శక్తిగల, వేఱొక పదార్థమును కరిగించగల. —*n.* వేఱొక పదార్థమును కరిగించు ద్రవము.

Som'bre, *a.* dark, gloomy, మసకమసకలాడెడు, చీకటిగానున్న, నల్లని, దుఃఖపడెడు.

Some, *a.* & *pron.* a, any, ఒక, ఏదైన, ఎవరైన, ఒకానొక, కొన్ని, కొంత, కొంచెము.

Some'body', *n.* ఒకానొక మనిషి.

Some'how', *adv.* ఏదోవిధముగా, ఏలాగుననైన.

Som'ersault,
Som'erset, *vi.* turn heels over-head, తలక్రిందుగా మొగ్గవేయు, పల్టీకొట్టు.

Some'time', *adv.* ఒకానొకప్పుడు.

Some'times, *adv.* కొన్నివేళలందు, కొన్నిసమయములలో.

Some'what, *adv.* in some degree, slightly, కొద్దిగా, కొంత, కొంచెము.

Some'where', *adv.* ఎక్కడనైన.

Som'nolent, *a.* sleepy, drowsy, నిద్రమత్తుగల.

Son, *n.* కుమారుడు, కొడుకు.

Song, *n.* పాట, సంగీతము, కీర్తన.

Song'ster, *n.* గాయకుడు.

Son'in-law', *n.* అల్లుడు.

So-no'rous, *a.* giving out a deep loud sound, బిగ్గరగా మ్రోగెడు, ధ్వని కలిగించెడు.

Soon, *adv.* in a short time, before long, early, వేగముగా, శీఘ్రముగా, త్వరగా.

Soot, *n.* పొగచూఱుట.

Soothe, *n.* quiet, calm, comfort, ఉపశమనము, ఓదార్పు, ఊరడింపు. —*vt.* ఓదార్చు, ఊరడించు.

Sooth'say'er, *n.* person who tells what will happen, భవిష్యత్తును గుఱించి చెప్పువాడు, జ్యోతిష్కుడు.

Sop, *vt.* dip or soak, నానవేయు, తడుపు.—*n.* something given to soothe, or quieten, నానవేసిన వస్తువు. లంచము లేక పారితోషికము.

Soph'istry, *n.* fallacious reasoning, కుతర్కము.

Sor'cerer, *n.* magician, మాంత్రికుడు.

Sor'cery, *n.* magic, మంత్రవిద్య.

Sor'did, *a* dirty, filthy, base, నీచమైన, పనికిమాలిన, తుచ్ఛమైన.

Sore, *a.* painful, causing pain, నొప్పిగల, నొప్పిపుట్టించెడు, నొచ్చెడు. —*adv.* నొప్పిగా. —*n.* పుండు, వ్రణము.

Sor'row, *n.* grief, sadness, దుఃఖము, విచారము.

Sor'ry, *a.* wretched, poor, నీచమైన, విచారముగల, దుఃఖ గల, జాలిని కలిగించెడు.

Sort, *n.* తెగ, రకము, తరగతి.— తరగతివారిగా విభజించు, చేయు.

So-so, *adv.* ఒకమోస్తరుగా, రకముగా.

Sot, *n.* drunkard, త్రాగుబోతు.

Soul, *n* person, ఆత్మ, రము, మానవుడు.

Soul'ful, *a.* full of feeling deeply emotional, భావపూ మైన, ఉద్రేకమైన.

Soul'less, *a.* మంచిభావములే

Sound, *n.* ధ్వని.—*vt.* శబ్దము చేయు, ప్రస్తావించిచూచు.— ప్రమోగు.—*a.* ఆరోగ్యముగల, దృఢమైన, పటుత్వముగల.

Sound'er, *n.* person or thing that measures the depth water, నీటిలోతును లేక మును కొలుచు మనిషి, సాధనము.

Sound'ing, *n.* measuring de of water with a weight the end of a line, చివర కట్టి, నీటిమట్టమును కొలుచు నము.

Sound'less, *a.* without sound so deep that the bottom cannot be reached,

చేయని, నిశ్శబ్దమైన, అడుగుభాగము తెలుసుకొన లేనంతటి లోతుగల.

Sound'ness, n. గట్టిదనము, బలము, ఆరోగ్యము, స్థిరత్వము, న్యాయము.

Soup (సూప్), n. పులుసు.

Soup, a. fermented, peevish, పుల్లని, పులిసిన, పొంగిన, కోపస్వభావముగల. —vt. make unkind, పులియబెట్టు, కోపిగా చేయు.

Source, n. ఉత్పత్తిస్థానము, మూలము.

Souse, vi. plunge into liquid, నీటిలోమునుగు.—vt. ఊరబెట్టు.

South, n. దక్షిణపుదిక్కు.—a. దక్షిణపుదిక్కయిన.—adv. దక్షిణముగా.

Sou've-nir (సూవె or వ్ నీర్), n. జ్ఞాపకార్థమైన వస్తువు.

Sov'ereign, a. above all others, supreme, greatest, శ్రేష్ఠమైన, సర్వాధికారముగల. —n. రాజు లేక రాణి, ఒక బంగారునాణెము.

Sow, vt. విత్తనములుచల్లు, విత్తనము వేయు. —n. ఆడుపంది.

Space, n. ఖాళీచోటు, స్థలము, ఖాళీ, ఆకాశము, ఎడము. —vt. నడుమనడుమ ఖాళీచేయు.

Spa'cious, a. విశాలమైన, ఖాళీస్థలముగల.

Spade, n. పాఱ, పేకాటలో ఒక రంగు.

Span, n. nine inches, జాన, స్వల్పకాలము. —vt. జానతో కొలుచు.

Span'gle, n. తళతళ మెఱయు నాభరణము.

Span'iel, n. ఒకానొక రకమైన కుక్క.

Spar, n. ఓడస్తంభము.—vt. యుద్ధము చేయు.

Spare, vt. use in small quantities or not at all, forbear, మితముగా ఉపయోగించు, విడిచిపెట్టు, క్షమించు, ఇచ్చు. —a. thin, lean, మితమైన, అనావశ్యకమైన, మిగిలి నిలువలో ఉన్న, చిక్కిన, బక్క పలుచని.

Spar'ingly, adv. economically, frugally, మితముగా, క్లుప్తముగా.

Spark, n. electric flash, నిప్పు కణము, మిణుగుఱు, కాంతిరవ్వ. —vt. మిణుగుఱులు కలుగజేయు.

Spar'kle, vt. send out little sparks, మిణుగుఱులు కలుగునట్లు చేయు, కాంతికలుగజేయు, ప్రకాశవంతముగా చేయు.

Spar'row, n. పిచ్చుక.

Sparse, a. not dense, scattered, అక్కడక్కడ జల్లినట్లున్న, అక్కడక్కడ సంభవించెడు.

Spasm, n. a sudden abnormal contraction of muscles,

రోగమువలన దేహములోని కండరములలో బయలుదేరు ఈడుపు లేక బాధ.

Spas-mod'ic, *a.* sudden and violent, but brief, occurring very irregularly, అకస్మాత్తు తీక్ష్ణమునైన, కాని స్వల్పకాలముండెడి, అడ్డదిడ్డముగా సంభవించెడు, అప్పుడప్పుడు చేయబూనెడి.

Spatial (spa'shal), *a.* of or pertaining to space, స్థలము ఎడము లేక ఆకాశమునకు సంబంధించెడి.

Spat'ter, *vt.* defame, strike in showers, పైన నీళ్లు బురద మొదలగునవి చల్లు, అపకీర్తికలుగజేయు, తుంపరలుగా ఉమియు.

Spawn, *n.* చేపలు మొదలగువాని గ్రుడ్లు.—*vt.* & *vi.* గ్రుడ్లు పెట్టు.

Speak, *vt.* మాటాడు, సంభాషించు.

Spear, *n.* lance, బల్లెము, ఈటె. —*vt.* బల్లెముతో పొడుచు.

Spe'cial, *a.* particular, ప్రత్యేకమైన, విశేషమైన, అసాధారణమైన.

Spe'cialist, *n.* ప్రత్యేకముగా ఒక విద్య మొదలగు వానియందు కృషి చేసినవాడు.

Spe'ci-al'ity, *n.* ప్రత్యేకత.

Spe'cially, *adv.* particularly, ముఖ్యముగా, ప్రత్యేకముగా.

Spe'cie, *n.* money in the of coins, నాణెరూప రొక్కము.

Spe'cies, *n.* class, kind, భేదము, విధము.

Spe-cif'ic, *a.* definite, particular, స్పష్టమైన, మైన, వివరణమైన.—*n.* a for some particular ఒక ప్రత్యేకమైన వ్యాధికిమందు.

Spe-cifi-ca'tion, *n.* mention, something fied, వివరణ, ప్రత్యేకమ వివరింపబడినది, పేర్కొనుట.

Spec'ify, *vt.* mention వివరించు, పేర్కొను.

Spec'imen, *n.* sample, మచ్చు.

Spe'cious, *a.* apparently or right but without merit, బయటికి యుక్తము గోచరించెడు, బయట లోపల లొటారమైన.

Speck, *n.* spot, stain, మచ్చ, మఱక, అణువు.

Spec'tacle, *n.* thing to look sight, దృశ్యము, గోచరించునది, వింత, సులోచనములు.

Spectac'ular, *a.* చక్కగా ర్శింపబడిన, మిగుల వేడుకైన.

Spec'ta'tor, *n.* person who looks on, సాక్షి, ప్రేక్షకుడు.

Spec'tre, *n.* ghost, దయ్యము, భూతము.

Spec'ulate, *vt.* reflect, conjecture, యోచించు, ఊహించు, వ్యాపారములో లాభము వచ్చునని తలచు.

Spec'ulative, *a.* thoughtful, of or involving buying or selling at great risk, ఎక్కువ యోచనగల, ఎక్కువ లాభము కొఱకు ఆతురత గల.

Speech, *n.* ప్రసంగము, ఉపన్యాసము.

Speed, *n.* success, వేగము, తొందర, జయము, అదృష్టము.

Speedom'eter, *n.* an instrument to indicate speed, వేగమును సూచించు యంత్రము.

Speed'way, *n.* road for fast driving, బండ్లు వగైరాలు వేగముగాపోవుటకు అనువైనమార్గము.

Spell, *vt.* charm, bewitch, సరిగా చెప్పు లేక వ్రాయు, వర్ణక్రమముచెప్పు, మంత్రించి వశ్యము చేసుకొను.—*n.* period of work or duty, మంత్రము, పనిచేయు కాలపరిమితి.

Spell'bound', *a.* fascinated, enchanted, మంత్రముగుడైన.

Spend, *vt.* to pay out, use up, వ్యయముచేయు, వెచ్చించు, ఉపయోగపరచు. —*vi.* శరీరదార్ఢ్యము తగ్గు.

Spend'thrift', *n.* దూబరాఖర్చు చేయువాడు.

Spew, *vt.* vomit, throw out, వమనముచేయు, పారవేయు.

Sphere, *n.* ball, globe, range, extent, region, గోళము, మండలము, అధికారమునకు లోబడినప్రదేశము, స్థితి.

Sphinx, *n.* స్త్రీ ముఖమును సింహ శరీరమును రెక్కలును గల ఒక కవి కల్పిత మృగము.



Sphinx.

Spice(s), *n.* వాసనద్రవ్యము, మసాలా.

Spick and span, *a.* new, fresh, neat and clean, పరిశుభ్రముగా నుండెడి, నూతనమైన.

Spi'der, *n.* సాలెపురుగు.

Spigot (spig'ut), *n.* రంధ్రములు మూయు బిరడా.

Spike, *n.* a large strong nail, పెద్ద మేకు, మొనగల వస్తువు, చీల. —*vt.* చీలలుకొట్టి బిగించు, చెడగొట్టు.

Spill, *vt.* పడగొట్టు, పడవేయు, ఒలుకబోయు, చిందించి వ్యర్థపరచు.—*vi.* ఒలుకు, చిందు.—*n.* చిందుట, ఒలుకబోయుట.

Spill-way, *n.* channel passage for the escape of surplus water from a dam, river *etc.,* నది లేక చెరువులలోనుండి అదనపునీరు తప్పించుకొనిపోవుటకు మార్గము.

Spin, *vt.* త్రిప్పు, నూలువడకు, మెలిపెట్టు.—*n.* rapid run, ride, drive, మెలి తిరుగుట, వడుకుట, స్వారి, త్వరిత గమనము.

Spinach, (Spin'ach), *n.* గోంగూర, ఆకుకూరతో చేసిన పులుసుకూర.

Spi'nal, *a.* of the spine or back-bone.

Spin'dle, *a.* వెన్నెముక సంబంధమైన. —*n.* కదురు.—*vi.* grow very long and thin, పొడుగగు, దీర్ఘమగు, సన్నగించు.

Spind'ling, *a.* too tall and thin, మిక్కిలిపొడుగైన, సన్నని.

Spine, *n.* వెన్నెముక, సూదివంటి వస్తువు, ముల్లు.

Spin'ner, *n.* నూలువడుకువాడు.

Spin'ning-wheel, *n.* నూలువ యంత్రము, రాట్నము.

Spin'ster, *n.* అవివాహితయైన

Spin'y, *a.* thorny, సూదులుగా ఉన్న.

Spi'ral, *n.* coil, చుట్టుకొనునది.—*a.* చుట్టుకొనిన.

Spire, *n.* గోపురశిఖరము, కూచిగానున్నది.

Spir'it, *n.* ghost, energy, true meaning, tent, ఆత్మ, జీవము, పిశాచము, దయ్యము, ఉత్సాహము, శక్తి, వీరత, బడిన అర్థము, భావము, ద్రావకము.

Spir'ited, *a.* brave, ధైర్యముగల, ఆవేశపూరిత సాహసముగల.

Spir'itual, *a.* pertaining spirits, religious, ఆత్మసంబంధమైన, పవిత్రమైన, సంబంధమైన.

Spir'ituous, *a.* alcohol, సారాయికిసంబంధి

Spit, *vi.* ఉమ్మివేయు.—*n.*

Spite, *n.* ill-will, grudge, అసూయ, ద్వేషము, విరోధము.—*vt.* పగతీర్చుకొను.

Spit'fire, *a.&n.* ముక్కోపి, ఒకరకమైన విమానము.

Spit'tle, *n.* saliva, ఉమ్మినీరు.

Spit'toon', *n.* container to spit into, పీకదాను, ఉమ్మివేయు పాత్ర.

Splash, *vt.* dash liquid about, to wet, తడుపు.—*n.* spot, patch, మచ్చ, మరక, అతుకు.

Splay, *vi.* spread out, విప్పుకొను, విప్పారు.—*a.* wide and flat, వెడల్పైన, చదునైన.—*n.* slanting surface, ఏటవాలు స్థలము.

Spleen, *n.* low spirits, bad temper, చిడిముడిపాటు, చీకాకు, కోపము, కడుపులోని భాగము.

Splen'did, *a.* brilliant, grand, దివ్యమైన, ప్రకాశమైన, అమోఘమైన.

Splen'dour, *n.* అందము, ప్రకాశము, కాంతి, శోభ.

Splice, *vt.* join together by wearing the untwisted ends of a rope, త్రాడుపేను.

Splint, *n.* thin strip of wood, కొయ్యపలక, తునక.

Splin'ter, *n.* పగిలిపోయిన గాజు, చెక్క వగైరా.—*vt.* ముక్కలు చేయు, పగులగొట్టు.

Split, *vt.* చీల్చు, విడదీయు, విరిచి ముక్కలుచేయు. —*n.* భాగము, పగులు.

Splutter (Splut'er), *vt.* talk in a hasty or confused way, గజిబిజిగా మాటలాడు. — *n.* అవ్యక్తముగా మాటలాడుట.

Spoil, *vt.* damage, injure, rob, steal, పాడుచేయు, చెడగొట్టు, దోపిడిచేయు, దొంగిలించు. —*n.* దోపిడీసొత్తు.

Spoke, *n.* బండిచక్రములోని ఆకులు లేక కమ్ములు.

Spo'ken, *a.* uttered, told, talked, మాటలాడబడు, నోటితో చెప్పబడు.

Spokes'man, *n.* person who speaks for others, ఇతరుల తరపున మాటలాడువాడు.

Spo'li'a'tion, *n.* robbery, దోపిడీ, నాశనము చేయుట.

Sponge, *n.* ఒకరకమైన సముద్రపు పాచి, నీళ్లుపీల్చునది.

Spon'gy, *a.* like a sponge, నీళ్లు పీల్చెడి, మెత్తని, మృదువైన.

Spon'sor, *n.* person who is responsible for another person or thing, జామీను దారుడు, ఇతరులకై పూచీపడు వాడు.—*vt.* పూచీపడు.

Spon-ta'neous, *a.* natural, of itself, of its own accord, తనంతటనైన, స్వభావ సిద్ధమైన, నైజమైన.

Spoo, *n.* ghost, భూతము, దయ్యము.

Spool, *n.* నూలుచుట్టెడు పుడక.

Spoon, *n.* గరిటె, చెంచా.

Spoor, *n.* tract, trail of a wild animal, అడవిజంతువుల మార్గము.

Spo-rad′ic, *a.* occurring here and there, now and then, not regular, అప్పుడప్పుడు, అక్కడక్కడ జరిగెడు.

Spore, *n.* germ, seed, విత్తనము, బీజము.

Sport, *n.* ఆట, వినోదము, వేట, చేపలుపట్టుట, పరిహాసము, నవ్వులాట.—*vi.* play, ఆటలాడు.

Sport′ing, *a.* uncertain, ఆటలలో ఉత్సాహముగల, ఆటలలో న్యాయబుద్ధిగల, సందేహాస్పదమైన.

Sports′man, *n.* person who plays fair, one who accepts defeat with good grace, ఆటలలో న్యాయబుద్ధిగలవాడు, వేటగాడు.

Spot, *n.* స్థలము, మచ్చ, గుర్తు, మరక, చుక్క, అపకీర్తి.—*vt.* గుర్తించు, గుర్తులుపెట్టు, నిర్దేశము చేయు.

Spot′less, *a.* మచ్చలులేని, నిష్కళంకమైన.

Spot-light, *n.* strong light focussed in a direction, కాంతిప్రవాహము, స్పష్టముచేయునది.

Spot′ted, Spot′ty, } *a.* మచ్చలుగల, మరకలుగల.

Spouse, *n.* భార్య లేక భర్త.

Spout, *n.* చిన్నప్రవాహము, గొట్టము.—*vt.* పారద్రోయు.

Sprain, *n.* బెణుకు.—*vt.* బెణుకునట్లు చేయు.

Sprawl, *vi.* కాళ్లు చేతులు చాపుకొని పడియుండు.—*n.* ఆ స్థితిలో పడియుండుట.

Spray, *n.* తుంపర, జల్లు, కొ రెమ్మ.—*vt.* వెదజల్లు.

Spread, *vt.* stretch out, వ్యాపజేయు, పఱచు, చాపు, వి —*vi.* వ్యాపించు, విస్తరించు.

Sprig, *n.* twig, shoot, చి కొమ్మ, రెమ్మ.

Spright′ly, *a.* lively, ఉల్లా

Spring, *n.* leap, a natural fountain, origin, cause, elastic quality, గంతు, ఊ బుగ్గ, చెలమ, మూలము, కారణము, వసంతఋతువు, మరతీగ.—*vi.* emerge, గంతువేయు, దుముకు, మొలచు, అంకురించు.

Spring-time, *n.* వసంత కాలము.

Sprin′kle, *vt.* చల్లు, చిలకరించు.

Sprink′ling, *n.* small quantity or number, చిన్న మొత్తము, చినుకుట.

Sprint, *vi.* run at full speed, వేగముగా పరుగెత్తు.—*n.* పరుగుపందెము.

Sprite, *n.* fairy, ghost, దయ్యము, దేవత.

Sprout, *vi.* మొలకెత్తు, అంకురించు.—*n.* మొలక, అంకురము.

Spruce, *a.* neat, trim, నీటైన, సొగసైన, అలంకరించుకొనిన.

Spry, *a.* active, చురుకైన.

Spur, *n.* incentive, గుఱ్ఱపుసవారి చేయునపుడు గుఱ్ఱము ప్రక్కను కాళ్ళతో పొడిచెడి ముల్లు, ములుకఱ్ఱ, కోడికాలియొక్క ఆరెబొట్టె, ఉత్సాహహేతువు.—*vt.* goad, urge, ముల్లుకఱ్ఱతో పొడుచు, ప్రోత్సాహపరచు.

Spu'rious, *a.* not genuine, కృత్రిమమైన, స్వచ్ఛముకాని.

Spurn, *vt.* kick away, scorn, తన్నివేయు, విదిలించుకొను, నిరాకరించు, త్రోసివేయు.

Spurt, *n.* great increase of effort for a short time, ఒక్కసారిగా పుట్టు ఉత్సాహము, చురుకుదనము. —*vt.* చురుకు పుట్టించు.

Sputum(Spu'tum), *n.* ఉమ్మి, [కళ్లె.

Spy, *n.* గూఢచారి, వేగులవాడు. —*vt.* రహస్యముగా పరిశోధించు, కనిపెట్టు, వేగుచూచు.

Squab'ble, *n.* petty noisy quarrel, జగడము, చిన్నతగవు. —*vi.* పోరాడు, తగవులాడు, కీచులాడు.

Squad, *n.* సిపాయీలగుంపు, జట్టు.

Squad'ron, *n.* సమీకరణమైన యుద్ధబలము, యుద్ధాంగము.

Squal'id, *a.* filthy, wretched, అశుభ్రమైన, తుచ్ఛమైన, నీచమైన.

Squall, *n.* చిన్నగాలివాన, చినుకులతో కూడిన గాలి, పెద్దఅరపు, కేక.—*vi.* కేకవేయు, అరచు.

Squalor, *n.* filth, misery, dirt, పెంట, హీనత్వము, దైన్యము.

Squan'der, *vt.* spend foolishly, waste, దుర్వ్యయముచేయు.

Square, *n.* చతురము, చౌకు. —*a.* చదరపు, సరిపోయిన.

Squash, *vt.* crush, చితుకగొట్టు, నలుగగొట్టు. —*n.* పచ్చి బటానీకాయ.

Squat, *vi.* settle on another's land without title or right, గొంతుకూర్చుండు, అక్రమముగా ఇతరుల భూమిలో ప్రవేశించు. —*n.* కూర్చుండుట. —*a.* short and thick, పొట్టియైన, లావైన.

Squawk (skwok), *vt.* make a loud harsh sound, పెద్దకటువైనధ్వనిచేయు. —*n.* కటువైన ధ్వని, శబ్దము.

Squeak, *vi.* కీచుమని యఱచు. —*n.* కీచుమను అఱపు లేక చప్పుడు.

Squeal, *vt.* make a long, sharp, shrill cry, కీచుమని దీర్ఘముగా అఱచు. —*n*, అఱపు.

Squeam'ish, *a.* easily shocked, తొందరగా రోతగించుకొనెడు, తొందరగా అసహ్యించుకొనెడు.

Squeeze, *vt.* press hard, press together, నొక్కు, అణచు, అదుము, గట్టిగాపట్టుకొని పిసుకు, పిండు. —*vt.* గుంపు లేక మూకలో త్రోసికొనిపోవు.

Squelch (skwelch), *vt.* crush, silence, అణగద్రొక్కు, కిక్కురుమనకుండ చేయు.

Squib, *n.* a small fire-work, టపాసు, పటాసు.

Squint, *a.* మెల్లకన్నుగల, ప్రక్కకు చూచునట్లు చూచెడు. —*n.* మెల్లకన్ను, మెల్లకంటిచూపు. —*vt.* మెల్లకంటితో చూచు.

Squire, *n.* a country gentleman, భూఖామందు, పెద్దమనిషి, ఒకశూరునివద్ద అతనిడాలును కవచమును పట్టుకొను బంటు.

Squirm (skwurm), *vi.* wriggle, writhe, twist, చుట్టచుట్టుకొను.

Squir'rel, *n.* ఉడుత.

Squirt, *vt.* గొట్టముతో నీళ్ళుచిమ్ము.

Stab, *vt.* వాడియైన ఆయుధముతో పొడిచిచంపు. —*n.*

Sta-bil'ity, *n.* firmness, స్థిరత్వము.

Sta'bilize, *vt.* స్థిరముగా చేయు, మార్పుజెందుటకు లేకుండచేయు.

Sta'ble, *a.* firm, steady, మైన, నిలుకడైన, —*n.* పశువులు గుఱ్ఱములు లగువానిని పెట్టులాయము లేక గుఱ్ఱపుసాల.

Staccato, *a.* disconnected, దాని కొకటి సంబంధములేని, కులతో కూడిన.

Stack, *n.* గడ్డివాము, కుప్ప. — వామివేయు.

Stadium (sta'dium), *n.* కేర్పరచిన స్థలము.

Staff (staf), *n.* stick, pole, rod, కఱ్ఱ, కొయ్య, ఉపాధి, మొదలగువానియందలి సుల సముదాయము.

Stag, *n.* a full-grown deer, మగకణితి, దుప్పి.

Stage, *n.* a platform, place of a rest in a journey, రంగము, మజిలీ, నడిమిదూరము, స్థితి, ఉనికి. — నాటకము ప్రదర్శించు.

Stage'coach', *n.* తపాలు లను తీసుకొని పోవు

Stag'ger, *vi.* తూలుచు నడచు, ఊగు, వణకు, ఆశ్చర్యము జెందు.

Stag'nant, *a.* still, dull, ప్రవహించకుండ ఉండెడి, చలనము లేని, నిలుకడైన, తెలివిలేని, మందమైన.

Stag'y, *a.* artificial, affected, అస్వాభావికమైన, కృత్రిమమైన.

Staid, *a.* శాంతమైన, నెమ్మదియైన.

Stain, *n.* soil, spot, మచ్చ, కళంకము, మఱక, అపకీర్తి.—*vt.* మచ్చ కలుగజేయు.

Stair, *n.* మెట్టు, పావంచ, సోపానము.

Stair-case', *n.* మెట్లుకట్టిన చట్టము.

Stake, *n.* నేలలో నాటిన కొయ్య, పందెములో ఒడ్డిన ధనము, ప్రాణములతో కాల్చివేయుటకు మనుష్యుని కట్టిన స్తంభము. — *vt.* కొయ్యలు నాటు, పందెముగా ఒడ్డు.

Stale, *a.* not fresh, out of condition, ప్రాతపడిన, మాసిపోయిన.

Stale'mate, *n.* చిక్కు, కదలుటకు వీలులేనిస్థితి, ప్రతిష్టంభన.

Stalk (stok), *n.* కాడ, తొడిమ, దంటు, బోదె. —*vt.* pursue an animal or person without being seen, కనబడకుండ మనిషిని లేక జంతువును తఱుము, పొంచితిరుగు.

Stall, *n.* కొఠము, కొఠములో ఒక్కొక్క జంతువును కట్టుచోటు, క్రైస్తవ మత గుడిలో ఉండు ఒక చావడి.—*vt.* కొఠములో కట్టి చేయు.

Stal'lion, *n.* విత్తులు కొట్టబడని (మగ) గుఱ్ఱము.

Stal'wart, *a.* strong and brave, దృఢమైన, సాహసమైన.

Stamina (stam'ina), *n.* strength, endurance, బలము, శక్తి, ఓర్మి, ఓపిక, దార్ఢ్యము.

Stam'mer, *n.* నత్తి.—*vi.* నత్తిగా మాట్లాడు.

Stamp, *n.* nature, ముద్ర, సిక్కా, గుర్తు, ముద్రవేయుట, ముద్రకాగితము, గుణము, స్వభావము, నైజము. —*vt.* ముద్ర వేయు, ఒత్తు, అద్దు.

Stampede(stamped), *n.* headlong fight of a group of men or cattle, general rush, చెదరి చెల్లాచెదరగు గుంపు, త్రొక్కిడి, త్రోసుకొనుట, గలభా.—*vt.* గలభాచేయు, త్రోసికొను.

Stand, *vi.* నిలుచు, నిలువబడు.—*n.* నిలుచుండుట, నిలుచునది, బండ్లు మొదలగునవి నిలుచు స్థలము, ఒకానొక అభిప్రాయము, వాదము.

Stand'ard, *n.* basis for comparison, flag, ensign, ఒకానొక వస్తువును పరిశీలించుటకు ప్రమా

ణము, కొలత, మానము, ధ్వజము, టెక్కెము, జెండా.—*a.* according to rule, చట్టసమ్మతమైన, ఒకానొక విశిష్టతకు చెందిన.

Stand'ing, *a.* నిలువబడిన, నిలుకడైన, శాశ్వతమైన, నిశ్చయమైన. —*n.* నిలుచుట, నిలుచుస్థలము, స్థానము, పేరు, కీర్తి.

Stand'point', *n.* mental attitude, చిత్తవృత్తి, ఊహాకాధారమైన విషయము.

Stand'still', *n.* stop, halt, నిలబడిపోవుట, నిలిచిపోవుట, స్తంభించిపోవుట. —*a.* నిలబడిపోయిన, స్తంభించిన.

Stan'za, *n.* పద్యము, శ్లోకము.

Sta'ple, *n.* the most important or principal article grown or manufactured, ఒక దేశములో ముఖ్యముగా చేయబడు వస్తువు, ప్రధానమైనసరుకు, ప్రధానముగా పండించునది, ఇనుపకొక్కి, నాగవాసము.—*a.* ప్రధానమైన, ముఖ్యమైన.

Star, *n.* నక్షత్రము, చుక్క, నక్షత్రాకారమైన గుర్తు, నటీనటులయందు శ్రేష్ఠమైన వ్యక్తి.

Starboard (star'berd), *n.* పడవ కుడిభాగము.

Starch, *n.* గంజి.—*vt.* గంజిపెట్టు.

Stare (star), *vi.* తేఱిచూచు, కడగా దృష్టిపెట్టు, విస్మయ చూచు.—*n.* తేఱ

Stark, *a.* stiff, గట్టి, వొఠి.

Star-lit', *a.* నక్షత్రకాంతిగ

Star'ry, *a.* lighted by నక్షత్రమయమైన.

Start, *vi.* బయలుదేరు, ప్ర మగు. —*vt.* మొదలిడు. ప్రారంభము.

Star'tle, *vt.* surprise, frigh భయపెట్టు, బెదరించు, జేయు.

Starve, *vi.* ఉపవసించు, ఆహారములేక చచ్చు.—*vt.* వేయు.

State, *n.* country, gov ment, pomp, రాజ్య రాష్ట్రము, ప్రభుత్వము, ము, వైభవము, స్థితి, అవస్థ —*vt.* ఉన్నవిషయము రించు, తెలుపు, చెప్పు.

Stat'ed, *a.* చెప్పబడిన, రింపబడిన.

State'ly, *adv.* having ఘనమైన, వైభవమైన.

State'ment, *n.* some stated, account, చెప్పబడినది, వివరింపబడిన నము.

State-room, *n.* private room in a ship, ఓడలోనిగది, రాజభవనములో కార్యకలాపములు జరుపు చోటు.

States'man, *n.* రాజకార్య ధురం[ధరుడు.

Static (stat'ik), *a.* at rest, standing still, నిలబడిపోయిన, చలనములేని, కదలని.

Sta'tion, *n.* place, position, స్థానము, స్థలము, స్థితి, పోలీసు తాణా, రైలుస్టేషను.—*vt.* నిలబెట్టు, ఉంచు.

Sta'tionary, *a.* స్థిరమైన, కదలని.

Sta'tionery, *n.* writing materials, వ్రాతసామగ్రి.

Sta-tis'tics, *n.* సంఖ్యాపూర్వక వివరణములు.

Stat'uary, *n.* విగ్రహాసముదాయము, [శిల్పవిద్య.

Stat'ue, *n.* ప్రతిమ, ఒకని రూపముగా చేయబడిన ప్రతిమ, విగ్రహము.



Statue.

Stat'u-ette', *n.* small statue, చిన్న విగ్రహము.

Stat'ure, *n.* height, మనిషి ఎత్తు, పొడవు.

Sta'tus, *n.* condition, position, దర్జా, హోదా.

Stat'ute, *n.* a law, చట్టము, శాసనము.

Stat'utory, *a.* pertaining to a statute, చట్టమునకు లేక శాసనమునకు సంబంధించిన, చట్టసమ్మతమైన.

Staunch, *a.* దృఢమైన, స్థిరమైన.

Stay, *vi.* stop, ఉండు, నిలుచు, తాళు, కాచుకొనియుండు.—*vt.* నిలుపు, ఆపు.—*n.* support, ఆధారము, ఉండుట, ఆగుట.

Stead, *n.* place, స్థలము, ఒకడుండిన స్థలము, ఉనికి, స్థానము.

Stead'fast, *a.* firm, fixed, మారని, నిశ్చితమైన, విశ్వాసముగల, స్థిరమైన.

Stead'y, *a.* firm, not shaking, uniform, నిశ్చలమైన, ఆడని, కదలని, అచంచలమైన, హెచ్చుతగ్గులులేని.—*vt.* కదలకుండ చేయు, ఆధారమిచ్చు.—*vi.* కదలకుండ నిబ్బరముగానుండు.

Steak (stak), *n.* మందమైన మాంసపుముక్క, చేపతునక.

Steal (stel), *vt.* దొంగిలించు, దొం

తనముగా వర్తించు, అపహరించు. —*vi.* రహస్యముగా జాఱిపోవు, ఎవరికిని తెలియకుండ ప్రవేశించు.

Stealth, *n.* secret action, రహస్యముగా జరిగించుచర్య, ఎవరికిని తెలియకుండ చేయుట.

Stealth'ily, *adv.* దొంగతనముగా, రహస్యముగా.

Steam, *n.* power, energy, ఆవిరి, శక్తి, వేగము. —*vt.* మెత్తపఱచు, మృదువుచేయు.

Steam-boat, } *n.* ఆవిరివలన పోవు
Steam-ship, } ఓడ, పొగయోడ.

Steed, *n.* అశ్వము, గుఱ్ఱము.

Steel, *n.* sword, ఖడ్గము, కత్తి, ఉక్కు. —*vt.* ఉక్కుగాచేయు, కఠినత్వము కలుగజేయు.

Steep, *a.* having a sharp slope, పైకి ఏటవాలైన, నిట్రమైన. —*vt.* నీటిలో తడుపు, నానవేయు.

Stee'ple, *n.* గుడిగోపురము.

Stee'ple-jack, *n.* గుడిగోపురమెక్కి బాగుచేయువాడు.

Steer, *n.* కోడె, ఎద్దు. —*vt.* చుక్కాని త్రిప్పు, ఓడ నడుపు, త్రోవలో తీసుకొనిపోవు. —*vi.* నడచు, సరియైనమార్గమునపోవు.

Stel'lar, *a.* pertaining to stars, నక్షత్రములకు సంబంధించిన.

Stem, *n.* ancestry, వంశమూలము, బోద, కాడ, దంటు, ఓడయొక్క ముందటి భాగము. —*vt.* ప్రవాహము నరికట్టు, అడ్డగించు.

Stench, *n.* దుర్గంధము.

Sten'cil, *n.* పెట్టెలు, బస్తాలు మొదలగువానిపైన విలాసములు వేయుటకు అక్షరముల రూపములు రంధ్రములుగా చెక్కిన తగడు రేక రేకు,

Ste-nog'raph'er, *n.* సాంకేతాక్షరములు వ్రాయువాడు.

Sten-to'rian, *a.* very loud or powerful in sound, గొప్ప శబ్దముకలుగజేసెడి, ధ్వనికల.

Step, *n.* foot-print, stair, grade, అడుగు, అంగ, అడుగువేసి గుఱుతు, నడకతీరు, మెట్టు, తరగతి, అభివృద్ధి, కార్యసాధనము, ఉపాయము. —*vt.* అడుగువేయు, ముందటికిపోవు.

Step'moth'er, *n.* సవతితల్లి.

Step'ping-stone,' *n.* పావంచా, మెట్టు, పైకిపోవుటకు ఆధారము.

Ste'reotyped, *a.* fixed or settled in form, మామూలుగా స్థిరపడిపోయిన, యథాప్రకారమైన.

Ster'ile, *a.* barren, not fertile, ఫలించని, గొడ్డుపోయిన, వంధ్యమైన.

Ster'ilize, *vt.* వంధ్యత్వము కలుగజేయు, గొడ్డుతనము కలుగజేయు, పరిశుభ్రపఱచు.

Ster'ling, *a.* genuine, excellent,

పవిత్రమైన, నిఖారుసైన, కల్తీలేని. —n. బ్రిటిష్ దేశపు నాణెము.

Stern, a. కఠినమైన, పరుషమైన.—n. ఓడ లేక పడవయొక్క వెనుక భాగము.

Ster'num, n. ఱొమ్మెముక.

Steth'oscope, n. డాక్టర్లు గుండెలు పరీక్షించు గొట్టము.

Stevedore (ste'vedor), n. man who loads or unloads ship, పడవలమీద సరకులను వేసి దింపువాడు.

Stew, vt. నెమ్మదిగా ఉడుకబెట్టు, వెచ్చచేయు.

Stew'ard, n. man who manages others' property, ఇతరుల ఆస్తిని వ్యవహరించువాడు, ఓడమీద పనిచేయు నౌకరు.

Stick, n. కఱ్ఱ, కొయ్య, పుల్ల.—vt. అంటించు, అతికించు, గ్రుచ్చు. —vi. అంటుకొనియుండు, తగిలియుండు, వదలకుండు.

Stic'kle, vt. స్వల్పవిషయములలో ఆక్షేపణలు లేక పట్టింపులు పెట్టుకొను, ఆక్షేపించు.

Stick'y, a. అంటుకొనియుండెడు, జిగురైన.

Stiff, a. not easily bent, బిఱ్ఱుగల, వంగని, గట్టి, కఠినమైన.

Stiff'en, vt. కఠినముగాచేయు, గట్టిపరచు.

Stiff'-necked', a. హఠముగల, మూర్ఖమైన.

Sti'fle, vt. stop the breath of, ఊపిరి తిరుగకుండచేయు, శ్వాసమడ్డగించిచంపు, ఆర్పివేయు, అణచివేయు.

Stig'ma, n. mark of disgrace, మచ్చ, కళంకము, నింద, చేఱక, వాత.

Stig'matise, vt. అపనిందవేయు, కళంకపరచు.

Stile, n. గోడ లేక కంచె యెక్కి దిగుటకు వేసిన మెట్లు, ఆకులపైన వ్రాయుగంటము.

Still, a. silent, నిశ్శబ్దమైన, కదలకుండయున్న, నెమ్మదిగానున్న. —adv. yet, అయినప్పటికిని, ఇంకను, అయినను, ఎప్పుడును, మరియును, మఱికొంత. —vt. శబ్దమణచు, నెమ్మదిపఱచు, చలనము నిలుపు. —n. నిశ్శబ్దత, సారాయి దించు బట్టీ.

Still'born', a. dead when born, పుట్టినపుడేచచ్చిన, జీవములేకుండ పుట్టిన.

Stim'ulant, a. ఉత్సాహము కలిగించెడు, ఉద్రేకము పుట్టించెడు, రేకెత్తించెడు.

Stim'ulate, vt. excite, ఉద్రేకము పుట్టించు, రేకెత్తించు, ప్రోత్సహించు, చుఱుకుపుట్టించు.

Stim'ulus, *n.* తాత్కాలికోద్రేకము, ప్రోత్సాహము.

Sting, *vt.* prick, wound, కుట్టు, పొడుచు, మిక్కిలినొప్పించు.—*n.* నొప్పి, బాధ, చురుకు, కుట్టుట.

Stin'giness, *n.* లోభత్వము.

Stink, *n.* కంపు, దుర్గంధము.—*vi.* కంపుగొట్టు.

Stint, *vt.* మితములో పెట్టు, నిలుపు, కావలసినంత ఈయక పోవు. —*n.* limit, మట్టు, మితము.

Sti'pend, *n.* జీతము, సంబళము.

Stip'ulate, *vt.* arrange definitely, స్పష్టముగా నిర్ణయించుకొను, ఖండితముగా నిశ్చయించు, ఒడంబడిక చేసుకొను.

Stir, *vt.* move, కదలించు, ఆడించు. —*vi.* కదలు, మెదలు.—*n.* కదలిక, సద్దు, సందడి.

Stir'rup, *n.* గుఱ్ఱముపై స్వారిచేయునపుడు పాదములు పెట్టుకొను కొక్కెము, రికాబు.

Stitch, *n.* కుట్టుపని.—*vt.* కుట్టు.

Stock, *n.* చెట్టుబోదె, కుటుంబము, అంగడిలోని సరుకు, వ్యాపారపు షేరు, ప్రభుత్వమున కిచ్చిన పెట్టుబడి.—*vt.* కూడబెట్టు.—*a.* కూడబెట్టిన, అమ్మకము కొఱకుంచిన.

Stock-ade', *n.* శత్రువులనుండి రక్షణార్థము గట్టిగా కట్టిన దడి, కొట్రగడ.



Stockade.

Stock'-broker, *n.* కమీషన్ తీ కొని ఇతరులకొఱకు సరకు కొనుగోలుచేయువాడు.

Stock'ing, *n.* మేజోడు.

Stock'still', *a.* motionle కదలక మెదలక యున్న.

Stodgy (sto'ge), *a.* heavy, బరువైన, మందమైన.

Sto'ic, *n.* a severe ascetic, సుఖదుఃఖముల కతీతుడు.— stoical, సుఖదుఃఖాతీత వైరాగ్యమైన.

Stok'er, *n.* ధూమయంత్రములో వేసి నిప్పుకదల్చువాడు.

Stole, *n.* ఒక రకపు పెద్దచొక్కా

Stol'id, *a.* మిక్కిలి మొద్దు చురుకులేని, మాంద్యమైన.

Stom'ach, *n.* appetite, కడుపు, పొట్ట, అన్నకోశము, bear, endure, సహించు, కొను.

Stone, *n.* gem, kidney testicles, nut, రత్నము, మూత్రకృచ్ఛ్రము,

ణము, కాయలలోని టెంక లేక ముట్టె, పిక్క.—*vt.* రాతితో కొట్టు.

Ston'y, *a.* రాళ్లమయమైన, రాతి వంటి.

Stool, *n.* ఎత్తుపీట, మరుగుదొడ్డిలో నుండు బల్ల, మలము.

Stoop, *vi.* bend forward, ముందుకువంగు, నీచకార్యము చేయుటకు సమ్మతించు, క్రిందవ్రాలు.—*n.* ముందుకువంగుట, వంపు, గూను.

Stop, *vt.* నిలుపు, చాలించు, అడ్డగించు.—*vi.* ఆగు, నిలబడు, ఉండు.

Stop'page, *n.* నిలుచుట, అడ్డగింపు, నిలుపుట, అడ్డము.

Stor'age, *n.* place for storing, సరుకులు వేసిపెట్టుకొను స్థలము, చేర్చిపెట్టుట.

Store, *n.* కూడబెట్టినపదార్థము, సంగ్రహించిపెట్టునది, కొట్టు, గిడ్డంగి, అంగడి.—*vt.* కూడబెట్టు, సంగ్రహించిపెట్టు, నిలువచేయు.

Sto'rey, *n.* మేడయంతస్తు.

Stork, *n.* ఒకజాతి కొంగ.

Storm, *n.* violent attack, గాలివాన, తుపాను, బలమైనముట్టడి, యుద్ధము లేక సంచలనము.—*vt.* బలముతో లేక దౌర్జన్యముతో ముట్టడించు.

Storm'y, *a.* having storms, violent, తుపానుకలిగిన, తీవ్రమైన, దౌర్జన్యయుతమైన.

Sto'ry, *n.* కథ, వృత్తాంతము, చరిత్రము.—*vt.* కథగా చెప్పు.

Stout, *a.* fat, robust and strong, bold, స్థూలమైన, లావుగానున్న, లావాటి, పుష్టియు బలము గల, ధైర్యము గల.

Stove, *n.* ఇనుపకుంపటి. [పెట్టు.

Stow (స్టో), *vt.* pack, దొంతి

Strag'gle, *vi.* ఊరక తిరుగు.

Straight, *a.* తిన్నని, సరళమైన, ఇఱుకైన, సరళరేఖ.—*adv.* తిన్నగా.

Straight'en, *vt.* సరిచేయు, చక్కబఱచు, వంపుతీర్చు.

Straight'for'ward, *a.* సరళప్రవర్తనగల, న్యాయచింతగల.

Straight'way', *adv.* at once, తత్క్షణమే, వెంటనే.

Strain. *vt.* use to the utmost, సహజముకంటె మించిప్రయాసపెట్టు, ఆయాసపెట్టు.—*vi.* మితముమీరి ఆయాసపడు, శ్రమపడు, కష్టపడు.—*n.* manner, style, tune, ధోరణి, రీతి, రాగము, పాట.

Strain'ed, *a.* forced, not natural, బలవంతమైన, నిర్బంధమైన.

Strain'er, *n.* జల్లెడ, వడియగట్టు సాధనము.

Strait, *a.* narrow, strict, ఇఱుకైన, సన్నమైన. —*n.* సముద్రమార్గము, జలసంధి, ఇబ్బంది, కష్టదశ.

Strait'en, *vt.* restrict, డబ్బులేక ఇబ్బందిపెట్టు. —*vi.* ఇబ్బందిపడు.

Strand, *n.* shore, land bordering a sea, lake or river, సముద్రతీరము, గట్టు, లేక ఒడ్డు, పేనిన త్రాడులోని ఒకపురి లేక పోగు. —*vt.* ఓడను దరితట్టించు.

Strange, *a.* క్రొత్త, పరాయి, వింతయైన, అదివర కెన్నడు చూడని, అన్యదేశపు.

Stran'ger, *n.* foreigner, అన్యదేశస్థుడు, పరాయివాడు, క్రొత్త మనిషి.

Stran'gle, *vt.* గొంతుక పిసికి చంపు, గొంతుక నులుము.

Strap, *n.* narrow strip of leather, తోలువాఱు, దట్టీ.—*vt.* తోలువాఱుతో కట్టు.

Strat'agem, *n.* trick, an artifice, యుద్ధమునందు చేయు కపటోపాయము, పన్నుగడ.

Strat'egy, *n.* the science or art of war, వ్యూహరచనావిద్య, కౌశలము.

Stratum, *n.* a layer of material, పొర, అంతస్తు.

Straw, *n.* a mere trifle, ఎండుగడ్డి, గడ్డిపరక, కసవు, తృణసమా మైనది.

Stray, *vi.* wander, త్రోవదప్పి సంచరించు, తప్పుదారిపట్టు, అక్రమముగా ప్రవర్తించు.

Streak, *n.* చాఱ, రేఖ, గీత, చా —*vt.* గీతగీయు, చాఱలుగీయు.

Stream, *n.* brook, నది, ప్రవాహము, ఏఱు.—*vi.* ప్రవహించు, పాఱు.

Stream'er, *n.* గాలికెగురుచున్న నిడుపైన జెండా లేక ధ్వజము.

Street, *n.* వీథి, బాట, త్రో, బజారు.

Strength, *n.* బలము, శక్తి, దార్ఢ్యము, సత్తువ, పటుత్వము, త్రా జనసమూహము.

Strength'en, *vt.* బలపఱచు, బల కలుగజేయు.

Stren'uous, *a.* very active, full of energy, శక్తివంతమైన, పూర్ణప్రయత్నము చేసెడు.

Stress, *n.* pressure, force, strain, ఒత్తిడి, బరువు, భారము, బలము, ప్రాధాన్యము.—*vt.* lay emphasis, నొక్కిచెప్పు, ప్రధా నముగా వక్కాణించు.

Stretch, *vt.* draw out, extend, సాగదీయు, వ్యాపింపజేయు, బిగు చుటకై గట్టిగాలాగు.—*vi.* సాగు,

విస్తరించు.——*n.* extent, వైశాల్యము, విస్తీర్ణము, విశాలత.

Stretch'er, *n.* రోగులను పండబెట్టి తీసుకొనిపోవు చట్టము లేక మంచము.

Strew (స్ట్రూ or స్ట్రో), *vt.* scatter, sprinkle, చల్లు, వెదజల్లు, విత్తనములు జల్లు.

Strick'en, *a.* affected by sorrows, దుఃఖభాజనమైన, దుఃఖములతో నిండిన.

Strict, *a.* ఖచ్చితమైన, ఖండితమైన, కఠినమైన.

Stric'ture, *n.* critical remark, తీవ్రమైన విమర్శ, నింద, ఆక్షేపణ.

Stride, *vi.* పొడుగుగా అంగలు వేసి నడచు.—*n.* అంగ.

Strident (stri'dent), *a.* harsh-sounding, shrill, కఠినస్వరము గల, కఠోరమైన.

Strife, *n.* జగడము, యుద్ధము.

Strike, *vt.* hit, కొట్టు, దెబ్బవేయు, శబ్దముచేయు, అచ్చువేయు, కనుగొను, ప్రారంభించు, సమ్మెకట్టు. -*vi.* తగులు, తాకు, తట్టుకొను. -*n.* సమ్మె, కట్టుబాటు.

Strik'ing, *a.* attracting attention, ఆకర్షణచేసెడు, ఆకర్షణీయమైన, ప్రధానముగా గోచరించెడి.

String, *n.* దారము, సన్నని త్రాడు, తీగ, దండ, విల్లుయొక్క నారి. —*vt.* extend, stretch, దారముపూర్చు, దారమునకు గ్రుచ్చు, విస్తరించు.

Strin'gent, *a.* strict, severe, కఠినమైన, ఖచ్చితమైన, నిర్మొగమాటమైన.

Strip, *n.* చెట్టుయొక్క పై బెరడు, పేలిక, బద్ద, ముక్క.—*vt.* బెరడు తీయు, వివస్త్రి నొనరించు, రిక్తుని లేక శూన్యునిగా చేయు.

Stripe, *n.* పొడుగుచాఱ, నిలువుగీర, కొరడాదెబ్బ, వాత.

Strive. *vi.* try hard, work hard, కష్టపడి ప్రయత్నించు, శ్రమపడు, కష్టపడు, పోరాడు, జగడమాడు.

Stroke, *n.* blow, దెబ్బ, కొట్టు, పెట్టు, ముద్దుచేత బుజ్జగించుట, దెబ్బ కొట్టినందువలన కలిగిన శబ్దము.

Stroll, *n.* leisurely walk, విహారము, షికారు.—*vi.* విహరించు.

Strong, *a.* powerful, deep, vehement, బలమైన, శక్తిగల, సత్తువగల, దృఢమైన, తీక్ష్ణమైన, గాఢమైన.

Strong'hold', *n.* safe place, కోట, దుర్గము, స్థానబలిమి.

Strop, *n.* కత్తినూరెడుపట్టు, పదును పెట్టెడు తోలుపట్ట.

Struc'ture, *n.* కట్టడము, కట్టిన లక్షణము.

Strug'gle, *vi.* try hard, work hard against difficulties, కష్టపడు, కష్టపడి ప్రయత్నించు, తన్నుకులాడు, కొట్లాడు, పోరాడు.

Strut, *vi.* అతిగర్వము కనపడునట్లు నడచు.—*n.* గర్వమైననడక, విఱుగబాటుతనము.

Stub, *n.* the stump of a tree, చెట్టుమొద్దు, చెట్టు మొందలు.

Stub'born, *a.* హఠముగల, మొండిపట్టుగల. [లావు, పొడుగు కల.

Stub'by, *a.* short and thick,

Stud, *n.* a nail-head, knob, గుబ్బమేకు, చొక్కాయకు పెట్టుకొను గుండీ. —*vt.* పతకములో బిగించు, అమర్చు.

Stu'dent, *n.* విద్యార్థి, శిష్యుడు.

Stud'ied, *a.* carefully planned, ఉద్దేశపూర్వకమైన.

Stu'dio, *n.* చిత్రశాల, చిత్రములు వ్రాయు స్థలము.

Stu'dious, *a.* fond of study, చదువునందాసక్తిగల.

Study, *n.* చదువుట, పరిశోధనము, అనుభవము. —*vt.* పఠించు, చదువు, ఆలోచించు, శోధించు.

Stuff, *n.* material, trash, సారము, సామగ్రి, వస్తువు, పదార్థము, పనికిరానిది. —*vt.* fill, నింపు, కూరు, క్రుక్కు.—*vi.* మిక్కుటముగా తిను.

Stum'ble, *vi.* walk unsteadily, తట్టుకొని నడచు, తప్పుచేయు, తడబాటుపడు. —*n.* తడబాటు, తట్టుకొనుట, తూలుట.

Stum'bling-block', *n.* obstacle, అడ్డంకి, తట్టుకొనిపడునట్లు చేయునది. [మిగిలిన మొదలు.

Stump, *n.* చెట్టుకొట్టినపిదప [illegible]

Stun, *vt.* make senseless, bewilder, ఆశ్చర్యపఱచు, నిర్ఘాంతపోవునట్లు చేయు. —*vi.* నిర్ఘాంతపడు, ఆశ్చర్యపడు.

Stunt, *n.* feat, performance, ఒకానొక విచిత్రచర్య. —*a.* [illegible] పాటిన, చక్కగా పెరుగని, వృద్ధిలేని.

Stu'pe-fac'tion, *n.* మూర్ఛ, [illegible]

Stu-pen'dous, *a.* astonishing, అత్యద్భుతకరమైన.

Stu'pid, *n.* మందబుద్ధి, తెలివిమాలినవాడు. —*a.* మందబుద్ధిగల, తెలివిమాలిన.

Stu'por, *n.* మైకము, మత్తు, మూర్ఛ.

Stur'dy, *a.* బలిష్ఠమైన.

Stut'ter, *n.* నత్తి.

Style, *n.* శైలి, రీతి, విధము, ఫక్కి, గంటము.—*vt.* పేరుపెట్టు, పిలుచు.

Sua'sive, *a.* సమ్మతింపజేసెడు.

Suave (స్వేవ్ or స్వావ్), *a.* రమ్యమైన, మనోజ్ఞమైన, సరసమైన.

Suavity (స్వావిటి), *n.* రమ్యత.

Sub-due', *vt.* conquer, జయించు, లోబఱచుకొను.

Sub'ject, *n.* ఒక ప్రభుత్వమునకు లోబడినవాడు, కాపు, కథావిషయము, వాక్యమునందలి కర్త.—*a.* లోబడిన, అధీనమైన, వశమైన.

Sub'jec'tion, *n.* conquering, జయము, స్వాధీనము.

Sub'jec'tive, *a.* existing in the mind, మనస్సులోనుండిన.

Sub'jugate, *vt.* subdue, conquer, లోబఱచుకొను, జయించు.

Sub'limate, *vt.* purify, refine, పవిత్రముచేయు, బాగుపఱచు, పరిశుభ్రపఱచు.

Sub-lime', *a.* lofty, noble, ఉదాత్తమైన, గంభీరమైన, గొప్పదైన.

Sub'ma-rine', *n.* నీటియడుగున [పోవు పడవ.

Sub-merge', *vt.* put under water, నీటియడుగున ముంచు.—*vi.* మునుగు.

Sub-mer'sion, *n.* మునుగుట.

Sub-mit', *vt.* & *vi.* yield, దాఖలుచేయు, లొంగు, లోబడు.

Sub-or'dinate, *a.* క్రింది, తక్కువైన.—*n.* క్రిందియుద్యోగి.

Suborn', *vt.* తప్పు సాక్ష్యము చెప్పించు, తప్పు సాక్ష్యములను సంపాదించు.

Sub-scribe, *vt.* కాగితము అడుగు భాగమున వ్రాయు లేక సంతకము చేయు, చేవ్రాలుచేయు, ఒకానొక అభిప్రాయముతో ఏకీభవించు, అంగీకరించు.

Sub-scrip'tion, *n.* చందా.

Sub'sequent, *a.* పిమ్మటి, తరువాతి, అనంతరపు, వెనుకటి.

Sub-serve', *vi.* assist, help, సహాయపడు, ఒదవు.

Sub-serv'ience, *n.* tame, submission, లోబడిపోవుట, దాసోహమ్మనుట.

Sub-side', *vi.* అణగు, తగ్గిపోవు, తీసిపోవు, శాంతించు.

Sub-sid'iary, *a.* auxiliary, సహాయకారియైన, సహాయపడెడు.—*n.* aid, assistant, సహాయి.

Sub'sidize, *vt.* help or assist with a contribution of money, డబ్బు ఖర్చు పెట్టి సహాయముచేయు.

Sub'sidy, *n.* ద్రవ్యసహాయము.

Sub-sist'ence, *n.* livelihood, జీవనోపాధి, జీవనము.

Sub'stance, *n.* material, estate, ద్రవ్యము, పదార్థము, సారాంశము, సామగ్రి, వాస్తవమైనది, ఆస్తి.

Sub-stan'tial, *a.* real, బలమైన, వాస్తవమైన, గట్టి, దృఢమైన, ధనము గల.

Sub-stan'tiate, *vt.* prove, establish by evidence, దృఢపఱచు, నిజము నిరూపించు, రూఢి పఱచు.

Sub-stantive, *n.* a noun, నామవాచకము.—*a.* real, actual, నిజమైన, దృఢమైన.

Sub'stitute, *vt.* బదులుపెట్టు, బదులుగా ఉపయోగించు.—*n.* ఒక దానికి బదులుగా ఉపయోగించు మనిషి లేక వస్తువు.

Sub-stra'tum, *n.* పొర, క్రిందిభాగము, అడుగుభాగము.

Sub'terfuge, *n.* trick, excuse, తప్పించుకొనుటకు సాకు, లేక పన్నుగడ, మిష, నెపము, మోసము.

Sub'ter-ra'nean, *a.* underground, భూమిలోపలి; భూమిక్రింది.

Sub'tle, *a.* thin, delicate, cunning, మృదువైన, అతిసూక్ష్మమైన, సూక్ష్మబుద్ధిగల, కపటియైన.

Sub-tract, *vt.* తగ్గించు, తీసివేయు, వ్యవకలనముచేయు.

Sub'urb, *n.* outlying district, పొలిమేరనుండు ప్రదేశము, పట్టణములో చేరిన పేట, ఉపనగరము.

Sub-ver'sive, *a.* tending to overthrow, destructive, వినాశహేతువైన, కూలద్రోసెడు.

Sub-vert', *vt.* overthrow, destroy, కూలద్రోయు, చేయు.

Sub-way, *n.* undergr passage, సొరంగము.

Suc-ceed, *vi.* do well, ha success, జయముపొందు, యొకని స్థానమునకు వచ్చు, సనమునకు వచ్చు, సాధించు.

Suc-cess, *n.* జయము, కార్యసిద్ధి.

Suc-ces-sion, *n.* తరువాత, వెనుక వచ్చు ఉత్తరాధికార క్రమము, పరంపర.

Suc-ces'sive, *a.* వరుసగా వచ్చు వరుస క్రమమైన.

Suc-cinct, *a.* concise, brie సంగ్రహమైన, సంక్షేపకరమై

Suc-cour, *n.* help, aid, స యము. [ద్రవముగ

Suc'culent, *a.* juicy, రసముగ

Suc-cumb', *vi.* give way, yiel die, లోబడు, ఓడిపోవు, చనిపో

Such, *a.* అట్టి, అటువంటి.

Suck, *vt.* drink, పీల్చు, త్రా

Suc'kle, *vt.* పాలిచ్చు, పాలుకు

Suck'ling, *n.* very young animal, చిన్నబిడ్డ, చిన్నజంతువు.

Sud'den, *a.* హఠాత్తుఅయిన, అ స్మికముగా జరిగిన.

Sue (స్యూ), *vt.* వ్యాజ్యముచేయు, దావావేయు, కోరు, ప్రార్థించు, వేడుకొను.

Suf'fer, *vt.* allow, permit, భరించు, బాధపడు, అనుభవించు, అనుమతించు, ఒప్పుకొను.

Suf'ferance, *n.* permission, అంగీకారము, అనుమతి.

Suf'fering, *n.* pain, బాధ.

Suf-fice', *vi.* చాలు, సరిపోవు.

Suffi'cient, *a.* enough, సరిపడునంత, చాలినంత.—*n.* sufficiency, సరిపోవుట, చాలుట.

Suf'fix, *n.* అంత్యప్రత్యయము, చివర చేర్చునది.

Suf'foca'tion, *n.* choking, ఊపిరాడకుండుట, ఉక్కిరి బిక్కిరగుట.

Suf'frage, *n.* vote, ఓటు, హక్కు, సమ్మతి, అభిప్రాయము.

Suf-fuse', *vt.* overspread, నింపు, నిండించు.

Sug'ar, *n.* చక్కెర.

Sug'ar-cane, *n.* చెఱకుగడ.

Sug-gest', *vt.* సలహాయిచ్చు, సూచించు, జాడచూపు. —*n.* suggestion, ఆలోచన, సూచన, సలహా.

Su'icide, *n.* ఆత్మహత్య.

Suit (స్యూట్), *n.* దావా, వ్యాజ్యము, దుస్తులు.—*vi.&vt.* చక్కగా సరిపోవు, తగు, తృప్తిపఱచు.

Suit'able, *a.* fitting, సరిపడిన.

Suit'case, *n.* ప్రయాణమునకు ఉపయోగపడుచిన్నపెట్టె, సూటుకేసు.

Suite, *n.* retinue, series, పరిచరులు, పరివారము, వరుస, పంక్తి.

Suit'or, *n.* man courting a woman, ఒకస్త్రీని తనను పెండ్లాడుమని కోరువాడు, దావా నడిపించువాడు.

Sulk'y, *a.* sullen, చిరచిరలాడెడు, కోపముగానున్న.—*n.* sulk.

Sul'ly, *vt.* మఱకచేయు, మాపు.

Sul'phur, *n.* గంధకము.

Sul'try, *a.* hot, ఉక్కబోసెడి, ఉష్ణముగానున్న.

Sum, *n.* మొత్తము, వెరసి.—*vt.* మొత్తముచేయు, కూర్చు.

Sum'mary, *a.* brief statement, సంగ్రహము.—*a.* సంగ్రహమైన, సంక్షేపమైన, టూకీగా చెప్పిన.

Sum'mer, *n.* వేసవి, గ్రీష్మము.

Sum'mit, *n.* శిఖరము, శృంగము, కొన.

Sum'mon, *vt.* call, send for, పిలిపించు, పిలు.

Sum'mons, *n.* order to appear at a certain place, హాజరగుటకు తాఖీదు, నోటీసు.

Sump'tuous, *a.* costly, విలువైన, పరిపూర్ణమైన.

Sun, *n.* సూర్యుడు, ఎండ.

Sun'beam', *n.* సూర్యకిరణము.

Sun'dry, *a.* various, several, వివిధమైన, అనేకరకములైన.

Sunk-en, *a.* fallen in, మునిగిపోయిన, గుంటలుపడిన.

Sun'lit', *a.* lighted by the sun, సూర్యకిరణములచే ప్రకాశింపజేయబడిన.

Sun'rise', *n.* సూర్యోదయము.

Sun'set, *n.* సూర్యాస్తమయము.

Sun'shine', *n.* సూర్యకాంతి.

Sun'spot, *n.* సూర్యగోళములో కనిపించెడి మచ్చ.

Sun'stroke', *n.* ఎండదెబ్బ, వడ.

Sup, *vt.* sip, పీల్చు, చప్పరించు, రాత్రిభోజనముచేయు.

Su-perb', *a.* grand, దివ్యమైన, మహనీయమైన.

Su'per-cil'ious, *a.* haught, అహంకారముగల, గర్వముగల.

Su'per-fi'cial, *a.* shallow, not thorough, పైపైని, బాహ్యమైన, సారములేని, లోతులేని.

Su'perfine, *a.* మిక్కిలి మేలైన.

Su-per'fluous, *a.* needless, more than is needed, అనవసరమైన, అత్యధికమైన.

Su'per-hu'man, *a.* మనుష్యశక్తికి మించిన, మానవాతీతమైన.

Su'perin-tend', *vt.* పైవిచారణ చేయు, అజమాయిషీచేయు.

Su-pe'rior, *a.* excellent, above the average, శ్రేష్ఠమైన, మేలైన. —*n.* పై అధికారి.

Su-per'nal, *a.* heavenly, divine, స్వర్గసంబంధమైన, దైవాంశసంభూతమైన.

Su'per-nat'ural, *a.* ప్రకృతిబాహ్యమైన, సహజాతీతమైన.

Su'per-nu'merary, *a.* extra, more than the usual or necessary number, అవసరమైన సంఖ్యకంటె మించిన.

Su'per sede', *vt.* take the place of, replace, రద్దుచేయు, కొట్టివేయు, మార్పుచేయు.

Su'per-sti'tion, *n.* మూఢనమ్మకము.

Su'per-vise', *vt.* over-see, తనిఖీచేయు, అజమాయిషీచేయు.

Su-pine', *a.* lazy, inactive, మందమైన, వెల్లకిలపడుకొన్న, సోమరియైన.

Sup'per, *n.* రాత్రిభోజనము.

Sup-plant', *vt.* take the place, ఒకదాని స్థానము ఆక్రమించు, ఉన్నదానిని మార్చు.

Sup'ple, *a.* bending easily, సులభముగా వంగెడు, మెత్తని, మృదువైన.

Sup'plement, *n.* అదనముగా చేర్చబడినది. —*vt.* అదనముగాచేర్చు, కలుపు.

Sup'pliant, } *a.* వేడుకొనెడు,
Sup'plicant, } బ్రతిమాలుకొనెడు.

—*n.* వేడుకొనువాడు, ప్రతిమాలుకొనెడువాడు.

Sup'pli-ca'tion, *n.* ప్రార్థన, కోరిక.

Sup-ply', *vt.* సరఫరాచేయు, లోపమును పూరించు, ఇచ్చు. —*n.* సరఫరాచేయుట.

Sup-port', *n.* ఆధారము, సహాయము, ఉపాధి, ఆశ్రయము. —*vt.* పోషించు, భరించు, సహాయపడు.

Sup-pose', *vt.* ఊహించు, అనుకొను.

Sup-press, *vt.* repress, అణచివేయు, పైకిరానీయకుండచేయు.

Su-prem'acy, *n.* supreme authority, సర్వాధికారము, ఆధిక్యత.

Su-preme', *a.* సర్వోత్కృష్టమైన, శ్రేష్ఠమైన.

Su-preme'-being, *n.* God, భగవంతుడు, దైవము.

Su-preme'-court, *n.* highest court of justice, ఉన్నతోన్నత న్యాయస్థానము.

Sur-charge', *vt.* అదనపుపన్నువేయు. —*n.* అదనపుపన్ను.

Sure, *a.* positive, నిశ్చయమైన, నమ్మకముగల.

Sure'ty, *n.* security against loss, certainty, జామీను, నిస్సందేహత్వము.

Surf, *n.* ఒడ్డున విరిగెడు సముద్రపు [అల.

Sur'face, *n.* ఉపరిభాగము, ఉపరితలము.

Sur'feit, *n.* too much, excess, మిక్కుటము. —*vt.* మిక్కుటముగా లేక అధికముగా పెట్టు.

Surge, *vi.* rise and fall, అలవలె కదలు, పైకి క్రిందికి కదలు. —*n.* పెద్ద అల, తరంగము.

Sur'geon, *n.* శస్త్రవైద్యుడు.

Sur'gery, *n.* శస్త్రశాస్త్రము.

Sur'ly, *a.* ill-tempered. rude, ముక్కోపియైన, చిరచిరలాడెడు.

Sur-mise', *n.* guess, ఊహ, భావన. —*vt.* suppose, imagine, ఊహించు, భావించు.

Sur-mount', *vi.* rise above, పైకిలేచు, ఎక్కు, ఆపదలనుండి పైకి లేచు.

Sur'name, *n.* ఇంటిపేరు.

Sur-pass', *vt.* exceed, అతిశయించు, మించు.

Sur'plus, *n.* మిగులు, మిగత, శేషము, మిక్కుటమైనది.

Sur-prise', *n.* ఆశ్చర్యము. —*vt.* ఆశ్చర్యపరచు.

Sur-ren'der, *n.* లొంగిపోవుట, ఓడిపోవుట, దాసోహమ్మనుట. —*vi.* దాసోహమ్మను, లొంగిపోవు.

Sur'rep-ti'tious, *a.* stealthy, secret, రహస్యమైన, నీచమైన, దురాలోచనగల.

Sur-round, *vt.* చుట్టుముట్టు, ముట్టడి చేయు.

Sur-round'ings, *n.* ఇరుగుపొరుగు ప్రదేశము, పరిసరప్రదేశము, పరిసరములు.

Sur-veil'lance, *n.* కావలి, కాపు.

Sur-vey' (సర్వే), *vt.* పరిశోధించు, అవలోకించు, పరికించు, భూమిని కొలుచు.—*n.* నేలకొలత.

Sur-viv'al, *n.* చావును తప్పించుకొనుట.

Sur-vive', *vt.* ఒకని అనంతరము జీవించు.—*vi.* చావక మిగిలియుండు.

Sus-cep'tible, *a.* very sensitive, సున్నితమైన, సులభముగా మారిపోయెడు.

Sus-pect, *vt.* అనుమానించు, సందేహించు.—*n.* అనుమానాస్పదుడు.

Sus-pend', *vt.* stop for a while, కొంతకాలము నిలిపివేయు, వ్రేలాడగట్టు.—*vi.* keep undecided, వ్రేలాడు, అనిశ్చితముగానుండు.

Sus-pense', *n.* condition of being uncertain, anxiety, సందేహము, అనిశ్చయము, ఆందోళన.

Sus-pi'cion, *n.* అనుమానము, శంక, సంశయము, అపనమ్మకము.

Sus-tain', *vt.* hold up, support, మోయు, భరించు, సహాయపడు, సహించు, ఓర్చు, అనుభవించు,

Sus'tenance, *n.* food, support, ఆహారము, ఆధారము.

Su'zerain, *n.* feudal lord, ప్రభు పై అధికారి.

Swab, *n.* ఓడ తుడుచు వస్త్రము,

Swag'ger, *vi.* డంబములాడు, బడాయికొట్టు, ఊగులాడుచు నడచు.—*n.* డంబములాడువాడు.

Swal'low, *vt.* మింగు, కబళించు.—*n.* ఒకానొక పక్షి.

Swamp, *n.* marsh, చిత్తడి —*vt.* బురదలో దించు.

Swan, *n.* హంస.

Swan-song, *n.* a person's las piece of work, జీవితాంతము చేసిన ఆఖరుపని.

Swarm, *n.* mass of insects, క్రిమికీటకముల పుట్ట.—*vi.* పుట్టగా గుమిగూడు. [వెనుకకు ఊగు

Sway, *n.* అధికారము.—*vi.* ముందుకు

Swear, *vt.* ఒట్టుపెట్టుకొను, ప్రమాణము చేయు, తిట్టు.

Sweat, *n.* చెమట.—*vt.* చెమర్చు

Sweep, *vt.* నేల ఊడ్చు, చిమ్ము తుడుచు.—*vi.* వేగముతో పోవు ఊడ్చుకొనిపోవు.—*n.* range ఊడ్చుట, విస్తీర్ణము, విరివి.

Sweet, *a.* తియ్యని, మధుర మనోహరమైన.—*n.* తీపి మిఠాయి.

Sweet'heart', *n.* ప్రేమించినది, ప్రేయసి, ప్రియుడు.

Sweet'potato', *n.* చిరుగడదుంప.

Swell, *vi.* grow bigger, పొంగు, ఉబ్బు, పెద్దదగు, వాచు, ఉప్పొంగు, అలలుగా లేచు.—*n.* swelling, ఉబ్బు, వాపు, పెంపు, అల.

Swel'ter, *n.* ఉష్ణాధిక్యము, ఉమ్మదము. —*vi.* ఉష్ణాధిక్యముచేత సొమ్మసిల్లు.

Swerve, *vi.* turn aside, deviate, మార్గమునుండితప్పు, చెదరు, చలించు.—*n.* చలించుట.

Swift, *a.* moving very fast, quick, వేగముగల, వడిగల.—*n.* ఒకజాతి వానకోవెల.

Swim, *vi.* ఈతయీదు, నీటిలో తేలు. —*n.* ఈదుట, ఈత.

Swin'dle, *vt.* cheat, defraud, మోసపుచ్చు, వంచించు, మోసగించి ధనమును గుంజుకొను. —*n.* మోసము, వంచన.

Swine, *n.* పంది, పందులు.

Swing, *vi.* move to and fro, ఊగు, ఆడు, అల్లాడు.—*n.* ఊపు, ఊగుట, త్రాటి ఉయ్యెల.

Swirl, *n.* నీటిసుడి.—*vi.* సుడివలె తిరుగు.

Switch, *n.* పేము, చువ్వ, చువ్వతో కొట్టుట.—*vt.* whip, strike, కొరడాతో కొట్టు, బాదు.

Swoon, *vi.* faint, మూర్ఛిల్లు.—*n.* మూర్ఛ.

Swoop, *vi.* come down with a rush, అకస్మాత్తుగా పైబడి తన్నుకొనిపోవు. —*n.* తటాలున తన్నుకొని పైకెగురుట.

Sword (సోర్డ్), *n.* కత్తి, కటారు, ఖడ్గము, ఆయుధము.

Sworn, *a.* ప్రమాణముచేసిన.

Syc'ophant, *n.* selfish flatterer, స్వలాభముకొఱకు ఊరక స్తుతించువాడు.

Syl'lable, *n.* ఉచ్చారణయోగ్యమగు అక్షరము.

Syl'labus, *n.* పఠించుటకు విషయ సంగ్రహము, చదువవలసిన పాఠశాల కార్యక్రమణిక.

Sym'bol, *n.* గుర్తు, సంకేతము.

Sym'bolize, *vt.* stand for, represent, చిహ్నములద్వారా తెలియజేయు, ప్రాతినిధ్యము వహించు.

Sym'pathize, *vt.* సానుభూతిచూపు, కనికరించు.

Sym'pathy, *n.* కనికరము, సానుభూతి.

Sym'phony, *n.* harmony of sounds or colours, స్వరము లేక వర్ణసమ్మేళనము.

Sym-po'sium, *n.* ఒకానొక విషయమును గురించి అనేకప్రముఖులిచ్చిన అభిప్రాయములు.

Symp'tom, *n.* లక్షణము, చిహ్నము.

Syn'chronize, *vt.* occur in the same time, ఏక కాలమందుజరుగు.

Syn'dicate, *n.* సంస్థ, సభ, అధికారులసభ.

Syn'onym, *n.* పర్యాయపదము, అదేఅర్థమిచ్చు మాఱుపదము.

Syn'tax, *n.* sentence-structure, వ్యాకరణములో వాక్యలక్షణము.

Syn'thesis, *n.* combination of several parts into a whole, వివిధభాగములు కలిపి ఒకటిగా చేయుట, కలుపుట.

Syr'inge, *n.* పిచికారు.

Syr'up, *n.* షర్బతు.

Sys'tem, *n.* క్రమపద్ధతి.

Sys'tem-at'ically, *adv.* with system, క్రమపద్ధతితో, క్రమముగా.

T

Tab'by, *n.* female cat, ఆడపిల్లి.

Tab'ernacle, *n.* tent, place of worship, డేరా, గుడారము, దేవాలయము.

Ta'ble, *n.* మేజా, బల్ల, జాబితా, వరుసక్రమము.

Tableau, *n.* picture, striking scene, నాటకము, అద్భుతమైన దృశ్యము.

Ta'ble-cloth (ta'bl-kloth), *n.* బల్లమీద పఱచెడు గుడ్డ.

Ta'ble-land', *n.* high plain, ఉన్నతసమ, సమమైన భూమి గల ప్రదేశము.

Ta'blespoon, *n.* పెద్ద చెంచా.

Tab'let, *n.* మందుమాత్ర, బిళ్ళ, వ్రాయుటకు చిన్నపలక, చిన్న పలకరాయి.

Ta'bleware, *n.* భోజనసమయమందు ఉపయోగించెడి గిన్నెలు, గరిటెలు మొదలగు సామాను.

Tabloid (tab'loid), *n.* మందుబిళ్ళ, చిన్న సైజు వస్తువు.

Ta-boo', }
Ta'bu, } *a.* forbidden, నిషేధింపబడిన, వెలివేయబడిన. —*vt.* నిషేధించు, వెలివేయు. —*n.* వెలి, నిషేధము.

Ta'bor, *n.* చిన్నడోలు.

Tab'ulate, *vt.* arrange (facts and figures) in table or list, పట్టీ తయారుచేయు, వరుసగా పట్టీ వ్రాయు.

Tab'u-la'tion, *n.* పట్టీలు తయారు చేయుట.

Tac'it, *a.* silent, implied or understood, మౌనమైన, ఊహ్యమైన, భావింపబడిన, మౌనమ తెలియదగిన.

Tac'iturn, *a.* not fond of talking, reticent, మౌనముద్రగల, మితభాషియైన, మాటలాడుటకాసక్తిలేని.

Tack (tak), *n.* a pin.—*vt.* fasten, అంటించు, తగిలించు, జంటచేయు.

Tac'kle, *n.* పడవత్రాళ్ళు మొదలగు సామగ్రి, ఆటసామగ్రి. —*vt.* try to deal with, కఠినమైన పనిని ప్రారంభించు, ఒకనిని స్వాధీనములోనికి తీసుకొనివచ్చు.

Tact (takt), *n.* ability to say and do the right thing, ఉపాయము, నేర్పు, చాతుర్యము.

Tact'ful, *a.* నేర్పుగల, ఉపాయముగల.

Tac ti'cian, *n.* person skilled or trained in tactics, నేర్పరి, గడుసువాడు, చతురుడు.

Tac-tics, *n.* (యుద్ధములో) వ్యూహరచనాదివిద్య, ఉపాయము, యుక్తి.

Tad'pole', *n.* అప్పుడే పుట్టిన కప్పపిల్ల.

Tag, *n.* label, a small hanging piece, వ్రేలగట్టిన చిన్నవస్తువు, నాడులకొనయందుగలదారము.-*vt.* చేర్చు, కుట్టు.

Tail, *n.* తోక, కొన, వెనుకటి భాగము.

Tai'lor, *n.* కుట్టుపనివాడు, దర్జీ.

Taint, *n.* stain or spot, trace of decay, corruption or disgrace, కళంకము, క్రుళ్లు, అపకీర్తి. —*vt.* కళంకముచేయు, మలినముచేయు, భ్రష్టుచేయు.

Take, *vt.* తీసికొను, పిలుచుకొనిపోవు, పుచ్చుకొను, గ్రహించు. Take effect = ఫలించు. Take to heart = నొచ్చుకొను. Take heart = ధైర్యము తెచ్చుకొను. Take to flight = పారిపోవు. Take place = happen, సంభవించు.

Tak'ing, *a.* మనోహరమైన, మనస్సునాకర్షించెడు.—*a.* పట్టుకొనుట.

Tale, *n.* కథ, వృత్తాంతము, కొండెము.

Tale'bear'er, *n.* కొండెములుచెప్పువాడు.

Tal'ent, *n.* ability, ప్రతిభ, ప్రజ్ఞ, సామర్థ్యము.

Tal'ented, *a.* సామర్థ్యముగల, ప్రతిభగల.

Tal'isman, *n.* తాయెత్తు, రక్ష.

Talk, *vt.* & *vi.* పలుకు, మాటాడు, సంభాషించు.—*n.* సంభాషణ, మాటలాడుట.

Talk'ative, *a.* fond of talking, అధికప్రసంగియైన, అధికముగా మాటాడెడు, వదరుబోతైన.

Tall, *a.* పొడుగైన, పొడుగాటి.

Tallyho (taliho'), *n.* coach drawn by four horses, నాలుగు గుఱ్ఱముల సార్టు.

Tam'arind, *n.* చింతపండు, చింతచెట్టు.

Tame, *a.* పెంపుడు.—*vt.* పెంచు, మచ్చిక పఱచు.

Tamper, *vt.* meddle, జోలికిపోవు, మార్చు, భంగపఱచు.

Tan, *n.* చితకగొట్టబడిన సిందూరము మొదలగు కొన్ని చెట్ల పట్ట, కమలినరంగు.—*vt.* (తోళ్లను) పదును చేయు. [రేఖ.

Tan'gent, *a.* తాకు.—*n.* స్పర్శ

Tan'gible, *a.* real, actual, తాకదగిన, నిజమైన, స్పష్టమైన.

Tan'gle, *n.* confused mass, చిక్కు.—*vt.* వలలో చిక్కించుకొను.

Tank, *n.* a small self-moving steel-fort used to attack in war, చెఱువు, జలాశయము, గుంట, యుద్ధములలో శత్రువుల నెదుర్కొనెడి ఒక విధమైన ఉక్కుబండి.

Tank'er, *n.* చమురు మొదలగు పదార్థములను తీసుకొనివచ్చుటకు తొట్లుగల ఓడ.

Tan'ner, *n.* చర్మములను (తోళ్లను) బాగుచేయువాడు.

Tan'nery, *n.* చర్మములు బాగుచేసెడి స్థలము.

Tan'talize, *vt.* torment or tease by holding out hopes that one repeatedly disappoints, ఆశపుట్టించి తృప్తి చేయక హింసించు.

Tan'ta-mount', *a.* equivalent, సమానమైన, తుల్యమైన.

Tap, *vt.* strike lightly, మెల్లగా తట్టు. —*n.* చిన్నదెబ్బ, మంచినీ కుళాయి.

Tape, *n.* నాడా, నవారు.

Ta'per, *n.* చిన్న మైనపువత్తి.

Tap'estry, *n.* ఆలంకారముకొఱకు వ్రేలాడగట్టు పట్టు జలతారు మొదలగు వానితో చేసిన అల్లికపని.

Tape'worm', *n.* ఒకవిధమైన ఏలిక పాము.

Tapioca (tapio'ka), *n.* పెండలమువంటి ఒకవిధమైనదుంప.

Tar, *n.* తారు, కీలు. —*vt.* కీలు పూయు.

Tar'dily, *adv.* slowly, మెల్లగా, నెమ్మదిగా.

Tar'diness, *n.* slowness, మాంద్యము, నెమ్మది.

Tar'dy, *a.* నెమ్మదైన, మందములో కూడిన.

Tar'get, *n.* shield, డాలు, తుపాకి గుఱి పెట్టుటకు పెట్టిన గుర్తు.

Tar'iff, *n.* duty, ఎగుమతి దిగుమతి సరుకుల కియ్యవలసిన సుంకము, తీరువ.

Tarn, *n.* పర్వతములలోనుండు ఒక చిన్నగుంట లేక కోనేరు.

Tar'nish, *vt.* lose the lustre or brightness, కాంతిని పోగొ

ట్టు. —*n.* కాంతిని మెఱుగును పోగొట్టుట.

Tar-pau'lin, *n.* కీలుపూసిన కిత్తనారుగుడ్డ, కీలుగుడ్డ, తారుగుడ్డ, (వర్షమునకు తడువకుండ సరకుల మీద కప్పెడి తారుగుడ్డ).

Tar'ry (టారీ), *a.* తారువంటి, తారుతోకూడిన. —*vi.* నిలబడు, ఉండు, కాచుకొను.

Tart, *a.* పుల్లని, చుఱుకుమనెడి, వాడియైన.

Task, *n.* piece of work, పని, కార్యము, పాఠము.—*vi.* Take to task, చీవాట్లుపెట్టు, మందలించు, శిక్షించు.

Task'mas'ter, *n.* ఇతరులకు పనులు కల్పించెడువాడు, ఇతరులచే పనులు చేయించెడువాడు, అధికారి.

Tas'sel, *n.* తెరలు తలగడలు మొదలగువాని మూలలను వ్రేలగట్టుకుచ్చు.

Taste, *n.* రుచి, చవి, రసము, కొద్ది అనుభవము. —*vt.* రుచిచూచు, అనుభవించు.—*vi.* రుచిచూచు.

Taste'less, *a.* రుచిలేని.

Tast'y, *a.* రుచికరమైన, రుచి కింపైన.

Tat'ter, *n.* torn piece, a rag, చినిగి వ్రేలాడుగుడ్డ.

Tat'tered, *a.* చినిగిన.

Tat'tle, *vi.* talk foolishly, gossip, వదరు, ప్రేలు, అపకతవకగా మాటాడు.

Tat-too', *n.* a military display, సైనికులు తమ స్థలములకు పోవుటకు గుఱుతు వాద్యము, శరీరముపై పొడుచుకొను పచ్చబొట్లు.—*vt.* పచ్చబొట్లు పొడుచు.

Taunt, *vt.* jeer at, mock, దెప్పు, ఎత్తిపొడుచు, హేళనచేయు.—*n.* ఎత్తిపొడుపు, దెప్పు, నింద.

Taut, *a.* tightly drawn, tense, బిగువుగానున్న, బిగించిన.

Tav'ern, *n.* place where alcoholic drinks are sold and drunk, inn, సారాయి అంగడి, పూటకూళ్లయిల్లు.

Taw'dry, *a.* gaudy, showy, డాంబికమైన.

Taw'ny, *a.* brownish yellow, గోధుమరంగుగల.

Tax, *n.* పన్ను, సుంకము, రాజస్వము, కప్పము, బరువైనపని, భారము. —*vt.* పన్నువేయు, బరువుమోపు, మోపైన పనియిచ్చు.

Tax-a'tion, *n.* పన్నువిధించుట.

Taxi, Taxicab, } (taks'e), *n.* బాడుగకు తోలెడు మోటారుబండి.

Tax'ing, *a.* కఠినమైన, భారమైన.

Tax-payer (taks'paer), *n.* పన్నులు కట్టువాడు.

Tea, *n.* తేయాకు, తేయాకునీళ్లు.

Teach, *vt.* బోధించు, ఉపదేశించు, చదువుచెప్పు.

Teach'er, *n.* గురువు, ఉపాధ్యాయుడు.

Teach'ing, *n.* చదువుచెప్పుట, చదివినది, బోధించినది.

Tea-cup (te'kup), *n.* తేనీరు త్రాగు గిన్నె.

Teak, *n.* టేకుచెట్టు లేక కఱ్ఱ.

Teal, *n.* small fresh water duck, అడవిబాతు, బుడ్డకోడి.

Team, *n.* number of people working together, కొందఱు కలసి పనిచేసెడు జట్టు, గుఱ్ఱములు లేక ఎద్దులజత.—*vi.* జట్టుగా చేరు, జతకూడు లేక చేరు.

Team-work (tem'work), *n.* జట్టుగాకలసి పనిచేయుట.

Tea'pot, *n.* తేనీరు పోసెడి కుండ లేక చట్టి.

Tea'poy, *n.* చిన్న మేజా.

Tear (టేర్), *vt.* pull a part by force, చించు, చింపు.—*vi.* చిరుగు, చినుగు.—*n.* చింకి, కన్నీటి చుక్క.

Tear'ful, *a.* weeping, ఏడ్చెడి, శోకించెడి.

Tease, *vt.* annoy, హింసపెట్టు, పీడించు, బాధించు.

• **Teat**, *n.* nipple, చనుమొన.

Tech'nic,
Technique, } (teknek'), *n.* కకళ, శిల్పము,

Tech'nical, *a.* శిల్పాదివ్యా బంధమైన, పారిభాషికమైన, కేతికమైన.

Tech-nol'ogy, *n.* పరిశ్రమలు అగు ప్రత్యేకకళకు సంబంధ శాస్త్రము.

Te'dious, *a.* విసుగుపుట్టించెడి, దీర్ఘమైన.

Te'dium, *n.* విసుగు.

Teem, *vt.* be full, కను, ప్రస నిండియుండు.

Teens, *n.* the year of life 13 to 19 inclusive. లో 13 మొదలు 19 వఱకు సంవత్సరములు.

Teeth, *n.* నోటిలోని పండ్లు.

Teethe,
Teeth'ing, } (teth), *n.* మొలచుట.

Tee-to'taller, *n.* బొత్తిగా పానములు మానుకొనినవాడు.

Teg'ument, *n.* తోలు, చర్మ

Tel'egram, *n.* తంతివార్త.

Tel'egraph, *n.* తంతివార్తల యంత్రము. —*vt.* తంతివా పంపు.

Tel'ephone, *n.* తంతిద్వారా

Tel'escope, *n.* దూరమునందున్న వులను పెద్దవిగా చూపు యం లేక దూరదర్శిని.

Television (tel′evizhun), *n.* విద్యుచ్ఛక్తిద్వారా దూరముననున్న వస్తువులు చూడగల యంత్రము లేక సాధనము.

Tell, *vt.* చెప్పు, వివరించు, తెలుపు, ఆజ్ఞాపించు, బాధించు. —*vi.* ఫలించు.

Tell′ing, *a.* having effect or force, గట్టిగా తాకెడు, గుణము చేసెడు, అమోఘమైన.

Tell′tale′, *n.* ఇతరులమీద చాడీలు చెప్పువాడు, చాడీకోరు.

Te-mer′ity, *n.* reckless boldness, వెఱ్ఱిసాహసము.

Tem′per, *vt.* bring to or prepare to desired condition by mixing or preparing, వేరుపదార్థములు కలిపి వస్తువుయొక్క గుణముమార్చు, క్రమమైన పాళ్ళ ప్రకారము మిశ్రముచేయు, మట్టుచేయు, శమనముచేయు, (లోహములను) పదునుచేయు, పదునుపెట్టు. —*n.* గుణము, స్వభావము.

Tem′perament, *n.* స్వభావము, నైజము.

Tem′peramental, *a.* స్వభావసిద్ధ [మైన.

Tem′perance, *n.* being moderate in action or speech, habits *etc.*, self-control, మితానుభోగము, నిగ్రహము, పరిమితత్వము.

Tem′perate, *a.* not very hot and not very cold, ఎక్కువ వేడి లేక చలి లేని, మితమైన.

Tem′perature, *n.* degree of heat or cold, శీతోష్ణస్థితి.

Tem′pest, *n.* violent storm with much wind, తుపాను, గాలివాన.

Tem-pes′tuous, *n.* violent, తీవ్రమైన, తుపానుగానున్న.

Tem′ple, *n.* గుడి, దేవాలయము, ముఖముమీది కణత.

Tempo (tem′po), *n.* the proper or characteristic speed of movement, కదలికలోగల తీవ్రత.

Tem′poral, *a.* of time, worldly, not religious, ఐహికమైన, ప్రాపంచికమైన, ఈ లోకమునకు ఈ జీవితమునకు సంబంధించిన.

Tem′porarily, *adv.* తాత్కాలికముగా, కొంతకాలము వఱకు.

Tem′porary, *a.* not permanant, అశాశ్వతమైన, అనిత్యమైన, కొంతకాలము మాత్రమే ఉండెడి.

Tem′porize, *vi.* to gain time or avoid trouble, act according to circumstances, చిక్కు తప్పించుకొనుటకు లేక కాలహరణమునకు ప్రయత్నించు, సమయానుకూలముగా నడచుకొను.

Tempt, *vt.* & *vi.* attract, test;

దుష్కృత్యముచేయ పురిగొల్పు, ప్రేరేపించు, పరీక్షించు, దుర్బుద్ధి చెప్పు, ఆకర్షించు.

Temp ta'tion, *n.* tempting, ప్రేరణ, ఆకర్షణ.

Ten, *n.* పది.

Ten'able, *a.* capable of being held or defended, రక్షణీయమైన, సాధింపదగిన, తగినదని తోచెడు.

Te-na'cious, *a.* holding fast, not easily pulled apart, గట్టిగా పట్టుకొనెడు, విడువని, వదలని, హఠముగల.

Te-nac'ity, *n.* హఠము, పట్టుదల.

Ten'ant, *n.* lessee, బాడుగకుండువాడు, నివాసి, రైతు.

Tend, *vi.* be apt, incline, ఉద్దేశించు, భావించు, కారణమవు. —*vt.* take care, కాచు, కాపాడు.

Tendance (ten'dans), *n.* attention, care, జాగరూకత, మెలకువ.

Ten'der, *a.* soft, delicate, weak, kind, sensitive, మృదువైన, మెత్తని, లేత, బలహీనమైన, కనికరముగల, నొప్పిపొందెడు, నొప్పి లేక వ్యసనమున కాస్పదమైన. —*n.* offer, ఇయ్యబోవుట. —*vt.* ఇయ్యబోవు, ఇచ్చెదన ఒప్పుకొను.

Ten'derfoot, *n.* beginner, person not used to rough living and hardships, అనుభవములేనివాడు; క్రొత్తవాడు, కష్టసుఖముల కోర్వలేనివాడు.

Ten'der-heart'ed, *a.* sympathetic, దయాళువైన, కనికరము గల.

Ten'don, *n.* శరీరములో ఎముకల నంటియుండు మాంసపుకండ.

Ten'dril, *n.* వేఱొకదానిపై చుట్టుకొను తీగ, లత.

Ten'ement, *n.* a dwelling, rented house, వాసస్థలము, బాడుగయిల్లు, రైతు సాగుబడి పుచ్చుకొన్న భూమి.

Ten'et, *n.* opinion, belief, principle, అభిప్రాయము, నమ్మకము, సిద్ధాంతము.

Tenfold (ten'fold), *n.* పదిరెట్లు.

Ten'or, *n.* general tendency, సాధారణమైన గుణము, స్వభావము, నైజము.

Tense, *n.* (వ్యాకరణమునందు) క్రియ యొక్క కాలము. —*a.* stretched, strained, tight, బిగువుగానున్న, తీవ్రత చెందిన.

Ten'sion, *n.* బిగువు, బిఱ్ఱు, ఈడ్పు, లాగుట, లాగబడియుండుట.

Tent, *n.* గుడారము, డేరా.

Ten'tative, *a.* experimental, ప్రయత్నముగా ఉను ఏర్పఱచిన, అప్పటికిమాత్రము ఉపయోగించెడు, తాత్కాలికమైన. [పలుచని, సన్నని.

Ten'uous, *a.* thin, slender,

Ten'ure, *n.* holding, possessing, అనుభవము, స్వాధీనము, రైతు చేసుకొనిన ఒప్పందము. [వెచ్చని.

Tepid, *a.* slightly warm, గోరు

Term, *n.* word, boundary, stipulation, మాట, పదము, అవధి, తుద, ఒడంబడికలో ఉభయ పక్షములవారు ఏర్పరచుకొన్న షరతులు.—Be on good terms, come to terms, స్నేహితులుగా నుండు, సమాధానపడు. —*vt.* name; call, అను, పేరుపెట్టు.

Ter'magant, *n.* a violent quarelling woman, గయ్యాళి, జగడగొండియైన స్త్రీ.

Ter'minable, *a.* that can be ended, అంతముచేయదగిన, అంతము కాగల.

Ter'minal, *a.* at the end, చిట్టచివరి.—*n.* చివర, ఆఖరు.

Ter'minate, *vt.* bring to an end, put an end to, అంతముచేయు, తుదముట్టించు, సమాప్తిచేయు.

Ter'mi-na'tion, *n.* అంతము, సమాప్తి.

Ter'mi-nol'ogy, *n.* పరిభాష.

Ter-minus, *n.* రైలు లేక బస్సు మార్గముయొక్క కడ లేక చివర.

Ter'race, *n.* పైకప్పు లేని మిద్దె లేక డాబా.



Terrace.

Ter-res'trial, *a.* of the earth, not of the heavens or water, భూసంబంధమైన, భూమిమీద నివసించెడు.

Ter'rible, } *a.* causing great
Ter-rif'ic, } fear, dreadful, మిక్కిలిభయంకరమైన, ఘోరమైన, ఉగ్రమైన. [much, భయపెట్టు.

Ter'rify, *vt.* frighten very

Ter'ri.to'rial, *a.* of territory, భూమి లేక నేలసంబంధమైన.

Ter'ror, *n.* అత్యంతభయము, భీతి.

Terrorize (ter'ror-iz), *vt.* ప్రజలలో భీతికలుగజేసి పరిపాలనచేయు.

Terse, *a.* brief and to the point, క్లుప్తమైన. —*n.* క్లుప్తమైన వ్రాత లేక ఉపన్యాసము. [వచ్చెడు.

Ter'tian, *a.* రోజువిడిచి రోజు

Test, *n.* examination, trial,

పరీక్ష, శోధన.—*vt.* పరిశోధించు, పరీక్షించు.

Tes′tament, *n.* a will, (New Testament), మరణశాసనము, బైబిలులో నొకభాగము.

Tes′tify, *vt.* give evidence, bear witness, సాక్ష్యమిచ్చు, ధ్రువపరచు, సిఫార్సుచేయు.

Tes′ti-mo-nial, *n.* యోగ్యతాపత్రిక, అర్హతాపత్రము.

Tes′ty, *a.* peevish, చిఱచిఱలాడెడు.

Teth′er, *n.* పశువులను కట్టుట కుపయోగించు త్రాడు.—*vt.* త్రాటితో పశువులను కట్టివేయు.

Text, *n.* మూలగ్రంథము, వ్యాఖ్యానమునకు మూలమైన గ్రంథము, వాక్యము, సూత్రము.

Text′-book′, *n.* school-book, పాఠ్యపుస్తకము.

Tex′tile, *a.* & *n.* woven, woven fabric, నేయుబడిన, నేతసంబంధమైన, నేతబట్ట.

Tex′ture, *n.* నేత, అల్లిక.

Than, *conj.* కంటె, కన్న.

Thank, *n.* కృతజ్ఞతా సూచక వందనము.

Thatch, *n.* roofing of straw, ఇంటికప్పుగా వేసెడు గడ్డి, లేక పూరి మొదలగునవి.

Thaw, *vt.* & *vi.* కరిగించు, కరగు.

The′atre,
The′ater, } *n.* నాటకశాల, ప్ర
ర్శనము, రంగము.

Thee, *pron.* నిన్ను.

Theft, *n.* దొంగతనము, చౌర్య.

Their,
Theirs, } *a.* వారియొక్క.

The′ism, *n.* belief in divine creation, ఈశ్వరవాదము, ఆ
కత్వము.

Them, *pron.* వారిని, వాటిని.

Theme, *n.* subject, topic, వి
యము, సంగతి, కథావస్తువు.

Then, *adv.* till then, అప్పుడు, అంతట, తరువాత, అప్పటికల్లు —*a.* ఆకాలమందుండిన.—*conj.* అట్లయిన, మరి, అందువలన.

Thence, *adv.* అక్కడనుండి, అప్ప
టినుండి.

Theocracy (the-ok′ra-si), *n.* a government in which God is recognised as the supreme civil ruler and his laws are taken as the laws of the state, భగవంతుడే ప్ర
ఆయన పేరుతో నడిపించెడి ప్ర
త్వ విధానము.

The-ol′ogy, *n.* వేదాంతశాస్త్రము.

The′orem, *n.* statement in mathematics to be proved, గణితములో నిరూపించ వలసి
ఒకానొక సూత్రము.

The'ory, *n.* explanation based on thought, వాదము, ఊహ, సిద్ధాంతము.

Theos'ophy, *n.* ఈశ్వరజ్ఞానము.

Ther'a-peu'tic, *a.* having to do with the treatment or curing of diseases, వైద్యము లేక చికిత్స సంబంధమైన.

There, *adv.* అక్కడ.

There'a-bouts', *adv.* ఆ సమీపమున.

There-af'ter, *adv.* అటుతరువాత.

There-by', *adv.* అందువలన.

There-fore, *adv.* కనుక, కాబట్టి, అందువల్ల.

There-in', *adv.* దానిలో.

There-of', *adv.* దానియొక్క.

There-on', *adv.* దానిమీద.

There-to', } *adv.* దానికి,
There'up-to', } అక్కడకు, అందుకు.

There'up-on', *adv.* దానిమీద.

Ther-mom'eter, *n.* instrument for measuring temperature, శీతోష్ణముల హెచ్చు తగ్గులను తెలియజేయు సాధనము.

These, *a.* & *pron.* ఇవి, ఈ.

The'sis, *n.* essay, పక్షము, వాదము, వ్యాసము.

Thews, *n.* muscles, కండలు, నరములు.

They, *pron.* వారు, అవి.

Thick, *a.* మందమైన, దళమైన, మోటైన.

Thick'en, *vt.* & *vi.* make thick, become thick, దట్టముగాచేయు, దట్టమగు, దళసరియగు.

Thick'et, *n.* పొద.

Thick'ly, *adv.* చిక్కగా, దట్టముగా, మందముగా.

Thick'-skinned', *a.* not sensitive to criticism or reproach, మోటైన శరీరముగల, అభిమానములేని, రోషములేని.

Thief, *n.* దొంగ.

Thieve, *vt.* steal, దొంగిలించు.

Thiev'ish, *a.* దొంగిలించెడు అలవాటు గల.

Thigh, *n.* తొడ, ఊరువు.

Thin, *a.* పలుచని, చిక్కనకాని, బక్కనైన, సన్ననైన.

Thine, *pron.* yours, నీయొక్క, మీయొక్క.

Thing, *n.* వస్తువు, పదార్థము.

Think, *vt.* have ideas, use the mind, ఆలోచించు, యోచించు, విచారించు.

Third, *a.* మూడవ.

Thirst, *n.* దప్పిక, దాహము, తృష్ణ. —*vi.* దప్పిగొను.

Thirst'y, *a.* feeling thirst, దాహముగొనియున్న.

Thir′teen′, *n.* పదమూడు.

This, *pron.* ఇది, ఈ.

This′tle, *n.* ఒక విధమైన ముండ్ల పొద.

Thith′er, *adv.* towards that place, ఆ స్థలమునకు, అక్కడకు.

Thong, *n.* తోలువాఱు లేక పట్టా.

Tho′rax, *n.* ఱొమ్ము, ఉరము.

Thorn, *n.* ముల్లు, కంటకము.

Thorn′y, *a.* full of thorns, కంటకావృతమైన.

Thor′ough, *a.* complete, సమగ్రమైన, పూర్తి.

Thor′ough-fare′, *n.* public road, బాహాటమైన మార్గము, రస్తా.

Thor′ough-go′ing, *a.* పరిపూర్ణమైన, అమూల్యమైన.

Those, *pron.* అవి.

Though (దో), *adv.* however, even supposing that, ఐనప్పటికిని.

Thought, *n.* idea, notion, ఆలోచన, చింత, భావము.—*pp.* of Think.

Thought′ful, *a.* ఆలోచనగల.

Thought′less, *a.* ఆలోచనలేని.

Thousand, *n.* & *a.* వెయ్యి, సహస్రము.

Thral′dom, *n.* bondage, slavery, దాస్యము, బానిసత్వము.

Thrall′, *n.* person in bond బానిస.

Thrash, *vt.* గట్టిగా బాదు, ధాన్యము నూర్చు.

Thread, *n.* దారము, నూలు.— దారముగ్రుచ్చు.

Thread′bare′, *a.* శిథిలమైన, గిలిపోయిన, ఎడమైపోయిన.

Threat, *n.* బెదిరింపు, జడిపింపు.

Threat′en, *vt.* బెదిరించు, పెట్టు.

Three, *a.* & *n.* మూడు,

Three′fold′, *a.* మూడంతలు.

Three′-score′, *a.* అఱువది.

Thresh, *vt.* thrash, ధాన్య నూర్చు.

Thresh′er, *n.* ధాన్యముల వాడు.

Thresh′old, *n.* outset, భము, ఇంటిగడప.

Thrice, *adv.* మూడుసార్లు.

Thrift, *n.* absence of saving, మితవ్యయము,

Thrill, *n.* గుండెలు జల్లుమను జలదరించుట, పులకరించుట.— bore, రంధ్రముచేయు. — pierce, పొడుచు, పోవు.

Thrive, *vi.* prosper, be ful, వృద్ధిపొందు, వర్ధిల్లు,

Throat, *n.* గొంతు, కుత్తుక.

Throb, *vi.* beat rapidly or strongly, వేగముగా హృదయము కొట్టుకొను, హెచ్చుగా ఆడు. —*n.* హృదయము కొట్టుకొనుట, ఉద్వేగము.

Throe, *n.* a violent pain or pang, అధిక వేదన, ప్రసవ వేదన.

Throne, *n.* సింహాసనము, గద్దె.

Throng, *n.* జనసమూహము, జనసమ్మర్దము, గుంపు. —*vi.* గుంపుకూడు.

Throt'tle, *vt.* choke, strangle, గొంతుక పిసికి చంపు, ఊపిరాడకుండ చేయు. —*n.* గొంతుక, పీక.

Through (త్రూ), *prep.* గుండా, ద్వారా, తుదముట్టు, సాంతమగువరకు. —*a.* complete, కడవరకు ఉన్న, సంపూర్ణమైన.

Through-out', *adv.* *prep.* అంతట, సర్వత్ర.

Throw, *vt.* వేయు, విసరు, ఱువ్వు.

Thrust, *vt.* push with force, push, త్రోయు, నొక్కు, అణచు, పొడుచు, గ్రుచ్చు. —*n.* త్రోపు.

Thud, *n.* a dull sound, మందమైన ధ్వని.

Thug, *n.* ruffian, cut-throat, దారిగాచి చంపెడు దొంగ.

Thumb (థమ్), *n.* బొటనవ్రేలు.

Thump, *vt.* & *vi.* చఱచు, దబ్బున తగులు, మొత్తు.

Thun'der, *n.* ఉఱుము, పెఱుము, గర్జనము. —*vi.* ఉఱుము, గర్జించు.

Thun'der-bolt', *n.* పిడుగు.

Thun'derous, *a.* పిడుగువలె శబ్దము చేసెడు.

